సంస్కృత

మహాభారత విశేషములు



గరికిపాటి కృష్ణమూర్తి

ج

YDR01B159

సంస్కృత
మహాభారత విశేషములు



గరికపాటి కృష్ణమూర్తి

ప్రతులకు ప్రతులు
1967

వెల రు. 7-50

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

1. మహాభారత విశేషములు 7-50

2. లలితాత్రిశతీభాష్యము 5-00

3. హయగ్రీవ శతకము 2-00

(బెల్లంకొండ రామారావుగారి గ్రంథమాలకు కొలగు అర్థములు)

ప్రతులకు:

గరికిపాటి కృష్ణమూర్తి అడ్వకేటు

గవర్నరుపేట విజయవాడ-2

గ్రామస్వరాజ్య ప్రింటింగ్ వర్క్స్.

ఉపోద్ఘాతము

మునివ్రాతానీతం విపులధియ మంభోదరుచిర
ద్యుతిం వ్యాఖ్యాముద్రాకలిత విలసద్దక్షిణకరమ్
పరంజ్ఞానం కృత్వా దృఢకలిత కక్ష్యం కవివరం
సమానీతం వ్యాసం స్మరత నిరతం పుణ్యచరితమ్॥

నిరుపమ కవితా ప్రజ్ఞా వ్యాఖ్యా శ్రీ సంపదలను కలిగించు వట్టి వ్యాసమంత్రమున ఈ శ్లోకము ధ్యానశ్లోకముగ శ్రీశంకర భగవత్పాదులు ప్రపంచసార తంత్రమున వ్రాసిరి. వ్రాయున కాండములో వ్యాసుని కొక్కనికే మంత్రధ్యేయత్వము కలిగిన దనగ మన సంప్రదాయములో వ్యాసుని కెంతటి స్థానమున్నదో తెలియుచున్నది. ఇట్టి వ్యాసుడు పూర్వముండెనా? ఇన్ని గ్రంథములను, 13 పురాణములను వ్రాసెనా? అను సందేహములు ఇప్పటి చరిత్ర పరిశోధకులను బాధించుచున్నవి. వ్యాసుడు భాగవతమును వ్రాయలేదని కొందరు; మరికొందరు భారతాది గ్రంథములలో 'ఈ శ్లోకములనే వ్రాసెను. మిగిలినవి వ్రాయలేదు' అని తామక్కడ ప్రత్యక్షముగ ఉన్నట్లు వ్రాయుచున్నారు. కొన్ని కొన్ని ప్రక్షిప్తము లున్నవి కావున ఇట్టి ఊహాలకు తావు కనబడుచున్నది. వ్యాసుడున్నను లేకపోయినను ఇప్పుడు మనకేమియు ముప్పు వాటిల్లదు. వ్యాసగ్రంథములని చెప్పబడునవి మనకున్నవి, అదియే మనకు చాలును.

పురాణము లన్నియు మొదట సంస్కృతములో వ్రాయ బడినవియు, తరువాత వాటికి సంస్కృతచ్ఛాయ వచ్చిన దనియు కొందరి మతము. వ్యాసుడు తమవంటి గ్రంథ కర్తయే యనుకొని అతడిన్ని గ్రంథములను వ్రాయుట కవ కాశములేదని కొందరు భావించుచున్నారు. మహాభారత యుద్ధము క్రీస్తుపూర్వము 950 సంవత్సరముల క్రిందట జరిగినదని కొందరు, 400 సంవత్సరముల ప్రాంతమట అని మరికొందరు, 5-12-3016 (బి సి) అని అథర్వవేదమున, 3138 బి. సి. సోభకృత్ కార్తీక బహుళ అమావాస్య మంగళవారము అని కోట వెంకటచలం గార్లు వ్రాసిరి. కృష్ణ నిర్యాణము కలియుగారంభమున అనగ చైత్ర శుద్ధ పాడ్యమినాడు అని మత్స్యపురాణ మందు న్నది. దీనినిబట్టి చూచిన భారతయుద్ధము ఇప్పటికి 5000 సం, పూర్వము జరిగినట్లు తేలియుచున్నది. మహేంజదారో హార ప్పలను త్రవ్వి తీసిన తరువాత మనదేశపు నాగరికత చాలా ప్రాచీనమని వీనులు ఒప్పుకొనుచున్నారు. జయవారమున యుద్ధ మారంభించుట భారతమును జయ అని చెప్పుటకొక కారణము కావచ్చును. అమావాస్య కొత్తమంగళవారము ఏ పని మొదలుపెట్టకూడదని, లోకానికి కలుగుటకీ భారత యుద్ధమా దినమున ఆరంభించి యుండుటయే కారణము కావ చ్చును. అనేకములగు లోకోక్తులకు భారతమే ఆధారము. (డా.సీకేవైన కొమ్మ్నలు మొలచివ్వాన తేశ్వరంగమ వర్ధత.)

మనపురాణములో చెప్పిన విషయముల నన్నిటిని నమ్మటకు వీనుల కవకాశము కలుగుటలేదు భారతములోని

కథాభాగము కమ్మటకు వీలుగనున్నదిగాని బ్రహ్మాస్త్రములను ప్రయోగించుట, బాణములచే భూమిని భేదించుట మొదలైనవి ఈ కాలమువారు కమ్మలేకున్నారు. ఇట్టి అస్త్ర ప్రయోగము ప్రస్తుతము ప్రచారములో లేదు. గ్రంథములలో మాత్రమే దొరకుచున్నది. భగవంతుడున్నాడని కొందరు, లేడని కొందరు; ఈ విషయములో అధిక సంఖ్యాకుల మతములను తీసుకొనిన, అధికసంఖ్యాకులకు భగవంతుడు కనబడడు కావున, లేడనియే నిర్ణయించబడును. కాని ఇట్టి విషయములలో అల్పసంఖ్యాకులకు మహానుభావుల వాక్యములే ప్రమాణమని మన సంప్రదాయవిదులు చెప్పుచున్నారు. కృష్ణుడు భగవత్స్వరూపుడగునా కాదా? అను విషయము నవీన చరిత్ర పరిశోధకులను బాధించుచున్నది. భగవంతుడు లేడనువారు కృష్ణుడు భగవంతుడు కాడని, ఆలోచించనక్కర లేకుండ, చెప్పగిలుగుచున్నారు. కృష్ణుడు ఊహచే కల్పించబడినవాడేనని కొందరు చెప్పుచున్నారు. మఱికొందరు కృష్ణుడు నిక్కముగ జన్మించెనుగాని, అతడు మనుష్యమాత్రుడే ననియు, కాని అతి బలవీర్య సౌందర్య సంపన్నుడనియు చెప్పుచున్నారు. కొందరి మతములో వాసుదేవుడు కృష్ణుడు భిన్నులు. కృష్ణుడు తాను జీవించియున్నంతకాలము మనుష్యమాత్రుడుగనే జీవించియుండెనని యు, కాని మరణించిన కొంతకాలమునకు వానిని జనులు భగవత్స్వరూపునిగా గుర్తించిరనియుకొందరు విజ్ఞులు చెప్పుచున్నారు.(క్రైస్తవులలో ఒకవ్యక్తి మరణించిన కొన్ని వందల సంవత్సరముల తరువాత వానిని భగవత్స్వరూపునిగా గుర్తించు ఆచారమున్నది.)

భారత భాగవతాది గ్రంథములలో కృష్ణుడు దైవ స్వరూపుడుగనే వర్ణింపబడెను. భీష్మాదులు వానిని ప్రత్యక్ష దైవమని కొలిచిరి. 'ఏతే చాంశ కలాః పుంసః,కృష్ణ స్తు భగవాన్ స్వయమ్' (భాగవత i—4-28). ఇతరములు అవతారములు పరమపురుషునియొక్క అంశలు మాత్రమే. కృష్ణుడు స్వయముగ భగవంతుడే. 'కదాచిదాద్యా లలితా పుంరూపా కృష్ణవిగ్రహా, వంశాది వినోదేన కరోతి విశ్వం జగత్'; ఆద్యయగు లలితయే పురుషునున కృష్ణుడెట్లు తంత్ర రాజము, ఉపనిషత్తులుకూడ కృష్ణుని భగవంతునిగానే వర్ణించినవి. మనుష్యులు తరించుటకై అనేకములగు కృష్ణమంత్రములు ఉపనిషత్తులలో చెప్పబడినవి. కాని ఇప్పటి పరిశోధకులు కృష్ణుడు తమవంటి వ్యక్తియే ననుకొని ప్రాచీన కాలములలో నతడున్నందున ఇప్పటి వారియంత నాగరికుడుకాడని భావించుచు కేవల మనుష్యదృష్టితో విమర్శనలను చేయుచున్నారు. చిన్నతనములో పూతన అనువట్టి చిన్నపిల్లల జబ్బుతో బాధనొంది ఏలాగుననో బయటపడెననియు, (ఆట) బండిని కాలితో తన్ని దానిలోనున్న వస్తువులను పగులగొట్టెననియు, ఒక పిట్ట వాని నెత్తుకొనిపోయినపుడు దానినుండి ఎట్లో తప్పించుకొనెననియు, తల్లి రోటికి కట్టినపుడు రెండు అర్జున వృక్షములను పగులగొట్టెననియు, (బహుశః అవిపుచ్చి యుండుట వలన అవియే పడిపోయి ఉండవచ్చును), పెద్దవాన కురిసినపుడు ఏదో ఉపాయమున అందరకు తడువకుండ చేసెననియు, కాళీయుడను నాగజాతి వానిని వశమొనరించుకొని

తన దేశమునుండి తరిమి వేసెనని యు పరిశోధకులు కృష్ణలీల లకు అర్థము చెప్పుచున్నారు. జర అను వ్యాధునిచే బాణ హతుడైై కృష్ణుడు మరణించెనని చెప్పబడినందున జర అనగ ముసలితన మని అర్థమున్నది; కాబట్టి కృష్ణుడు ముసలివాడై మరణించెనని కొందరు విమర్శకులు వ్రాసిరి. వ్యాధుడు అను పదమున్నందున వ్యాధివలన మరణించెనని యు చెప్పవచ్చును; ధర్మరాజాదులు స్వర్గారోహణమునకై వెడలి రనగ, ఎవరిని ఇబ్బంది పెట్టదలచుకొనక శ్మశానమువరకు నడిచిపోయి అక్కడ మరణించిరని యు అర్థము చెప్పవచ్చును. కాని ఈ విషయమును పరిశోధకులు గమనించినట్లులేదు,

కృష్ణుని అమానుష కృత్యములను మానుష కృత్యము లుగ దిగనాడుట కొత్తగ వచ్చిన వింతకాదు. "ఒక పిట్టను చంపి, పామును పారద్రోలి, కట్టెవంటి బండిని పగులగొట్టి, పుట్టవంటి పర్వతము నెత్తి, జిల్లేడు చెట్లను విరుగ గొట్టిన కృష్ణుడు దేవుడు కాడ"ని శిశుపాలు డెన్నడో చెప్పెను. ఈ విధములైన పరిశోధనలవలన ఎవరికిని ప్రయోజనము లేదు. ఉన్న కథను నమ్మిన నమ్మవలెను. లేకున్న కథ వినోదముగ నున్నదని భావించి ఊరకుండవలెను. కృష్ణుని గురించియున్న ఈ నవీన సిద్ధాంతములు పరస్పర విఘాతకములై యున్నవి.

ఈ కాలమున ప్రత్యక్షమే ప్రమాణము. కాని ప్రత్య క్షము వలన సర్వమును తెలుసుకొనుటకు వీలు లేకున్నది. పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రజ్ఞులలో కొందరు మేధావులు, సృష్టిలో ఒక క్రమమున్నందున ఈ సృష్టి అకస్మాత్తుగ ఒక జడ పదా

ర్థమునుండి కలుగలేదనియు, చేతనమగు పదార్థము నుండియే కలిగినదనియు చెప్పుచున్నాము. నవీన సిద్ధాంతము ప్రకారము వానరములనుండి నరులు జనించిరి; కాలము గడచినకొలది జనులు క్షీణ సత్త్వులగుచుండిరని (బహుశః నరులు వానరులగుదురని) చెప్పుట ఆర్ష సంప్రదాయము. మన శాస్త్రములలో చెప్పిన బ్రహ్మమునది ప్రత్యక్ష గోచరము, అనగ అనుభవముచే తెలియతగినది. (బ్ర)హ్మ అని చెప్పినపుడు కార్య బ్రహ్మ అనగ, సృష్టికర్త. బ్రహ్మము అని చెప్పినపుడు సర్వకారణమగు పరవస్తువు.) బ్రహ్మమున్న దని భావించుట పరోక్షజ్ఞానము, బ్రహ్మానుభవము కలిగి యుండుట ప్రత్యక్షజ్ఞానము; కావున మన ప్రాచీనులకుకూడ ప్రత్యక్షమే ప్రమాణము. కాని ఈ ప్రత్యక్షము ఇంద్రియ ద్వారమున కాదు.

ఇప్పుడు మన దేశములో ప్రచారములోనున్న సర్వ సంప్రదాయములకు వ్యాసమహర్షి ప్రవర్తకుడని చెప్పుచున్నను. జాతకర్మము నుండి మృతకర్మమువరకు, ఈ దినమువరకు, వైదికాచారమే ప్రచారములోనున్నది; అందుచేతనే భారతాది గ్రంథములను చదివి హిందువులు ఆనంద మొంద కలుగు చున్నారు. మన సంప్రదాయము పూర్వము అనేక దేశములలో ప్రవర్తించినట్లు ఇపుడు మనకు తెలియు చున్నది. కాంబో డియా అనగ కాంభోజ దేశమని కాంబోడియా దేశవాసులే చెప్పుచున్నారు. బైబిలులోనున్న నోవాస్ ఆర్క్-అను కథ

(కాశ్చ కారయితవ్యా దృఢయుక్తాపటూరకా, (అరణ్య. ప. 187 అ. 37 శ్లో) భారతములోకూడ కనుపడుచున్నది.

తెలుగు భారతము చాల భాగుగ వ్రాయబడుటచే ఆంధ్రదేశమున సంస్కృత గ్రంథమునకు ప్రచార మెక్కువ లేదు. కాని మూల గ్రంథము అత్యద్భుతమైన గ్రంథమని గమనించవలెను. నే నీ పుస్తకమును మూలమును చూచి వ్రాసినందున సంస్కృత మహాభారత విశేషములని పేరు పెట్టితిని. ఇందలి విశేషము లేవనిన—గ్రంథాదిలో చెప్పినవికొన్ని, కథా విశేషములు కొన్ని, వేదాంత విశేషములు కొన్ని యున్నవి. సనత్సుజాతీయము భగవద్గీతలు సంపూర్ణముగశంకర మతానుసారముగ వ్రాయబడినవి. ఇప్పటికే గ్రంథము విస్తృత మైనందున విదురనీతి, భీష్మధర్మప్రబోధము, అనుగీతలు మొదలైనవి క్లుప్తముగ వ్రాయబడినవి.

ఈ పుస్తకమును ముద్రించుటకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు కొంత సాహాయ్యమొసరించిరి; ఇందులకు వారికి కృతజ్ఞుడను. దీనితో గ్రంథము పూర్తి కానందున నాకు సాహాయ్యము మొసర్చిన

శ్రీరామా కోఆపరేటివు బిల్డింగ్ సొసైటీ విజయవాడ వారికి,

విజయవాడ వాస్తవ్యులు:

శ్రీయుతులు మోగులూరి వెంకటేశ్వరరావు,
దివ్వెల పిచ్చయ్య,
పిఠాపటి శ్రీనివాసమూర్తి,

పాటిబండ సుందరరావు,
పోలవరపు రామచంద్రరావు,
చింతలపాటి శివరామకృష్ణ,
కుందేరు సత్యనారాయణ,
చెరుకుపల్లి ఇట్టాభిరామయ్య,
మేడసాని తిరుపతిరాయుడు,
పాటిబండ అప్పారావు,
ఎ. బి. జి. సోమయాజులు,
సి. చక్రవర్తి,
ముష్టి సుబ్రహ్మణ్యశాస్త్రి,
తుర్లపాటి హనుమంతరావు,
శిష్టా నీలగ్రీవశాస్త్రి,
డి. ఆర్. ఎస్. పూర్ణచంద్రరావు,
కానూరు శివశంకరరావు,
వెంకటి విశ్వేశ్వరరావు, గార్లకు (అడ్వకేట్లు)
హరి వెంకట కృష్ణమూర్తి (శోధన్ పెయింట్స్)
హెచ్. టి. వాసుదేవరావు (మోడరన్ కేఫ్),
చేశిరాజు సుబ్రహ్మణ్యదత్తు (మేనేజరు,
(ఆంధ్రసిమెంటు ఫాక్టరీ)
గ్రంథి కామరాజు (పూర్ణా పిక్చర్స్),
పి. మాధవరావు (వెల్కమ్ హోటల్),
కె. యల్. ఎన్. ప్రసాద్,

ఎం. వి. జి. గోపాల్, (మైసూరు ఫర్టిలైజర్స్),
జి. ఎన్. రాజు (సిరీస్) గార్లకు,

విశాఖపట్టణ వాస్తవ్యులు :

కంచర్ల సుబ్రహ్మణ్యదత్తు, (చైర్మను అంధ్రబాంక్)
గోపు కీ) కోదండరామ ఆర్య,
అప్పన సూర్యనారాయణ,
కొల్లూరి హనుమంతరావుగార్లకు,

కాకినాడ వాస్తవ్యులు :

ములుకుట్ల వెంకటశాస్త్రి, అడ్వకేట్ గారికి

కృతజ్ఞుడను.

వ్యాస స్తుతి

వేదాన్ వ్యస్య సమస్తకర్మకరణే సంచోద్య స్స్వార్థినో
వేదాన్తానుపదిశ్య సూత్రితపదైర్బ్రహ్మ ప్రకాశ్యాద్భుతం
మోహద్వార మిహాస్తి వేదశిరసో క్తంచేతి సందర్శయన్
సాధ్యం స్యాదిహలోక ఏతదితి తద్దృష్టాంత మాకల్పయత్

పుత్రం శ్రీశుక మారణేయ ముపసృజ్య స్వాత్మతేజోధికం
గ్రంథాన్ నైగమ సంమితానపి విరచ్యాష్టాదశ శ్రేయసే
లోకానాం సమపాఠయన్నిజసుతంబోధాత్మకాన్ యుశ్చతం
వేదవ్యాసమహాముని బదరికానారాయణాశం భజే॥

విషయసూచిక

	పుట
భారతము	**1**
భారతము	1
యుగములు	4
ఆంధ్రద్రవిడాదిజాతులు	7
ద్రవిడ భాషావాదము	13
కులములో సాంకర్యము	16
వేదవ్యాసుడు	**23**
వేదవ్యాసుడు	23
వ్యాసవృత్తాంతము	30
ధర్మరాజు (పాండవులు)	**36**
ధర్మరాజు	36
ధర్మరాజుయొక్క ద్యూతపిరీయత్వము	38
యుధిష్ఠిరత్వము	42
ధర్మరాజుయొక్క సత్యవాక్పరత్వము	48
ధర్మరాజుయొక్క ధర్మనిరతి	51
ధర్మరాజు అశ్వమేధయాగమును చేయుట	65
పొందితో స్వర్గము	69
భీమసేనుడు	**72**
భీమసేనుడు	72
యుద్ధములో భీముడు	82
దుర్యోధనుని వధించుట	86
యుద్ధమైన తరువాత భీముడు	90
అర్జునుడు	**92**
అర్జునుడు	92
అర్జున వనవాసము	97

యుద్ధనులో అర్జునుడు	105
సైంధవుని వధ	115
కర్ణుని వధించుట	125
అశ్వానుయానము	132
అరునుని నామములు	139
నకుల సహదేవులు	140
ద్రౌపది	147
జూదములో ద్రౌపదిని ఓడిపోవుట	153
ద్రౌపదియొక్క పాతివ్రత్యము	161
దుర్వాసునకు ఆతిథ్యము	162
ద్రౌపదిని అపహరించుట	164
విరాటునికొలువున పైరంధ్రి	166
ధృతరాష్ట్రుడు (కౌరవపక్షము)	178
ధృతరాష్ట్రుడు	178
విదురనీతి	185
వనత్వజాతీయము	192
యుద్ధ ప్రయత్నము	213
పాండవులతో నివసించుట	216
దుర్యోధనుడు	220
దుర్యోధనుడు	220
యుద్ధములో దుర్యోధనుడు	230
భీష్ముడు	237
భీష్ముడు	237
పరశురాముడితో యుద్ధము	241
శిఖండిని	242
శిఖండి	244
భీష్ముని కృష్ణభక్తి	245

భీష్ముని సేనాపతిత్వము 247
వ్యవరాజము 251
భీష్ముని ధర్మపరిశోధము 257

ద్రోణుడు : 2j1

ద్రోణుడు 289
ద్రోణుని ఆచార్యత్వము 273
ఏకలవ్యుని శిష్యత్వము 274
శిష్యపరీక్ష 275
ద్రుపదుని పట్టుకొనుట 277
ధృష్టద్యుమ్న జననము 278
యుద్ధములో ద్రోణుడు 281

కర్ణుడు : 289

కర్ణుడు 289
దానకర్ణుడు 204
కర్ణుని పరిచయశక్తి 300
కుంతి కర్ణుని యొద్దకు వచ్చుట 304
భీష్మ కర్ణసమాగమము 306
యుద్ధములో కర్ణుడు 309
కర్ణ సైనాపత్యము 316

శల్యుడు ; 325

శల్యుడు 325
శల్య పారథ్యము 326
శల్యసైనాపత్యము 328

అశ్వత్థామ : 330

అశ్వత్థామ 330
అశ్వత్థామ సైనాపత్యము 333

శ్రీకృష్ణుడు :	346
శ్రీకృష్ణుడు	346
కృష్ణునినామములు	347
కృష్ణుని రాయబారము	348
భగవద్గీతలు- సాంఖ్యయోగము(2 అధ్యాయము)	355
కర్మయోగము (3. అ)	362
జ్ఞానయోగము (4. అ.)	367
కర్మ సంన్యాసయోగము (5. అ.)	372
ఆత్మ సంయమయోగము. (6. అ.)	375
జ్ఞాన విజ్ఞానయోగము (7. అ.)	381
అక్షర పరబ్రహ్మ యోగము (8 అ.)	384
రాజవిద్యా రాజగుహ్య యోగము (9 అ)	387
విభూతియోగము (10. అ.)	391
విశ్వరూప సందర్శన యోగము (11. అ.)	395
భక్తియోగము (12. అ.)	400
క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము (13. అ.)	402
గుణత్రయ విభాగయోగము (14. అ.)	406
పురుషోత్తమ ప్రాప్తియోగము (15 అ.)	410
దైవాసుర సంపద్విభాగ యోగము (16. అ.)	413
శ్రద్ధాత్రయ విభాగయోగము (17. అ.)	416
మోక్ష సంన్యాసయోగము (18. అ.)	419
కృష్ణ సారథ్యము	427
దుర్వాసునకు భిక్ష	431
అనుగీతలు	433
ఉదంకునిలోనయోగము	440
పరీక్షిజ్జననము	442
కృష్ణ నిర్యాణము	444
కృష్ణుని వయస్సు.	448

సంస్కృత మహాభారత విశేషములు

నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్॥
వ్యాసం వశిష్ఠ నప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్॥

ధర్మ్మవివర్ధతి యుధిష్ఠిర కీర్తనేన
పాపం ప్రణశ్యతి వృకోదర కీర్తనేన
శత్రు ర్వినశ్యతి ధనంజయ కీర్తనేన
మాద్రీసుతౌ కథయతాం నభవంతి రోగాః॥

భారతము

వేదవ్యాస మహర్షి రచించిన మహాభారతము పంచ మహాకావ్యమైయున్నదను విషయము నిర్వివాదము. తెలుగులో కవిత్రయము రచించిన భారతము మూలమునకు మూడవవంతు మాత్రమున్నది. ఆంధ్రభారత మొక కావ్యముగానున్నది. మూలభారత మొక పురాణము. భారతములో నేమున్నదో తెలుసుకొనదలచినవారికి ఆంధ్రానువాదము లు పర్యాప్తములు కావు. కావున భారతములోనున్న సారము తెలుసుకొనదలచినవారు వ్యాస భారతమునే చదువవలయును.

భారతమునకు జయ యను నామాంతరము గలదు. ఈ గ్రంథమును రచించుటకు వేదవ్యాసునకు మూడు సంవత్సరములు పట్టెను, భారతమునకు లేఖకుడు గణపతి. ఆగకుండ చెప్పుకొనుచు పోయినయెడల తాను లేఖకుడ నగుదునని వ్యాసునితో గణపతి చెప్పెను. అట్లనని ఒప్పుకొని కొన్ని శ్లోకములు చెప్పి వాని అర్థమేమని గణనాయకుడు ఆలోచించు సమయమున శ్లోకముల నాలోచించుకొనుచు ఆ ప్రకారమే వ్యాసుడు గ్రంథమును పూర్తిచేసెను. ఈ గ్రంథమందు పదునెనిమిది పర్వములు, లక్షశ్లోకములు, వేయి ఉపాఖ్యానములున్నవి. "మహత్వా ద్భారవత్వాచ్చ మహాభారత ముచ్యతే" పెద్దగ్రంథ మగుటవలనను, బరువు కలిగిన దగుట వలనను దీనిని మహాభారత మందురు. ఈ గ్రంథమును తొలుత వ్యాసుడు తన కుమారుడగు శుకున కుపదేశించెను. పిమ్మట నైమిశారణ్యమున సూతుడు సత్రయాగ దీక్షితులగు బ్రాహ్మణులకు చెప్పెను. "యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న కుత్రచిత్" ఈ గ్రంథమునందున్న విషయములే తదితర గ్రంథములం దుండును. ఇందు లేనిది వేరియొక గ్రంథమందు లేదు; అనెడి ప్రతిజ్ఞ ఈ గ్రంథమునం దున్నది.

భారతము సంస్కృత భాషయందు రచింపబడినదని చెప్పవలసిన పనిలేదు. కాని ఆకాలములోకూడ తదితర భాషలున్నవని చెప్పుటకై భారతము సంస్కృత గ్రంథమని చెప్పవలయును. సర్వభాషావిదులగు వణిజులు హస్తినాపురమునకు వచ్చినట్లు ఆదిపర్వమునం దున్నది. మ్లేచ్ఛభాషలు కొన్ని

యున్నట్లు కనబడుచున్నవి. "మ్లేచ్ఛో వా ఏష యు దపశబ్దః" అని మహాభాష్యకర్త చెప్పినట్లుగ మ్లేచ్ఛ మనగ అపశబ్దము. శబ్దమనగ సంస్కృత శబ్దము. అందుండి అపభ్రష్టములైన భాషలు అపభ్రంశ భాషలు లేక మ్లేచ్ఛభాషలు. దుర్యోధనాదులు పాండవులను లాక్షాగృహమందు దహింపదలచినపుడు విదురుడా విషయమును అందరున్నప్పుడు ధర్మరాజునకు చెప్పవలసి వచ్చినది. అపుడతడు ఇతరులకు తెలియకుండ మ్లేచ్ఛభాషలో చెప్పెను. ధర్మరాజునకు తెలిసెను. వీరిద్దగు పాండవులాపజ్ఞులు. అనగ పరిష్కృతమగు అజ్ఞానము కలిగినవారి భాషను అనగ మ్లేచ్ఛభాష నెరిగినవారు. ఆ సమయమందున్న ఇతరులకు వీరిద్దరు మాట్లాడుకొనిన దేమియో తెలియదు.

భారతము యొక్క విషయము కురుపాండవ యుద్ధమని అందరకు తెలిసినదే. ఈ యుద్ధము నిక్కముగ జరిగినదా, లేదా అను సందేహము చాలమందికి గలదు. ఇప్పటికిని కురుక్షేత్రము మొదలగు పుణ్యస్థలములు లున్నవి. మహాభారతము క్రీస్తు పుట్టువునకు కొంచెమునుండుగవారియ బడినదని పాశ్చాత్య చారిత్రికుల అభిప్రాయము. ఈ, అభిప్రాయమును తామునూడ అనుసరింపక పోయినచో తమనాగరికతకు లోపము కలుగునని మనలోని కొందరుపెద్దలు పాశ్చాత్యుల అభిప్రాయము ననుసరించుట కలదు. మహాభారత యుద్ధము కలియుగ మారంభించు సమయములో మార్గశీర్ష శుద్ధ త్రయోదశిన ప్రారంభమై 18 దినములు నడచినట్లు

భారతమునం దున్నది. యుద్ధ మారంభమైన తరువాత రెండు నెలలకు మాఘ శుద్ధ ఏకాదశినాడు భీష్ముడు స్వచ్ఛంద మరణము నొందెను. ఇప్పటికి కలియుగము ప్రారంభమై 5166 సంవత్సరము లైనట్లుగ ఏ పంచాంగమును చూచినను కానవచ్చును. మహాభారతములో చెప్పిన తిథినిబట్టి లెక్కవేయగా భారతయుద్ధము క్రీస్తుపూర్వము 5/12/3016 తేదీన జరిగినట్లుగ ఒకరు చెప్పిరి. ఈ లెక్క కొంచెము తప్పినదని, ఆ యుద్ధము 3038 బి. సి. న జరిగినదని మరియొకరు చెప్పిరు. మొత్తము మీద ఇప్పటి చరిత్రకారులు క్రీస్తుకు పూర్వము మూడువేల సంవత్సరములు వెనుకకు పోవుచున్నారు. పాండవుల జన్మ తిథులన్నియు సవిస్తరముగా వ్రాయబడినవి ఏ రాజు యెన్ని సంవత్సరములు పరిపాలించినది లెక్కవేయబడినది. కొన్ని లెక్కలు కుదురక పోయినప్పటికిని పాశ్చాత్యపురాణములతో ఒడిస్సీ ఇలియడ్ మొదలైన పురాణములతో మన పురాణములను పోల్చుటకు వీలులేదు. అవి కట్టుకథలవలె నున్నంత మాత్రాన మన పురాణములు కట్టుకథలని చెప్పుటకు వలను పడదు. యుగభేదమువలన మనుష్యులలో భేదముండి యుండవచ్చును. అందుచేత మన పురాణములలో కొంత భాగము విలక్షణముగా కనబడవచ్చును. కాని సహజముగ నున్న భాగము లనేకము లున్నవి.

యుగములు

సృష్ట్యాదియందు కృతయుగ మున్నది. ఇందు కర్మలన్నియు కృతములే. కర్తవ్యములుగవు. అందువలన దీనిని

కృతయుగ మంకురు. ఇది 1700028 సంవత్సరముల పాటు ఉండునట. ఈ యుగమున ధర్మలోప ముండదు. ధ ర్మ ము నాలుగు పాదముల నడచుచుండును, క్రియ వికల్పయము లుండవు; వ్యాధులు లేవు. ఫలాభిసంధి కలిగియుండు యజ్ఞ క్రియలు లేవు. అసూయ, దర్పము, భయము, ఈర్ష్య, విగ్ర హము, సంతాపము మొదలైనవి లేవు, ఆ కాలమున నారా యణుడు శుక్లస్వరూపుడు. చతుర్వర్ణములవారు స్వధర్మ నిర తులై పృధగ్ ధర్మాలై నను ఏక వేద పరులైయుందురు. "నచై షాం స్త్రైథునోధర్మో బభూవ భరతర్షభ, సంకల్పా దేవ చై తేషా ముపపద్యతే" అను శ్లోకమువలన ఈ కాల మున సంకల్పమాత్రము చేతనే సంతానోత్పత్తి కలుగునని తెలియుచున్నది.

త్రేతాయుగమందు పన్నెండులక్షల తొంబదియారు వేల సంవత్సరము లుండునట. ఇందు ధర్మమునకు పాద లోపము కలుగును. ఈ కాలమున నారాయణుడు రక్తవర్ణుడు. నరులు సత్యనిష్ఠులై, క్రియాధర్మ పరాయణులై యజ్ఞ యాగాదులందు ప్రవర్తిల్లుదురు "తత స్త్రేతాయుగే కాలే సం స్పర్శా జ్జాయతే ప్రజా। నష్యభూ న్నైథునో ధర్మో తేషా మపి జనాధిప". ఈ కాలమున కేవల స్పర్శవలన సంతానము కలుగునని చెప్పబడినది.

ద్వాపర యుగమున ధర్మమునకు ద్విపాద లోపము. ఇందు యెనిమిది లక్షల నాలుగువేల సంవత్సరములుండునట.

ఈ కాలమున నారాయణుడు పీతవర్ణుడు. వేదము నాలుగు భాగములుగ నుండును. కావున ఈ కాలము లో కొందరు చతుర్వేదులు, కొందరు త్రివేదులు, కొందరు ద్వివేదులు, కొందరు ఏకవేదులు. వేద మొక్కటిగానున్నను అది అర్థము కాకుండుటవలన వేదము నాలుగుముక్కలు చేయబడినది. ఈ కాలమున కొందరు సత్యస్థితులు, కొందరు సత్యభ్రంశులై దుఃఖము నొందుచుందురు ; మరికొందరు స్వర్గకాములై యజ్ఞాదు లొనరించుచుందురు, అంధకులు, గుహ, పులింద, శబర, మద్రక, కాంభోజ, గాంధార, కిరాత, బర్బరులగు పాపజాతులు, పూర్వము లేనట్టివారు, త్రేతాయుగమునుండి వృద్ధి పొందుచుందురు. "ద్వాపరే మైథునోధర్మ: ప్రజానా మభవ న్నృప" - గ్రామ్యకీయ ఈ కాలమున సంతానప్రద మైనది. ఈ కాలమున ప్రజలు తపోదానప్రవృత్తులై రజోగుణ ప్రధానులై యుందురు.

చివరిది కలియుగము. ఇందు నాలుగులక్షల ముప్పది రెండువేల సంవత్సరము లుండును. ధర్మము ఏకపాదమున నుండును. నారాయణుడు ఈ యుగమున నల్లనివాడు. ఆధి వ్యాధులు, కామ క్రోధములు ఎక్కువగ నుండును. ఈ కాలమంతయు ఉపద్రవములతో నిండియుండును; క్షుద్భయము మెండు; అనృత మాడువారల సంఖ్య అధికము ; బ్రాహ్మ ణులు సర్వభక్షకులు, శూద్రకర్ములు ; శూద్రులు ధనార్జ కులై జపపరాయణులై యుందురు. అన్న విక్రయము జన పదములం దుండును. స్త్రీలు శరీరవిక్రయ మొనరించుదురు.

"కరభారభయాదీభీతా గృహస్థా పరిమోషకాః" పన్ను లెక్కువగుటవలన అందరు పన్ను లెగవేయు తలంపులో నుందురు. మునివేషధారులైన జనులు నఖ రోమాదులను ధరించి వాణిజ్యమును చేయుచుందురు. " కూటమానైశ్చ పణ్యం విక్రీణతే జనాః" దొంగతూకములతో సరకుల నమ్ము దురు; జనులు అల్పాయుష్కులు; పదిపన్నెండు సంవత్సర ముల పురుషులకు సంతానము కలుగుట, పదహారేండ్లకు జుట్టు నెరయుట, ఎనిమిదేండ్ల స్త్రీలకు గర్భము కలుగుట మొద లగునవి కలుగును. పెద్దవారు ఏర్పాటుచేయు పెండ్లిండ్లు ఉండవు. స్త్రీలు స్వయంగాత్రు లగుదురు; లోకమంతయు ఏకవర్ణమగును. శిష్యులు గురువునకు శుశ్రూష నొనరించరు; శిష్యులకు సఖులుగా గురువు లుందురు. ఈ కాలమున ఆంధ్ర, శక, పుళింద, యవన, కాంభోజ, బాహ్లీక, శూర, అభీర మొదలగు మ్లేచ్ఛరాజులు, అసత్యవాదపరాయణులు, ఇది వరలో లేనివారందరు లోకమున నుందురు.

ఆంధ్ర ద్రవిడాది జాతులు

సృష్టియంతయు బ్రహ్మనుండి కలిగినది. అటుల పృథ మనున సృజింపబడినవారు బ్రాహ్మణులు; వారు చేయు పనులవలన వారిలో గోత్రికానాత్వ మేర్పడినది. మొదట అంగిరస కాశ్యప వశిష్ట భృగు ఋషుల గోత్రములు నాలుగు మాత్రమే యుండెడివట. తరువాత సంఖ్య పెరిగినది. "నవి శేషోఽస్తి వర్ణానాం సర్వం బ్రాహ్మమిదం జగత్" వర్ణము

లలో విశేషములేదు. జగత్తు అంతయు బ్రాహ్మమే. కాని కర్మవిశేషముల వలన బ్రాహ్మణులలో కొందరు క్షత్త్రియులైరి. కొందరు వైశ్యులైరి. కొందరు శూద్రులైరి. కామభోగ ప్రియా స్తీక్ష్ణాః క్రోధనాః ప్రియసాహసాఃత్యక్త స్వధర్మరక్తాంగా స్తే ద్విజాః క్షత్త్రితాంగతాః" తీక్ష్ణమైన వారును, క్రోధనులును, కామభోగప్రియులును, రక్తవర్ణులు నగు ద్విజులు క్షత్త్రియులైరి. పూర్వకాలమున పరిపాలకులు క్షత్రియులు. కావున రాజ్యము వారిది, దేశము వారిది. అందుచే వారిపేరు వారు పరిపాలించుచున్న దేశములకుకూడ వచ్చెను. ఈ భూమియంతయు ఇక్ష్వాకులదని రామాయణములో నున్నది. అది త్రేతాయుగమునాటిమాట. ఇప్పుడు మనదేశమునకు భరతదేశమని, భరతఖండమని, భరతవర్షమని వ్యవహరించుచున్నాము. దుష్యంతుని కుమారుడును, క్షత్త్రియుడునగు భరతునివలన మనదేశమునకు భారతదేశమని మనకు భారతీయులని పేరు వచ్చినది. భరతుడు ఏకచ్ఛత్రాధిపతిగా ఈ ఖండము నంతను ఏలియున్నందున ఇట్లు నామకరణము కలిగినది. భరతునకు పూర్వము మనదేశమునకు అజనాభుని పేరున అజనాభవర్షమని పేరుండెడిదని శ్రీమద్భాగవతమునందు కలదు. మహాభారతములోని క్షత్రియులు భీష్మాదులు ఒకరినొకరు 'భారత' అని సంబోధించుకొనుదురు. మనమిపుడు వర్ణవివక్ష లేకుండ ఒకొరినొకరు భారతీయులమని చెప్పుకొనుచున్నాము. ఈ నామము భరతుడను

క్షత్రియునివలన మనకు మనదేశమునకు వచ్చినది. "భరతా
ద్భారద్వాక్షత్రియేభ్యోనేదం భారతం కులం అపరేచ పూర్వేవై
భారతా ఇతివిశ్రుతాః." ఆది. అ. 74 శ్లో 131.

ఒక్కొక్క భూవిభాగమునకు ఒక్కొక్క రాజు ఉన్న
పుడు ఆ రాజుపేరు ఆ విభాగమునకు కలుగుచుండెడిది. బలి
అను క్షత్రియునకు అంగ, వంగ, కళింగ, పుండ్ర సుహ్మాలు
అను పుత్రులు కలరు. వారు పరిపాలించిన దేశములకు వారి
వారి పేర్లు వచ్చెను. అంగస్యాఽంగోఽభవద్రాజా వంగో
వంగస్య చ స్మృతః కళింగవిషయశ్చైవ కళింగస్యచస స్మృతః
పుండ్రస్య పుండ్రాః ప్రఖ్యాతాః సుహ్మాః సుహ్మస్యచ
స్మృతాః॥ యయాతికి దేవయానికి కలిగిన తుర్వాసుడను కుమా
రుని సంతతి యవనులు. యయాతికి శర్మిష్ఠకు కలిగిన అనువు
అను కుమారుని సంతతి మ్లేచ్ఛులు. ఆంధ్ర ద్రవిడాదులు
మ్లేచ్ఛులుగాను యవనులుగాను పరిగణింపబడిరి. క్షత్రియుల
నందరను వధింతునని పరశురాముడు వ్రతము గొనినపుడు
భయముచే క్షత్రియులు తమ ధర్మములను విడచి వృషలు
(శూద్రు) లైరి. పరశురాముని బెడద తొలగిన తరువాత
కూడ క్షత్రియులు తము క్షత్రియ ధర్మమును వదలి బ్రాహ్మ
ణులను సగౌరవముగ చూడకపోవుట చే వృషలత్వము నొందిరి.
"తతస్తు క్షత్రియాః కేచిజ్జామదగ్న్య భయార్దితాః వివిశు
ర్దుర్గాణి మృగా సింహార్దితా ఇవ॥ స్వవిహితం కర్మ తద్భ
యాన్నానుతిష్ఠతాంప్రజావృషలతాం ప్రాప్తా బ్రాహ్మణానా
మదర్శనాత్, ఏవంతే ద్రవిడాఽఽభీరాః పుండ్రాశ్చశబరై

స్సహ వృషలత్వం పరిగతా వ్యుత్థానాత్ ఋత్రధర్మ్మణఃఅశ్వ్వ. ప. అ. 29. శ్లో 96.

ఇట్లు వృషలత్వమ్ము పొందినవారిలో ద్రవిడాది ఋత్రి యులు కలరు. ద్రవిడులను ఋత్రియులు పరిపాలించిన దేశము ద్రవిడదేశము. అట్లే ఆంధ్రులను ఋత్రియులు పరిపాలించిన దేశము ఆంధ్రదేశము. కృష్ణుని కుమారులలో ద్రవిడుడని ఒకడున్నట్లుగా భాగవతము నందున్నది.

పైన ఉదాహరించిన వాక్యములబట్టి చూడగ ఆంధ్ర ద్రవిడాదులు ఋత్రియులని, వారు పరిపాలించిన దేశమునకు వారిపేరు వచ్చినదని కొంతకాలమునకు వారు శూద్రప్రాయులైరని తెలియుచున్నది.

ఈ కాలమున ప్రచారములోనున్న ద్రవిడజాతి వాదమునకు ద్రవిడ భాషావాదమునకు భారతములో చెప్పిన విషయములకు విరోధము కనబడుచున్నది. ఇప్పటి వాదములన్నియు విదేశీయుల పరిశోధనముల వలనను, వాటు ప్రోత్సహించిన దేశీయ పరిశోధనల వలనను కలిగినవి. కాని ద్రావిడులు ఋత్రధర్మ్మలను భారతవాక్యమును మన మంగీకరించిన ద్రవిడులు ఆర్య్యులకంటె భిన్నులను వాదము నిరస్తమగుచున్నది.ఆంధ్ర ద్రవిడాదులు పూర్వ్వమునుండిఉన్నవారే. భారతములోని విష్ణు సహస్రనామములలో 'చాణూరాంధ్ర నిషూదనః' అని ఒక నామమున్నది. చాణూరుడను ఆంధ్రుని, మల్లుని విష్ణువు వధించెనని శంకరులు అర్థము చెప్పిరి.

ఆంధ్రులు రాజసూయయాగమునకు వచ్చిరి. గోదావరి, కృష్ణవేణి, కావేరి మొదలగు నదులపేర్లు భారతములో పలు తావుల కనుపించును. సహదేవుడు ఆంధ్రకళింగాది దేశము లను జయించెను. అర్జునుడు తన యాత్రలో అంగ వంగ కళింగ దేశములను చూచి మణిపురమునకు పోయినట్లు మూల మునం దున్నది. అక్కడ ఆంధ్రప్రస క్తి లేదుకాని నన్నయ భట్టు తన ఆంధ్రాభిమానమును, స్వస్థానాభిమానమును చూపించదలచి "శిష్టాగ్రిహారభూయిష్ఠమై ధరణీసురో త్తమా ధ్వరవిధానపుణ్యసమృద్ధమై పొలుచు వేంగీదేశమును చూచుచు అర్జునుడు వెళ్ళినట్లు వ్రాసెను.

పొండ్ర ఆంధ్ర ఓఢ్రులు మయసభను చూచిరి. మహీపాలు రందరు అనగ - పౌండ్ర ఓఢ్ర చోళ ద్రావిడ ఆంధ్ర సింహళ బర్బర మ్లేచ్ఛ పల్లవ దరద యవన శక హారహూణ చీన తుషార సైంధవ జాగుడ రమట హూణ తంగణ - ఇత్యాది దేశముల మహీపాలు రందరు పాండవ తేజోభయార్దితులై రాజసూయమునకు వచ్చిరి. కర్ణుడు ఆంధ్రాదులగు రాజు లనేకులను జయించెను. మహాభారత యుద్ధములో ఆంధ్రులు అనగ ఆంధ్ర క్షత్రియులు పాల్గొనిరి. కొందరు కౌరవపక్షమున పోరాడినట్లున్నది. కృష్ణుడు కర్ణుని పాండవ పక్షమునకు రమ్మని, అట్లు వచ్చినయెడల ద్రౌపది వానినిగూడ భర్తగా అంగీకరించునని ద్రవిడాంధ్రకుంతలాది సైన్యములు వాని నపుడు కొలుచుచుండునని చెప్పెను. కావున ఆంధ్రులలోను ద్రవిడులలోను కొందరు కౌరవపక్ష

మున,కొందరు పాండవ పక్షమున పోరాడిరని చెప్పవచ్చును. అశ్వమేధయాగసమయమున విసర్జింపబడిన అశ్వములను అర్జునుడు వెంబడించి ఆంధ్రులను బయించెను. వీటి ననుసరించిన ఆంధ్రద్రావిడులు క్షత్రియులని వారు పరిపాలించు చున్న ప్రదేశమునకు వారివారి పేరువచ్చినదని స్పష్టమగు చున్నది.

ద్రావిడులు అనార్యులని, వారిభాష ద్రావిడభాష సంస్కృతమునకంటె భిన్నమని చెప్పుట పరిపాటి అయిపోయినది. పాశ్చాత్యగ్రంథము లన్నియు ఇట్లేబోధించుచున్నవి. సృష్టి యంతయు బ్రాహ్మమని ధర్మప్రలోపమువలన తదితరవర్ణములు కలిగినవని,అట్లే ద్రవిడాదులు వృషలత్వము నొందిరని చెప్పు నట్టి మహాభారతవాక్యము లీవాదమునకు విభూతము కలిగించు చున్నవి. ఆర్యులని చెప్పబడు బ్రాహ్మణాదులలో కొందరు పంచద్రావిడులలో లెక్కించబడుట ఈ సందర్భములో గమనించ వలసియున్నది బహుశః ద్రావిడదేశమునం దుండుటచే వీరికి పేరువచ్చి యుండవచ్చును.

విశ్వామిత్రుడు వశిష్ఠుని కామధేనువును బలాత్కార మున తీసికొనిపోవుచున్నప్పుడు అధేనువు అనేకములగు మ్లేచ్ఛ జాతులను సృజించినది 'ఉసృజ న్మ్లేవాన్ పుచ్ఛా త్ప్రసవా ద్ద్రావిడాన్ శకాన్ యోనిదేశా చ్చ యవనాన్ పార్శ్వతః కిరాతాన్ కాంభోజన్ సింహళాన్ బర్బరాన్ వశాన్ చిబుకాం శ్చ పుళిందాం శ్చ చీనాన్ హూణాన్ సకేరళాన్ ససర్జ ఫేనత స్సా గా స్మ్లేచ్ఛాన్ బహువిధానపి' దాసిడ

కేరళాది మ్లేచ్ఛజాతులను తనయొక్క శరీరము లోని వివిధభాగములనుండి కామధేనువు సృజించినదని భారతము. శ్వేత జాతులు నందినీధేనువునకు రుండ అను వృషభమునకు పుట్టినట్లును, ఈజాతులకు 'గౌరుండ' అను పేరు కలిగినట్లునూ భవిష్య పురాణమునందున్నది. ప్రకృతమగు విషయమేమనగ మనదేశములోని వివిధ ప్రాంతములకు ఆయారాజుల పేర్లు పెట్టబడినవని చెప్పుటయే. భారతదేశవాసులు భారతీయులైనట్లు, భారతదేశములోని దక్షిణ ప్రదేశవాసులు ద్రావిడులైరి, ఆంధ్రప్రదేశవాసు లాంధ్రులైరి; కళింగ ప్రదేశవాసులు కళింగులైరి. ఇట్లే ఇతరప్రదేశములకు గూడ పేర్లు కలిగినవి.

ద్రవిడ భాషావాదము-

ద్రవిడభాష యొకటి ప్రత్యేకముగ ఉన్నదని, అందుండి తమిళాంధ్ర భాషాదులు జనించినవని, ఈ భాషకును సంస్కృతమునకు సంబంధములేదని చెప్పుట ఇప్పటి నాగరిక లక్షణము. కాని పైన వ్రాసినట్లు మన దేశమునందు పూర్వమనేకములగు అపభ్రంశ భాషలున్నవి సంస్కృతమునుండి అపభ్రంశమందిన భాషలలో తమిళము, ఆంధ్రము మున్నగు భాషలున్నవని మన ప్రాచీనులు భావించెడివారు. సంస్కృతముతో సమానమైన అక్షర సమామ్నాయమును కలిగియున్న భాషలు సంస్కృత భాషకంటె భిన్నములని చెప్పుట సమంజసము కాదు. ఆంధ్రభాషలోని అకారాదిక్షకారాంతవర్ణములును, సంస్కృతములోనున్న వర్ణములును సమానములే.

హ్రస్వ ఎకారము హ్రస్వ ఒకారము ఆంధ్రమునందధికము. అ ఇ కలియుటవలన వీర్పడిన ఎకారము అ ఉ కలియుటవలన వీర్పడిన ఓకారము సంయుక్తాక్షరములు.

ఇవి సంయుక్తాక్షరములగుటవలన, హ్రస్వముగ కాక, సంస్కృతమునందువలె దీర్ఘముగ పరిగణింపబడుట న్యాయ్యము. తమిళమునందు ఒకొక్క వర్గలో మొదటి రెండు అక్షరములు తప్ప మిగిలినవి లేవు; (గ్రంథలిపిలో మాత్రము అన్నియున్నవి.) లేనంత మాత్రమున ఈభాష సంస్కృత జన్యము కాదని చెప్పజాలము. సంస్కృత శబ్దము కష్టము కావున అందరు సరిగా పలుక లేక తప్పులుగా పలుకసాగిరి. కొంతకాలమునకు ఈవిధముగ అపభ్రంశమొందిన భాషలు ప్రత్యేక భాషలై ప్రాకృత భాషలై యుండవచ్చును. గ్రీకు లాటిన్ భాషలలోను నివలన జనించినపాశ్చాత్య భాషలలోను, మన దేశమునందున్న భాషలలోను అకారమే ప్రథమాక్షరము. 'అకారోవై సర్వావాక్' అకారమే సర్వవాగ్రూపమని అది బ్రహ్మముఖమునుండి తొలుతగ వెలువడినదని శ్రుతి. అకారమునుండి తదితర వర్ణములు కలిగినవి. గ్రీకుభాషకు సంస్కృత భాషకు ప్రాచీనమగుభాష ఏదియో యొకటి పూర్వమునుండి యుండవలెనని పాశ్చాత్య భాషాశాస్త్రవేత్తలు భావించుచున్నారు. కాని సంస్కృతము సర్వప్రాచీనమనుభావము వారి మనసులలో ఇముడలేకున్నది. మన పూర్వుల అభిప్రాయమున భాష అనగ సంస్కృతము, అదియే ప్రాచీన తమమైన భాష. అందలి ప్రత్యక్షరము మంత్రాత్మ

కము. ప్రత్యక్షరమునకు సృష్టికి సంబంధమున్నది. మంత్ర శాస్త్ర మంతయు ఈ అక్షరములపై ఆధారపడియున్నది. 'సోఽక్షర సమామ్నాయో వాక్ సమామ్నాయః పుష్పితః ఫలిత శ్చంద్రతారకావ త్పతిమండితో వేదితవ్యో బ్రహ్మ రాశిః;' ఈ అక్షర సమామ్నాయము పుష్పితమై ఫలితమై చంద్రతారకలవలె అలంకృతమైయున్న బ్రహ్మరాశియని గ్రహించవలెనని మహాభాష్యకర్త పతంజలి వ్రాసెను.

తేజోమయీవాక్-వాక్కు తేజోమయమని ఉపనిషత్తులు చెప్పుచున్నవి, కుండలి పంచాశద్వర్ణ రూపిణియగు శక్తియని, వర్ణములు సుషుమ్నారంధ్ర నిర్గతములై కంఠాదికరణ ద్వార మున వెలువడుచున్నవని మంత్రశాస్త్రగ్రంథములుఘోషించు చున్నవి. సరస్వతీదేవికి దక్షిణ పార్శ్వమున సంస్కృత భాషయు వామపార్శ్వమున ప్రాకృత భాషయు ఉన్నట్లుకూడ ఆ గ్రంథములు చెప్పుచున్నవి. వర్ణమాల సృష్టిస్థితిలయకరియని శంకరులు ప్రపంచసారమున వ్రాసిరి.

దైవమొకడు కలడని, అతడే సృష్టిని గావించెననెడి ఆస్తికుల దృష్టిలో భాషదైవనిర్మితము. లోకములో శిశువులకు మాటలు నేర్పినగాని రాకుండుట మనము గమనించు చున్నాము. అట్లే ప్రథమముగ సృజింపపడిన వారికి దైవమే అవ్యక్తముగ లోపలనున్నట్టి వాక్కును వ్యక్తమొన రించి యుండవచ్చును. 'దైవీంవాచ మదినయంత దేవాః తాం విశ్వరూపాః పశవో వదంతి' దైవనిర్మితమగు వాక్కునే నానారూపులగు జనులు పలుకుచున్నారని శ్రుతి. 'దైవీ'

సాక్ష- అపభ్రంశమొందగ అనేక మానవభాషలుద్భవించెను. పశు పక్ష్యాదులకుకూడ వాటివాటి భాషలు, సంకేతములు వాటికి కలవని మనప్రాచీన గ్రంథములు తెలియజేయు చున్నవి. ప్రాణము కలిగియుండుట ప్రాణిలక్షణము; జన్మ వృద్ధిక్షయములు కలిగియుండుట ప్రాణలక్షణము. కావున ప్రాణి కోటి అంతయు ఒక్కటే. అందుచే ప్రథమ సృష్టియందు ఒక వృక్షము, ఒకపక్షి, ఒక సర్పము, ఒక మనుజుడు సహోదరు లగుట మన పూర్వగ్రంథములలో కనపించుచున్నది. ఇప్పు డిటువంటి విడ్డూరములు సంభవించుటలేదు కావున మన మావిషయములను నమ్మలేకున్నాము.

కులములలో సాంకర్యము

భారతకాలము నాటికే వర్ణములలో పరస్పర సంప ర్కమువలన వర్ణసంకరము కలిగినది. బ్రాహ్మణుడుగపరిగణింప బడుచున్న మతంగుడను ముని తన బండికి రెండుగాడిదలను కట్టి తోలుచుండెను. అందులో ఒకటి తల్లి, రెండవది పిల్ల. బండితోలుచు మతంగుడు పిల్లగాడిదను ముల్లుకర్రతో నెత్తురు వచ్చునట్లు పొడువగ అది తల్లితోచెప్పి మొరపెట్టుకొనెను. అపుడు తల్లిగాడిద ఇట్లనెను. 'బ్రాహ్మణే దారుణం నాస్తి మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే' 'ఇతడు చండాలుడు. బ్రాహ్మ ణునియందు ఇంత క్రౌర్యముండదు. బ్రాహ్మణుడు సర్వ భూతములకు మిత్రుడు' అని చెప్పెను. గాడిదమాటలు మతం గుని కర్థమయ్యెను. అపుడాతడు గాడిద కాళ్ళుపుచ్చుకుని

తానెన్నుచండాలుడయ్యేకో చెప్పవలయునని ప్రార్థించెను. బ్రాహ్మణి యగుతల్లికి ఒక నాపితునకు (మంగలికి) మతంగుడు జనించెనని గాడిదచెప్పగ అతడు తన జన్మరహస్యమును తెలుసుకొని బ్రాహ్మణత్వము కొరకు తీవ్రముగా తపసుచాచరించెను, కాని ఆజన్మమునందే బ్రాహ్మణత్వము లభ్యము కాదని ఇంద్రుడు వానికి చెప్పెను. క్షత్రియుడగు విశ్వామిత్రుడు బ్రహ్మర్షి అగుటకు తగినంత కారణమున్నది. బుచీకుడు ఒక పాత్రములోనిచరువు (యజ్ఞపాయసము) ను క్షత్రధర్మము తోను, ఒక పాత్రలోని చరువును బ్రాహ్మణ ధర్మముతోను అభిమంత్రించెను. వానిభార్య పుచ్చుకొనవలసిన బ్రహ్మతేజముతో నింపిన చరువును వాని అత్తగారు పుచ్చుకొనినందున క్షత్రియ గర్భమున జనించిన విశ్వామిత్రుడు, నిక్కముగా బ్రహ్మతేజోవర్థితుడగుటచే, బ్రహ్మర్షి అగుట కవకాశము కలిగెను. బ్రాహ్మణజన్మము బ్రహ్మజ్ఞానసాధనము కావున అది శ్రేష్ఠమని పూర్వులు పలికిరి. లౌకికవ్యవహారములందు, అనగ ధనార్జనయందు, ప్రాకృతవిషయోపభోగసామర్థ్యమందు, బుద్ధిసంపదయందు ఇతర వర్ణములవారు బ్రాహ్మణులతో తుల్యులు కావచ్చును అధికులుకావచ్చునని మన గ్రంథములు చెప్పుచున్నవి. "బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణః" బ్రహ్మజ్ఞానము కలిగినపుడే నిక్కముగ ద్విజుడు బ్రాహ్మణుడగును. ఇట్టి బ్రహ్మజ్ఞానము జన్మమున బ్రాహ్మణుడైనవానికి సాధ్యమగునని చెప్పుచు మన పూర్వులు అనేకములగు కఠోరనియమములను బ్రాహ్మణులకేర్పరచిరి.

బ్రాహ్మణులలో మంత్రిజ్యేష్ఠులు, క్షత్రియులలో బల జ్యేష్ఠులు, వైశ్యులలో ధనజ్యేష్ఠులు, శూద్రులలో వయో జ్యేష్ఠులు అధికులని భారతమునందున్నది.

బ్రహ్మజ్ఞానమునకు బ్రాహ్మణ జన్మ మావశ్యకమని చెప్పుటకు భారతమునందు మరియొక ఉపాఖ్యానమున్నది. వ్యాసుడు సర్వజ్ఞుడగుటయేగాక సర్వశరీరిభాషాజ్ఞానము కల వాడైకూడ నుండెను. ఒక రథమువచ్చుచుండగ ఆధ్వనిని విని భయమొంది ఒక కీటకము దారినుండితొలగుటకై పరుగిడు చుండెను. వ్యాసుడా దారిని పోవుచు, ఆ కీటకమునొక్క-భాషనెరిగిన వాడగుటచే దానితో "నీవెంబులకింత త్వరపడు చుంటివి. నీ వొక కీటకమవు శబ్దస్పర్శరూప రసగంధముల భోగముల నెరుగవు. మరణమనగ నీకుభయమేల; ఇట్టి అధ మపు జన్మము పోయినయెడల సంతసమొందవలయును గాని భయమునొందుటకు కారణము లే"దని చెప్పెను.అంతట ఆ కీట కము "తాను పూర్వజన్మమున వడ్డీవ్యాపార బ్రతుకుచున్న జనుడ ననియు, మంచిపనులు ఎన్నడు చేయులేదనియు, ఒక్క-సారి మాత్రము ఒక్క-అతిథికి సగౌరవముగ భోజనమిడియున్నందున పూర్వజన్మజ్ఞానము కలిగి యుంటినని చెప్పెను.శకటము క్రింద పడిమరణించిన యడల మంచిజన్మము ననుగ్రహించెదనని వ్యాసుడుచెప్పిన మీదట ఆ కీటక మట్లు మరణించి క్షత్రియు జన్మమెత్తి క్రమముగ బ్రాహ్మణ జన్మమెత్తి వ్యాసానుగ్రహ మున బ్రహ్మజ్ఞానము నొందెను. బ్రహ్మమనునది లేదని మన

మిపుడు రుజువుచేయ కలిగిన బ్రాహ్మణ జన్మమునకే నిమిత్తము లేకుండపోవును.

పైన వ్రాసినట్లు భారతమునాటికే జాతిసంకరము ఎక్కువగ నున్నట్లున్నది. పరశురాముడు క్షత్రియులను 21 సార్లు వధింపగ క్షత్రియస్త్రీలు బ్రాహ్మణ సాహాయ్యమున సంతానము గాంచిరి. సాంకర్యమెక్కువగ నుండుటచే నిక్కమగు బ్రాహ్మణుడెవడో తెలుసుకొనుటట్లు అని ప్రశ్నవచ్చినపుడు సత్యము, క్షమ, దమము, తపము మొదలగు సాత్త్విక గుణములు కలవానిని బ్రాహ్మణునిగా గుర్తెరుగవలెనని భారతములో చెప్పిరి. మరియొకచోట గరుత్మంతునకు వాని భోజన పదార్థములను గురించి వాని తండ్రియగు కశ్యపుడు చెప్పవలసి వచ్చినది. గరుడునకు అమితమగు భోజనముకావలయును. అన్నియును తినవచ్చునుగాని బ్రాహ్మణుని మాత్రము తినవలదని కశ్యపుడు చెప్పెను. బ్రాహ్మణుడైనది కానిది తెలియుటట్లు అని గరుత్మంతుడు ప్రశ్నించినపుడు బ్రాహ్మణుని మ్రింగిన గొంతులోమంట మండునని కశ్యపుడు చెప్పెను.గరుడుడు ఒక పెద్ద చెట్టును దాని నవలంబించియున్న ప్రాణి సమూహముతోసహా మ్రింగుచుండగ అందులో ఒక బ్రాహ్మణుడు ఉండుటచే గరుడునకు కంఠమందు మంట మండెను. అపుడతడు బ్రాహ్మణుడని గరుడుడు గ్రహించి అభక్ష్యమగు వానిని తీసి అవతల పారవైచి మిగిలిన వారిని భక్షించెను. అనగ కొరికి మ్రింగి చూచినగాని బ్రాహ్మణుడైనది కానిది ఆ కాలమునకే తెలుసుకొనుటకు కష్టమైనది.

మద్ర బాహ్లీక దేశములు:— ఆర్యులును, మ్లేచ్ఛులును. వీరిద్దరి మిశ్రణమువలన కలిగినవారునగు జనులు గంగా సింధు సరస్వతీ నదీ ప్రాంతములందుండిరి. యవనకాంభోజాది మ్లేచ్ఛజాతులు కామధేనువగు నందినివలన ఉత్పన్నులైరని భారతము. వేనుని శరీరమునధించుచుండగ నిషాదాదిజాతులు, వ్లగ పొట్టిగనుండుజాతులు కలిగినవి. వీరందరు వింధ్య నివాసులు. మద్ర (పంజాబు), సింధు, బాహ్లీక (బలూకిస్థాన్) దేశములు పంచనద ప్రాంతములోనివి. మద్ర బాహ్లీక ఆరట్టశబ్దములు పర్యాయపదములుగా భారతమునందు ప్రయోగింపబడినవి. ఇక్కడ ఉన్న జనులు భారతకాలమునాటికే మ్లేచ్ఛులు. శల్యుడు మద్రదేశమునకు రాజు. అర్జునునితో కర్ణుడు పోరు నపుడు శల్యుని రథసారథిగ పెట్టుకొని పోరు సలుపునని గర్హించిన ధర్మరాజు శల్యునితో కరుని తేజోవధమునా సమయమున చేయవలయునని చెప్పగ అతడందులకు ఒప్పుకొని యుద్ధ సమయమున కర్ణుని నిందించ మొదలిడెను. కర్ణుడు కొంతసేపు ఓపికపట్టి చివరకు ఆగలేక శల్యుని మద్రదేశస్థులను తీవ్రముగ నిందించెను. "మద్రదేశస్థులు దుర్మార్గులు. ఋజుత్వము లేని వారు. వావివరుసలు లేకుండ స్త్రీ పురుషులు అన్యోన్య సంసర్గము నొందుదురు. వీరు స్వైరవర్తనులు అసంబద్ధముగ పాడుచు, నృత్యమొనరించుచుందురు. ఇట్టివారితో సాంగత్య మొనరించరాదు. సాంగత్య మొనరించినవారు కూడ పతన మొందుదురు. శల్యా! అథర్వణమంత్రాదులచే వృశ్చిక విషమును హరించునట్లుగ ఏ విషమును నా మాటలచే హరింతును. వినుము. దుస్తులను ఎగురవేయుచు మీ స్త్రీలు కామ

మోహితులై నర్తింతురు. ఒంటెపిల్లలవలె నుండి నిలచి మూత్రవిసర్జన మొనరింతురు. అట్టివారికి పుట్టిన నీవు ధర్మము నెట్లు పలుకగలవు? సువీరకమును (మద్యమును) ఇమ్మని ఒక రడుగగ మద్రవనిత ఒకతె తన పిరుదులపై చేతులు పెట్టు కొని "పతి నిత్తును, పుత్రినిత్తును, సువీరకమును మాత్ర మియ్యను" అని పలికినట. మద్రదేశ స్త్రీలు బృహత్కా యులు. గౌరవర్ణులు. కంబళధారులు. నష్టశౌచులు. మద్రసింధు సౌవీరక దేశస్థులకు ధర్మము తెలియదు. శతద్రు విపాశ ఇరావతి చంద్రభాగ వితస్తలు అను పంచనదుల మధ్యను, సింధునది మధ్యనున్న దేశము బాహ్లీకదేశము. ఈ దేశమును శ్రోత్రి యులు వర్జింపవలెను. ఇక్కడిస్త్రీలు వినాసస్థులై, మత్తులై నృత్య మొనరించుచు ఖరముల యొక్కయు ఉష్ట్రముల యొక్కయు నినాదములతో సమములగు శబ్దములను చేయుచు హే, హతే, హే, హతే అను హాహాకారములతో పలుకుచు కామచారులై ప్రవర్తింతురు. ఇక్కడివారు వరాహకుక్కుట గర్ధభగోమాంసములను భుజింతురు. ఒంటెపాలు గాడిదపాలు త్రాగుదురు బహి, హీక అను ఇద్దరు పిశాచులకు పుట్టిన వారు బాహ్లీకులు. వీరు ప్రజాపతివలన సృజింపబడినవారు కారు. బాహ్లీక దేశమునందు బ్రాహ్మణుడై యున్నవాడు, క్రమముగ క్షత్రియుడై వైశ్యుడై శూద్రుడై మరల బ్రాహ్మణుడగును. "క్షత్రియస్య మలం భైక్ష్యం బ్రాహ్మణస్యానృతం మలం మలం పృథివ్యా బాహ్లీకాః స్త్రీణాం మద్రస్త్రియో మలమ్" భిక్షావృత్తి నవలంబించిన క్షత్రియులు క్షత్రియులలో మలపాయులు, వ్రతమొనరించని

బ్రాహ్మణుడు క్షత్రియులలో మలపాయుడు, మనుష్యులలో బాహ్లీకులు మలపాయులు, స్త్రీలలో మద్రస్త్రీలు మలపాయులు. "బ్రాహ్మ్యం పాంచాలాః కౌరవేయాస్తు ధర్మ్యం, సత్యం మత్స్యాః శూరసేనాస్తు యజ్ఞం ప్రాచ్యా దాసా వృషలాదాక్షిణాత్యాః స్తేనా బాహ్లీకాః సంకరా వై సురాష్ట్రాః" పాంచాలదేశపు వారు బ్రాహ్మధర్మపరులు, కౌరవేయులు ధర్మపరులు, మత్స్యదేశస్థులు సత్యపరులు. శూరసేనులు యజ్ఞపరులు. ప్రాచ్యదేశస్థులు దాసులు. దాక్షిణాత్యులు శూద్రులు, బాహ్లీకులు దొంగలు, సౌరాష్ట్రదేశస్థులు సంకరులు. ఆరట్టదేశవాసులగు దొంగలు కొందరు సాధ్వియగు ఒక స్త్రీని ఎత్తుకొనిపోవగ ఆమె వారి దేశమున స్త్రీలందరు కులమోషకులగుదురని, ఆ దేశము అనార్యదేశమగునని శపించినది.అట్టిదేశమునకు రాజగు నీవు జనుల పాపములలో షడ్భాగమును పొందుదువు"

కర్ణుడీ మాటలను కోపముతో చెప్పిన మాట వాస్తవమేగాని ఆ వాక్యములలోని యాథార్థ్యమును శల్యుడు కాదన లేకపోయెను. ఎక్కడో కొందరు దుష్టులైనంతమాత్రమున మద్రబాహ్లీకములలోనున్నవారందరు దుష్టులని ఆక్షేపించుటకు వలనుపడదని శల్యుడు చెప్పెను. పంజాబు దేశమిప్పుడు దక్షిణపార్శ్వముకంటె అవైదికాచారపరముగా కన్పించుచున్నమాట పలువురు చెప్పుచున్నారు. ఇపుడేకాదు, భారతకాలమునాటికే అట్లుండెనని తెలియుచున్నది.

వేద వ్యాసుడు

కురుపాండవయుద్ధమును మహా భారత గ్రంథ రూపముగ రచించిన వేదవ్యాసుడు కురుపాండవులకు మూలపురుషుడైయుండెను. ఏకరూపముతోనున్న వేదములను వ్యస్తముగ నాల్గువిధములుగ విభజించి ఇతడు వేద వ్యాసు డయ్యెను. ఇతడు పూర్వకల్పమున అపాంతరతముడను ఋషి. నారాయణుని అంశమున వ్యాసుడై జనించెను. పరాశరుడను ఋషి తానెక్కిన పడవను దాటించుచున్న సత్యవతిని చూచి మోహించి నిజమహిమచే నితరులకు కను బడకుండ మంచు తెరను కల్పించి, ఆమెకు కన్యాత్వము చెడ కుండ వరమిచ్చి ఆమెను పొందగ వ్యాసుడు జన్మించెను. ఇతడు ద్వీపము నందుపుట్టిన వాడు గనుక ద్వైపాయనుడు; నల్లని వాడగుటవలన కృష్ణద్వైపాయనుడు; సత్యవతికి పుట్టి నందున సాత్యవతేయుడు; పరాశరుని పుత్రుడగుటచే పారాశరుడు.

పుట్టిన వెంటనే సద్యోజాతుడగు వ్యాసుడు తపమాచ రించుటకై తండ్రిని వెంబడించి పోవుచు 'నీవు తలచుకున్న పుడు నీ సన్నిధికి నేనువచ్చెదనని తల్లికి చెప్పెను, తరువాత సత్యవతి శంతనుని వివాహమాడెను.వీరి కుమారుడును కౌరవు డునగు విచిత్రవీర్యుడు క్షయవ్యాధిచే నిస్సంతుగ మరణించి నపుడు కుమారుడగు వ్యాసుని సత్యవతి స్మరించెను. తల్లి స్మరించి నంతనే వ్యాసుడు ప్రత్యక్షమై స్మరించుటకు కారణ మేమని అడిగెను. భీష్ముని ఉపదేశమున తాను స్మరించితినని నిస్సంతుగానున్న కౌరవకులమందు విచిత్రవీర్యుని భార్యలందు

నియోగమార్గమున సంతానమును కలిగించవలెనని తల్లి చెప్పిన వాక్యములను విని వ్యాసుడు తనతో కూడుటకు యోగ్యతను సంపాదించుకొనుటకై ఒక సంవత్సరము విచిత్ర వీర్యుని భార్యలు తపమాచరించవలయునని చెప్పెను. కాని అంతకాలవ్యవధి యున్నయెడల రాజ్య మరాజకమగునని, వెంటనే సంతానము కావలెనని తల్లి చెప్పినపుడు వ్యాసుడంగీకరించెను,

జడలు కట్టుకొనిపోయిన జుట్టును మాసమునుగడ్డమును, దీపములవలె వెలుగుచున్న నేత్రములను కలిగియున్న వ్యాసుని చూచి భరించలేక రాజపుత్రియగు అంబిక కనులు మూసు కొనెను.ఆకారణమున అంధుడగు ధృతరాష్ట్రుడామెకుపుట్టెను. ఇందుకు దుఃఖించి, అంధుడుగ నున్నవాడు రాజగుటకు వీలు కలుగదు కావున అంబాలికయందు మరియొక పుత్రుని ఉత్పాదించవలెనని వ్యాసుని సత్యవతి కోరెను. వ్యాసుని మునిరూపమును చూచి భీతికొంది అంబాలిక వివర్ణ మొందెను. అందుచే ఆమెకు కలిగిన కుమారుడు పాండుడను సార్థక నామము నొందెను. సత్యవతి మరల దుఃఖమునొంది జ్యేష్ఠ పత్నియందు,అంబికయందు మరియొకపుత్రుని పుత్రుని పుత్రుని ప

ఈ విధముగ కౌరవుల వంశమును నిలబెట్టుటకు వ్యాసుడు కారణమయ్యెను. ధృతరాష్ట్రుడంధుడైనందున పాండురాజునకు పట్టాభిషేకము కట్టిరి. సోదరులిరువురలో పాండురాజునకు ప్రథమముగ ధర్మరాజు పుట్టెను. కావున అతడే కురుపాండవులలో జ్యేష్ఠుడు; అందుచే రాజ్యార్హుడు. ధృతరాష్ట్రునిభార్యయగు గాంధారి రెండు సంవత్సరములు గర్భమును మోసెను కాని మోక్షము కలుగలేదు. ఈ దుఃఖమొక్కటేగాక సర్వలక్షణ సంపన్నుడగు ధర్మరాజును కుంతి కనుట గాంధారికి మరియొక దుఃఖకారణమైనది. ఇక ఓర్వ్ పట్టలేక ఆమె తన గర్భముపై బాదుకొనెను. అంతట గర్భమునుండి మాంస పిండము వెడలెను. వెంటనే వ్యాసుడక్కడకు వచ్చి ఆమె యీ విధముగ తొందరపడి యుండకూడదని చెప్పి నూరు ఘృత పూర్ణకుంభములను తెప్పించి పిండభాగముల నంచుం చగ నూరుగురు కుమారులు పుట్టిరి. తనకొక కూతురు కావలె నని గాంధారి కోరగ వ్యాసుడా మాంసపిండములలో మరి యొక భాగమును కల్పించి దానిని మరియొక కుంభమందుం చగ దుశ్శల అను కుమార్తె జనించెను. దుర్యోధనుడు భీమసేనుడు ఒక దినమునసే పుట్టిరి. పాండు ధృతరాష్ట్రులతోబాటు వ్యాసునివలన కలిగిన విదురునకు దేవకుడను రాజు యొక్క పుత్రికను, పారసవికన్యను (బ్రాహ్మణునకు, శూద్రస్త్రీకి కలిగిన దానిని) తెచ్చి భీష్ముడు వాని వివాహమొనరించెను.

మృగరూపములను ధరించి కామ వ్యాపారమున కాయత్తులైయున్న ముని దంపతులను పాండురాజు తన వేటలో

చంపియున్నందున అతడు కూడ అట్టి పరిస్థితిలో నున్నపుడు ప్రాణములను గోల్పోవునని వారు వానికి శాప మిచ్చిరి. అందుచే పాండురాజునకు సంతానము కలుగుట కవకాశము లేకపోయెను. అపుడాతడు కుంతిని పిలచి తన నియోగమున తపస్సంపన్నుడగు బ్రాహ్మణునివలన తనకు సంతాన ప్రదాన మొసరించవలెనని కోరగ ఆమె మొదట అంగీకరించ లేదు. కాని ధృతరాష్ట్ర పాండురాజులు ఆ విధముగనే పుట్టినవారని, పూర్వకాలమున స్త్రీలకు స్వేచ్ఛయుండెడిదని, ఉద్దాలకుడను మునియొక్క భార్యను, వాని యెదుటనే, ఒక బ్రాహ్మణుడు చేయిబట్టుకొని రమ్మని పిలువగ ఉద్దాలకపుత్రుడగు శ్వేతకేతు వాగ్రహమొంది స్త్రీలు వ్యభిచరించకూడదని నియమమొన రించెనని ఆఖ్యాయికను చెప్పి తన నియోగమున పుత్రోత్పా దనకై కుంతి ప్రయత్నించవలెనని తత్కాలోచితములగు వాక్యముల నతడు చెప్పినమీదట ఆమె ఒప్పుకొని దుర్వాసుని అనుగ్రహమున బడసిన వరమంత్రముచే కృష్ణుగ యముని, వాయుదేవుని ఇంద్రుని ఆహ్వానించి ధర్మరాజ భీమసేనార్జును లను కృష్ణుగ వారివలన పొందెను.

కుంతికి దుర్వాసుడిచ్చిన మంత్రమును మాద్రికికూడ ఇవ్వవలెనని కుంతిని పాండురాజు ప్రార్థేయపడగ ఆమె కొక్క పర్యాయము మంత్రదానమును కుంతి చేసెను. అశ్వినీదేవతల నిద్దరను మాద్రి ఆహ్వానించి వారివలన నకుల సహదేవులసు కుమారులను కనెను. మరియొకసారి మంత్రమును మాద్రికి ప్రసాదించవలెనని పాండురాజు కోరినపుడు తాను మోసపోతి

ననియు, ఒక్క మంత్రిప్రయోగమునందే ఇద్దర నాహ్వానించ వచ్చునను ఉపాయము తనకు తోచలేదనియు, ఇక తానివ్వ ననియు సపత్నిసహజమగు స్వభావముతో కుంతి మారుపల్కెను. లోకోత్తరులగు పుత్రులనుచూచి పాండురాజు తనివి తీరక ఇంకను పుత్రులు కావలెనని కోరగ నియోగమున మూడు సార్లకంటె ఎక్కువగ పుత్రులను పొందగూడదనియు, అంతకు మించి పొందిన స్త్రీ సాధ్వి కాదనియు, కుంతి చెప్పెను. ఒకనాడు సర్వాలంకృతయగు మాద్రినిచూచి పాండురాజు కామార్తుడై శాపవశమున ఆ స్థితిలో మరణించెను. మాద్రి వానితో సహగమన మొనరించెను. కుంతి కొడుకుల నైదుగురిని కనిపెట్టు కొని యుండెను.

నిజసంతానమగు ధృతరాష్ట్ర పాండురాజులందేగాక, రెండవ తరమువారియందుకూడ, విశేషముగ పాండవులందు వ్యాసుడు ప్రీతి కలిగియుండెను. పాండవులు వసవాస మొనరించుచు అనేకములగు ఇక్కట్లు పడుచున్నపుడు వ్యాసుడు వారి యొద్దకువచ్చి ముందు నారు మహాభోగముల ననుభవించుటరనియు, రాజసూయాశ్వమేధాది క్రతువుల నొనరించుటరనియు, చెప్పి వారి నోదార్చెను. పాండవులందరకు పాంచాలి భార్యగా ఉండదగినదని చెప్పి వానిని ద్రౌపదీ స్వయంవరమునకై పాంచాల నగరమునకు పొమ్మని వారికాతడు చెప్పెను. అయిదుగురు భర్తలుండుట పాడిగాదని పాంచాలరాజు ద్రుపదుడు వాదించినపుడు వ్యాసుడక్కడకే తెంచి, ఇట్టివి పూర్వవృత్తము లనేకములు కలవని వానికి నచ్చచెప్పెను.

రాజసూయమొనరించి రాజ్యమేలుచున్న ధర్మరాజు యొద్దకు వ్యాసుడు తన శిష్యులతో సహా వేతెంచి ధర్మజుని కారణమునను, దుర్యోధనాపరాధమునను పదమూడు సంవత్సరములలో యుద్ధము సంభవించుననియు, పృథివియందున్న క్షత్రియులందరు మరణింతురనియు,దీనికొరకై దుఃఖించవలదనియు, ముందు జాతకము చెప్పెను. తన మూలమున క్షత్రియ నాశము కలుగుననెడు వ్యాసవాక్యములను విని ధర్మరాజు దుఃఖమొంది తానే మరణించిన ఈపరిమాదము తప్పిపోవునని భావించెను. కాని వాని తమ్ములందరు అడ్డుపడి వాని నా నిర్ణయమునుండి మరలించిరి. ధర్మరాజు జూదమునందోడి పోయినతరువాత వాని నెక్కైనను హింసించవలెనని దుర్యోధన కర్ణ దుశ్శాసనులు తలచుచున్నపుడు వ్యాసుడువచ్చి ధృత రాష్ట్రునకు హితము చెప్పెనుకాని అతడు పుత్రస్నేహముచే పుత్రుని వాక్యమునే ఆదరించును.

భారతయుద్ధ మారంభించినపుడు వ్యాసుడు ధృతరాష్ట్రుని యొద్దకువచ్చి యుద్ధములో కౌరవులందరు మరణింతురని, అశేషజన నష్టమగునని యుద్ధమును చూడదలచిన దివ్యదృష్టి నిత్తునని చెప్పగ తాను జ్ఞాతివధను చూడలేనని ధృతరాష్ట్రుడు చెప్పెను. అపుడు వ్యాసుడు సంజయునకు దివ్యదృష్టిని ప్రసాదించెను.

యుద్ధానంతరము అపాండవమగుగాక అని అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాస్త్రమును నుపసంహరించవలెనని వ్యాసుడు చెప్పగ కృష్ణునికి పాండవులపై కోపము తగ్గకపోవుటచే అతడుప

సంహరించలేదు. ఆ యస్త్రమునకు ప్రతివిధానముగ బ్రహ్మ శిరోస్త్రమును ప్రయోగించిన పార్థుడు వ్యాసవాక్యముల నాదరించి తన అస్త్రము నుపసంహరించెను. పిమ్మట కృష్ణశప్తుడగు అశ్వత్థామ వ్యాసాశ్రమమునకు చేరెను.

యుద్ధములో పాండవులు గెలిచిన తరువాత జ్ఞాతివధకు తాను కారణమైనందున ధర్మరాజు వగచి తనకు రాజ్యమక్కర లేదనియు, తాను సంన్యాసియై అడవుల దిరుగుదుననియు, చెప్పినపుడు వ్యాసుడక్కడ ప్రత్యక్షమై ధర్మరాజు పట్టాభిషిక్తుడు కావలెనని బోధించును. ధృతరాష్ట్రుడు వనమేగదలచినపుడు ధర్మరాజు అడ్డుపడుచుండగ వ్యాసుడువచ్చి వానిని నివారించవలదని ధర్మరాజునకు బోధించును. యుద్ధములో చనిపోయినవారి నందరను స్వర్గలోకమునుండి ఆహ్వానించి, చిత్రపటములో చూపించినట్లుగ, వ్యాసుడందరికు వారినిచూపును. స్వర్గములోనున్న తమ భర్తలతోకూడి స్వర్గసుఖముల ననుభవించదలచిన స్త్రీలను గంగలో మునుగుమని వ్యాసుడు చెప్పినమీదట స్త్రీలందరు మునిగి స్వర్గపదవి నొందుదురు. వైశంపాయనుని వలన భారతకథను వినుచున్న పరీక్షిత్తు తన తండ్రిని చూడదలచి వ్యాసుని స్మరించగ వ్యాసుడు తన తపఃప్రభావముచే వానికి తండ్రిని చూపించును. ఈ విధముగ సమయము వచ్చినపుడు వ్యాసుడువచ్చి కురుపాండవులకు హితము చెప్పుచుండెడివాడు.

వ్యాసుడు భారతకథానాయకులకు జన్మమిచ్చి వారి కథను వ్రాసెను. ధృతరాష్ట్ర పాండురాజులు వానికి పుట్టిన

వారేగాని పరక్షేత్రమున కలిగినవా రగుటచే వ్యాసుడు పుత్రులనొందియు పుత్రులు లేనివాడయ్యెను. అందుచే పుత్ర సంతానముకొరకు మేరుపర్వతమునకుండి మహాదేవుని గురించి అతడు ఘోరమగు తపము నాచరించెను. శివుడు ప్రత్యక్ష మైనపుడు తనకు అగ్ని భూమి జల వాయ్వాంతరిక్షముల ధైర్య ముతో సమానమగు ధైర్యము, కలిగిన పుత్రుడు కావలెనని అతడు ప్రార్థించగ "అట్లే అగుగాక" అని దేవుడనుగ్రహిం చెను.

వ్యాస పుత్రుడు

అగ్నికొరకై అరణిని గ్రహించి వ్యాసుడు మథించు చుండగ ఘృతాచి అను అప్సరస వాని కగుపించెను. ఆమెను చూచి దైవయోగమున వ్యాసుడు కామార్తు డయ్యెను. ఘృతాచి శుకీరూపమున వ్యాసుని సమీపించెను. అన్య రూపము నొందిన దానిని చూచికూడ అతడు కామవశుడై యుండుటచే, యెంతప్రయత్నించినను విక్షేపము చెందియున్న వాని మనస్సు కుదుటబడలేదు. అరణి నతడు మథించుచుండ గనే వాని రేతస్సు అందు స్ఖలనమొందెను. శంక నొందకుండ అతడు మథించగ అందుండి శుకుడు పుట్టెను. శుకిని చూచు చుండగ పుట్టినవాడు కావున ఇతడు శుకుడు ; అరణియందు జనించినందున ఆరణేయుడు; వ్యాసుని పుత్రుడగుటచే వైయా సికుడు. ఇతడు పుట్టినవెంటనే పుష్పవృష్టి కురిసెను. గంగ మానవస్వరూపిణియైవచ్చి వానికి స్నానము చేయించెను. ఇంద్రాదులు కమండలువు మొదలగు కానుకల నిచ్చిరి.

పుట్టినవానికి వేదము లన్నియు స్ఫురించెను. వేదవేదాంగ భాష్యవేదియు, సరస్వత్యాశ్వాసుడు నగు వ్యాసుడు తన కుమారునకు గురువుగ బృహస్పతిని వరించెను. వానివలన సర్వశాస్త్రములను నేర్చుకొని శుకుడు మోక్షశాస్త్రమును నేర్చుకొనదలచి తండ్రికడచేరి తనకు పరమమగు మనశ్శాంతి కలుగునట్లుగ మోక్షశాస్త్రమును చెప్పవలయునని కోరెను.

తన యొద్ద యోగ సాంఖ్యములను తెలుసుకొ నిన పిమ్మట నిఖిలమగు మోక్షార్థమును గ్రహించుటకై వ్యాసుడు తన కుమారుని జనకమహారాజు యొద్దకు పొమ్మని చెప్పుచు,మానుషమార్గమున పాదచారివై,అహంకారరహితు డై పోవలెననియు,నిజప్రభావముచే అంతరిక్షమార్గమునపోవల దనియు, చెప్పెను.తండ్రిఆదేశానుసారముగ మేరువర్షమును, హరివర్షమును, హైమవతవర్షమును అతిక్రమించి చీన, హూణ దేశములనుదాటి ఆర్యావర్తమును చేరి శుకుడు విదేహనగర మునకు పోయెను. మిథిలానగరమునందు రాజద్వారమునన్న వారు మొదట శుకుని లోపలకు పోనివ్వలేదు.శుకుడు కోపించ కుండ అక్కడనే కూర్చొని ధ్యాననిమగ్నుడై యుండెను. ఆకలిదప్పులు లేక నిత్యధ్యాన మగ్నుడైయున్నవానిని చూచి ద్వారపాలకులలో నొకడు శుకుని లోపల ప్రవేశపెట్టెను. తృతీయకర్తవ్యమును దాటినపుడు మంత్రి శుకుని ఆహ్వానించి రాజగృహమునకు తీసికొనిపోయెను. అక్కడ స్త్రీ రత్నములు వానిని పరివేష్టించి నృత్యగానాదులతో వానికి వినోదము

కలుగజేయవలయునని ప్రయత్నించిరి కాని శుకుడా రాత్రిని ధ్యానముతో గడపెను.

మరునాడు జనకుడు వానిని యథావిధిగ పూజించి వచ్చినపని యేమని యడిగెను. తనతండ్రి సర్వవిద్యలను గ్రహింపచేసి ప్రవృత్తి యందుగాని నివృత్తియందుగాని తనకు సందేహమున్న యెడల జనక మహారాజువలన తెలుసు కొనవలెనని చెప్పెనని పలికి, మోక్షార్థమెట్లుండును? మోక్ష మెట్లుప్రాప్తించును? తపస్సు చేతనా జ్ఞానముచేతనా అనియు, నిర్ద్వంద్వ మగు జ్ఞానము కలిగిన వానికి గృహస్థాశ్రమమావశ్యకమా అనియు, శుకుడు ప్రశ్నించెను. లోకములు విచ్ఛేద మొందకుండ గృహస్థాశ్రమము చెప్పబడినదనియు, లోకము లోని జనులకు సాధారణముగ క్రమముగ నొక ఆశ్రమమును విడచి మరియొక ఆశ్రమమును ప్రవేశించగ మోక్షమందు ఇచ్ఛకలుగుననియు, శుద్ధాత్ముడైనవానికి ప్రథమాశ్రమమునసే మోక్షము సంభవించుననియు, జనకుడు చెప్పి ఇంకను ఇట్లు ఉపదేశించెను. "ఆత్మయందున్న జ్యోతినిచూడశక్యమగును." నిర్ద్వంద్వుడై, ఒకరిని చూచి ద్వేషించక, ఒకరిని చూచి భయమొందక, ఒకరికి తనవలన భయమును కలిగించక ఉన్నవాడు బ్రహ్మమగును. ఈర్ష్యను విడచి, శ్రవ్యదృశ్యములందు సమత్వమొంది, స్తుతి నిందలకు వశముగాక, లోహ సువర్ణములను సుఖదుఃఖములను ఏకరూపమున చూచుచు, అర్థానర్థములను ప్రియాప్రియములను జీవితమరణములను అభిన్నరూపముగ భావించుచున్నవాడు బ్రహ్మమై బుద్ధి

పరీక్షచేత నాత్మను దర్శించ కలుగును. నీ వట్టివాడవు 'న వినా గురుసంబంధం జ్ఞానస్యాధిగమః స్మృతః'- గురు సంబంధము లేకుండ జ్ఞానము కలుగదు. మహాజ్ఞానసంపన్నుడగు నీ తండ్రిని గురువుగ పొంది నీవు బ్రహ్మజ్ఞానము నొంది తివి. నీకు బంధువులు దనుబంధము లేదు; శోకహర్షములు, రాగద్వేషములు లేవు. నీవు మోక్షమార్గమునందే నడచు చుంటివి. నీ విజ్ఞానము నీ ఐశ్వర్యము అత్యధికము లైనవి. బాల్యముచేతనో భయముచేతనో నీ వింకను సంశయముల నొందుచుంటివి. నీవు బ్రాహ్మణత్వముయొక్క ఫలము నొం దితివి. మోక్షార్థము నీ యధీనమైయున్నది." ఇట్లు జనకుడు చెప్పినమీదట సర్వసంశయ నివృత్తిపొంది తాను నమ్ముచు చున్న మార్గము సరియైనదని గ్రహించి శుకుడు మరల తండ్రి కడకు చేరెను.

వ్యాసునకు శుకుడుగాక ఇంక నలుగురు శిష్యులు కలరు. వారు సుమంతు వైశంపాయన జైమిని పైలులను వారు. వీరందను వ్యాసునికడ కొకనాడు చేరి ఈ నలుగురను శుకుని తప్ప ఇతర శిష్యులను గ్రహించవలదని ప్రార్థించిరి. అనగ వారే లోకమందు వ్యాసవిధక్తమగు వేదమును, వేదార్థమును ప్రచారము చేయునట్లుగ ఆ కీర్తి ఈ అయిను గురకే దక్కునట్లుగ వ్యాసుని ప్రార్థించగ అతడనుగ్రహిం చెను. అంతట ఈ నలుగురు శిష్యులు మేరుపర్వతమునుండి దిగి, ప్రచారార్థము, ఆర్యావర్తమునకు వచ్చిరి. శుకుడొక్కడు మాత్రమే తండ్రిదగ్గర ఉండెను. కాని అతడు నిరంతరము

జ్ఞాననిష్ఠుడై యుండుటవలన వారున్న ప్రదేశమున బ్రహ్మ ఘోషము వినబడుటలేదు. ఒకనాడు నారదుడువచ్చి వారు వేదాధ్యయనము చేయవలెనని చెప్పగ తండ్రికొడుకులు కలసి అధ్యయన మొనరించుట కారంభించిరి. అపుడు ప్రచండ వాయువులు వీచుట కారంభింప అట్టి సమయమున బ్రహ్మ విదులు వేదాభ్యాస మొనరించరని చెప్పి వ్యాసుడు స్నాన మునకై అరణ్యగంగ కేగెను. ఇంతలో నారదుడు శుకుని తద్గురుని వచ్చి సంసారమునందు సుఖములేదని, మోక్ష మార్గము నవలంబించ వలెనని వానికి బోధించగ నతడు తండ్రి తిరిగి వచ్చిన తరువాత వానితోచెప్పి యోగమార్గము నవలం బించి వాయురూపుడై తేజోరూపుడై ఆదిత్యునియందు ప్రవేశించెను. పుత్రప్రేమచే వ్యాసుడు శుకుని అనుసరించి వెడలెను కారిలో, శుకుడు వచ్చినను సిగ్గుచెందక నగ్న ముగ మందాకినియందు స్నాన మొనరించుచున్న అప్సర సలు, వ్యాసుని చూడగనే తలయొక మూలను దాగుకొనిరి. మోక్షశాస్త్రమును చెప్పిన గురువునకు స్త్రీ పుంభేదదృష్టి కలదు. నేర్చుకొనిన శిష్యునకు అట్టి దృష్టిలేదు కనుక అతడు బ్రహ్మరూపుడయ్యెను. వ్యాసుడు తన కుమారుని కొరకు చింతించుచుండగ మహాదేవుడు ప్రత్యక్షమై 'నీవు కోరినట్లు వాఙ్మయాంతరితుడు రూపుడగు కుమారుని ఇచ్చితిని. నీ పుత్రుని కీర్తి సాగరములు, పర్వతములు నిలచి యున్నంతకాలము నిలచియుండును. వానికై నీవు దుఃఖింప నక్కరలేదు. వాని రూపముతో సదృశమగు ఛాయను, నా అనుగ్రహముచే,

నీ కొల్లప్పుడు చూచుచుందువు.' అనిచెప్పి అంతర్హితు డయ్యెను.

భారతమును బ్రాసిన తరువాతకూడ వ్యాసునకు మన శ్శాంతి కలుగనప్పుడు నారద ప్రచోదితుడై శ్రీ మద్భాగ వతమును రచించి వ్యాసుడు మనశ్శాంతి నొందివట్లు భాగవత మునం దున్నది. వ్యాసుడు సరస్వత్యావాసమని భారతము నం దేయున్నది. భారతీయులందరకు విజ్ఞాన భిక్షనుపెట్టి, ఇతర దేశములవారు కనివిని ఎరుగనట్టి జ్ఞానమార్గములను మనకు చూపించిన వ్యాసునికి,మన ఋణము తీర్చుకొనుటకు, మనవు చేయగలిగినది వాని గ్రంథమును చదువుటయే.

ధర్మరాజు
(పాండవులు)

యమధర్మరాజునారాధించి కుంతీదేవి పొందినప్రథమ సంతానము యుధిష్ఠిరుడు. పాండవ కౌరవులలో జ్యేష్ఠుడగు నితడు జనించినపుడు ఇతడుయుధిష్ఠిరుడను పేరుకలవాడనియు, ధర్మమూర్తియనియు, సత్యవ్రతుడనియు, విక్రమవంతుడనియు, ఆకాశవాణిపలికెను భీముడు చతుష్కుడని చెప్పబడినది; అనగ ఇతను ఇంచుమించుగ 8 అడుగులఎత్తు మిగిలినసోదరులు భీమునికంటె ప్రాదేశమాత్రము తక్కువగ నున్నారు. అనగ ధర్మరాజాదులు ఇంచుమించుగ 7 అడుగుల ఎత్తు ఉండ వచ్చును. "యు ఏష జాంబూనదసుద్ధగౌర స్తను ర్మహాన్ సింహ స్కన్ధ ప్రవృద్ధః ప్రచండఘోణః పృథుదీర్ఘనేత్రః తామ్రో యుతాక్షః కురురాజ ఏషః" బంగారువంటి ఛాయకలిగి, సింహమువలె ప్రవృద్ధమైయుండి, సన్ననైయుండి ప్రచండమగు ఘోణము(ముక్కు)ను కలిగి విశాల రక్త నేత్రములను కలిగిన ఇతడు కురురాజని సంజయుడు ధర్మరాజును ఆశ్రమ వాసులకు పరిచయము చేయును. పాండవులుకూడ కౌరవులేకాని ధార్తరాష్ట్రులకు వీరికి భేదము తెలుపుటకు వారిని కౌరవులనియు వీరిని పాండవులనియు చెప్పుదురు.

ఇతడు ధర్మరాజని గుర్తించుటకు వాని ప్రచండ ఘోణముపకరించును. ద్రౌపదీ స్వయంవర సమయమున అజ్ఞాతముగ బ్రాహ్మణ రూపమున సంచరించుచున్న ధర్మరాజును

వాని ముక్కు-బట్టి, ప్రలంబోజ్వల చారు ఘోణముబట్టి ఇతడు ధర్మరాజని కృష్ణుడు తెలుసుకొనెను.

ధర్మరాజుయొక్క ఘోణము వికారముగ నుండిక ప్రకాశమానముగ సుందరముగ నుండెను. బంగారువంటి మేను,ప్రచండ ఘోణము,సన్నని శరీరము, విశాల నేత్రములు కలిగిన కురుశ్రేష్ఠుడగు యుధిష్ఠిరుడు తన పతియని ద్రౌపది సగర్వముగ జయద్రథునికి చెప్పెను.

చిన్నప్పటినుండి దౌరవుల చేతిలో అనేకములగు అగచాట్లుపడి లాక్షాగృహమునుండి తప్పించుకొనిన తరువాత పాండవులు పాంచాల నగరమున కేగిరి. అక్కడ అర్జునుడు యంత్రమును భేదించి ద్రౌపదిని భార్యగా నొందుట కర్ణాతను సంపాదించుకొనినప్రభు పాండవులు తెచ్చినది స్త్రీరత్నమని తెలియక ఏదియో రత్నమనుకొని సోదరులందరు సమముగ పంచుకొనవలెనని కుంతిచెప్పి బయటకువచ్చి ద్రౌపదినిచూచి తాను తొందరపడినందులకు చింతించి,ఏమి చేసిన తా నసత్యమాడినది కాకుండునో తెలియక బాధపడుచుండెను. అందరు పంచుకొనవలయు ననువాక్యమందు సత్యధర్మవేత్తయగు ధర్మరాజు తప్పుపట్టకు తప్పు పట్టకపోవుటయేగాక 'సర్వేషాం మహిషీ రాజన్ ద్రౌపదీ నో భవిష్యతి ఏవం ప్రత్యాహృతం మయ మాతా విజ్ఞాపతే అహం చాప్యేషో వై భీమసేనశ్చ పాండవ :—'మాతల్లి మమ్ములనందరను అనుభవించమని చెప్పినందున ద్రౌపది మా యందరకు భార్య అగును. నాకును భీమసేనునకును ఇంకను వివా

హముకాలేదు.' అని చుప్రపదునికి చెప్పెను. పెద్దవారైన సోదరులు అవివాహితులుగ నున్నపుడు చిన్నవారు వివాహ మాడగూడదను ధర్మసూక్ష్మమును ధర్మరాజు ఈ వాక్య ముచే సూచించెను. అదియునుగాక ద్రౌపదిని చూచినంతనే దైవయోగ మట్లున్నందున,పాండవులందరు కామ మోహితు లైరి. ఇట్టి వికారము సత్పురుషులకు తమకు దైవయోగ మున గాకుండ మరియొక విధముగ సంభవించదని వారు భావించి వారందరు ద్రౌపదిని భార్యగా గ్రహించుటకు సిద్ధ మగుదురు. ధర్మరాజునకు ద్రౌపదితప్ప ఇతర భార్యలున్న ట్లుగా కనుబడదు. మిగిలిన సోదరులకు ఈమెగాక ఇతరు లున్నట్లు కనుబడుచున్నది. ధర్మరాజువలన ప్రతివింధ్యుడు, భీమునివలన సుతసోముడు, అర్జునునివలన శ్రుతకర్మ, నకులుని వలన శతానీకుడు, సహదేవునివలన శ్రుతసేనుడు అనుపుత్రు లను ద్రౌపది పొందెను. ధర్మరాజును మొదట యువరాజుగా జేసి పాండవులు వివాహితులైవచ్చిన తరువాత ధృతరా ష్ట్రుడు వానికి ఖాండవప్రస్థము నిచ్చెను. అక్కడ మహా వైభవముగ ధర్మరాజు పరిపాలించుచు, తమ్ములు నాలుగు దిక్కులను జయించగ, రాజసూయ యాగమును జేసెను.

ధర్మరాజుయొక్క ద్యూతప్రియత్వము

ధర్మరాజు ద్యూతప్రియుడు. ఇది యొక్కటే వాని యందలి అవలక్షణము. మిగిలిన వన్నియు మహాపురుషలక్షణ ములు. జూదములో దిగినప్పుడు, వెనుక ముందు చూడకుండ

జూదమాడుటలో తనకున్న ధార్మికత్వమునకు భంగము రాకుండ, జూదమాడును. "ద్యూతప్రియశ్చ కౌంతేయ: న చ జానాత జేవితుమ్" యుధిష్ఠిరుడు ద్యూతప్రియుడు. కాని వానికి జూ:మాడుట చేతగాదు. అని శకుని దుర్యోధనునితో చెప్పెను. చేతగాదుగదా అని వెనుదీయుడు; పైగా వానికొక వ్రతమున్నది; "ఆహూతోఽహం న నివర్తే కదాచి త్తదాఽఽహితం శాశ్వతం వై వ్రతం మే"; ద్యూతమున కాహ్వానించబడినపుడు నేను రానని చెప్పెను. ఈ విధమైన వ్రతమును నేనొకసారి తీసికొంటిని." ఆట చేతకానివాని కీ వ్రతమేటికో ! ధర్మజసూయ యాగ మొనరించి మూర్ధాభి షిక్తుడై వెలుగుచున్న ధర్మజుని చూచి దుర్యోధనునకు ఈర్ష్య కలుగుట సహజమగు జ్ఞాతిలక్షణము. వాని మేన మామ శకుని బాగుగ జూదమాడగలిగినవాడు. శకునిని దుర్యోధనుని యొక్క ప్రతినిధిగ చేసి వానితో జూదమాడ మని ధర్మజు నాహ్వానించిన యెడల తన వ్రతమునకు హాని కలుగకుండుటకై ధర్మరాజు వచ్చెను. ఈ విధముగ వానిని జూదములో నోడించి, వాని సర్వస్వమును దుర్యోధనుడు హరింపదలచినపుడు ఇది సమంజసమగు ఆలోచన కాదని విదురభీష్మాదులు చెప్పిరి. కాని అంధుడగు ధృతరాష్ట్రుడు పుత్రప్రియమే దుర్యోధనునకు అడ్డుపడకపోవుటయేగాక, ధర్మ జుని జూదమున కాహ్వానించమని విదురుని ఆజ్ఞాపించును. ద్యూత మధర్మమని ఎరింగియు ధర్మరాజు సానుజుడై ద్రౌపదీ పాండవేయులతోగూడి సభకుపోయి ద్యూత మధర్మమును,

ఒకవేళ ద్యూత మొనరించిన అందు మోసముచేయుట తప్పని శకునికి చెప్పెను. "చేతకానివారిట్లే మాట్లాడుదురు. నీ కిష్టము లేకపోయిన మరలిపొమ్మ"ని శకుని చెప్పెను. కాని వ్రీత మొకటి అడ్డము. అందుచే ధర్మరాజు జూదమాడి తన కున్న సర్వస్వమును, సోదరులను, భార్యను ఓడిపోవును. ద్రౌపదికి వస్త్రాపహరణము చేయవలయునని కౌరవులు చేసిన ప్రయత్నము దైవము అడ్డుపడినందున నెరవేరదు. చివరకు గుణవతియగు ద్రౌపదిని చూచి ధృతరాష్ట్రుడు సంతుష్టుడై పాండవుల దాస్యము పోవునట్లుగన, యథాపూర్వముగ పాండవులు తమ రాజ్యమును పొందునట్లుగను ఆమెకు వరమిచ్చెను.

చేసినపని అంతయు వ్యర్థమగుట చూచి కర్ణదుశ్శాసన శకునాదులు కోపమొంది మరల ప్రయత్నించి ధర్మజుని ద్యూతమునకు పిలుతురు. ఇదివరకు జరిగిన జూదములో అంత ప్రమాదమువచ్చి స్త్రీచేత రక్షింపబడియున్న ధర్మరాజు తన వ్రీతమునకు భంగము రాకుండుటకై మరల ద్యూతమునకు బయలుదేరును; "కథం మద్యోధో రాజా స్వధర్మమనుపాలయన్, ఆహూతో నినివర్తేత దీవ్యామి శకునే త్వయా" స్వధర్మమును పరిపాలించు నావంటి రాజు ఆహూతుడై జూదమాడకుండ మరలుటెట్లు' అని శకునికి చెప్పి ఆట మొదలిడును. అంతకుముందు ధర్మరాజు మూలమున కౌరవ వంశము నాశమొందునని వ్యాసుడు చెప్పిన పలుకులను ధర్మరాజు జ్ఞాపకము తెచ్చుకొని భవితవ్య మట్లున్నందున ఓడిన

వాడు సకుటుంబముగ పన్నెండు ఏండ్లు వనవాసమును, ఒక ఏడు అజ్ఞాత వాసమును చేయునలెవని పణము పెట్టుకొని ఘోరదమూడి యథాపూర్వముగ ఓడిపోవును. సింహములవంటి సోదరులు ధార్తరాష్ట్రులపై లంఘించకుండ ధర్మజుము వారి నందరను నివారించెను. ఇక నపుడు చేయునదిలేక భీముడు దుర్యోధనాదులను చంపుదుననియు అర్జునుడు కర్ణుని చంపుదుననియు,సహదేవుడుశకునిని చంపుదుననియు,నకులుడు దౌపదిని దుర్భాషలాడిన ధార్తరాష్ట్రులను చంపుదునని.యు ప్రతిజ్ఞలు మాత్రముచేసి అందరు అడవికి పోవుదురు.

పాండవుల కష్టము లన్నిటికి కారణము యుధిష్ఠిరుని ద్యూతప్రియత్వము. ఇందులకై వాని భార్యయు, సోదరులును వానిని బాగుగ నిందింతురు. కాని వానిగూడ ధర్మనిరతులైనందున ఏమియు చేతగానివారివలె యుధిష్ఠిరు ననుసరించి కామ్యకవనమునకు పోయిరి. ద్యూతసమయమున కృష్ణుడు సౌభుని వధింపబోయెను; ఆ తదుపరి ఈ వార్తవిని వనమందున్న పాండవులు చూడబోయినపుడు దౌపది "నైవ మే పతయ స్సంతి న పుత్రా న చ బాంధవాః న భ్రాతరో న చ పితా నైవ త్వం మధుసూదన" నాకు నా భర్తలులేరు, కుమారులు తలిదండ్రులు సోదరులు లేరు, నీవును లేవు" అని దీనముగ విలపించును

అరణ్యములో నుండగ బృహదశ్వుడను ముని వలన యుధిష్ఠిరుడు అక్షహృదయమును నేర్చుకొనెను. అనగ ఈ విద్యనెరిగినవానికి ద్యూతములో పరాజయము లుండదు. నేర్చు

కొనినేగాని పాచికలాడుటందు తను సంపాదించిన ప్రావీణ్యమును చూపించి మరల తన రాజ్యమును సంపాదించుటకు యుధిష్ఠిరున కవకాశము కలుగలేదు. కాని విరాటుని కొలువులో నున్నపుడు, ద్యూతమున తనకున్న నైపుణ్యముచే భాగుగ ధనమును సంపాదించి రహస్యముగ తన సోదరుల కిచ్చుచుండెడివాడు.

యుధిష్ఠిరత్వము

యుద్ధమందు స్థిరముగ నుండువాడు కావున ధర్మరాజునకు యుధిష్ఠిరుడను పేరు కలిగినది. పోరాడవలసినపుడు తాను రాజుగావున సామాన్యముగ తమ్ములను పంపెడివాడు; స్వయముగ పోరాడుట అరుదు. దానికి కారణము అతను బ్రాహ్మణ ధర్మావలంబి అగుటయే: "ఘృణీ బ్రాహ్మణ రూపో ఽసి" దయగలవాడవు, బ్రాహ్మణరూపుడవు అని భీముడు అన్న నాక్షేపించును. కాని యుద్ధమనగ ధర్మజుడు భయమొందువాడు కాదు. సైంధవుడు ద్రౌపదిని అపహరించినపుడు అతడు "రాజా స్వయం సువీరాణాం ప్రవీరాణాం ప్రహారిణాం నిమేషమాత్రేణ శతం జఘాన సమరే తదా" నిమేషమాత్రములో అనేకులగు సౌవీర వీరులను చంపెను. విరాటరాజుపై మత్స్యదేశాధీశుడగు సుశర్మ దండెత్తివచ్చినపుడు విరాట కొలువులో కంకుభట్టుగా మెలగుచున్న ధర్మరాజు తనకుగూడ యుద్ధ మొసరించుట చేతనగునని విరాటుని ఒప్పించి యుద్ధభూమికి వెడలి "సహస్ర మధీత్యత్ర కుంతీ పుత్రో యుధిష్ఠిరః" వేయిమందిని చంపెను. ఉభయసేనల

లోని మహారథులను లెక్కవేయునపుడు ధర్మరాజు రథోదారు (అతిరథుడనియు, యుద్ధమందగ్గినలె చరించుననియు భీష్ముడు చెప్పెను.

యుద్ధము మొదలుపెట్టక మునుపు యుధిష్ఠిరుడు సేనా ముఖమున కేగి కౌరవసేనలను సంబోధించుచు అందుండి ఎవ రైన తనపక్షమునకు వచ్చినయెడల వారిని తగు గౌరవముతో స్వీకరించుతునని చెప్పగ ధృతరాష్ట్రునకు వైశ్యస్త్రీ వలన కలిగిన యుయుత్సుడు పాండవ పక్షమునకు వచ్చెను. యుద్ధము మొద లైనప్పటినుండి యుధిష్ఠిరుడు రణభూమిలో నిలచి తీవ్రముగ పోరుసల్పుచునే యుండెను. కాని ఒక్కసారి భీష్మపరాక్రమ మును చవిచూచినపుడు "వనం యాస్యామి గోవింద శ్రేయో మే తత్ర జీవితమ్" నే నడవికి పోయెదను, అక్కడుండుట నాకు శ్రేయస్కరము' అని అధైర్యముతో కృష్ణునితో పలెక్కను. వాసుదేవుడు వానికి ధైర్యము చెప్పగ యుద్ధ మందు ధర్మరాజు నిలబడును. మరియొకసారి భీష్మునితో తల పడినపుడు ధర్మరాజు విరథుడగును. భీష్ముడు బ్రతికియుండగ జయము నొందుట సాధ్యముగాదని భావించి, యుధిష్ఠిరుడు భీష్ముని యొద్దకుపోయి వాని మరణోపాయమును తెలుసు కొని భీష్ముడు నిహతుడగునట్లు చేయును.

ద్రోణుడు కురుసైన్యమునకధిపతిగ అభిషిక్తుడైనపుడు అల్పసంతోషియగు బ్రాహ్మణుడు తన కింతటి పదవినిచ్చి నందులకు ప్రీతుడై "ఒక వరమిచ్చెదను, నీ కేమి కావల యునో కోరుకొను"మని దుర్యోధనునకు చెప్పెను. ధర్మజుని

సజీవముగ పట్టుకొని తన కర్పించవలెనని సుశర్మునకు కోరి కొనెను ధర్మరాజు వధకు కోరకుండ సజీవముగ వానిని గ్రహించవలెనని ఎందులకు కోరితి'వని ద్రోణుడు సుశర్మ నుని అడిగినపుడు "సజీవముగ పట్టుకొనిన యెడల మరల జూద మాడి జయించి అరణ్యమునకు పంపవచ్చుననియు, యుద్ధములో ధర్మరాజును ద్రోణుడు చంపినయెడల అర్జునుడు క్రుద్ధుడై ధార్తరాష్ట్రాదుల నందరను వధించుననియు కుత్సితబుద్ధియగు సుశర్మునకు బదులు చెప్పెను. బృహదశ్వుని వలన అక్ష హృదయ విద్యను గ్రహించినట్లు సుశర్మునకు వినలేదు కాబోలు. అర్జునుడు పక్కనులేని సమయమున ధర్మరాజును పట్టుకొని ఇత్తునని ద్రోణుడు చెప్పెను. సుశర్మను కిట్టి వరమును దోణుడిచ్చెనని అర్జునుడు విని తాను బ్రతికియుండగ ఈ పని జరుగదని చెప్పెను. ద్రోణాచార్యుడు ఎనుబది అయిదేండ్లు వాడయినను, బ్రాహ్మణుడైనను, యుద్ధమున వానికి దీటైనవాడు లేడు. అందుచే ధర్మరాజు భయమొందెను. కాని యుద్ధమునుండి తొలగలేదు. ద్రోణునితోడనే తీవ్రముగ యుద్ధము చేయుచుకాని చివరకు ద్రోణుడు వానిని నిరాయుధునిచేసి పట్టుకొనుటకు ప్రయత్నించుచుండగ ఆతడు నకులుని రథమెక్కి వేగముగ పోయెను. ఆ తరువాతకూడ రెండు మూడు మార్లు ద్రోణునితో ఘోరయుద్ధ మొనరించును కాని వాని ధాటి కాగలేక చివరకు తగ్గవలసివచ్చెను. ద్రోణుని చక్రరక్షకుడగు కృతవర్మతో యుద్ధ మొనరించి యుధిష్ఠిరుడు విరధుడగును.

కర్ణుడు సేనాపతిగ నున్నపుడు ధర్మరాజు దుర్యోధను నితో పోరుసల్పి వానిని విరథుని చేయుగ దుర్యోధనుడు తన గదను ప్రయోగించి ధర్మజుని చంపజూచును. అపుడు ధర్మజుడు శక్తిని ప్రయోగించగ దుర్యోధనుడు మూర్ఛనొందును. అపుడు 'వీనిని నీవు చంపవలదు, నేను ప్రతిజ్ఞ పట్టియుంటిని' అని భీముడు పలుకగ ధర్మరాజు వానిని సంహరించకుండ మరలును. తరువాత ధర్మజుడు కర్ణు నెరుకొఱకని వాని బాణములచే బాధితుడై యుండగ కర్ణసారథియగు శల్యుడు 'నీవు జయించవలసినది అర్జునుని; ధర్మరాజుకాదు' అని చెప్పి కర్ణుని దృష్టి ధర్మరాజుపై లేకుండ చేయును మరియొకసారి కర్ణునితో యుద్ధమున ఓడిపోయి వీడితుడై ధర్మరాజు శిబిరమున కేగినపుడు అర్జునుడు వానిని చూడబోయెను. అపుడు 'కర్ణునిచంపలేని నీ కీ గాండీవమేటికి' అని అతడు తమ్ముని నిందించగ అర్జునుడు కుపితుడై అన్నను వధించెదనను కాని కృష్ణుడు, ఉపాయముచే అన్నదమ్ములకు మరల సఖ్యమును చేకూర్చును. అర్జునునితప్ప ఇతర పాండవులను తాను వధించ నని కుంతికి కర్ణుడు మాట ఇచ్చినందున మిగిలినవారిని చంపు టకు అవకాశము వచ్చినను కర్ణు వారిని వధించడు.

ధర్మరాజు యుద్ధకౌశలము కలవాడేకాని వానికి బ్రాహ్మణ ధర్మముండడాసక్తి ఎక్కువ. దోణునితో ధర్మ రాజు యుద్ధము చేయుచున్నపుడు అర్జునుడు మౌనముగ నుండెను. అపుడు ధర్మజుని క్షేమమరయుడలెనని కృష్ణుడు అర్జునునకు బోధించును. 'ఉపవాసక్లేశో భృశం భరతసత్తమ బ్రాహ్మ్య

బలేస్థితో హ్యేష న శ్రూతే బలే హి విభుఁ' ధర్మజుడు ఉపవాసములచే బాగుగ కృశించియుండెను. బ్రాహ్మణుడు బలమగు కలవాడుకాని క్షాత్రబలమెక్కువగ కలవాడు కాదని కృష్ణుడు చెప్పెను.

దుర్యోధనుడు తన సేనకు శల్యుని సేనాపతిగా చేసి నపుడు కృష్ణుడు ధర్మరాజుతో ఇట్లనెను. "శల్యుడు భీష్మ ద్రోణకర్ణులతోవకు చెందినవాడు. భీమార్జునులకంటె ధృష్టద్యుమ్ననికంటె, సాత్వతుడగు సాత్యకికంటె, శల్యుడు బలము కలవాడు; అతడు శార్దూలము వంటివాడు. నీవే వానిని చంప దగినవాడవు." అని ధర్మజునిపొగడి వాని తేజమును ఉద్దీపింప చేయును. అప్పుడిక తనకీపని తప్పదని భావించి అతడు శల్యునితో ఘోరయుద్ధము చేయుచు వానిని వధించ సంకల్పించును. "నేత్రే చ దీప్తే సహసా వివృత్య మచార్చిషం కృద్ధమనా నిర్ఋతః, నిరీక్షితో ఽసౌ నరదేవరాజ్ఞా పూతాత్మనా నిర్వ్యథితేన తేన ఆసీన్న యద్భస్మసాన్నదీరాజ స్తదద్భుతం మే పరిభాతి రాజన్" దీప్తములగు నేత్రములతో ధర్మరాజు క్రుద్ధుడై మన్నిపతిని వీక్షించెను. పవిత్రాత్ముడును విగత కల్మషుడు నగు ధర్మజుని క్రోధదృష్టితోడనే మద్రపతి ఎందులకు భస్మీభూతుడు కాలేదో అని నా కాశ్చర్యము కలుగుచున్నది' అని సంజయుడు పలికెను. మహాత్ముడగు ధర్మరాజు యొక్క సంకల్పముచేతనే సపక్షశత్రుసైన్యములు నశించినవి. "నాఽహం తథా హ్యర్జునా ద్వాసుదేవాద్భీమా ద్వాపి యమయో ర్వా బిభేమి యథా రాజ్ఞః క్రోధదీప్తస్య

సూత మనో బ్య రహం భీతతర స్సద్వైవ, మహాతపా బ్రహ్మ చర్యేణ యు క్తః సంకల్పో యం మానస స్తస్య సిధ్యేత్" భీమార్జున నకుల సహదేవులను చూచిగాని, వాసుదేవుని చూచిగాని నేను భయ మొందుటలేదు. ధర్మజుని క్రోధ మునుచూచి భయ మొందుదును. అతడు మహాతపస్సంప న్నుడు. బ్రహ్మచర్య యుక్తుడు; వాని మనస్సంకల్పము లన్నియు సిద్ధించు"నని ధృతరాష్ట్రుడు సంజయునితో చెప్పెను. ముందుగ ధర్మరాజు యొక్క క్రోధముచే నిహతులైనవారినే భీమార్జునాదులు వధించిరని కృష్ణుడు చెప్పెను. ధర్మజుని 'చక్షుర్వ్రాణం' చక్షువుచేతనే, దృష్టిచేతనే చంపునట్టివానినిగా కృష్ణుడు వర్ణించును. అత్యంత బలపరాక్రమములు కలిగిన శత్రువుని వధించ సంకల్పించి శక్తిని మంత్రించి వానిపై వైచి ధర్మరాజు వానిని వధించెను.

యుద్ధమంతయు ముగిసిన తరువాత దుర్యోధను డొక్కడు మిగిలినప్పుడు 'పాండవులలో నెవరినైన గదా యుద్ధము చేయుటకై కోరుకొనుమనియు, వానిని గెల్చిన రాజ్య మును పొందగలవ'నియు ధర్మరాజు దుర్యోధనునకు చెప్పెను. దుర్యోధనుడు గదాయుద్ధమున అతి నిపుణుడు. వానితో భీముడు తప్ప ఇతరు లెవరును గదాయుద్ధము చేయలేరు. మరల తన నెత్తిమీదకు ధర్మజుడు ముప్పు తెచ్చిపెట్టుకొను చుండెనని కృష్ణుడు భయమొందెను, గాని భీమునిపై పగ గొని వానిని జయించుటకై పదమూడు సంవత్సరములు యోగ్య (సాధన)మొనర్చిన దుర్యోధనుడు దర్పముతో తాను

భీమునితోడనే యుద్ధము చేయుదునని చెప్పెను. దానితో ధర్మరాజు తెచ్చిపెట్టిన ముప్పు తొలగెను.

భారతయుద్ధ మంతమొందిన పిమ్మట యుధిష్ఠిరుడు మరల శస్త్రమును గ్రహించినట్లు కనుబడదు. అతడు అశ్వమేధయాగ మును చేసినపుడు అర్జునుడే అశ్వమును వెంబడించి రాజుల నందరను జయించి వచ్చెను.

ధర్మరాజు యొక్క సత్యవాక్పరత్వము

"న మే వాగనృతం ప్రాహ నాఽధర్మే ధీయతే మనః"

తన వాక్కు అనృతము పలుకదనియు, తన మనస్సు అధర్మ మైనదాని యందు ప్రవర్తించదనియు ధర్మరాజు చెప్పు కొనెను, లోకములో అందరును చెప్పుకొనునట్లుగ దర్మ ముతో ధర్మజు డీ మాటలను పలుకలేదు. ధర్మజుడు సత్య మునే పలుకును. కావున తన విషయము చెప్పుకొనవలసి వచ్చినపుడు మరియొక విధముగ చెప్పుట కవకాశము లేక ఇట్లు చెప్పెను. ఇతరుల సాక్ష్యముకూడ నీ విధమునేయున్నది గదా!

ద్రోణుడు యుద్ధములో విజృంభించి పాండవసైన్య మును పీడించసాగెను. వాని ప్రతాపమును కనుగొని ఆ సము యమున ద్రోణు డజయ్యుడనియు, అధర్మము నవలంబించక పోయిన యుద్ధములో పాండవులకు గెలుపు దక్కదనియు, అశ్వ త్థామ హతుడైనట్లుగ ద్రోణునకు చెప్పిన అత డస్త్రసన్యాస

మొనర్చుననియు అపుడు వానిని వధించవచ్చుననియు కృష్ణుడు చెప్పెను. ఈ ఉపాయము బాగుగా ఉన్నదని అందరును పలుకుదురు. అతి కష్టముమీద ధర్మజుని ఒప్పించగలిగిరి. ఇంద్రివర్మ యొక్క ఏనుగును, అశ్వత్థామ అను పేరుగల దానిని భీముడు వధించి, అతడుకూడ కొంచెము సిగ్గుపడుచు అశ్వత్థామ హతుడయ్యెనని బిగ్గరగ అరచెను. ఈ మాటను వినగనే ద్రోణునకు కొంచెముసేపు అధైర్యము కలిగెను. కాని తన కుమారుడసామాన్యపరిజ్ఞకలవాడగుటచే ఈ మాట సత్యముకాదని సందేహమొంది కొంతసేపటికి మరల ధైర్యము తెచ్చుకొని బ్రహ్మాస్త్రమును ప్రయోగించి వేనకు వేలు పాంచాలురను, సృంజయులను చంపెను. ఈ విధముగ దుర్నిరీక్ష్యుడై యుద్ధముచేయుచు శత్రుసైన్యములను చీకాకు పరచుచున్న ద్రోణుని చూచి అంతరిక్షమునుండి విశ్వామిత్ర జమదగ్ని భారద్వాజాది ఋషులు, వేదవేదాంగ విపుడగు బ్రాహ్మణుడీ విధముగ వధించుట పాడిగాదనియు, పాపిష్ఠమగు ఈ కర్మమును మాని అస్త్రసన్యాస మొనరించమనియు ఉద్బోధించిరి. భీమసేనుని వాక్యమును, ఋషుల పరిబోధనలను విని, తన వధకై సృజింపబడిన ధృష్టద్యుమ్నుని డెసుర నిలచియుండుటచూచి భీమసేనుడు చెప్పిన మాట నిక్కమా అని ధర్మజు నడిగెను. "స్థిరా బుద్ధిర్హి ద్రోణస్య న పార్థో వక్ష్యతేఽనృతం, త్రయాణామపి లోకానా మైశ్వర్యార్థేఽపి కథంచన" ధర్మజు డనృతమాడడని, త్రిలోక్యైశ్వర్యమునకైనను అనృతమాడడని ద్రోణునకు గట్టినమ్మకము కలదు. ద్రోణుడు ధర్మరాజు నడిగినపుడు కృష్ణుడు వ్యథ

కొంది 'ఈ విధముగ ద్రోణు డొక అర్ధదినము యుద్ధమాచరిం
చిన నీ సైన్యమంతయు నశించును. ఆపదలు వచ్చినపుడు,
వివాహసందర్భము మొదలైన సమయములందు అనృతమాడ
వచ్చునని శాస్త్రము మున్నది. కావున తొందరగ, వానికి
'ఔను' అని ప్రత్యుత్తర మిమ్మ'ని ధర్మరాజును తొందర
పెట్టను. తాను చెప్పినను నమ్మక, ధర్మరాజు నడుగుచుండె
ననియు, అశ్వత్థామ అను పేరుగలగజమొకటి హతమైనదనియు,
ధర్మజుడు సత్యవంతుడని ముల్లో కములందు ప్రథితుడైనం
దున తప్పకుండ వానిమాట నమ్మి ద్రోణుడు అస్త్రసన్యాస
మొనరించుననియు భీముడు అన్నను తొందరపెట్టెను.వీరందరి
ప్రోద్బలమున అశ్వత్థామ హతుడని బిగ్గరగను, కుంజరమని
అవ్యక్తముగను ధర్మరాజు పలికెను. ఈవాక్యములో మొదటి
భాగమును విని పుత్రవ్యసనసంతప్తుడై జీవితమునం దాసవిడచి
వెనుకటివలె ద్రోణుడు యుద్ధ మొనరించలేకపోయెను. ఈ విధ
ముగ ఒక్కసారి అసత్యమును ధర్మజుడు పలుకగ, అంతకు
మునుపు అందరి రథములవలెగాక భూమికి నాలుగు అంగుళ
ముల ఎత్తున నడచుచున్న ధర్మజుని రథము క్రిందకు ఒరిగి
నేలకంచెను. అనగ ఆ సమయమున ధర్మరాజుకూడ అంద
రితోబాటువా డయ్యెను. అసత్యమాడుటవలన ఫలమువెంటనే
వాని కగుపించెను. తరవాత ఆచార్యుడు శస్త్రమును విస
ర్జించి యోగము నవలంబించి ఓంకారము నుచ్చరించుచు
ప్రాణమును వదలెను. "అనార్యం పరమం కృత్వా మిథ్యా
వాదీచ పాండవః యో హ్యసౌ ఛద్మనాఽఽచార్యంశస్త్రం
సంత్యాజయత్తదా" అనార్యమగు పనిచేసి మిథ్యావాది

యుగు ధర్మజుడు మోసముచేసి ఆచార్యుడు శస్త్రత్యాగ మొనరించునట్లు చేసెనని అశ్వత్థామ ధర్మజుని నిందించును.

ఎంతటి ధర్మాత్ముడైనను రాజునకు నరకములోకొంత కాల ముండుటయో, లేక నరకమును చూచుటయో తప్పదు. "అవశ్యం నరక స్తేత ద్రష్టవ్యః సర్వరాజభిః" ముందు నరక మనుభవించినవాడు తరువాత స్వర్గమును పొందును. ఎక్కువగా పాప మొనరించినవాడు తన శుభకర్మముల ఫలమగు స్వర్గమును ముం దనుభవించి పిమ్మట నరకమున కేగును. వ్యాజముచే ద్రోణుడు శస్త్రపరిత్యాగ మొనరించునట్లు ధర్మజుడు చేసినందున ధర్మాధిక్యము కలిగిన ధర్మజుడు ముందు నరకదర్శనము చేయవలసి వచ్చును. "వ్యాజేన హి త్వయా ద్రోణ ఉపాచీర్ణ మనృతం పరితి" నీవు అశ్వత్థామను గురించి అసత్యమును పల్కి ద్రోణుడు శస్త్రపరిత్యాగము చేయునట్లు చేసితివి. కావున నీకు నరకదర్శనము తప్పలేదని ఇంద్రుడు ధర్మరాజునకు చెప్పెను.

ధర్మరాజు యొక్క ధర్మనిరతి

ధర్మప్రధానుడు యుధిష్ఠిరుడు కావున వానికి సార్థకముగ ధర్మరాజని పేరు కలిగెను. జన్మముచే క్షత్రియుడయ్యు బ్రాహ్మణధర్మావలంబనము వాని కిష్టము. దుర్యోధనాదులకు పాండవులనిన మొనటినుండియు ఈర్ష్యయే. వారు భీమునిచే విషపానము చేయించినను అతడున్నినిక్కట్టులను దాటి బయటపడిన తరువాత ఈ విషయముల నెవ్వరితో

చెప్పవలదని ధర్మరాజు భీమునకు చెప్పి అప్పటినుండి తాను స్వయముగ జాగరూకుడై యుండెను. అది లక్కయిల్లని, దానిని దహింప నున్నారని తెలిసినపుడు మన మక్కడ కెందుల కేగవలెనని భీము డడిగినపుడు ధృతరాష్ట్రుని ఆజ్ఞను పాలించవలెను కావున అక్కడకు పోయి తప్పించుకొనవలెనని ధర్మరాజు మారుపలుకను. కురువృద్ధుడగు ధృతరాష్ట్రుడు చెప్పినదెల్లను చేయుట ధర్మముగాన అతడు చెప్పినట్లుగ ధర్మరాజు చేయుచుండెడివాడు.

ఖాండవప్రస్థమున రాజ్యమేలుచున్నపుడు ధర్మజుడు అజాతశత్రువను పేరొందెను ప్రజలను భృత్యులను పాలించి నట్లుగ పాలించుచుండగ పరిజలలో వీనిని ద్వేషించువాడు లేనందున వీని కీ పేరు కలిగెను. సమృద్ధమైనదవి నొందుటకు ధర్మరాజు అన్నివిధముల తగియున్నవాడు కావున అతడు రాజసూయ మొనరించవలెనని సోదరులు, హితులు బోధిం తురు.

ఏ పనినైనను కృష్ణుని ఉపదేశము లేకుండ చేయకు గనుక ధర్మజుడు కృష్ణునితో సంప్రదించగా జరాసంధుడు బ్రతికియుండగ రాజసూయము నెరవేరదని అతడు చెప్పెను. అంతట ధర్మరాజు భీమబలన సుఖము కలుగునని భావించి రాజసూయము చేయటకు సంశయించును. కాని కృష్ణభీమార్జునులు అనారంభపరుడైయున్న ధర్మరాజునకు ధైర్యము చెప్పి రాజసూయము చేయవలయునని ప్రోత్సహింతురు. కృష్ణ సాహాయ్యమున భీముడు జరాసంధుని వధించును. ఉత్త

దిశను అర్జునుడు, పశ్చిమ దిశను భీముడు, దక్షిణ దిశను సహదేవుడు, పశ్చిమ దిశను నకులుడు జయింతురు. నానాదేశస్థులగు రాజులు రాజసూయమునకు వచ్చి పలువిధములగు కానుక లిత్తురు. ఈ కానుకలను గ్రహించుటకు నియమింపబడిన దుర్యోధనుడు వీనినిచూచి ఓర్వలేక చాలాబాధపడును. అతివైభవముగ రాజసూయ మొసరించి ధర్మరాజు సమ్రాట్టు అను పేరొందెను.

'రాష్ట్రపతి' యగు ధర్మజుడు రాజసూయ మొనరించిన పిమ్మట వ్యాసుడు తన శిష్యులతో ధర్మజుని చూడ వచ్చి 'నీ మూలమున ఇప్పటినుండి పదమూడు సంవత్సరములకు క్షత్రియ కులములు నాశమొందును. దుర్యోధనుని అపరాధమున భీమార్జునులు అనేక క్షత్రియులను జీయమొందింతురు. దీనికై నీవు వగవనక్కరలేదు. అప్రమత్తుడవై పృథివిని పరిపాలించుచుండుము' అనిచెప్పిన మీదట ధర్మజుడు శోకార్తుడై అందరి వధకును కారణమగుటకంటె తాను మరణ మొందుట శ్రేయస్కరమని భావించును; కాని తమ్ముల మాటలచే ధైర్యము తెచ్చుకొని ఇట్లనెను. "నే నిప్పటి నుండి నా తమ్ములతోగాని ఇతర రాజన్యులతోగాని పరుషములగు వాక్యములను పలుకను. జ్ఞాతుల యొక్క నిదేశమును పాలింతును. విగ్రహము భేదము మూలముగా కలది. కావున జ్ఞాతిసుతాదుల విషయములో భేదరహితముగ వర్తింతును." ఈ విధముగ పరివర్తించి రాజక్షయము కులక్షయముగాకుండ

చూడవలెనని ధర్మరాజు పాటుబడెను. కాని విధిబలవత్తరమై నందున జరుగవలసినట్లు జరిగెను.

స్వభావముచే ఈర్ష్యాళువైయున్న దుర్యోధనునకు రాజసూయ మొనర్చి అధికదీప్తితో వెలుగుచున్న ధర్మ రాజును చూచి అసూయ ఎక్కువయ్యెను. ద్యూతమునకు పిలువగ ధర్మరాజు సభకువచ్చి ద్రౌపదితోసహా సర్వస్వ మును ఓడిపోయెను. ద్రౌపదినికూడ పణముగ పెట్టి ఓడిపోయి నపుడు భీముడు మండిపడి "సహదేవా, అగ్నిని తీసుకొని రమ్ము.ఇట్టిపని యొనరించిన ధర్మరాజు కరములను దహింతు" నని పలుకును. అర్జునుడు వానిని నివారించును ఇదంతయు జరుగుచుండగ తనను కాదన్నట్లుగ ధర్మరాజు శాంతముతో నుండును. ద్రౌపదిని పందెములో ఒడ్డుటకు ధర్మరాజున కధి కారమున్నదా లేదా అను ప్రస్తావమును ద్రౌపది తెచ్చిన పుడు దుర్యోధనుడు "యుధిష్ఠిరుడు తన కధికారము లేదని చెప్పిన నీ దాసీత్వము వదలిపోవును" అని చెప్పెను. "ధర్మే స్థితో ధర్మసుతో మహాత్మ" ధర్మసుందు నిలచి యుండెడు మహాత్ముడగు ధర్మజుడని వానిని వర్ణించును. ఎంతటి శత్రువైనను దుర్యోధనుడు ధర్మజుని ఈ ప్రకారము వర్ణించక తప్పినదిగాదు. కాని ధర్మజుని ధర్మస్థిరత్వము ఆత్మబోధకము. ద్రౌపది ప్రశ్నములకు యుధిష్ఠిరుడు ప్రత్యు త్తరమీయక అచేతనమగు పదార్థమువలె నిలబడియుండును. భీముడు ధర్మరాజుపై మొదట ఎగురు తిరిగెను చివరకు మిగి లిన సోదరులతోపాటు ధర్మరాజు తమ కందరకు ఏలిక అని

చెప్పెను. సభామధ్యమున పాంచాలికి, తనకు ఇంతపరాభవము జరుగుచున్నను ధర్మరాజు ఒక్క పరుషవాక్యమునైనను పలుకడు.

ధృతరాష్ట్రుడు ద్రౌపది కిచ్చిన వరమువలన పాండవులకు దాసత్వము పోయెను. కాని మరల ధర్మరాజు జూదమాడి ఓడిపోయి అడవులపాలగును. బ్రాహ్మణు లెందరో ధర్మజుని వదలలేక వానితో బాటు అరణ్యమునకు పోవుదురు. వీరందరకు భోజనము పెట్టుట దుర్లభమైనపుడు పురోహితుడగు ధౌమ్యుని ఉపదేశమున సూర్యుని ఉపాసించి అక్షయ్యమగు తామ్రపిఠరమును ధర్మరాజు పొందెను. ద్రౌపది భుజించుటకు పూర్వ మెంతమంది వచ్చినను ఈ పిఠర సాహాయ్యమున భోజనము పెట్టుట కవకాశము పాండవుల కపుడు కలిగెను.

ఏమియు చేతగానివానివలె ఈవిధముల అడవుల సంచరించుట పాడిగాదనియు రాజ్యమునకై ప్రయత్నించవలెనని ద్రౌపది ధర్మరాజున కనేక విధముల బోధించును. "ధర్మో ధర్మ ఇతి సతతం వ్రితకర్మితః" ధర్మము ధర్మమని నిరంతరము వ్రితములచే కృశుడవగు చుంటివని భీముడు అన్నను పరిహాసించును. ఎవరెన్ని విధముల ఆక్షేపించినను అతడు తన ప్రతిజ్ఞ నీ విధముగ చెప్పుకొనును.

"మమ ప్రతిజ్ఞాం చ నిబోధ సత్యాం వృణే ధర్మమమృతా జ్జీవితా చ్చ; రాజ్యం చ పుత్రా శ్చ యశో ధనం చ సర్వాం న సత్యస్య కలా ముపైతి" అమృతమగు జీవి

తమ కంటె సత్యము నెక్కు-వగ నేను పరిగణింతును. రాజ్యము పుత్రులు, యశస్సు, ధనము మొదలైన వన్నియు సత్యము యొక్క ఒక్క అంశముతో సాటిరావు. ఇది నా ప్రతిజ్ఞ." ఇట్టి ప్రతిజ్ఞ కలిగియుండుటయే గాక ఇతము సహాజముగ లోకోప కోశభీరువు. లోకమేమి తప్పుపట్టునో అని ఏ పని చేయుటకైనను భయ మొందెడివాడు. ధర్మరాజు వనమం దున్నప్పుడు నహుష మార్కండేయాదుల వలన అనేకము లగు ధర్మములను గ్రహించెను.

ధర్మరాజు ద్వైతవనమం దున్నపుడు పాండవుల నెట్లయినను నాశ మొందించవలెనని సంకల్పించి దుర్యోధ నుడు సకలసైన్యసహాయుడై ఘోషయాత్రకు బయలుదేరెను. అపు డక్కడ గంధర్వరాజు విహరించుచు డెను.వానికి కౌరవ సేనకు మధ్యను యుద్ధము జరిగెను. గంధర్వులు కర్ణుని జయించి దుర్యోధనుని తమ్ములతోసహా ఎత్తుకొనిపోవుచుం డగ తనను విడిపించమని ధర్మరాజును చూచి దుర్యోధనుడు మొర పెట్టుకొనును. "రక్షస్వ పురుషవ్యాఘ్ర యుధిష్ఠిర మహాయశాః భ్రాతరం తే మహాబాహో బద్ధ్వాఽఽనయతి మా మయమ్" నీ తమ్ముడ నగు ననను ఎత్తుకొని పోవుచు న్నారు, రక్షింపుమని ధర్మజుని తన అన్నగ ఆపత్కాలమున అతడు గుర్తెరుగును. దుర్యోధనాదులను విడిపించవలెనని భీమార్జునులను ధర్మరాజు ఆదేశించును. పాండవులను పరి భవించుటకై ద్వైతవనమున కేతెంచి గంధర్వులచే పరా భూతులైన కౌరవుని మనమేల రక్షించవలెనని భీమార్జునులు

ప్రశ్నించగ "పరై: పరిభవే ప్రాప్తే వయం పంచోత్తరం శతం, పరస్పర విరోధేతు వయం పంచైవ తే శతమ్" పలులు మనలను పరిభవించుచున్నపుడు మన అన్నదమ్ముల సంఖ్య 105; మనలో మనకు విరోధము కలిగినపుడు మనము అయిదుగురము, వారు నూరుగురు" అని కరుణాంతరంగుడగు ధర్మరాజు పలికి దుర్యోధనుని ప్రాణముల నా సమయమున రక్షించెను.

ద్వైతవనమందున్నపుడు పాండవులలో ఒక్కొక్కరు ఒక్కొక్కదిక్కునకేగి జంతువులను వేటాడి ప్రభూతమగు మాంసమును తెచ్చుచుండెడివారు. ఆ వనములో వీరు చంపగా మిగిలిన జంతువు లొక దినమున యుధిష్ఠిరునకు స్వప్నాంతమున కనుబడి "మేము బీజభూతులమై కొలదిగ మిగిలి యున్నాము. మీరు శూరులు, సర్వాస్త్ర సంపన్నులు. మేము పూర్తిగ నాశమొందక మునుపే మీకక్కడినుండి వెడలిన మేము మరల వృద్ధి పొందుదుము" అని వానితో మొరబెట్టి కొనినవి. యుధిష్ఠిరుడు అత్యంత దుఃఖార్తుడై వెంటనే ద్వైత వనమును విడచి కామ్యకవనమున కేగెను.

పాండవులు వేటకై వనమున కేగియున్నపుడు సైంధవుడు ద్రౌపదిని బలాత్కారముగ పట్టుకొని రథమెక్కించుకొని పోవుచుండెను. పాండవులు తరువాత తెలుసుకొని వెంబడించి వానిని పట్టుకొనిరి. భీముడు వానిని పట్టుకొని ఒక మాంసపు ముద్దగ చేసెనుకాని అతడు గాంధారి అల్లుడగుటచే

వానిపై కనికరించి వానిని ధర్మజుడు ప్రాణములతో విడి పించును.

సమవర్తి యగు యమధర్మరాజు తన యంశమున జన్మించిన ధర్మజునియొక్క ధర్మనిరతిని రెండుసార్లు పరీక్షిం చెను. ఒక బ్రాహ్మణుని అరణిని మృగమొకటి హరించెను. బ్రాహ్మణుని అభ్యర్థనమున దాని కొరకై పాండవులు మృగము వెంట బడిరి. కాని అది దొరకలేదు. వీరందరకు దప్పికయి నందున దూరమున ఉన్న కొలనికి పాండవులలో నలుగురు ఒకరి తరువాత ఒకరు వెళ్ళి అక్కడ యక్షుని ప్రశ్నలకు ప్రత్యుత్తర మీయక నీరు త్రాగి పడిపోయిరి. తరువాత తమ్ములను వెదకుకొనుచు ధర్మరాజు ఆ కొలనికిపోయి అచట మృతులై పడి యున్న సోదరులను చూచి శోకించి తానుకూడ నీరు త్రాగుటకు కొలనులోనికి పోయినపుడు తన ప్రశ్నలకు ప్రత్యుత్తర మీయనిది నీరు త్రాగ కూడదనియు త్రాగినయెడల సోదరులవలెనే అతడు కూడ మృతి చెందుననియు యక్షుడు చెప్పెను.సకలధర్మవేత్త యగు ధర్మరాజు యక్షప్రశ్నలన్నిటికి సమాధానము చెప్పినపుడు యక్షుడు సంతసించి "నీ తమ్ములలో ఒకరి ప్రాణమిచ్చెదను కోరుకొను"మని చెప్పగ అతడు నకులుని పునరుజ్జీవనము కోరెను. "ధర్మ శీలః సదా రాజా ఇతి మాం మానవా విదుః స్వధర్మా న్నచలిష్యామి నకులో యక్ష జీవతు,కుంతీ చైవ చ మాద్రీ చ ద్వే భార్యే తు పితుర్మమ, ఉభే సపుత్రే స్యాతాం మై ఇతి మే ధీయతే మనః" నన్ను ధర్మశీలునిగా జనులెరుగు

దురు. నేను ధర్మమార్గమునుండి చలించను. మా తండ్రి కిద్దరు భార్యలు.వారిద్దరు సపత్నులగుటరుగాక అను అభిపాయముతో నకులుని ప్రాణమిమ్మని పార్థించుచున్నాను." అని ధర్మరాజు చెప్పినపుడు యక్షరూపమున వచ్చిన యముడు ధర్మజుని సమదృష్టికి సంతసించి వాని సోదరుల నందరను బ్రతికించెను.

పాండవులు మోగమార్గము నవలంబించి స్వర్గమునకునడచి పోవుచున్నపుడు శ్వానమొకటి పాండవులను వెంబడించును. దారిలోసోదరులు నలుగురు ద్రౌపదియు మోగభ్రష్టులై పడి పోయిరి. ఒక్క మాత్రము యుధిష్ఠిరుని అనుసరించుచునే యుండును. ఇంద్రుడు ధర్మరాజును స్వర్గమున కాహ్వానించి నపుడు తనతోబాటు శ్వానము నచ్చెననియు, దానిని విడువ ననియు, దానికికూడ స్వర్గములో ప్రవేశమున్నయెడలతాను వచ్చెదననియు ధర్మజుడు చెప్పెను. ఈశ్వానము యమధర్మ రాజు. ధర్మజుని ధర్మదీక్షను పరీక్షించదలచి ఈ రూపమున అతడు వానిని వెంబడించి వాని ధర్మదృష్టికి సంతసమొందెను.

విరాటుని కొలువున ధర్మరాజు కంకుడను విప్ర రూప మునపోయినపుడు ఇతడెవడో మూర్ధాభిషిక్తుడై యుండవలెనని విరాటుడు భావించెను. కాని తానొక బ్రాహ్మణుడనని చెప్పి వాని కొలువునందుండి విరాటునకు తన ద్యూతినై పుణ్యము చే ప్రీతి కలిగించుచుండెడివాడు. ధర్మరాజు భావములన్నియు బ్రాహ్మణ భావములు కావున వాని కీస్థితి చాల అనుకూల

ముగ నున్నది. ఇదివరలో పాండవులు ఒకరి కొలువులో ఉన్న వారు కారుకావున రాజసభలోనెట్లు వర్తించవలయునో పురో హితుడగు ధౌమ్యుడు ముందుగ వారికి బోధించును. వినయ సంపన్నుడగు ధర్మరాజునకు బోధించవలయు పని లేదుగాని ఉద్ధతుడగు భీమునకు బోధించవలసియున్నదిగాన ధౌమ్యు డందరకు ఉపదేశించును. కీచకుడు ద్రౌపదిని వెంబడించి పరాభవించినను, తమ అజ్ఞాతవాసమెక్కడ జ్ఞాతమగునో అను భయముచే ధర్మరాజు ద్రౌపదినే మందలించెను. అప్పుడు అక్ష ధూర్తనివలన తనకిన్నిపాట్లుకలిగినవనిచెప్పుచు ఆమె అక్కడ నుండి త్వరితముగ వెడలిపోవును.

ధర్మరాజు నివసించుచున్న దేశము సుభిక్షముగ నుండును. ఆ దేశములోని ప్రజలు ఆధివ్యాధి పీడితులు గాకుండ ఉందురు. గోవులు సమృద్ధిగ పాలనిచ్చును. విరాట దేశము సుభిక్షముగ నుండుటచూచి ధర్మరాజు అక్కడ ఉండెనేమో అను సందేహము కలిగి పాండవులను బయటకు రాబట్టుటకై కౌరవులు విరాటదేశముపై దండెత్తివచ్చిరి. ఆ సమయమున ఉత్తరుడు పిన్నలు పలికి బృహన్నలను సారధిగ నైకొని కౌరవులపై యుద్ధమునకుపోయెను. కౌరవులు జయింప బడిరనియు, గోవులు మరలింపబడినవనియు వార్త వచ్చినపుడు బృహన్నలవలన జయము కలిగినదని కంకుడు చెప్పినవిూదట విరాటు డలిగి ఒక పాచికతో వాని ముఖమున కొట్టెను. ధర్మ రాజునకు ముక్కునుండి నెత్తురు కారుచుండగ అతడు ద్రౌపది వైపు చూచెను. ఆమెవాని భావమును గ్రహించి వాని

నెత్తురు నేలపై బడకుండ జలపూర్ణమగు పాత్రినుగ్రహించి అందులోపట్టెను. "యది హ్యేత దూభమా రుధిరం మమ నస్తతః సరాష్ట్రి స్త్వం మహారాజ వినశ్యేథా న సంశయుఃఁ" ధర్మజుని రక్తము నేలపై బడిన ఆనేల ఏలిక సర్వనాశన మొందును; కావున విరాటునిపై కనికరముచే ధర్మజుడు పాత్రిను తీసికొని రావలయునని ద్రౌపదిని ప్రేరణచేయును. తా నొనరించిన తప్పిదమును క్షమించమని విరాటుకు ధర్మజుని కోరగ ఎప్పుడో క్షమించితిననియు,తనకు కోపము లేదనియు ధర్మరాజు చెప్పెను. 'చిరం ఖల్వంత మిదం రాజ న్న మన్యు ర్విద్యతే మమ'; తన నెత్తురు ఆగిపోవువరకు బృహన్నలను రాజసభలోనికి రానీయ వలదని యుధిష్ఠిరు డాదేశించును. సంగ్రామములో తప్ప ఇతర ప్రదేశములందు ఎవరైనను ధర్మజునకు వ్రణ మొనరించినగాని, రక్తము వచ్చునట్లు చేసినగాని అట్టివానిని సంహరింతునని అర్జునుడు ప్రతిజ్ఞ చేసియుండెను. కావున విరాటుని క్షేమము కోరి బృహన్నలను ఆ సమయ మున లోనికి రాకుండ ధర్మజుడు నివారించెను.

యుద్ధము లేకుండ చూడవలయునని ధర్మరాజుయొక్క ఉద్దేశము. క్షత్రియున కిది విపరీతలక్షణము. కుంతికికూడ విసుగుపుట్టి ధర్మరాజున కిట్లు సందేశము పంపును. 'శ్రోత్రి యస్యైవ తే రాజన్ మందకస్యాఽవిపశ్చితః, అనువాకహతా బుద్ధి ర్ధర్మ మేవైక మీక్షతే' మందబుద్ధియగు శ్రోత్రియుని వలె అనువాక హతమైన బుద్ధితో ధర్మ మొక్కదానినే

చూచుచున్నావు. క్షాత్ర ధర్మము నవలంబించి నీకు రావల సిన భాగమును సంపాదించుకొనుము.

కర్ణుని అస్త్రలాఘవమును యుద్ధ ప్రావీణ్యమునుతలచు కొనినపుడు, అర్జునునకు వానివలన ప్రమాదము కలుగునని ధర్మరాజు భయమొందెడివాడు; అపుడు భ్రాతృవత్సలుడగు వానికి నిదుర పట్టెడిదికాదు. యుద్ధము వచ్చినయెడల కర్ణు వకు సారధిగా నుండతగినవాడు శల్యుడేనని బుద్ధిమంతుడగు ధర్మరాజు ముందుగనే గ్రహించి అట్టియుద్ధములో కర్ణునకు సారథ్యము వహించునపుడు వాని తేజోవధమును గావించ వలయుననియు,అర్జునుని కాపాడవలయుననియు మేనమామఅగు శల్యుని ప్రార్థించెను. 'అకర్తవ్యమపి హ్యేతత్కర్తు మర్హసి' ఇది చేయదగిన పని కాకపోయినను చేయు వలయునని ధర్మరాజు కోరగ శల్యు డందులకు అంగీకరించెను. యుద్ధమునకు ముందు మీరెట్లు హతులగుదురని ఆయా ఉపా యములను భీష్మ ద్రోణాదులను ధర్మరాజు అడిగి తెలిసి కొనును. ఇవి ధర్మకార్యములు కావుగాని యుద్ధమందు జయ మున కావశ్యకములు కావున ధర్మరాజు చేయనలసి వచ్చెను. అదియునుగాక భీష్మ ద్రోణ శల్యాదులకు ధర్మరాజుపై ప్రేమ మధికము. అతడు గెలువవలెననియే వారికోరిక.

కౌరవులందరు నిహతులైన తరువాత ఇంతటి మారణ హోమమునకు తాను కారణ మైనందున ధర్మరాజు అత్యంత శోకమొంది తాను వనమునకు పోయెదననియు, మరణింతు వనియు చెప్పెను. కాని వ్యాస భీష్మాదులు చెప్పినమీదట

మనస్సు కుదట బరచుకొని పట్టాభిషేకమునకు ఒప్పుకొనెను. ధృతరాష్ట్ర గాంధారులను ముందుగచూచి వారి శోకక్రోధ ములను శమింపచేయుచుని కృష్ణునిపంపి తరువాత ధర్మజుడు వారిని చూడపోయినపుడు పుత్రశోక సంతప్తయగు గాంధారి ధర్మజుని శపించ చూచును. ఇంతలో ఆమె భావమును గ్రహించి సర్వజ్ఞుడగు వేదవ్యాసుడు అక్కడ ప్రత్యక్షమై కోడలి మనస్సునకు తన వాక్యములచే, కొంతశాంతిని కల్పించును. తరువాత ధర్మజు డామె పాదములను గ్రహించి ఆమె కుమారులను చంపిన పాపిని తానని, తనను శపించుమని ఆక్రోశించును. కాని ఆమెయొక్క క్రోధము వ్యాసునిచే చాలవరకు తగ్గింపబడినందున ఆమె మారు పలుకకుండెను. ఆమె నేత్రములకు కట్టుకొనియున్న వస్త్రముయొక్క పైభాగ మునుండి ఆమె చూపు ధర్మరాజుయొక్క నఖములపై పడినపుడు, అంతవరకు దర్శనీయములుగ నున్న వాని నఖములు కునఖుఁలు లయ్యెను. క్రోధావిష్టమగు చూడ్కితో పతివ్రత యగు గాంధారి చూచినందున ఈపని జరిగెను.

ధర్మరాజు మహారాజైన తరువాత భీముని యువరాజ్యమున నియుక్తుని చేసెను; మంత్రమందు, పాండ్యుణ్య చింతనమందు విదురుని, వ్యయాన్యయ చింతనమందు సంజయుని, బలముయొక్క పరిమాణమును నిర్ణయించుటకు వేతనాదుల నిచ్చుటకు నకులుని, శత్రువులను దుష్టులను మర్దించుటకు అర్జునుని, ద్విజుల కార్యములందు, దేవకార్యములందు ధౌమ్యుని నియోగించెను; సర్వకాల సర్వావస్థలందు తనదగ్గర

నుండు రక్షకునిగ సహదేవుని నియమించెను. దుర్యోధనుని ప్రాసాదమందు భీముడు, దుశ్శాసనుని ప్రాసాదమందు అర్జునుడు, దుర్మర్షణుని ప్రాసాదమందు నకులుడు, దుర్ముఖుని ప్రాసాదమందు సహదేవుడు రాజశాసనమున నివసించిరి. ద్రౌపది పట్టమహిషగ నుండెను.

చామర వ్యజనములను నకుల సహదేవులు పట్టుచుండగ భీముడు రథసారథియై రథము నడుపుచుండగ ధర్మరాజు రథ శ్రేష్ఠమునెక్కి రాజ గృహమును చేరెను. అక్కడ బ్రాహ్మణులందరు అత్యంత సంతోషముతో వాని నాశీర్వదించుటకై చేరిరి. పుణ్యాహ ఘోషమైన తరువాత కొంచెముసేపు బ్రాహ్మణులు నిశ్శబ్దముగ నున్నపుడు బ్రాహ్మణవేషమున ఉన్నట్టి దుర్యోధన సఖుడగు చార్వాకుడను రాక్షసుడు ఆశీర్వదించుటకు లేచినట్లుగ లేచి ఇట్లనెను. "ఈ విప్రులందరి పక్షమున నేను మాట్లాడుచున్నాను. జ్ఞాతి ఘాతకుడవైన నీకు క్షేమమెట్లు కలుగును? జ్ఞాతులను గురువులను చంపియున్న నీకు జీవితము శ్రేయముకాదు. మరణమే శ్రేయము' ఈ వాక్యములను విని అక్కడనున్న బ్రాహ్మణులందరు వీడితులై ఊరకుండిరి. ధర్మరాజు దుఃఖమొంది 'ప్రణతుడనై యాచించు ననిన్నట్లు నిందించుట పాడిగాదు' అని పలికెను. అపుడు వారు చార్వాకుని విషయము జ్ఞానచక్షువుచే కను గొని అతడు దుర్యోధన సఖుడనియు, చార్వాకుడను రాక్షసుడనియు పరివ్రాజక రూపమొంది దుర్యోధనునకు హిత మాచరించుటకై ఇట్లు పలికెననియు చెప్పి రాజున కభయ

మొసంగి, వానికి కల్యాణము కలుగునని చెప్పి క్రోధావిష్టులై హుంకారము చేయుగ, పిడుగుపడిన చెట్టువలె, చార్వాకుడు దగ్ధుడయ్యెను. పూర్వము కృతయుగమందు చార్వాకుడను రాక్షసుడు బదరీక్షేత్రమందు ఘోరతపమాచరించి బ్రహ్మను ప్రీతునిచేసి తన కెవరివలన భయము లేకుండునట్లు వరమి మ్మని ప్రార్థింపగ బ్రాహ్మణావమానమును విడచి ఇతరత్ర అభయ ముండునని బ్రహ్మ పలికెను. చార్వాకుడు పెట్టు చున్న బాధలు పడలేక దేవతలు వానిని వధించు ఉపాయము చెప్పవలెనని బ్రహ్మను కోరినపుడు దుర్యోధనుని హితము కోర కతడు బ్రాహ్మణధిక్కార మొనరించినపుడు మరణించు నని బ్రహ్మ చెప్పెను. ఆ ప్రకారమే వాగ్విషులను సుప్రసా దకులునగు బ్రాహ్మణుల హుంకారముచే చార్వాకుడు మర ణించెనని కృష్ణుడు ధర్మరాజునకు చెప్పెను.

ధర్మరాజు అశ్వమేధ యాగమును చేయుట

భీష్మునివలన అనేక ధర్మములు విని ధర్మరాజు మన శ్శాంతినొంది మహారాజై పరిపాలించుచు సకల రాజకార్య ములను ధృతరాష్ట్రునకు విన్నవించుచు కొడుకులు లేని లోపము వానికి లేకుండ వానిని కనిపెట్టుచుండెను. వ్యాసుడు వచ్చి ధర్మరాజు నశ్వమేధయాగము చేయుమనును. యుద్ధ ములో ద్రవ్యమంతయు ధ్వంసమైనందున యాగమొనరించుట సాధ్యముకాదని అతడు చెప్పినపుడు పూర్వము మరుత్తుడను రాజు సంపాదించియున్న రత్నాదికము ధనము, సువర్ణ

కోశము, హిమవత్పర్వతం దొకచోట ఉన్నదనియు, అక్క-
డకు పాండవులు వినీతులై పోయి ఆ ద్రవ్యమును తెచ్చుకొన
వలెననియు వ్యాసు డుపదేశించెను ఆ ప్రకారముగ ధర్మరాజు
ధనమును సంపాదించి యాగ మొనరించెను. ఆ యాగమునకు
వచ్చినవారిలో కృపణుడుగాని,దరిద్రుడుగాని, దుఃఖితుడుగాని
క్షుభితుడుగానిలేడు.వచ్చిన వారందరకు భీముని పర్యవేక్షణమున
భోజన మొసంగబడెను. అశ్వమునొక్క వపను తీసి దానిని
యథాశాస్త్రముగ క్రవేల్చి, దానియొక్క సర్వపాప హరమగు
ధూపమును సానుజుడై ధర్మరాజు ఆఘ్రాణించి బ్రాహ్మణుల
కనేక సువర్ణ దానములనుచేసి వసుంధరను వ్యాసునకు దాన
ముగ ఇచ్చెను. వ్యాసుడు భూమిని మరల ధర్మరాజున కప్ప
జెప్పి దానికి బదులుగ కోటికోటి సువర్ణ దక్షిణలను బ్రాహ్మ
ణుల కిప్పించెను.

బ్రాహ్మణులు, రాజన్యులు యుధిష్ఠిరుని ప్రస్తుతించు
చుండగ, వాని మూర్ధమందు పుష్పవృష్టి కురియుచుండగ,
నకుల మొకటివచ్చి కురుక్షేత్ర నివాసియును, ఉంఛవృత్తిచే
జీవించు నట్టివాడునగు సక్తుప్రస్థుని యజ్ఞముతో ధర్మరాజు
యజ్ఞము సాటిగాదని ఆక్షేపించును. అక్కడనున్న బ్రాహ్మ
ణులందరు ఇట్టియజ్ఞమును తామిదివరలో చూచియుండలేదని
యు ఈయజ్ఞముకంటె గొప్ప యజ్ఞమొనరించిన సక్తుప్రస్థు డెవ
రనియు అడిగినపుడు నకులమిట్లు చెప్పెను. 'కాపోత వృత్తి
నవలంబించి ఉంఛవృత్తితో సక్తుప్రస్థుడు జీవనము చేయుచుం
డెను. ఒక్కొక్క కాలమున వానికి ఆహార ముండెడిదికాదు.

ఒక సంవత్సరము దేశము దుర్భిక్షము పాలయ్యెను. అపుడు వానికి భోజనము దుర్లభ మగుచుండెడిది. ఒక దినమున అతడు భోజనమునకు కూర్చొనిన బోవుచుండగ అతిథియొకడు వచ్చెను. వాని నతడు సత్కరించి తనభోజనమును వానికి పెట్టెనుగాని అతిథికి తృప్తి కలుగలేదు. అపుడు సక్తుప్రస్థుని భార్య తనభాగము నర్పించెను. కాని ఇంకను అతిథి ఆకలి గొనియే ఉండెను. తరువాత కర్మముగ వాని పుత్రుని యొక్కయు, కోడలియొక్కయు భాగమును భుజించి అతిథి సంతుష్టుడయ్యెను. అతిథి రూపమునవచ్చిన యమధర్మరాజు ఆ బ్రాహ్మణుని తపోదానాదులను పరీక్షించి మెచ్చి వారి కందరకు స్వర్గనివాసము నిచ్చెను. ఆ సమయమున నే నక్కడకుపోయి పవిత్రములగు సక్తుగంధములతోను జలముతోను, దివ్య పుష్పములతోను నిండియున్న ఆ ప్రదేశమున పొరలాడగ నా శరీరములో అర్ధభాగము కాంచనవర్ణ మొందినది. మిగిలిన అర్ధభాగము కాంచన వర్ణము నొందునను ఆశతో నేనిక్కడకు వచ్చియుంటిని. కాని, నాఆశ నిరాశయైనది. అందుచే ఈ యజ్ఞము సక్తుప్రస్థుని యజ్ఞముతో సాటిరాదు.' ఇట్లుపలికి ఆ నకుల మదృశ్యమూయెను. దానము ధర్మము భూతదయ బ్రహ్మచర్యము సత్యము మొదలుగాగల గుణములు కలిగినవారు, హింసా పూర్వకములగు కర్మములతో నిమిత్తము లేకుండ స్వర్గము నొందగలరని ఈ ఉపాఖ్యానము చెప్పుచున్నది. అగస్త్యుడు, ఇంద్రుని కిష్టము లేకపోయినను, బీజయజ్ఞ మొనరించి దేవతల నందరను రావించెను.

పూర్వము జమదగ్ని పితరులకు శ్రాద్ధ మొనరించ దలచి హోమధేనువు ఇచ్చిన పాలను ఒక కొత్తకుండలో ఉంచెను. అప్పుడు ధర్మరాజు వానిని పరీక్షించదలచి క్రోధ స్వరూపమున ఆ కుండలో ప్రవేశించి పాలను కలుషము చేసెను. కాని జమదగ్ని కోపమొందలేదు. అప్పుడు క్రోధము బ్రాహ్మణ రూపమున బయటకువచ్చి భృగువులు అతి కోప నులని ప్రచార మున్నదనియు, అది మిథ్యయని నిరూపించ బడినదనియు చెప్పుచు తనను క్షమించుమని ప్రార్థించును. తన కపకార మొనరించ బడలేదనియు, ఆ ప్రయత్నమ్ను పిత రులకొరకు ఏర్పడినది కావున వారివలన వారి అభిప్రాయ మును తెలుసుకొన వలసినదనియు క్రోధమున కతడు చెప్పెను. పితరు లప్రసన్నులు ముంగిస వగుదువని క్రోధమునకు శాప మిచ్చిరి. అతడు పితరులను ప్రసాదింపజేయగ నీవు ధర్మమును అధిక్షేపించినప్రసన్నులు నీకు శాపవిముక్తి కలుగునని వారుచెప్పిరి. ధర్మమే యుధిష్ఠిరుడు కావున వాని నాక్షేపించి క్రోధము తన శాపమునుండి విముక్తి నొందెను.

ధర్మరాజు, తండ్రివలె ప్రజలను పరిపాలించుచుండగ 15 సంవత్సరములు గడచిన తరువాత ధృతరాష్ట్రుడు విదు రాదులతోకూడి వనమున కేగెను. తరువాత కొంతకాలము నకు వారి విరహమున కుంతీదేవి ధర్మరాజు సోదరులతోకూడి వారిని చూచుట కా వనమున కేగెను. తీవ్రమగు తప మొన రించుచున్న విదురుడు ధర్మరాజును చూచి దూరముగ పరు గిడును. ధర్మజుడు వానిని వెంబడించును. కొంతదూరము

పోయిన తరువాత విదురుడు యోగము నవలంబించి తనువును త్యజించగ వాని తేజము ధర్మజునిలో ప్రవేశించును. అపుడు ధర్మజుడు, ఇదివరకుకంటె, బహు గుణముగ ధర్మమూర్తి అయ్యెను. యముడే విదురుడుగ జనించెను. కావున యమాంశచే జనించిన యుధిష్ఠిరునియందు విదురాంశ కలసినపుడు యుధిష్ఠిరుడు అత్యధికముగ తేజస్వి యయ్యెను.

బొందితో స్వర్గము

పూర్వకాలమున వృద్ధులైనవారు ఇంటిదగ్గర ఉండి పరిచర్యలు చేయించుకొనుచు ఔషధముల సేవించుచు వ్యర్థమగు తమ జీవితమును పొడిగించుకొనుచు కూర్చొనెడివారు కాదు. సమస్తైశ్వర్యముల ననుభవించిన మహారాజులు చివరదశలో వనవాసమునకేగి, యోగమార్గమున, అజ్ఞాతముగ మరణించెడివారు. ధృతరాష్ట్ర గాంధారి కుంత్యాదులు ఇంటి దగ్గరనుండి మరణించక వనమునకు చేరి అక్కడ దావాగ్ని దగ్ధులైరి. యాదవు లందరు అంతఃకలహమున నశించగ కృష్ణుడు కూడ మరణించిన తరువాత తానింక రాజ్యము చేయకూడదనియు. యోగమార్గము నవలంబించి ఈ లోకమును త్యజించ వలెననియు యుధిష్ఠిరుడు సంకల్పించెను. సోదరులును ద్రౌపదియువాసిని వెంబడించిరి. ప్రజలు ఈ వార్తను విని అతి దుఃఖితులై ధర్మరాజు వెడలిపోవుట కొప్పుకొనలేదు. కాని అతి కష్టముమీద వారికి నచ్చచెప్పి అభిమన్యు కుమారుడగు పరీక్షిత్తునకు హస్తినాపురమందు, యదువంశీయుడగు వజ్రునకు ఇంద్రప్రస్థమందు పట్టము గట్టి ధర్మరాజు సహోదర

సహితుడై ప్రరమునుండి వెడలెను. యమధర్మరాజు శునక రూపమున వీరిని వెంబడించెను. వారు ఉత్తర దిశగ నడచి హిమవంతమును దాటి మేరుపర్వతమునకు పోవుచుండగ ద్రౌపది యోగభ్రష్టయై నేలకొరగెను. వెనుకకు చూడకుండ ధర్మజుడు తన మార్గమున పోవుచుండగ 'అధర్మ మనగ నెట్టిదో ఎరుగని ద్రౌపది పతన మందుటకు కారణ మేమ'ని అన్నను భీము డడిగెను. "అర్జునునియం దీమెకు విశేషముగ పక్షపాతము కలదు. దాని ఫల మనుభవించినద"ని యుధిష్ఠిరుడు ప్రత్యుత్తర మిచ్చెను. భర్తలైదుగు రందు సమత్వ బుద్ధిలేసందున పాంచాలి భూమితో స్వర్గమునకు పోలేక పోయెను.

ఇంక కొంతదూర మేగిన తరువాత సహదేవుడు క్రిందపడెను. ధర్మరాజు వెనుకకు తిరుగకుండ నడచి పోవుచుండగ 'అహంకార రహితుడగు ఇతడు మరణించుటకు కారణ మే'మని భీముడు అన్న నడుగును. తనతో సమానుడగు ప్రాజ్ఞుడు లేడని వాని కహంకారము కలదు. అందుచే నతడు పతన మొందెనని ధర్మరాజు చెప్పెను. ఇంక కొంత దూరము నడచిన తరువాత నకులుడు పడిపోయెను. 'అసమాన రూప సంపదకలిగిన నకులుని పతనమునకు కారణమే'మని భీము డడుగగ, "తనంతటి అందగాడు మరియొకడు లేడని వాని కహంకారము కలదు కావున అతడు పతన మొందె"నని ధర్మజుడు ప్రత్యుత్తర మిచ్చెను. మరికొంతదూరము పోయిన పిమ్మట అర్జునుడు పడిపోయెను. అతడు పడుటకు కారణమే

మని భీము డడుగగ "ఒక్క-రోజుననే యుద్ధము:లో శత్రువుల నందరను వధింతునని చెప్పి ఆ పని చేయులేకపోయెను. ఇతడు సర్వాధనుర్ధరులను చులకనగ చూచెను. వృద్ధి కోరుకొనువాడు ఆ విధముగ చేయకూడదు" అని యుధిష్ఠిరుడు చెప్పెను. మరికొంతదూర మేగినపిమ్మట భీమసేనుడు పడిపోయెను. తాను పడిపోవుటకు కారణమేమని భీము డడుగగ, "నీవు అమితముగ భుజించితివి, మంచి నెరుగక పరిగల్భము లాడితివ"ని ధర్మజుడు చెప్పి వెనుకకు తిరుగకుండ తనదారిన నడచిపోయెను.

ధర్మరాజునకు తప్ప తదితరులకు బొందితో స్వర్గమునకు పోవుట కవకాశము కలుగలేదు. యుధిష్ఠిరుడు ఇంద్రునిచే ఆహూతుడై సరాసరి స్వర్గమునకు నడచిపోయెను. కాని మనుష్య శరీరముతో స్వర్గమునకు పోయినపుడు ఆ శరీరము నంటిబెట్టుకొనియున్న మనోభావములు వానిని వదలలేదు. స్వర్గములో సుఖము లనుభవించుచున్న దుర్యోధనాదులను చూచి వీరికికూడ స్వర్గార్హత ఉన్నయెడల తన కా స్వర్గ మక్కరలేదనును. "ఇది స్వర్గము, ఇక్కడ భూలోకములోని విద్వేషములకు తావులే" దని ఇంద్రుడు చెప్పినను యుధిష్ఠిరుని మనస్సు సమాధాన పడలేదు. భ్రాతృవత్సలుడగు ధర్మరాజు "తన సోదరు లున్నచోటుకు, తమ భార్యయున్న చోటుకు పోయి వా రెక్కడ ఉన్నను వారినిచూచి వా రున్నచోటనే ఉండెదననియు, దుర్యోధనాదు లున్న చోటున ఉండననియు" చెప్పెను. "నాహం దుర్యోధనేన వై సహితః కామయే

లోకాన్ లుబ్ధేనాఽ దీర్ఘదర్శినా" అదీర్ఘదర్శియు, లుబ్ధుడగు దుర్యోధనునితోబాటు తానుండననియు,తనసోదరులు నరకమం దున్నను తా నక్కడకే పోయెదనని చెప్పి నరకమునకుపోయి అక్కడ తన సోదరు లుండుట చూచి తానిక స్వర్గమునకు రానని అక్కడనే ఉండెదనని ఇంద్రునకు వార్తనంపును.ధర్మ రాజు చూచిన నరకము కల్పితమనియు వాని సోదరులు ద్రౌపదియు స్వర్గమునం దున్నారనియు ఇంద్రుడు చెప్పి నపుడు ధర్మజుని మనస్సు శాంతించును. ఆకాశ గంగలో స్నానమాచరించిన మానుషభావము పోయి అతడు వైర విముక్తుడగునని ఇంద్రుడు చెప్పగ అట్లాచరించి ధర్మజుడు మర్త్యశరీరమును త్యజించును. బొందితో స్వర్గ మారోహించిన యెడల కలిగెడి బాధలన్నియు ధర్మజుని స్వర్గారోహణ మందు చూపబడినవి.

ధృతరాష్ట్రుడు వర్ణించినట్లుగ దర్శనీయుడు సుకృత ప్రజ్ఞుడు, ధర్మాత్ముడు, మహారథుడు, బహుశ్రుతుడు, జితేం ద్రియుడు, వృద్ధసేవి, సర్వగుణ సంపన్నుడు, దీప్తాగ్నివలె నుండువాడు నగు యుధిష్ఠిరుడు భారత కథానాయకుడై భూమియం దున్నపుడు తా నున్న ప్రదేశ మంతయు స్వర్గ పాయముచేసి స్వర్గమునకు పోయి ఆ ప్రదేశమునకే వెలుగు తెచ్చెను.

భీమసేనుడు

దుర్వాసు డిచ్చిన వరముచే కుంతీదేవి వాయుదేవు నాహ్వానించి భీమసేనుని బడసెను. ఇతడు పుట్టిన వెంటనే "అందరకంటె నితడు బలముకలవా డగు"నని అశరీరవాణి పలెక్కను. కుంతి అరణ్యమున ఉన్నపుడు భీమసేనుడు పుట్టెను. అపు డొకసారి వ్యాఘ్ర భయముచే కుంతీదేవి హఠాత్తుగ లేచి నిలబడగ ఒడిలోనున్న భీముడు క్రిందబడెను. అంతట ఆ దెబ్బకు కొండరాయిచూర్ణమయ్యెను. ఈ సంఘటనను చూచి అమిత బలశాలియగు పాండురాజే ఆశ్చర్యము నొందెను.

తండ్రి చనిపోయినతరువాత పాండవులు ధార్తరాష్ట్రులతోబాటు ధృతరాష్ట్రుని యొద్దనే పెరిగిరి. ఆటలలో భీముడందరిని మించియుండెడివాడు. ధార్తరాష్ట్రులందరను కలిసి జుట్టుపట్టుకొని ఈడ్చెడివాడు; వారు ఫలములకై చెట్లెక్కినపుడు భీముడా చెట్లమొదళ్ళు పట్టుకొని ఊపుచుండగ చెట్టుపైనున్నవారు ఫలములతోసహా క్రిందపడుచుండెడివారు. ఒక్కొకరిగ పదిమందినిపట్టుకొని నీటిలోముంచి ఇంచుమించుగ వారి ప్రాణము పోయెడివరకు భీముడు వారిని విడిచిపెట్టెడివాడుకాదు. గదా యుద్ధములోను, క్రీడలలోను దుర్యోధనాదులను భీము డవలీలగ జయించెడివాడు. ఇందుచే సహజముగ ఈర్ష్యాళువగు దుర్యోధనునకు భీమునిపై అధికమగు ఈర్ష్యాద్వేషము లేర్పడినవి. పిల్లలందరము కలసి గంగానదికి పోవుదమని చెప్పి, అన్ని ఏర్పాట్లనుచేయించి, అక్కడకు చేరిన తరువాత దుర్యోధనుడు స్వయముగ భీమునకు విషముపెట్టి

దానితో విసంజ్ఞుడై యున్నవానిని కాళ్ళతోకట్టి గంగలో దింపెను.నీటియందున్న సర్పములు భీమునికరచినపుడు ఆవిషము భీముని వంటియందున్న విషమునకు విరుగుడుగ పనిచేసెను. అపుడు భీముడు మూర్ఛనుండి తేరుకొని తనను చుట్టియున్న పాములను తరిమి వేసెను. ఇంతలో పాండవ బంధువగు వాసుకి వానిని నాగలోకమునకు గొనిపోయి వానికి క్రొత్తగకలిగినంత రసమునిచ్చెను. ఒక్కొక్క గుక్కకు ఒక కుండెడు చొప్పున ఆ కుండల రసమును భీముడు తాగి నిద్ర చెందెను.

భీముని కొరకై పాండవులు వెదకుచుండగ అత డందరికంటె ముందు ఇంటికిపోయెనని దుర్యోధనుడు చెప్పగ వారు కూడ ఇంటికి పోయిరి; కాని భీముడక్కడలేడు. దుర్యోధను డేదియో చేసి యుండవచ్చునని ధర్మరాజు సందేహమొంది వానికొరకు మరల వెదకెను; భీముడు కనుపించక పోవుటచే పోయి తల్లికి చెప్పగ దుర్యోధనుడు వానిని చంపించి యుండ వచ్చునని ఆమె భయ మొందెను. కాని భీముడు చిరంజీవి అని మహర్షి చెప్పిన వాక్యమును విదురు డామెకు గుర్తుచేసి ఆమె నోదార్చెను. ఎనిమిది కుండల రసము జీర్ణమగుటకు భీమున కెనిమిది దినములు పట్టెను. జీర్ణమైన పిమ్మట భీముడు నాగ సహస్రముల బలము కలవాడై నిద్ర మేల్కొనగ వాసుకి వానిని తీసికొనివచ్చి భూలోకమున చేర్చెను. భీముడింటికిపోయి జరిగిన దంతయు చెప్పగ ఈ విషయము నెక్కడను పొక్కనీయ వద్దనియు, ఇకమీదట ధార్తరాష్ట్రులతో వ్యవహరిం

చునపుము అతి జాగరూకతతో మెలగ వలననియు ధర్మరాజు తమ్మునికి చెప్పెను.

అస్త్రప్రదర్శన సమయమున బలరామ శిష్యులగు భీమ దుర్యోధనులకు గదాయుద్ధము జరిగినపుడు ప్రేక్షకులలో కొందరు భీమని పక్షమును, కొందరు దుర్యోధనుని పక్షమును అవలంబించి తీవ్రముగ వాదోపవాదమును చేయుచుండగ రంగ ప్రకోపము గాకుండగ ద్రోణుడు అశ్వత్థామనుపంపి వారిద్దరి యుద్ధమును నిలుపు జేసెను. ఆ సమయమునసే అర్జునుడు చూపిన ప్రజ్ఞ లన్నిటిని కర్ణుచూపి వానితో యుద్ధమునకు సిద్ధమయినపుడు కర్ణని సూతపుత్రుడని భావించియున్న భీముడు వానిని "నీవు నీకులమునకు తగినట్లు ముల్లుకర్ర పుచ్చుకొని గుర్రములను తోలుకొనుము; క్షత్రియులలో యుద్ధము చేయు జాలవని" మొరటుగ పలుక్కను.

జతుగృహమునుండి తప్పించుకొనిన తరువాత కౌరవమంత్రి యగు పురోచనుడున్న ఇంటికి నిప్పుపెట్టి భీముడు తన సోదరులను తల్లిని వీపుమీద ఎక్కించుకొని వాయువేగమున పోవుచు దారికడ్డము వచ్చిన చెట్లను పడగొట్టుచుపోవుచుండగ హిడింబి వానిని చూచి కామించి వానితో సంభాషించుచుండగ ఆమె సోదరుడగు హిడింబుడు వచ్చి భీమునితో ఘోర యుద్ధమొనరించి మరణించును. కామరూపిణియగు హిడింబి భీమని పెండ్లాడి ఘటోత్కచుడిను కుమారుని పొందెను. తరువాత బ్రాహ్మణ రూపమున పాండవులొక బ్రాహ్మణుని ఇంట నుండిరి. ఆ ఇంటిలోని వారెవరో ఒకరు బకాసురునికి

భక్ష్యముగ పోవలయు సమయము వచ్చినపుడు, కుంతి ప్రేరణ మున, భీముడు వెళ్ళి బకాసురుని పరిమార్చెను. ద్రౌపదీవివాహసమయమున బ్రాహ్మణరూపమున ఉన్న పాండవులపై దుర్యోధనాదులు యుద్ధమాడ వచ్చినపుడు భీముడొక మహావృక్షమును తన చేతులతోనూడ పెరికి వారిమీదకు పోయెను. ఇట్టి అమానుష కర్మమును భీముడు తప్ప మరియొకరు చేయలేడని చెప్పి వానిని భీమునిగా కృష్ణుడు గుర్తించును.

భీముడు చతుష్కిష్కువు.కిష్కువనగ 24 అంగుళములు: అనగ భీముడు ఇంచుమించుగ ఎనిమిది అడుగుల ఎత్తు 'కల వాడు శ్రీరాముడుకూడ చతుష్కిష్కువని శ్రీ మదాధ్యాయణము నందున్నది. భీముని బలువు ఎన్ని బారువులున్నదో చెప్పలేదు. ఇతడు అమితముగ భుజించెడివాడు. పాండవులు బ్రాహ్మణులుగ చరించుచున్న సమయమున బిచ్చమెత్తి తెచ్చుకొనిన అన్నములో సగము భీముడు భుజించెడివాడు; మిగిలినది మిగిలిన సోదరులు, కుంతి, ద్రౌపదియు భుజించెడివారు. ద్రౌపదిని పాండవులు వివాహమాడి, ఖాండవ ప్రస్థమున రాజ్యము చేయుచున్నపుడు ధర్మరాజు రాజసూయయాగము తలపెట్టగ జరాసంధుడు బ్రతికియుండగ రాజసూయము నెరవేరదని కృష్ణుడుచెప్పి భీమార్జునులను వెంటబెట్టుకొని అద్వారమున జరాసంధుని కడకేగెను. 'అద్వారేణ రిపోర్గేహం ద్వారేణ సుహృదో గృహాన్ 'శత్రుగృహమును అద్వారమున, మిత్రగృహమును ద్వారమున ప్రవేశించ వలయునని ధర్మశాస్త్రము; ఇట్టి ప్రవేశము చే తాము శత్రువులమని

తెలుసు కొనవలయుననియు, తమలో నెవరితోనైన పోరాడ వలయుననియు కృష్ణుడు జరాసంధునకు చెప్పినపుడు, తనతో పోరాడతగినవాడు భీముడని జరాసంధుడు వాని నెన్నుకొనును.

పదిహేను రోజులు యుద్ధమైన తరువాత, కృష్ణసైరి తుడై, భీముడు జరాసంధుని పాదములచే పట్టుకొని త్రిప్పి త్రిప్పి కొట్టి చంపెను. తరువాత ప్రాగ్జ్యోతిషనున్న రాజుల నందరను జయించి రాజసూయయాగ మొనరించుటకు వీలగునట్లు భీముడు చేసెను.

ద్యూతములో ద్రౌపదిని ఒడ్డి ధర్మజుడామె నోడిపోయినపుడు భీమునకు క్రోధమాగలేదు. "ధనముల నోడినపుడు కోపము కలుగలేదు, మమ్మల నోడినపుడు నాకు కోపము కలుగలేదు, కాని ద్రౌపదిని ఓడినందున నాకు క్రోధము కలుగుచున్నది." అని పలికి ధర్మజుని చేతుల గాల్చెదనని చెప్పుచు తనతో నిత్యాగ్నిహోత్రుడు నట్టి సహదేవుని అగ్నిని తెమ్మనెను. ధార్మికుడును, జ్యేష్ఠుడు నగు ధర్మరాజును గురించి ఇంత పరుషముగ పలుకకూడదని అర్జునుడు మందలించగ భీముడు శాంతించెను. కొంతసేపైన తరువాత ఇదివరలో అంత కఠినముగ పలికిన భీముడు "ఈశ్వరో నః పుణ్యతపసాం ప్రాణానా మపి చేశ్వరః" తమ పుణ్యములకు తపస్సులకు ప్రాణములకు ధర్మరాజే ఈశ్వరుడని పలుకును. అతి పరుషముగ పలుకునట్టి స్వభావమును తదనుగుణముగ చేష్టించునట్టి స్వభావమును కలిగిన భీముడు, ఆ విధముగ పరివర్తించకుండ, వానితో సమాన బలసంపద కలిగిన అర్జునుడనేక పర్యాయ

ములు నివారించెను. ద్యూతమం దోడిపోయిన తరువాత దుర్యోధనుని ఊరువును భగ్న మొనరించి వానిని చంపుదు ననియు, దుశ్శాసనుని సంహరించి వాని రక్తమును త్రాగుదు ననియు భీముడు శపథము గైకొని అర్జునాదుల పక్షమునగూడ వారుకర్ణాదులను సంహరింతురని శపథము గైకొనెను.ధర్మరా జొనరించినది అకార్యమైనందున భీముడు ప్రచండ కోపమును ప్రదర్శించెను కాని చివరకు ధర్మరాజ శాసన మతిక్రమించ కుండ వానితో వనమున కేగెను.

కామ్యక వనమం దున్నపుడు బకాసురుని తమ్ముడగు కిమ్మీరుని భీముడు వధించెను. ఇంతటి ధర్మచింత పనికిరా దనియు, ప్రథమ వయస్సున కామములను, మధ్యవయస్సున ధనమును, అపర వయస్సున ధర్మమోక్షముల నర్థించవలె ననియు భీముడు అన్నకు చెప్పి 'బ్రాహ్మణరూపుడవైన నీ వెట్లు క్షత్రియకులమం దు పుట్టితివి" అని వాని నాక్షేపించెను. సింహసదృశులగు సోదరులతో గూడి, ద్రౌపదిధర్మ మవలం బించి దుర్యోధనాదులతో యుద్ధ మొనరించి రాజ్యమును మరల సంపాదించుకొనవలెనని భీముడు వానికి హితబోధ చేయును.

ఆయుధముల కొరకు, అస్త్రములకొరకు అర్జును డింద్ర లోకమున కరిగి చాలాకాలము వరకు తిరిగిరా లేదు. వాని నొక్కడైన చూడగలుగుదు మేమో అను ఆశతో మిగిలిన అన్నదమ్ములును, ద్రౌపదియు గంధమాదన పర్వతమున కేగు చుండగ దారిలో అలసటచే ద్రౌపది నడువలేక పడిపోయెను.

అప్పుడు భీము డాపెను, సోదరులను వీపుపై ఎక్కించుకొని నడచెను. భీముడు తన కుమారుడగు ఘటోత్కచుని స్మరించగ అతడు వచ్చి ధౌమ్యాదుల నందరను మోసుకొని నడచెను. (ఇప్పటికిని కేదారాది క్షేత్రములందు యాత్రికులను మోసుకొని నడచెడివారు కలరు.) తరువాత పాండవులు కైలాస పర్వతమును బదరికాశ్రమమును చూచిరి. వీరు గంధమాదన పర్వతమందుండగ అత్యంత పరిమళము కలిగిన సౌగంధిక మను పుష్పము గాలికి కొట్టుకొని వచ్చెను. దానిని ద్రౌపది చూచి " ఈ పుష్పమును ధర్మరాజున కిచ్చెదను. నాకు మరియొక పుష్పమును తెచ్చిపెట్టిన నేను దానిని కామ్యక వనమునకు గొనిపోయెదన"ని భీమునకు చెప్పెను. ద్రౌపది ఎప్పు డేమి కోరినను దానిని నెరవేర్చుటకు సిద్ధముగనుండు భీముడు వెంటనే బయలుదేరి శంఖమును పూరించుచు అధికముగ శబ్దమును చేయుచు సింహవ్యాఘ్రాదులను సంహరించుచు పుష్పము నన్వేషించుచుపోయెను. అతడు వెళ్ళిన దారిలో దివమునకు పోయెడి మార్గమున్నది. ఆమార్గముగ నరులు పోగూడదు. భీముని అన్న యగు హనుమంతుడు భీమునిశ్రేయస్సుగోరి అత డా మార్గమున పోకుండ దారి కడ్డముగ పడుకొనెను. లెమ్మని భీముడు గద్దించినను అతడు లేవక తాను ముదుసలినని యు, తనను లేవదీసి పోవల యునసియు చెప్పగ భీము డెంత ప్రయత్నము చేసినను హనుమంతుని కదల్చలేక సిగ్గుచెందెను. చివర కతడు వాయు నందనుడగు ఆంజనేయుడని భీముడు తెలుసుకొని సీతాన్వేష

ణమునకై సాగరము లంఘించునపు డేరూపమును దాల్చెనో దానిని చూపించుమని అన్నను ప్రార్థించును. హనుమంతుడు తన అత్యద్భుతమగు రూపమును చూపించి "నీవు యుద్ధమునందు సింహారవము చేయునపుడు నేను అర్జునుని ధ్వజమందుండి భయంకరమగు శబ్దమును చేయుదును, ఈ సంయుక్త రవముచే నీ శత్రువు లందరు మరణింతురు"ని భీమునికి వరమిచ్చెను. తరువాత కుబేరుని పాలనలోనున్న కొలని కేగి అక్కడ రక్షకులుగ నున్న రాక్షసుల దునుమాడి సౌగంధికములను గ్రహించి భీముడు ద్రౌపదికిచ్చి ఆమెకు ప్రీతి కలుగ జేయును.

గంధమాదనమం దుండగ జటాసురుడను రాక్షసుడు ద్రౌపదిని అపహరించ దలచి, బ్రాహ్మణవేషమున ధర్మరాజాదులతో నివసించుచు భీముడు లేని సమయమున ధర్మరాజుని ద్రౌపదిని సహదేవుని పట్టుకొని పరుగిడును. సహదేవుడెట్లో వాని నుండి తప్పించుకొని భీముని కొరకై కేకలిడును. ధర్మరాజు రాక్షసుని నిందించి గురుత్వమొంది రాక్షసుడు త్వరగ పరుగిడకుండ వాని వేగమును హరించెను. ఇంతలో భీముడుపచ్చి జటాసురుని సంహరించెను. ద్రౌపదికి ఎట్టి ఇక్కట్టులు వచ్చినను భీముడు వానిని వెంటనే తొలగించెడివాడు.

అత్యద్భుత బలశాలియగు భీముడు శాపవశమున సర్పరూపుడగు నహుషుడు తనను పట్టుకొని నపుడు, విడుపించుకొనలేక సిగ్గుచెందును. ధర్మరాజు భీముని వెదకుకొనుచుపోయి అజగరగ్రహీతుడైన భీముని చూచి దుఃఖించి, తన ప్రశ్నలకు

సమాధానము చెప్పిన విడుకునని సర్పము చెప్పినపుడు వాని ప్రశ్న లన్నిటికి సమాధానముచెప్పి భీముని విముపించెను. ధర్మరాజు దర్శనముచే నహుషునకు శాపవిమోచనము కలిగెను.

విరాటుని కొలువున వల్లవుడను పేరు పెట్టుకొని భీముడు సూపకారుడై యుండెను. వీనికి భుజించుటయేగాక రుచికరముగు వంటచేయుటకూడ చేతనగును. అది కనుగాక మల్లయుద్ధమున అత్యద్భుతమగు పాండిత్యము కలదు. ఈ రెండిటితోను విరాటరాజునకు భీముడు ప్రీతికలుగించెను. జీమూతుడను లోక విశ్రుతుడగు మల్లుని తదితరులను భీముడవలీలగ జయించెను. కొంతకాలమయిన తరువాత వానిని నెదుర్కొనుటకు మల్లు లెవరును ముందుకు రానపుడు సింహ వ్యాఘ్రములతో పోరాడునని విరాటుడు వాని నాజ్ఞాపించెడివాడు. ఈ మృగములతో భీముడు పోరాడుచుండగ సైరంధ్రియగు ద్రౌపదికి కష్టములుగుచుండెడిది. అందుచే ఆమె ముఖములో కలిగిన మార్పును గమనించి అంతఃపురమందలి స్త్రీలు ఈ వంటవాని కొరకు ఈమె చింతించుచున్నది. ఇతడు సుందరుడు, ఈమె సుందరి; వీరిద్దరు ఒక్కసారియే ఇక్కడకు చేరిరి. స్త్రీల చిత్తములు దుర్జ్ఞేయములు, ఏమిచెప్పగలము" అని చెప్పుకొనెడివారు. ద్రౌపదికి కీచకుసిపలన బాధ కలిగినపుడు భీముడే ఆమెకు అండగ నిలిచి వానిని సంహరించెను. సైరంధ్రి నిమిత్తమున కీచకుడు హతుడయ్యెనని కోపమొంది ఉపకీచకులామెను శ్మశానమునకు తీసికొనిపోయి

కీచకుని శవముతోపాటు దహన మొనర్పవలెనని ప్రయత్నిం చినపుడు భీము డక్కడకు పోయి ఒక మహావృక్షమును పెల్ల గించి దానితో వారినందరను చంపెను.

భీమసేనుడు సహజముగ పరుషముగ పలుకునట్టి స్వభా వముకలవాడు; కాని కృష్ణుడు కౌరవుల దగ్గరకు పాండవుల రాయబారిగ పోవుచున్న సమయములో "నోగ్రం దుర్యోధనో వాచ్యః సామ్నైవైనం సమాచరేః" ఉగ్రముగ పలుకక సామముగ పలుకుమని భీముకు చెప్పెను. అభూతపూర్వమగు భీముని మార్దవమును గని కృష్ణుడు నవ్వి "యుద్ధమావశ్యకమైనపుడు నీవు మృదువుగ మాట్లాడుదువా! అని భీముని పరిహసించును.దీనితో భీముని శౌర్యముద్దీప్తమై"నాపరాక్రమ మెంతటిదో నీ వెరుగవ"ని సహజమగు ప్రగల్భ వచనములను పలికెను. యుద్ధసమయమున వాని శౌర్యమునుద్దీపించుటకై కృష్ణు డిట్టు పరిహాస వాక్యములచే వానికి ప్రబోధనగావించెను.

యుద్ధములో భీముడు

భారతయుద్ధములో భీముడు మృత్యుస్వరూపుడై వేనకువేలు యోధులను ఏనుగులను గుర్రములను సంహరించెను. యుద్ధము మొట్టమొదటి రోజుననే కాళింగరాజును, అనేకములగు ఏనుగులను, కాళింగ దేశీయులను కృతడు వధించెను. భీష్ముడు వచ్చి అడ్డము పడువరకు ఇత డందరను వధించుచుండెను. మాగధాదులను పురస్కరించుకొని దుర్యోధనుము

భీమునితో తలపడినపుడు భీము డనేకులను సంహరించగ దుర్యోధనుడు వెనుకకు తగ్గెను. మృత్యుచండసంకాశములగు బాణములతో భీముడు దుర్యోధనుని నొప్పించగ భీష్ముడు వాని నోదార్చి విశల్యకరణి అను ఔషధము నిచ్చెను. ఆది త్యకేతు కుండధారాదిరాజులను అనేక సహస్రములగు భటు లను భీముడు చంపి దుర్నిరీక్ష్యుడై యుండగ "నీవు ఉపేక్ష చేయుచుంటివి. పాండవుల జయముకోరుచుంటివ"ని దుర్యో ధనుడు భీష్ముని నిందించెను. దోణుడు సేనాముఖమునల దున్నపుడు అర్జునుడు గురువును అనునయవాక్యములచే ప్రీతునిగ చేసుకొనెను. కాని భీముడు దోణుని తిరస్కరించి వానిని బ్రహ్మబంధువని నింద్యముగ సంబోధించి విరధుని చేసెను. "న మేఽర్జునా దభయం తాదృ క్కృష్ణా న్నాపి చ సాత్వతాత్ హుతభుగ్జన్మనో నైవ యాదృ గ్భీమా దభయం మమ" భీమునివలననే తనకు భయముకలుగుచున్న దనియు అట్టి భయము తనకు కృష్ణార్జున ధృష్టద్యుమ్న సాత్య కాదులవలన కలుగుటలేదనియు ధృతరాష్ట్రునకు పలికెను. అతడు పలికినట్లుగనే వాని కుమారు లందరు భీమునిచేతిలో చిక్కి చచ్చిరి. ఒకసారి కర్ణునితో భీముడు తలపడినపుడు కర్ణు డోడిపోయి యుద్ధభూమినుండి తొలగుచు, మరియొకసారి వా రిద్దరు తలపడినప్రడు కర్ణుడు పృకపూర్వముగ యుద్ధము చేయును. కర్ణు డొనరించియున్న అపరాధములను భీముడు తలచుకొని రోషమొంది భీకరముగ పోరాడి కర్ణుడు రణ భూమినుండి పా పోవునట్లు చేయును. మరియొకసారి వారు తలపడినపుడు భీమునిడి పైచేయి అయి అతడు తన పిడికిలి

పోటుతో కర్ణుని సంహరించుట కవకాశము కలిగినను కర్ణుడు అర్జునునికి వధ్యుడగుటను సంస్మరించి వానిని విడచిపుచ్చెను. ఒక పర్యాయము కర్ణునిది పైచేయి అయి అతడు భీముని వధింపకలుగునట్టి అవకాశ మొందినను తాను కుంతికి ఇచ్చిన మాటను స్మరించుకొని భీముని విడిచిపుచ్చెను. భీమునివలె కర్ణుడుకూడ పరమముగ పలుకగలడు. "నీవు భోజనమున్న చోటుకు వెళ్ళక నాబోటివానితో యుద్ధమున కేలవత్తువ"ని కర్ణుడు భీముని నిందించును. జయాపజయములు దైవాయత్తములు కనుక నీ వెక్కువగ మాటలు మిగులవలదని భీముడు ప్రత్యుత్తర మిచ్చెను.

అధర్మము నవలంబించి ద్రోణుని చంపినపుడు అశ్వత్థామ దుఃఖితుడై పాండవ సైన్యముపై నారాయణాస్త్రమును ప్రయోగించెను. ఈఅస్త్రమును కృష్ణుడు లెక్కగరనియు, తనతండ్రి దీనిని తనొక్కనికే ప్రసాదించెననియు, చెప్పి అశ్వత్థామ అస్త్రమును ప్రయోగించెను. అపుడది, అగ్నివనమును దహించునట్లుగ, పాండవ సైన్యమును దహించ మొదలిడెను. దీని నెట్లు పరిహరించవలయునో ఏమిచేయవలయునో తెలియక పాండవులు చీకాకు పడుచున్నపుడు వాహనములనుండి దిగి, శస్త్రములను క్రిందపారవేయవలెననియు, ఇదియే ఈఅస్త్రమునకు ప్రతిఘాతమనియు కృష్ణుడు చెప్పగ అందరు ఆ పని చేసి ప్రమాదమునుండి తప్పించుకొనిరి. కాని భీముడొక్కడు ఎదురు తిరిగెను. "నాకంటె పరాక్రమశాలి లేడు, నేను బ్రహ్మాణాయొక్క అస్త్రమును ప్రతిఘటింతును. అర్జునా! నీవు

గూడ నీ గాండీవమును క్రిందపెట్టవలదు" అని భీముడు చెప్పెను. కాని నారాయణాస్త్రము ప్రయోగింపబడినపుడును, గోబ్రాహ్మణుల విషయములందును గాండీవమును క్రింద పెట్టుట తన వ్రతమనిచెప్పి అర్జును డా ప్రకార మాచరిం చెను. భీముడు మాత్రము మూర్ఖముగ దానిమీదకు పోయెను. భీమునిపై అశ్వత్థామ బాణములను మంత్రించి వేసెను. అపుడా అస్త్రములనుండి అగ్ని బయలుదేరి భీముని రథమును కప్పివై చెను. భీముడు వారణాస్త్రమును ప్రయో గించినను నారాయణాస్త్రముచే కలిగిన అగ్ని ప్రజ్వరిల్ల సాగెను. కృష్ణార్జును లపుడు వారుణాస్త్ర ప్రయోగబలము చేతను న్యస్తశస్త్రులగుటచేతను అత్యంత బలశాలురగుట చేతను అస్త్రాగ్నిలో ప్రవేశించి భీముని ఆయుధములను లాగి క్రిందపడవైచి వానినిగూడ రథములోనుండి బలాత్కారముగ క్రిందకు పడతోసిరి. అంతట నారాయణాస్త్రము శాంతిం చెను. నారాయణాస్త్రమునకు ప్రత్యస్త్రము నమస్కార బాణమే; దానిని ప్రయోగించి కృష్ణుడు పాండవ పక్షమునకు ముప్పువాటిల్లకుండ చేసెను. తరువాత అశ్వత్థామయు భీము డును ద్వైరథమునకు తలపడినపుడు ఇరువురు మూర్ఛనొందు చురు; అపుడు వారివారి సారథులు రథములను సురక్షితమగు ప్రదేశమునకు గొనిపోయిరి. కర్ణుడు సేనాపతి అయినపుడు వానితో భీముడు పోరాడి వానిని విసంజ్ఞుని చేయును.

దుశ్శాసనుడు భీమునితో తలపడినపుడు భీమునకు ద్రౌపదీ వస్త్రాపహరణము, కేశపక్షగ్రహణము, మొదలుగా

గల సంఘటనములన్నియు జ్ఞప్తికివచ్చి 'మీకు చేతనైన వీనిని రక్షించుకొనుడు' అని కర్ణకృపాశ్వత్థామదుర్యోధనులను సంబోధించిచెప్పి, తన రథము దిగి దుశ్శాసనుని పడదోసి వాని కంఠముపై తన పాదమును పెట్టి,పక్షస్థలమును చీల్చి వాని రక్తమును త్రాగెను. 'ఈ రక్తము మాతృస్తన్యముకంటె, మధువుకంటె, ఇతర మధురపానీయముల కంటె మధురముగనున్న' దని పల్కి, 'మృత్యువు నిన్నిపుడు రక్షించకపోయిన ఇంకనేమి చేసియుండెడివాడనో' అని కేకలిడును. అంతటితో తృప్తినొందక వాని కంఠగతమగు రుధిరమును త్రాగి 'ఏది, ఇపుడు 'గోవు గోవు' అని (దౌపదిని)పిలువుము' అని బొబ్బలిడును. భీమునకు దుశ్శాసనుని శవము నేమిచేసినను కోపము చల్లారదు.ఆతడి పైశాచికకృత్యములను చేయుచుండగ చూపరులు భయమొంది 'ఇతడు మనుష్యుడు కాడ'ని పలుకుచు అక్కడ నుండి పారిపోయిరి.

దుర్యోధనుని వధించుట.

యుద్ధములో అందరును చచ్చినతరువాత దుర్యోధనుడు మడుగులో దాగియుండి అశ్వత్థామాదులతో మాటలాడు చుండగ భీమునకు మాంసమును తెచ్చి పెట్టెడి లుబ్ధకులా మాటలు విని దుర్యోధను డొక్కడ దాగియుండినది భీమునకు చెప్పగ అతడు సంతోషించి వారికి ప్రభూతమగు ధనము నొసగి తన వారలతో కలసి ఆ మడుగుగ్గరకు పోయెను. పాండవుల నిందావాక్యము లచే దుర్యోధనుడు రుష్టుడై

హృదయమునుండి లేచి వృకోదరుఁతో గదాయుద్ధము చేయును. చిన్నతనమునుండి దుర్యోధనునకు భీమునిపై స్పర్థకలదు. వానితో గదాయుద్ధమును చేయగలుగుటకై దుర్యోధను డొక ఉక్కుమనుష్యుని చేయించి దానితో 13 సంవత్సరములు యోగ్యనొనరించెను. వీరిద్దరపు గదాయుద్ధము జరుగుచున్న పుడు వీరిద్దరకు గదాయుద్ధమును నేర్పిన బలరాము డక్కడకు వచ్చెను. శిష్యులిద్దరు ఉగ్రముగ పలుకుచు పరస్పర జిఘాంసచే సుందోపసుందులవలె పోరాడిరి. గదాయుద్ధమందలిబహు విధమార్గములను, విచిత్రములగు మండలములను, స్థానములను ప్రదర్శించుచు వారు పోరాడిరి. ఒకొకసారి భీముడు దుర్యోధనుని అతిక్రమించుటయు నరియొకసారి దుర్యోధనుడు భీముని అతిక్రమించుటయు జరుగుచుండెను. వీరిద్దరిలో ఎవరొక్కువైన వారని అర్జునుడు కృష్ణుని ప్రశ్నించెను. 'వీరిద్దరకు ఉపదేశము తుల్యము;భీముడు బలవత్తరుడు, భీమునికంటె దుర్యోధనుడు యత్నపరుడు; ధర్మయుద్ధమున భీముడు వానిని జయించలేడు. దుర్యోధనుని ఊరువును భేదింతునని భీముడిది వరలో ద్యూతసమయమున ప్రతిజ్ఞ చేసియున్నాడు. దుర్యోధనుడు జీవితమందు ఆశలేకుండ అతిసాహసముతో పోరాడుచున్నాడు. కావున అధర్మయుద్ధము చేయువలయు సమయము వచ్చినది'అని కృష్ణుడు చెప్పగ ధనంజయుడు భీముడుచూచునట్లుగ తన ఎడమతొడపై చరచుకొనెను భీముడీసంజ్ఞను గుర్తెరిగి సమయము దొరకినపుడు దుర్యోధనుని ఊరువుపై కొట్టగ అతడు భగ్నోరుడై నేలకొరగెను పరుషవచస్కుడగు భీముడపుడు "గోవు గోవు అని దూషించి అని నందులకు

మమ్మలను మండతిలలని ధిక్కరించినందులకు ఫలమనుభవించుమని" పల్కుచు వాని తలను తన ఎడమకాలితో తన్నెను. అజాత శత్రువగు ధర్మరాజు తన తమ్ముని వారించి దుర్యోధనునికై వగచి 'నీ అధర్మము వలన ఇంతటి పని జరిగినది. నీ పురాకృత కర్మము వలన ఇట్లు జరిగినది. నీవు చుఃఖింపవలదు ఇపుడు శోచనీయమగు స్థితిలో ఉన్నది మేము గాని నీవుకాదు. నీకు శాశ్వతమగు స్వర్గమున్నది. మాకు నరకము తప్పదని గద్గదకంఠముతో పల్కెను.

. నాభికి అధోభాగమున ఆయుధమును ప్రయోగించుట గదాయుద్ధమందు నిషిద్ధముకావున భీముడధర్మయుద్ధ మాచరించుటను బలరాముడు చూచి మండిపడి తన ఆయుధమును చేత పట్టుకొని భీమునిమీదకు పోయెను. ఇంతలో, శ్వేతపర్వతమువలె నున్న అన్నను కృష్ణపర్వతమువలె నున్న కృష్ణుడు సవినయముగ, తన బాహువులచే పట్టుకొని శాంతింపజేసి వానిని ద్వారకకు పంపి దుఃఖితుడై యున్న ధర్మరాజు నోదార్చెను.దుర్యోధనుని భీముడు వధించెనను వార్తను వినినపుడు హృషితమొందిన తమ రోమము లింకను అట్లే నిలచి యున్నవని వందిమాగధులు భీముని నిరంతరము కొనియాడుచుండిరి,

ఉపపాండవాద్యులను అశ్వత్థామ వధించి పెడలిపోయినపుడు ద్రౌపది పరమ దుఃఖితయై యుండగ భీముడామెను తన కరములచే గ్రహించి ఓదార్చెను.కాని ఆమెనెంతకు నొందక భీముడు గురుపుత్రుని వధించకున్న తాను ప్రాయోపవేశమొనరింతునని చెప్పెను. అశ్వత్థామను తాను వధింతుననియు,

అతడు వధింపబడినట్లుగ గుర్తుగ ఏమి తెమ్మనెదవని భీము డామె నడుగగ, అశ్వత్థామ శిరమునందుండు మణిని గ్రహించి తనకు చూపిన తాను విశ్వసించెదనని దౌపది ప్రత్యుత్తర మిచ్చెను. గురుపుత్రు నన్వేషించుము భీము డొంటరిగా వెడలెనని కృష్ణార్జునులు తరువాత తెలుసుకొనిరి. అశ్వత్థామకు బ్రహ్మశిరస్సనను పేరు కలిగిన అస్త్రమును ద్రోణుడు నేర్పెను. ఈ అస్త్రమును ద్రోణుడు అర్జునకు కూడ నేర్పెను. ఈ అస్త్రము పృథివినంతను దహించ కలిగిన శక్తిగలది. దీనిని అశ్వత్థామ భీమునిపై ప్రయోగించినయెడల భీముడు చేయగలిగిన దేమియు లేదు; కనుక కృష్ణార్జునులు భీము నన్వేషించుచు బయలుదేరిరి. ముందువచ్చుచున్న భీమసేనుని, వెనుకవచ్చుచున్న కృష్ణార్జునులను వ్యాసుని సమీపమున ఉన్న దౌణి చూచి బ్రహ్మశిరోస్త్రమును ప్రయోగించెను. వెంటనే కృష్ణుడు, అర్జునునిచే ఆయస్త్ర మునే ప్రయోగింపచేయును. తరువాత వ్యాసాదులు చెప్పిన మీదట కృష్ణశప్తుడగు అశ్వత్థామ తన మణిని పాండవుల కిచ్చెను. సత్వరముగ దానిని భీముడు తీసుకొనిపోయి దౌప దికి చూపగ ఆమె ప్రాయోపవేశ ప్రయత్నమును మానెను.

యుద్ధమందు హతులైయున్న వారిని చూచుటకు గాంధారీధృతరాష్ట్రులు వచ్చినపుడు ముందు ధర్మజుడు తన గోత్రనామములు చెప్పి అభివాదన మొనరించినపుడు ధృత రాష్ట్రుడు వానిని కౌగలించుకొనెను. పుత్రశతనాశకుడగు భీముడు వచ్చినపుడు వానిని దహించవలెనను నంతటికోపము

నాగాయుత బలుడగు ధృతరాష్ట్రునకు కలిగెను. వాని సంకల్పమును ముందుగ గ్రహించిన కృష్ణుడు పూర్వమే తాను సిద్ధముచేయించియున్న ఆయస భీమ విగ్రహమును ధృతరాష్ట్రుని ఎదుట పెట్టెను. వృకోదరుడు తనముందు నిలచియుండెనని భావించి అంధుడగు ధృతరాష్ట్రుడు ఆ విగ్రహమును తన బలముకొలది కౌగలించుకొనగ అది ముక్కలు ముక్కలయ్యెను. ముక్కలవెంట నెత్తురు కారుచుండగ ధృతరాష్ట్రుడు క్రిందబడెను. సంజయుడు వానిని తేవదీసెను. భీముడు మరణించెనని భావించి ధృతరాష్ట్రుడపుడు దుఃఖించ మొదలిడెను. అపుడు భగ్నమైనది ఆయస విగ్రహమనియు భీముడు క్షేమముగ నుండెననియు, మృత్యుతుల్యమైన ధృతరాష్ట్రుని కౌగిలిని భీముడు సహించలేడు గనుక తానీ ఉపాయము నవలంబించితిననియు, ఇకముందు కోపమును దిగమ్రింగి పాండవులందు పితృభావమును నెరపవలయునని శ్రీకృష్ణుడు చెప్పినమీదట ధృతరాష్ట్రుడు శాంతించెను.

అధర్మయుద్ధమందు దుర్యోధనుని జయించినందులకు గాంధారి భీముని నిందించగ, భీముడు సానునయముగ, ధార్తరాష్ట్రులు మొనటినుండి చేసిన అధర్మములను లెక్కించి చెప్పి ఆమెను శాంతింపజేసెను.

యుద్ధమైన తరువాత భీముడు

యుద్ధానంతరము ధర్మరాజు దుఃఖితుడైతాను సంన్యాసము తీసుకొనెదనని చెప్పినపుడు భీముడు వానితో నిట్లనెను.

'మేము అధికమగు శక్తిగలవారము. కాని నీవు అగ్రజుడవని నీ మాట పరికారము నడచుచున్నారము. శక్తిమంతులమైన మేము క్లీబత్వమొందిన నిన్ను వెంబడించవలసివచ్చుచున్నది. నీ విపుడు సంన్యాసమును గ్రహించుట సిద్ధాన్నమును త్రోసి పుచ్చుటవంటి దగును. సంన్యాసము వలననే మోక్షము కలుగు నెడల చెట్లు పుట్టలు మొదలగు వానికి ముందుగ మోక్షము కలుగవలెను -' ఇట్టి కటువైన వాక్యములతో భీముడు అన్నకు హితబోధ చేసెను. ధర్మరాజు పట్టాభిషిక్తుడైన తరువాత భీముడు యువరాజుగ నియుక్తుడగును. అశ్వమేధయాగమును ధర్మజుడు సంకల్పించినపుడు భీమనకులులను పురగుప్తియందు, సహదేవుని కుటుంబసంరక్షణమందు, అర్జునుని అశ్వానుయానమందు మహారాజు నియోగించెను.

ధర్మరాజు ఆజ్ఞ ననుసరించి అర్జునుడు, యమళులు ద్రౌపదియు, ధృతరాష్ట్ర గాంధారుల మనస్సునకు నొప్పి కలుగకుండ వారికి కడువిధేయులై ప్రవర్తించుచుండిరి. భీముడు మాత్రము, ధార్తరాష్ట్రుల దురాగ్రహములను మరువలేక, అవకాశము వచ్చినపుడు ధృతరాష్ట్ర గాంధారులను, వారికి తెలియునట్లుగ నిందించుచుండెడివాడు. ధృతరాష్ట్రునకును, తన కుమారులు జ్ఞప్తికివచ్చినపుడు భీముడుకూడ జ్ఞప్తికివచ్చుచుండెడివాడు. ఈ విధముగ భీముడు ధృతరాష్ట్రుని కప్రియమగు వాక్యములను పలుకుచున్నట్లు ధర్మరాజెరుగడు. భీమవాగ్బాణ పీడితుడై ధృతరాష్ట్రుడు సకుటుంబముగ అడవికి పోవుటకు నిశ్చయించుకొనెను. అడవికి పోవు

టకమందు భీష్మాదులకు శ్రాద్ధముల నొసగి బ్రాహ్మణులకు ధనధాన్యముల నివ్వవలెనని అతడు సంకల్పించుకొనెను. ధర్మరా జందుల కంగీకరించెను. కాని భీము డాగ్రహా మొంది ఇదివరకు అంతటిదోహ మొనర్చిన వా డిప్పుడు ద్రవ్యధ్వంసము చేయుటకు వీలులేదని పలెక్–ను డూరకుండు మని ధర్మరాజు వానిని వారించెను. అర్జునుడు వానికి నీతి వాక్యములను చెప్పెను. అంతట భీముడా ఘోరణి చాలిం చెను.

రాజ్యమును విడిచి యోగమార్గ మవల బించి వెడల వలెనని ధర్మరాజు సంకల్పించినపుడు తా నేమి చేయవలెనో భీమునకు తెలియక అర్జునునితో సంప్రదించెను. అర్జునుడు చెప్పిన మీదట భీముడుకూడ అగ్రజు ననుసరించును. అతి క్రోధనుడు, మహాబలుడు, అర్ధకామములు ప్రధానములనియు, మోక్షము విషయము తరువాత చూచుకొనవచ్చుననియు అనేక వారములు ధర్మరాజున కుపదేశించినట్టి భీముడుకూడ చివరకు యోగమార్గ మవలంబించి, పూర్తిగ వార్ధక్యము రాక మునుపే స్వర్గారోహణమునకు సిద్ధమయ్యెను. తుల్యబల పరాక్రమ సంపదకలిగిన అర్జును డెల్లపుడును ధర్మరాజు ననుసరించుటచే భీముడుకూడ వాని ననుసరించుచుండెడి వాడు.

అర్జునుడు

పాండవులలో అధిక పరాక్రమశాలిగ అర్జునుడు ఖ్యాతి నొందెను. భారత యుద్ధమందు కౌరవులలో నధిక సంఖ్యాకుల నితడు సంహరించెను. కృష్ణసాహాయ్యము వీని కుండుటచే ఇతర నరులకు చేతగాని పనులెన్నియో ఈ నరుకు చేసెను. పూర్వజన్మమందు అర్జునుడు నరుడను ఋషి. నర నారాయణు లిద్దరు బదరికాశ్రమమున అనేక సంవత్సరములు ఘోర తపమొనరించిరి. భూభారమును తొలగించుటకై నరుడు అర్జునుడుగను, నారాయణుడు కృష్ణుడుగను భూలోకమున అవ తరించి అనేక యుద్ధములనుచేసి, అనేక మాయలనుపన్ని భూభారమును తగ్గించిరి. నరుడెంతటి ఘనుడైనను నారాయ ణుని సహాయ్యము లేనిదే ఏపనినైనను చేయలేడని భారత మందు నీతి చెప్పబడినదని మనము గ్రహించవచ్చును.

దుర్వాసుని వరమువలన ఇంద్రుని అంశమున అర్జు నుడు పుట్టినపుడు అశరీరవాణి ఇట్లు పలికెను. 'ఇతడు కార్త వీర్యుని వటివాడు; శివునివలన పాశుపతాస్త్రమును పొంద గలడు. నివాత కవచాది రాక్షసులనేకులను సంహరించును." ఇతడు నీతికలవాడు: ఆజానుబాహువగు అర్జునుడు భీముని కంటె ప్రదేశమాత్రము తక్కువగ నుండెను.

తనపుత్రునియందుకంటె అర్జునునియందు ద్రోణా చార్యునకు వాత్సల్యమెక్కువ. అస్త్రవిద్యాభ్యాసమందు శిష్యులందరికంటె ఎక్కువ ప్రావీణ్యమును చూపించియుండుట

చేతను, గురువునం దెక్కువ గౌరవము కలిగియుండుట చేతను వానికట్టి ప్రీతికలిగి 'అర్జునునితో సముడగు ధనుర్ధరుడు లేకుం డునట్లుగ వానికి శిక్షనిచ్చెదన'ని ద్రోణుడుచెప్పి అట్లొనరిం చెను. కాని శబ్దవేధియగు ఏకలవ్యుడు అడవిలో పాండవుల వెంటవచ్చుచున్న కుక్క మొరిగినపుడు తన శబ్దవేధిత్వమును చూపుచు ఆకుక్క నోటిలో బాణములను వేసినపుడు ఆత డర్జునునికంటె విశిష్టుడైనందున, అర్జునప్రీత్యాహామున ద్రోణుడు ఏకలవ్యుని అంగుష్ఠమును గురుదక్షిణగా గ్రహిం చెను. అంతట అర్జునుడు విగతజ్వారుడగును. దీనితో అర్జునుని కంటె విశిష్టులగు ధనుర్ధనులు లేకుండ చేతునని ద్రోణుడు చేసిన ప్రతిజ్ఞ నెరవేరెను.

అర్జునుని లక్ష్యశుద్ధి ఎట్టిదనగ వానికి లక్ష్యముతప్ప తదితరము లేవియును కనుపించవు. ద్రోణుడు గంగలో స్నానము చేయుచుండగ వానినొక మొసలి పట్టుకొనెను. దానినుండి తాను స్వయముగ విడిపించుకొను శక్తి కిలనా డయ్యెను ద్రోణుడు తనను విడుపించుమని అర్జునుని కోరెను. అపు డర్జునుడు బాణమును ప్రయోగించి గురువు మొసలి బారినుండి విడిపించెను అస్త్రప్రయోగ ప్రదర్శనమందు అర్జునుడు ఆగ్నేయాస్త్రమున అగ్నిని, వారుణాస్త్రమున జల మును, వాయవ్యాస్త్రమున వాయువును, పర్జన్యాస్త్రమున మేఘమును సృజించును. వీని అద్భుత ప్రయోగ ప్రజ్ఞను చూచి ప్రేక్షకులు ముగ్ధులైయుండగ కనకతాళ సన్నిభుడగు కర్ణుడు రంగమున ప్రవేశించి అర్జునుడు ప్రదర్శించిన ప్రజ్ఞలను

తాను అవలీలగ ప్రదర్శించెను. కర్ణుడు అజ్ఞాత కులగోత్ర డగుటచే ఆ సమయమున కర్ణార్జునులకు ద్వైరథము జరుగలేదు.

తనకు గురుదక్షిణగ ద్రుపదుని యుద్ధములో జయించి గ్రహించవలెనని ద్రోణుడు శిష్యులను కోరినపుడు ముందు కౌరవులు ప్రయత్నించి విఫలులైరి. అపుడు భీమునిని, యమళు లను సహాయముగాగొని అర్జునుడు ద్రుపదునిపై దాడివెడలి వానిని జయించి పట్టుకొని గురువున కర్పించెను. ద్రోణుడు ద్రుపదుని అర్ధరాజ్యమును గ్రహించి విడచిపుచ్చెను. తాను యుద్ధమొనరించుచున్నపుడే తనతో అర్జునుడు యుద్ధము చేయ వలెనని ద్రోణుడు మరియొక దక్షిణను అర్జునుని అడుగును. దానికత డంగీకరించెను. ధృతరాష్ట్రుని పాలనములో ధర్మ రాజు యువరాజై యున్నపుడు భీమసహాయుడై అర్జునుడు యవనసౌవీర రాజులను, పాండురాజునకుకూడ అశక్యమైన వారిని, జయించెను. జతుగృహ దాహమైన పిమ్మట పాండ వులు గంగాతీరమున సంచరించుచుండగ ఆ స్థలమున ఉండ కూడదని అంగారవర్ణుడను గంధర్వుడు వారిని నిషేధించగ అర్జునుడు కోపించి ఆగ్నేయాస్త్రమును ప్రయోగించి గంధ ర్వుని రథమునుకాల్చి వానిని శిరోరుహములచే గ్రహించెను. అంతట గంధర్వుని భార్య యుధిష్ఠిరుని శరణువేడగ యుధిష్ఠిరుని యాజ్ఞచే అర్జునుడు గంధర్వుని విడచిపెట్టెను. చాక్షుషీవిద్య నుపదేశించి శ్రేష్ఠములగు అశ్వములను గంధర్వు డర్జునున కిచ్చెనుగాని అతడు సమయము వచ్చినపుడు అశ్వములను గ్రహింతునని చెప్పి అశ్వదానమునకు బదులుగ గంధర్వున

కాగ్నేయాస్త్రము నుపదేశించెను. పాండవులకొకపురోహితు
డుండినయెడల వారికి శ్రేయస్సు కలుగుననియు, దేవలుని
సహోదరుడగు ధౌమ్యుని పురోహితునిగా గ్రహించవలె
ననియు గంధర్వుడు చెప్పిన మీదట పాండవులు ధౌమ్యుని
పురోహితునిగా వరించిరి.

బ్రాహ్మణచ్ఛద్మమున వ్యవహరించుచున్న పాండ
వులు ద్రౌపదీ స్వయంవరమున కేగిరి. అక్కడ శల్యాదులు
లక్ష్య వేధనమునం దశక్తులైనపుడు అర్జునుడు తాను ప్రయ
త్నించుటకు రంగమధ్యమున నిలచెను. అతడు బ్రాహ్మణు
డనుకొనిన కొందరు బ్రాహ్మణులు "ఇట్టి పనులలోనికి దిగి
బ్రాహ్మణులు అపహాస్యమునకు పాలగుచున్నారు. శల్యా
దులు చేయలేనిపని ఈబ్రాహ్మణుడు చేయగలడా? బ్రాహ్మ
ణులకు ముందు వెనుకల ఆలోచన ఉండదు" అని పల్కిరి. మరి
కొందరు బ్రాహ్మణులు "బ్రాహ్మణులు చేయలేనిపనియేమున్నది"
అనిపల్కిరి. ఈవిధముగ అక్కడుండిన బ్రాహ్మణులలో రెండు
చీలికలు వచ్చినవి. కాని అర్జునుడు శరమును సంధించి లక్ష్య
మును పడగొట్టినపుడు ఇదియంతయు తమకే జయమనుకొని
బ్రాహ్మణులందరు కొల్లాయిసడ్డలను చేబూని, ఊపుచు తమ
సంతోషమును ప్రదర్శించిరి. ఆ సమయమున క్రుద్ధులైన
క్షత్రియులందరు పాండవులపైకి యుద్ధమునకు వచ్చినపుడు
బ్రాహ్మణులుకూడ తమ చేతులలోనున్న జింక తోళ్ళను
ప్రదర్శించుచు తాముకూడ యుద్ధ మొనరింతుమని చెప్పిరి.
అర్జునుడు నవ్వుచు, బ్రాహ్మణులవలె నుండమని వారినిరోధ,

తాను కర్ణాదుల పీచమడంచెను. అర్జునుడు బ్రాహ్మణుడని భావించి ఇంతటి పరాక్రమమును చూపినందులకు వాని నుగ్గడించి కర్ణుడు యుద్ధమునుండి మరలెను. ఆ యుద్ధమలో భీముడు శల్యుని పట్టి ఎత్తి అవతలపారవైచెను. 'అజయ్యో హ్యర్జున స్సంఖ్యే పృష్ఠగోపీ వృకోదరే" వృకోదరును వెనుకనుండి రక్షించుచుండగ యుద్ధమందు అర్జును డజయ్యుడు.

అర్జున వనవాసము

ద్రౌపది అయిదుగురకు భార్య అయినందున ఆమె మూలమున వారిలో ఒకరిపై ఒకరికి ఎప్పుడైనను ఈర్ష్య కలుగవచ్చును కావున అట్లు కలుగకుండుటకై ద్రౌపదితో కూడ ఆసీనుడైయున్న పాండవుని ఇతర సహోదరు లెవరైన చూచిన యెడల అట్టివాడు 12 సంవత్సరములు బ్రహ్మచర్య మొనర్చుచు వనవాస మొనర్చవలెనని నారదమహర్షి బోధితుడై పాండవ లొక సమయ మొనర్చుకొనిరి. ఒక బ్రాహ్మణుని గోధనమును చోరు లపహరించుకొనుచున్నపుడు, వాని నాపదనుండి రక్షించుటకై ద్రౌపదీ సహితుడై యుధిష్ఠిరు డాయుధాగార మందున్నపుడు అయుధముల కొరకు అర్జునుడు ప్రవేశించి సమయభంగ మొనర్చినందున 12 సంవత్సరముల వనవాస సమయమునకే బద్ధుడై వనవాసమున కేగెను. అతడొకసారి గంగలో స్నానము చేయుచుండగ ఉలూపి అను నాగకన్యక వానిని మోహించి నాగలోకమునకు తీసికొనిపోయెను. "నేను బ్రహ్మచర్యమును 12 సంవత్సరములు నెరపవలయును. నే వసత్య

మాడునట్టివాడను కాను" అని అర్జునుడు మొరపెట్టుకున్నను ఆమె వానిని వీరితిగనో ఒప్పించి వానిని పొంది జలమునం దతడు అజయ్యుడగునని వానికి వరమిచ్చి మరునాడు ఉద యమున వానిని భూలోకమునకు తీసికొనివచ్చి గంగాతీరమున విడిచిపెట్టెను. ఆ తరువాత అర్జునుడు మణిపురముచేరి చిత్ర వాహనుని కుమార్తె యగు చిత్రాంగదను భార్యగా గ్రహిం చెను. వారికిపుట్టిన కుమారుడు చిత్రవాహనుని దత్త పుత్రు డుగ నుండవలెనని ప్రతిజ్ఞ చేయబడినందున అర్జును డక్కడ మూడు సంవత్సరములుండి కుమారుని (బభ్రువాహనుని) ప్రసాదించి మణిపురమునుండి వెడలెను. తరువాత అర్జునుడు ద్వారకకేగి అక్కడ బలరామునికి తెలియకుండ యుధిష్ఠిర కృష్ణాదుల అనుమతితో కృష్ణసహోదరి యగు సుభద్రను వివాహమాడెను. సుభద్రార్జులకు కలిగిన కుమారుడే అభిమ న్యుడు.

ఈ విధముగ వనవాసమున బ్రహ్మచర్య మొనరిం చుచు అర్జునుడు ముగ్గురు భార్యలను ఇద్దరు కుమారులను సంపాదించెను. వీరుగాక మరియొక పుత్రుడు, ఇరావతుడను రాజు అనపత్యుడుగి చనిపోయినందున వానిక్షేత్రమున, అర్జు నునకు కలిగెను.

అగ్నిదేవుని అజీర్ణమును పోగొట్టుటకై కృష్ణారునులు ఖాండవవనము దహించునపుడు అగ్నిదేవుడు వరుణు ప్రార్థించి గాండీవమును అక్షయ్యమగు ఇషుధులను (అమ్ముల పొదులను) సంపాదించి అర్జునున కిచ్చెను.కృష్ణునకు చక్రము

నిచ్చెను. ఈ దివ్యాయుధములను పొంది కృష్ణార్జునులు ఇంద్రునిచే బాధకలుగకుండ ఖాండవమును దహించి అగ్ని దేవుని అజీర్ణ బాధను నివారించిరి. మయుడను విశ్వకర్మను ఖాండవ దహన సమయమున కృష్ణుడు సంహరించబోవుచుం డగ అతడు అర్జునుని శరణువేడగ ఆత డభయమిచ్చెను. ఇందులకు ప్రత్యుపకారముగ అభూతపూర్వమగు మయసభను మయుడు నిర్మించి పాండవులకు రాజసూయ యాగసమయ మున కానుకగ ఇచ్చెను.

ధర్మరాజు రాజసూయ యాగ మొనరించు సందర్భ మున అర్జునుడు ఉత్తర దిక్కునున్న రాజులను, చీనుల తోడను కిరాతులతోడను దండెత్తివచ్చిన భగదత్తుని, కులూత రాజు బృహంతుని, కాశ్మీర కాంభోజ బాహ్లీక రాజులను జయించి ధనధాన్య రత్నాదులను గొని ఇంద్రప్రస్థమునకు వచ్చెను.

యుధిష్ఠిరుడు సానుజుడై వనవాసమున కేగునప్పుడు భీముడు తాను దుర్యోధనుని వధింతునని చెప్పి తన తమ్ముడు కర్ణుని వధించునని తన తమ్ముని పక్షమున ప్రతిజ్ఞ చేయును. అప్పుడు "భీమసేన నియోగమున నేను కర్ణుని వధింతును" అని ార్జునుడు పలికెను. రెండుమూర్లు యుధిష్ఠిరుడు జూదమాడి ఓడిపోయినపుడు భీముడు మితిమీరకుండ అర్జునుడు వానిని నివారించెను. వనమందున్నపుడు ధర్మజుని స్వాపక్షీయకర మగు ధర్మపరత్వమును భీముడు ద్రౌపదియు అనేకవిధముల నిందింతురు. కాని అర్జునుడు ధర్మజుని విషయములో అతిగౌర

వముగ ప్రవర్తించును. కౌరవులతో యుద్ధము తప్పదని ధర్మ
రాజు భావించినపుడు అతడు సూతపుత్రుని అస్త్రప్రయోగ
లాఘవమును స్మరించి వానివలన అర్జునునకు ప్రమాదము
లేకుండు కెట్లు అని తలపోయ మండెడివాడు. వ్యాసుడీభావ
మును గ్రహించి ప్రతిస్మృతి అను పేరుగల విద్యను ధర్మజున
కుపదేశించి సమయము వచ్చినపుడు దానిని అర్జునున కుపదే
శించవలయునని ఆజ్ఞాపించెను. తగు సమయము వచ్చినపుడు
అత డర్జునున కా విద్య నుపదేశించి 'సాయుధుడవై ఉత్తర
దిశకు పొమ్మ'ని వానితో చెప్పెను. అట్లు పోవుచుండగ ఇంద్రు
డర్జునునకు ప్రత్యక్షమై శివుగూర్చి తప మొనరించవలయు
నని చెప్పెను. అరునుడు శివుని ఆరాధించి వానివలన పాశు
పతాస్త్రమును పొంది, వరుణాది దేవతలవలన అనేకము
లగు అస్త్రములను సంపాదించి స్వర్గమునకు పోయెను. స్వర్గ
ములో ఇంద్రనియోగమువలన అయిదు సంవత్సరము లుండి
నృత్యగీతాదుల నభ్యసించెను. ఊర్వశి వానిని కామించివచ్చి
నను, ఆమె పురువంశమునకు మూలమగుటచే, ఆమెను
మాతృతుల్యగ భావించి అర్జునుడు సవినయముగ ఆమె
కోర్కెను చెల్లింప నిరాకరించెను. ఆమె కుద్ధయై "నీవు
షండునివలె స్త్రీ సహవాసమున వసింతువ"ని శాపమిచ్చెను.
కాని ఆ శాపము ధనంజయునకు హితకరమైనదనియు, అజ్ఞాత
వాస సమయములో నున్నపుడు అతడు నపుంసకుడై యుండు
ననియు, ఆ సంవత్సరము గడచినతరువాత యథాపూర్వ
ముగ పుంస్త్వము నొందునని యు ఇంద్రు డనుగ్రహించెను.
తరువాత నివాతకవచాది రాక్షసులను, ఇంద్రుని కోరికపై

సంహరించి అర్జునుడు భూలోకమునకు తిరిగివచ్చి తన దర్శనము కొరకై పరితపించుచున్న సహోదరులను పాంచాలిని కలుసు కొనెను. అతడు సంపాదించిన అస్త్రములను ప్రదర్శించవలయు నని వారు కోరినమీదట అతడు ప్రయోగించబోవుచుండగ అసమయమున ప్రయోగించకూడదనియు, త్వరలోనే ప్రయో గించు సమయము రానున్నదనియు, దేవతలు చెప్పి వానిని నివారించిరి.

దుర్యోధనుడు ఘోషయాత్ర జరిపి గంధర్వులచే పట్టుబడినపుడు భీమార్జునులు వానిని విడిపించిరి. సైంధవు డగు జయద్రథుడు ద్రౌపదిని అపహరించగ భీమార్జునులు వానిని పట్టుకొని అవమానించి, ధర్మరాజు చెప్పినమీదట విడిచిపెట్టిరి. సైంధవుడు ఈఅవమానమును భరించలేక శివుని గురించి ఘోరమగు తపము చేసి వానిని మెప్పించి పంచ పాండవులను జయించుశక్తి తనకివ్వమని వరమును యాచించెను. కాని శివుడు తా నిదివరకే పాశుపతాస్త్రమును అర్జునకిచ్చితి ననియు, అతడు యుద్ధములో అజయ్యు డనియు, వానిని తప్ప ఇతరులగు పాండవులను సైంధవుడు జయించగల డనియు చెప్పెను. ఈ వరమ లచే అభిమన్యుని వధించునపుడు యుధి ష్ఠిర భీమ నకుల సహదేవులు వానిని రక్షించకుండ సైంధవుడు వారిని నివారించగలిగెను.

అజ్ఞాతవాసము ధర్మునకు ఊర్వశీశాపము ఉపకారక మగును. అతడు తృతీయప్రకృతి నొంది, జడను గాజులను ధరించి బృహన్నల అను పేరుపెట్టుకొని, స్వర్గమందు నేర్చు

కొనియున్న గాంధర్వాది విద్యలను విరాటుని కుమార్తె అగు ఉత్తరకు, తదితర రాజకన్యకలకు నేర్పెను.

ధర్మజుడు విరాటుని కొలువున ఉన్నపుడు ఆదేశము అధిశ్వర్యముతో శోభిల్లుచుండగ యుధిష్ఠిరు డా తావున ఉండెనేమో అను భావముతో దుర్యోధనుడు భీష్మద్రోణ కర్ణాదిసహాయుడై దాడివెడలి విరాటుని గోధనమును గ్రహించెను. అధికతేజోబలశాలురగు పాండవు లా సమయమున బయటపడకుండ ఉండరని దుర్యోధనుని తలంపు. సుశర్మపై విరాటుడు యుద్ధమునకు పోయిన సమయమున దుర్యోధనాదులు విరాటనగరమును ముట్టడించిరి. ఆ సమయమున నగరములో విరాట కుమారుడగు ఉత్తరుడు తప్ప ఇతర లెవరును లేరు తనకు సారధిలేడుగాని ఉన్నయెడల భీష్మాదుల నందరను జయింతునని ఉత్తర కుమారుడు ప్రజ్ఞలను పలికెను. అపుడు, బృహన్నల పూర్వము అర్జునునకు సారధిగ నుండెననియు అతడు సమర్థుడగు సారధి కావున వానిని తీసికొని వెళ్ళవలెననియు, ఉత్తరకుమారునితో ఉత్సర చెప్పినట్లుగ చేయవలయునని అర్జునుడు గహ్యముగ ద్రౌపదికి చెప్పెను. ద్రౌపది సందేహించుచు ఈసందేశమును ఉత్తరకుచేరవేసెను. వేరే సారధి దొరకనంచున ఉత్తరుడు, సైరంధ్రి మాటల బట్టి బృహన్నలను రథసారథ్యమునకు సిద్ధము కావలయునని చెప్పెను. తనకు నృత్యగీతాదులు తప్ప తదితరము లేవియు చేతగాదని చెప్పుచు అర్జునుడు, బలవంతము చేయించుకొని, చివరకు సారథ్యమున కొప్పుకొని ఏమియు చేతగాని వానివలె

నటించి కవచమునఁ తలకిందుగ తొడుగుకొనెను. అక్కడ నున్న స్త్రీలందరు నవ్వుచుండగ ఉత్తర స్వయముగ బృహన్నలకు కవచమును తొడగెను.

ఇంటియొద్ద అధికముగ ప్రజ్ఞలను పలికిన ఉత్తర కుమారుడు భీష్మాదులనుఁ చూచి భీతినొంది రథము దిగి పారిపోవు చుండగ అర్జునుడు వానిని వెంబడించి, పట్టుకొనివచ్చి భయమ్ము లేదని ధైర్యపడించి, తన నిజస్వరూపమును వెల్లడించి, వానిచే వృక్షమునుండి గాండీవమును దింపించి యుద్ధ మొనరించి భీష్మద్రోణకృపకర్ణాదులను యుద్ధపరాఙ్ముఖులను చేసెను. ద్రోణుడు తనతో యుద్ధము చేయ వచ్చినప్పుడు గురువుపై అధికముగ గౌరవము కలవాడు కావున ముందు తనపై ద్రోణుడు బాణమును ప్రయోగించిన తాను వానితో యుద్ధ మొనరింతునని అర్జునుడు గురువుతో చెప్పెను. అర్జునునితో తలపడి వాని బాణాహతి కాగలేక దుర్యోధనుడు పారిపోయెను. సంమోహనాస్త్రమును ప్రయోగించి పార్థుడు కౌరవ సైన్యము నిదురించునట్లు చేసి ఈ అస్త్రమునకు ప్రతిఘాత మెరిగిన భీష్మునిఁ జోలికి పోకుండ మిగిలిన కౌరవయోధుల తలగుడ్డలను తీసికొని రమ్మని ఉత్తరుని పంపి వాటిని సంగ్రహించి, ఉత్తరకు, ఆమె కోరియున్నందున, బహూకరించెను. అర్జునుడు తనను ప్రకట మొనరించుకొనినప్పటికి అజ్ఞాతవాస సంవత్సరము పూర్తిఅయినది. కౌరవులకు లెక్క పొరపాటు వచ్చినందున వారు పూర్తికాలేదను భావమున నుండిరి. పాండవు లందరు తమ నిజస్వరూపములను ప్రకటించుకొని

నపుడు విరాటుడు తన కుమార్తె అగు ఉత్తరను భార్యగా గ్రహించవలెనని అర్జునుని వేడుకొనెను. కాని "ఆమె విద్యాభ్యాస సమయమున తండ్రియందువలె నాయందు విశ్వాసముంచినది. ఈ కన్యను నా కుమారుడగు అభిమన్యున కిచ్చి వివాహ మొనరింపుము"ని అర్జునుడు చెప్పగ ఆ విధముగ విరాటు డాచరించెను.

కురుపాండవులకు యుద్ధము తప్పదని భావించబడి నపుడు అర్జునుడు కృష్ణుని సాహాయ్యము నభ్యర్థించదలచి ద్వారక కేగి కృష్ణుడు నిదురించుచున్నందున పాదసన్నిధిని నిలచియుండెను. అంతకు ముందుగ ఆ పనిమీదనే వచ్చిన సుయోధనుడు కృష్ణుని తలవైపున కూర్చొనియుండెను. కృష్ణుడు నిదురలేచి ముందుగ అర్జునుని చూచి తరువాత దుర్యోధనుని చూచి వారు వచ్చినపని ఏమని అడిగి తెలుసు కొని, యుద్ధముచేయకుండ ఉండెడి కృష్ణుడు కావలెనా లేక యుద్ధ మొనరించెడి మిగిలిన యదువీరుల సాహాయ్యము కావలెనా అని ప్రశ్నించి తాను ముందుగ అర్జునుని చూచియున్నందునను, అర్జునుడు దుర్యోధనునికంటె చిన్నవాడగుట వలనను అర్జునుడే ముందు కోరుకొన తగిన వాడని చెప్పెను. యుద్ధమొనరించని కృష్ణుడు తనకు కావలెనని అర్జునుడు కోరుకొనెను. అనేకులగు యదువీరులు, కృష్ణసమ్మితులు, తనపక్షమున పోరాడుట తనకు శ్రేయస్కరమని దుర్యోధనుడు భావించి సంతసించెను.

యుద్ధములో అర్జునుడు

కురుపాండవులు యుద్ధమునకు సన్నద్ధులై సేనా నివేశముల నేర్పాటు చేసుకొనినపుడు పాండవసైన్యమునకు ధృష్టద్యుమ్నుడు సేనాపతిగాను, అర్జునుడు సేనాపతిపతిగాను నియమించబడిరి. కౌరవసైన్యము నెంతకాలములో సంహరించగలవని అర్జునుని యుధిష్ఠిరుడడిగినపుడు ఏకరథమున నిమేషములో చంపెదనని అతడు బదులుచెప్పెను. కృష్ణప్రేరితుడై అర్జునుడు దుర్గాదేవిని స్తుతించి ఆమె కరుణకు పాత్రుడై, కృష్ణుడు సారథియై రథము నడుపుచుండగ, గురుబంధుజనముతో సంకులమైయున్న కౌరవసేనను చూచి నేలకొరకు ఒకరినొకరు చంపుకొనవలసి వచ్చినగతి పట్టినందులకు విచారించి విషణ్ణమనస్కుడై, కర్తవ్యతామూఢుడై, తానిట్టి యుద్ధమును చేయనని కృష్ణునకు చెప్పెను. వాని హృదయదౌర్బల్యమును పోగొట్టుటకు, రాబోవు 18 దినముల యుద్ధమును సూచించుసట్లుగ, 13 అధ్యాయములు కలిగిన భగవద్గీతలను కృష్ణుడు వానికి బోధించెను. ప్రతివానికి కార్యారంభసమయమున ఇట్టి మనఃస్థితి కలుగుచుండును. ఈ నరునకు కూడ ఇట్టి స్థితియే సంభవించెను. శ్రీ శంకరభగవత్పాదులు తమ భగవద్గీతా భాష్యములో వ్రాసినట్లుగ ఈ గీతలు ఒక్కనరునకే గాక నరలోకమునకై నారాయణుడు చెప్పెను. నరునకు కర్మములు చేయుటయుండే అధికారము. కర్మఫలములు లంగుటేమి. కావున కార్యభారము దైవముపై నుంచి యుద్ధమొనరించమని ఒక్కమాటలో చెప్పకుండ సమయమువచ్చినపు

కదా అని కృష్ణుడు సర్వవేదాంత సంగ్రహమును అర్జునునకు బోధించగ అతడు తన మనస్సు త్రిప్పుకొని తాళప్రమాణ మగు గాండీవమును గ్రహించి యుద్ధ మొనరించుటకు సిద్ధ మయ్యెను. యుద్ధము మొదటిరోజుననే భీష్ముడు శ్వేతుడను పాండవపక్షము వానిని, మహాబలశాలిని వధించెను. ఆక పాండవపక్ష మంతయు భీష్మునిచేతిలోపడి నలిగిపోవుచుని ధర్మరాజు భయ మొంది తా నడవికి పోవ్రదుననని చెప్పెను కాని భీష్ముడు శిఖండిచేతిలో చనిపోవునని కృష్ణుడు ధర్మ రాజునకు ధైర్యము చెప్పి యుద్ధములో నిలపెట్టెను. రెండవ రోజున అర్జునుడు భీష్మునితో తలపడును. ఇంతటి ఘోర యుద్ధ మెన్నడును చూడలేదని ఎందరో చెప్పి యోధుల పరాక్రమము గని విస్మయ మొందిరి. కాని వృద్ధుడగు భీష్ముని గెలుచుటకు వయస్థుడగు అర్జునునకు శక్యముకాదను భావము చూపరులకు కలిగినది. యుద్ధములో అర్జును డనేకులను చంపెను. భీమార్జునుల చేతులలో కౌరవపక్షము క్షయమొం దుట చూచి పాండవుల విషయములో భీష్ముడు ఓర్వవహిం చుచుండెననియు, అత్డు తలచుకొనిన పాండవుల నందరను సంహరించగలడనియు దుర్యోధను డెప్పటికప్పుడు భీష్ముని నిందించుచుండెడివాడు. కృష్ణసాహాయ్యము కలిగిన అర్జునుడు అజయ్యుడని ఎన్నిసార్లు చెప్పినను ఈ మాటలు దుర్యోధనుని తలకెక్కవు. కాని దుర్యోధనుని నిందావాక్యములచే భీష్ముడు రుష్టుడై యుద్ధము మూడవదినమున అర్జునునితో ఘోరమగు యుద్ధము జేసెను. వాని ధాటి కాగలేక పాండవసేన పలాయన

మొనరించెను. పార్థు డాసమయమున మృదుయుద్ధము చేయుట చూచి, తాను భీష్మునిసంహరింపుననియు, పార్థుపు భీష్మునిపై గౌరవము కొలది నిజకృత్యము నెరుగకుండెననియు చెప్పెను కృష్ణుడు రథమునుదిగి చక్రము చేబూని భీష్మునిమీదకు పోయెను. భగవంతుడగు కృష్ణునిచేతిలో చావు తనకత్యంత మిష్టమని భీష్ముడు చెప్పెను. అంతట అర్జునుడు రథముదిగి అప్పటికే పది అడుగులు పరుగుడిన కృష్ణుని పెనబడించి, తన బాహువులచేపట్టుకొని,పాదాభివందన మొనరించి "నేనిక తీక్ష్ణముగు యుద్ధముచేసి భీష్మాదులనువధించెదను. నాపుత్రులపైశపథము చేయుచున్నాను.నీకోపము నుపసంహరింపుమ"నివేడుకొనగ కృష్ణుడు మరల తన స్థానమునకు వచ్చి పగ్గములను చేబూనెను. ఉద్దీప్తతేజస్కుడై అర్జునుడు అనేక సహస్రములగు వీరులను వధించెను. పాండవులు తమ పరాక్రమమును చూపినట్టి సమయములం దెల్లప్పుడు సుయోధనుడు భీష్మునిపాండవపక్షపాతి యని నిందించుచుండెడివాడు. ఈనిందను భరించలేక, దీనిని మాపుకొనుటకు భీష్ముడు ఎప్పటికప్పుడు తీక్ష్ణముగు యుద్ధ మొనరించి శత్రుసంహారము చేయుచుండెను. యుద్ధము తొమ్మిదవ దినమున అర్జునుడు భీష్మునితో పోరాడుచున్నపుడు అతడు మందముగ యుద్ధము చేయుటను చూచి కృష్ణుడు మకల భీష్ముని తాను చంపుదునని బయలుదేరును; కాని అర్జునుడు వానిని పట్టుకొని, బ్రతిమాలుకొని, తానే చంపుదునని ప్రతిజ్ఞ చేసి వానిని వెనుకకు తీసికొనివచ్చెను.

భీష్మునిని వధింప నెవరికిని శక్యము కాదని ధర్మరాజు గ్రహించి వాని వధోపాయమును వానివలననే తెలుసుకొన వలెనని కృష్ణాదులను వెంటబెట్టుకొని యుద్ధము 9 వ దినమున రాత్రి సమయమున భీష్ముని శిబిరమున కేగెను. భీష్ముడు వారిని గౌరవించి గెలుపువారికి దక్కవలెనను భావము కల వాడు కావునను, తాను బ్రతికియుండగ వారికి గెలుపు దక్కదు కావునను, స్త్రీ తోడను స్త్రీ పూర్వునితోడను తాను యుద్ధ మొనరించననియు, స్త్రీపూర్వుడగు శిఖండిని ఎదుటబెట్టుకొని పార్థుడు తనపై బాణమును ప్రయోగించిన తాను ప్రతి యుద్ధము చేయకుండ మరణింతుననియు చెప్పెను.

అర్జునుడీ ఉపాయమును విని దుఃఖసంతప్తుడై "పితా మహుడైన భీష్ముని ఈ విధముగ నే నెట్లు చంపగలను? చిన్నతనమలో నేను మట్టిలో పొరలాడుచున్నపుడు ననెత్తు కొని అతడు ముద్దాడు చుండగ నేను తండ్రి అని సంబో ధించెడివాడను. "నేను తండ్రినిగాను. తండ్రి తండ్రిని" అని అతడు చెప్పి నన్ను లాలించుచుండెడివాడు.అంతటిప్రేమతో నన్ను పెంచిన మహానుభావుని నే నీనిష్ఠముగ చంపగలనా !" అని పరితపించుచు పలికెను. ఇందునకు గూడ భీష్ముడు దక్షాసధ్యుడనియు,వానిని చంపునట్టి ఉపాయమిదియేననియు, శత్రువుల నే ఉపాయముచేనైనను చంపుట క్షత్రియుధర్మ మనియు కృష్ణు డర్జునకు హితబోధచేసెను.

దుర్యోధనుని ప్రోద్బలమునను, వానిక్రింద ఉద్యోగ మున నుండుటచే రాజపిండ భయమువలనను భీష్ముడు దినము

నకు లక్షమందిని చంపుదునని ప్రతిజ్ఞచేసి ఆవిధముగ యుద్ధము పదియవదినమున చంపి దుర్నిరీక్ష్యుడై యుండి చివరకు ధర్మరాజు ఎదుట కనుపించినప్పుడు ఈ విధముగ చెప్పెను. "అనేకులను నేను సంహరించితిని. నాకిక విసువుజనించినది. నేను మరణో న్ముఖుడనై యున్నాను. పార్థుని ముందుపెట్టుకొని నావధకై ప్రయత్నించుము." ఈ వాక్యములనువిని 'భీష్మునివలనభయము లేదు, వాని నెదుర్కొనుడ'ని ధృష్టద్యుమ్నాదులు సైనికు లకుచెప్పిరి. అర్జునుడు భీష్ముని చాపమును, శక్తిని ఖండిం చెను. అంతట, రణమందు అవధ్యత్వమును, స్వచ్ఛందమరణ మును అను రెండువరములు తనతండ్రి తనకు ప్రసాదించినవి జ్ఞప్తికి తెచ్చుకొని భీష్ముడిక మరణించుట మంచిదని సంక ల్పించగ దేవతలు సాధువాక్యములను పల్కిరి. శిఖండి ఎదు రుగనుండి ఎన్ని బాణములను వేసినను వానివలన భీష్మునకు బాధ కలుగలేదు; కాని సవ్యసాచివేసిన బాణములు వాని దేహమున ప్రత్యంగుళమున నాటుకొని వానికి బాధ కలిగిం చెను. పాండవులందరును, ధృష్టద్యుమ్న సాత్యకాదులును భీష్మునిపై బడి వానిని బాణవర్షముతో ముంచిరి. యుద్ధము 10వ దినమున ఫాల్గుణ బాణవిద్ధుడై సాయంసమయమున తూర్పుదిక్కుగ తలఉంచి నేల తగులకుండ అంపశయ్యపై భీష్ముడొరగెను. అప్పుడు సప్తర్షులు హంసరూపమునవచ్చి 'దక్షిణాయనమున భీష్ముడు మరణించునా' అని ప్రశ్నించగ ఉత్తరాయణమువరకు తాను వేచియుండెదనని భీష్ముడు బదులు చెప్పెను. బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడను, ఊర్ధ్వరేత

సుఁడును, పరమ భక్తాగ్రేసరుఁడునగు భీష్ముఁడు అంపశయ్యపై ఒరగెనని దోణిసుతుని విసర్జించి రథమునుండి క్రిందపడెను. కొంచెము సేపటికి తెప్పరిల్లి యుద్ధమునాపుమని అతఁడు సైనికుల నాదేశించెను. కౌరుపాండవ లఁదరు భీష్ముని చూచుటకేగిరి. 'నాతల వ్రేలాడుచున్నది, నాకొక ఉపధానమును కల్పింపవలయును' ని భీష్ముఁడు చెప్పగ మంచి మంచి మెత్తని దిండ్లను దుర్యోధనాదులు తీసుకొని వచ్చిరి. అవి వీరశయ్యకు తగినవి కావని భీష్ముఁడు గ్రహింపక యుక్తమగు ఉపధానమును కల్పింపుమని అర్జునుని కోరెను. భీష్ముని అభిప్రాయమును గ్రహించి కిరీటి మూఁడు బాణములనువేసి వానితల వ్రేలాడకుండ చేయును. భీష్ముఁడందులకు సంతసించి 'నీవు నా భావమును గ్రహించక మరియొక విధముగ చేసియున్న నిన్ను నేను శపించి యుండెడివాఁడనని చెప్పెను. తదనంతర శల్యోద్ధరణ కోవిదులగు వైద్యులను దుర్యోధనాదులు వాని యొద్దకు పంపించిరి. వారు తనకు చేయున దేమియు లేదనియు, వారిని (వైద్యులు చేయక పోయినను) సగౌరవముగ ధనమిచ్చి పంపించవలయుననియు, ఈ శల్యములతోకూడ తన దేహమును దహించవలయునని భీష్ముఁడు దుర్యోధనునకు చెప్పెను. అంతట అనేకములగు దివ్యాన్న పానీయములను రాజులు భీష్మునికై తీసికొని వచ్చిరి. వాటినన్నిటిని నిరాకరించి తాను అర్జునుని చూడవలెనని భీష్ముఁడు చెప్పగ అతఁడు వచ్చెను. 'నాకు దప్పిక అగుచున్నది; పానీయము కావలెనని భీష్ముఁడు చెప్పగ అర్జునుఁడు రథమెక్కి గాండీవమును సజ్యము

చేసి పార్జన్యాస్త్రముచే భీష్మని తలకు పక్కగ దక్షిణముగ భూమిని భేదించగ అమృతోపమానమగు జల ముద్భవించెను. ఆ నీటితో భీష్మనిదాహము తీరినది. అమానుషమగు అర్జునుని పరాక్రమముచూచి, శీతవాతమున గోవులు వణకునట్లు, కౌరవులు వణకిరి. అపుడు కృష్ణార్జునులు సవ్యాస్త్రులై తలనియు, వారితో పోరుపెట్టుకొనిన ఫలముండదనియు, ఇప్పటికైనను వారితో సంధి చేసుకొనవలెననియు భీష్ముడు సుయోధనున కుపదేశించెను. కాని, చావు గోరువాడు ఔషధము సేవింప నిరాకరించునట్లు, దుర్యోధనుడు పథ్యములగు భీష్మ వాక్యములను విన నిరాకరించెను.

ద్రోణుడు కౌరవ సేనాపతి అయిన తరువాత, తన ప్రతిజ్ఞానుసారము అతడు ధర్మజుని గ్రహింపకుండ అర్జునుడు వారించుచుండును. అపుడు త్రిగర్త సంశప్తకులు అర్జునుని దూరముగ గొనిపోయి సంహరింతుమని శపథమొనర్చి వానిని యుద్ధమున కాహ్వానించి చాలాదూరము తీసికొనిపోయిరి. వారు తీక్ష్ణముగ యుద్ధమొనర్చి బాణవర్షముచే అర్జునుని ముంచగ అతడు సారథియగు కృష్ణునకే అగుపించలేదు. 'నీవు నాకు కనుబడుటలేదు, జీవించి యుంటివా?' అనికృష్ణుడు ప్రశ్నించగ అర్జునుడు వాయవ్యాస్త్రమున శరవర్షమును నివారించి శత్రువులను సంహరించెను. ప్రాగ్జ్యోతిషాధిపతియగు భగదత్తుడు సర్వఘాతకమగు వైష్ణవాస్త్రమును పార్థునిపై ప్రయోగించగ కృష్ణుడు దానిని తన వక్షమున గ్రహించెను.

అంత అది వైజయంతీమాలయై అక్కడ విరాజిల్లెను. అపు డర్జును డిట్లనెను. 'నీవు యుద్ధమొనరించనని ప్రతిజ్ఞచేసి ఇట్లొ నరించుట తగదు. నే నశక్తుడనై యుండినపుడు, నాకు విపత్తు కలిగినపుడు నీవిట్లు చేయవచ్చును. కాని ఇపుడు చేయుట న్యాయముకాదు' ఈ వాక్యమునకు కృష్ణు డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను. 'లోక హితార్థమై నేను నామూర్తిని చతుర్ధా ములుగ విభజించు కొనుచును. అందులో ఒకటి భూమియం దుండి తపస్సు చేయును, మరియొకటి లోకములయొక్క సాధ్యసాధుకర్మములు గమనించును. మూడవది లోకము నాశ్రయించి మానుష కర్మములను చేయు చుండును. వర్ష సహస్రము నిద్రించి మేలొకొనునట్టి నాల్గవమూర్తి శ్రేష్ఠము లగు వరముల నిచ్చును.ఆట్టి సమయమును కనిపెట్టి పృథిని తన తనయుడగు నరకునకు వైష్ణవాస్త్రము నొసగవలెనని నన్ను ప్రార్థించెను. నే నొసగితిని. నరకునివలన ప్రాగ్జ్యోతిషుడీ అస్త్ర మును పొందెను. దీనిని నీపై ప్రయోగించి విఫలుడై ఇత డిపుడు అస్త్రరహితు డయ్యెను. నేను పూర్వము నరకాసు రుని చంపినట్లు నీవిపుడు వీనిని చంపుము.' ఈ వాక్యములను విని, కృష్ణరక్షితుడగు అర్జునుడు పరమాస్త్రము నొకదానిని ప్రయోగించి భగదత్తుని సంహరించెను.

ద్రోణాచార్యుడు పద్మవ్యూహమును పన్నినపుడు ఆ సము ఖమున పాండవ పక్షములో దానిని భేదించగలిగినవాడు అభి మన్యుడొక్కడే యుండెను. సంశప్తకులు అర్జునుని యుద్ధమున కావ్యానించి దూరముగ గొనిపోయిరి. యుధిష్ఠిర ప్రేరితుడై

అభిమన్యుడు వ్యూహమును భేదించి కర్ణ దుశ్శాసనాదుల నోడించెను; దుర్యోధన పుత్రుడగు లక్ష్మణుని వధించెను. పాండవులును సాత్యకాదులును అభిమన్యు ననుసరించి పోకుండ శివునివలన వరము నొందియున్న సైంధవుడగు జయద్రథుడు వారికి అడ్డుపడి వారిని జయించెను. అశ్వత్థామాదులు అభిమన్యుని చుట్టుముట్టిరి; శిష్యుని కుమారుడైనందున, వాత్సల్యముచే, ద్రోణుడు డక్కడకు పోలేదు. తీవ్రమగు యుద్ధమునందు మహారథులందరను జయించి శ్రమనొందియున్న సమయమున దుశ్శాసనునియొక్క పుత్రుని గదాఘాతముచే అభిమన్యుడు విగత చేతస్కుడయ్యెను.

సంశప్తకులను జయించి తిరిగి వచ్చుచున్న అర్జునునకు దారిలో దుశ్శకునములు కనుపించెను. అతడు శిబిరమునకు తిరిగివచ్చినపు డందరు నిశ్చేష్టులై మూకీభావమును వహించి యుండిరి. తాను తిరిగివచ్చిన సమయములందెల్లపుడును తన కెదురు వచ్చెడి అభిమన్యుడు అర్జునునకు కనుపించలేదు. అందుచే అభిమన్యుడు మరణించెనని అర్జునుడు భావించి మొదట దుఃఖితుడై పిమ్మట క్రుద్ధుడై దుర్నిరీక్ష్యుడైయుండెను. వానితో మాటలాడుట కందరు భయమొందిరి. అపుడు ధర్మరాజు సహసించి అభిమన్యుని వధనుగురించి వివరముగ చెప్పెను. అపు డర్జునుడీ విధముగ ప్రతిజ్ఞ చేసెను. "నేను రేపు జయద్రథుని వధింతును; అతడు భీతుడై మనలను శరణుపొందినతప్ప, ఎవ రడ్డగించినను లెక్కసేయక, రేపు సూర్యుడస్తమించుటకు ముందుగనే నేను వానిని వధించెదను.

ఇట్లు నేను వానిని వధింపకున్న అగ్నిముందు ప్రవేశింతును. నా ప్రతిజ్ఞ నెరవేరకున్న నాకు ఉత్తరగతులు లేకుండ పోవును."

ఈ ప్రతిజ్ఞను విని తనకు కౌరవసేనలో రక్షకులు లేరని సైంధవుడు భావించి అర్జునునకు కనుబడకుండ దూరముగ పోయెదనని చెప్పెను. కాని తామందరము కలిసి వానిని రక్షింతుమని దుర్యోధనుడు చెప్పి అతడు పోకుండ చేసెను.

మహారథు లనేకులు, సైంధవుని రక్షించ కలిగినవారు కౌరవ సైన్యములోనుండగ ఇంతటి కఠోరమగు ప్రతిజ్ఞ నేల చేసితివని కృష్ణుడు పలెక్కను; దీనినెట్లు అర్జునుడు నిర్వహించ గలడో అను భీతిచే ఆరాత్రి పాండవ శిబిరమున నెవ్వరును నిద్ర పోరైరి. కౌరవ శిబిరములో జరిగిన ఉదంతములను, జయద్రథుడు యుద్ధభూమిని వదలకుండ దుర్యోధనుడు నివారించుట మొదలగు విషయములను కృష్ణుడు చారులవలన తెలుసు కొనెను. తన శిబిరమునకు పోయినపుడు కృష్ణుడు తానే మరునాడు కౌరవులనందరను చంపుదుననియు, చక్రాద్యాయుధములను సిద్ధపరుచవలెననియు తన సారథియగు దారుకుని ఆదేశించెను. అర్జునుడు నిదురించుచున్నపుడు స్వప్నములో కృష్ణుడు వానికి కనుబడి కౌరవ సేనలోనున్న సైంధవుని కనుగొను టెట్లని నిదురలోకూడ వ్యాకులమొందుచున్న అర్జునునిశోకించవలదనియు, శివునిగూర్చి పాశుపతాస్త్రమునకై ప్రార్థించవలయునని యు ఉద్బోధించెను. ఆస్వప్నమందే కృష్ణార్జునులు శివునిగూర్చి

తప మొనరించినట్లును, శివుడు ప్రత్యక్షమైనట్లును, అంతట ఇరువురు శతరుద్రీయమును పఠించినట్లును,రుద్రుడు ప్రసన్నుడై పార్థునకు పాశుపతాస్త్ర మిచ్చినట్లును అర్జునుడు కనుగొనెను. అనగ ఇదివరలో అర్జునుడు సంపాదించియున్న పాశుపతమును ప్రయోగించి సైంధవుని వధించవలెనని బుద్ధిప్రచోదకుడగు పరమేశ్వరుడు వానికి ప్రచోదన మొనరించెను.

సైంధవుని వధ

మరునాడు యుద్ధమందు సైంధవుని రక్షించుటకై ద్రోణుడు చక్ర శకటమును పేరుగల దుర్భేద్యమగు వ్యూహమును పన్నెను. ఆదినమున సాయంకాలమునలేది కృష్ణుడు ధర్మరాజు కడకేగి అర్జునుడు తన ప్రతిజ్ఞను నెరవేర్చగలడని చెప్పెను. యుద్ధ మారంభమైనపుడు కౌరవసేనా ముఖమందున్న దుశ్శాసనుని కిరీటి జయించగ అతడు ద్రోణుని చాటుకు పోయెను. అపుడు ద్రోణుడు సేనా ముఖమున స్థితుడైయుండగ అర్జునుడు వానితో నిట్లనెను. "నీవు నాకు పితృసమానుడవు. నాకు ధర్మరాజెట్లో అట్లే నీవుకూడను. అశ్వత్థామను కనిబెట్టునట్లుగ ననున్నుకూడ కనిబెట్టవలయును. నీప్రసాదమున నేను సింధురాజును సంహరించ గోరుచున్నాను. నా ప్రతిజ్ఞను నేను పరిపాలించునట్లు చేయుము". అపుడు ద్రోణుడు నవ్వుచు 'నన్ను జయించకుండ జయద్రథుని జయింప శక్యముకాద'ని చెప్పి వానిపై శరవృష్టిని కురిపించెను. వానిని, సారథిని, అశ్వములను పీడించి ముహూర్త మాత్రమున అర్జు

నుడు విహ్వలితాంగుడగునట్లు చేసెను. కాని అర్జునుడు వెంటనే తేరుకొని తీక్ష్ణములగు బాణములతో గురువును నొప్పించెను; కాని ద్రోణుని జయించి, పిమ్మట సైంధవుని వెదకి వధించుట అశక్యమని కృష్ణుడు గ్రహించి ద్రోణుని విడచి పోవుమని చెప్పెను. అంతట బాణములను ప్రయోగించుచు, ద్రోణునకు ప్రదక్షిణ మొనరించి అర్జునుడు పోదొడగెను. 'అర్జునా పోవుచుంటివేమి? శత్రువును జయించకుండ నీవు మరలి పోవుగదా!' అని ద్రోణుడు పలుకగ 'నీవు నాకు గురువగుటచే నేను నీకు పుత్రతుల్యుడను; నిన్ను జయించువాడీ భూలోకమున లేడ'ని అర్జునుడుచెప్పి సైంధవుని అన్వేషించుటకై వెడలిపోయెను. దారిలో వానికి కృతవర్మ అడ్డు తగులగ వానిని జయించి అర్జునుడు ముందుకు సాగెను. వరుణాత్మజుడగు శ్రుతాయుధుడు వానికి అడ్డమునిలచి వరుణప్రసాదమున తాను పొందిన అమోఘమగు గదను కృష్ణునిపైకి వైచెను. కాని యుద్ధమొనరించుచున్నట్టి వానినే సంహరించుచున్నట్టి ఆ గద కృష్ణుని హింసించక ఆకర్షముగ ప్రయోగించిన వానిపైనసేబడి వానిని సంహరించెను. బుద్ధి ప్రేరకుడగు కృష్ణ పరమాత్మ శ్రుతాయుధుడు తన ఆయుధమును అర్జునునిపై ప్రయోగించకుండునట్లుగ వానిమనస్సును ప్రేరణచేసి అర్జునుని రక్షించెను. తరువాత అర్జునుడు కాంభోజరాజును చంపెను. శ్రుతాయువు అనువాడు అర్జునునకు అడ్డముతగిలి తోమరముతో ధనంజయుని కొట్టగ అతడు విసర్జించెను. కొంత సేపటికి అర్జునుడు తెప్పరిల్లి ఐంద్రాస్త్రమున శ్రుతాయువును అచ్యుతాయువును, అంబష్ఠ, సైంధవులను చంపెను.

గరుడుని వేగముకంటె ఎక్కువ వేగమున కృష్ణుడు రథాశ్వము లను తోలెను. అశ్వములందుచే శ్రాంతములై యుండెను. సైంధవు డింకను దూరమున నుండెను. అపుడు గుర్రముల బడలిక తీరుటకై వాని నూడదీసి, వాని శరీములపై నాటి యున్న బాణములను తీసివేయుచుండిన తాను శత్రువులు రాకుండ ఆపుచేయుదునని అర్జునుడు చెప్పి శత్రుసైన్యముల మధ్యనుండియు శత్రువులవలన బాధకలుగకుండ బాణవర్ష ముచే వారిని దూరముగ నుంచెను. గుర్రములు శ్రాంతిపోగుటకు నీరు కావలసివచ్చి నపుడు బాణములచే భూమిని భేదించి అత డొక సరస్సును నిర్మించెను. లోభ మొక్కటియున్న అది మంచి గుణములను దరిజేరనీయనట్లు అర్జును డొక్కడు క్రిందనిలబడి శత్రుసమూహములు దరిజేరకుండ కాపాడుచుండగ కృష్ణుడు గుర్రములను సేదదీరునట్లు దొర్లించి, నీరు దాగించి, బడలికతీరినతరువాత వాటిని మరల రథమునకు కట్టెను. ఇంతలో ద్రోణుని అభేద్యమగు కవచమును ధరించి నీరముల పలు కుచు మరొకవైపునుండి పార్థు నెదుర్కొనెను; కాని విరథుడై ఆపద్గతుడై యుండగ వాని అనుయాయులు వచ్చి రక్షించిరి.

సైంధవునికొరకు అర్జునుడు శత్రుసైన్యమును చొచ్చు కొని పోయినపుడు భ్రాతృవత్సలుడగు ధర్మరాజు, తనకు ద్రోణుని వలన భయము కలుగకుండ రక్షకుడుగ నియమింప బడిన సాత్యకిని అర్జును నన్వేషించుచు పొమ్మని ఆదేశిం చెను. అతడు శత్రుసైన్యములో ప్రవేశించి, కార్చిచ్చు అడవిని కాల్చునట్లుగ, బాణాగ్నిచే శత్రుసైన్యమును దహిం

చుచు, దుర్యోధన కృతవర్మాదులను జయించి యవనకాంభో
జముండాది రాజులను వధించి అర్జునుని వెంబడించి పోయెను.
అపరాహ్ణమునకు అర్జునుడు సైంధవుడున్న తావునకు చేరు
కొనెను. శత్రుసైన్యములోనికి సాత్యకిని ఒంటరిగ పంపినందు
లకు లోకోపకోశభీరువగు ధర్మరాజు సందేహమొంది తరు
వాత భీమునిగూడ పంపించి సాత్యకిని కనుగొనినపుడు సంకేత
ముగ సింహనాదమును చేయుమని చెప్పెను. భీమపరాక్రము
డగు భీముడు అడ్డమువచ్చినవారిని వధించుచు ఆవేశముతో
శత్రుసైన్యములో చొరబడెను. వానితో తలపడి కర్ణదుర్యో
ధనాదులు పరాజితు లగుదురు. సాత్యకి పోయిపోయి కృష్ణా
ర్జునులను కనుగొనును. ఇంతలో యుద్ధపరిశ్రాంతుడైన సాత్య
కిని భూరిశ్రవసు డెదుర్కొని, శివుని వరబలమున, వాని నతి
క్రమించి వాని శిరమును తన ఖడ్గముచే ఖండించబోవు
చుండగ అర్జునశిష్యుడగు సాత్యకిని కాపాడుమని కృష్ణుడు అర్జు
నునకు చెప్పెను. అపు డర్జునుడు బాణముచే భూరిశ్రవసుని
హస్తమును ఖండించెను అంతట అధర్మయుద్ధ మొనరించి
నందులకు అక్కడున్నవా రందరు ధనంజయుని నిందించిరి.
భూరిశ్రవసునకు ఉత్తమగతులు కలుగునని కృష్ణుడు చెప్పెను
యాదవభూమియందు ఛిన్నబాహుడై ప్రాయోపవిష్టుడైయున్న
భూరిశ్రవసుని శిరమును, కృష్ణార్జునులు వలదు వలదను
చున్నను, సాత్యకి ఖండించెను. అందులకై సాత్యకి నందరు
గర్హించుచుండగ అతడు శ్రీరాముడు వాలికి చెప్పిన శ్లోక
మును చదివెను. "సర్వకాలం మనుష్యేణ వ్యవసాయవతా

సతా పీడాకర మమిత్రాణాం యత్ స్యాత్ కర్తవ్యమేవ తత్" శత్రువుల కెల్లప్పుడును పీడకలిగించు పనులను చేయు వలెను కావున తా నిట్లాచరించితినని చెప్పెను.

అర్జునుడు సైంధవుని కనుగొనినప్పటికే ఆకసమందు సూర్యుడు వేగలాడుచుండెను. ఇంక కొలదికాలములో గ్రుంకును. సూర్యు డస్తమించి, కీరీటినిఫల ప్రయత్నుడై అగ్నియందు ప్రవేశించవలెను. కావున ఇంక కొంచెము కాలము సైంధవుని కాపాడవలయునని కర్ణశల్యాశ్వత్థామలు అధికమగు ప్రయత్నమున నుండిరి. ఆరుగురు మహారథుల మధ్యను దాగుకొనియున్న సైంధవుని కనుగొని వధించుట దుష్కరమని కృష్ణుడు చెప్పి తన యోగమాయచే తమ స్సును కల్పించి సూర్యుడు కనుబడకుండ చేసెను. అంతట సూర్యాస్తమయ మయ్యెనని భ్రమనొంది జయద్రథుడు తల ఎత్తి ఆకసమువైపుకు చూచుచుండగ సైంధవుని కృష్ణుము కనుగొని వానిని అర్జునునకు చూపెను. అపుడు అడ్డమువచ్చిన వారి నందరను నివారించి పాశుపతాస్త్రముచే సైంధవుని శిర మును ఖండించి, కృష్ణప్రచోతుడయి, పార్థుడాశిరము నెక్కడో తపస్సుచేసుకొనుచున్న సైంధవునితండ్రి ఒడిలో పడునట్లుగ చేసెను. సైంధవుని శిరమును యుద్ధములో ఖండించగ, అది క్రిందపడిన యెడల, ఖండించినవాని తల వేయిముక్కలగునని పూర్వ మెప్పుడో సైంధవునితండ్రి శపించియుండెను. కావున సర్వజ్ఞుడగు కృష్ణుడు సైంధవుని శిరము క్రిందబడకుండ ఉపా యముచెప్పి అర్జునుని ప్రమాదమునుండి రక్షించెను. సైంధ

వుడు వధించబడిన తరువాత కృష్ణుడు తన యోగమాయ నుపసంహరించగ సూర్యుడు మరల నభోమండలమున ప్రత్య క్షమయ్యెను.

అశ్వత్థామ హతుడయ్యెనను అసత్య వార్తను విని అస్త్రసన్యాస మొనరించి యోగయుక్తుడై ద్రోణుడు దేహ మును వదలి బ్రహ్మలోకమును పొందునపుడు ఈ దృశ్య మును కృష్ణుడు, యుధిష్ఠిరుడు, అర్జునుడు, కృపుడు, వ్యాస ప్రసాదమున సంజయుడును కనుగొనగలిగిరి. అట్టి స్థితిలో ద్రోణు డుండగ వాని శిరమును దృష్టద్యుమ్నుడు ఖండించ బోవుచుండగ అర్జునుడు వలదు వలదని కేకలుపెట్టుచు రథము దిగి పరుగిడెను; కాని అతడు సమీపించకుండగనే ధృష్ట ద్యుమ్నుడా శిరమును ఖండించెను, అధర్మ మవలంబి చి తన తండ్రిని చంపినందులకు అశ్వత్థామ క్రుద్ధుడయి దుర్నిరీ క్ష్యుడై యుద్ధ మొనరించుచుండగ అర్జునుడు వానిని ప్రళం సించి, అకార్య మొనరించి నందులకు ధృష్టద్యుమ్నుని నిందించెను. అపుడు పిచ్చిపిచ్చి ధర్మములను చెప్పవలదని భీముడు తమ్ముని వారించెను. అర్జున శిష్యుడగు సాత్యకి ధృష్టద్యుమ్నుని అనేక విధముల నిందించి,అట్టిపాపి ముఖమును చూచినవాడు పాపక్షాళనమునకై సూర్యుని చూడవలయు నని పలికెను. ధృష్టద్యుమ్న సాత్యకుల వాద ప్రతివాదములు ముదిరినవి. సాత్యకి గద తీసుకొని ధృష్టద్యుమ్నుని మీదకు పోయెను. అంతట వా రిద్దరు యుద్ధముచేయకుండ అపుటకు

కృష్ణుడు భీముని పంపగ అతడు తన బాహుబలముకొలది సాత్యకిని గట్టిగ పట్టుకొని నివారించి, తమ కింకను శత్రువు లతో యుద్ధము చేయవలయు పనియున్నందున ఇది అంతర్యుద్ధమునకు సమయము కాదని వారిని నివారించెను.

అశ్వత్థామ నారాయణాస్త్రమును ప్రయోగించి నప్పుడు భీముడు వలదనుచున్నను, అర్జునుడు తన గాండీవ మును క్రిందపెట్టి అపాయము కలుగకుండ తప్పించుకొనెను. వ్యాసుడు అశ్వత్థామకు కృష్ణార్జునుల మహిమనుచెప్పి అర్జు నుని దగ్గరకు వచ్చెను. తనముందు ఎల్లప్పుడును శూలధారి యగు పురుషుడొకడు, పాదము నేలకంటకుండ, పోవుచుండు ననియు, ఆ సమయమున నిశాటంకముగ తాను శత్రువులను వధించుట జరుగు చుండెననియు, ఆ పురుషు డెవరైనది తెలి యుట లేదనియు అర్జునుడు వ్యాసునితో చెప్పెను. అతడు రుద్రుడనియు, రుద్ర ప్రసాదమునచే దౌర్జన్యకృపకర్ణాదుల వలన పాండవులకు హాని కలుగుటలేదనియు వ్యాసుడు చెప్పి రుద్రుని ప్రభావమును, అతడెట్లు త్రిపురములను సంహరించి నదియు, మహేంద్రుని హస్తము నెట్లు స్తంభింపజేసినదియు, దక్షుని యజ్ఞము నెట్లు ధ్వంస మొనరించినదియుచెప్పి, వేద ములో చెప్పబడిన శతరుద్రీయమునుచెప్పి, ఎల్లప్పుడును రుద్రుని ఉపాసించు చుండుమని అర్జునునకు బోధించెను.

కర్ణుడు సేనాపతి అయినతరువాత అర్జునుడు అశ్వత్థామ తలపడి వాని నోడించెను. కర్ణునిపై ఆధారపడి దుర్యో

ధనుడు యుద్ధమునకు దిగెను. కర్ణార్జునులకు సహజ వైర
మున్నది కావున కర్ణు డర్జునుని వధింతునని ప్రతిజ్ఞ పట్టెను.
అర్జునునితో పోరు సలుపునపుడు తనకు శల్యుడు సారథిగా
నుండవలెనని కర్ణుడు కోరినపుడు దుర్యోధనుని పనుపున శల్యు
డందుల కొప్పుకొనెను. కాని ధర్మరాజు కిచ్చిన మాట
బట్టి అతడు కర్ణుని తేజోవధము గావించుచు వచ్చెను. ఇటు
కృష్ణుడు పార్థుని గుణములను శ్లాఘించి, వాని శౌర్యమును
ప్రశంసించి వానికి తేజోవృద్ధి గావించుచుండెను. సహజముగ
కలిగిన కవచ కుండలములను పోగొట్టుకొని ఇంద్రుడిచ్చిన
అమోఘమగు శక్తిని వ్యయపరచుకొనియున్న పరశురామ
శాపోపహతుడగు కర్ణుని చావు సమయము వచ్చెనని కృష్ణుడు
అర్జునుని తొందర పెట్టెను. అమోఘముగు శక్రిదత్తమగు
శక్తి కర్ణుని దగ్గర ఉన్నంతకాలము వానితో అర్జునుడు ద్వైరథ
మొనరించకుండ కృష్ణుడుకిని పెట్టియుండెను.ఒకసారి అశ్వత్థామ
అర్జునితో తలపడి తీవ్రముగ యుద్ధము చేయుచుండగ అర్జు
నునిబలము క్షీణింపసాగెను.అపుడు కృష్ణుడు కోపముతో'పార్థ!
నీభుజబలమిదివరకున్నట్లులేదా?రథములోనీరొచ్చినయుంటివి,నీచే
తిలో గాండీవ మున్నదా?' అని పలికెను. ముల్లుకర్ర పోట్లు
వంటి సారథి వాక్యములచే పార్థుడు మేలొకని తీవ్రముగ
యుద్ధమొనరించి అశ్వత్థామ రణరంగమునుండి వెడలిపోవు
నటు చేసెను.

ధర్మరాజు కర్ణ బాణ పీడితుడై నిలువలేక శిబిరమునకు
జేరి సిగ్గుచే మరింత బాధ నొందుచుండగ కృష్ణార్జునులు

వానిని చూడవచ్చిరి. కర్ణుని వధించుటను ప్రతిజ్ఞ నెరవేర్చి అర్జునుడు వచ్చెనని భావించి యుధిష్ఠిరుడు వానిని పరీక్షించెను. కాని ఆపని ఇంకను జరుగ లేదని తెలుసుకొనిన పిమ్మట తమ్ముని నిందించి 'కర్ణుని వధించలేని నీకు తొళ్ళప్రమాణమగు గాండీవ మేటికి? దానిని కృష్ణునకిమ్ము. అతడే కర్ణుని వధించును' అని పలికెను. తన గాండీవము నితరుల కిమ్మని పలికిన వాని శిరమును ఖండింతునని ఇదివరలో అనునుడొక ప్రతిజ్ఞ పట్టియుండెనట. ధర్మరాజిట్లు పలికి యున్నందున, తన ప్రతిజ్ఞకు భంగము రాకుండుటకై, వాని శిరము ఖండించెదనని చెప్పి అర్జునుడు ఖడ్గమును గ్రహించెను. అప్పుడు కృష్ణుడిట్లు చెప్పెను. 'అనృతమైన పలుకవచ్చునుగాని ప్రాణులను హింసింపరూడదు. ధర్మరాజు నములలో శ్రేష్ఠుడు, ధర్మకోవిదుడు; అట్టివానిని నీవు హింసింతువా? నీకొక ధర్మరహస్యమును చెప్పెదను. ధర్మము చెప్పవలెనన్న భీష్ముడుగాని, యుధిష్ఠిరుడుగాని, విదురుడుగాని, కుంతిగాని చెప్పవలెను. అట్టి ధర్మవేత్తను నీవు చంపెదవా? సత్య మసత్యమగునట్టి సమయములు కొన్ని యున్నవి. అసత్యము సత్యమగునట్టి సమయములు కొన్ని యున్నవి. వివాహ సమయమందు, రతి సంప్రయోగమందు, ప్రాణాత్యయ కాలమందు, సర్వధనాపహరణ సమయమందు, విప్రరక్షణార్థమును అనృతము పలుకవచ్చును. ధర్మము కొరకై అనృతము పలికినవాడు అనృతము పలికినవారిలెక్కలోనికిరాడు. నీవునీవని (త్వంకారమున) ధర్మజుని సంబోధింపుము. గురువులను త్వంకార మొనర్చుట అనగ నారిని

వ్రతమొనర్చుటయే; దీనివలన నీ ప్రతిజ్ఞ నెరవేఱును. పిమ్మట నీవు వాని పాదములను గ్రహించి క్షమించుమని వేడుకొనుము.' అప్పుడు కృష్ణుని ఉపదేశమున అర్జును డిట్లనెను. 'రాజా! నీవు సుఖముగా దౌమ్యుడీ తల్పమందుండి మమ్ములను నిష్ఠురము లాడెదవు. నీకు వాగ్బలము మాత్రమే యున్నది. నే నీయద్ధమున భీష్మాదుల నెందరనో సంహరించితిని. నీవలన మాకు సుఖమేమాత్రము కలుగ కుండుటయే గాక నీ ద్యూతమువలన మాకు ఎక్కడ లేని పాట్లు కలిగినవి' ఈవిధముగ అర్జునుడు భీముని భోరణిలో అన్నను నిందించి తానిట్లు నిందించనలసి వచ్చినందులకు మహా దుఃఖమునొంది అన్నను ఖండించెదనని గ్రహించిన ఖడ్గముతోనే తన శిరమును ఖండించుకొనెదనని చెప్పెను. అపుడు మరియొక ధర్మసూక్ష్మమును కృష్ణుడు గనిపెట్టి తనుతా తాను పొగుడుకున్నయెడల ఆత్మహత్యతో సమానమగును కావున ఆత్మప్రశంస చేసుకొని ఆత్మ ఘాతమును విడువుమని అర్జునున కుపదేశించెను. అపు డన్నను డిట్లనెను. 'నేను సంశప్తక సహస్రములను వధించితిని. నావంటి యోధుడు మరియొకడు లేడు. నాకంటెటి పరాక్రమ ముండుట చేతనే నీవు రాజసూయ యాగమునకు చేయ లిగితివి. నే పుడే యీ కర్ణుని వధింతును. నీవు నిశ్చింతతో నుండుము.'

ఈ ఘట్టము ముగిసిన పిమ్మట కీరీటి ప్రాంజలియై క్షమించుమని ధర్మరాజును వేడుకొనెను. ఇటువంటి కష్టమును తన సోదరునకు కలుగ జేసినందులకు యుధిష్ఠిరుడు

దుఃఖితుడై తా నెల్లపుడును తమ్ములకు దుఃఖములను కలుగ
జేయుటతప్ప మరియొక పనియేమియు చేయలేదనియు, అట్టి
పాపియగు తనయొక్క శరీరమును ఖండించవలయుననియు,
సమర్థుడగు భీమసేనునకు తాను రాజ్యమిచ్చి అడవికేగెద
ననియు, తా నసమర్థుడయ్యు పరుషములగు వాక్యము లిత
రులు పల్కిన సహించలేని దుఃస్థితిలో నుండెనని యు యుధిష్ఠి
రుడు పలికెను. అప్పుడు కృష్ణుడు యుధిష్ఠిరుని పాదములను
గ్రహించి వేసుకొనగ అతడు శాంతించెను. అర్జునుడు కన్నీరు
గార్చుచు యుధిష్ఠిరుని పాదములపై పడినపు డతడు తమ్ముని
లేవదీసి కౌగలించుకొనగ అన్నదమ్ములిద్దరును పొంగివచ్చు
చున్న దుఃఖను నాపుకొనలేక రోదన మొనరించిరి. కొంత
సేపై నతరువాత దుఃఖ ముపశమించగ ముఖములు కడుగు
కొని వా రిద్దరు పరస్పర ప్రీతితో మెలగిరి. తాను కర్ణుని
వధింతుననియు, వానిని వధించనంతవరకు తన కవచమును
విమువననియు, అర్జునుడు ప్రతిజ్ఞచేసి అన్నగారి దీవనబొంది
యుద్ధోన్ముఖుడై వెడలెను.

కర్ణుని వధించుట

అర్జునునివంటి శూరుడు లేడనియు, భీష్మభగదత్తవిందానువింద కాంభోజ సుదక్షిణావంత్యాదులను సంహరించిన మేటి అతడనియు, బ్రహ్మనిర్మితమైన గాండీవము వాని ధనువై యుండగ వాని నెవరును ప్రతిఘటించలేరనియు, పలికి కృష్ణుడు అర్జునుని తేజోవృద్ధి గావించి, కర్ణుడు సామాన్యుడు

కాడనియు, పరాక్రమములో నతడు అర్జునుతో సమానుడో లేక వానికంటె విశిష్టుడో కానచ్చుననియు, కావున జాగరూకుడై ఉండవలయునని హెచ్చరించెను. ఏమైనను కర్ణుని చంపగలవాడు పార్థు డొక్కడేనని కృష్ణుడు చెప్పినమీదట కర్ణు డిదివరలో పలికియున్న కటువగు వాక్యములకు జ్ఞాపకమునకు తెచ్చుకొని, రోషము పెంచుకొని తన భుజబలమును శ్లాఘించుకొని, కర్ణుని తాను నిస్సందేహముగ సంహరించగలనని అర్జునుడాత్మవిశ్వాసముతో పలికెను.

కర్ణపుత్రుడగు వృషసేనుడు తనతో యుద్ధమునకు వచ్చినపుడు పార్థుడు కర్ణునితో నిట్లనెను. 'నా కుమారుని ఒంటరివానిని చేసి మీరందరు కలిసిచంపిరి. నీ కుమారుని ఇపుడు నీ సమక్షములో చంపెదను, నీ వెట్లు వానిని కాపాడుదువో చూచెదను. ముందు నీ కుమారుని చంపి తరువాత నిన్ను చంపెదను.' ఇట్లు పలికి అర్జునుడు వృషసేనుని సంహరించెను. పుత్రవధామర్షియగు కర్ణునకు పార్థున కపుడు ద్వైరథము జరిగెను. యుద్ధమనెడి దూతమందు పాండవులు అర్జునుని, కౌరవులు కర్ణుని పాచికలుగా పెట్టుకొని జూదమాడిరి. నిట్టూర్పులు విడుచుచు క్రోధాగ్నిచే రక్తాక్షులై రెండు గ్రీహములు సంఘర్షణ మొందినట్లు ఇరువురు తలపడిరి. మనుష్యులందు దేవదానవగంధర్వాలను పంచభూతములందు కొందరు కర్ణుని పక్షమును, కొందరు అర్జునుని పక్షము నవలంబించిరి. ఆకాశము, అగ్ని, ఇంద్రుడు, సోముడు, పవనుడు దశదిశలు పార్థుని పక్షమున, భూమియు, సూర్యుడు

కర్ణుని పక్షమున ఉండిరి. ఈ ద్వైరథములో నెవరు నెగ్గుదురని ఇందుడు ప్రజాపతి నడిగెను. "విజయుడు జయమొందును. కృష్ణుడే పక్షమున ఉన్న ఆపక్షము నెగ్గునుగదా! అదియును గాక ఇది దేవకార్యము, కావున అర్జునుడే జయించును." అని ప్రజాపతి పలికెను. కృష్ణుడు నయనసాయకములను శల్యునిపై ప్రయోగించగ శల్యుడుకూడ నట్లే ఆచరించెను. కాని ఇట్టి దృష్టి యుద్ధమున కృష్ణుడే జయమొందెను. కర్ణార్జునులుకూడ ఇట్టి దృష్టి యుద్ధమును సలిపిరి.అందులోఅర్జునుడే జయమునొందెను.అర్జునుడు ప్రయోగించిన అస్త్రములన్నింటిని బీరుపోవునట్లుచేసి కర్ణుడు,అర్జునుడు చూచుచుండగనే,భార్గవాస్త్రముచేపాంచాల సహస్రమును సంహరించెను. భీముడును కృష్ణుడును ప్రచోదనచేయగ అర్జునుడు బ్రాహ్మమగు అస్త్రమును కర్ణునిపై ప్రయోగించెను. కాని కర్ణుడాసికి ప్రతివిధాన మొనరించెను. కిరీటి అద్భుతమగు పరాక్రమమును ప్రదర్శించుచు కౌరవసేనలో అనేకులను చంపి కర్ణుని చక్రరక్షకులను, దుర్యోధనాదులను యుద్ధభూమినుండి పలాయన మొనరించునట్లు చేసెను. కర్ణుడొక్కడే మిగిలెను గాని అతడు నిర్భయముగ పోరాడెను. ఒకొక్కసారి అర్జునునిది పైచేయిగ నుండెను. ఒకొకసారి కర్ణునిది పైచేయిగ నుండెను. అర్జునుడు శ్రమనొందినపుడు ఇంద్రుడును, కర్ణుడు శ్రమనొందినపుడు సూర్యుడును వారి ముఖమందలి శ్రమవారిని ప్రమార్జించుచుండిరి. పూర్వము కృష్ణార్జునుల సాహాయ్యమున ఖాండవ వనము దహించబడుచుండగ అశ్వసేనుడను

సర్పమెట్లో తప్పించుకొనెను. ఆ సర్పము మాతృవధను స్మరించి కోపావిష్టుడై వైరనిర్యాతనము చేయవలయు సమయము వచ్చినదని భావించి, కర్ణుని అమ్ములపొదలో అనేక సంవత్సరములనుండి అర్జునుని సంహరింపుటకై కర్ణునిచే చంద బారి తమైయున్న బాణమును, తన యోగమహిమచే,అవలంబించి యుండెను. కర్ణున కీ విషయము తెలియదు. ఈ బాణమును కర్ణుడు ప్రయోగింపబూని నప్పుడు ఇంద్రుడిక తన కుమారుడు మరణించునని భయము మొందెను. కాని విజయము విజయునిదేనని బ్రహ్మ చెప్పెను. శల్యసారథ్యమును నడుపుచున్న శల్యుడప్పుడు 'ఈ బాణమునకు గురి సరిగాలేదు, బాణము వాని శిరమునకు తగులునట్లు మరల సంధింపుము' అని చెప్పి ఆతడు బాణమును ప్రయోగించకుండ అడ్డముదిగిలెను. నేను ఒక బాణమును రెండుమార్లు సంధించను. నే నధర్మయుద్ధ మొనరించన'ని కర్ణు డా బాణమును విసర్జించి మరియొక బాణమును గ్రహించెను. సర్పమూ ద్వితీయ బాణము నవలంబించెను. దీనితో పార్థుడు హతుడ'ని పలికి కర్ణుడు బాణమును ప్రయోగించెను. అది జ్వలించుచు నాగసహితమై పార్థుని పైకి వచ్చుచుండగ కృష్ణుడు తన పాదముచే రథమును క్రిందకదిమెను. అంతట గుర్రములతోసహా రథము మోకాలు లోతున నేలలోనికి దిగెను. కర్ణుని బాణమప్పుడు ఇంద్రదత్త మగు కిరీటియొక్క కిరీటమునకు తగిలి దానిని పడగొట్టెను. చెదరిపోయిన శిరోజములను తెల్లని వస్త్రముచే అర్జునుడు కట్టుకొనెను. కృష్ణుని ఉపాయముచే అర్జునుని శిరము ఖండింప

బడకుండుట చూచి ఆ సర్పము కర్ణుని సమీపించి 'నేను మరల నీ బాణమున నిలచెదను నీవు దానిని ప్రయోగించుము' అని చెప్పెను. నీ వెవ్వరవని కర్ణుడడిగి తెలుసుకొని, పరబలము నాశించుంచి తాను శత్రువులను జయించునని చెప్పి ఆ నాగమును వచ్చినదారిన పొమ్మనెను. కాని అది పూర్వ వైరముచే బాణరూపమున అర్జునునిపై పడబోవుచుండగ కృష్ణు డా సర్పవృత్తాంతమును అర్జునునకు చెప్పి వానిచే దానిని సంహరింపజేయును. ఉత్తమ బాణము నొకదానిని ప్రయోగించి అర్జునుడు కర్ణుని ఉత్తమాంగ భూషణమును హరించెను. బాణవిద్ధుడై కర్ణుడు మోహ మొందియున్నపుడు అర్జునుడు ధర్మయుద్ధమును చేయ నభిలషించి ఆ స్థితిలోనున్న వానిపై బాణమును ప్రయోగించుటకు మనుకాడెను. కాని ఇదియే సమయమని కృష్ణుడు వానిని ప్రోత్సహించి బాణమును ప్రయోగించునట్లు చేసెను. ఆ సమయమున కర్ణుని రథము యొక్క వామచక్రమును భూమి గ్రసించెను. కర్ణుని మరణ సమయ మాసన్నమైనపుడట్లు జరుగునని విప్ర శాప మొకటి యున్నది. రథచక్రము నేలలో దిగబడినపుడు భార్గవోపదిష్టములగు అస్త్రములు, శాపవశమున, కర్ణునకు స్ఫురించకుండెను. కాని ఇట్టి స్థితిలోగూడ అద్భుతమగు అస్త్రలాఘవమును ప్రదర్శించి అర్జునుని కర్ణుడు పీడించెను. కర్ణుడు తన రథచక్రమును పట్టి పైకెత్తుటకు ప్రయత్నించి నప్పుడు సప్తద్వీపయగు భూమి అంతయు నాలుగంగుళములు పైకి వచ్చెను. తాను రథచక్రమును పైకెత్తునరకు శరములను

ప్రయోగించుట పాడిగాదని కర్ణుడు పార్థునకు చెప్పగ కృష్ణు డిట్లు పలెక్కను.' తాము వ్యసన మొందినపుడు నీచులు ధర్మము పగతి జ్ఞప్తికి తెచ్చుకొనుదురు. పాండవులు కష్టములకు నీవే మూలము భీమసేనునకు విషపానమొనరించినపుడు,లక్కయిల్లు కాల్చినపుడు, ద్రౌపది వలువ లొలిచినపుడు, అభిమన్యుని వధించినపుడు నీ ధర్మమేమైనది' ఈ వాక్యములనువిని కర్ణుడు సిగ్గుపడి నిరుత్తరుడైయుండెను. ఇట్టి సంకటములో నుండియు కర్ణుడు బ్రహ్మాస్త్రపర్జన్యాస్త్రములను ప్రయోగించగ అర్జునుడు వానినన్నిటిని నివారించెను. అంతట కర్ణుడు క్రుద్ధుడై భీకరమగు శరము నొకదానిని పార్థునిపై ప్రయోగించగ అది వాని భుజాంతరమందు ప్రవేశించి నిర్గమించెను. ఆ సమయమున అర్జునుని హస్తమునుండి గాండీవము క్రిందకు జారెను. ఆతడు విసంజ్ఞుడయ్యెను. ఈ విరామసమయములో కర్ణుడు తన రథమును పైకెత్తుటకు ప్రయత్నించుచుండగ ఆతడు రథమధిష్ఠించకుండ క్రిందనున్నపుడే వానిని వధించవలయునని,పార్థునకు తెలివివచ్చిన తరువాత, కృష్ణుడు చెప్పెను. అపుడు పార్థు డొక మహాస్త్రమును సంధించి "నేను తప మొనరించి యుంటినేని, గురువులను సంతుష్టిపరచియుంటినేని, స్నేహితులకు హితముల పల్కియుంటినేని ఈ అస్త్రము కర్ణశిరమును ఖండించుగాక" అనిచెప్పి బాణమును ప్రయోగించెను. దానిచే రథోద్ధరణవ్యాపృతుడైన కర్ణుని శిరము ఖండింపబడగ వానిశరీరమునుండి ఒక తేజస్సు వెడలి సూర్యుని యందు ప్రవేశించెను.

కర్ణుడు హతుడైనందులకు పాండవులు మిక్కుటమగు సంతసమొంది సింహనాదములు చేయుచుండగ కౌరవులు పలాయన మొనర్చిరి. పాండవుల కత్యాతము శత్రువని భావింపబడుచున్న కర్ణుడు వధింపబడెనని యుధిష్ఠిరుడు విని, యుద్ధభూమికివచ్చి, కదంబపుష్పమందు కేసరములవలె, శరీర మందంతటను బాణములచే ఆవృతుడైన కర్ణుని మోదముతో కన్నులారచూచి, నిస్సంశయమగు విజయమును కల్పించినం దులకు కృష్ణార్జునులను ప్రశంసించెను.

శల్యుడు సైన్యాధిపత్యమును వహించినపుడు అశ్వత్థా మాదులతో అర్జునుడు పోరాడుచు యమరాష్ట్ర వివర్ధనమగు యుద్ధ మొనరించెను యుధిష్ఠిరుడు శల్యుని, భీముడు దుర్యో ధనుని వధించిన తరువాత పాండవులు తమతమ శిబిరములకు పోయిరి. కృష్ణుడు తాను తోలుచున్న రథమును శిబిరమునకు గొనిపోయి గాండీవమును,అక్షయ్యము లగు షషుగులను(అమ్ముల పొదులను, ముందు క్రిందకుదింపి తరువాత అర్జునుడు రథము నుండి దిగవలయునని రథముపైకూర్చొనియుండి అర్జునునకు చెప్పెను. అతడా విధముగ చేసినతరువాత గుర్రములకు కట్టినతాళ్ళ నూడదీసి కృష్ణుడు రథమునుండి క్రిందకుదిగెను. ఆతడు దిగినవెంటనే ఆ రథముపైనున్న కపి అంతర్ధానమొం దెను. తరువాత నిష్కారణముగ రథము అగ్నిదగ్ధమై భస్మ మయ్యెను.ఇట్టి చోద్యమునకు కారణమేమని అర్జునుడడుగగ, ఈ రథము ద్రోణకర్ణుల బ్రహ్మాస్త్రములచే పూర్వమే దగ్ధమైపోయినదనియు, దానిని తా నధిష్ఠించియుండుటచే

విశీర్ణముగాకుండ నుండెననియు, ఇప్పుడు తాను దిగినవెంటనే భస్మమైపోయినదనియు కృష్ణుడు చెప్పెను. భారతయుద్ధమలో అనేకుల రథములు, అశ్వములు భగ్నములగుటయు వధింపబడుటయు జరిగినది; కాని అర్జునుని రథాశ్వములు, పూర్తి యగువరకు, కృష్ణపరమాత్మ అధిష్ఠించియున్నందున నిరపాయముగ నున్నవి. అడుగడుగునను తమ పక్షమును కాపాడి విజయమును చేకూర్చినందులకు యుధిష్ఠిరుడు కృష్ణుని అనేక విధముల శ్లాఘించెను.

భీమునిపై అశ్వత్థామ బ్రహ్మశిరోస్త్రమును ప్రయోగించినపుడు కృష్ణుని ఉపదేశమున అర్జునుడా యస్త్రమునే గురుపుత్రునిపై ప్రయోగించెను. కాని వానియందు ద్వేషము లేనందున వ్యాసాదులు చెప్పినమీదట అర్జునుడస్త్రము నుపసంహరించెను. కాని అశ్వత్థామకు పాండవులపై కోపము చల్లారన దున, వ్యాసాదుల వాక్యముల నాదరించక అపాండవ మగుగాక అని తన అస్త్రమును ప్రయోగించెను.

అశ్వానుయానము

అశ్వమేధయాగమును చేయదలచి యుధిష్ఠిరుడు చైత్ర పౌర్ణమిన దీక్షనొంది అశ్వమువెంట ధనంజయుని పంపెను. పృథివియందలి పార్థివులందరు భారతయుద్ధమునం దొకసారి హతులైనందున మరల హత్యకు దిగవలదని కరుణాంతరంగుడగు యుధిష్ఠిరుడు తమ్ములనికి ఉపదేశించెను కాని పలుతావులందు యాగాశ్వమును క్షత్రియులు నిరోధించినందున కొన్ని

కొన్ని యుద్ధములు హత్యలు పార్థునకు తప్పలేదు. త్రిగర్త దేశవాసులు హయమును నిరోధించినందున వారితో అర్జునుడు యుద్ధముచేసి వారి నోడించిన పిమ్మట వారు దానిని విడచిపెట్టిరి. భగదత్త పుత్రుడగు వజ్రదత్తుడు మూడు రోజులు అర్జునునితో యుద్ధముచేసి పరాజితుడయ్యెను. కాని యుధిష్ఠిరుని శాసనము ననుసరించి అర్జునుడు వధించక విడచి పెట్టి అశ్వమేధయాగమునకు రమ్మని వాని నాహ్వానించెను. సైంధవక్షత్రియు లందరు అర్జునునిపై కత్తికట్టి యుద్ధము చేయగ మొదట అర్జునుడు విసంజ్ఞుడగును. కాని అతడు వెంటనే తెప్పరిల్లి ఘోరసంగ్రామ మొనరించి, నారి కెంత బోధించినను వారు పోరు మాననందున, వారిని సంహరించెను. అపుడు ధృతరాష్ట్రుని కుమార్తెయగు దుశ్శల బాలుడగు తన మనుమని ఎత్తుకొని యుద్ధరంగమునకు వచ్చి అర్జునునితో నిట్లనెను. "అన్నా! ఈ బాలుడు నా కుమారుడగు సురథుని తనయుడు. తన తండ్రి జయద్రథుడు నీచేత ఎట్లు వధింపబడినది వినియున్న నా కుమారుడు నీవిక్కడకు వచ్చి యుంటివని విని భయముచే మృతినొందెను. సోదరియగు నా యందు కరుణకలిగి యుద్ధము విరమించవలెను." అని ప్రార్థించి యుద్ధ మొనరించకుండ సైంధవులను నివారించెను. అర్జునుడామెపై కరుణించి, బాంధవులతో యుద్ధము తెచ్చిపెట్టెడి తన క్షత్రియజన్మమును నిందించుకొని చెల్లెలి నోదార్చెను.

మణిపురాధీశ్వరుడును, అర్జున చిత్రాంగదలకు పుత్రుడునగు బభ్రువాహనుడు తండ్రిరాక విని సగౌరవముగ

వానినెదుర్కొని స్వాగతవాక్యములను పలుకగ క్షత్రియోచిత
ముగ యుద్ధ మొనరించవలెనుగాని భీరువట్లు స్వాగతవాక్య
ములను పలుకకూడదని ధనంజయుడు తన కుమారునితో
అప్రియముగ పలికెను. ఇంతలో అర్జునుని భార్యలలోనొకతె
యగు ఉలూపి నాగలోకమునుండి వచ్చి, బభ్రువాహనుని
సమీపించి, తానుగూడ వానికి తల్లినని యు, యుద్ధ దుర్మదు
డగు అర్జునునితో పోరుసలుపవలెనని యు, ఈయుద్ధము కుమా
రునకు శ్రేయస్కరముగ పరిణమించునని యు చెప్పెను. అంత
వఱకు అర్జున వాగ్బాణపీడితుడై యున్నవాడు అర్జునుని
హృదయ ప్రదేశమందు నిశితమగు బాణమును నాటగ
తండ్రి విసంజ్ఞుడై నేలవ్రాలును. తండ్రి నేలకొరగినందులకు
కుమారుడు దుఃఖితుడై మోహము నొందెను. ఇంతలో
చిత్రాంగద యుద్ధభూమికివచ్చి తండ్రికొడుకు లిరువురును
మరణించిరని భావించి విలపించుచుండును. కొంతసేపైన
తరువాత బభ్రువాహనుడు తెలిసినాఁది తనతండ్రిని తాను
చంపినందులకు నిష్కృతిగ, ప్రాయోపవేశము ననలంబితు
డని చెప్పెను అప్పుడు అర్జునుడు దేవాసురులకుకూడ అజ
య్యుడనియు, ఒక కారణమున ఇపు డిట్లు విసంజ్ఞుడయ్యెన
నియు, ఉలూపి చెప్పి వారినందరను ఊరడించి, తన దగ్గర
నున్న సంజీవిని మణిని బభ్రువాహనున కిచ్చి దానిని అర్జు
ను ని రొమ్మ్మపై పెట్టుమనెను.

బభ్రువాహను డట్లాచరించగ అర్జునుడు, నిదురనుండి
లేచినట్లు లేచి ఉలూపీ చిత్రాంగదలు మొదలుగాగల

స్త్రీలు యుద్ధభూమికి వచ్చుటకు కారణమేమని అడిగెను. అపుడు ఉలూపి ఇట్లు చెప్పెను. "నేను మోహిని అను మాయను ప్రయోగించి నీవు మోహ మొందునట్లు చేసితిని. ఇందుకు నీవు నాపై కోపించవలదు. ఇట్లాచరించుటకొక కారణ మున్నది. శిఖండిని ముందిడుకొని పోరాడకుండ నిలచియున్న భీష్ముని నీవు వధించియున్నందున వసువులు కోపమొంది నీకు నరక ప్రాప్తియగునట్లు శాపమిచ్చిరి. నేను వారి మాటలనువిని నా తండ్రికి చెప్పితిని. అతడు వారిని సమీపించి ప్రసన్నులుగ చేసికొనగ బభ్రువాహనునిచేతిలో పరాజయమొంది నేలపై పడినపుడు అర్జునునికి శాపవిమోచ నము కలుగునని అనుగ్రహించిరి. అందుచే నేను బభ్రువాహ నుని ప్రోత్సహించి యుద్ధ మొనర్చునట్లు చేసితిని" ఈ వాక్య ములనువిని అర్జునుడు సంతసించి భార్యల నిరువురను, తనయుని యజ్ఞమున కాహ్వానించి అశ్వము ననుసరించి పోవుచుండగ వారు తమ పట్టణములో ఒక్క దిన ముండమని ప్రార్థించిరి; కాని తాను దీక్షితుడ నగుటచే పురప్రవేశ మొన రించనని అర్జునుడు చెప్పి అశ్వము ననుసరించెను.

తరువాత సహదేవాత్మజుడగు మగధరాజు, మేఘసంధి యను బాలుడు ఫల్గునునితో వలదనుచున్నను, యుద్ధమాడి పరాజితుడగును; కాని యుధిష్ఠిర శాసనము ననుసరించి పుత్ర కుని సంహరింపక విడచిపుచ్చి అశ్వమేధ యాగమునకు రమ్మని అర్జునుడు వాని నాహ్వానించెను. పిమ్మట వంగ పుండ్ర కోసల దేశస్థులను జయించి, తరువాత చేది అంగ కిరాత

తంగణ దర్విడ ఆంధ్ర మాహిషకాదులను జయించి గోకర్ణ
మును చేరి అక్కడనుండి పశ్చిమసముద్రతీరమునన్నున్న ద్వార
వతికిపోయి అక్కడ యాదవులచే సత్కృతుడై, అక్కడనుండి
పంచనద దేశమును, అక్కడనుండి గాంధార దేశమును చేరెను.
శకునిపుత్రుడు తన తండ్రిని పాండవులు వధించినందులకు
కోపించి తన కసి తీర్చుకొనదలచి, అర్జునుడు వలదనుచున్నను
వానితో యుద్ధముచేసెను. పార్థుడు వాని శిరస్త్రాణమును
హరించి ఓడించిన పిమ్మట వాని తల్లివచ్చి ప్రాధేయపడగ
అతడు వానిని విడచిపుచ్చి తల్లిని కొడుకును అశ్వమేధయాగ
మునకు రమ్మని ఆహ్వానించి హస్తినాపురమార్గము నొందెను.

క్షత్రియుల నందరను జయించి అర్జునుడు తిరిగి వచ్చు
చుండెనని చారులవలన విని యుధిష్ఠిరుడు యాగమునకై
సర్వసన్నాహముల నొనర్చెను. "అర్జునుడు తన జీవితములో
అనేక పర్యాయములు వనములబట్టి తిరుగవలసి వచ్చినది.
సుఖ మనునది అతడెరుగడు;ఎల్లపుడును తిరుగుచునేఉండును.
వాని శరీరమునందు, నే నెరిగినంతవరకు, శుభలక్షణములే
కనుపించుచున్నవి. కాని ఇట్టి కష్టముల నెందులకు పొంద
వలసివచ్చుచున్నదో నాకు తెలియుటలేదు" అని భ్రాతృ
వత్సలుడగు యుధిష్ఠిరుడు కృష్ణుని అడిగెను. 'ఋతే పురుష
సింహస్య పిండికే ఽస్యాధికే యతః, స తాభ్యాం పురుష
వ్యాఘ్రో నిత్య మథ్వసు వర్తతే ! అర్జునునియందు దుర్లక్ష
ణము లేవియులేవు. కాని వాని పిక్కలు బలసియున్నవి.
అవి అతడు తిరుగునట్లు చేయుచున్నవి. అని కృష్ణుడు పరిహాస

పూర్వకముగ,తిరుగుదుచే బలసియున్న పిక్క-లను తిరుగుటకు కారణమని ప్రత్యుత్తర మిచ్చెను. ఇంతలో అర్జునుడు డక్క-డకు చేరగ ధర్మరాజు వాని పరాక్రమమును కొనియాడి, అతడు తనకుచేసిన సేవలను ప్రశంసించి భ్రాతృసహాయుడై అశ్వ మేధయాగమును చేసెను.

ఎన్నడో యుద్ధములో చెప్పిన భగవద్గీతలను తాను మరచితిననియు, మరల తన కుపదేశించవలెననియు అర్జునుడు కృష్ణునికోరగ కృష్ణుడు ఉత్తరగీతల నుపదేశించెను.

యాదవకులమందు ముసలముపుట్టి వారందరు పరస్పర కలహముచే నిహతులైనపుడు, కృష్ణుడు తన అవతారము నుపసంహరించదలచి, ద్వారకయందలి పురుషు లందరు మృతులైనందున అక్క-డనున్న స్త్రీలను రక్షించుటకై ద్వార కకు రమ్మని అర్జునునికి వార్త నంపెను. అర్జునుడు త్వరిత ముగ ద్వారకకేగి అక్క-డ పరిస్థితులను చూచి కడు దుఃఖ మొంది, స్త్రీల నందరను ఇంద్రప్రస్థమునకు గొనిపోవుదునని చెప్పెను. ఆ ప్రాంతము నంతను అర్జునుడు శోధించగ వానికి రామకృష్ణుల మృత కళేబరములు దొరకెను. ఆ శవములకు అగ్నిసంస్కారము గావించి దుఃఖాభితప్తుడగు అర్జునుడు స్త్రీల నందరను గైకొని పురమునకు బయలుదేరెను. దారిలో పంచ నద నివాసులగు ఆభీరులు, ఇంతమంది స్త్రీలలో ధన్వియగు పురుషు డొక్క-డేయుండుట గమనించి,దొంగతనము చేయుట కిది మంచి సమయమని భావించి వారిపైబడిరి. అర్జునుడు

అస్త్రములను ప్రయోగింప జూచెను: కాని ఒక్కటిగూడ ఆ సమయమున వాని స్మృతిపథమున గోచరించలేదు. స్త్రీ సమూహమందున్న వృష్ణిభృత్యులు దస్యులు రాకుండ కాపాడ ప్రయత్నించిరి కాని విఫలులైరి. దొంగలు స్త్రీలను నగలను అపహరించిరి. అర్జునుడు గాండీవమును సంధించి బాణములను ప్రయోగించెనుగాని, ఇదివరలో అక్షయ్యముగ నున్నట్టి అమ్ములపొది లిప్పుడు క్షీణమొందెను. పార్థుడు వీరుడైతే, ఇంక చేయునదేమియు లేక, ధనుస్సును చేబూని దానితో వారిని మోదెను. మ్లేచ్ఛులెత్తుకొనిపోగా మిగిలిన స్త్రీలను అర్జునుడు ఇంద్రప్రస్థమునకు గొనిపోయెను.

వ్యాసుని ఆశ్రమమునకు అర్జునుడుపోయి తనకీవిధముగ పంచజనాలయులగు ఆభీరులచే పరాభవము కలిగిన విషయమును చెప్పి, ఇట్లు సంభవించుటకేమైన కారణమున్నదా? అని అడిగెను. కృష్ణుడు భూభారమును తగ్గించుట కవతరించిన నారాయణుడనియు, పాండవ సాహాయ్యమున తాను వచ్చినపని పూర్తిచేసుకొని తన అవతారమును సమాప్తి చేసుకొనెననియు, అందరికంటె కాలమే బలవత్తరమైనదనియు, దాని బలముచేతనే అర్జునుడిదివరలో ఎందరనో జయించ గలిగియుండెననియు, ఇపుడు కాలవిపర్యయమున ఇట్టి అవస్థ నొందెననియు, మరల సమయము వచ్చినపుడు అస్త్రములు వానికి స్ఫురించుననియు, వ్యాసుడర్జునునకుచెప్పి వాని నోదార్చెను.

అర్జునుని నామములు

అర్జున, ఫాల్గున, జిష్ణు, కిరీటి, శ్వేతవాహన, భీభత్సు, విజయు, కృష్ణ,సవ్యసాచి. ధనంజయ అను నామములు అర్జునునకు కలవు.

శుక్లము (శుద్ధము) కర్మములు కలవాడు కావున ఇతడు అర్జునుడు;ఉత్తరాఫల్గున నక్షత్రములందు పగటిపూట హిమవత్పర్వత పృష్ఠమునందు పుట్టినందున ఇతడు ఫాల్గునుడు, యుద్ధమందు దుర్ధర్షు కావున ఇతడు జిష్ణువు. సూర్య వర్చస్సు కలిగిన కిరీట మిందునిచే వీని కివ్వబడినందున ఇతడు కిరీటి, శ్వేతములగు వాహనములు (గుర్రములు) కల వాడు కావున ఇతడు శ్వేతవాహనుడు; దుష్కర్మములను చేయుట కసహ్యించుకొనువాడు కావున ఇతడు భీభత్సుడు; యుద్ధమందు యుద్ధదుర్మదులను జయించకుండ తిరిగి రాని వాడు కావున ఇతడు విజయుడు. కృష్ణమును అవదాతము (శుక్లము) నగు వర్ణము కలవాడగుటచే (బహుశః త్వద్గోషి యగు పాండురాజువలె నుండక కొంచెము నల్లగనుండుటచే) వానికి తండ్రి కృష్ణనామధేయము నిచ్చెను. సవ్యదక్షిణ హస్తములచే గాండీవము నాకర్షింపగలవాడు కావున ఇతడు సవ్యసాచి; జనపదముల నన్నిటిని జయించి విత్తమును గ్రహించి ధనమధ్యమున నిలిచియుండువాడగుటచే ఇతడు ధనంజయుడు.

పరీక్షిత్తును హస్తినా పురమందును,వజ్రిని(యాదవుని) ఇంద్రప్రస్థమందును అభిషిక్తులను చేసి ధర్మరాజు భ్రాతృ సహితుడై, ద్రౌపదీసహితుడై ప్రస్థానమునకై వెడలినపుడు అర్జునుని భార్యలలో ఉలూపి గంగలో ప్రవేశించెను. చిత్రాంగద మణిపురమునకు పోయెను; మిగిలిన పాండవుల భార్యలు పరీక్షిత్తును కనిబెట్టుకొని హస్తినాపురమం దుండిరి. గాండీవమందున్న రత్నములందు లోభముచే దానిని గ్రహిం చియే అర్జునుడు ప్రస్థానమునకు బయలుదేరగ అగ్నిదేవుడడ్డు పడి, అగ్నిప్రార్థనమున వరుణుడిచ్చిన గాండీవమును,దానితో పని పూర్తి అయినందున, వరుణున కిచ్చివేయవలెననియు, కృష్ణుని చక్రమట్లే స్వస్థానమునకు చేరినదనియు చెప్పెను. సోదరప్రేరితుడై అర్జునుడు గాండీవమును ఇషుధులను జలము లలో నిక్షేపించి ధర్మరాజు ననుసరించి పోయెను.

నకుల సహదేవులు

దుర్వాసుడు కుంతికిచ్చిన మంత్రము నొకసారు ఆమె తన సవతి యగు మాద్రికి ఇచ్చినపుడు ఆమె అశ్వినీదేవతలను ధ్యానించి వారి ప్రసాదమున నకులసహదేవులను కవలలను కనెను. పాండురాజు మరణించినపుడు మాద్రి వానితో సహగమన మొనరించుచు తన బిడ్డల నిద్దరను కుంతికి అప్పజెప్పెను. అత్యంతమగు ప్రేమతో కుంతి నకులసహదేవులను పెంచెను. ద్రౌపదీ స్వయంవరమున ప్రచ్ఛన్న వేషమున ఉన్నను స్ఫురద్రూపులై యున్న ఈ కవలలను కృష్ణుడు గుర్తించి వారిని బలరామునికి చూపి వారు కార్తికేయుల వలె నున్నారని చెప్పెను. తెచ్చిన భిక్షము నందరు పంచుకొనవలెనని కుంతి చెప్పినందున నకులసహదేవులుకూడ ద్రౌపదికి భర్తలైరి.

ఇంద్రప్రస్థమున యుధిష్ఠిరుడు పరిపాలించుచుండగ దేశము సుభిక్షముగ నుండెను. "పరిగ్రహో న్నరేంద్రస్య భీమస్య పరిపాలనాత్ శత్రూణాం క్షపణా చ్చైవ బీభత్సోస్స వ్యసాచినః ధీమత స్సహదేవస్య ధర్మ్మణా మనుశాసనాత్ నైనత్యాత్ సర్వత శ్చైవ నకులస్య స్వభావతః అవిగ్రహో వీతభయాః స్వకర్మ్మనిరతా స్సదా నికామవర్షాః స్ఫీతా శ్చాసన్ జనపదా స్తదా" యుధిష్ఠిర పరిగ్రహము చేతను, భీమపరిపాలనము చేతను, అర్జునకృతశత్రు నిర్మ్మూలనము చేతను, ధీమంతుడగు సహదేవుని ధర్మ్మానుశాసనము చేతను,

నకులుని నీతిచేతను ప్రజలు కలహములు లేకుండ, భయము లేకుండ స్వకర్మనిరతులై యుండిరి. దేశము సుభిక్షముగ నుండెను. ధర్మరాజు రాజసూయమును సంకల్పించినపుడు సహదేవుడు దక్షిణదిశకు పోయి కిష్కింధాధిపతులగు వింద నువిందులను జయించెను. మాహిష్మతీపురమున కేగి నీలు డను రాజుతో పోరాడుచున్నపుడు సహదేవుని సైన్యమంత యు, నీలునకు అగ్నిదత్తమగు వరమున్నందున, అగ్నిచే దహింపబడ జొచ్చెను. అపుడు బుద్ధిమంతుడగు సహదేవుడు అగ్నిని ఉపాసించగ, అగ్నిదేవుని శాసనమున నీలుడు యుద్ధ మును మాని సహదేవునికి కానుక లొసగి పంపెను. తరువాత సహదేవుడు ద్రవిడ ఓఢ్ర కేరళ ఆంధ్రాదులను జయించి, కానుకలను గ్రహించి ఈ రాజుల నందరను రాజసూయము నకు రమ్మని ఆహ్వానించెను.

నకులుడు పడమటిదిశ కేగి దశార్ణశిబ్యార్మకాళవ పంచనదాది దేశములను జయించి మేనమామయగు శల్యుని చే సత్కరింపబడి ద్వారక కేగి అట యాదవులచే పూజితుడై అనేక రత్నాభరణాదులను గొని ఇంద్రప్రస్థమునకు తిరిగి వచ్చెను. రాజసూయయాగ సందర్భమున కృష్ణునకు అర్ఘ్య దానమును చేయవలయునను సంకల్పమున కాక్షేపము వచ్చి నపుడు సహదేవుడు కుపితుడై "కృష్ణుడు పూజింపబడుచుం డగ ఎవరు సహించజాలకుందురో వారి శిరమున నా పాదము నుంచెదను" అని పలికెను. అపుడు సహదేవుని శిరముపై

పుష్పవృష్టి కురిసెను. కృష్ణుని అర్చించనివాడు జీవన్మృతుడనియు, అట్టివానితో భాషించగూడదనియు అశరీరవాణి పలికెను.

ద్యూతమునందు శ్యామవర్ణుడు, లోహితాక్షుడు, సింహస్కంధుడు మహాభుజుడునగు నకులుని పణముగ పెట్టి చున్నానని ధర్మరాజు చెప్పి ముందు వానిని పణముగ పెట్టెను. వాని నోడిపోయిన తరువాత ధర్మానుశాసకుడు, పండితుడునగు సహదేవుని పణముగా పెట్టి ఓడిపోయెను. రెండవమారు యుధిష్ఠిరుడు ద్యూతమునందు పరాజితుడై వనమున కేగుచున్నపుడు శకునిని వధింతునని సహదేవుడు ప్రతినపట్టెను. సభలో రూక్షవాక్యములను పల్కిన ధార్తరాష్ట్రులనందరను తాను వధింతునని నకులుడు ప్రతినపట్టెను. రూపముచే అందరకంటె నకులుడు దర్శనీయతముడు. "కులే నాఽస్తి సమో రూపే యస్యేతి స నకులః స్మృతః" కుల మందు ఇంతటి అందగాడు లేనందున వీనికి నకులుడను నామధేయము కలిగెను. "యస్యోత్తమం రూప మాహుః పృథివ్యామ్" పృథివియందు ఉత్తమరూపసంపద గలిగినవాడని ద్రౌపది వానిని గురించి చెప్పెను. "బుద్ధ్యా సమో యస్య నరో న విద్యతే వక్తా తథా సంసత్సు వినిశ్చయజ్ఞః" సహదేవునితో సమానమగు బుద్ధిసంపదకలవాడును, వక్తయు లేడని ద్రౌపది చెప్పెను. నకులుడు ఖడ్గయుద్ధమునందు నిపుణుడు;

తంత్రీపాలుడను నామముకలవాడనియు, వైశ్యజాతికి చెందినవాడనియు తా నిదివరలో యుధిష్ఠిరుని గోవులను

చూచుచుండెడివాడననియు చెప్పుకొనుచు అజ్ఞాతవాస సమ
యమున విరాటునికొలువులో సహదేవుడు ప్రవేశించెను.వీనికి
గోవుల రక్షణమును, వంధ్యలగు గోవులు ఏ వృషభము
యొక్క మూత్రమునాఘ్రాణించిన ప్రసవించునో ఆ విష
యములును, బాగుగ తెలియును. ఇతడు గోసంఖ్యానమున
కుశలుడు. గ్రంధికుడను నామమున అశ్వశిక్షకుడుగ
నకులుడు విరాటుని కొలువున ప్రవేశించెను.

కౌరవుల దగ్గరకు కృష్ణుడు దూతగా వెడలుచున్న
పుడు వారితో సాంత్వపూర్వకముగను భయోత్తరముగను
పలుకుమని నకులుడు చెప్పెను. పూర్వము తమకు కౌరవుల
వలన జరిగిన అపకారము లన్నిటిని గుర్తుతెచ్చుకొని యుద్ధ
ముజరుగునట్లుగనే దౌత్యమును నిర్వహించుమని సహదేవుడు
కృష్ణునకు చెప్పెను. యుద్ధము జరుగుటకు ముందుదినమున
ఉలూకుడు పరుషమగు కౌరవ సందేశమును పాండవులకు విని
పించినపుడు భీముడు కటకటబడి దుర్యోధనాదులను చంపుదు
నని తా నిదివరలో చేసిన ప్రతిజ్ఞను తప్పక నెరవేర్తునని
చెప్పెను. ఎల్లపుడును భీమునితో నుండు సహదేవుడు కూడ
వానివలెనే మండిపడి జరుగనున్న యుద్ధములో తాను ముందు
ఉలూకుని చంపి తరువాత వానితండ్రియగు శకునిని చంపుదు
నని భీకరముగ పలికెను. అపుడు ఫాల్గుణుడు దూతలతో
పరుషముగ ప్రవర్తించ కూడదని వా రిద్దరను వారించెను.

భారతయుద్ధములో కవలలు పలుమారు భీష్మద్రోణ
కర్ణాదులతో యుద్ధముచేసిరి. కాని వీరు భీమార్జునులు వంటి

పరాక్రమశాలురు కానందున భీమార్జునులకే శక్యము కాని భీష్మాదుల చేతులలో ఓడిపోవుదురు.కర్ణునితో తలపడి నకుల సహదేవులోడిపోయిరి. అర్జునుని తప్ప మరి ఇతరపాండవు లలో నెవ్వరిని వధించనని తాను కుంతికి మాట ఇచ్చియు న్నందున కర్ణుడు వారిని నిందించి విడచిపెట్టెను. దుశ్శా సనుడు తనతో యుద్ధమొనరించినపుడు సహదేవుడు వాని నోడించెను. కర్ణపుత్రుడగు వృషసేనునిచే నకులుడు పరా జితుడయ్యెను. యుద్ధము చివరిఘట్టములో శకునియు వాని కుమారుడగు ఉలూకుడును సహదేవు నెదురొక్కనిరి; సుబల పుత్రుడగు శకుని యొక్క ప్రాసముచే దెబ్బతిని సహదేవుడు మొదట విసంజ్ఞుడయ్యెను.అపుడు భీముడు వానిని కాపాడెను. కొంచెము సేపటిలో సహదేవుడు తెలివొందిశకుని సమీ పమునే ఉలూకుని భల్లముతో సంహరించెను. సౌబలుడగు శకుని క్రోధోద్దీప్తుడై సహదేవునిపై బడగ అతడు భల్ల ముతో శకుని శిరమును ఖండించి తన ప్రతిజ్ఞను నిలుపుకొ నెను. కర్ణపుత్రుడగు సుషేణుని నకులుడు సంహరించెను.

యుద్ధానంతరము ధర్మరాజు వనవాసమునకు పోయెద ననియు, రాజ్య మొల్లననియు చెప్పినపుడు మితభాషియగు నకులుడును, పండితుడగు సహదేవుడును, అన్నగారిని రాజ్య మేలుమని ఎన్నివిధములనో ప్రార్థించిరి. సహదేవునియందు కుంతీదేవికి మక్కువ ఎక్కువ; పాండవులు వనవాసమునకేగు చున్నపుడు సహదేవుని బాగుగ కనిపెట్టియుండవలెనని ఆమె ద్రౌపదితో చెప్పెను. గాంధారీ ధృతరాష్ట్రులతో కుంతి

అరణ్యమున కేగుచున్నపుడు సహాదేవుని ప్రత్యేకముగ కని పెట్టి యుండుమని ఆమె ధర్మరాజుతో చెప్పెను. అరణ్యమం దున్న ధృతరాష్ట్రాదులను చూచుటకై పాండవు లటకేగి తిరిగివచ్చునపుడు సహాదేవుడు కుంతిని విడువలేక పసివాని వలె, ఆమెను పట్టుకొనియుండెను. "సహాదేవః ప్రియ స్తస్యాః పుత్రేభ్యోఽధిక ఏవ చ" కుమారులందరియందుకంటె సహా దేవునియందు కుంతికి అధికమగు ప్రీతికలదు. నకులసహాదే వులు ధర్మరాజు విషయములో అత్యంత గౌరవముతో ప్రవ ర్తించెడివారు. ధర్మరాజుకూడ, భీమార్జునులనువలె, కవలలను ప్రేమించుచుండెడివాడు. నలుగురు సోదరులలో నీ వెవరి ప్రాణ మిమ్మని కోరుకొనెదవని యక్షుడు ధర్మరాజు నడిగిన పుడు మాద్రికొడు కొక్కడైన బ్రతికియుండవలెనని చెప్పి నకులుని ప్రాణమిమ్మని అడిగెను. నకులసహాదేవులు ధర్మ రాజును స్వర్గద్వారమువరకు అనుసరించిరి.

ద్రౌపది

ద్రోణ శిష్యులగు పాండవులు పాంచాల రాజగు ద్రుపదుని బందీగా పట్టుకొనివచ్చినపుడు, తానుగూడ నొక రాజై యున్నతప్ప ద్రుపదునితో తనకు సమానమగు పదవి యుండదని ద్రోణుడు భావించి భాగీరథీనదికి ఉత్తర తీరమున నున్న రాజ్యము తన పరిపాలనములో నుండునని యు, దక్షిణ తీరమున నున్న రాజ్యము ద్రుపదుని పరిపాలనములో నుండు ననియు చెప్పి వానిని విడిచిపెట్టెను. ఇట్టి అవమానము తనకు జరిగినందులకు ద్రుపదుడు చింతాక్రాంతుడై ద్రోణుని సంహరించ గలుగు పుత్రునికొరకు యజ్ఞమాచరించగ యజ్ఞవేది నుండి అనేక శస్త్రాస్త్రాయుధ సంపన్నుడగు ధృష్టద్యుమ్నుడు ద్రుదయించెను. అపుడు 'ఇతడు ద్రోణవధార్థము జనించెన'ని అశరీరవాణి పలెక్కను. వాని తరువాత ఆ యజ్ఞవేదినుండి నీల కుంచిత కేశయు, పద్మపలాశాక్షియు, నీలోత్పలసమగంధయునగు స్త్రీరత్న ముద్భవించెను. ఈమెయే ద్రౌపది. ఈమెకృష్ణవర్ణ ముగ నున్నందున ఈమెకు కృష్ణ అను పేరిడిరి. ఈమె పుట్టిన వెంటనే 'ఈమెను కారణముగ చేసుకొని సర్వక్షత్రియవంశ ములు క్షయ మొందున'ని అశరీరవాణి పలెక్కను.

భీముడు బకాసురుని సంహరించిన తరువాత వ్యాసుడు పాండవులకు దర్శన మిచ్చి ఇట్లు పలెక్కను. 'పూర్వ మొక ఋషికన్య అనురూపుడగు వరుని పొందలేక శంకరుని ప్రార్థించి అతడు ప్రత్యక్షమైనపుడు పతి అని అయిదుసార్లు

పలికి పతికావలెనని వరమడిగెను.నీకు అయిదుగురు పతులుందు రని శంకరుడు చెప్పెను; ఒక్క పతిని ఇవ్వమని ఆమె ప్రార్థించినను అయిదుగురు తప్పదని శంకరు డంతర్ధాతుడయ్యెను. ఈ ఋషికన్యయే ద్రౌపదిగా పుట్టినది. ఇపుడిక్కడనుండి మీరు భార్యార్థము పాంచాలనగరమునకు పోవలయు నని వ్యాసు డాదేశించగ పాండవు లక్కడికి పోయిరి. దారిలో అర్జునుడు అంగారవర్ణుడను గంధర్వుని జయించి వానివలన చాక్షుషీవిద్యను పొందెను. ధౌమ్యుని పురోహితునిగా గ్రహించి ద్రౌపదీస్వయంవర సమాచారమునకు పాండవులు పాంచాల నగరమును చేరి ఒక కుంభకారుని శాలలో బసచేసిరి. లక్ష్యమును భేదించినగాని ద్రౌపది లభ్యముకాదని ద్రుపదు డొక నియమ మొనరించెను. కృతియు లెవ్వరును ధనువును ఎక్కి యంత్రమును భేదింపలేకపోయిరి. శల్య ధనువు నెక్కబోయి క్రిందబడెను. కర్ణుడు వింటిని చేబూని బాణమును సంధించుచుండగ 'నేను సూతుని వరించన'ని ద్రౌపది బిగ్గరగ అరచినంతన కర్ణు డా ధనుస్సును క్రింద పెట్టి మరలిపోయెను. అపు డర్జునుడు ముందుకువచ్చి వింటిని చేబూని లక్ష్యమును భేదించి ద్రౌపదిని భార్యగా పొందుట కర్హుడయ్యెను. పాండవులు ద్రౌపదిని వెంటబెట్టుకుని తల్లికడ కేగి భిక్షను గ్రహించి వచ్చితిమని చెప్పినపుడు ఆమె భిక్షా రూపమెట్టిదో చూడకుండ, అయిదుగురు పంచుకొనవలెనని చెప్పి వెనుకకు తిరిగి చూడగ ద్రౌపది కనుబడెను. అంతట తా నసత్యము పలికినదాన నయ్యెదనని ఆమె భయమొం

దెను. 'నీవు ఆమెను జయించుకొంటివి కావున నీవే ఆమెను వివాహమాడు'మని యుధిష్ఠిరుడు మొదట అర్జునునకు చెప్పెను. కాని 'అన్నదమ్ములలో ఎవరికిని వివాహము కానంతన అందరము కలిసి ఆమెను పరిగ్రహించుద'మని అర్జునుడు చెప్పెను. అపు డందరు ఆమెను సంపేక్షించగ వారందరకు ఆమెయం దనురాగము కలిగెను. పాండవులందరి యొక్క మనోభావమును గ్రహించి, వ్యాసవాక్యములను స్మరించి, పాండవు లందరకు ద్రౌపది భార్యఅగునని యుధిష్ఠిరుడు నిర్ణయించెను.

"శ్రీ రేషా ద్రౌపదీరూపాత్వదర్థే మానుషం గతా" స్వర్గలక్ష్మియే అయోనిజయగు ద్రౌపదిగ మనుష్యరూప మున నీ కొరకు శివునిచే నిర్మించబడినదని ఇంద్రుడు స్వర్గారోహణ సమయమున యుధిష్ఠిరునకు చెప్పెను. కావుననే యుధిష్ఠిరునకు ఈమె అందరి భార్యకావలెనను తలంపు కలిగినది. సోదరుల మధ్య జరుగుచున్న సంభాషణమును వినియు ద్రౌపది తన కైదుగురు భర్తలుండుటేమి యని శంకనొందినట్లు కనుబడదు. బ్రాహ్మణరూపమున నుండి భైక్ష్యవృత్తి నవలంబించియున్న పాండవులతో బాటు ఆ రాత్రి నేలమీద కుశాస్తరణములపై ఆమె పరుండియు దుఃఖమేమియు నొంద లేదు. ఎవరో దారినపోయెడువాడు తన కిమ్మార్తైను పట్టుకొని పోయెనని పాంచాలరాజు మాత్రము దుఃఖించెను. ధృష్టద్యుమ్నుడు పాండవులున్న బసకుపోయి రహస్యముగ వారి సంభాషణలను విని వీరత్యంత శ్రోత్రియులగు పృథా

పుత్రులని గమనించి ఇంటికిపోయి తండ్రికి ధైర్యముచెప్పెను. అంతట ఒక కొలనులో గ్రహించి మరియొక కొలనులో నాట బడిన పద్మినివలె తన కుమార్తె ఉండెనని ద్రుపదుడు సంతోషమొందెను; కాని అయిమగు రామెను వివాహమాడ దలచి రని తెలుసుకొని నపుడు ఇది లోకవిరుద్ధమగు పనియని ద్రుపదు డాక్షేపించెను. వ్యాసమహర్షి అపు డక్కడకు వచ్చి వాని సందేహములను తీర్చి, జటిల అను తాపసి ఏడుగురు భర్తలను కలిగియుండెనని పూర్వవృత్తములను చెప్పి, ద్రౌపదీ రూపమున స్వర్గలక్ష్మియే దేవతాంశ సంభూతులగు పాండవుల కొరకు ఉదయించినదని చెప్పి, ద్రుపదుని ఒప్పించి, పంచపాండవులకు భార్యగా ద్రౌపది నేర్పరిచి వెడలిపోయెను. పురుషులందుండవలసిన లక్షణములు, ధర్మము, బలము, పరాక్రమము, సౌందర్యము, పాండిత్యము క్రమముగ ధర్మరాజ భీమార్జున నకుల సహదేవులలో భగవంతుడు పంచియుండవచ్చును, కాని స్త్రీలలో నుండవలసిన లక్షణములన్నియు ఒక్క ద్రౌపదియందు కల్పించెనా అను భావముతో పాండవు లందరు ద్రౌపదియందు పర్తించుచుండిరి. యుధిష్ఠిరుడు భార్యను బాగుగ సుఖపెట్టునని కుంతీదేవి ద్రౌపదికి చెప్పెను. స్త్రీలు సహజముగ బహుభర్తృత్వము నభిలషింతురనియు, అట్టి బహుభర్తృత్వమును దైవయోగమున పొందిన పాంచాలిని పాండవులనుండి వేరుచేయుటకు శక్యముకాదనియు, దుర్యోధనాదులు భావించి, అట్టి ప్రియ

తన్నము చేయవలెనను సూచనవచ్చినను అందుకై ప్రయత్నించ లేదు.

భార్యతోకూడ పాండవులు హస్తినాపురమునకు తిరిగివచ్చినపుడు ధృతరాష్ట్రుడు కొత్తకోడలికి రత్నాభరణాదుల నిచ్చెను. కొంతకాలము ధృతరాష్ట్రుని ఇంట పాండవులుండిరి. విదుర భీష్మద్రోణాదులు చెప్పినమీదట ధృతరాష్ట్రుడు పాండవులకు సగము రాజ్య మిచ్చి వారు ఖాండవ ప్రస్థమున రాజ్య మేలుచుండవలెనని చెప్పెను. ఇందప్రస్థ నగరమున ధర్మరాజు పరిపాలించుచుండగ నారదు డక్కడకు వచ్చి ద్రౌపదిని చూడగోరెను. ఆమె వచ్చి నమస్కరించగ ఆమె నాశీర్వదించి, ఇక పొమ్మని, పాండవుల నుద్బోధించుచు, ఏకశయ్యాసనములందుండెడి సుందోపసుందులకు స్త్రీ మూలమున వైరము కలిగినదసయు, ఆ విధముగ పాండవులలో సంభవించకుండ కట్టుదిట్టము చేసుకొనవలెనని యు చెప్పెను. అపుడు ద్రౌపదితో ఆసీనుడైన పాండవుని ఇతర సోదరు లెవరైన చూచిన యెడల 12 ఏండ్లు వనవాసమునకు పోవలెనని నారదమహర్షి ఎదుట పాండవు లొక సమయ మొనర్చుకొనిరి.

సమయభంగ మొనర్చిన అర్జునుడు వనవాసమున కేగి ఆ కాలమున సుభద్రను పెండ్లాడి 12 ఏండ్లు అయిన తరువాత ఇందప్రస్థమునకు తిరిగివచ్చి ద్రౌపదిని చూడబోయినపుడు, తాను బహుపతిక యయ్యి అర్జునుని బహుపత్నీకత్వము సహించలేక "పూర్వ సంబంధమెంత సుదృఢమైయున్నను

ఇపు డది విశ్లథమయ్యె”ని ఆమె విలపించి సుభద్ర ఊర్వ
తావునకు వానిని పొమ్మనెను. తీసుకొనిపుమని ఆమె నర్జునుడు
వేడుకొని ఆమె శాంతించిన తరువాత గోపాలికా వేషమున
ఉన్న సుభద్రను ప్రవేశింపజేసెను. ద్రౌపది పాదములకు
సుభద్ర మ్రొక్కినపుడు ‘నీ భర్త సిస్సపత్నుడుగ నుండు
గాక!’ అని ఆమె తన సవతి నాశీర్వదించెను. పర్యాయముగ
ఒక్కొక్క సంవత్సరము ఒక్కొక్క పాండవుని ద్రౌపది
సేవించి ఒక్కొక్కరి వలన ఒక్కొక్క ఉపపాండవుని కనెను.
ఉపపాండవులలో ఒక్కొక్కరికి వయస్సులో ఒక్కొక్క
సంవత్సరము ఎడమున్నది. వీ రందరూ గంధర్వులట. “అభి
మానవతీ నిత్యం విశేషేణ యుధిష్ఠిరే లాలితా సతతం రాజ్ఞా
ధర్మజ్ఞా ధర్మదర్శినీ” ధర్మరాజు ఈమెయందు సగౌరవముగ
ప్రవర్తించెడువాడు. ధర్మదర్శినియగు ఆమె వానియందు
విశేషముగ గౌరవము కలిగియున్నది. (అర్జునునిపై ఆమెకు
విశేషముగ అభిమానము కలదు కావున ఆమె యోగభ్రష్ట
యైనదని స్వర్గారోహణ సమయమున ధర్మరాజు చెప్పెను.)

మాయాద్యూతమునకు ధర్మరాజును ధృతరాష్ట్రు
డాహ్వానించినపుడు షట్పుహిషియగు ద్రౌపదితోను సోదరుల
తోను కలసి హస్తినాపురమునకు ధర్మరాజు పోయెను.
ప్రజ్వలించుచున్నట్లుగ నున్న ద్రౌపది యొక్క సౌభాగ్య
మును, శోభను చూచి ధృతరాష్ట్రుని కోడండ్రు అసూయ
చెందిరి.

జూదములో ద్రౌపదిని ఓడిపోవుట

తఃఖ్ఖ్ల నందగను ఓడిపోయి, తననుగూడ ఓడిపో యిన తరువాత ఇక పందెము వేయుటకు తనదగ్గర ఏమియు లేదని యుధిష్ఠిరుడు చెప్పినపుడు 'ఇంకను ద్రౌపది మిగిలి యున్నది ఆమె నొడ్డుమ'ని శకుని చెప్పిన మీదట ఆమెను పణముగ పెట్టుచు ధర్మరా జిట్లు అపస్తుతముగ ప్రస్తుతిం చెను. "నైవ హ్రస్వా న మహతీ న కృశా న రోహిణీ నీల కుంచితకేశీ చ తయా దీవ్యామ్యహం త్వయా" ఈమె హ్రస్వ కాదు, పొడుగుదికాదు, సన్ననిదికాదు, లావగు నట్టిదికాదు, లక్ష్మీసమానురాలు. ఈమె శరీరము శరత్కాల మందలి ఉత్పలము యొక్క గంధము కలది. రూపమునకు తగిన శీలసంపద కలది. స్త్రీయం దెట్టి శీలసంపద ఉండవలె నని పురుషుడు కోరుకొనునో అట్టి శీలముకలది. సదానుకూల, ప్రియంవద, ఇంటిలో అందరికంటె చివరకు నిద్రనొంది, అందరికంటె ముందు మేల్కొనునట్టిది. అట్టి ధర్మకామార్థ సిద్ధిని కలిగించునట్టి ద్రౌపదిని ఒడ్డుచున్నాను". ఇంతటి ప్రియతమమగు భార్యను ఈత డెంచులకు పందెమునందు పణ ముగ పెట్టెనని నిన్ను బహుశః భార్యకంటె వీనికి ద్యూతము ప్రియతమము కావున ఇట్లాచరించి యుండవచ్చును. ధర్మ జుడు ద్రౌపదిని పందెములో ఓడిపోయిన తరువాత ఆమెను తీసికొనిరమ్మని దుర్యోధనుడు విదురునితో చెప్పెనుకాని విదురు డాపనిమీద వెళ్ళకుండ ధర్మరాజున కామె నొడ్డు

టకు అధికారములేదని, ద్యూతము సర్వవినాశకరమని ఉప
న్యసించెను. అపుడు దుర్యోధనుడు సూతుడగు ప్రాతికామిని
పంపించెను. ద్రౌపది వానివలన ద్యూతసమాచారమును విని
దుఃఖితయై "ధర్మజుడు ముందు తనోన్నడి ననోన్నడైనా ననోన్నడి
తనోన్నడైనా?" తెలుసుకొనిరమ్మని ప్రాతికామితో చెప్పెను.
మందికడ కామె రావలయునని దుర్యోధనుడు చెప్పివానిని
మరల ఆమె దగ్గరకు పొమ్మనెను. దుర్యోధనుని ఇంగిత మెరి
గిన ధర్మరాజు ద్రౌపది స్త్రీధర్మమున ఉన్నప్పటికిని, ఆమె
సభకువచ్చి ధృతరాష్ట్రుని ఎదుట నిలువవలెనని ఆమెకు
సమ్మతుడగు దూతచే వార్త నంపెను.

ద్రౌపదీ కోపమునకు వెరచి ప్రాతికామి భయమొంది
యున్నందున,ఆమెను తీసుకొనిరమ్మని దుర్యోధనుడు దుశ్శా
సనుని పంపెను. రాజసూయయాగమందు మంత్రపూతము
లైన జలములచే నభిషిక్తములైన ఆమె దీర్ఘకేశములను
శాలిశుడగు దుశ్శాసనుడు పట్టుకొని, 'దాసి దాసి' అని
ఆమెను సంబోధించుచు, తాను ఏకవస్త్ర అని ఆమె మొర
పెట్టుచున్నను వినక, ఆమెను సభకీడ్చుకొని వచ్చెను. దాసి
అని ఆమెను సంబోధించినందులకు కర్ణుడు దుశ్శాసనుని అభి
నందించెను. చీర సగము జారిపోయి, జుట్టు చెదరిపోయి సిగ్గు
పడుచు ఆమె సభలో ప్రవేశించి తన్నిట్లు అవమానపరచు
చుండ మూకీభావము వహించిన భీష్మద్రోణవిదురాదులను
నిందించెను. భీష్మ డంతట తా నామె ప్రశ్నకు సమాధా

నము చెప్పలేననియు, తనదిగాని సొమ్మ్ము నెవరును పణముగ నుంచలేరనియు, స్త్రీలు భర్తృవశు లనియు పలెక్కను. భీష్మాదు లెవ్వారును, సూటిగ ఆమె ప్రశ్నమునకు సమాధా నము చెప్పకపుము ధృతరాష్ట్రిపుత్రుడగు • వికర్ణుము లేచి, ద్యూతమును నిందించి, ద్రౌపది ప్రశ్నమునకు ముందు సమాధానము చెప్పవలెనని భీష్మాదులను కోరెను.

కర్ణ డపుడు వికర్ణుడు బాలుడనియు, ధర్మసూక్ష్మము లెరుగనివాడనియు, అనేకులకు భార్య అగుటచే ద్రౌపది బంధకి (సైర్ణి) అనియు, ఆమె ఏకవస్త్రయైయున్నను విగతవస్త్రయై యున్నను ఆమెను ధర్మరాజు జూదములో ఓడిపోయినందున సభలోని కీడ్చుకొని రావచ్చుననియు చెప్పి పాండవుల యొక్కయు ద్రౌపదియొక్కయు రాజోచితవస్త్ర ములను తీసుకొనుమని దుశ్శాసనునికి చెప్పెను. ఈ మాటలు విని పాండవులు తమ ఉత్తరీయములను తామే క్రింద పార వైచిరి.

దుశ్శాసనుడపుడు ద్రౌపది యొక్క వస్త్రమును లాగి వేయుటకు ప్రయత్నించగ ఆమె నిస్సహాయయై, పూర్వము వాయువు వీచినను సహింపని తన పతు లిప్పుడు ధర్మబద్ధులై

• తథాతాన్ దుఃఖితాన్ దృష్ట్వా పాండవాన్ ధృతరాష్ట్రిజః
కృష్ణమాహా.చ పాంచాలీం వికర్ణ ఇదమబ్రవీత్॥
సభా ప 68 అ 11 శ్లో॥.

వికర్ణుని పేరు ధార్తరాష్ట్రిల పేర్లలో ఉన్నది,
ఆది పర్వము 114 ఛ్యాయము 4 శ్లోకం.

చేతకానివారి వలె నుండిరని పల్కుచు, ముఖమును చేతులతో కప్పుకొని ఏడ్చుచు కృష్ణుని స్మరించెను. కృష్ణు డామె పల్కుల నాకర్ణించి విచ్చేసి (అదృశ్యముగ నుండి) ఆమె ననేక వస్త్రములచే కప్పెను. దుశ్శాసను డొక వస్త్రమును లాగివేయగ అట్టి వస్త్రమే మరియొకటి ఆమె వంటిపై కనుబడుచుండెను. లాగిన వస్త్రము లన్నియు నొక రాశిగ పడియుండెను. దుశ్శాసనునకు చేతులు నొప్పులు పెట్టినవి గాని అక్షయ్యముగ వస్త్రములు వచ్చుచుండెను. అపు డాతడు తన ప్రయత్నమును విరమించెను. అంతట దుశ్శాసనుని వధించి వాని రక్తమును త్రాగెదనని భీముడు శపథ మొనరించెను.

పాండవు లాదరిపైనను ధర్మరాజున కధికార మున్న దోలేదో అని భీమార్జునుల నడుగవలయునని దుర్యోధనుడు పలికినపుడు, అంతకుముందు యుధిష్ఠిరుని బాహువులను దహింతునని నిప్పులుగ్రక్కిన వృకోదరుడు తమపై ధర్మరాజునకు ప్రభుత్వము లేదనుమాట తాము సహించమ'ని చెప్పెను. ద్రౌపది ఇపుడు దాసకన్యయనియు, ఆమె పతులందరు పరాజితులైనందున ఆమె నిపు డీశ్వరులు ధార్తరాష్ట్రులే ననియు, ఇకనుండి వారినే ఆమె సేవించవలెననియు కర్ణుడు పలికెను. ఈ మాటలువిని భీముడు డాగ్రహపరవశుడై యుధిష్ఠిరునితో 'సూతపుత్రునియందు నాకు కోపము లేదు. మేము దాసభావము నొందితిమి. నీ విట్లు జూదమాడకుండిన

ఈ శత్రువు లిట్లు పలుక కలిగియుండెడివారా!'అని పలెఁ-ను. అచేతనునివలె మారుపలుకకున్న ధర్మరాజును చూచి దుర్యోధను డిట్లనెను. 'నీ శాసనమందు నీ సోదరులుండిరి. ద్రౌపది జయించబడినట్లుగ నీవు భావింపకుండిన నీ వామెతో ఆ మాట చెప్పుము'ని చెప్పి అతడు తన ఎడమతొడపై నున్న వస్త్రమును తొలగించి ద్రౌపది చూచుచుండగ భీముని తిరస్కరించుచున్నట్లుగ తన తొడను చరచుకొనెను.

"ఆ తొడను నేను నా గదతో విరుగగొట్టకున్న నాకు పితరుల సాలోక్యము లేకుండపోవున"ని భీముడు పలికెను. అపుడు దుర్యోధనునకు విదురుడు హితముల చెప్పచూచెనుగాని అతడు వాటిని పెడచెవినిపెట్టెను. 'ధర్మరాజునకు నీయం దీశ్వరత్వము లేదని భీమాదులు పల్కిన నీకు దాస్యవిముక్తి అగున'ని దుర్యోధనుడు ద్రౌపదికి చెప్పెను. అపు డిర్జునుడు 'ధర్మాత్ముడగు యుధిష్ఠిర మహారాజు పూర్వము మా కందరకు ప్రభువు. ఇపుడు పరాజితుడైన ఇత డెవరిపై ప్రభుత్వము కలిగియుండెనో మీరే తెలుసుకొననలయు'న'ని చెప్పెను. వెంటనే గోమాయుశబ్దములు మొదలగు అనేక దుశ్శకునములు కన్పించెను. ఏదియో ముప్పు వాటిల్లబోవుచున్నదని విదుర గాంధార్యాదులు ధృతరాష్ట్రునికు చెప్పిరి. అంతట ధృతరాష్ట్రుడు స్వహితము నాలోచించి, పుత్రుని దుష్కృత్యమును గర్హించి, పాండవ ధర్మపత్నియని పాంచాలిని సంభావించి ఆమెను వరమును

కోరుకొనమనెను. యుధిష్ఠిరుడును వాని కుమారుడగు ప్రతి
వింధ్యుడును దాసభావము నొందకుండవలెనను వరమును
ఆమె యాచించెను. ఆ వరమిచ్చి మరియొక వరము కోరు
కొనుమని ధృతరాష్ట్రుడు చెప్పగ ధర్మజుని సోదరుల కంద
రకు దాసభావము లేకుండునట్లుగ ఆమె వరమడిగెను. దానిని
గూడ ఇచ్చి మరియొక వరము కోరుకొనమని అతడు చెప్పి
నపుడు రెండు వరములకంటె ఎక్కువగ కోరకూడదనియు,
అంతకుమించి అడిగిన అది లోభమగుననియు లోభము ధర్మ
నాశకరమనియు ఆమె బదులు చెప్పెను.

స్త్రీమూలమున పాండవులు రక్షించబడిరని కర్ణుడు
వారిని నిందించెను. దానితో భీమున కత్యంతమగు రోషము
కలిగెను.వాని నేత్రములనుండియే గాక చెవులనుండి ముక్కుల
నుండి గూడ నిప్పులు వెడలెను. ధర్మరాజు వానిని వారించి
ధృతరాష్ట్రునకు నమస్కరించి వాని ఆశీర్వాదమొంది ఇంద్ర
ప్రస్థమునకు పోయెను. భార్యామూలమున కలిగిన ఈ ఐశ్వ
ర్యము కొలది దినములలోనే నష్టమయ్యెను. ఈర్ష్యాళువగు
దుర్యోధనుడు మరల ధర్మరాజును జూదమునకు పిలచి ఓడిన
వారు వనవాసము చేయవలెనని పందెమువేసి ఓడించెను.
పాండవులు వనవాస యోగ్యమగు దుస్తులను ధరించి ప్రయా
ణమునకు సిద్ధమైరి. అపుడు ధూర్తుడగు దుశ్శాసనుడు ద్రౌప
దినిచూచి 'నీ తండ్రి దుర్యోధనుడు నిన్ను పాండవుల కిచ్చి
వివాహ మొనరించి నీ కొంతటి అన్యాయము మొనరించెను?

పాండవులు అఫలులు, షండతిలలవంటివారు. కాకయువ (ధాన్యము)ల వంటివారు. (ఉపభోగించుట కనర్హులు) వీరితో నీ కేమిపని? కౌరవు నెవరినైనను వరింపుమ'ని పలెక్-ను. గాంధార (శకుని) విద్యచే జయించి బీరములను పలుకుచున్న దుశ్శాసనుని సానుబంధముగ వధింతునని భీము డపుడు పల్కిన బల్కెను.

దుశ్శాసను డంతట సిగ్గువిడచి, భీమునిచుట్టు గంతు లిడుచు తిరిగి ద్రౌపదిని చూచి 'గోవు గోవు' అని పరిహసిం చెను. పాండవులు వనవాసమున కేగుచుండిరను వార్తవిని కుంతి దుఃఖితయై ద్రౌపదితో ఇట్లనెను.'నీవు పరమసాధ్వివి. నీకు చెప్పవలయునదిలేదు. నీవు ఉభయకులములను తరింప జేయునట్టి దానవు. నీకు శుభమగుగాక! వనవాసక్లేశముల నొందకుండ సహదేవుని కనిపెట్టి యుండుము.'

అడవికిపోవుచు క్రుద్ధమగు తన దృష్టిచే జనులనెక్కడ దహింతునో అను భయముచే యుధిష్ఠిరుడు తన ముఖమును వస్త్రముచే కప్పుకొని నడచెను. రొమ్మువిరచుకొని, విశాల ములగు తన బాహువులను ప్రదర్శించుచు, శత్రుభీకరముగ భీముడు నడచెను; తన శరసంపాత మిట్లుండునని శత్రువులకు సూచించుచు దారిలో ఇసుక జల్లుచు అర్జునుడు నడచెను; తన్నెవరును తెలుసుకొనకుండ సహదేవుడు ముఖమున కప లేప మొనర్చుకొని నడచెను; దర్శనీయతముడగు నకులుడు మార్గమున వానిని చూచుచున్న స్త్రీలకు మోహము కలుగ

కుంత పాంసులిప్త సర్వాంగుడై నడచెను; కేశములచే ముఖ
మును కప్పికొని శోకించుచు ద్రౌపది నడచెను; రథస్సులు
మొదలగు దుష్టశక్తుల వలన ఉపద్రవము కలుగకుండ
ధౌమ్యుడు సామగాన మొనరించుచు నడచెను.

అడవియందున్నపుడు ద్రౌపదియు పాండవులును అనేకములగు కష్టములకు గురియగుదురు. పూర్వము మహా రాజై చందనదిగ్ధుడై యుండెడి ధర్మరాజపుడు పంకమలి నుడైయుండుటను, సుఖాస్వాలై యుండి అనేక రాజభోగముల నొందియున్న వాని సోదరులిపుడు కష్టములకు లోనగుటను ద్రౌపదిచూచి ఉద్వేగ మొంది ధర్మజుని నిందించును. ధర్మము ధర్మమని ఒక్కమాటమీాదనే నిలచియుండక ఉత్సాహము నవలంబించి అసదృశశౌర్యోపేతులగు తమ్ముల సాహాయ్యముతో రాజ్యమును మరల సంపాదించుకొను ప్రయత్నమొనరించమని అనేకవిధములుగ ద్రౌపది ధర్మరాజునకు బోధించెను. క్షమాగుణమును ధర్మజుడు ప్రశంసించినపుడు, లోకమునం దెవ్వరును ఆర్జవము క్షాంతి మొదలగు గుణములచే సంపదలనొందియుండ లేదనియు, క్షత్రిధర్మము నవలంబించవలెననియు పదేపదే ఆమె వానికి బోధించెను. ధర్మమంచే ఏకదీక్షగనున్న ధర్మరాజునుచూచి 'క్షత్రియు జన్మము మనకిక కలుగకుండుగాక, వైశ్యు మొనరించు బ్రాహ్మణ జన్మమే కలుగుగాక' అని ఆమె ఆక్షేపించెను. తా నిదివరకు పడియున్న కష్టములను, ఇపుడు పడుచున్న కష్టములను ఆమె

భీమాదులకు వర్ణించి వారి శౌర్యము నుద్దీపింపచేసెను. భార్య పలుమార్లు చెప్పుచుండగ ధర్మరాజుకూడ కొంతకాలమైన తరువాత ఆమెమాటను వినవలసివచ్చెను.

ద్రౌపదియొక్క పాతివ్రత్యము

వనవాస మొనరించుచున్న పాండవులను కృష్ణుడు సత్యభామతో చూడవచ్చినప్పుడుతనకు కలిగిన కష్టములను కృష్ణునితో చెప్పుకొనిద్రౌపది విలపించగ కృష్ణుడామెనోదార్చిత్వరలోనే పాండవులకు సుఖములు కలుగునని చెప్పెను. ద్రౌపది ఒంటరిగనున్న సమయముచూచి సత్యభామ ఆమెను సమీపించి ఇట్లనెను. "లోకపాలసములగు నీ భర్తల నెట్లు నీవు నీ వశము నొందించుకొని యుంటివి? వారెల్లపుడు అన్యోన్య స్పర్ధ లేకుండ నీ ముఖదర్శనమునకై నిరీక్షించుచుందురు. నీవేమైన తపహోమాదుల నాచరించి ఇట్లొనరించితివా? లేక మంత్రౌషధములను ప్రయోగించి వారిని వశమొందించుకొనియుంటివా? నీవు నాకు ఆ యుపాయములను చెప్పిన యెడల నేనుగూడ అవలంబించి కృష్ణుని నా వశ మొనరించుకొనెదను" ఈ వాక్యమును విని ద్రౌపది ఇట్లనెను. "దుష్టులగు స్త్రీలయొక్క సమాచారమును నీవు ననుడుగుచుంటివి. ఈ భావములు నీకుండదగినవికావు. భర్తను వశమొనరించుకొనుటకు భార్య మంత్ర తంత్రాదులను ప్రయోగించిన భర్త ఉద్విగ్నుడై సుఖమొందకుండునేగాని భార్యకు స్వాధీనముకాడు. భార్య భర్తకు మంచుపెట్టిన దానివలన వానికి

జాడ్యములు కలుగును. అహంకారాదులను విడచి, పతుల మనస్సు నెరిగి నేను వారికి ఉపచారము లొనరింతును. నా భర్తలకంటె అన్యుని, అతడెంతటి వాడైనగాని, నే నెక్కువ వాడని భావించను. నా పతులు భుజించుటకుముందు నేను భుజించను. దుష్ట స్త్రీలతో సాంగత్యము చేయకుండనుండి, పతులకు అనుకూలముగ ప్రవర్తించుచు, వారికిష్టమైన దాని యందే నేనుకూడ ఇష్టము కలిగియుండి, పరంపరాగతమైన బలిశాద్ధ స్థాలీపాకాదులను నా అత్తగారు చెప్పినట్లు చేయించుచుండును. వాకిలి గుమ్మములో నేను తరచుగ నిలచియుండను. ధర్మరాజు నిత్యము 18 వేల బ్రాహ్మణులకు భోజన మొసగెడినాడు. నేను వారినందరను యథార్హముగ పూజించుచుండెడి దానను. గృహమందున్న పరిచారకుల పేర్లను, వారు చేయవలయు పనులను నేనెరుంగుదును. రాజు యొక్క సముదయమును, ఆయవ్యయములను నేనెరుగుదును. నే నెరిగియున్న మందులు మాకులు ఇవియే, నీవుకూడ నీ భర్తకు అనుకూలముగనుండి వాని ప్రేమకు పాత్రమురాలవు" ఈ ఉపదేశమును సత్యభామ విని లజ్జనొంది క్షమింపుమని ద్రౌపదిని వేడుకొనెను.

దుర్వాసునకు ఆతిథ్యము

శిష్యసహితుడై దుర్వాసుడు దుర్యోధనునికడ కేగెను. అతికోపనుడగు ఆ మునికేమి కోపము కలుగునో, ఏమి శాపమిచ్చునో అను భయముచే అత డతి జాగరూకతతో మెల

గెను. వంట చేయించమని చెప్పి స్నానమాడి వత్తునని వెడలి
ముని తిరిగిరాడు; నిశీథమున లేచి నా కిపుడు భోజనము కావల
యునని ఒకొక్కపుడు చెప్పెను; అన్నము లేనపుడు పెట్ట
మనును; ఉన్నపుడు వలదనును; దుర్వాసుడు పెట్టిన పాట్లు వర్ణిం
టిని, దుర్యోధను డొక దుర్విచారము కలిగి, పడి, వానికి
సంతోషము కలిగించగ అత 'డొక వరమును కోరుకొనుమ'ని
చెప్పెను. "నా అన్న యుధిష్ఠిరుడు, వరమందున్నాడు. వాని
భార్య భోజనమైన పిమ్మట నీవు వానిని సమీపించి భిక్ష
చేయుమని అడుగుము ఇదియే నేను కోరెడి వరము."

దుర్వాసుడీ ప్రార్థన అంగీకరించి శిష్యసహితుడై
పాండవులున్న వనమునకు పోయెను. దుర్వాసుని కోపా
గ్నిలోపడి ఇక పాండవులు, శలభములవలె, భస్మీభూతులగుద
రని కర్ణ దుర్యోధనులు సంతసించిరి. ద్రౌపది భోజనమైన
పిమ్మట శిష్యులతోకూడి దుర్వాసుడు పాండవులున్నచోటుకు
పోయినపుడు సహోదరులతోకూడి యుధిష్ఠిరుడు వాని నాహ్వా
నించి ఆతిథ్యము గొనుమని వేడుకొనెను. ద్రౌపది భుజించిన
పిమ్మట సూర్యదత్తమగు అక్షయ్యమైన పిఠరమందు భోజన
పదార్థములు లభించవు. అందుచే ఆమె భీతిల్లి యుండెను.
ఇంక చేయునదేమియులేక, పూర్వము వస్త్రాపహరణసమ
యమునందు రక్షించినట్లుగ ఇపుడుగూడ రక్షించవలయునని
ఆమె శ్రీకృష్ణుని ప్రార్థించెను. ఆతడు వెంటనే ప్రత్యక్షమై
తనకు ముందు భోజనము పెట్టవలయుననియు, అట్లొనరించిన
తరువాత కార్యమంతయు చక్కబడుననియు చెప్పెను, కాని

తాను భుజించిన పిమ్మట పితరమునం దేమియు నుండదని, లజ్జతో, ద్రౌపది సమాధానము చెప్పెను. 'కాను, పితరమును తీసికొని రమ్మ'ని కృష్ణుడు నిర్బంధముచేయగ ఆమె దానిని తీసికొని వచ్చెను. దానియందు శాకాన్నము (కూరముక్క) ఒకటి అంటుకొని యుండెను. దానిని కృష్ణుడు భుజించి 'దీనితో విశ్వాత్మడగు దేవుడు తుష్టినొందుగాక' అని పలికి వెంటనేపోయి దుర్వాసుని భోజనమునకై పిలచుకొనిరమ్మని భీముని పంపెను. నదిలో స్నానార్థము దిగి మునిగి తేలుచున్న మునులకు భోజనతృప్తి కలిగి తేర్పులు వచ్చుచుండెను. ''వంట లన్నియు చేయించి మన కాకలి కానందున వాటిని వృథాచేసిన మహాత్ములును కృష్ణభక్తులునగు పాండవులకు కోపము వచ్చుట. నేనిదివఱలో అంబరీషునివలన బాధచెంది యుంటిని. కావున మనమీ దారినబడి పోవ్రదము'' అని దుర్వాసుడు మునులకు జెప్పి వెడలిపోవుచుండెను. భీముడు వారి నాహ్వానించుచు కేకలు పెట్టెను. అపుడు మరింత తొందరగ వారా ప్రదేశమును విడచివెళ్ళిరి.

ద్రౌపదిని అపహరించుట

సింధురాజగు జయద్రథుడొక్కడుకో పోవుచు కామ్యక వనమును ప్రవేశించి అక్కడ ఆశ్రమమున ఒంటరిగానున్న ద్రౌపదిని చూచి, మోహించి, ఆమె ఎవ్వరో, వివాహిత అగునో కాదో కనుగొని రమ్మని తనతో బాటు ప్రయాణము చేయుచున్న కోటికాస్యుడను రాజు నామె కడకు పంపించెను.

జంబుకము వ్యాఘ్రిని సమీపించునట్లు అత డామెను సమీపించి అప్రస్తుతమగు ప్రశ్నల ననేకముల నడిగెను. తనవంటి స్త్రీ వానితో మాటలాడకూడదు కాని, ఎవరును లేనందున తాను వానికి ప్రత్యుత్తర మిచ్చుచున్నానని చెప్పి వాని ప్రశ్నములకు సమాధానముచెప్పి తన విషయము తనభర్తల విషయము వానికిచెప్పి తాను జయద్రథుని గురించి కోటి కాస్సునిగురించి వినియుంటి ననియు, త్వరలోనే తన భర్త లక్కడకు రాగలరనియు, ఈదినము నతడు ఆతిథ్యమును గ్రహించి మరునాడు వెడల వచ్చుననియు ఆమె వారి నాహ్వానించెను. కాని ధృతరాష్ట్రుని కూతురైన దుశ్శలయొక్క భర్తయగు జయద్రథుడు దుర్మార్గమునకు దిగి ఆమె దగ్గరకు వచ్చి, ఆమె ఎంత వారించుచున్నను వినక ఆమెను పట్టుకొనెను. ఆమె ఒక్క తోపుతోపుగ క్రిందపడెను. కాని బలశాలియగు నాతడు వెంటనే లేచి ఆమెను గట్టిగ పట్టుకొని తన రథముపై ఎక్కించెను. ద్రౌపది ధౌమ్యునికొరకు కేకలు పెట్టగ అతడువచ్చి సైంధవుని రథమును వెంబడించి పోవు చుండెను. మాంసార్థియై వనమందు వేటాడుచున్న యుధిష్ఠిరునకు దుర్నిమిత్తములు కనుబడుటచే అతడు సోదరసహితుడై ఆశ్రమమునకు తిరిగివచ్చి పరిచారికవలన విషయమును తెలుసుకొనెను. అంతట పంచపాండవులు రథధ్వజి ననుసరించి పోయి సింధు సౌవీర సైన్యమును నాశనముచేసి జయద్రథుని పట్టుకొనిరి. భీముడు వానిని బాగుగ హింసించి తనకత్తితో వాని తలపైన పంచశిఖ లొనర్చి ప్రాణములను హరించ దల

చినప్రుడు దుశ్శలకొరకు వానిని విడిచి పెట్టవలయునని ధర్మ రాజు ద్రౌపదియు చెప్పినంమున భీముడు వానిని ప్రాణముతో విడిచి పెట్టెను.

విరాటుని కొలువున సైరంధ్రి

అజ్ఞాతవాత సమయమున ఎవరెన్ని కాలుఁలు గడుపవల యునని ప్రశ్న వచ్చినపుడు తాను యుధిష్ఠిరుని గృహమున ద్రౌపదికి పరిచారికగా నుంటినని చెప్పుకొనుచు, విరాటుని అంతఃపురములో పరిచారికగా నుండెద ననియు, తాను కేశకర్మ మునందు కుశల కావున సైరంధ్రినని చెప్పుకొనుచు విరాటుని పట్టమహిషియగు సుధేష్ణ దగ్గరకు పోయెద ననియు ద్రౌపది చెప్పెను. జడవిప్పుకొని జుట్టు ముడివిచుకొని సైరంధ్రి వేష మును ధరించి ఆమె విరాటనగరమునకు పోయెను. తాను సైరంధ్రి ననియు, ఎవరైన ఆ ఉద్యోగమిచ్చిన చేతుననియు ఆమె చెప్పినపుడు అన్నము కొరకు ఆమె ఊపరి చేయుచున్న దని విన్నవారు నమ్మలేదు. కాశ్మీర తురంగమువలె నడుచు చున్న ఆమెను సుధేష్ణ మేడపైనుంచి చూచి కిందకు దిగి వచ్చి, సంహతోరువై, షడున్నతయై, పంచరక్తయై, త్రిగం భీరయై, బింబోష్ఠియై, శారదోత్పలగంధయై, పూర్ణచంద్ర నిభాననయై, హంసగద్గద భాషిణియై, తనుమధ్యయై, శార దోత్పలపత్రాక్షియై, రూపిణియగు లక్ష్మీదేవివలె నున్న ఈమె సైరంధ్రి కాదనియు, ఏ దేవకన్యయో గంధర్వ కన్యయో ననియు పలికి తానెవరైనది నిక్కముగ తెలుప

వలెనని ద్రౌపది నడిగెను. తాను దివ్యస్త్రీని కాననియు, తాను నిక్కముగ సైరంధ్రి ననియు, జడలు వేయుట, మాల లల్లుట, గంధము తీయుట మొదలైన పనులను తాను కడు నేర్పుగ చేయగలననియు, తానిదివరకు సత్యభామా ద్రౌపదుల దగ్గర పనిచేసి వారిమెప్పు పొందితిననియు, తనపేరు మాలిని అనియు ద్రౌపది చెప్పెను. ఈమెకు తన కొలువున ఉద్యోగమిచ్చుటకు సుధేష్ణ సమ్మతించెనుగాని అంతఃపుర స్త్రీలనే సమ్మోహింప చేయుచున్న ఆమె సౌందర్యమును రాజొకమారు చూచినయెడల తన కాపురమే కడగండ్ల పాలగునని భయమొందెను. అపుడట్టి భయమునకు తావులేదనియు, తనకు గంధర్వ పతులున్నారనియు, వారామెను నిత్యము సంరక్షించు చుందురనియు, ఏ నరుడైనను కామించి ఆమె దగ్గరకు చేరిన వానిని వెంటనే తనభర్తలు యముని సన్నిధికి పంపుదురనియు ద్రౌపదిచెప్పి సుధేష్ణ భయమును తొలగించెను. తాను ఉచ్ఛిష్టమును భుజించుననియు, పరుల పాదములను కడుగుననియు ద్రౌపది చెప్పగ అట్లే నీవుండ వచ్చునని సుధేష్ణచెప్పి ఉద్యోగమిచ్చెను.

యుధిష్ఠిరుడు ద్యూతములో నెల్లపుడును విరాటామలను జయించి ధనము నార్జించి రహస్యముగ తమ్ములకిచ్చు చుండెడివాడు.భీముడు తాను వండిన భక్ష్య మాంసాములను, అర్జునుడు తాను అంతఃపురములో ఆర్జించిన జీర్ణ వస్త్రాదులను, సహదేవుడు తాను సంపాదించిన ఘృత క్షీరాదులను, నకులుడు తాను గుర్రముల శిక్షణలో నేర్పరితనమును చూపించి

సంపాదించిన ద్రవ్యమును ఇతర సోదరుల కిచ్చి చుండెడి వారు. విరాటుని సంతోషము కొరకై జూదమాడెను ధర్మజుని, సింహ వ్యాఘ్రాదులతో పోరాడుచున్న భీమును, గీత నృత్యముల చేయుచున్న అర్జునుని, గుర్రములను ఎడ్లను ఆడించుచున్న నకుల సహదేవులను ఆమె చూచి అంతటి గొప్పవారిట్టి పనులు చేయవలసి వచ్చినదికదా అని దుఃఖించుచుండెడిది. ఆమె సుధేష్ణకు శౌచదాసియై ఆమెకు సంతోషమును కలుగ జేయుచుండెను. ఇట్లు పదినెలలు గడచినవి. ఇంతలో ఒక దినమున సేనాధిపతియగు కీచకుడు ద్రౌపదిని జూచుట తటస్థించెను.

ఆమెను చూచిన తోడనే వానికి కామోద్రేకము కలిగి తన కిదివరకున్న భార్య లందరను పరిత్యజించి ఆమెను పరిగ్రహింతునని అతడామె వెంటపడెను. తన గంధర్వపతులు దుర్వినీతులను వధింతురని ఆమె బెదరించినను అతడు మన్నును తిప్పుకొనలేక, సుధేష్ణ తనకు సాహాయ్య మొనరించకున్న తాను ప్రాణములను త్యజింతునని చెప్పి ఆమెను ఒప్పించి, ఒక పర్వదినమున సురాపాత్రనిచ్చి తన ఇంటినుండి సురను గైకొని రమ్మని సైరంధ్రిని పంపవలెనని వేడుకొనగ సుధేష్ణ అంగీకరించెను. వాని ఇంటికి వెళ్ళిన తనకు పరాభవము జరుగునని సైరంధ్రి చెప్పినపుడు సుధేష్ణ తాను పంపినపుడతడు అసభ్యముగ ప్రవర్తించడని ధైర్యముచెప్పి సురాపాత్ర నిచ్చి ఆమెను వానియింటికి పంపెను. వచ్చిన దాని చేతిని కీచకుడు పట్టుకొనెను. అపుడామె తనబలము కొలది

వానిని త్రోసివేసి, అతను క్రిందబడగ, త్వరితముగ విరాటుకు కొలువు తీరియున్న సభకు పరుగిడుచుండగ కీచకు డామెను వెంబడించి జుట్టు పట్టుకొని కాలితో తన్నెను. అపుడు సూర్య ప్రేరితుడైన రాక్షసుడొకడు అదృశ్యముగ నుండి కీచకుని హింసింపగ అతడు ఘూర్ణిల్లుచు నిశ్చేష్టుడై మొదలు విరిగిన చెట్టుపడినట్లు, నేలకూలెను.

ఈ సంఘటనమును యుధిష్ఠిరుడును, భీముడును చూచిరి. కోపము నాపుకొనలేక భీముడు కీచకుని అక్కడే సంహరించదలచెను. వాని భావమును గ్రహించిన ధర్మరాజు భీము డక్కడ తనను ప్రకటించుకొని సమయభంగ మొనర్చునో అను భయముచే, తొందరపడవలదని, వానికి సంజ్ఞ చేసెను. ఎదుటనున్న వృక్షమువైపు భీముడు చూచుచుండగ (ఆ వృక్షము నున్మూలించి భీము డక్కడ కీచకుని సంహరించునో అని భయముచే గాబోలు) 'నీకు కట్టెలు కావలయునన్న బయటనున్న చెట్లను గ్రహించుము'ని ధర్మజుడు వంటవానికి చెప్పెను. రాజసభలో నున్న సభ్యులు కీచకుని గర్హించి, ఇట్టి స్త్రీరత్న మలభ్య మనియు, ఇట్టిదానిని భార్యగా పొందిన వారిదే భాగ్యమనియు ఆమెను ప్రశంసించగ ధర్మరాజునకు కోపమువచ్చెను. వాని లలాటమందు స్వేద ముద్భవించెను. అప్పుడు [illegible] రాజునకు ద్యూతసమయమున ఆమె విఘ్న వెం[illegible]దనియు, ఇది కోపించుసమయము కాదని ఆమె గంధర్వ[illegible] లూరకుండి యుండవచ్చుననియు, సమయము [illegible] వారు తప్పక ఆమెకు హిత మొనరింతు

రనియు ధర్మరాజు చెప్పెను. అంతట ఆమె, తన పతులందరు కరుణాంతరంగులనియు వారిలో జ్యేష్ఠుడు ధ్యాతప్రియుడనియు, వా రందరకు కీచకుడు వధ్యుడనియు తాను వారి కొరకై ధర్మచారిణిగ నుంటిననియు కోపముతో చెప్పి త్వరితముగ రాజసభనుండి వెడలిపోయి సుధేష్ణతో మొరపెట్టుకొనెను.

ఆ రాత్రి ద్రౌపది తనకు రక్షకు డిపుడు భీముడేనని తలచి వంటయింటిలో నిదురించుచున్న భీమునియొద్దకుపోయి వానిని కౌగలించుకొనగ అతడు మేల్కొనెను. 'ఈవేళ నెందులకు వచ్చితివ'ని భీము డడుగగ - 'యుధిష్ఠిరుని భర్తగా నొందియున్న నాకు సుఖ మెక్కడిది! పూర్వము దుర్యోధనుని సభలో నన్ను దాసినని పలికి అవమానించిరి. సైంధవుడు నన్నపహరింప ప్రయత్నించెను, ఇప్పుడు వీడు నన్నందరు చూచుచుండగ కాలితో తన్నెను. ముందువెను కల దాసీ సహస్రము నడుచుచుండగ నడచుచుండెడి నేను ఈ జూదరి మూలమున, సుధేష్ణ వెనుక భయముతో నడువ వలసివచ్చినది. కుంతికి తప్ప మరి ఎవ్వరికిని గాతోద్వ్యర్థము చేయనట్టి నేను సుధేష్ణకై గంధమును తీయవలసివచ్చుచున్నది. గంధము తీసితీసి నాచేతికి కాయలు కాచినవి. సుకుమారుడును ధార్మికుడునగు సహదేవుని అరణ్యమందున్నపుడు జాగరూకతతో చూడవలెననియు, నేను స్వయముగ వానికి భోజనము పెట్టవలెననియు కుంతి నన్నాదేశించినది. అట్టివా డిపుడు గోపాలుని వేషమును ధరించి విరాటుని

కొలుచుచున్నాడు. గుర్రములను త్వరగ పరుగెత్తించి నకు లుడు బ్రీతుకుచున్నాడు. పృథివియందు తనతో సమానమగు ధనుర్ధరులు లేనట్టి అర్జునుడు జడలువై చుకొని దుద్దులను పెట్టు కొని కన్యావృతుడై ఆడుచుపాడుచు నుండెను. మహాబల శాలివగు నీవు సూపకారుడవై వంటయింటి నాశ్రయించితివి. దీనికంతయు కారణము అతిభూర్తుడగు యుధిష్ఠిరుడే కదా! వేనకువేలు ఏనుగులు, గుర్రములు రాజులు ముందు నడచు చుండగ పర్యూణ మొనర్చెడి యుధిష్ఠిరుడు విరాటరాజు వినోదమునకై పాచికలాడుచుండెను.' అని చెప్పి ద్రౌపది ఏడ్వసాగెను. కిణాంకితములైన ఆమె కరములను భీముడు గ్రహించి తానుకూడ కన్నీరు కార్చి ఇట్లనెను.

"నేను కీచకుని సభయందే సంహరించియుండెనీవాడను కాని, నన్ను యుధిష్ఠిరుడు తన దృష్టిసంజ్ఞచే నివారించెను. నీవు ధర్మమును విడువక ప్రవర్తించవలెను. నీ విట్లు యుధిష్ఠిరుని నిందించితివను విషయము వానికి తెలిసిన అతడు తన జీవితమునే విసర్జించును. అతడు మరణించిన మేము బ్రతికి యుండము. పూర్వకాలమున సీత, సావిత్రి, లోపాముద్ర మొదలైనవారు తమ భర్తల ననుసరించి పరమపతివ్రతలని ప్రసిద్ధి నొందిరి. నీవు వారిమార్గ మవలంబించుము. ఇంక కొలది దినములు ఓపికపట్టిన నీవు రాజాధిరాజుల యొక్క రాణివగుదువు."భీముని ఉపదేశమును ద్రౌపది వినక నిత్యము తనను పీడించుచున్న కీచకుని భీముడు వధించవలెనని పట్టు బట్టెను. చివరకు భీము డందుల కంగీకరించి మరునాటి రాత్రి

కీచకుని నర్తనాగారమునకు రప్పించుమని ఉపాయమును చెప్పెను.

మరునాడు ఉదయమున కీచకుడు తాను రాజ సముఖముననే ఆమెను తన్నినను ఎవ్వరు నిందించలేదనియు, పేరుకు విరాటుడు రాజుగాని తానే నిక్కముగ రాజనియు చెప్పి తనను వరించిన సకలసౌఖ్యము లామెకు కలుగునని సైరంధ్రికి చెప్పెను. తన గంధర్వపతులను చూచి భయమొందుచుంటిననియు, తాను కీచకునితో సంగతమైనట్లు ఎవ్వరికిని తెలియకూడదనియు, రాత్రిసమయమున కీచకుడు ఒంటరిగా నర్తనాగారమునకు రావలెననియు ఆమె చెప్పి వానికి ప్రలోభము కలుగజేసెను.

రాత్రి సమయమున వారిద్దరికంటె ముందు భీముడు నర్తనాగారమును ప్రవేశించి మంచముపై పరుండెను. తరువాత సముచితముగ అలంకరించుకొని కీచకుడు ప్రవేశించి చీకటిలో తడుముకొనుచు మంచము దరిజేరి సైరంధ్రి యొక్క ఔదార్యమును ప్రశంసించుచు, ఆమె కది ఇత్తును ఇది ఇత్తును అని తన భాగ్యమును వెల్లడించుచు పరుండిన వానిని స్పృశించెను. ఇట్టిస్పర్శను నీ విదివరకు అనుభవించి యుండవని పలుకుచు భీముడు వానిపై లంఘించెను. సింహబలుడగు కీచకునికి భీమబలుడగు భీమునికి యుద్ధము జరిగినపుడు కీచకు డొకసారి భీముని క్రిందపడద్రోసెను. కాని వెంటనే భీముడు లేచి కీచకుని క్రిందు చేసి, పశువును పట్టినట్లు పట్టి కంఠమును నిస్సిక్కి చంపి వాని శిరోహస్తపాదములను వాని శరీరమున ప్రవే

శింపజేసి, వాని నొక మాంసపుముద్దగాజేసి ద్రౌపదికి చూపెను. అపు డామె మనశ్శాంతి నొంది, తన గంధర్వ పతులు కీచకుని సంహరించిరి కావున వచ్చిచూడవలెనని సభా పాలకులకు చెప్పెను. వారు వచ్చి కీచకుని తల, కాలు, చేతులు ఎక్కడ ఉండెనా అని పరీక్షించిరి.

కీచకుడు వధింపబడినపుడు ఉపకీచకులు దుఃఖితులై మృతునకు ప్రియమగున ట్లాచరింపవలెననియు, సైరంధ్రిని కూడ శవముతో బాటు దహింతుమనియు రాజునకు చెప్పిరి. బలవంతులగు ఉపకీచకులనిన రాజునకు భయము కావున అత డందుల కంగీకరించెను. అపుడు వారందరు సైరంధ్రిని కీచకుని శవమునకు కట్టి శ్మశానమునకు గొనిపోవుచుండగ "జయ జయంత విజయ జయ త్సేన జయదబ్బలులారా! వన్ను దహిం తుమని చెప్పుచు సూతపుత్రులు శ్మశానమునకు తీసికొనిపోవు చున్నారు" అని ఆమె బిగ్గరగ మొరబెట్టుకొనెను. శయన మందున్న భీము డీ ఆర్తనాదమును విని 'నేను వచ్చుచు న్నాను. భయమొంద వలదు' అని అరచి గోడలు దూకి ప్రాకారమును దాటి శ్మశానమునకు పోయి అక్కడ నొక మహావృక్షమును పెల్లగించి ఉపకీచకుల మీదకు పోయెను. భీమాకారుడగు భీమునిచూచి భయభ్రాంతులై ఉపకీచకులు సైరంధ్రిని విడిచిపెట్టిరి. కాని భీముడు వారినెబడి నూట అయిదుగురను చంపి ద్రౌపది నోదార్చెను. తరువాత వారి ద్దరు చెరియొక దారిన నగరములోనికి పోయిరి. ద్రౌపది తిరిగి వచ్చినపుడు ఆమె తిరిగి రాగలిగినందులకు బృహన్నల చుట్టూ

శేరియున్న కన్యలు సంతోషమొందిరి. 'నీవెట్లు తప్పించుకొని రాగలిగితివి' అని బృహన్నల ఆమె నడిగినపుడు 'కల్యాణీ ! బృహన్నల ! నీకు సైరంధ్రితో పనిఏమి ? కన్యాపురమున సుఖముగ నుండుము. నేను దుఃఖ మొందుట నీకు పరిహాస ముగ నున్నది' అని ఆమె పలెక్కను. అంతట తా మిరువురు పూర్వము ధర్మరాజు కొలువున పనిచేసి యుంటిమనియు, అందుచే తాను సైరంధ్రి నెరుగుదుననియు, కావున ఆమెకు దుఃఖము కలిగినపుడు తనకు కూడ దుఃఖము కలుగునని యు, తన హృదయమును సైరంధ్రి తెలుసుకొనలేకుండె ననియు బృహన్నల వారికి చెప్పెను. మహాబలులగు ఉపకీచకులనుండి తప్పించుకొని సైరంధ్రి సురక్షితముగ నగరమును ప్రవేశించి నందున అందరును ఆమెను చూచి భయమొందుదురు. ఈమె రూపలావణ్యాదులను చూచిన వారు ఈమె నభిలషించకుండ ఉండలేరనియు, ఈమె యొక్క గంధర్వపతులబలన అందరకు భయము కలుగుచున్నదనియు రాజసభలోని సభ్యులు చెప్పిన మీదట రాజాదేశమున ఆ దేశమునుండి పొమ్మని సుధేష్ణ ఆమెకు చెప్పెను తనకు 13 దినములు మాత్రమె గడువివ్వ వలెననియు, ఆ తరువాత తన పతులతోకూడ తాను వెళ్ళెద ననియు కీచకులనడంచిన మత్స్యరాజునకు మేలగునని యు సైరంధ్రి చెప్పగ సుధేష్ణ అంగీకరించెను ఈ గడువుదాటిన తరువాత ఈమె ద్రౌపది యని సుధేష్ణ తెలుసుకొని తన పరి చారికగా ఆమెను నియమించినందులకు క్షమించుమని వేడు కొనెను.

యుద్ధమైన తరువాత మహారథులగు ఉపపాండవులను అశ్వత్థామ వధించినపుడు వానిని వధించువరకు తాను ప్రాయోపవేశము చేతునని ఆమె పట్టుపట్టెను కాని, గురు పుత్రుని సంహరింపకుండ వాని శిరోరత్నమును భీమాదులు తెచ్చినపు డామె గురుపుత్రుడు తనకు కూడ గురువనియు, ఈ చర్యచే తన కోపము తీరినదనియు చెప్పి, ప్రాయోపవేశము మానివైచి, ఆమణిని ధర్మరాజునకిచ్చి వానిని ధరింపుమనెను. సర్వరోగహరమైనట్టి ఆమణిని ధర్మరాజు ధరించగ, పర్వతము పై నుదయించిన చందమునివలె, అది వాని శిరమున విరాజిల్లెను.

మహాభారతయుద్ధమందు కౌరవులందరు హతులైన తరువాత ధర్మరాజు శోకసంతప్తుడై తనకు రాజ్యమక్కరలేదనియు తాను వనవాసమొనరింతుననియు చెప్పినపుడు వానియందధిక మగుఅభిమానము కలిగి వానిచే నిత్యము లాలితయగు ద్రౌపది వానికిట్లు బోధించెను. "నీవాక్యములచే నీ సోదరులత్యంతము దుఃఖమొందుచున్నారు. తిరిగియుధర్మ మనుసరించి రాజ్య పాలన మొనరించుము. అనేక రాజసహస్రములను జయించి యుధిష్ఠిరుడు నిన్ను అత్యుత్తమములగు సుఖముల ననుభవింప చేయునని కుంతీదేవి నా కెన్నడో చెప్పినది. ఆమాట అస త్యము కాజాలదు. నా కుమారులందరు మరణించుటచే స్త్రీ లందరిలో అధమస్థితిలో నున్న నేను గూడ జీవించవలెనని భావించుచుంటిని. నీవు పట్టాభిషిక్తుడవై నీసోదరులకును నాకును ఆనందమును కూర్చుము." అందరు ప్రబోధించగ చివ

రకు యుధిష్ఠిరుడుపట్టాభిషిక్తు డగుటకు అనుమతించెను. శ్వేతవర్ణ ములగు 16 ఎడ్లను కట్టిన నూత్నరథముపై యుధిష్ఠిరుడు డధి ష్ఠించెను. భీముడు పగ్గములను పట్టెను. పాండురమగు ఛత్ర మును అర్జునుడు పట్టుకొనెను. చామరవ్యజనములను మాద్రీ పుత్రులు గ్రహించిరి. వీరికంటె ముందు నరవాహనులై గాంధారీ ధృతరాష్ట్రులు నగరమును ప్రవేశించిరి.కృష్ణాదులు ధర్మజుని వెంటనుండిరి. రాజభవనమును ప్రవేశించి ద్రౌపదీ సహితుడై యుధిష్ఠిరుడు సర్వతోభద్రమగు ఆసనము నధిష్ఠిం చెను. ధౌమ్యుడు మంత్రిత జలములతో వారి నభిషేకించెను. దాశార్హుడగు కృష్ణుడాసమయమున శంఖమును పూరించెను.

వనవాసముచేయుచున్న ధృతరాష్ట్రాదులను చూడ గోరి యుధిష్ఠిరుడు ద్రౌపద్యాది సహితుడై వనమునకేగినపుడు సంజయు డీవిధముగ ద్రౌపదిని వనవాసులకు పరిచయము చేసెను. 'ఇయం పునః పద్మదళాయతాక్షీ మధ్యంవయుః కించి దివ స్పృశంతీ, నీలోత్పలాభా సురదేవతేవ కృష్ణా స్థితా మూర్తిమతీవ లక్ష్మీః' మూర్తినొందిన లక్ష్మీవలెనుండి కొంచె ముగ మధ్యవయస్సును స్పృశించుచున్న ఈ పద్మదళాయ తాక్షి ద్రౌపది. ఆమెతో బాటు అర్జునుని భార్యలగు సుభద్రా చిత్రాంగదలు, భీమునిచే పరిగ్రహింపబడిన భార్యయు(ఈమె రాజచమూపతియొక్క సోదరి. ఈ చమూపతి నిత్యము కృష్ణునితో స్పర్ధించుచుండెడివాడట. 'సేనాపతి ర్భ్యాహం' తనను సేనాపతిగా శిశుపాలుడు చెప్పుకొనెను. (సభా.ప. 39 అ. శ్లో 12) కావున ఈమె శిశుపాలుని సోదరి.

కవలలలో చిన్నవాని (సహదేవుని) భార్యయగు మగధాధిపుత్రజయు (జరాసంధుని కూతురు), ఇందీవర శ్యామయయగు పెద్దవాని నకులుని భార్యయు (ఈమె ఎవరో చెప్పలేదు), ధార్తరాష్ట్రుల భార్యలును ధృతరాష్ట్రాదులను చూచుటకు వనమున కేగిరి.

పాండవులలో ధర్మరాజునకే ఏక పత్నీత్వము: ఈపత్ని కూడ 6 సంవత్సరములలో ఒక్క సంవత్సరము మాత్రమే కలదు. యుధిష్ఠిరుడు మహాప్రస్థానమున కేగినపుడు ద్రౌపది కూడ వానిని వెంబడించెను.

ధృతరాష్ట్రుడు

(కౌరవ పక్షము)

వ్యాసుడు, తన తల్లియగు సత్యవతి మాట ననుసరించి అంబికయందు ధృతరాష్ట్రుని ఉత్పాదించెను. వ్యాసుని అనాగరికమగు మునిరూపమును చూడలేక అంబిక కనులుమూసి కొనినందున అంబికేయుడు పుట్టు గ్రుడ్డియై జన్మించెను. గంధర్వరాజొకడు చంద్రవంశపు రాజులగు కౌరవులలో ధృతరాష్ట్రరూపమున పుట్టెనట. పాండు విదురులును ధృతరాష్ట్రుడును వ్యాసునికి పుట్టినందున ముగ్గురును సోదరులు. వీరిని చిన్న తనములో, తండ్రి లేనందున, భీష్ముడు తండ్రివలె కాపాడెను. వీరిపక్షమున భీష్ముడు రాజ్యమొనరించుచుండగ దేశము సుభిక్షముగ నుండెను. ప్రజలందరు ధర్మపరులై యుండిరి. భీష్మ శిక్షితులైన ధృతరాష్ట్ర పాండు విదురులు పర్వశాస్త్రములందు పండితులైరి; యుద్ధకౌశలము కలవారైరి. పాండురాజు ధనుర్విద్యలో కుశలుడు. ధృతరాష్ట్రుడు బలాధికుడు. ధర్మాచరణమందు విదురునితో సమానుడు లోకమున లేడు.

కుమారులకు యౌవనము వచ్చినపుడు వారి వివాహ మొరకై భీష్ముడు ప్రయత్నించి గాంధార దేశపురాజైన సుబలుని కూతురగు గాంధారి ధృతరాష్ట్రునకు తగినభార్య అనియు, ఆమె శివుని ఆరాధించి పుత్ర శతదానమును వర ముగా పొందెననియు, విని అతడు సుబలునకు వార్తనంపెను.

ధృతరాష్ట్రి డంధుడని విని యుంచు సుబలుడు సందేహిం చెనుగాని తరువాత మంచి సంబంధమనుకొని మనస్సు సనూ ధాన పరమకొని వానికి తన కూతురునిచ్చి వివాహము చేయు వలయునని సంకల్పించుకొనెను ధృతరాష్ట్రి డంధుడను వార్తవిని, కాబోవు భర్తపై తనకు ద్వేషము కలుగకుండ గాంధారి తన కనులకు వస్త్రఖండమును కట్టుకొనెను. తరు వాత ఆమె సోదరుడగు శకుని ఆనెను తీసికొనివచ్చి ధృత రాష్ట్రునికిచ్చి పెండ్లిచేసెను. గాంధారి తన పతికిని, గురు వులకును శుశ్రూషలొనర్చి పతివ్రత యని పేరొందెను. ఈమెకు దుర్యోధనాదులు పుట్టిన సంవత్సరమున ధృతరాష్ట్రునకు పరి చర్య లొనర్చిన వైశ్యస్త్రీవలన వానికి యుయుత్సుడను కుమా రుడు పుట్టెను.

ధృతరాష్ట్రి స్త్వచక్షుష్ట్వాద్ రాజ్యం న ప్రత్యపద్యత పారసత్వా ద్వ్యధురో, రాజా పాండు ర్బభూవ హ' కనులు లేనందున ధృతరాష్ట్రుడును, శూద్రస్త్రీయందు జనించినందున విదురుడును రాజ్యమును పొందలేదు. పాండుడే రాజయ్యెను పాండురాజు పృథివిని జయించి కర్మవశమున ఋషిశాప మొందియుండుట చే వనమునకేగి అక్కడ కుంతీమాద్రులందు క్షేత్రజులగు పుత్రులనుపొంది మరణించిన పిమ్మట భీష్ముడే రాజ్య కార్యములను నిర్వహించు చుండెను. పాండురాజు పోయినతరువాత, పుత్రులు చిన్నవారగుటచే ధృతరాష్ట్రుడే రాజైయుండెను. అతడు యుధిష్ఠిరుని యువరాజ్యమున స్థాపిం చగ వానిసోదరులు నలుగురు నాలుగుదిక్కులకుపోయి జయించి

కీర్తినొందిరి. పాండవులింతటి ప్రతిష్ఠనొందుట ధృతరాష్ట్రుడు సహించలేక ఇట్టి పరిస్థితులలో తానేమి చేయవలయునో చెప్పవలయునని కణికుడను మంత్రితో సంప్రదించెను. అట్లాశ్రేయస్సుకొరకెట్టి పనినైనను చేయవచ్చునని కణికుడుపదేశించెను. కలి అంశమున పుట్టిన దుర్యోధనుడు పాండవులను మూచి ఈర్ష్యనొంది వారిని హింసించు నుపాయము నాలోచించుమని నిరంతరము తండ్రిని బాధించుచుండెను. వారణావత యాత్ర అను పేరుపెట్టి ధృతరాష్ట్రుడు లక్ష ఇంటిలో పాండవులను దహించ చూచెను పాండవులు తప్పించుకొనిరి. అందు నిదురించుచున్న నిషాదయు అమె పంచపుత్రులును దహింపబడగ పాండవులు కుంతియు మరణించిరని ధృతరాష్ట్రుడు దుఃఖమొందిన వారందరకు తిలోదకము లిచ్చెను. పాండవులు బ్రతికియుండిరనియు మరణించినను ధృతరాష్ట్రునకు దుఃఖమే. తరువాత పాండవులు బ్రతికి యుండిరనియు, ద్రౌపదిని వివాహమాడిరనియు తెలుసుకొని కొంత సంతోషమొందిన పాండుపుత్రులుగూడ తన పుత్రులువంటివారేనని విదురునితో చెప్పగ 'నీ కెల్లప్పుడును ఇట్టిబుద్ధి యుండవలెన'ని అతడు ప్రత్యుత్తర మిచ్చెను. విదురుడు వెళ్ళిన తరువాత కర్ణదుర్యోధనులు ధృతరాష్ట్రుని శత్రువులను పరిశీలించుటకూడని నిందింతురు. తనకును దుర్యోధనున కున్నట్టి అభిప్రాయమే ఉన్నది కాని తన మనసులోనున్న భావమును విదురుడు తెలుగ కుండ తాను కప్పిపుచ్చు చుంటివని ధృతరాష్ట్రునకు వారికి చెప్పెను. కౌంతేయ మాద్రేయులలో [illegible]

కల్పించవలెనని, పాండవులకు అందమైన స్త్రీలనుకూర్చి వారు దౌపదియందు విముఖులగునట్లు చేయవలయునని, భీమసేనాదులను చంపుటకు ఉపాయముల నాలోచించ వలయునని అనేకములగు దురాలోచనములను దుర్యోధనుడు చెప్పెను. కాని ధర్మాత్ములగు పాండవులను మాయోపాయములచే జయించ శక్యము కాదనియు, పౌరుషము చేతనే వారిని జయించవలెనని కర్ణుడుపదేశించెను. విక్రమము చేత పాండవులను జయించుట సాధ్యముగాదని ధృతరాష్ట్రుడు భావించి భీష్మ ద్రోణాదులతో సంప్రదించెను. వారందరు పాండవుల కర్ధరాజ్య మిమ్మని చెప్పిరి. అపుడు ప్రజ్ఞాచక్షువని చెప్పబడిన ధృతరాష్ట్రుడు పాండవులను తన దగ్గరకు తీసికొని రమ్మని విదురుని పంపెను.

భార్యతోను, రామకృష్ణులతోను పాండవులు హస్తినాపురమునకు వచ్చినపుడు'మనకిక విగ్రహము వలదు. మీరు ఖాండవప్రస్థమును ప్రవేశించి అందు రాజ్యమేలుడ'ని ధృతరాష్ట్రుడు వారికి చెప్పెను. ఆ ప్రకారము పాండవులా ప్రదేశమున ఇంద్రప్రస్థ మను నగరమును నిర్మించుకొని రాజ్యమేలుచుండిరి. ధర్మరాజు మహావైభవముగ రాజసూయయాగ మొనరించినపుడు దుర్యోధనుడు భరించలేక శకునితో మంత్రనమాలాడి తన తండ్రికి హితోపదేశమును చేయుమని మేనమామను కోరెను. దుర్యోధనుడు వివర్ణుడై కృశించి యుండుటను, కలగనుట ప్రమాదమును ధృతరాష్ట్రుడు గమనించకుండెను. యు శకుని ధృతరాష్ట్రునికి చెప్పెను. అపు

దతము కొడుకును పిలిపించి కృశించుటకు కారణ మడుగగ, పాండవుల ఐశ్వర్యమే కారణమని తేలెను. పాండవులను జూదమున జయించి వారిని ఐశ్వర్యరహితులుగ చేసినతప్ప తాను బ్రతుకలేనని కొడుకు చెప్పినపుడు తా నేమిచేయువలెనో విదురునితో సంప్రదించెదనని తండ్రి చెప్పెను. విదురుడు పాండవ పక్షపాతి కావున వానితో సంప్రదించుట అనగ తాను చెప్పినట్లు చేయకుండుటయే సనియు, తానిక బ్రతికియుండి చేయు వలయునది లేదు కావున మరణించుసనియు దుర్యోధనుడు చెప్పగ ధృతరాష్ట్రుడికి తప్పదనుకొని ద్యూతమునకై వేయి స్తంభముల సభను నిర్మించవలయునని ఆజ్ఞ నిచ్చి ధర్మరాజును ద్యూతమున కాహ్వానించవలెనని విదురుని ఆదేశించెను. జూదములో యుధిష్ఠిరు డొక్కొక్కటి ఓడిపోవుచుండగ 'ఏమి ఓడెను ఏమి ఓడెన'ని ప్రజ్ఞాచక్షువగు ధృతరాష్ట్రుడు ప్రశ్నించుచు శకుని గెలిచెనని విన్నప్పుడు తన సంతోషమును ప్రకటించుచు వచ్చెను. ద్రౌపదీ దాస్యమును గురించి వివాదము జరుగుచున్నపుడు దుర్నిమిత్తములనేకములు కనుబడినందున, గాంధారియు భీష్మద్రోణాదులు చెప్పిన మీదట, ఏకోఘోర ప్రమాదము సంభవించనున్నదని భావించి, ధృతరాష్ట్రుడు దుర్యోధనుని మందలించి, పాండవులకు దాస్యవిముక్తిని కల్పించుచు ద్రౌపదికి వరము లిచ్చెను.

తాము సంపాదించిన దంతయు ఈ ముదుసలి ధ్వంసము చేయుచుండెనని ధృతరాష్ట్రుని నిందించి దుర్యోధనాదులు పాండవులను మరల ద్యూతమున కాహ్వానించుమని తండ్రిని

నిర్బంధించిరి. ఈ విషయమును గాంధారి విని శమప్రధానులగు పాండవులకు దోహము తలపెట్టకూడదనియు, తలపెట్టిన కులక్షయ మగుననియు, కులపాంసనుడగు దుర్యోధనుని ధృతరాష్ట్రుడు త్యజించి కులమును రక్షించుకొనవలయునని యు ధృతరాష్ట్రునకు బోధించెను. తనకు దుర్యోధనుని నివారించగల శక్తిలేదనియు, తాను వానిని విడువలేననియు ధృతరాష్ట్రుడు చెప్పి మరల జూదమునకు యుధిష్ఠిరు నాహ్వానించెను. పాండవులోడిపోయి వనవాసమున కేగుచున్నపుడు, కొడుకు చేసిన అధర్మమునకు ధృతరాష్ట్రుడు చింతించి పాండవు లేవిధముగ నడచిపోయినది విదురుని అడిగి తెలుసుకొనెను.

పాండవులు వెడలిపోయిన తరువాత విదురుడు ధార్తరాష్ట్రులను నిందించి పాండవుల రాజ్యము వారికి మరల ఇవ్వవలెననియు దుష్టుడగు దుర్యోధనుని త్యజించవలెననియు, పాండవులను జయించుట కౌరవుల కశక్యమనియు చెప్పినపుడు ధృతరాష్ట్రుడు కోపమొంది, ఇతరుల కిడుపున పుట్టినవారికైతిన కిడుపున పుట్టినవారిని విడువలేననియు, విదురున కిక్కడ ఉండుట కిష్టములేకపోయిన అతడు పాండవుల ననుసరించవచ్చుననియు చెప్పెను. అపుడు విదురుడు పాండవులున్న వనమునకు పోయెను. కాని ధృతరాష్ట్రుడు పశ్చాత్తాప మొంది సంజయుని పంపి, మరల విదురుని రప్పించుకొని క్షమించుమని వేడుకొనెను.

తరువాత వ్యాసుడు వచ్చి దుర్యోధనుని త్యజించక పోయిన ఘోరమగు యుద్ధము సంభవించునని చెప్పినపుడు

తాను పుత్రుని త్యజించలేనని ధృతరాష్ట్రుడు చెప్పెను. శివునివలన పాశుపతమును, ఇతరదేవతలవలన ఇతరములగు అస్త్రములును అర్జునుడు సంపాదించెనని విని తన కుమారుడు మరణించినట్లే ధృతరాష్ట్రుడు విలపించెను. పాండవులు వన వాసమందున్నపుడు ఆ వనమునకు దుర్యోధనాదులు పోయి వారి నవమానించదలచి ఏ యుపాయముచే ధృతరాష్ట్రుని ఒప్పించుదమా అని ఆలోచించి, ఘోషయాత్రకు పోవుచుం టిమని వానికి చెప్పగ 'ఆ స్థానమునకు సమీపమున పాండవు లుండిరనియు కౌరవులవలన వారి కపచార మేమి కలుగునో, దానివలన ఏమి ఉపద్రవము సంభవించునో తెలియుదనియు, ద్వైపది కేవలము తేజోమూర్తి కావున కౌరవు లక్కడకు పోకూడదనియు ధృతరాష్ట్రుడు శాసించెను. కాని పాండవు లున్నచోటికి కౌరవులు పోరనియు, ధర్మరాజు ధర్మమూర్తి కావున ఏమియు ప్రమాదము జరుగదనియు శకుని చెప్పి ధృత రాష్ట్రుని ఒప్పించెను. కౌరవులు ఘోషయాత్రకు పోయి గంధర్వులచే పరాభూతులై పాండవులచే రక్షించబడిరి.

విరాటనగరమను ఉపప్లవ్యమున పాండవు లజ్ఞాతవాస మును గడపి విస్తీర్ణ ప్రతిజ్ఞులైరని విని ధృతరాష్ట్రుడు మంద బుద్ధియని దుర్యోధనుని, క్షుద్రితరుడని కర్ణుని నిందించి కృష్ణ సహాయులగు పాండవు లజయ్యులని పలికి వారిని ప్రశంసించి, వారితో మైత్రితో నుండవలెనని శాసించి శాంతిసందేశ మిచ్చి సంజయుని ఉపప్లవ్యమునకు పంపెను. తమ భాగమును తమ కిచ్చిన శాంతి వర్ధిల్లునని యు, అయిదుగురు పాండవులకు

అయిదు గ్రామములను కుళస్థలము, వృకస్థలము, మాకంది, వారణావతము, మరియొక గ్రామమును ఇవ్వవలెనని యు యుధిష్ఠిరుడు ప్రత్యుత్తరమిచ్చెను. ఈ సందేశమును గ్రహించి సంజయుడు హస్తినాపురమునకేగి అత్యయికము గు విషయ మున్నది కావున వెంటనే ప్రవేశమును గోరి ధృతరాష్ట్రునకు సందేశమును నివేదించి వాని పూర్వప్రవర్తనమును నిందించి ధర్మస్వరూపుడగు యుధిష్ఠిరునితో మైత్రినెరపుమని ఉపదేశించెను. ధృతరాష్ట్రుడు వాని వాక్యములను విని వ్యాకులమొంది ఆ రాత్రి నిదురనొందక, ఏమియు తోచక విదురుని పిలిపించి ధర్మములును, నిశ్రేయసకరములునగువాక్యములనువినగోరెను.

విదురనీతి

ధృతరాష్ట్రుడు:- అజాతశత్రువుయొక్క సందేశమును గ్రహించి సంజయుడు ననున్ను నిందించుచు ఇక్కడకు వచ్చెను. రేపు సభామధ్యమున ఆ సందేశము నతడు వినిపించును. నాకీరాత్రి నిదుర పట్టుట లేదు. ధర్మములను వినగోరుచున్నాను. నీవు మహాప్రాజ్ఞుడవు. నాకు ధర్మముల నుపదేశింపుము.

విదురుడు:-"ధర్మాత్మడగు యుధిష్ఠిరుడు నీయందు గురు భావమును వహించి నిన్ను నిందించకుండ నీవలన అనేక కష్టములను పడుచున్నాడు. దుర్యోధన శకుని కర్ణ దుశ్శాసన వాక్యములందు శ్రద్ధ కలిగియున్న నీకు ఐశ్వర్యమెట్లు లభించును? ఆత్మజ్ఞానము, సమారంభము, తితిక్ష, ధర్మనిత్యత కలవాడు పండితుడు. అట్టి వాడు క్రోధ దర్పాదులకు దూర

ముగ నుండి ప్రశస్తములగు అర్థములనే సేవించును. నిందితములను సేవించడు. అతడు అనాస్తికుడైయుండి శ్రద్ధకలిగి యుండును. పండితుడు చేసిన పనియే మనకు తెలియును. వాని ఆలోచనము గూఢముగ నుండును. అతడు చేయదలచుకున్న పనికి శీతాతపములు, సమృద్ధి, అసమృద్ధి మొదలైనవి అడ్డురావు. యథాశక్తిగ పనులను చేయతలచుకొనును, చేయును; ఎవరిని అవమానించడు. త్వరగా గ్రహించును. త్వరపడకుండ వినును. తెలుసుకొని ప్రయోజనమును సాధించునుగాని కామముచే భజించడు. అడుగకుండిన పండితు డుపదేశించడు; అపాపమును కోరడు. నష్టమైన దానికొరకు శోకించడు; సమాన్నమొనరించిన హర్షమొందడు. అవమాన మొనరించిన శోకము నొందడు; నిరంతరము అక్షుబ్ధ హృదయుడై ఉండును. స్వప్రయోజనమును విడచి పర ప్రయోజనమునకై పాటుపడునట్టివాడును, మిత్రునియెడల మిథ్యాప్రవర్తన మొనరించువాడును మూఢులు. అకామ్యములను కామించుచు, కామ్యములను పరిహరించుచు, బలవంతుని ద్వేషించుచుండువాడుమూఢుడు. శత్రువును మిత్రునిగను, మిత్రుని శత్రువుగను భావించువాడు మూఢుడు, పితరులను దైవతములను అర్చించనివాడును, స్వయముగ దుష్టుడైయుండి ఇతరుల దోషములను లెక్కించునట్టివాడును మూఢులు. మృష్టాన్నములనొక్కడే భుజించగూడదు. అందరు నిద్రించుచుండగ ఒక్కడు రాత్రులందు మేలొక్కని యుండగూడదు. క్షమాగుణము ప్రశస్తమైనది. అశక్తులందు

క్షమ గుణము; శక్తులందు క్షమభూషణము; శాంతిఖడ్గమును చేపట్టిన వానిని దుర్జను లేమియు చేయజాలరు. గృహసుడునిరారంభుడై (ఏపనినితలపెట్టుకొండ ఉండగూడదు. భిక్షువు (సంన్యాసి) కార్యవ్యగ్రుడై ఉండరాను. క్షమాయుక్తుడగు ప్రభువు, దానయుక్తుడగు దరిద్రుడుస్వర్గములో నుపరిభాగమునుపొందుదురు. న్యాయాగతమగు ధనమును పాత్రుని కివ్వకుండుట లోపము; అపాత్రున కిచ్చుట లోపము. ఈవి లేని ధనికుని, తపస్వీగాని దరిద్రుని మెడకు బండకట్టి నదిలో దింపవలెను. యోగయుక్తుడగు పరివ్రాజకుడును, రణముఖమున హతుడైనవాడును, సూర్యుని భేదించుకొని పోయెదరు. భార్య, పుత్రుడు, దాసుడు వీరు మనుష్యులకున్న ధనము. పరధనాపహరణము, పరదారాభిమర్శనము, సుహృత్పరిత్యాగము భయపదములగు దోషములు. అగ్నిహోత్రము, మౌనము, అధ్యయనము, యజ్ఞము ఇవి నాలుగు అభయమును కలుగజేయునట్టివి. తల్లి దండ్రులు అగ్ని, గురువు, ఆత్మ-ఈ పంచాగ్నులను ప్రయత్నపూర్వకముగా నుపచరించవలెను. దేవపితృ మనుష్యులను, భిక్షువులను, అతిథులను ఉపసేవించవలెను. నిద్ర, తంద్రి, భయము, క్రోధము, ఆలస్యము, దీర్ఘసూత్రిత-ఈ దోషములను విడువవలెను. రక్షించని రాజును, అప్రియములు పలికెడి భార్యను, గ్రామకామముడగు గోపాలుని, వనకాముడగు నాపితుని త్యజించవలెను. అర్థాగమము, అరోగిత, ప్రియవాదిని యగు భార్య, వశ్యుడగు పుత్రుడు, అర్థకరియగు విద్య-ఇవి జీవలోకమునకు సుఖమును కలుగజేయునట్టివి. జనులు పరిమత్తులై

యుండగ చోరులు వృద్ధినొందుదురు; జనులు వ్యాధితులై యుండగ చికిత్సకులు వృద్ధినొందుదురు; కామించబడుచుండగ స్త్రీలు వృద్ధినొందుదురు; యజ్ఞ మొనరించువారున్నపుడు యాజకులు వృద్ధినొందుదురు; మూర్ఖులువివాదము లొనరించు చుండగ పండితులు వృద్ధి నొందుదురు. కామ క్రోధములను వదలి పాత్రులకు ధనమిచ్చుచుశ్రీతవంతుడై శ్రీప్రకారి యగువాడు లోకమున ప్రమాణముగ నుండును. సములగు వారితో వివాహసఖ్యాదులొనరించు కొనవలెను. మితముగ భుజించవలెను. రూపమును జర హరించునట్లుగ ఐశ్వర్యమును అవినయము హరించును.పూలమాల లల్లువాడు ఒక్కొక పూవు కోయునట్లుగ రాజులు ప్రవర్తించవలెనేగాని, బొగ్గులవానివలె మూలచ్ఛేదమును చేయరాదు.చక్షువుచేతను, వాక్కుచేతను, మనస్సుచేతను, కర్మచేతను, లోకమును ప్రసన్నముగ చేసు కొనిన వానియందు లోకము ప్రసన్నముగ నుండును. రాజు ధర్మమాచరించిన వసుంధర వసుపూర్ణయై యుండును.గోవులు గంధసాహాయ్యముచే కనుగొనును; వేదముల సాహాయ్యముచే బ్రాహ్మణులు కనుగొందురు; చారుల సాహాయ్యముచే రాజులు కనుగొందురు; మిగిలినవారు కనులచే కనుగొందురు. సత్యముచే ధర్మము రక్షితమగును; యోగముచే విద్య రక్షిత మగును. మార్జనాదులచే రూపము రక్షితమగును;వృత్తముచే కులము రక్షితమగును. విద్యామదము ధనమదము అభిజన మదము-ఇవి వర్జ్యములు. విద్యాధనాభిజనములు సత్పురుషుని కొన్నాళ్ళొడల అవి వానికి దమమును కల్గుగ చేయును. మంచి

వస్త్రములు ధరించినవానిచే సభ జయించబడును; మృష్టాన్న మందాశ కలవానికి గోవులున్నయెడల ఆ యాశ తీరును. యానములు (బండ్లు) కలవానికి మార్గము స్వాధీనము. అర్థముకలవానికి సర్వము స్వాధీనము. పురుషునియందు ప్రధానమైనది శీలము;అది లేకున్న ఏమున్నను ప్రయోజనము లేదు. ఆఢ్యులు మాంసపరమగు భోజనమొనరింతురు. మధ్యములు గోరసములతో భుజింతురు. దరిద్రులు తైలసహితమగు భోజనమొనరింతురు. సాధారణముగ శ్రీమంతులకు ఆకలి దుర్లభము; తిన్నది అరుగదు. కాష్ఠములను భుజించినను దరిద్రునకు జీర్ణములగును. అంత్యులకు వృత్తినష్టమన్న భయము. మధ్యములకు మరణమన్న భయము. ఉత్తముల కవమానమన్న భయము.అజితేంద్రియున కనేకములగు అనర్థములు సంభవించును. అసాధువులకు హింస బలము. రాజునకు దండవిధి బలము. స్త్రీలకు శుశ్రూషబలము; గుణవంతులకు క్షమ బలము. వాక్సంయమనము సుసంస్కారము. అర్థవంతములును, విచిత్రములునగు వాక్యముల నెక్కువగ మాట్లాడుటకు శక్యముగాదు; సుభాషిత్వము కళ్యాణకరము.హృదయమందు నాటుకొని యున్న వాక్సాయకములను మరలబయటకు తీయుటకు శక్యముగాదు. కావున అట్టివాక్యములను పండితుడు ప్రయోగించడు.

వృద్ధులు లేని సభ సభకాదు, ధర్మము పలుకని వృద్ధులు వృద్ధులుకారు, సత్యములేని ధర్మము ధర్మముకాదు. ఛలమునచెప్పినది సత్యముకాదు. సత్యము,రూపము, శ్రీతము

విద్య, కులీనత్వము, శీలము, బలము, ధనము, శౌర్యము, చిత్రభాషణము-ఇవి స్వర్గకారకములు. రాత్రిలందు సుఖమిచ్చునట్టి పనులను పగలు చేయవలెను. వర్షాకాలమున సుఖమిచ్చునట్టి పనులను మిగిలిన ఎనిమిదినెలలలో చేయవలెను. వార్ధక్యమున సుఖమునిచ్చునట్టి పనులను పూర్వావయస్సులో చేయవలెను. పరలోకమున సుఖమిచ్చెడి పనులను యావజ్జీవము చేయుచుండవలెను, ఋషులయొక్కయు నదుల యొక్కయు కులములయొక్కయు మహాత్ముల యొక్కయు స్త్రీ దుశ్చరితములయొక్కయు సంభవములనుగురించి తెలుసుకొన శక్యము కాదు. శూరుడు, విద్వాంసుడు, సేవించగల వారు వీరు ముగ్గురు సువర్ణపుష్పములు కలిగిన పృథివిని అనుభవించగలరు. రూక్షములగు వాక్యములను పలుకకూడదు. తపము, దమము, వేదము, విత్తము, గృహాదులు పుణ్యములగు వివాహములు, సంతానాన్నదానము, అనుగుణములు కలిగిన కులములు మహాకులములు. బ్రాహ్మణులను పరిభవించుటవలన కులములు నశించును. బ్రాహ్మణులు, గోవులు, జ్ఞాతులు, శిశువులు, స్త్రీలు, శరణాగతులు, అన్నము పెట్టినవారు- వీరు అవధ్యులు. ఆశ ధైర్యమును హరించును; మృత్యువు ప్రాణములను హరించును; అసూయ ధర్మచర్యను హరించును; కామము లజ్జను హరించును. అనార్యసేవ వృత్తమును (నడవడిని) హరించును; క్రోధము ఐశ్వర్యమును హరించును. అభిమానము సర్వమును హరించును. ప్రియమును పలుకనట్టి పురుషులు సులభముగ దొరుకుదురు. అప్రియమును

పథ్యమును అగు వాక్యములను పలుక-వారు వినువారు దుర్ల
భులు. ఆపదలనుండి తప్పించుకొనుటకై ధనమును రక్షించు
కొనవలెను; ధనములచేత కూడ భార్యను రక్షించుకొనవలెను;
దార ధనాదులచేత కూడ ఆత్మను రక్షించుకొన వలెను.
ద్యూతము వైరమును కలిగించునట్టిది. దానిని హాస్యము కొరకై
నను సేవించకూడదు. వనితలందు, రాజులందు, స్వాధ్యాయమం
దు, ప్రభువులందు, భోగములందు, ఆయువునందు విశ్వాసముతో
నుండకూడదు. వృద్ధుడు వచ్చినపుడు యువపురుషుని ప్రాణ
ములు ఊర్ధ్వముగ ఉత్క్రమించును. ప్రత్యుత్థానాభివాదన
ములొనరించిన అవి మరల తిరిగివచ్చును. స్త్రీలకు పురుషుడు
వశ్యుడైయుండకూడదు. కాని స్త్రీలు గృహదీప్తులు, గృహ
లక్ష్మీలు కావున వారిని విశేషముగ రక్షించవలెను. జలము
నుండి అగ్ని, బ్రాహ్మణునినుండి క్షత్రియుడు, పాషాణమునుండి
లోహములు జనించినవి. ఏది దేనినుండి జనించినదో అది
దానియందు తన తేజమును గోల్పోవును. నిరర్థకమగు వివాద
మును త్యజించవలెను. నిదురచే స్వప్నమును, ఇంధనములచే
అగ్నిని, పానముచే సురను జయించశక్యముగాదు. అశుశ్రూష
త్వర శ్లాఘ ఇవి విద్యకు శత్రువులు. ఆలస్యము మదమోహా
ములు, చాపలము, గోష్ఠి, స్తబ్ధత, అభిమానిత్వము- ఇవి
విద్యార్థులకు కలుగు దోషములు. సుఖము కోరువారికి విద్య
లభ్యముకాదు. విద్యకోరువారికి సుఖముండదు. కాష్ఠములెన్ని
వైచినను అగ్నికి తృప్తియుండదు; నదులెన్ని కలసినను సము
ద్రునకు తృప్తి లేదు; సర్వభూతములను మ్రింగినను అంత

కునకు తృప్తిలేదు; పురుషులెందరున్నను స్త్రీకి తృప్తి యుండదు. ధర్మమందు నిత్యము బుద్ధి కలిగియున్నవానికి తృప్తి కలుగును. నిత్య ధర్మపరుడగు యుధిష్ఠిరుని నీ వాద రించి వాని భాగమును వాని కిమ్ము. దుర్యోధనుడు తన పట్టు విడువని యెడల వానిని త్యజించుము"

ధర్మములను సమగ్రముగ వినియు ధృతరాష్ట్రుడు తాను కుమారుని విడువలేనని చెప్పి, రాత్రి యింకను మిగిలి యున్నందున చెప్పవలసిన ధర్మములున్న చెప్పవలెనని వాని నర్థించెను. చెప్పవలయునవి ఉన్నవికాని తాను శూద్రాంశ మున జన్మించినందున చెప్పకూడదని విదురుడుపల్కి వాని నుపదేశించుటకై సనత్సుజాతుని మనమున స్మరించెను. వెంటనే సనత్సుజాతుడు సాక్షాత్కరించగ "ఏ జ్ఞాన మొందిన సర్వదుఃఖములు తొలగునో, లాభాలాభములు ప్రియాప్రియ ములు లేకుండపోవునో జరా మృత్యువు లంతరించునో ఆ జ్ఞాన మును ధృతరాష్ట్రునకు ప్రసాదించవలెన"ని విదురుడు వానిని ప్రార్థించెను.

సనత్సుజాతీయము

ధృత-మృత్యువనునది లేదని నీ అభిప్రాయమని విదు రుడు నాకు చెప్పెను.అమృత్యువుకొరకు దేవాసురులు బ్రహ్మ చర్యమాచరించినట్లున్నదిగదా! అనగ మృత్యువున్నదని వారి మతము.

సనత్ :- అమృత్యువు (అమృతత్వము) వేదోక్తము లగు కర్మములచే కలుగునని కొందరు చెప్పుదురు. మరికొందరు (అద్వితీయాత్మవాదులు) మృత్యువులేదని చెప్పుదురు. మృత్యువనగ ప్రమాదమే. అమృత్యువనగ అప్రమాదము. ప్రమాద మొంది అసురులు పరాభూతులైరి. అప్రమాదముచే సురులు ఆత్మరతులై బ్రహ్మభూతులైరి. వ్యాఘ్రమువలె మృత్యువు జనులపై బడి తినుటలేదు. మృత్యురూపమెట్లుం దునో తెలియుటలేదు. యముడు మృత్యువు నిచ్చునని కొందరు చెప్పుదురు. కాని మృత్యువు ఆత్మయందే ఉన్నది. దుష్కర్మము లొనరించువానికి పితృలోకమున దుర్గతులను, శివము లగు కర్మముల నొనరించువానికి శివములగు గతులను ఆత్మయే ఇచ్చుచున్నది. ఆత్మయొక్క ఆదేశముచేతనే జను లకు క్రోధలోభ ప్రమాదాదులు కలుగుచున్నవి. అహంకారా విష్టులై జనులు యోగమార్గ మవలంబించక అనార్గమున చరించుచు పతన మొందుచున్నారు. జనులజ్ఞానమోహా తులై ఇక్కడనుండిపోయి, పరలోకమున వారి కర్మానుసార ముగ ఫలముల ననుభవించి, మరల ఇక్కడ పుట్టి ఇంద్రియ ప్రవృత్తి ననుసరించి కర్మములను చేయుచు తదనుసారముగ మృతినొందుచుందురు. కర్మముల వలన అమృతత్వమును పొందగలుగుట కల్ల. కర్మోదయమందు కర్మఫలముల ననుస రించి జననమరణముల నొందుచుందురు. తాను బ్రహ్మమను భావము నెరుంగకపోవుటవలన దేహ విషయాసక్తుడై విషయ సుఖకాంక్షకలిగి ప్రవర్తించును. విషయములు మిథ్యయని

భావించిన జ్ఞానియొక్క ఇంద్రియములు విషయములందు ప్రవర్తించవు. మిథ్యయగు విషయములందు మనస్సులగ్నమై యున్నవాడు విషయములనే స్మరించుచు వానినే ఉపాసించు చుండును. అట్టివానిని మొదట విషయాభిధ్యానము నాశ మొందించును. తరువాత కామక్రోధములు వానిని పట్టుకొని పీడించి మృత్యువున కప్పచెప్పును. ధీరులు ధైర్య మవలం బించి మృత్యువును తరింతురు; విషయములను పరిత్యజింతురు. అట్టివారు మృత్యువునకే మృత్యురూపులై యుండి కామము లన్నిటిని పరిహరింతురు. కామములను పరిత్యజించినవాడు రజ స్సుచే అనగ పుణ్యపాపాది లక్షణమగు కర్మముచే బద్ధుడు కాడు. తమస్సుచే కలిగిన భౌతికదేహమే నరకము. స్త్రీసుఖా దికమును కోరుచు జనులు నరకమందు పడుచున్నారు.స్వాత్మ భూతమగు పరమాత్మ నెరుగక విషయవిషముచే అంధుడైన వానికి శరీరము తార్ణవ్యాఘ్రము (గడ్డిపులి) వలె నిరర్థకము. కోధలోభములచే మోహ మొందియున్నవానికి స్వశరీరమం దున్న ఆత్మయే మృత్యువును కల్పించును. ఇట్లు క్రోధాదు లచే మృత్యువు కలుగుచున్నదని తెలుసుకొని జ్ఞాన మొందిన వానికి మృత్యుభయము లేదు. మృత్యువుయొక్క విషయమగు సంసారమును పొంది మర్త్యుడు నాశ మొందును. సంసార ములో పడకుండ జ్ఞానమొంది జనులుండగ మృత్యువే నాశ మొందును.

ధృత:- యజ్ఞాది సాధనములచే పవిత్రములగు లోక ములు కలుగునని వేదములు చెప్పుచున్నవి గదా! పరమ

పురుషార్థము నెరిగిన విద్వాంసు డిట్టి కర్మముల నెందుల కవలంబించడు ?

సనత్ :- యజ్ఞాదిసాధనములను అవిద్వాంసున కొరకే వేదములు చెప్పుచున్నవి. ఈ మార్గమును విద్వాంసు డవలంబించక, పరమాత్మ నాత్మరూపముగా నెరిగి, ధర్మాగ్నిహోత్ర పాసనా రూపములగు ఉపాసనలను పరిత్యజించును.

ధృత:- ఆత్మ అజము పురాణమైన యెడల ఈ ఆత్మ నెవరు సంసారాగ్నిమునకై ప్రేరణచేయుచుండిరి? సంసారమును ప్రవేశించుటవలన ప్రయోజన మేమి ?

సనత్ :- జీవాత్మ పరమాత్మలకు భేదము కల్పించుట దోషమగును. కారణాత్మ పరమాత్మ యనియు, కార్యాత్మ జీవుడనియు భేదము అవిద్యచే, మాయచే కల్పించబడినది. అవిద్యచే కారణాత్మయగు పరమాత్మ అధికుడని చెప్పబడుచున్నది. అవిద్యచే జీవబహుత్వము కల్పించబడినది. నిత్యుడగు పరమాత్మ మాయావేశవశమున వికారమొంది విశ్వమును కల్పించుచుండెనని వేదములు చెప్పుచున్నవి.

ధృత:- ఈ లోకమున కొందరు ధర్మము నాచరించుచున్నారు. కొందరు అధర్మము నాచరించుచున్నారు. ధర్మము పాపముచే ప్రహతమగుచున్నదా? పాపము ధర్మముచే ప్రహతమగుచున్నదా ?

సనత్ :- పుణ్యాపుణ్య లక్షణములగు కర్మములను చేయుచున్నను విద్వాంసుడు తన జ్ఞానసామర్థ్యమున పుణ్యా

పుణ్యఫలముల నొందదు. అవిద్వాంసుడు పుణ్యాపుణ్య ఫలముల నొందును. అట్టివాడు పరలోకమున కేగి శుభాశుభములగు ఫలముల; నొందును. ధర్మాధిక్యముచే పాపఫలములు నివారింపబడును; ధర్మము బలీయమైనది.

ధృత:- పుణ్యకర్మముల నాచరించు ద్విజులకు కలిగెడి లోకము లేవి ?

సనత్ :— ఒక బలవంతుడగు రాజును చూచి అంత కంటె బలవంతుడు కావలెనని మరియొకడు ప్రయత్నించు నట్లు, ఒకదికంటె నొకరు ఎక్కువగ పరలోకసుఖముల నొంద వలెనని స్వర్గమే ద్విజులు యజ్ఞాదుల నాచరించి, స్వర్గమునకు పోయి అక్కడ నక్షత్రాది ప్రకాశత్వము నొందుదురు. ధర్మ మందే ఆకృష్టమైన మనస్సుతో గాకుండ, స్పర్ధలేకుండ, ఈశ్వరార్పణబుద్ధితో అనిత్యఫలసాధనములగు జ్యోతిష్టోమా దుల నాచరించిన జ్ఞానులు గతించి పూర్ణానందస్వరూపమగు బ్రహ్మమును పొందుదురు. అట్టి జ్ఞానులను సమ్యక్సమాచారు లని వేదవిదులు చెప్పుచున్నారు. అట్టివారు పుత్రమిత్రాదు లకు కూడ అగోచరులై యుందురు. అన్నపానాదులు భూయిష్ఠ ముగ నుండు ప్రదేశమున, తాపమొందకుండ, బ్రాహ్మణుడు (బ్రహ్మజ్ఞాని)నివసించుచుండును. నిజప్రజ్ఞను ప్రకటించకుండ నున్నట్టి బ్రాహ్మణుని, వాని మహిమ నెరుగక అవమాన పరచువారు వానికి శ్రేయస్సును కల్పించునట్టివా రగుదురు. తూష్ణీంభూతుడై తాపమొందకుండ బ్రాహ్మణుడు నివసిం

చుచు బ్రహ్మస్వము నపహరించనివాడు పెట్టిన అన్నమును భుజించవలెను. చక్షురాదీంద్రియములు పైకి ప్రవర్తించు చున్నట్లు కనుబడుచున్నను అంతరంగమున పూర్ణానంద స్వరూపమగు బ్రహ్మమును పరామర్శించుచుండు వాడు బ్రాహ్మణుడు. నిర్లింగము, అచలము, శుద్ధము, సర్వద్వంద్వ వివర్జితమునగు అంతరాత్మను బ్రాహ్మణుడు అనాత్మవిషయ మైనట్లు భావించడు. చిదానందాత్మకమగు స్వాత్మను కర్త్రృ భోక్తృ ధర్మద్వయవిశిష్టమని భావించువాడు స్వకీయ ద్రవ్యాపహారి యగు చోరునివంటివాడు. అనాత్మములగు దేహేంద్రియాదుల యొక్క ధర్మములను ఆత్మరూపముగ నెవడు గ్రహించడో అట్టివాడు సంసారశ్రమ నొందడు. అట్టి వాడు శిష్టునివలె నుండకపోయినను అతడు శిష్టుడు, ఉపద్రవ రహితుడు, బ్రాహ్మణుడు, బ్రహ్మవేత్త, కవి. నిగూఢముగ నుండక స్వోత్కర్ష మొనరించుకొనెడివారు, కక్కినకూడు తినెడి కుక్కలవలె, స్వవీర్యోపజీవనులు, నింద్యులు. మానుష విత్తములగు జాయాపుత్రవిత్తాదులు బ్రాహ్మణుల కుండవు; అట్టివారు అహింసాసత్యాస్తేయ బ్రహ్మచర్యాది రూపమగు దైవవిత్తమును సమృద్ధిగ కలిగియుందురు. అట్టివారు దేవర్షులు, అజీకంద్యులు, బ్రహ్మస్వరూపభూతులు. స్విష్టకృత్తులును, యజమానులను బ్రహ్మవేత్తలతో తుల్యులుకారు. గూఢముగ చరించుచున్న బ్రహ్మవేత్తను కనుగొని వివేకము కలవారు సంమాన మొనరింతురు. వివేకరహితులు వాని మహిమ నెరుగక అవమాన మొనరింతురు. సంమానావమా

నములచే బ్రహ్మవేత్త వికార మొందడు. వానిని సత్కరించి నప్పుడు, నిమేషోన్మేషములవలె, సత్కరించుట లోకప్రవృత్తి యని అతడు భావించును. అధర్మపరులు మాన్యుని పూజించ రనియు,అమాన్యుని పూజింతురని అతడు భావించును.మానము మానము ఒకచోటున కలసి ఉండవు. మానము ఇహలోక మునకు సంబంధించినది. మానము పరలోకమునకు సంబంధిం చినది. మానముచే సంసారప్రాప్తి కలుగును. మానముచే బ్రహ్మప్రాప్తి కలుగును.అన్నపానాది విషయములందు కోరిక మానము. బ్రహ్మానందసుఖప్రాప్తిహేతువు మానము. మానార్థకములగు అన్నపానాదులతో సంవాసము కలిగియుం డుటవలన ఐశ్వర్యము శ్రేయోమార్గప్రతిబంధకము. ప్రజ్ఞాహీ నునకు బ్రహ్మానందైశ్వర్యము దుర్లభము. బ్రహ్మలక్ష్మ్యా ద్వారములగు సత్యము, ఆర్జవము, అకార్యకరణమందు లజ్జ, దమము, శౌచము, విద్య అను ఈ ఆరును కష్టసాధ్య ములు.

ధృత:- మాన మనగ నేమి, మాన మనగ నేమి! మానమువలన (ఊరక కూర్చుండుటవలన) మానరూపమగు బ్రహ్మమును విద్వాంసుడు పొందగలడా?

సనత్:- వాగాదులకు (వేదమునకు) ను మనస్సున కును అతీతమగు నట్టిది, మాశబ్దము. ఏ అర్థమును పురస్కరిం చుకొని వేదశబ్దము పుట్టినట్టియైనదో అట్టి శాస్త్రమున కాది కారణము మానము. పరమాత్మ జ్యోతిర్మయముగ మనలో భాసించును.

ధృత:- ఋగ్వేదాదుల నధ్యయన మొనరించియు పాపము లొనరించువానిని ఆ పాపము లంటునా ?

సనత్ :- పాపము లొనరించుచు వేదమును పఠించు చుండువానిని వేదము రక్షించదు. రెక్కలు వచ్చిన తరువాత గూటినుండి పిట్ట లెగిరిపోవునట్లు, మాయచే వర్తించుచున్న ధర్మధ్వజుని అంత్యకాలమున వేదములు విడచిపోవును.

ధృత:- పాపములనుండి వేదములు రక్షింపలేనపుడు వాని నెందులకు పఠింతురు ?

సనత్ :- పరమాత్మయొక్క మాయచే కల్పితములైన నామరూపాదులచే జగత్తు భాసించుచున్నదని మొట్టమొదట వేదముచెప్పి తరువాత పరమాత్మయొక్క సమ్యగ్రూపమును చెప్పినది. విశ్వరూపునిగాను, తద్విపరీతునిగాను బ్రహ్మమును లుదాహరించిరి. ఈశ్వరార్పణబుద్ధితో కర్మముల నొనరించిన పాపములు తొలగి జ్ఞానదీపితాత్మలై యుందురు. అట్లుగాకుండ ఫలాపేక్షతో కర్మముల నొనరించిన ఇక్కడ చేసిన కర్మముల కక్కడ ఫలమనుభవించి మరల సంసార మార్గమున పడుదురు. ఇహలోకమం దొనరించిన తపముల యొక్క ఫలములు పరలోకమం దనుభవించబడును. ఆత్మ విదుల యొక్క తపము అతి సమృద్ధమగు ఫలముకలది. అనాత్మ విదులచే చేయబడిన తపమునకు, దానికెంత ఫలము చెప్పబడినదో అంతియే ఫలము కలుగును. వారికి ఫలసమృద్ధి యుండదు.

ధృత:- సకల్మషమైన తపస్సును కేవలమని చెప్పుటకు కారణమేమి ?

సనత్ :- నిష్కల్మషమగు తపస్సును కేవలమందురు. కేవలమనగ సర్వప్రపంచమునకు బీజమని అర్థము. సర్వము తపస్సు మూలముగ కలది. తపస్సుచేతనే విద్వాంసు లమృతత్వ మొందుదురు.

ధృత:- సకల్మషము నిష్కల్మషము తపస్సులలోని భేదమెట్టిది ?

సనత్ :- క్రోధము, కామము, లోభము, మోహము, విచిత్ర (విషయరసములను గ్రహించవలెనను కోరిక) అకృప, అసూయ, అభిమానము, రోషము, స్పృహ (కోరిక), ఈర్ష్య జుగుప్స- అను క్రోధాది ద్వాదశదోషములు మహాగుణుడగు నరునిచే వర్జ్యములు. వేటకాడు మృగములను సంహరించుటకై సమయము కొరకు వేచియుండునట్లు వీనిలో నొక్కొక్కటి మనుష్యులను గ్రహించుటకై అవకాశము కొరకు పొంచియుండును. విక్షిప్తుడు, స్పృహయాళువు, మనస్వి, కోపి, చపలుడు, రోషణుడగువాడు ఈ దోషముల నొందును. వీరుగాక నృశంసాదులు, ఈ దోషముల నొందువారు, 7 గురు కలరు. సంభోగమందు బుద్ధికలవాడు, ఇతరుల కపకార మొనరించి వృద్ధి నొందువాడు, దత్తానుతాపి (ఇచ్చి బాధ నొందువాడు) కృపణుడు, (జ్ఞాన) బలవర్జితుడు, ఇంద్రియవర్గప్రశంసి, స్త్రీద్వేషి అనువారు. బ్రాహ్మణుడు మహావ్రతములనుసరి

12 కలవు-జ్ఞానము సత్యము, దమము(బహిరింద్రియనిగ్రహము) శమము (అధ్యాత్మ శాస్త్రశ్రవణము), అమూత్సర్యము, (అకార్యకరణమందు లజ్జ, తితిక్ష(ఓర్పు), అనసూయము, యజ్ఞము, జ్ఞానము, ధృతి, శమము (అంతరింద్రియనిగ్రహము)-ఈ వ్రతమున నభ్యసించినవాడు పృథివి నంతను వేలగలడు; వీనిలో కొన్నిటిని సభ్యసించినను క్రమముగ బ్రహ్మభావము నొంద వచ్చును. దమమునకు 18 దోషము లున్నవి - అవి - అనృతము, పైశునము (పరదూషణము), తృష్ణ, ప్రాతికూల్యము, తమస్సు (అజ్ఞానము), అరతి (అసంతోషము), లోకద్వేషము, అభిమానము, వివాదము, ప్రాణిపీడనము, పరివాదము (సమక్షమునసే ఇతరులను నిందించుట), అతివాదము (నిరర్థకప్రలాపము), పరితాపము (వృథా దుఃఖచింతనము), అక్షమ (ఓర్పు లేకపోవుట), అధృతి (చాపల్యము), (ధర్మజ్ఞానవైరాగ్యముల యొక్క) అసిద్ధి, పాపకృత్యము, హింస ఈ దోషములచే విముక్తమైనది దమ మనబడును. (మదము అష్టాదశ దోషములు కలది.) త్యాగము ఆరువిధములుగ నున్నది; ఐశ్వర్యమును కలిగియుండుటచే కలుగునట్టి గర్వమును త్యజించుట, వైరాగ్యయుతుడై ఇష్టాపూర్త కర్మములను త్యజించుట, కామత్యాగము, కర్మములు చేసినను సిద్ధించ కుండుటను చూచి దుఃఖ మొందకుండుట, యాచించకుండుట, పాత్రదానము, ఇవి త్యాగములు. సమాధానము, చోద్యము (విచారణ మొనరించుట), వైరాగ్యము, అస్తేయము, (దొంగిలించకుండుట) బ్రహ్మచర్యము, అసంగ్రహము-వీనివలన అప్రమాదము

కలుగును.సత్యమందు లోకములు ప్రతిష్ఠింప బడినవి;అందుచే లోకములు సత్యమే ముఖముగా కలవని చెప్పబడినవి.సత్యమం దమృతము ప్రతిష్ఠింపబడినదిగాన నీవు సత్యమునే అవలంబిం పుము. దోషరహితముగ తప మాచరించవలెను. దోషవిము క్తమును, జ్ఞానాది గుణయుక్తమును అగు తపము సమృద్ధమై కేవల శబ్ద వాచ్య మగుచున్నది. నీ వడిగిన ప్రశ్నమునకు సంక్షేపముగ ప్రత్యుత్తర మిచ్చెదను-పంచేంద్రియములనుండి, మనస్సునుండి, అతీతానాగతములనుండి ముక్తుడైనవాడు సుఖి అనబడును.

ధృత:— చతుర్వేదములను, పంచమమగు ఆఖ్యానము నెరిగిన పంచవేదులు కొందరున్నారు; కొందరు ద్వివేదులు; కొందదు ఏక వేదులు.వీరిలో శ్రేష్ఠుడెవడు? బ్రాహ్మణు డెవడు?

సనత్- వేద్యమును (ప)పంచమును), ఏకమగు దానిని (బ)హ్మమును) ఎరుగక వేదమునకు బహుత్వము కల్పించిరి. అనగ వేదము లన్నియు అద్వితీయుడును, సత్యరూపుడునగు వానిని తెలుసుకొనుటకు మార్గములు. వేదస్వరూప మిట్టిదని తెలియక జనులు వేదాధ్యయన మొనరించి తాము ప్రాజ్ఞుల మని భావించు కొనుచుందురు; ఫలమందు లోభముకలిగి కాన యజ్ఞాధ్యయనముల నొనరింతురు. సత్య లక్షణమగు బ్రహ్మమునుండి ప్రచ్యుతులైన వారియొక్క సంకల్పములు వ్యర్థములగుచున్నవి; అందుచే కర్మములు విస్మృతము లగు చున్నవి. పంచవేది చతుర్వేది మొదలైనవారు బహు పాత

కులేగాని బ్రహ్మవేత్తలుకారు. బ్రాహ్మణుడనగ సత్యమునుండి తొలగనివాడు. వేదములు స్వచ్ఛంద వృత్తిచే బ్రహ్మమందు ప్రమాణము లగుచున్నవి. కావున వేదవిదులు వేదము నభ్యసించి పరమాత్మ స్వరూపమును కనుగొనుదురే గాని వేద్యమగు ప్రపంచ స్వరూపమును కనుగొనరు. వేదములు పరబ్రహ్మము యొక్క స్వరూపమును తెలుపలేవు. వానిని కనుగొనునట్టి మార్గములనే తెలుపగలవు; ఏలన, జడస్వరూపములగు వేద్యములచేత సంవిద్రూపము తెలియబడదు. సంవిద్రూపమగు పరమాత్మ నెరిగినవాడే సత్యమును, వేద్యమగు ప్రపంచమును ఎరిగిన వాడగుచున్నాడు. వేదముల నెరిగినవాడు వేద్యమును మాత్రమే ఎరిగినవాడు. వాచామగోచరమగు బ్రహ్మము వేదములకే విషయము కానప్పుడు వేద విదులు వానినెట్లు తెలుసుకొనగలరు? పాడ్యమినాటి చందురుని కనుగొనుటకు చెట్టుకొమ్మ ఎటు హేతువగునో (చెట్టు కొమ్మపైనున్న పాడ్యమి చందుని రేఖను జూచి చంద్రుడని తెలుసు కొనుచెట్లో) అట్లే పరమాత్మ స్వరూపమును తెలుసుకొనుటకు వేదములు హేతువులగుచున్నవి. జాత్యాదికమును వర్జించి, బాల్య పాండిత్యాదులను వదలి, పరవస్తువును కనుగొనినవాడే బ్రాహ్మణుడు. అట్టివాడు దేహేంద్రియాదులు ఆత్మజ్ఞానమున కవరోధములని గ్రహించి, విషయములకు వశ్యుడు గాకుండ నిలచి, ఉపనిషత్తుల సాహాయ్యమున స్వాత్మను, పరమాత్మను కనుగొనును. సర్వసంగ పరిత్యాగమే ఆత్మదర్శన కారణము. కావున మను

ాడు తూష్ణింభూతుడై యుండవలెను; మనస్సుచేతకూడ స్మరించకూడదు;అట్లున్నయెడల హృదాకాశమున బ్రహ్మము లభ్యమగును. అంతట తమస్సు అను నదియొక్క- అవలియొడ్డు నకు చేరినవాడగును. మౌనము వలననే, తూష్ణింభావము వల ననే మునియగును. అరణ్యమున నివసించువాడు మునిగాడు. అక్షరమగు బ్రహ్మము నెరిగినవాడు బ్రాహ్మణుడు. సర్వార్థ ములను వ్యాకరించుటవలన బ్రహ్మమే వైయాకరణశబ్ద వాచ్యుడు; శబ్దములలో ఒక భాగమును వ్యాకరించినవాడు వైయాకరణుడుకాడు. సత్యమందు ప్రతిష్ఠితుడైనవాడు లోక ములయొక్క- ప్రత్యక్షదర్శి, సర్వదర్శి, సర్వవేత్త, విద్వాం సుడు. సత్యమందువలెనే జ్ఞానమందు ప్రతిష్ఠితుడై యున్న వాడు వేదాంత విచారణముచే బ్రహ్మము నెరుగును.

ధృత :— కార్య ప్రపంచమందు సుదుర్లభమగు బ్రహ్మమును గురించి నా కింకను చెప్పవలెను.

సనత్ :— త్వరపడుచున్నవానికి బ్రహ్మము లభ్య ముకాదు. నిశ్చయాత్మికమగు బుద్ధియందు సంకల్పవికల్పా త్మక మనస్సును లీన మొందించి నపుడి విద్య లభ్యమగును. అంతట మనుజుడు మర్త్యభావమును త్యజించును.

ధృత :— బ్రహ్మచర్యమనగ వేదమం దెట్లు చెప్ప బడినది?

సనత్ :-ఆచార్యుని సమీపించి, శుశ్రూషాదిక మాచ రించి, బ్రహ్మచర్య మొనర్చి ఇహలోకమున పండితులైన

వారు దేహమును వదలిన పిమ్మట సత్కాది లక్షణముగ పరమాత్మను పొందుదురు. ఈ లోకమందు కామములను జయించి, బ్రహ్మస్థితి కొరకై ద్వాదశ్రములను సహించి, ముండ గడ్డినుండి ఇషీకను (కొడను) వేరుచేయునట్లుగ ధీరస్వభావముతో ధీరులు దేహమునుండి ఆత్మను వేరుచేయుదురు. నశ్వరమగు దేహమునకే తలిదండ్రులు కారకులు, ఆచార్యుడు సత్యమును అమృతమును అగు జన్మమును కలిగించును. గురువుచేసియున్న ఉపకారమును స్మరించుచు వానికి అభివాదన మొనర్చవలెను; అతడు చెప్పినట్టిది జాగరూకముగ వినవలెను. ఇట్లు శిష్యవృత్తిక్రమముచే శుచియైన వానికి విద్య అలవడును. ఇది బ్రహ్మచర్యముయొక్క ప్రథమపాదము. గురువు విషయములో ప్రవర్తించినట్లు గురుపత్నియందు, గురు పుత్రునియందు ప్రవర్తించవలెను. ఇది ద్వితీయపాదము.

ఆచార్యుడొనరించిన ఉపకారమును గుర్తెరిగి, వానిచే తనయందు స్వాభావిక సచ్చిదానందాద్వితీయ బ్రహ్మ ముత్పాదింపబడెనని భావించుచు, వానియందు హృష్టబుద్ధితో నుండుట తృతీయపాదము. మనఃప్రాణకర్మనకాయములచే ఆచార్యునకు ప్రియ మొనరించుట చతుర్థపాదము. ఆచార్యునిచే విద్యలో నొక పాదము లభించును, సిద్ధబుద్ధిచే నొక పాదము, కాలవశముచే నొక పాదము, శాస్త్రముచే అనగ సబ్రహ్మచారులచే నొకపాదము లభించును. ఎవనికి జ్ఞానాదిగుణములు రూపమై యుండునో, షడ్వర్గ త్యాగములు మొదలైనవి బలముగ నుండునో అట్టివానికి ఆచార్యోపదేశ ఫలితము

కలుగును. గురు సన్నిధియందు శుశ్రూషాద్యాచరణమువలన కలుగుచున్న బ్రహ్మచర్యము, బ్రహ్మార్థయోగముచే ఆత్మ యొక్క సచ్చిదానందాద్వితీయబ్రహ్మైక్యత్వమును సంపాదించుచు ఫలించును. బ్రహ్మచర్యద్వారమునచే దేవతలు దేవత్వ మొందిరి. మరికొందరు ఋషిత్వ మొందరు; ఇంక కొందరు - గంధర్వులు అప్సరసలు మొదలైనవారు రమణీయతరు రూప మొందిరి; దీనివలననే సూర్యుడు దీప్తిమంతుడయ్యెను. ఆకాంక్షితమగు అర్థమును బ్రహ్మచర్యముచే సంపాదించవచ్చునని గ్రహించి దేవాదులు ఆయా భావములను ఆకాంక్షించి వాటిని బ్రహ్మచర్యముచేతనే సంపాదించుకొనిరి. యజ్ఞాది కర్మ నిమిత్తములగు లోకములు అంత మొందునట్టివి. జ్ఞానముచేతనే నిత్యమగు తేజస్సును సంపాదింప శక్యమగును. దీనిని పొందుటకు జ్ఞానమార్గము తప్ప మరియొక మార్గములేదు.

ధృత:- జ్ఞానముచే లభ్యమగు బ్రహ్మము యొక్క రూప మెట్లుండును? అది శుక్లమా కృష్ణమా లోహితమా శేక మరియొక వర్ణము కలిగియున్నదా?

సనత్ :- అది శుక్లకృష్ణాదిరూపములు కలిగియున్నట్లు కనుబడును. కాని పంచభూతాత్మకమగు రూపము నది ధరించదు. అది రూపరహితము. అది యజుర్వేదాదులందు అలభ్యము. సత్త్వాదిగుణములు కలిగిన మహాచరిత్రము నాచరించువాని యొక్క ఆత్మయందు లభ్యము. ఇట్టి బ్రహ్మము సత్వ

పరిపూర్ణము; కావున దానిని వారింప నలవికాదు. అది తమ స్సునకంటె భిన్నమైనది. అది జగద్వినాశ కాలమందు సర్వత్ర లభ్యమగును. అది అణువుకంటె అణుతరమైనది. గొప్పదగు పర్వతము కంటె గొప్పది. అట్టి బ్రహ్మమునం దీ జగత్తు ప్రకాశ మొందుచున్నది. జ్ఞానయోగమువలన ఆత్మవేత్త ఈ విషయమును తెలుసుకొనును. బ్రహ్మమందు సకలమగు జగత్తు ప్రతిష్ఠితమై యున్నది. దీని నెరిగినవాడు అమృతు డగును.

శోకకోపలోభకామ మానములు, నిందాపరత్వము, ఈర్ష్యామోహములు, విదిత్స, స్నేహము, అసూయ, జుగు ప్సత, ఈ 12 మహాదోషములు ప్రాణనాశకములు. వీనిలో నొక్కొక్క దానిచేతనే ఆవిష్టులై మనుష్యులు మూఢులగు చున్నారు. స్పృహయాళువు, ఉగ్రుడు, పరుషవచనుడు, వదాన్యుడు (అతిభాషి), క్రోధి, వికత్థనుడు ఈ ఆరుగురు నృశంస ధర్మాలు. వీరు ప్రయోజనమును పొందియు ఇతరులను గార వించరు. సంభోగేచ్ఛకలవాడు, విషయుడు, అతిమాని, ఇచ్చి గొప్పలను చెప్పుకొనువాడు, కృపణుడు, దుర్బలుడు, బహుపశంసి (ఆత్మస్తుతిపరుడు), వనితాద్వేషి - ఈ ఏడుగురు పాపశీలురగు నృశంసులు. ధర్మము సత్యము తపము దమము అమాత్సర్యము లజ్జ తితిక్ష అనసూయ ధ్యానము శ్రుతము ధృతి టీమ ఈ 12 బ్రాహ్మణుని యొక్క మహావ్రతములు. ఎవనికి ఈ పన్నెండు గుణములుండునో వాడు ఈ భూమినం తను పరిపాలించగలడు. వీనిలో ఏ రెండుమూడుగాని గుణ

షములు కలవానికి స్వకీయమైన దేదియు నుండదు. దమము, త్యాగము, అప్రమాదము వీనియందు అమృతమున్నది. పరదోష కీర్తనము బ్రాహ్మణునకు తగినదికాదు. దానివలన నరకమే సంభవించును. మదము అష్టాదశ దోషములుకలది. అవి-లోక ద్వేషము, ప్రాతికూల్యము, అభ్యసూయ, మృషావచనము, కామక్రోధములు, పారతంత్ర్యము, పరీవాదము (పరదోషకీర్తనము) పైశునము, అర్థహాని, వివాదము, మాత్సర్యము, ప్రాణిపీడనము, ఈర్ష్య, మదము, అతివాదము, సంజ్ఞానాశము, అభ్యసూయత.

సౌహృదమందు 6 గుణములున్నవి - స్నేహితునకు ప్రియము కలిగినపుడు హర్షించుట, అప్రియము కలిగినపుడు వ్యథనొందుట, ఇవ్వతగినది కాకపోయినను స్నేహితు డడిగిన దానిని ఇచ్చుట, ఇచ్చిపుచ్చుకొనినవాని యింట నుండకుండుట, మిత్రులచే సంపాదించబడిన ధనమును గాక స్వకర్మార్జిత ధనమునే అనుభవించుట, మిత్రహితార్థము స్వకీయశ్రేయస్సును విడచుట. ఇట్టి గుణములను కలిగి సత్త్వప్రధానుడైయున్న గృహస్థుడు తనయొక్క పంచేంద్రియములను వాటి విషయములను డీమరలించగలుగును. ఇంద్రియములను వాటి విషయములనుండి నివర్తింపజేసియు తీవ్రవైరాగ్య భావమును పొందలేనివాడు సత్త్వప్రచ్యుతు డగుటచే సంకల్పముచే ఊర్ధ్వగతులనే పొందును. సత్యసంకల్పుడగు యోగికి సంకల్ప మాత్రమునసే యజ్ఞాదుల నొనరించ శక్యమగుచున్నది. (శ్రీహరిని బుషి నూతిలోనికి ద్రోయబడియు అక్కడనే

ఉండి సంకల్పబలముచే యజ్ఞ మాచరించి దేవతల నక్కఱదీ
రావించెను.)అసంకల్పరూపమును నిర్గుణమునగు ఆత్మ సంకల్ప
సిద్ధుడగు పురుషునిపై ప్రభావము కలిగియుండును. అనగ
సంకల్ప విశేషముచే సగుణబ్రహ్మము నెరిగిన వానికి అసంక
ల్పము కలుగును. అంతట నిర్గుణబ్రహ్మ మవగతమగును. ఈ
యోగమంను,ఈశాస్త్రమందు సర్వము ప్రతిష్ఠితమైయున్నది.
దీనిని గురువువలన తెలిసికొనినవారు అమృతులగుదురు. దీనిని
గాక ఇతరములగు విషయములను చెప్పెడి శాస్త్రములు
వాచోవికారములు మాత్రమే. హోమయజ్ఞాదులచే, కర్మను
లచే సత్యమును జయింప సాధ్యము గాదు. ఇట్టి కర్మముల
నొనరించువారు అంత్యకాలమున సంతోష మొందరు. ఒంట
రిగ నుండి తూష్ణీంభావమున ఉపాసన మొనర్చవలెను. మన
స్సునచేకూడ చేష్టింపగూడదను. ఇట్లుండుటామ వేదములందు
చెప్పిన ఆరోపవ్యాప్తిప్రశాపవాదక్రమమున బ్రహ్మతాదాత్మ్య
మొందును. బ్రహ్మము శుక్రము, శుభ్రము, మహాజ్యోతి,
మహాదృశము, దానిచేతనే సూర్యుడు ప్రకాశించుచున్నాడు.
అట్టి సనాతనమగు బ్రహ్మమును యోగులు కనుగొందురు.
శుక్లమగు (శుద్ధమగు) బ్రహ్మమునుండి హిరణ్యగర్భుడను
పేరుగల బ్రహ్మకలిగెను. అతడు విరాట్రూపమున వృద్ధిజెం
దెను బ్రహ్మము ఇతరములగు జ్యోతిస్సులను అవభాసింప
జేయును; తాను మాత్రము ఇతరజ్యోతిస్సుల సాహాయ్యము
గొని ప్రకాశింపడు. బ్రహ్మము స్వయంభాసకము. దేశకాల
వస్తువులచే అపరిచ్ఛిన్నుడగు పరమాత్మ పూర్ణశబ్దవాచ్యుడు.

అట్టి పూర్ణరూపుడగు వానినుండి ఉద్భవుడగు జీవుడుకూడ పూర్ణశబ్దవాచ్యుడే. దేహేంద్రియాదులనుండి విడదీయబడినపుడు జీవశబ్దవాచ్యుడగు ప్రత్యగాత్మ పూర్ణశబ్దవాచ్యుడగుచున్నాడు. పూర్ణమునుండి పూర్ణమును తీసివేయుగ మిగులునది పూర్ణమే. కావున పరమాత్మయు జీవాత్మయు ఏకరూపులు. సృష్టిలో మొదట జలము మొదలుగాగల పంచభూతములు, తరువాత వానినుండి స్థూలదేహాదికము సృజించబడినది. దేహమందు అంతరిక్షరూపమైన హృదయాకాశమందు జీవాత్మపరమాత్మలు కలరు. వీరిద్దరు ద్యావాపృథువులను భరింతురు. స్వాభావికమగు చిత్సదానందాద్వితీయబ్రహ్మతత్త్వమెరుగక జీవుడు దేహాతాదాత్మ్య మొందును. పరమాత్మ మాత్రము స్వాత్మరూపమున ఉండును. దేహమందున్నట్టి అజరామరమగు పూర్ణానందాత్మబ్రహ్మమును యోగులు కనుగొనుదురు. ఈ బ్రహ్మమునకు సదృశమగు రూపము మరియొకటిలేదు. దీనిని కంటితో కనుగొనలేము; మనీషచే,మనస్సుచే,హృదయముచే జనులుకనుగొని అమృతులగుదురు. కర్మజ్ఞానేంద్రియములు పదియు, మనస్సు, బుద్ధి వీ ఆ దేవునిచే రక్షితములై యుండగ సంసారి అను భ్రమరము విషయరూపమగు మధువు ననుభవించుచు ఘోరమగు సంసారమందు పడుచున్నది. భ్రమర మర్ధమాసమున మధువు నుపార్జించి అర్ధమాసమున భక్షించుచున్నది. అట్లే సంసారి అను భ్రమరము ఈశ్వరకల్పితమును పూర్వజన్మోపార్జితము నగు కర్మఫలమును ఈ జన్మమం దనుభవించుచున్నది.

రెక్కలులేని ఈ మధుభక్షకులు జ్ఞానమను రెక్కల నొంది హిరణ్యపర్ణమగు (వేదరూపములగు పర్ణములు కలిగిన, అశ్వత్థమును చేరి (బ్రాహ్మణ్యమొంది) పక్షులై ఎగిరిపోవుదురు (ముక్తులగుదురు). సమాధి నొంది అపానమును ప్రాణమందుపసంహరించి, ప్రాణమును (చంద్రరూపుడగు) మనస్సునందుపసంహరించి స్వాభావిక సచ్చిదానందబ్రహ్మరూపమున ఉండవలెను. పరమాత్మయగు హంస సలీలరూపమగు సంసారమున ఒక పాదముపై నిలచియున్నపుడు జీవాత్మ ఉండును. ♦ ఆ పాదము నుత్తేపించినపుడు మృత్యువు తొలగిపోయి పరమాత్మయే మిగులును. అంగుష్ఠమాత్రుడగు పురుషుడు లింగ శరీర యోగమున నిత్యము సంసారము నొందుచుండును. స్థూలసూక్ష్మదేహాద్వయాభిమానముచే జనులు మూఢులై, విరాజమానమై యున్నను, ఆత్మను తెలుసుకొనలేకున్నారు. సర్పములు బిలములందుండి పైకివచ్చి విషప్రదాన మొనరించి జనులను భయమొందించి మరల బిలములకు పోవునట్లుగ, శ్రోత్రాదీంద్రియములు విషయ ప్రదానముచే జనులను మోహింపజేసి మరల శ్రోత్రాదిగహ్వరములను పొందుచుందును. విషయాభిభూతులైనవారు మరల మరల సంసారము నొందుచుందురు. శమదమాది సాధనములు కలవారికిని అవి లేని వారికిని ఆత్మస్వరూపము సాధారణమే. కాని అట్టి సాధ

♦ హంసలోకపాదమును ముడిచి ఒక పాదముపైననే సాధారణముగ నిలచియుండును. ముడిచియున్న పాదము పరమాత్మ. నిలచియున్న పాదము జీవుడు.

నములు కలవారు ఆత్మస్వరూపము నెరుగజాలుదురు. తది తరు లెరుగలేరు. ఇహలోక పరలోకములను రెండింటిని బ్రహ్మవిద్య వ్యాపించి యున్నది. అందుచే కర్మముల నొనరించినను, ఒనరించకున్నను, బ్రహ్మవేత్త కర్మముల నొనరించిన ఫలమొందును. కర్మములట్లు, బ్రహ్మవిద్య మర్త్య భావము నొందించదు. ప్రజ్ఞానమని చెప్పబడు బ్రహ్మమును ధీరులు పొందగలరు. పావకునియందు సర్వము దహింపబడినట్లు, ఆత్మను పరమాత్మగ నెరిగియున్నవానియందు సర్వము సంపన్నమై యుండును. అట్టివాని ఆత్మ ఇక్కడ నష్టమొందదు. అనగ విద్వాంసు డిక్కడనే బ్రహ్మమైయుండి తరువాతకూడ అట్లే నుండును. అట్టివాని ప్రాణము లుత్క్రాంతి నొందవు. ఎవడు అహర్నిశము తానే బ్రహ్మమని భావించుచుండునో వానికి మృత్యువులేదు. అట్టివా డెల్లపుడును అమృతుడు గావున మృత్యువు లేని వానికే అమృతత్వము సంభవించినదని చెప్పబడినది, పరమాత్మయొక్క రూపము దర్శన విషయము కాదుగాని విశుద్ధసత్త్వుడైన మనీషి మనస్సుతో గ్రహించును. సర్వభూతములందున్న ఆత్మను, ఏకము అద్వితీయమునగు ఆత్మను గ్రహించినవానికి దుఃఖ మెట్లుండును! జలాశయము గొప్పదైనను, అందెంతవరకు నీరు పట్టునో అంతవరకే అది జలమును గ్రహించును. మిగిలిన నీరువలన దానికి ప్రయోజనములేదు. అట్లే బ్రాహ్మణునకు సర్వభూతములందు ప్రయోజన ముండదు- అట్టివాడు ఆత్మారాముడై యుండును. తానే తండ్రినయ్యు, కుమారుడ

ననియు, తాతననియు,నీవు అనునది లేదనియు,భూతభవిష్యద్వ్యర్థ మానములు లేవనియు, అజరము అమరము నగు ఆత్మ సర్వ ప్రతిష్ఠమనియు బ్రహ్మవేత్త భావించి యెల్లపుడు పరిసన్నుడై యుండును. సూక్ష్మరూపుడును దివ్యచక్షుష్కుడునగు ఆత్మ అందరియొక్క హృదయదేశమున జాగరూకముగ నుండును."

ఈ విధముగ సనత్సుజాతుడు ధృతరాష్ట్రున కుపదేశించి విదురాదులచే పూజితుడై వెడలిపోయెను.ఈ బోధనల నన్నిటిని వినియు ప్రజ్ఞాచక్షువగు ధృతరాష్ట్రుడు తన కుమారునియందు మమకారమును వీడలేదు.

యుద్ధపర్వము

మరునాడు సభలో సంజయుడు వాసుదేవ ధర్మరాజాదుల సందేశమును వినిపించెను. పాండవుల బలాబలములను కౌరవుల బలాబలమును తెలుసుకొని భీమునివలన తన కుమారుల కెక్కువ భయమున్నదని గ్రహించి ధృతరాష్ట్రుడు పాండవులతో సంధిచేసుకొనుమని తన కుమారునకు చెప్పెను. కాని సూదిమొన ఆనినంత ప్రదేశమును కూడ తాను పాండవుల కీయనని దుర్యోధనుడు చెప్పెను. తనకు 11అక్షౌహిణుల బలమున్నదనియు పాండవులకు 7 అక్షౌహిణుల బలమే ఉన్నదనియు కావున వారలవలన భయములేదనియు దుర్యోధనుడు తండ్రికి ధైర్యము చెప్పెను. సంజయుడు తాను తెచ్చిన సందేశమును చెప్పుచు మధ్యలో పాండవుల ప్రభావమును స్మరించి భయమొంది విసంజ్ఞుడయ్యెను. మరల వెంటనే తేరుకొని

ధనంజయుని పరాక్రమాదులను వర్ణించెను. కాని కర్ణుడువారి నందరను జయించగలనని అభయమిచ్చెను. ఎవరును లేనపుడు ధృతరాష్ట్రుడు, కురుపాండవులకు యుద్ధము వచ్చినపుడు ఎవరు గెలుపొందగలరని, సంజయుని ప్రశ్నించెను. ఒంటరిగ నున్న పుడు చెప్పినయెడల ధృతరాష్ట్రుడు తనపై అసూయ చెంద వచ్చునని భావించి వ్యాసుడు గాంధారి మొదలైనవారు వచ్చిన తరువాత "కృష్ణుడు సర్వలోక మహేశ్వరుడనియు, అత డేపక్షమున నున్న ఆ పక్షము జయించుననియు, అతడు భూభారమును తగ్గించుటకై అవతరించిన నారాయణుడ నియు" సంజయుడు చెప్పెను. తరువాత ధృతరాష్ట్రుడు గాంధారియు దుర్యోధనునకు హితము చెప్పిరిగాని అదివాని తలకెక్కలేదు.

కృష్ణుడు పాండవపక్షమున రాయబారమును నడపు టకు ధృతరాష్ట్రుని యొద్దకు వచ్చినపుడు తన కుమారుడు తన మాట వినుటలేదనియు, వానిని మందలించవలెననియు ధృత రాష్ట్రుడు కృష్ణునితో చెప్పెను. కృష్ణుడును సభలోనివారు కొందరును దుర్యోధనునికి హితము చెప్పిరికాని అతడు పాండ వులకు భూమిని పంచి యిచ్చుట అసంభవమని కృష్ణుని నిందిం చెను. కృష్ణునకు కోపమువచ్చి దుర్యోధనాదులను పాశబద్ధు లను చేసి పాండవులకు సమర్పించుమని ధృతరాష్ట్రునకు చెప్పెను. కృష్ణుడు క్రిద్ధుడగుట చూచి ధృతరాష్ట్రుడు భీతుడై వెంటనే గాంధారిని పిలువనంపెను. ఆమెవచ్చి కుమా రునకు హితము చెప్పెనుగాని అతడు వినకపోవుటయే గాక

కృష్ణునే బంధించవలెనని ఆలోచించుచుండెను. కృష్ణు డపుడు తాని సభలో ఒంటరిగ లేననియు, తనయందు పాండవులు, సిద్ధులు, సాధ్యులు మొదలైనవారందరు కలరనియు చెప్పగ వాని శరీరమున సూర్యచంద్రాదులు సమస్త లోకాధీశులు కనుబడిరి. భయంకరముగు వాని విశ్వరూపమును గాంచి భీష్మ ద్రోణ విదుర సంజయులు, సభయందున్న ఋషులు తప్ప, మిగిలినవారందరు భయముచే కనులు మూసుకొనిరి. ఈ అద్భుతమును విని ధృతరాష్ట్రుడు విశ్వరూపమును కనుగొను శక్తి తన కిమ్మని కృష్ణుని ప్రార్థించెను. కృష్ణుడు వానికి దివ్య దృష్టిని ప్రసాదించగ అతడు చూడగలిగెను, కృష్ణుడు విశ్వ రూపము నుపసంహరించిన తరువాత ధృతరాష్ట్రుడు యథా పూర్వముగ నుండెను. ఇట్టి అద్భుతదృశ్యమును చూచియు, తన కుమారుడు తాను చెప్పినట్లు వినుట లేదనియు, తాను చేయగలిగిన దేమియు లేదనియు ధృతరాష్ట్రుడు కృష్ణునకు చెప్పెను.

యుద్ధమైన పిమ్మట పరస్పరప్రీతితో మెలగవలెన నియు, వాగ్యుద్ధ మొనరించుచున్నపుడు ఒకరినొకరు చంపు గొనగూడదనియు యుద్ధారంభసమయమున ఇరుపక్షములవారు సమయముల నొనర్చుకొనిరి. ధృతరాష్ట్రుని కోరికపై వ్యాసుడు సంజయున కిచ్చిన దివ్యదృష్టి దుర్యోధనుడు మర ణించువర కుండెను. యుద్ధమం దెక్కువగ కౌరవ పక్షము మరణించుచున్నట్లు ఎప్పటికప్పుడు సంజయుడు చెప్పుచుండగ అత డెల్లప్పుడును పాండవుల విజయమునే చెప్పుచుండునని

ధృతరాష్ట్రుడు వానిని నిందించెడివాడు. తన పుత్రశతము హతమైనదని విని ధృతరాష్ట్రుడు మూర్ఛనొందెను. వానికి స్మృతి వచ్చినతరువాత విదురుడు వ్యాసుడు వానికనేక ధర్మములను చెప్పిరి. కొంతసేపటికి ధైర్యము తెచ్చుకొని యుద్ధ భూమికి గాంధారీ సహితుడై ధృతరాష్ట్రుడు వెళ్ళి హతులైన తనవారి నందరను స్పృశించి విలపించెను. ధృతరాష్ట్రునకు తన పుత్రశతమును చంపిన భీమునిపై కోప మెక్కువగ నుండుటచే వానిని క్షమించలేక తన కౌగిలిలో పట్టి వానిని చంప జూచినపుడు కృష్ణుడు వాని భావమును కనుగొని అయస భీమవిగ్రహమును వాని ఎదుటపెట్టి భీమున కపాయములేకుండ చేసెను.

పాండవులతో నివసించుట

భీష్ముడు మరణించిన పిమ్మట ధర్మరాజు శోకావిష్టుడై గంగాతీరమున వ్యాధవిద్ధమైన గజమువలె పడిపోయినపుడు ధృతరాష్ట్రుడు వాని నోదార్చెను. ధర్మజుడు పట్టాభిషిక్తుడైన తరువాత రాజుగారి తండ్రికి జరుపవలయు మర్యాదల నన్నిటిని అతడు జరుపుచుండగ ధృతరాష్ట్రుడు సంతుష్టుడై కాలము గడుపుచుండెను. కాని భీముడు అవకాశము దొరికినపుడు ధర్మరాజునకు తెలియకుండ ధృతరాష్ట్రుని, అతడు వినునట్లుగ, నిందించుచుండెడివాడు. వీని నిందలనోర్వలేక 15 సంవత్సరములైన తరువాత ధృతరాష్ట్రుడు వనమున కేగ సంకల్పించెను. ధర్మరాజు మొదట ఒప్పుకొనక, తాను కూడ రాజ్యమును త్యజించి యుయుత్సునకు పట్టము గట్టిన

ననెను, కాని చివరకు ఒప్పుకొనెను. అపుడు ధృతరాష్ట్రు డనేక ధర్మములను ధర్మజున కుపదేశించి పౌరజానపదులను రావించి తాను వనవాసమున కేగుటకు వారి అనుమతిని కోరెను. వారు కడు దుఃఖించి వారి పక్షమున మాట్లాడుట కొక బ్రాహ్మణుని ప్రతినిధిగ పెట్టిరి. అత డిట్లు పలికెను - "మీ వంశము వారు తండ్రులవలె మమ్ములను పరిపాలించిరి. దుర్యోధనుడు కూడ మమ్ములను బాగుగ పరిపాలించెను. పాండవులు ధర్మాత్ములు. వారి పరిపాలనములో మాకు లోపముండదు. నీవు వనవాసమున కేగుట మాకు దుఃఖకరమైనను వ్యాసవాక్యములు మాకు శిరోధార్యములు కావున మేము అనుమతించుచున్నాము" వనవాసమున కేగుటకు ముందు తాను భీష్మాదులకు ఉదక ప్రదాన మొనరించుచునియు, బ్రాహ్మణులకు దానముల నిత్తునని యు, అందులకు ధనము కావలయునని యు ధృతరాష్ట్రుడు చెప్పినపుడు యుధిష్ఠిరుడు సంతోషముతో నంగీకరించెను. భీముడు మొదట ఒప్పుకొనలేదుగాని చివరకు అన్నగారి మాటలకు బద్ధుడై ఒప్పుకొనెను. బ్రాద్ధాములొనర్చి బ్రాహ్మణులకు అమూల్యములగు రత్నాభరణాముల నిచ్చి గాంధారీకుంతీ విదుర సంజయాదులచే పరివృతుడై వృద్ధుడగు ధృతరాష్ట్రుడు,ధర్మరాజు విలపించుచుండగ, వనమున కేగెను. వనమున జటాజినధారుడై త్వగస్థిభూతుడై,కృష్ణ-సూంసుడై ధృతరాష్ట్రుడు, తీవ్రమగు తపమాచరించెను. అతడా స్థితియు ండగ నారద పర్వత దేవల వ్యాసాది ఋషులు వానినిమాడ వచ్చిరి. నిజతపోమహిమచే ధృతరాష్ట్రుడు దగ్ధకిల్బిషుడై

మూడు సంవత్సరములలో గాంధారీసహితుడై కుబేర భవన మును చేరునని నారదుడు చెప్పెను. ఒకసారి యుధిష్ఠిరాదులు వచ్చి ధృతరాష్ట్రాదులను వనమున సందర్శించిరి. ఆ సమయ మున వ్యాసు డిక్కడికు వచ్చి తన కుమారునకు నిర్వైరత, సత్యము, అక్రోధము కలిగినవా అని ప్రశ్నించి తెలుసుకొని, వాని తపస్సమృద్ధికి సంతసించి, మాండవ్య శాపమున యముడు విదురుడుగను,యమాంశమున ధర్మరాజును జన్మించి రని చెప్పి, అక్కడ నున్నవా రందరకు మృతవీరులను చూపించి, ఈ దృశ్యమును చూచుటకు ధృతరాష్ట్రునకు దివ్యదృష్టి నిచ్చెను. శరీరములు కర్మముల వలన కలుగు ననియు, చేసిన కర్మములు క్షయమొందనంత వరకు మనుజుని స్వరూపము నిలిచియుండునని యు, క్షీణకర్మమైన తరువాత మనుజుడు మరియొక రూపమును పొందునని యు వ్యాసుడు చెప్పి, ఈ కారణమున మృతవీరులను రావించుటకు శక్యమైన దని చెప్పెను.

కొంతకాలము ధృతరాష్ట్రు డిట్లుండగ ఒక దినమున కార్చిచ్చు వనమును చుట్టుముట్టెను. అగ్నిసమీపించుచుండగ నిరాహారుడై తప మొనరించుచున్న ధృతరాష్ట్రు డక్కడ నుండి వెడలిపోకేక తాను గాంధారీ కుంతీసహితుడై దహింప బడుదుననియు, మృత్యువు తన కీ సమయమున అనిష్టము కాదనియు చెప్పి సంజయుని దూరముగ పొమ్మనెను. సంజ యుడు వెడలిన తరువాత ధృతరాష్ట్రు డింద్రియ గ్రామమును నిరోధించి యోగయుక్తుడై కాష్ఠసదృశుడై యుండెను.

వనాగ్నిపరివేష్టించి ముగ్గురను దహించెను. ధృతరాష్ట్రుడు గంధర్వరాజై భార్యాసహితముగ తన లోకమునకు పోయెను. కుంతీదేవి మరుద్గణములలోని వాడగు పాండురాజు సన్నిధికి పోయెను. పూర్వము నాగాయుత బలుడై అనాథునివలె వనాగ్నిలోపడి ధృతరాష్ట్రుడు మరణించెనని విని యుధిష్ఠిరుడు విలపించి. యుయుత్సుని ముందిడుకొని తత్తాలోచిత ములగు కర్మములను చేసెను.

దుర్యోధనుడు

ధృతరాష్ట్ర గాంధారులకు కలిగిన నూరుగురు పుత్రులలో జ్యేష్ఠుడు దుర్యోధనుడు. వీనితో యుద్ధ మొనరించుట కష్టము, కావున ఇతడు దుర్యోధనుడను పేరొందెను. బాగుగ యుద్ధమొనరించువా డగుటచే వీనికి సుయోధనుడను నామ ముకూడ కలదు. పుట్టినవెంటనే ఇతడు రాసభ శబ్దసదృశ మగు శబ్దముతో నేడ్చెను. అత డేడ్వగ ఖరములు, గోమా యువులు ప్రతిభాషించెను; తుపానుగాలి వీచెను; దిశలు నిప్పి మిత్తముగ దహించుకొనిపోయెను. ఇట్టి దుశ్శకునములను చూచి బ్రాహ్మణులను, భీష్మవిదురులను ధృతరాష్ట్రుడు పిలి పించి ఇట్లనెను. "కులవర్ధనుడు, జ్యేష్ఠుడు నగు యుధిష్ఠిరుడు స్వకీయగుణములచేతనే రాజ్యమును పొందెను. వాని తరు వాత దుర్యోధనుడు పుట్టినందున వీనికూడ రాజగుట కవ కాశమున్నది. ఇప్పుడు కలుగుచున్న దుర్నిమిత్తములను పరీ క్షించి వీనికానున్నదో నాకు చెప్పవలెను." అపుడు విదురా దులు, బ్రాహ్మణులును ఇట్లు చెప్పిరి. "వీడు కలాంతకార కుడు, వీని నొక్కని విడచి కులమునకు, జగమునకు క్షేమము కల్పించుము" "త్యజేదేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్, గ్రామం జనపదస్యార్థే హ్యాత్మార్థే పృథివీం త్యజేత్" కులముకొరకు ఒక్కనిని త్యజించవలెను, గ్రామ హితము కోరి కులమును త్యజించవలెను, జనపదము కొరకు గ్రామమును త్యజించవలెను. ఆత్మకొరకు పృథివినే త్యజించవలెను; అని శాస్త్రము చెప్పుచున్నది. కావున

వీనిని పరిత్యజించవలెను." పుత్రప్రేమచే ఈ వాక్యములను ధృతరాష్ట్రు డంగీకరించలేదు.

చిన్నతనమునుండి పాండవులందు, విశేషముగ భీముని యందు దుర్యోధనునికి స్పర్ధ, ద్వేషము కలదు. భీముని చంపుటకు కలి అంశమున పుట్టిన దుర్యోధను డనేక ప్రయత్నము లొనరించి విఫలు డయ్యెను. అస్త్రవిద్యా ప్రదర్శనమందు అర్జునునితో సమానముగ కర్ణు డస్త్ర ప్రదర్శన మొనరించినపుడు అర్జునునితో సమానుడగు వానిని కనుగొనినందులకు దుర్యోధను డమితముగ సంతోషించి వానిని అంగరాజ్యాభిషిక్తుని చేసెను.

గురుదక్షిణగ ద్రుపదునిపట్టితీసికొని రమ్మని ద్రోణుడు కోరినపుడు దుర్యోధనాది కౌరవులు ముందు బయలుదేరి పాంచాలుర చేతిలో దెబ్బతిని వెనుకకు మరలిరి. జ్యేష్ఠుడును, ధృతిస్థైర్యార్జవాదిగుణయుక్తుడు నగునట్టి యుధిష్ఠిరుని ధృతరాష్ట్రుడు యువరాజుగ చేసినతరువాత పాండవు లన్ని దిశలందున్న రాజులను జయించి స్వరాష్ట్రవృద్ధి నొనరించిరి. కాని, వారి గొప్పతనమును దుర్యోధనుడు చూచి సహించ లేకపోయెను. గుణాఢ్యులగు పాండవులను చూచి పౌరులు సంతసించి గుడ్డివాడగు ధృతరాష్ట్రునకు రాజుగ నుండకూడ దనియు, యుధిష్ఠిరుడే రాజు కావలెనని యు, సభలలో చెప్పు చుండగ దుర్యోధనుని ఈర్ష్య మిక్కుటమైపోయెను. మాయో పాయముచే నతడు పాండవులను వారణావతమునకు పంపించి,

లక్ష్మింటి కాల్చమూచెను. కాని పాండవులు అన్నికష్టము లను దాటి ద్రౌపదిని పెండ్లాడి మరల హస్తినాపురమునకు వచ్చినపుడు భీష్మవిదురాదుల బోధనలను విని ధృతరాష్ట్రుడు వారికి ఖాండవప్రస్థము నిచ్చెను.

ఇంద్రప్రస్థ మను నగరమును నిర్మించి ధర్మరాజు పరిపాలించుచుండగ అతడు అజాతశత్రువని పేరొందెను; పరిపాలనమందు భీముడు, శత్రునిగ్రహమం దర్జునుడు, ధర్మపాలనమందు సహదేవుడు, వినీతియందు నకులుడు మహారాజునకు సాహాయ్య మొనరించుచుండగ చోరభయాదులు లేకుండ దేశము సుభిక్షముగ నుండెను. ఈ వార్తలను విని ఆసూయాగ్రస్తుడైయున్న దుర్యోధనునకు రాత్రులందు నిదురపట్టడిది కాదు. మహావైభవముగ ధర్మరాజు రాజసూయము మొనరించినపుడు దుర్యోధను డనుభవించిన మనోవేదన వర్ణింపశక్యము గాదు. వచ్చిన కానుకలను గ్రహించుటకు దుర్యోధనుని, వ్యయ మొనరించుటకు విదురుని, బ్రాహ్మణుల పాదములను ప్రక్షాళన చేయుటకు కృష్ణుని, దానమందు కర్ణుని ధర్మరాజు నియమించెను.

సమక్షమున ఉండి యుధిష్ఠిరుని ఐశ్వర్యమును గమనించి యుండుటచే దుర్యోధనుడు మరింత బాధచెందెను. శకునితోకూడి దుర్యోధనుడు మయసభను చూడబోయెను. స్ఫటికమయమగు స్థలమును చూచి జలమని భావించి తాను కట్టియున్న పరిధానము నతడు పైకెత్తి నడచుచుండగ భీమా

దులు చూచి నవ్వగ అతడు సిగ్గుతో మరింత బాధపడెను. జలమును చూచి స్ఫాటికమగు స్థలమని భ్రమజెంది నడచి పోయి నీళ్లలో బడినపుడు ద్రౌపది మొదలుగాగల స్త్రీలు చూచి నవ్విరి. వాని కపుడు రాజశాసనముచే పరిచారకులు శుభ్రములగు వస్త్రముల నిచ్చిరి. స్ఫాటికద్వార మనుకొని అతడు ప్రవేశించగ వానితల గోడకు కొట్టుకొనెను. అపుడు నకులసహదేవులు వచ్చి వానికి ద్వారమును చూపించిరి. తెరచియున్న ద్వారము మూసియున్న దనుకొని చేతులతో తెరువబోయి ముందు కతడు బోర్లపడెను.

ఈ అవమానములను పడి, జ్వలించుచున్న పాండవుల ఐశ్వర్యమును చూచి భరించలేక దుర్యోధనుడు మరణోన్ముఖుడయ్యెను. వాని నా ప్రయత్నమునుండి మరలించుటకై ధృతరాష్ట్రుడు ధర్మరాజును రెండుమార్లు ద్యూతమున కాహ్వానించి శకుని మాయచే వాని నోడించి అడవులపాలు చేసినపుడు భీమాదులు దుర్యోధనాదులను వధింతుమని ప్రతిజ్ఞలు చేసిరి.

కర్ణుడు పరశురాముని వలన బ్రహ్మాస్త్రమును సంపాదించి తిరిగివచ్చిన తరువాత కర్ణసహితుడై దుర్యోధనుడు కళింగదేశాధిపతియగు చిత్రాంగదుని కుమార్తెయొక్క స్వయంవరమునకై రాజపురమను నగరమునకు వెళ్ళెను. అక్కడకు శిశుపాల జరాసంధ రుక్మ్యాదులగు మహారాజులనేకులు వచ్చిరి. స్వయంవరమందు రాజకన్య దుర్యోధనుని

వరించక వానిని దాటిపెళ్లుచుండెను. అపు డామె నతడు బలా త్కారముగ పట్టుకొని తన రథముపై కెక్కించెను. అంతట జరాసంధుడు యుద్ధమునకు వచ్చెను. అపుడు కర్ణుడు వాని నెదుర్కొని పోరాడగ నిద్దరు భగ్నులయ్యలైరి. కర్ణుని పరాక్రమ మును గమనించి జరాసంధుడు వానితో సంధిచేసుకొని వానికి మాలిని అను నగరము నిచ్చెను.

వనవాస మొనరించుచున్న పాండవులను కామ్యక వన మందు చూచి, కౌరవులు వారిని అక్రమముగ వనమునకు పంపిరని తెలుసుకొని మైత్రేయుడను ఋషి ధృతరాష్ట్రుని చూడవచ్చి కౌరవు లక్రమముగ ప్రవర్తించిరని చెప్పెను. కిమ్మీరాదులను వధించిన భీమునితో వైరముపెట్టుకొనవలదని హితములు నతడు దుర్యోధనునకు చెప్పుచుండగ దుర్యోధ నుడు కాలిబ్రేళ్ళతో నేలమీద గీకుచు తన తొడను చరచు కొనెను. మైత్రేయుడు కోపించి దుర్యోధనుని తొడను భీముడు తన గదతో భగ్నమొనర్చునని శపించెను. శాంతివాక్యము లచే ధృతరాష్ట్రుడు వానిని శాంతింపజేసి, అనుగ్రహించు మని వేడుకొనగ పాండవులతో సంధిచేసుకొనిన యెడల తన శాపము నివర్తించుననియు, సంధిచేసుకొనకపోయిన పర్తించు చుననియు మైత్రేయుడు చెప్పి వెడలిపోయెను.

పాండవులు ద్రౌపదియు కామ్యకవనమందు మునుల వలె కాషాయాంబరధారులై కృశించియుండిరని విని తా నిది వరలో అధికైశ్వర్యముతో శోభిల్లుచున్న పాండవులను చూచి

తాప మొందియుంటిననియు, ఇపుడు దీనులైయున్న వారిని చూచి సంతోషించెదననియు భావించి ఘోషయాత్ర అను వ్యాజమున సైన్యసహితుడై కర్ణాదులతో కూడి దుర్యోధనుడు వనమున కేగెను. అంతకు ముందు ఆ ప్రదేశమునసే స్త్రీలతో విహరించుచున్న గంధర్వులు వానిని వారించి, దుర్యోధనుడు పరాక్రమించగ వానిని, వాని స్త్రీలను గంధర్వులు బందీలుగా పట్టుకొని పోవుచుండిరి. అపు డతడు ధర్మరాజును చూచి మొరపెట్టుకొనగ వాని శాసనమున భీమార్జునులు వానినివిడిపించిరి. తనచే నిరాకరింపబడిన వారిచే తన ప్రాణము రక్షింపబడుట అతిగర్వితుడును అభిమానధనుడును అగు దుర్యోధనునకు దుస్సహమై అతడు ప్రాయోపవేశము చేయుదలచి దుశ్శాసనుని పిలచి 'నీకు నేను పట్టము కట్టుచును, జాగరూకుడవై యుండి నీ తమ్ములను కనిపెట్టి యుండుమ'ని చెప్పి శకుని కర్ణ దుశ్శాసనాదులు వారించుచున్నను వినక, శుచియై, దర్భాస్తీర్ణమున కూర్చుండి ప్రాయోపవేశ మారంభించెను. పాతాళ నివాసులగు దైత్యదానవు లీ విషయమును తెలుసుకొని తమ పతిమునకు చెందిన దుర్యోధనుడు ఈయ మొందుట కిష్టపడక అగ్నియందు హవిస్సును ప్రవేల్చి ఒక కృత్య నుద్భవింపచేసి దుర్యోధనుని తీసుకొని రమ్మని దాని నాజ్ఞాపించిరి. అది ఒక ముహూర్తములో వానిని పాతాళమునకు తీసికొని వచ్చెను. అపుడు దైత్యులు దుర్యోధను నిట్లు ప్రబోధించిరి. 'నీవు సాహస మొనరించుచున్నావు; మేము మహేశ్వరునిగూర్చి తపమొనరింపగ వగా కొరకై నీవు పుట్టితివి. నీ పూర్వకాయమును వది

ములచే నిర్మింపబడినది. నీ అధఃకాయము పుష్పమయము. స్త్రీమనోహరము. భీష్మద్రోణకర్ణాదులు యుద్ధమం దజ య్యులు. యుద్ధమొనరించుచున్నపుడు వారి మనస్సులలో దాన వులు ప్రవేశింతురు. ఋషియొక దేహములను ప్రవేశించి దైత్య రక్షోగణములు యుద్ధ మొనరించగలవు. కర్ణుడు నరకాసురు నిచే ఆవిష్టుడై శత్రువులను చంపును. నీవు మాకు గతివి. ఈ ప్రాయోపవేశ బుద్ధిని మానుము.' ఈ బోధను చేసి దుర్యో ధనుని తిరిగి భూలోకమునకు వారు చేర్చిరి.

దుర్యోధనుడీ వాక్యములచే హృష్టమనస్కుడై మరల తన పురమును ప్రవేశించెను. తన కుమారుడు గంధర్వులచే పట్టుబడుటయు, ధర్మరాజానుగ్రహమున విడుపించబడుటయు వినియున్న ధృతరాష్ట్రుడు పాండవులతో సంధిచేసుకొనునని కుమారునికి బోధించెను గాని అతడు వినలేదు. దుర్యోధనునికి సంతోషమును కలుగజేయుటకై కర్ణుడు సేనాయుతుడై బయలుదేరి నాలుగు దిక్కులను జయించి తిరిగివచ్చెను. యుధిష్ఠిరునిపై స్పర్ధచే అత డొనరించినట్లుగ తానుకూడ రాజసూయమును చేయవలయునని దుర్యోధనుడు సంకల్పిం చెను, కాని పెద్దవారగు ధృతరాష్ట్ర యుధిష్ఠిరాదులు బ్రతికి యుండగ రాజసూయమును మరల చేయుకూడదనియు, కానిత్తొ సమానమగు వైష్ణవయాగమును చేయవచ్చుననియు పురోహితుడు వానికి చెప్పెను. దుర్యోధనుడు వైష్ణవయాగ దీక్షితుడై రాజు లందరకు ఆహ్వానముల నంపెను. యుధిష్ఠిరు డు కూడ ఆహ్వాన మంపెను గాని తాను రచ్చిన యొడల

పమయుభంగ మగును గావున తాను రాజాలనని వచ్చిన దూతకు ధర్మరాజు చెప్పెను. 13 సంవత్సరములు గడచిన తరువాత యుద్ధస త్రియాగమున కలుసుకొన గలమ భీముడు చెప్పెను. మిగిలినవా రెట్టి అప్రియమగు సందేశమును పంప లేదు. చేతనైనంత వరకు దుర్యోధనుడు వైష్ణవయాగ మొనరించి బ్రాహ్మణులను ధనధాన్యాదులచే సత్కరించెను. కాని రాజసూయయాగముతో పోల్చిన ఈ యాగముయొక్క వైభవము దానిలో 16 వ వంతైన లేదని కొందరు పల్కిరి. యజ్ఞ మొనరించి దుర్యోధనుడు ప్రీతినొంది యుండగ కర్ణ డింకను వానిని ప్రీతుని చేయుటకై తాను అర్జునుని పంహారిం చనిదే కాలుకడుగననియు, మాంసము తిననియు ఎవరేమి అడిగినను ఈయకుండ ఉండడనియు ప్రతిజ్ఞ చేసెను. అభేద్య మగు కవచమును కలిగియున్న కర్ణుని సాహాయ్యమున తాను శత్రువులను జయింతునని భావించి దుర్యోధనుడు సుఖమున నుండెను. దుర్వాసుడు వచ్చినపుడు వానిని ప్రయత్నపూర్వ కముగ ప్రీతునిచేసి అతడు వరమడుగుమని చెప్పినపుడు పాంచాలి భోజనమైన పిమ్మట పాండవుల దగ్గరకు భిక్షకు పొమ్మని వరమడిగెను. కాని కృష్ణమాయచే దుర్యోధనుడు పన్నిన పన్నాగము ఫలించలేదు.

పాండవు లజ్ఞాతవాసమ దున్నపుడు వా రెక్కడుం డిరో కనుగొనవలయునని దుర్యోధనుడు చారులను పంపెను. కాని ఏమ కెక్కడను వారు కనుపించలేదనియు బహుశః వస్తమైయుందరనియు చెప్పి, త్రిగర్తులను హత మొందించిన

కీచకుని విరాటనగరమున గంధర్వులు చంపిరని చారులు చెప్పగ పాండవులు విరాటనగరమున ఉండవచ్చునని దుర్యోధనునకు సంశయము కలిగెను. మహానుభావులగు పాండవులు నాశమొందిరని ద్రోణుడు చెప్పెను. ధర్మరాజు నివసించు దేశమున పర్జన్యుడు సకాలమున వర్షించుననియు, క్రిమికీటకాదులు లేవనియు, ధాన్యములు ఫలవంతములుగను, ఫలములు రసవంతములుగను, మాల్యములు గంధవంతములుగను, వాక్కులు శుభశబ్దసంయుతములుగను, వాయువు సుఖస్పర్శముగను ఉండునని యు, గోవులు కృశత్వము నొందక పరిభూతములగు క్షీరములనిచ్చునని యు, భోజ్యములు పేయములు అధిక గుణములు కలిగియుండునని యు భీష్ముడు చెప్పెను. అపుడు దక్కడున్నట్టి త్రిగర్తాధిపతియగు సుశర్మ తా నిదివరలో కీచకుని వలన బాధ నొంది యున్నందున విరాటునిపై యుద్ధమునకు పోవుదమనియు, వాని యొద్ద మంచి గోధన మున్నదనియు, పాండవు లక్కడ ఉన్నయెడల తప్పక బయట పడుదురనియు చెప్పగ దుర్యోధనుడు హర్షించి గోహరణమునకై సన్నద్ధముగ పోయి అర్జునుని చేత పరాభూతుడయ్యెను.

ఉభయపక్షములు యుద్ధమునకు సిద్ధమైనపుడు దుర్యోధనుడర్జునునికంటె ముందుగ పోయి, కృష్ణుడు శయనించి యుండగ వాని శిరోభాగమున కూర్చొని యుండెను. అర్జునుని కోరిక ననుసరించి యుద్ధము చేయకుండ వాని సారథిగ నుండుమని చెప్పి, తన సైన్యము కౌరవపక్షమున పోరాడునని కృష్ణుడు చెప్పినపుడు దుర్యోధనుడు సంతోషమొందెను. దుర్యోధనుని

పక్షమున చీనకిరాతాదిదేశాధులతో భగదత్తుడు, కృతవర్మ (హార్దిక్యుడు), జయద్రథుడు, యవనసహితుడైన కాంభోజ రాజు, మాహిష్మతీపాలుడగు నీలుడు, ఆవంతికరాజు లిరువు, కైకేయులు ఉండిరి; మొత్తము వాని పక్షమున 11 అక్షౌహిణులుండెను. (ఒక అక్షౌహిణిలో 21870 రథములు, 21870 ఏనుగులు 65610 గుర్రములు, 109350 పదాతులుండునట). ధర్మరాజు పక్షమున యుయుధానుడు, చేదిరాజగు ధృష్టకేతువు, మాగధియగు జయత్సేనుడు, పాండ్యుడు, పాంచాలురు, విరాటరాజు ఉండిరి. మొత్తము 7 అక్షౌహిణులు వాని పక్షమున ఉండెను. తన పక్షమున అధిక సంఖ్యాకులుండుటచే దుర్యోధనుడు ధైర్యముగనుండి సూదిమొనలానినంత స్థలమీయనని కృష్ణుడు రాయబారమునకు వచ్చినపుడు చెప్పెను. ఆసమయమున కర్ణదుర్యోధనులు ఏకాసనమందుండి కృష్ణుని బంధించవలెనని భావించి భంగమొందిరి. యుద్ధమువచ్చినపుడు భీష్ముడు సేనాపతిగనుండవలెనని ధృతరాష్ట్రుడు కోరెను. మహాభారత యుద్ధములో పృథివియందున్న క్షత్రియులందరు బలరాముడు, రుక్మితప్ప, తదితరులందరు పాల్గొనిరి. భీష్మద్రోణులు కర్ణుడు తన పక్షమున నుండగ, తనకు జయము తప్పదని దుర్యోధనుడు భావించెను. యుద్ధమునట్లు తనకు జయము కలుగునట్లు తనను దీవించమని తల్లియగు గాంధారిని అతడు నమస్కరించి కోరినపుడు ధర్మమున్న పక్షమునకే జయము కలుగునని ఆమె చెప్పెను. రాజ్యము చేయుచున్నప్పుడు దుర్యోధనుడు ప్రజల విషయములో న్యాయ్యముగనే ప్రవర్తించెను. యుద్ధసమయమున

మున తన సేనలోనివారికి అసంతృప్తికలుగకుండుటకై వా
రందరకు వేతనమును దుర్యోధనుడు బాగుగ ఇచ్చెను.

యుద్ధములో దుర్యోధనుడు

యుద్ధము మొదలు పెట్టినతరువాత పాండవులు ప్రతి దినమున కౌరవసేనను ధ్వంసము చేయుచుండగ ఎప్పటికప్పుడు పాండవపక్షపాతియని దుర్యోధనుడు భీష్ముని నిందించుచుండెను. ఈ నిందలచే రుష్టుడై భీష్ముడు శత్రుసైన్యములపై బడి వారిని వధించుచుండెను! కాని కృష్ణరక్షితులగు పాండవులను జయింప ఇంద్రుడైనను శక్యముకాదని పలుమారులు చెప్పెను. భీముని చేతిలో దెబ్బతిని దుర్యోధనుడు భీష్ముడితో మొర పెట్టుకొనగ భీష్ముడు వానికి విశల్యకరణి అను ఓషధ నిచ్చి వాని శరీరబాధ మాన్పెను తరువాత ఘటోత్కచుని వలన దుర్యోధనునకు ప్రాణభయము కలిగినపుడు అందరువచ్చి వాని కాదుకొని రక్షించిరి. భీష్ముడు హతుడైన తరువాత కర్ణ వాక్యములను పురస్కరించుకొని ద్రోణుని కౌరవ సేనాపతిగ అభిషిక్తుని చేయగ అతడు ప్రీతుడై దుర్యోధనుని ఒక వరము కోరుకొనుమనెను. యుధిష్ఠిరుని బందీగాపట్టుకొని తన కీడు వలెనని దుర్యోధనుడు కోరెను. కాని ఆ పని ద్రోణుడు చేయ లేకపోయెను. పాండవులు కౌరవసేనను నాశమొందించు చుండగ దుర్యోధనుడు, భీష్ముని నిందించినట్లు, ద్రోణునికూడ పాండవ పక్షపాతియని నిందించి వానిని తేనెపూసిన కత్తి అని వర్ణించెను. ద్రోణుడు కోపించి "నీవు ధనంజయునితో యుద్ధ

మొనరించుచుండుము. నే నా సమయమున ధర్మరాజును గ్రహించుటకు ప్రయత్నింతునని" చెప్పగ "సర్వాస్త్రభృతు లలో అగ్రగణ్యుడగు నిన్ను అతిక్రమించుచున్న ధనంజయుని నే నెట్లు నిరోధించగలన"ని దుర్యోధను డడిగెను. అపు డాచార్యుడు మంత్రములను జపించుచు అభేద్యమును, ఇంద్ర దత్తమును అగు తన కవచమును దుర్యోధనునకు తొడిగెను. దానిని ధరించి దుర్యోధనుడు ప్రగల్భములను పలుకుచు, అర్జును నెదుర్కొనెను. కాని అర్జునుడు నిశితములగు బాణము లను ప్రయోగించి వాని సారథిని గుర్రములను, రథమును నేల గూల్చి వానిని పరాజితునిగ జేసెను. జయద్రథుడు, సోమ దత్తి, సూరసేనుడు యుద్ధములో తన కొరకు మరణించినపుడు దుర్యోధనుడు శోకమొంది, ద్రోణుని పాండవ పక్షమునకు పొమ్మని, తాను జయద్రథుడు పోయిన మార్గము ననుసరింతు నని చెప్పెను. ద్రోణుడు కోపగించి బ్రాహ్మణబ్రువుడగు తాను తప్ప మంచి బ్రాహ్మణుడెవడు మహాత్మలగు పాండ వులకు ద్రోహము తలపెట్టునని పలికెను.

యుధిష్ఠిరుని బాణములచే నొకసారి దుర్యోధనుడు మూర్ఛిల్లగ నతడు మరణించెనని సైన్యమంతయు హాహాకా రములు చేసెను. ద్రోణుడు హతుడైనతెరువాత దుర్యోధనుడు తన ఆశలనన్నింటిని కర్ణునిపై పెట్టుకొని వానిని సేనాపతిగ అభిషిక్తుని చేసెను. మరియొకసారి యుధిష్ఠిరునితో దుర్యోధ నుడు తలపడి విసంజ్ఞుడై రథమునపడియుండగ అతడు తనకు వధ్యుడని చెప్పి వానిని యుధిష్ఠిరుడు సంహరింపకుండ భీముడు

నివారించెను. దుర్యోధనుని కోరికపై శల్యుడు కర్ణుని రథము నడపుట కంగీకరించెనుగాని తాను పలికినదంతిను కర్ణ దుర్యోధనులు సహించవలెనని కోరెను. వేరే ఉపాయము లేక వారిద్ద రంగీకరించిరి. కొంత శల్య సారథ్యముచేతను కొంత అర్జునుని పరాక్రమముచేతను, కొంత దైవయోగముననను కర్ణుడు హతుడైన తరువాత దుర్యోధనుడు తన ఆశలనన్నటిని అశ్వత్థామపై పెట్టుకొని శల్యునికి సైన్యాధిపత్యము కట్టెను. శల్యుడుకూడ మరణించినపుడు మిగిలిన బలమును దుర్యోధనుడు పోగుచేసుకొని, ఎపుడైనను మరణించవలయునుకావున ఇపుడే యుద్ధమున మరణించిన స్వర్గము దొరుకునని తనవారల నుత్తేజపరచి యుద్ధమంకు తనకుగల లాఘవమును సౌష్ఠవమును ప్రదర్శించుచు పోరాడెను. కాని శల్య శకున్యాలూకాదులు మరణించిరి; 11 అక్షౌహిణులు నష్టమయ్యెను. కౌరవపక్షమున దుర్యోధనాశ్వత్థామ కృప కృతవర్మలు మిగిలిరి. పాండవుల బృందములో 2000 రథములు, 700 ఏనుగులు, 5000 గుర్రములు ఒక లక్షపదాతిబలము మిగిలినవి. యుద్ధములో నింక తనకు సహాయుడు లేడని దుర్యోధనుడు భావించి భీతినొంది గదను గ్రహించి ఒంటరిగ తూర్పుదిక్కుగ పారిపోయెను. యుద్ధభూమి యందు సంచరించుచున్న సంజయునిచూచి దీసని బందీగా గొనిన పర్యోజనముండదని ధృష్టద్యుమ్నుడు సాత్యకికి చెప్పి నపుడతడు సంజయునిసంహరించుటకు తనఖడ్గమెత్తెను. ఇంతలో వ్యాసమహర్షి ప్రత్యక్షమై సంజయుని రక్షించెను. సంజయుడు దుర్యోధనుని కలుసుకొని ముగ్గురు యోధులు మాత్రము

కారవపతీమున మిగిలియుండిరని వానికి చెప్పెను. తాను హ్రదమున ప్రవేశించినట్లు తన తండ్రికి చెప్పవలయునని దుర్యోధనుడు పలికి, మాయ నవలంబించి హ్రదమున ప్రవేశించెను. సంజయుడు తిరిగివచ్చుచుండగ దారిలో కృప కృతవర్మాశ్వత్థామలు వాని కగుపించగ ఈ వార్తను వారి కతడు చెప్పెను. దుర్యోధనాదుల భార్యలను, ఇతరస్త్రీలను తీసికొని మంత్రులు హస్తినాపురమునకు పోయిరి. వీరినందరను సంరక్షించుటకు యుయుత్సుడు, యుధిష్ఠిరుని అనుజ్ఞ గొని, నగరమునకు పోయెను.

మడుగులో దుర్యోధనుడు దాగియుండెనని తెలుసు కొని పాండవులక్కడకుపోయి, వానిని పరిపరివిధముల నిందించి, శూరుడవైనచో హ్రదమునుండి వెలువడి పోరాడుమని పలి కిరి; కాని తాను వనవాస మొనరింతుననియు, తనవారందరు హతులైనందున తనకిక రాజ్యకాంక్ష లేదనియు, యుధిష్ఠిరుడే రాజ్యమేల వచ్చుననియు దుర్యోధనుడు హ్రదమందుండియే మారుపలెక్కను. కాని నిందావాక్యము లెక్కవైనపుడు అభి మాన ధనుడగు దుర్యోధనుడిక భరించలేక హ్రదమునుండి బయటకు వచ్చెను.పాండవులలో ఎవరితోనైనను గదాయుద్ధ మొనరించి గెలిచినయెడల వానికి రాజ్యమునిత్తునని యుధిష్ఠి రుడు చెప్పినను తనకు జన్మవైరియగు భీమునితోడనే యుద్ధ మొనరింతునని దుర్యోధనుడు చెప్పెను. తీవ్రమగు వాగ్యు ద్ధము, తీవ్రతరమగు గదాయుద్ధము జరిగినపిమ్మట న్యాయ్య మగు యుద్ధమున దుర్యోధనుని గెలుచుట అశక్యమగుటచే

భీముడు అక్రమయుద్ధ మొనరించి వాని తొడలను విరుగగొట్టి వానిని నేలగూల్చి వానితలను తనకాలితోతన్నెను. యుద్ధము యొక్క 18 వ దినమున, అపరాహ్ణ సమయమున దుర్యోధను డిట్లు పతన మొందినపుడు వాయువులు ప్రతీపముగ వీచెను; హ్రదములు, కూపములు నెత్తురలను గ్రక్కెను; స్త్రీపురుషులు లింగవ్యత్యయము నొందినట్లిరి. లోకమునంతను జయించి, అనేకయజ్ఞముల నొనరించి, విపులమగు కీర్తి నొంది చివరకు అధర్మయుద్ధమున ఇట్లు తాను నిహతుడనైతివనియు తనకుమారుడు లక్ష్మణుడు, సోదరుడు దుశ్శాసనుడు, బావమరది జయద్రథుడు పోయిన మార్గమున తాను పోవుచుంటినియు, తన స్నేహితుడగు చార్వాకుడు తనకు నిష్కృతి కలుగజేయునని దుర్యోధనుడు విలపించుచు పలికెను.

ఇట్లు నేలపై పడియుండి క్రవ్యాదములు వానిచుట్టు మూగుచుండగ. విభంజన భగ్నమైన సాలవృక్షమువలె పడియున్న దుర్యోధనుని కృప కృతవర్మాశ్వత్థామలు చూచి మిగుల దుఃఖించిరి. సర్వజనులకు మరణమపరిహార్యము కావున తనకొరకై దుఃఖించవలదని దుర్యోధనుడు చెప్పెను. దుర్యోధనుని స్థితినిచూచినపుడు ద్రౌణి అత్యంతమగు క్రోధ మొంది, ఛుద్రోపాయములచే తన తండ్రిని చంపిన పాంచాలుర నందరను యమసదనమునకు పంపెదనని ప్రతిజ్ఞ చేసి తనకు సైనాపత్యము నీయవలెనని కోరెను. కృపుడు కలశమును తీసికొనివచ్చెను; దుర్యోధనుడపుడు వానిని సేనాపతిగ అభిషిక్తుని చేసెను. ధృష్టద్యుమ్నుని, సర్వపాంచాలురను, సోమ

కులను, ఉపపాండవులను, శ్రుతకీర్తిని, శిఖండిని ఆరాత్రి
ద్రౌణి వధించి కృపాశ్వత్థామలతో గూడి దుర్యోధనున కా
వార్త చెప్పుటకు వచ్చెను. దుర్యోధను డపుడు తనపై పడు
చున్న నక్కలను గద్దలను అతికష్టముతో నివారించుకొనుచు
అల్పప్రాణుడై యుండెను; అట్టివానిని చూచి ద్రౌణి దుఃఖించి
పాండవ పక్షమున పాండవు లయిదుగురును, వాసుదేవ సాత్య
కులును మొత్తము ఏడుగురు మిగిలియున్నట్లును, కౌరవప
మున త్రాము ముగ్గురు మాత్రమే మిగిలియున్నట్లును శో
సుఖమగు వార్తను వానికి చెప్పెను. భీష్మద్రోణకర్ణాదులకు
సాధ్యముకాని పనిని అశ్వత్థామ చేసెనని వానిని దుర్యోధ
నుడు మెచ్చుకొని ఆ వార్త వినిన సంతోషముతో ప్రాణ
మును విడచెను.

దుర్యోధనుని మరణవార్తను విని ధృతరాష్ట్రుడు విల
పించుచుండగ విదురుడు వానికి తత్కాలోచితములగు వాక్య
ములను జెప్పి యూరడించెను. కాలమునకు ద్వేష్యుడుగాని
మధ్యస్థుడుగాని ప్రియుడుగాని లేడనియు, అందరను కాల మా
కర్షించుననియు, కాలము భూతములను పక్వ మొనరించుననియు,
సర్వజనులను సంహరించుననియు, అందరును నిదురించుచుం
డగ కాలము మేల్కొని యుండునని యు, శారీరక దుఃఖమును
ఔషధముచేతను, మానసిక దుఃఖమును ప్రజ్ఞచేతను కుదుర్చు
కొనవలెనని యు విదురుడు చెప్పినమీదట ధృతరాష్ట్రుడు
దుఃఖమునుండి తేరుకొనెను. కాని మరల కొంతసేపటికి కుమా
రుని తలచుకొని మూర్ఛ నొందెను. మరల కొంతసేపటికి

తెలివి నొంది విలపించుచుండగ వ్యాసుడు వాని కిట్లుచెప్పెను. 'పూర్వము నే నొకసారి ఇంద్రసభకు పోయి యుంటిని. అక్కడ పృథ్వి తనకు కలిగిన భారమును గురించి మొరపెట్టు కొనగ విష్ణువు ఆమె నూరడించి ధృతరాష్ట్రుని పుత్రులలో జ్యేష్ఠుడగు దుర్యోధనుడు నీ భారమును తగ్గించుటకు కలి అంశమున పుట్టుననియు, చ .లుడు, అమర్షి, క్రోధనుడు, దుష్ప్రసాధను డగు నతడు కర్ణాదుల సాహాయ్యమున కురు క్షేత్రమున ఘోరయుద్ధ మొనరించి భూభారమును తగ్గునట్లు చేయుననియు చెప్పెను. నీ కుమారుడు దేవకార్య మొనరించు టకై జన్మించెను; కావున నీవు వానికొరకు దుఃఖించ నక్కర లేదు. అత డిపుడు స్వర్గసౌఖ్యముల నొందుచున్నాడు. ఈ వాక్యములను విని కొంత తెలివితెచ్చుకొని ధృతరాష్ట్ర గాంధారులు మృతవీరులను చూచుటకు యుద్ధభూమికిపోయిరి. అక్కడ గాంధారి దుర్యోధనుని శవమును కౌగలించుకొని అతి దీనముగ విలపించెను. శ్రీకృష్ణు డామె నోదార్చుటకు ప్రయ త్నించగ కులనాశనమునకు కృష్ణుడే కారణమని ఆమె భావించి యాదవకులముకూడ కౌరవకులమువలెనే, పరస్పర కలహముచే నశించునని శపించెను. తరువాత ధర్మరాజు యొక్క శాసన మనుసరించి ధృతరాష్ట్రుని పురస్కరించుకొని దుర్యోధనాదు లకు ఔర్ధ్వదైహిక క్రియలు జరుపబడెను.

భీష్ముడు

ప్రతీపుడను రాజు గంగాద్వారగతుడై జపమొనరించు చుండగ స్త్రీ రూపమున గంగాదేవి వచ్చి వాని కుడితొడపై కూర్చొని తనను భార్యగా గ్రహించుమని వానిని కోరెను. కాని కొడుకులు కోడండ్రు) భజించెడి కుడితొడపై ఆమె కూర్చొని యున్నందున (భార్య కూర్చొన వలసిన ఎడమ తొడపై కూర్చొన నందున) అత డామె కోరికను నిరాకరించి అసమానరూపలావణ్యములు కలిగిన ఆమె తన కోడలు కావ లెవని చెప్పి సంతానమునకై తప మొనరించి శంతను డను కుమారుని పొంది వానికి రాజ్య మిచ్చి, గంగాతీరమున వాని నొక స్త్రీ సమీపించుననియు, ఆమెను భార్యగా గ్రహించవలె ననియు వానికి చెప్పి తాను వనవాసమునకు పోయెను.

శంతనుడు గంగాతీరమున తిరుగుచుండగ వానికి గంగా దేవి కనుబడెను. అమెను చూచిన వెంటనే అత డామెకు వశ్యుడై తనను భర్తగా గ్రహించుమని వేడుకొనెను. తాను చేసిన పనికి అడ్డము రాకుండ నుండు నెడల వానిని స్వీకరిం తునని ఆమె చెప్పగ అత డందుల కంగీకరించెను. ఆమె వానిని వివాహ మాడి, ఏడుగురు బిడ్డలను కని అందరను గంగలో ముంచెను. ఎనిమిదవ వాడగు భీష్ముడు పుట్టినపుడు శంతనుడికి భరించ లేక వానిని చంపుట కంగీకరించలేదు. అపుడు తాను గంగాదేవినని యు వశిష్ఠశాపమున మర్త్యులుగా జనించిన వసువులను, వారు పొంటనే స్వస్వరూపము నొందు టకు గాను, ఏడుగురను నీటిలో ముంచితినని యు, ఎనిమిదవ

వాడగు దేవవ్రతుని తానుతీసి కొనివెళ్ళి కొంతకాలమైన తరు
వాత ఇత్తునని యు చెప్పినాని నామె తీసికొని పోయెను.

ద్యునామకుడగు వసువు తన భార్య కోరికపై వశిష్ఠుని కామధేనువు నపహరిం చెను. మిగిలిన వీడుగురు వసువులు ఈ
పనిలో వానికి సాహాయ్య మొనర్చిరి. ఈ దుష్కార్యమునకై
వశిష్ఠుడు కోపించి మర్త్యులై పుట్టుదురని వారిని శపించెను.
అంతట వసువులు దీనులై ప్రార్థించగ అతడు పసన్నుడై
సాయ మొనరించిన వీడుగురు వసువులను త్వరలోనే విముక్తి
నొందుదురనియు, అపరాధియగు 8 వ వాడు మాత్రము
భూలోకమున చాలకాలము బ్రతుకుననియు, అతడు ధర్మా
త్ముడై స్త్రీ భోగములు నొందకుండ సర్వశాస్త్ర విశారదుడై
మహాధన్వియై యుండుననియు చెప్పెను. ఆ ఎనిమిదవవాడే
దేవవ్రతుడు. వీనికి భీష్ముడు గాంగేయుడు శాంతనవు డని
కూడ వ్యవహారము కలదు.

ఒక దినమున శంతనుడు గంగాతీరమున విహరించుచుండగ
గంగ యథాపూర్వముగ ప్రవహింప కుండుట గమనించెను.
దీనికి కారణ మేమైయుండునని పరిశీలించగ చారుదర్శను డగు
బాలు డొకడు గంగా ప్రవాహమును తన బాణములచే నిరో
ధించెనని గ్రహించి అచ్చెరు వొందియుండగ గంగాదేవి
పూర్వము ధరించిన స్త్రీ రూపమును ధరించి కుమారునితో
కూడ ప్రత్యక్ష మయ్యెను, కాని శంతను డామెను గుర్తించ
లేకపోయెను. ఆ కుమారుడు శాంతనవుడనియు, తనచే
వృద్ధి నొందింపబడెననియు, అతడు వశిష్ఠునినలన వేదములను

పరశురాముని వలన అస్త్రవిద్యను నేర్చెననియు వాని నిగ్రహించవలెననియు ఆమె చెప్పినపుడు శంతను డమితానంద మొంది కుమారుని తీసుకొని వెళ్లెను.ఇట్లు నాలుగు సంవత్సరములు గడచిన తరువాత శంతనుడు యమునానదిపై నాతను డాటించుచున్న దాశరాజ కన్యనుచూచి మోహించి ఆమెను తాను వివాహ మాడుకునని చెప్పినపుడు ఆమెకు కలిగిన పుత్రునకు రాజ్య మిచ్చెడి యెడల తన కూతు నిత్తునని దాశ రాజు చెప్పెను. ఆ కన్యపై తా నెంత మోహ మొంది యున్నను దేవసమానుడగు దేవవ్రతు (భీష్మ) డింటనుండగ శంతను డా కోరిక నివ్వలేకపోయెను. కాని ఎల్లపు డామెనే స్మరించుచు ఇంట విషణ్ణుడై యుండుటచూచి దేవవ్రతుడు తండ్రి దుఃఖమునకు కారణ మేమని అడిగెను. 'లోకములు అనిత్యములు, నీ వెల్లపుడును శస్త్రములతో కాలము గడుపు చుంటివి; ని కేమైన ఆపదకలిగిన యెడల నా కులము నశించును, ఏకపుత్రుడు కలవాడు అనపత్యుడని పెద్దలు చెప్పుదురు' అని శంతనుడు పలికెను. ఈ వాక్యములను విని తండ్రి మనస్సును గ్రహించి దాశరాజ కన్యను తండ్రి మోహించుట మంత్రులవలన విని, అతడు దాశరాజుకడ కేగి శంతను సత్యవతులకు కలిగిన పుత్రుడే రాజగునని అభయ మొసగెను. దేవవ్రతుడు తనమాటమీద నిలబడువాడుకావున వానివలన భయములేక పోవచ్చును. కాని, దేవవ్రతుని సంతానమువలన సత్యవతేయులకు బాధకలుగవచ్చునని దాశరాజు చెప్పిన పుడు తాను వివాహమాడనని అతడు శపథ మొనర్చెను.

అంతట ఆకసమునుండి పుష్పవృష్టి కురిసెను. ఇతడు 'భీష్ముడ'ని అశరీరవాణి పలికెను.

శంతనునకు సత్యవతివలన ఇద్దరు కుమారులు, చిత్రాంగదుడు విచిత్రవీర్యుడు అను వారు కలిగిరి. కుమారులు బాలురై యుండగనే శంతనుడు మరణించెను. చిత్రాంగదుడు అద్భుత పరాక్రమము కలిగినవాడైనను ఒక గంధర్వునితో యుద్ధ మొనరించుచు హతుడయ్యెను. బాలుడగు విచిత్రవీర్యుని పట్టాభిషిక్తునిగ జేసి రాజకార్యములను వాని పక్షమున భీష్ముడు చూచుచుండెను. విచిత్రవీర్యునకు యుక్త వయస్సు వచ్చినపుడు కాశీరాజ కన్యల స్వయంవరము జరుగుచున్నదని భీష్ముడు విని, అక్కడకు పోయి బలాత్కారముగ గ్రహింపబడిన భార్య శ్రేష్ఠమైనదని పలుకుచు, కాశీరాజ పుత్రికలను ముగ్గురను తన రథముపై ఎక్కించుకొని అడ్డము వచ్చిన వారినందరను జయించి హస్తినాపురమునకు మరలి వచ్చెను. పురమునకు చేరిన తరువాత ఆ కన్యలలో అంబ అను నామె తాను సాళ్వుని మనసార వరించియుంటినని చెప్పగ ఆమెను భీష్ముడు సాళ్వనగరమునకు పంపి, అంబికను అంబాలికను విచిత్రవీర్యుని కిచ్చి వివాహ మొనరించెను, విచిత్రవీర్యుడు ఏడు సంవత్సరములు వారితో కాపుర మొనరించి సంతానము లేకుండ క్షయవ్యాధిచే మరణించెను. అపుడు నియోగమున తన కోడండ్రయందు పుత్రులను కనుడని సత్యవతి కోరినపుడు భీష్మప్రతిజ్ఞ గొనియున్న భీష్ముడు నిరాకరించెను. అంతట సత్యవతి వ్యాసుని నియో

గించగ అంబికకు ధృతరాష్ట్రుడును, అంబాలికకు పాండుడు అను పుత్రులు కలిగిరి.

పరశురాముని తో యుద్ధము

అంబను భీష్మాడు సాళ్వనగరమునకు పంపగ ఆమె భీష్మపరిగృహీతయని సాళ్వ డామెను గ్రహించుటకు నిరాకరించెను. అపు డామె దుఃఖితయై తండ్రి దగ్గరకు పోవుట కంగీకరించక వనమునకు పోయెను. ఒకనాడు యాదృచ్ఛికముగ ఆమె మాతామహు డామె యున్నచోటకు వచ్చి ఆమె చుర వస్థను చూచి ఆమెకు పరశురాముడు న్యాయము చేకూర్చ గలడని చెప్పెను, మరునాడు యాదృచ్ఛికముగ పరశురాము డక్కడ కేతెంచి ఆమె కథను విని కనికరించి ఆమెను తీసికొని భీష్మని యొద్దకు పోయెను. భీష్మాడు సగౌరవముగ గురువున కభివాదన మొనరించి వినీతుడై నిలచియుండగ 'నీవు ఈమెను పరిగ్రహించవలెన'ని పరశురాముడు శిష్యుని ఆదేశించెను. ఇది అకార్యము కావున తా నొనరించనని భీష్మాడు గురువు నకు నివేదించగ పరశురాముడు క్రుద్ధుడై శిష్యునితో యుద్ధమునకు దిగెను. గురువునకు నమస్కరించి కార్యాకార్యముల నెరుగక గర్వమొందియున్న గురువును త్యజించవచ్చునని ధర్మశాస్త్రములు చెప్పుచున్నందున భీష్మాడు వానితో ఘోరముగ కొన్నిదినములు పోరొనరించెను. జయ మెవరికిని లభ్యము కాలేదు. పరశురాముడు జయ మొందడనియు, భీష్మాడే జయ మొందుననియు, ప్రస్వాపమను అస్త్రమును

భీష్మ్నుడు ప్రయోగించవలెననియు, దాని వలన పరశురాముడు నిద్రించుచేగాని మరణించడనియు భీష్మ్నునకు నిద్రలో ప్రచోదన చేయబడెను. మరునాడు యుద్ధమందు భీష్మ్నుడు ప్రస్వాపాస్త్రమును ప్రయోగింపబోవుచుండ నారదుడు అడ్డమువచ్చి వానిని వారించెను. పితృగణములు, దేవగణములు వచ్చి యుద్ధమాపవలెనని కోరిరి. 'యుద్ధమునుండి నేను నివర్తించనని నే నొక వ్రతమును ధరించియుంటిని. కావున నివర్తించ'నని పరశురాముడు చెప్పెను. తనకు కూడ అట్టి వ్రత మున్నదని భీష్మ్నుడు చెప్పెను. అపుడు నారదాదిఋషులు గంగాదేవి మొదలైన వారందరు వీరిద్దరకు మధ్యన నిలచి భీష్మ్నుని జయింప పరశురాముసకు శక్యముకాదనియు, పరశురాముని జయింప భీష్మ్నునకు శక్యముకాదనియు ఫలితము గురువునకు నమస్కరించుమని భీష్మ్నుని ప్రబోధించిరి. శిష్యుడు నమస్కరించగ "నీతో సమానుడగు క్షత్రియుడు పృథివియందు లేడని" పరశురాముడు ఫలితము తాను చేయకలిగిన సాహాయ్యమేమియు లేదని అంబకు చెప్పి వెడలిపోయెను.

శిఖండిని

భీష్మ్నుని జయింపగలిగినవాడు దొరుకక పోవుటచే తనకు ఇతరులవలన సాహాయ్యము కలుగదనియు, తపమొనరించి తానే భీష్మ్నుని చంపునట్లు వరము లొందెననియు సంకల్పించి అంబ ఘోరమగు తపము చేయుచుండగ ఒక దినమున జలములందుండి గంగ "నీ విచ్ఛిందులకు తపము చేయుచుం

టివి" అని అడిగి తెలుసుకొని భీష్మని వధింప శక్యము కాదనియు, ఇట్లే ఆమె వ్రతస్థయైయున్న ఆమె తన శరీరమును విడచి నదీరూప మగుననియు చెప్పెను. అంబ తీర్థయాత్రలొనరించుచు మత్స్యదేశమున కిందపడి దేహార్ధమున నదియగును; తపోబలముచే మిగిలిన దేహార్ధమున కన్యగానుండి శివునిగూర్చి తీవ్రముగ తప మొనరించెను. శివుడు ప్రత్యక్షమై ఆమె ద్రుపదునకు ముందు పుత్రికగా జన్మించి పిమ్మటపురుష రూపమొంది భీష్మని వధించునని వర మిచ్చెను. అపుడామె చితినిపేర్చి అందు ప్రవేశించి దగ్ధమయ్యెను.

ఆ సమయమున ద్రుపదుడు అపత్యార్థము తపమాచరించగ శంకరుడు ప్రత్యక్షమై వానికి కుమార్తె కలుగుననియు, ఆమె కాలక్రమమున పురుషరూప మొందుననియు చెప్పి, అదృశ్యుడయ్యెను. కొంతకాలమునకు ద్రుపదుని భార్యకు అంబ కుమార్తెగా, శిఖండినిగా జనించెను; శివుని వరమును మనస్సునందుంచుకొని, పుట్టినది పుత్రుడి (శిఖండియే) అని ఆమె చెప్పెను. ద్రుపదుడామెను పురుషునివలెపెంచి శస్త్ర విద్యాదులను నేర్పించెను. కొంతకాలమైన తరువాత శిఖండి కోరకై దశార్ణ దేశపు రాజగు హిరణ్యవర్మయొక్క కుమార్తెను ద్రుపదుడడిగి వాని కా పిల్ల నిచ్చి పెండ్లి చేసెను. వరుడుకూడ స్త్రీయని పెండ్లికుమార్తెకనుగొనెను. ఈ వార్త హిరణ్యవర్మ కెవికి చేరినపుడు అత డుగ్రుడై ద్రుపదునిపై దాడి పెడలెను. అపుడు తాను మరణించినయెడల ఈ ఉపద్ర

వము తొలగునని శిఖండిని భావించి గృహమునుండి వెడలి నిర్జనమగు వనమందు ప్రవేశించెను. అక్కడ స్థూణాకర్ణుడను యక్షుడు ఆమెనుచూచి ఆమెయొక్క కథను విని కనికరించి తన పురుషత్వమును కొంతకాల మామెకిచ్చి ఆమె స్త్రీత్వమును గ్రహించియుండుననియు, మరల తన పురుషత్వమును శిఖండిని తనకివ్వవలెననియు నిర్ధారణచేసి ఆమె అంగీకరించగ ఇరువురు పరస్పరముగ వినిమయము నొందిరి. శిఖండిని శిఖండియై పురుషుడై ఇంటికి తిరిగివచ్చినపుడు ద్రుపదుడు సంతసించి దాశార్ణకునకు తన కుమారుడు పురుషుడే నని వార్తనంపగ అతడు విశ్వాసనీయులగు స్త్రీలను పంపి అల్లుడు పురుషుడేనని తెలుసుకొని సంతసించి వానినపుడు గౌరవించెను.

శిఖండి

కుబేరుడొకసారి స్థూణాకర్ణుని వనమునకు వచ్చెను; కాని స్థూణాకర్ణుడు స్త్రీత్వమొంది యున్నందున సిగ్గుచే కుబేరుని చూచుటకు రాలేదు. యక్షరాజు వానిని పిలువనంపగ అతడు వచ్చెను. స్త్రీ రూపమున ఉన్నానినిచూచి కుబేరుడు కోపించి 'నీ వెల్లప్పుడు వనితగ నుందువ'ని శాపమిచ్చెను. యక్షులందరును కుబేరుని ప్రసాదింపచేయుగ శిఖండి మరణించిన పిమ్మట యక్షుడు తన పురుషరూపమును మరల పొందు ననికుబేరు డనుగ్రహించెను. తన ఇంట పచ్చిన ఇబ్బందులు తీరిన తరువాత తాను మాటనిచ్చినట్లుగ యక్షునకు పురుషత్వము నొసగుటకు శిఖండి సిద్ధమయ్యెను. కాని ఈ శాపవా

ర్తను చెప్పి యక్షుడు శిఖండిని వెనుకకు పంపెను. దుపదు డఖితానందము నొంది శిఖండిని ధనుర్విద్యాభ్యాసమునకై ద్రోణుని యొద్దకు పంపెను. ద్రోణునివలన ధృష్టద్యుమ్నాదులతోపాటు శిఖండి ధనుర్వేదము నభ్యసించెను. శిఖండి వృత్తాంతము నాతను చారువలనను నారదుని వలనను భీష్ముడు తెలుసుకొనెను.

విచిత్రవీర్యుని, ధృతరాష్ట్రుని, పాండురాజును రెండు మూడు తరముల కౌరవులను భీష్ముడు తండ్రివలె పెంచి పెద్ద వారిని చేసెను. వారందరకు తగు సంబంధములను తెచ్చి పెండ్లిండ్లు చేసెను. పాండవులకు చిన్నతనమందే తండ్రి చని పోయినందున వారలకుగూడ భీష్ముడే సంరక్షకుడుగ నుండెను. పాండవులు ధర్మాత్ములగుటచే ధర్మప్రియుడైన భీష్ముడు వారిపై అధిక ప్రీతికలిగియుండెను.

భీష్ముని కృష్ణభక్తి

యుధిష్ఠిరు డొనరించిన రాజసూయయాగమందు పాత్రుడగువానిని అగ్రపూజ చేయవలసిన సమయము వచ్చినపుడు పరమభాగవతోత్తముడగు భీష్ముడు, కృష్ణుని పరమాత్మగా ఎరిగియున్న వాడగుటచే, కృష్ణుడే అగ్రపూజ కర్హుడనియు, అతడే పరమాత్మ లోకములకన్నిటికి ముఖ్యునియు, వేదవేదాంగ విజ్ఞానముచేతను బాహాబాహ్యముచేతను అతడే సర్వాధికుడనియు చెప్పి, వానికి అర్ఘ్యప్రదాన మొనరించవలయు

నని ఉపదేశించినపుడు శిశుపాలుడు కృష్ణుని నిందించి, సభలో వాని కంటె పూజ్యులు, భీష్మద్రోణ కర్ణ దుర్యోధనాదులెందరో కలరని, వారినందరను విడచి కృష్ణుని పూజించకూడదని ఉపన్యసించెను. అపుడు కమలపత్రాక్షుడైన కృష్ణుని పూజించనివారు శవన్మృతులనియు, అట్టివారితో భాషించకూడదనియు, నారదమహర్షి చెప్పెను. కాని శిశుపాలుడు కృష్ణుని లీలల నన్నిటిని దుశ్చేష్టలుగ వర్ణించి ఇట్టి కృష్ణుని ప్రశంసించుట తృతీయుపస్కృతి యగు భీష్మునికే తగునని చెప్పెను. కృష్ణుడంత కుద్ధుడై దీనితో శిశుపాలుని అపరాధ శతము పూర్తి అయ్యెనని యు, అపరాధశతము పూర్తియగు వరకు తాను వాని వధించనని వానితల్లికి మాటయిచ్చి యుంటినని యు, ఇపుడికన వధింపగలడునని చెప్పి చక్రమును స్మరించగ అది ఆ క్షణమునసే వాని హస్తము నలంకరించెను. దానితో కృష్ణుడు శిశుపాలుని శిరమును ఖండించెను.

పాండవులు మహాత్ములనియు, వారిపై స్పర్ధతో నుండ వలదనియు, భీష్మ డెల్లప్పుడు దుర్యోధనునకు, ధృతరాష్ట్రునకు హెచ్చరించుండెడివాడు; కాని తాను ధృతరాష్ట్రుని కొలువున ఉద్యోగమునందుండుటచే, రాజపిండభయము వలన వాని నెదిరించి పాండవపక్షమునకు పోలేకపోయెను. గోహరణారము కౌరవశ్రేష్ఠులందరు విరాటనగరమున కేగినపుడు అర్జున శర తప్తుడై భీష్మము విసర్జుడైనపుడు సారథి వానిరథమును దూర ముగ గొనిపోయెను.

భీష్మని సేనాపతిత్వము

భీష్మాదు లెంతచెప్పినను దుర్యోధనుడు పాండవులతో సఖ్యము చేసుకొనుటకు నిరాకరించినందున యుద్ధము తప్పక వచ్చినపుడు భీష్మాడు కౌరవపక్షమున ఉండెను. ధృతరాష్ట్రాదు పాంజలియై పార్థించగ భీష్మాడు కౌరవ సేనాపతిగ ఉండుటకు సమ్మతించి పాండవులలో తనతో యుద్ధము చేయగల వాడు ధనంజయు డొక్కడే ననియు, అతడుగూడ వివృతమగు యుద్ధమున తనను జయించలేడనియు చెప్పి కౌరవులకు హర్షము కలుగజేసెను. కాని తనతో నిరంతరము స్పర్థించు చున్న కర్ణుడైన ముందు యుద్ధము చేయవలెను, లేక తానైన చేయవలెనని చెప్పెను. అంతట కర్ణుడు తాను గాంగేయుడు బ్రతికియుండగ యుద్ధ మొనరించనని పలికెను. అపుడు భీష్మాడు సేనానాయకుడుగ అభిషిక్తుడయ్యెను. కౌరవులు తోరగ భీష్మాడు ఉభయసేనలలోని అతిరథులను మహారథులను వర్ణించెను. అశ్వత్థామ సర్వాస్త్రవేదియైనను ప్రాణమునం దెక్కువ తీపి కలవాడగుటచే అత డతిరథుడు కాడనియు, కవచకుండల వియుక్తుడగుటచేతను, పరశురామ శాపోపహతుడగుటచేతను ప్రగల్భములను పలుకునట్టి నీచుడగుటచేతను కర్ణు డర్ధరథుడే నని చెప్పగ భీష్మకర్ణులకు వాగ్వివాదము జరిగెను. భీష్మా డతి వృద్ధుడగుటచే అల్పచేతనుడనియు, అర్ధరథుడనియు, స్వపక్ష ములోని వారలకు తేజోవధమును గావించునట్టి అవివేకి యనియు, భీష్మని కర్ణుడు దూషించెను. తాను పరశురా ముని తో పోరి వ్యధనొందలేదనియు, ఇపు డీ సంగ్రామము

లేకున్న కర్ణుని జీవితాశను భేదించియుండెడి వాడననియు, భీష్ముడు బదులు చెప్పెను. అపుడు ధృతరాష్ట్రుడు పరికృత మగు కార్యమున కీ స్పర్థలు ఆటంకములని చెప్పి వారిని ప్రార్థించి శాంతింపజేసెను. దుర్యోధనుడు తన సైన్యములోని వీరుల నుద్దేశించి వారెంతకాలములో శత్రు సైన్యమును క్షయ మొందింపగలరని అడుగగ, ఒక్క-మాసములో నని భీష్మ ద్రోణులును, రెండు మాసములలోలని కృపుడును, పదిదినములలోనని అశ్వత్థామయు, అయిదు దినములలోనని కర్ణుడును చెప్పిరి. ఈ వార్తలను చారులవలనని, "ఎంత కాలములో శత్రుసైన్యమును సంహరింపగలవని అర్జునుని యుధిష్ఠిరు డడిగినపుడు వాసుదేవ సహాయుడైన తాను సర్వ లోకములను భస్మీకృతముగ చేయగలననియు. ఎవ్వరకు లేనట్టి పాశుపతాస్త్రము తనకు కలదనియు, తాను ఏక రథమున నిమేషములో శత్రుసైన్యమును నిర్మూలించ గలననియు నతడు బదులు చెప్పెను.

కదనరంగమున నందరు సన్నద్ధులైయుండి యుద్ధమా రంభింపబోవుచుండగ యుధిష్ఠిరుడు తన కవచము నూడదీసి, రథముదిగి, పాదచారియై, కృతాంజలియై, కౌరవసేన ఉన్న దిక్కు-నకు పోవుచుండెను. అత డేమి చేయబోవుచుండెనో తెలియక వాని సోదరులు వానిని ప్రశ్నించిరి. కాని వాగ్యు తుడై యుధిష్ఠిరుడు నడచెను. తమ్ములందరుకూడ, చకితులై రథము దిగి వాని ననుసరించిరి. యుధిష్ఠిరుని మనస్సును గ్రహిం చిన కృష్ణుడు "గురువులకు, వృద్ధులకు, బాంధవులకు నమస్క-

శించి పారిచే అనుభుతుడైన వాడు యుద్ధమున జయించునని శాస్త్రము చెప్పుచున్నది; కావున ధర్మరాడిట్లు చేయుచుండె' నని చెప్పెను. భీతుడై యుధిష్ఠిరుడు కౌరవుల శరణు జొచ్చు చుండెనని కావ సీనలో కొందరు భావించిరి. ధర్మరాజు భీష్మునిదగ్గరకుపోయి నమస్కరించగ పితామహుడు సంతసించి 'ఇట్లు నీవు నాదగ్గరకు రాకుండినయెడల నిన్ను నేను శపించి యుండెడివాడను. నీ ప్రవర్తనచే నా కానందము కలిగినది నీవు విజయము నొందుదువు. పురుషుడు ధనమునకు దాసుడు. అర్థ మెవ్వరికిని దాస్యమొనరించడు. అసమర్థునివలె అర్థ బద్ధుడనై నేను కౌరవ పక్షమున యుద్ధము చేయుచుంటిని. నీకేదైన కోరికయున్న కోరుకొనుము' అని చెప్పెను. అంతట కౌరవపక్షమున భీష్ముడు యుద్ధము చేయువచ్చును కాని పాండవ హితమును గమనించుచు యుద్ధమొనరించు చుండవలె ననియు తన వధోపాయమును భీష్ముడే చెప్పవలయుననియు ధర్మరాజు పలికెను. తనను జయించెడివాడు తన కగుపడుట లేదనియు, తనకు మృత్యు సమయమింకను రాలేదనియు, మరల ఒకసారివచ్చి కలుసుకొనిన ఆత్మవధోపాయమును చెప్పెదనియు భీష్ముడు పలికెను. వాని అనుమతి గొని యుధిష్ఠిరుడు ద్రోణుని కడకేగి గురువునకు నమస్కరించగ అతడు కూడ యుధిష్ఠిరునకు జయము కలుగునని ఆశీర్వదించెను. ద్రోణ వధోపాయమునుకూడ ధర్మరాజు అడిగినపుడు నమ్మదగిన వాని నోటినుండి అప్రియమగు వాక్యమును వినినపుడు తాను అస్త్రసంన్యాస మొనరింతుననియు, అపుడు తాను వధ్యు

డనియు దోణుడు చెప్పెను. తరువాత కృపాచార్యుని దగ్గ రకుపోయి నమస్కరించి వానినికూడ వధించుట కుపాయము చెప్పుమని యుధిష్ఠిరు డడుగగ తా నవధ్యుడననియు, పాండ వులే యుద్ధములో గెలిచెదరనియు అతడు చెప్పెను. అట్లే శల్యుకూడ మేనల్లుని దీవించి తాను కర్ణుని తేజోవధము గావింతునని చెప్పెను.

యుద్ధ మారంభించిన దినమున, సాత్యకి ధృష్టద్యు మ్నాదులు ఆడ్డుపడుచున్నను భీష్ముడందరను వారించి శ్వేతుడను మహాబలశాలిని చంపెను. దినమునకు పదివేలసైని కులను, వేయి రథములను భీష్ముడు తుత్తు మొందించు చున్నను భీమార్జునులు కౌరవపక్షము వారిని మంతగ నాశ మొందించుచుండిరి. ఆ సమయములందు దుర్యోధనుడు భీష్ముని పాండవ పక్షపాతి యని నిందించెడివాడు. కృష్ణార్జు నులు యుద్ధమున అజయ్యులని ఎన్నిసార్లు చెప్పినను దుర్యోధ నునకు తలకెక్కకపోవుటచే భీష్ముడు రుష్టుడై ఘోరసంగ్రామ మొనరించి అర్జునుని బాధించుండగ కృష్ణుడే తాను భీష్ముని వధింతునని అనేక పర్యాయములు బయలుదేరెను; కాని అర్జు నుడు బ్రతిమాలి వానిని వెనుకకు తీసికొని వచ్చెను. 9 దిన ములు యుద్ధమైన తరువాత భీష్ముని థాటి కాగలేక యుధిష్ఠి రుడు కృష్ణునితో డను, సహోదరులతోడను కూడి భీష్ముని శిబిరమున కేగి, వాని వధోపాయము నడిగి, ఇట్టి పనులు చేయించుచున్న తన క్షత్రియ జన్మమును నిందించుకొనెను. వచ్చినవారికి భీష్ముడు స్వాగతము చెప్పి తాను స్త్రీతోడను

స్త్రీనామధేయము కలవానితోడను వికలునితోడను,ఏకపుత్ర
ప్రసవాని తోడను, అప్రశస్తుడగువాని తోడను యుద్ధము చేయ
ననియు, శిఖండిని ముందిడుకొని అర్జునుడు బాణములను వేసిన
తాను మరణింతుననియు, తాను స్వచ్ఛందమరణము నొందు
వాడననియు, తానిక మరణించ సంకల్పించెదనియు చెప్పెను.
పదియవ దినమున భీష్ముడనేకులను చంపి, విసుగొంది, ఇక్క
తన వధకై ప్రయత్నించ వలెనని యుధిష్ఠిరుని ఉద్బోధిం
చగ శిఖండిని ముందిడుకొని ప్రతియుద్ధ మొనరించని భీష్ము
నిపై అర్జునుడు బాణములను ప్రయోగించెను. శిఖండి బాణ
ములకు భీష్ముడు చలించలేదు కాని అర్జున బాణవిద్ధుడై
పుణ్యశుద్ధ అష్టమినాడు అంపశయ్యపై ఒరిగెను. సత్యవతీ
శంతనుల వివాహమున కితడు అడ్డము రాకుండ ఉన్నందున
వీనికి యుద్ధమం దవధ్యత్వము, స్వేచ్ఛామరణము అను వర
ములను తండ్రి ఇచ్చెను. అందుచే భీష్ముడు ఉత్తరాయణము
నకై వెచయుండి మాఘశుద్ధ ఏకాదశి వరకు తన ప్రాణము
లను విడువలేదు.

స్తవరాజము

యుద్ధము పూర్తి అయిన పిమ్మట యుధిష్ఠిరుడు రాజ్యా
భిషిక్తుడై యుండి ఒకదినమున కృష్ణుడు ధ్యానగతుడై యు
డుట గమనించి అతడట్లొనరించుటకు కారణమేమని అడిగెను.
భీష్ముడు తనను ధ్యానించుచుండెననియు, మనస్సుచే తాను
వానిదరికి పోయియుంటిననియు, యుధిష్ఠిరున కేమైన ధర్మ

సందేహములున్నయెడల వాని నన్నిటిని భీష్ముడు బ్రతికియుండగనే తీర్చుకొనవలెనని యుధిష్ఠిరున కుపదేశించెను. వ్యాస నారద వశిష్ఠ విశ్వామిత్ర బృహస్పత్యాది ఋషులు పరివేష్టించియుండగ భీష్ముడు కృష్ణునిట్లు స్తుతించెను.

"కృష్ణుని ఆరాధింపగోరి సంక్షేపములు, విస్తృతములగు వాక్యములను చెప్పుచున్నాను. పురుషోత్తముడు ప్రీతి కొందుగాక. శుచియు, శుచిపదమును, హంసయు, తత్పదమును, పరమేష్ఠియు, అంతర్యామియునగు ప్రజాపతిని నేను శరణు పొందుచున్నాను. అనాది, అనంతుడు, పరముడునగు బ్రహ్మమును దేవతలుగాని ఋషులుగాని ఎరుగరు. ధాతయు నారాయణుడునగు హరియొక్కడే ఎరుగును. వీనినుండి దేవతలు సిద్ధులు మొదలగు వారు తెలుసుకొనిరి. దారమందు మణిగణమువలె వీనియందు సర్వభూతములు గుణభూతములై నిలచియుండి వీనిలోనే ప్రవేశించుచున్నవి. నిత్యుడగు వీనియందు సదసత్తులు, దారమండట్లు గ్రథింపబడి యున్నవి. ఇతడు హరి, సహస్రశిరసుడు, సహస్రచరణేక్షణుడు, సహస్రముకుటములు కలవాడు, సహస్రవదనములచే ఉజ్జ్వలుడు, విశ్వమునకు పరాయణము, అణువులగువానిలో అణీయసుడు, స్థవిష్ఠములగువానిలో స్థవిష్ఠుడు, గరీయములగువానిలో గరిష్ఠుడు, శ్రేయములగువానిలో శ్రేష్ఠుడు, ఇతడే వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధ రూపములచే క్రమముగ బ్రహ్మజీవమనోహంకార రూపములను పొందెనని మంత్ర బ్రాహ్మణములు, వేదవేదాంతములు, సామములు చెప్పు

చున్నవి. గుహ్యములును పరమములు నగు నామములచే దేవతలు వీని నర్చింతురు. ఈశ్వరార్పణ బుద్ధితో తపముల నాచరించిన చిత్తశుద్ధి కలుగును. ఇతడు సర్వవేత్త, సర్వజ్ఞుడు, సర్వజ్ఞుడు, సర్వభావనుడు. వేదబ్రాహ్మణుల రక్షణకై ఇతడు దేవకీదేవి గర్భమున, అరణినుండి అగ్నివలె, జనించెను. భేద దృష్టిని వడలినపుడు సూక్ష్మదృష్టిచే వీనిని హృదయాకాశమున నరుడు కనుగొనును. ఇత డింద్రవాయుదేవతలకంటె అతీతములగు కర్మలను చేయగలడు. సూర్యుని కంటె తేజస్వి; బుద్ధీంద్రియ శరీరముల నతిక్రమించి యుండును. పురాణములందు పురుషుడుగను, యుగాదియందు బ్రహ్మగను, ప్రళయమందు సంకర్షణుడుగను చెప్పబడిన వీనిని నే నుపాసించుచున్నాను.

ఏకమైయుండు నిత డనేక రూపములుగ ప్రాదుర్భవించెను. ఇతడు జగమునకు కోశము. వీనియందు ప్రజలు సన్ని హితులై యున్నారు. జలములందు హంసాది పక్షులన్నట్లు సకల జగములు వీనియందు స్ఫురించుచున్నవి. ఇతడే ఋతము, ఏకాక్షరము, బ్రహ్మము, సదసత్తులకంటె పరముడు; దుఃఖభేషజమగు వీనినే సర్వభూతము లర్చించుచున్నవి. ఆత్మయోనియు, సనాతనుడు, అప్రమేయుడును, అనభిజ్ఞేయుడును, జగదధ్యక్షుడును, హిరణ్యవర్ణుడును, ఏకముఖగు వీనినే ద్వాదశరూపములుగ అదితి కనియున్నది. అట్టి సూర్యాత్మకునకు నమస్కారము. దేవతలను పితరులను అమృతమునే తృప్తిపరచుచు బ్రాహ్మణులకు రాజైయున్న చంద్రరూపుడగు వీనికి నమ

స్కారము. తమస్సులకు ఆవలనుండి స్వయంజ్యోతియైయుండు పురుషుడితడు, ఏని నెరిగినవానికి మృత్యువుండదు; అట్టి జ్ఞేయాత్మకు నమస్కారము. వేదాత్మకుడు, యజ్ఞాత్మకుడు, హోమాత్మకుడు, హవిరాత్మకుడు, స్తోత్రాత్మకుడగు వీనికి నమస్కారము. విశ్వప్రవ్రలయొక్క సహస్ర సంవత్సర సత్రమందు హిరణ్య వక్షములు కలిగిన పక్షిరూపమున జనించిన హంసాత్మకునకు నమస్కారము. వాక్యములు అంగములుగను, సంధులు పర్వములుగను, స్వరవ్యంజనములు భూషణములుగను కలిగి అక్షరమని చెప్పబడిన వాగాత్మకునకు నమస్కారము. యజ్ఞాంగమగు వరాహమై భూమి నుద్ధరించిన వీర్యాత్మకునకు నమస్కారము. యోగ మవలంబించి ఫణిఫణా సహస్రమునై యున్న నిద్రాత్మకునకు నమస్కారము. అర్థకామముల కొరకు కాక, ధర్మము కొరకు వ్యవహరించుచున్న సత్పురుషులకు వేదోక్త మార్గమున సేతువును (భరణోపాయమును) కల్పించునట్టి సత్యాత్మకునకు నమస్కారము. వివిధ ధర్మఫలములనుగోరి, వివిధ ధర్మముల నొనర్చునట్టి ధర్మాత్మకునకు నమస్కారము; అనంగ వశులై దేహులే యున్మాద మవలంబించి పరిసూతిని కల్పించుచుండిరో అట్టి కామాత్మకునకు నమస్కారము. శరీర మందున్నట్టి ఏ అవ్యక్తరూపుని మహర్షులు చూడదలచు చుందురో, ఎవడు క్షేత్రమందు (బుద్ధియందు) క్షేత్రజ్ఞుడై యుండునో అట్టి క్షేత్రాత్మకునకు నమస్కారము. ఉత్పన్నుడై యున్నను, జాగ్రత్స్వప్న సుషుప్తులచే ఆవృతుడై నట్లును, షోడశగుణములు కలిగినట్లును, సప్తదశు

డుగాను చెప్పబడిన సాఖ్యాత్మకునకు నమస్కారము. నిదా రహితులు, జితశ్వాసులు, సత్వస్థులు, సంయతేంద్రియులగు వారు యోగయుక్తులై ఏ జ్యోతిని దర్శింతురో అట్టి యోగాత్మకునకు నమస్కారము. పుణ్యా పుణ్యములు ఉపరమ మొందినపుడు పునర్భవములు లేకుండ శాంతులైన సంన్యాసులు పొందునట్టి మోక్షాత్మకునకు నమస్కారము. యుగ క్షయమున ఘోరాగ్నియై భూతములను నాశ మొందించునట్టి ఘోరాత్మకునకు నమస్కారము. సర్వభూతములను భక్షించి జగము నంతను సముద్రముగచేసి బాలరూపుడై నిదురించు మాయాత్మకునకు నమస్కారము. ఎవని నాభికమలమున విశ్వము ప్రతిష్ఠింపబడినదో అట్టి పద్మాత్మకునకు నమస్కారము. సహస్ర శీర్షుడును, అమితాత్మకును, అకా మముడనైన యోగనిద్రాత్మకునకు నమస్కారము. ఎవని కేశ ములందు మేఘములు, అంగసంధులందు నదులు, కుక్షి యందు చతుస్సముద్రములు కలవో అట్టితోయాత్మకునకు నమస్కారము. ఎవని వలన సృష్టిప్రళయ వికారములు కలుగు చున్నవో ఎవనియందు సర్వము విలీనమగుచున్నదో అట్టి హేతాత్మకునకు నమస్కారము. రాత్రి (సుషుప్తి) యందు సాక్షిరూపుడై పగలు (జాగ్రత్స్వప్నములందు) కర్తృరూపము గను, తద్విపరీతముగను ఉండునో అట్టి దృష్టాత్మకునకు నమస్కారము. అకుంఠితములగు కార్యములు కలిగినవాడును, ధర్మకార్యములకొరకు ఉద్యతుడై యుండువాడును, వైరంత రూపుడునగు కార్యాత్మకునకు నమస్కారము. ధర్మముకుండి

తొలగిన క్షత్రియులను కుద్ధుడై 21 మార్లు వధించిన క్రౌర్యా
త్మకునకు నమస్కారము. పంచప్రాణాదిరూపముల నొంది
శరీరస్థుడై సర్వభూతములను చేష్టింపచేయునట్టి వాయ్వాత్మకు
నకు నమస్కారము. ప్రతి యుగమున పుట్టుచు మాస ఋతు
అయన సంవత్సరములచే సర్గప్రళయములందు చరించునట్టి
కాలాత్మకునకు నమస్కారము. ముఖము బ్రాహ్మణులుగను,
భుజములు క్షత్రియులుగను, ఊరువులు వైశ్యులుగను,
పాదములు శూద్రులుగను కలిగిన వర్ణాత్మకునకు నమస్కా
రము. ఎవని ముఖము అగ్నియో, మూర్ధము దివమో, నాభి
అకాశమో, చరణములు భూమియో, చక్షువు సూర్యుడో,
శ్రోత్రములు దిశలో అట్టి లోకాత్మకునకు నమస్కారము.
కాలముకంటె, యజ్ఞముకంటె పరముడును, పక్వమైన దాని
కంటె పరముడును, అనాదియై ప్రళయమున కాదియైన
విశ్వాత్మకునకు నమస్కారము జనులు విషయములందు
వర్తించుచున్నపుడు వైకేపిక గుణములచే (రాగద్వేషము
లచే) విషయగోప్తగ చెప్పబడిన గోప్తృత్మకునకునమ
స్కారము. అన్న పానమయమై యుండి భూతములను
భరించుచట్టి ప్రాణాత్మకునకు నమస్కారము ప్రాణ
ధారణముకొరకై ఆహారమును భుజించి అగ్నియై పచనమొన
రించునట్టి పాకాత్మకునకు నమస్కారము.సటా (జూలు) నఖా
దులను ధరించి దానవాంతకుడైన దృప్తాత్మకునకు (నరసింహా
వతా) నమస్కారము. దేవదానవ గంధర్వాదులెరుగ జాలనట్టి
మూఢాత్మకునకు నమస్కారము. రసాతలమందు అనంతుడై

భూమిని భరించునట్టి వీర్యాత్మకునకు నమస్కారము. స్నేహ పాశానుబంధములచే స్వర్గముకొరకు లోకములను బంధించునట్టి మోహాత్మకునకు నమస్కారము. జ్ఞానాత్మకునకు, విద్యాత్మకునకు, బ్రహ్మాత్మకునకు, యదాత్మకునకు, ఉగాత్మకునకు, కాంత్యాత్మకునకు, సర్వాత్మకునకు నమస్కారము. గతసీ పుష్ప సంకాశుడగు అచ్యుతునకు నమస్కరించినవారికి భయ ముండదు. ఒక్కసారి కృష్ణునకు నమస్కరించినవారికి దశాశ్వ మేధములు చేసిన ఫలములు కలుగును. కృష్ణవర్తులై కృష్ణుని ఎల్లప్పుడు స్మరించుచున్నవారు కృష్ణునియందు ప్రవేశింతురు. హరి యను అక్షరములు రెండును ప్రాణమును కాంతారమున పాథేయము, సంసారోచ్ఛేదభేషజము, దుఃఖశోక పరిత్రాణ మగును.

నారాయణపరం బ్రహ్మ నారాయణపరం తపః ॥
నారాయణపరో దేవః సర్వం నారాయణ స్సదా ॥

ఇట్లు భీష్ముడు ధ్యానించగ యోగమాయచే కృష్ణుడు వానిని సన్నిపించి వానికి త్రైకాల్య దర్శనమిచ్చెను. స్తవ రాజమును విని మునులు పరమ ప్రీతులై భీష్ముని కడు శ్లాఘించిరి.

భీష్ముని ధర్మ ప్రబోధము

పాండవసహితుడై కృష్ణుడు రథాధిరూఢుడై భీష్ముని దగ్గరకు వచ్చి సర్వధర్మములకు నిధియని వానిని ప్రశంసించి, ఇంకను వాని కవశేషించియున్న ముప్పది దినములలో ధర్మ

రాజునకు ధర్మములను చెప్పవలయునని కోరెను. శరపాతముచే శరీరమునకు బాధకలుచున్నందున బుద్ధి ప్రసన్నముగ లేదనియు, ధర్మములను చెప్పుట కిప్పుడు తనకు తగినంత బలము కాని ప్రతిభగాని లేదనియు, లోకగురువగు కృష్ణుడుండగ శిష్యభూతుడగు తాను చెప్పవలయునదేమియు లేదనియు, భీష్ముడు ప్రత్యుత్తరమిచ్చెను. అపుడు కృష్ణుడు భీష్మునకు అధివ్యాధులు లేకుండునట్లుగను, వానియందు రజస్తమోగుణములు ప్రవర్తింపకుండునట్లుగను, సమగ్రమగు జ్ఞానము భాసించునట్లుగను, దివ్యచక్షువు కలుగునట్లుగను వరమిచ్చెను. ఆ సమయమున ఆకసమునుండి పుష్పవృష్టి కురిసెను.

మరునాడు కృష్ణసహితులై పాండవులు భీష్ముని కడ కేగిరి. భీష్ముడు, వరప్రసాదమున, విమలమగు భూతభవిష్యద్వర్తమాన జ్ఞానము కలిగియుండెను. భీష్ముడు చెప్పనున్న ధర్మములు ఎల్లకాలము నిలచియుండునని యు, వేద ప్రవాదము వలె ప్రమాణభూతములై యుండునని యు కృష్ణుడు చెప్పెను. అక్రమమైన మార్గమున పితామహుడునేల గూలునట్లు చేసినందులకై ధర్మరాజు లజ్జితుడై దూరదూరముగ నిలచియుండెను. కృష్ణుడి విషయమును భీష్మునకు చెప్పగ భీష్ముడు వాని నాహ్వానించి ధర్మరాజు తప్పు చేయలేదనియు, క్షాత్ర ధర్మమునే అవలంబించెననియు చెప్పి వాని నోదార్చగ ముందుకుపచ్చి పితామహునకు ప్రణమిల్లెను. ప్రేమతో భీష్ముడు వాని శిరమును మూర్కొని, కూర్చొనమని, ఏ యే ధర్మములను వినగోరుచుంటివని అడిగి ధర్మ ప్రబోధమును

మొదలిడెను. శాంత్యనుశాసనిక పర్వములందు భీష్ముని ధర్మ ప్రబోధమే యున్నది. భారతము పంచమామ్నాయమని చెప్ప బడుటకు అందులోగల భీష్మోక్తములగు ధర్మములే కార ణమై యుండవచ్చును. ఈ ధర్మములు చాల విస్తృతముగ చెప్పబడినవగుటచే ఇక్కడ కొలదిగ సూచింపబడినవి. రాజ ధర్మములను, వర్ణాశ్రమ ధర్మములను, ఆపద్ధర్మములను, మోక్ష ధర్మములను, స్త్రీ ధర్మములను భీష్ముడు విపులముగ చెప్పెను.

"గర్భిణీ సహధర్మిణి రాజ్ఞి ప్రవర్తించవలెను. అన" స్వహితమును విడచి గర్భముయొక్క హితముకొరకు స్త్రీలు ప్రవర్తించునట్లుగ ప్రజాశ్రేయస్సుకొరకై రాజు ప్రవర్తించ వలెను. ఉత్థాన వీరుడగు పురుషుడు వాగ్వీరులకంటెనధికుడు. వాగ్వీరులు ఉత్థాన వీరుల నాశ్రయించి యుందురు. సురా మత్స్యమధుమాంసములచేత యజ్ఞములొనరించుట వేదోక్తము కాదు. ఇది ధూర్తులచేత ప్రవర్తింపజేయబడిన ఆచారము. పాయసముచే పుష్పములచే విష్ణువును యజించవలెను. చైత్ర మాసమున అగ్నిభయము లుండును. కావున రాత్రులందే వంటలు చేసుకొనవలెను. పగలుచేయ కడదు. పొరుల ధన మును చోరులపహరించినపుడు ఆ ధనమును మరల గ్రహించ

•స్త్రీ ధర్మములను చెప్పునపుడు పార్వతి నదులను పిలిచి వారితో సంప్రతించి చెప్పెను. తిక్కనసోమయాజిగారు ఆ నదులలో పెన్నానది పేరు లేకపోయినను ప్రాంతీయాభిమానముచే పెన్నానుగూడపేర్కొనెను.

లేకున్న రాజు తనకోశమునుండి పౌరులకీయవలెను. ఉగ్రముగ ప్రవర్తించు రాజును ద్వేషింతురు, మృదువుగ నున్న వానిని అపమానింతురు. కావున ప్రహరణమొనరించు చున్నపుడు ప్రియముగ పలుకగవలెను. ప్రహరణమొనర్చి కృప చూప వలెను. మిత్రమనియు, శత్రువనియు ప్రత్యేకముగ ఎవరును లేరు. సామర్థ్యయోగమువలన ఒకడే ఒకప్పుడు మిత్రుడు కావచ్చును ఒకప్పుడు శత్రువు కావచ్చును. కంటకములను, కూపమును, అగ్నిని, నృశంసకర్మని జనులు వర్జింతురు. భక్ష్య పేయ లేహ్యాదుల నితరులు చూచుచుండగ వారికి పెట్టకుండ తినెడివాడు నృశంసులు. లోతు లేని జలములలో మత్స్యముల వలె, ఒక్కొకదినము గడచిపోవుచుండగ మనుజు లేమాత్రము సుఖము నొందలేరు; ఇక్కడ కామము ననుభవించక మునుపే మృత్యువు మనుజుని నోట గరచుకొని పోవును. విద్యతో సమానమైన నేత్రము లేదు. సత్యముతో సమానమైన తపము లేదు. రాగముతో సమానమగు దుఃఖము లేదు. త్యాగముతో సమానమగు సుఖము లేదు. 'అనంతం బత మే విత్తం యస్య మే నాస్తి కించన, మిథిలాయాం ప్రదీప్తాయాం న మే దహ్యతి కించన' వేమియు లేకున్నను నాకు అనంతమగు విత్తము కలదు. మిథిలానగరము మండు చున్నను నాకు కష్టమగునదేదియు లేదు" అని మహాజ్ఞానియగు జనకుడు చెప్పెను. ఆశ కలిగియున్న దుఃఖములు కలుగును. నైరాశ్యము సుఖకరము. గృహారంభము దుఃఖకరము. ఎలుక లొన రించిన కలుగులో సర్పముదూరి సుఖముగ నుండును; మునులు

భైక్ష్యవృత్తి నవలంబించి సుఖింతురు. రాజమార్గమందు
గోవులమధ్యను ధాన్యపురాసులమధ్యను మూత్రపురీషాదు
లను చేయకూడదు. ప్రాతఃకాలమున సాయంకాలమున
మనుష్యుడు భుజించవలెనని దేవ నిర్మితమగు నియమము
కలదు. ఈ రెండు భోజనములమధ్యను ఏమియు తినకుండ
నుండువానికి ఉపవాసమొనరించిన ఫలము కలగును. శబ్ద
బ్రహ్మయు పరబ్రహ్మయు అని బ్రాహ్మము రెండు విధ
ములుగ ఉన్నది. శబ్దబ్రహ్మద్వారమున పరబ్రహ్మమును
కనుగొన వచ్చును. క్షత్రియులు ఆలంభ (పశుహింసా)
యజ్ఞులు, వైశ్యులు హవిర్యజ్ఞులు, శూద్రులు పరిచార
యజ్ఞులు, ద్విజాతులు జపయజ్ఞులు. స్వాధ్యాయముచే
ద్విజత్వము కలుగును. "కుర్యాదన్యన్న కుర్యాన్నైర్మ్రతో
బ్రాహ్మణ ఉచ్యతే-ఏది చేసినను చేయకపోయినను
గాయత్రి నుపాసించు ద్విజుడు బ్రాహ్మణుడగును;
అతడు మనస్సు అను ప్రదీపముచే బ్రహ్మమును కనుగొన
గలడు. ఆయుష్కాలమందు నాలుగవభాగమును బ్రహ్మ
చర్యమందు గడుపవలెను. తరువాత గురుదక్షిణనిచ్చి గృహా
స్థుడై యుండవలెను. గృహస్థులు మూడు విధములుగా
నున్నారు. కుసూలధాన్యుడు-గాదిలో ధాన్యము కలిగియున్న
వాడు; కుంభధాన్యుడు - ఇంటిలో యున్న కుంభమందు
ధాన్యము కలిగియున్నవాడు; కపోతవృత్తి నవలంబించినవాడు
మరునాటి భోజనమునకై జాగరూకుడై యుండనివాడు. ఆయు
ష్కాలములో ఒక పాదమును గృహస్థవృత్తిలో గడిపి, జుట్టు

నెరసిన తరువాత, మనుమలు పుట్టిసతరువాత వానప్రస్థాశ్రమ మవలంబించి, మితాశనుడై, భూమిశయుడై, ఫలమూలాదు లచే పొట్టనింపుకొనుచు ఆయుష్కాలములో మూడవ భాగ మును గడపి తరువాత సంన్యసించి ఆత్మగూఢియై, ఆత్మ రతుడై, మనుజుడు తన జీవితము నంతమొందించు కొనవలెను. "నాభినందేత మరణం నాభినందేత జీవితం, కాలమేవ ప్రతీ క్షేత నిదేశం భృతకోయథా" మరణమును కోరుకొనగూ డదు; జీవితముపై ఆసక్తితో నుండకూడదు. స్వామియొక్క ఆజ్ఞకొరకు జీతగాడు వేచియుండునట్లు కాలముకొరకై ప్రతీ క్షించుచుండవలెను. మనస్సునకు ప్రీతికలిగినపుడు సత్వగు ణము, సంతాపము కలిగినపుడు రజోగుణము, సంమోహము కలిగినపుడు తమోగుణము ప్రవర్తించుచుండును. మనస్సు భావములను సృజించును. కావున అది సంకల్ప వికల్పాత్మక మైనది. బుద్ధినిశ్చయాత్మకమైనది. హృదయము ప్రియాప్రియ ముల నెరుగును. ఇంద్రియముల కంటెఅర్థములు శ్రేష్ఠములు; అర్థములకంటె మనస్సు శ్రేష్ఠము; మనస్సు కంటె బుద్ధి శ్రేష్ఠము; బుద్ధికంటె అత్మ శ్రేష్ఠము, ఆత్మయే బుద్ధిరూప ముగ నుండి వికారమొందగ మనస్సు అనుపేరొందుచున్నది. ఇంద్రియము లనేకములగుటచే బుద్ధి వికారమొందుచుండును; వినునపుడు శ్రోత్రము, చూచునపుడు దృష్టి అను వికారము లను బుద్ధియే పొందుచుండును. అదృశ్యమైయుండి బుద్ధి ఇంద్రియములు సహిస్రించియుండును. మనుజు డొకప్పుడు సుఖ మొందును, ఒకప్పుడు దుఃఖమొందును, ఒకప్పుడు సుఖ

దుఃఖములు లేకుండ నుండును. కామగోచరములగు ఇంద్రియ ములచే ఆత్మను దర్శింపశక్యముగాదు. మనో ధైర్యముచే ఇంద్రియములను నిగ్రహించినపుడు మనస్సు ప్రదీపమువలె భాసించి ఆత్మదర్శన సాధనమగును. విముక్తాత్మడగు యోగి గుణములచే బద్ధుడుకాడు. ఆత్మకు గుణము లెరుగవు; సత్త్వము (బుద్ధి) గుణములను సృజించును. క్షేత్రజ్ఞుడు గుణ ములను సృజించడు. ఈ రెండిటియందున్న భేదమిదియే. కాని, ఈ రెండును నిత్యము సంయుక్తములై యుండును. సత్త్వముగుణములను సృజించుచుండగ క్షేత్రజ్ఞుడుదాసీనుడై యుండును. క్రోధలోభ మోహాదులను వదలిన మనుజుడు శమము నొందును. ఆత్మజ్ఞానము, శమాదిగుణములు, విశేష ముగ జన్మసామర్థ్యముచే బ్రాహ్మణునకు కలుగునట్టి అవకాశ మున్నది. తాను భయమొందకుండ ఇతరులకు భయము కలుగ చేయకుండువాడు బ్రహ్మము నెరిగినవాడు; ఇచ్ఛా ద్వేషములు లేకున్నట్టివాడు బ్రహ్మము నెరిగినవాడు; కామ బంధమునుండి విముక్తి నొందినవాడు బ్రహ్మమునెరిగినవాడు. అట్టి బ్రాహ్మణుని జరామృత్యువు లతిక్రమించవు.

పూర్వకాలమున మనుష్యులు అల్పదోషులు, సత్య భూయిష్ఠులగుటచే అపుడు ధిగ్దండమేయుండెడిది; తరువాత వాగ్దండమువచ్చెను. ఆ తరువాత ఆదాన(గ్రహణ)దండము; ఇపుడు వధదండముకూడ వచ్చినది. కాని వధదండభయము కూడ కొందర నపరాధములు చేయకుండునట్లు చేయుట లేదు. దుర్బలాత్మకులకొరకై ప్రాయశ్చిత్తము చెప్పబడినది. కాను

సహస్రములో నున్న తన తల్లిని దూడ కనుగొన కలిగినట్లు చేసిన కర్మములు కర్తను కనుగొని వెంబడించును. కర్మ ఫలముల నొందినవారిలో తారతమ్య మెక్కువగ కలదు. కొందరు తమ కర్మఫలములచే పల్లకి నెక్కుదురు. కొందరు పల్లకీని మోయుదురు. ధర్మము ప్రవృత్తిపరముగను నివృత్తిపరముగను ఉన్నది. మరీచి అత్రి, అంగిరస, పులస్త్య, పులహ, క్రతు, వసిష్ఠులు అను బ్రహ్మమానస పుత్రులేడుగురు ప్రవృత్తి ధర్మపరులు. సనః, సనత్సుజాత, సనక, సనందన, సనత్కుమార కపిల, సనాతన అను బ్రహ్మమానస పుత్రులేడుగురు నివృత్తి ధర్మ పరులు. సాంఖ్యజ్ఞాన విశారదులు, మోక్షధర్మ ప్రవర్తకులు.

నారాయణుడు లోకహితార్థము బదరీముఖుడై మేరు పర్వతమున తపమొనరించుచు సముద్రము నాహ్వానించగ నాతడు రాలేదు. అపుడు నారాయణునిశరీరమందుండివచ్చిన వేడిచే సముద్రము స్థిమిత జలమయ్యెను. ఈ జలము స్వేద సదృశమై, లవణభావమొంది పానయోగ్యము గాకుండెను; కాని బడబాముఖ సంజ్ఞచే తాగిన పానయోగ్యముగ నుండునట. భృగువు హిమవంతునకడకేగి వాని కుమార్తెయగు పార్వతిని తనకు భార్యగ నివ్వమనెనని అర్థించెను. పర్వతరాజు నిరాకరించినందున హిమవంతునియందు రత్నములుండవని భృగువు శపించెను. అందువల్ల ఇప్పటికిని ఆ పర్వతమున రత్నములు లేకుండెనట.

ఒకానొకప్పుడు, ఉండుటకు చోటులేక, లక్ష్మి గోవుల మధ్యకు పోయెను. చంచల అగు లక్ష్మికి గోవు లాశ్రయ మిచ్చుటకు నిరాకరించెను. కాని ఆమె ప్రాధేయపడగ తమ కుత్సితములగు అంగములందు ఆమె నుండవలెనని గోవులు కోరగ లక్ష్మిదేవి అంగీకరించెను. అందుచే గోవుల కళ్ళమ్మా, త్రిములు లక్ష్మిపదము లయ్యెను.

"స్వేద మాస్థాయ భుంజీత ధర్మ మాస్థాయ చైవ చ" చెమట నోడ్చి ధర్మము నవలంబించి బ్రతుకవలెను. జలము లందు మూత్రపురీషములను విడువరాదు; నడచుచు భుజించ కూడదు; నిలచి మూత్రమును విసర్జించరాదు. తడికాళ్ళతో భుజించిన ఆయుర్వృద్ధి. తడికాళ్ళతో పరుండగూడదు. ఏక వస్త్రముతో భుజించకూడదు. నగ్నముగ నిలుచించకూడదు. పలుమార్లు శిరఃస్నానము చేయగూడదు, స్నానాసమును పరమాంసముచే వృద్ధినొందించ దలచినవాడు వివేకి కాడు; కావున మాంసభక్షణమును వర్జించవలెను. పుట్టినప్పటినుండి మధుమాంసముల నెరుగనివారు మునులే. పొలము దున్ని నను విత్తులు నాటినది ఫలించును. పురుషకారము క్షేత్రము వంటిది; బీజము దైవము. క్షేత్రబీజసమాయోగమున సస్య సమృద్ధి కలుగును.

సంసారమందు స్త్రీలకు, పురుషులకంటె సుఖమెక్కు వని నిరూపించుటకై భంగాస్వనోపాఖ్యానము చెప్పబడినది. భంగాస్వనుడను రాజు ప్రజల కోరకై, ఇంద్రుని ఆరాధించి, యజ్ఞ మొనరించెను. ఇంద్రుడు వానిపై కోపించి వాని

యజ్ఞమునకు భంగము కలిగించ చూచెను కాని అవకాశము దొరుకకుండ అతి ధార్మికుడగు రాజర్షి యజ్ఞమును సమాప్తి చేసెను. ఒక దివమున భంగాస్వానుడు వేటకుపోయినపుడు అవకాశమును చూచుకొని ఇంద్రుడు వాని నొక సరస్సులో స్నానము చేయునట్లు చేయగా అతడు స్త్రీత్వ మొందెను. ఈ స్త్రీరూపమున గురిమొక్క తన నగరమునకు పోవుటకు సంకోచించెనుకాని చివరకు తప్పకవచ్చి నగరమున కేగి అక్కడ ఆశ్చర్య మొంది చూచుచున్న నూరుగురు పుత్రులకు అమాత్యులకు తన కథను చెప్పి తన కుమారులను రాజ్యము నిర్మూదట చేయువలయునని చెప్పి తాను వనమున కేగెను. అక్కడ ఒకముని ఈ స్త్రీరూపునకు భర్తగా లభ్యమయ్యెను. వానివలన ఆమెకు పుత్రశతము కలిగినది. ఈ పుత్రులను తీసికొని తాను పురుషుడుగా నున్న దినములలో తనకు కలిగిన పుత్రుల దగ్గరకు పోయి వీ రందరు సోదరులు కావున వీరికి రాజ్యపాలనమందు అవకాశ మీయవలెనని వారిని కోరగా వా రంగీకరించిరి. స్త్రీత్వ మొందియు భంగాస్వానుడు సుఖముగ నుండుట ఇంద్రునకు కష్టకారణమై అతడు భంగాస్వానుని పుత్రులకును స్త్రీరూపియగు వాని పుత్రులకును కలహములను పెట్టి వారందరు ఒకరి నొకరు చంపుకొనునట్లుచేసెను. తాపసీ రూపమున నున్న భంగాస్వాను డపుడు సంతాపమొంది ఇంద్రుని ప్రార్థించగ ఇంద్రుడు సంతుష్టుడై వానికి 'స్త్రీరూపమున పుట్టిన పుత్రులనుగాని పురుషరూపమున పుట్టిన పుత్రులనుగాని ఒక శతమును బ్రతికింతును, వరముకోరు కొనుమ'ని

చెప్పగ, తనకు స్త్రీత్వమున పుట్టిన పుత్రుల ప్రాణమును భంగాస్వనుడు కోరుకొనెను. ఇందుకిదు విస్మితుడై ఇట్లు కోరుటకు కారణమేమని అడుగగ స్త్రీకి యున్నంతగ పురుషునకు ప్రేమముండదనియు, అందుచే తనకు స్త్రీత్వమున పుట్టిన వారలనే పునరుజ్జీవింప చేయవలయునని భంగాస్వనుడు ప్రత్యుత్తరమిచ్చి నపుడు ఇందుకిదు ప్రీతుడై వాని పుత్రులందరను బ్రతికింతునని, వానికి యథాపూర్వముగ పుంరూపమిత్తు ననియు చెప్పెను. కాని, స్త్రీత్వమును పురుషత్వమునుకూడ కానసభవించియుండుటచే సంసారమందు పురుషునికంటె స్త్రీకి ఎక్కువైన సుఖముండునని తెలిసినదికావున తనకు స్త్రీత్వమే నిలచియుండవలెనని భంగాస్వనుడు కోరెను.

స్త్రీ పురుషులు మహేశ్వరీ మహేశ్వర సంభూతులు. 'పుంలింగం సర్వ మీశానం స్త్రీలింగం విద్ధి చాప్యుమామ్. వ్యాప్తం తనుభ్యాం వ్యాప్తం హి చరాచర మిదం జగత్, లోకములో జనులందరు స్త్రీపుంలింగములచే వ్యాప్తులై యున్నారు. పురుషత్వమంతయు శివునకు సంబద్ధము. స్త్రీత్వమంతయు ఉమాసంబద్ధము. అందుచే ప్రజలందరుకూడ స్త్రీ చిహ్నమును గాని పురుషచిహ్నమునుగాని కలిగియున్నారు. ఈ విధముగ పుట్టువునందే జనులు లింగాంకితులైయున్నారను, అంతియే గాని పద్మాంకితులైగాని, చక్రాంకితులైగాని యుండరు. 'న పద్మాంకా న చక్రాంకా న వజ్రాంకా యతః ప్రజాః, లింగాంకా చ భగాంకా చ తస్మాన్నాన్మహేశ్వరీ పూజా, దేవ్యాః కారణరూపభావజనికా స్యాత్ భగాంకా

స్త్రియో, లింగే నాపి హరస్య సర్వపురుషాః పరిత్యక్త చిహ్నా కృతాః'

దక్షకృత శివసహస్రనామ స్తోత్రమును, ఉపమన్యుకృత శివసహస్రనామ స్తోత్రమును, వ్యాసకృత విష్ణుసహస్రనామ స్తోత్రమును భీష్ముడు చెప్పి, యుధిష్ఠిరుని ధర్మసందేహము లన్నిటిని నివారించి, స్వశరీరమునుండి నిర్గమించుటకు కృష్ణుని అనుజ్ఞగొని, యోగమవలంబించి, ఒక్కొక్క శరీరభాగము నుండి తన ప్రాణములను విడచుచుండగ ఆ భాగము శల్యరహితమగుచు వచ్చినది. చివరకు శరీరమంతయు శల్యరహితమయ్యెను; భిన్నమైన మూర్ధమునుండి భీష్ముడు నిష్క్రాంతుడైనపుడు దివ్యపుష్పవర్షము గురిసెను. ఆ కళేబర మునకు విదుర యుధిష్ఠిరులు క్షౌమవస్త్రమును, మాల్యాదుల నర్పించిరి. యుయుత్సుడు ఛత్రమునుపట్టెను; భీమార్జునులు చామరవ్యజనములను పట్టిరి; మాద్రీపుత్రులు శిరమునకు ఉష్ణీషమును చుట్టిరి. యుధిష్ఠిరుడు ధృతరాష్ట్రుడు మొదలైన వారు తాళవృంతమును పట్టి వీచిరి రాజోపచారములను సలిపి యుధిష్ఠిరాదులా కళేబరమును చందనకాష్ఠములతో దహనమొనర్చిరి. తన కుమారుని మరణమునకు గంగాదేవి వగచుచుండగ, మహాభక్తుడును, మహాబలశాలియు, మహా ధర్మిష్ఠుడునై స్వచ్ఛందమున మరణిం న భాగవతశ్రేష్ఠునికై దుఃఖమొందవలదని కృష్ణుడామె నోదార్చెను. మహాభారత యుద్ధములో ఎందరో మరణించిరి, కాని భీష్ముడు మరణించిన ఏకాదశి మాత్రమే భారతీయులకు పరమ పవిత్రమైయున్నది. దీని చేతనే భీష్ముని వైశిష్ట్యము మనకు తెలియుచున్నది.

ద్రోణుడు

గంగాద్వారమున భరద్వాజుడను ఋషి తపమొనరించుచు ఒకనాడు స్నానమునకై వెళ్ళి గంగలో స్నానమాచరించుచుండగ ఘృతాచి అను అప్సరస అక్కడకు వచ్చెను. ముని ఆమెను చూచి కామోద్రిక్తుడై నపుడు వాని రేతస్సు ద్రోణములో పడెను. ఆకలశమున అయోనిజుడగు ద్రోణు డుద్భవించెను. ద్రోణుడు సాంగముగ వేదమునభ్యసించి అగ్నివేశునియొద్ద ధనుర్విద్య నభ్యసించెను. పృషతుడను రాజు భరద్వాజునకు సఖుడగుటచే అతడు నిత్యము భరద్వాజాశ్రమమునకు వచ్చుచుండెడివాడు; వానితో వాని కుమారుడగు ద్రుపదుడు కూడవచ్చి ద్రోణునితోపాటు అధ్యయనమొనరించుచుండెవాడు. ఈ విధముగ ఆటపాటలలో ద్రోణద్రుపదులకు వారి చిన్నతనమున సఖ్యమేర్పడినది. భరద్వాజుడు మరణించినపిమ్మట ద్రోణుడు తీవ్రముగ తపమొనరించి కొంతకాలమైనతరువాత కృపాచార్యుని సోదరియగు కృపిని వివాహమాడెను. వారిద్దరకు కలిగిన పుత్రుడు అశ్వత్థాము. ఈ బాలుడు పుట్టినవెంటనే, ఇంద్రాశ్వమగు ఉచ్చైశ్శ్రవము వలె శబ్దమొనరించెను. అశ్వమునంటి స్థామము శరీరబలము వీనికి కలదు. కావున ఇతడు అశ్వత్థాము అను పేరు కలవాడగునని అశరీరవాణి పల్కెను. అశ్వత్థాము చిన్నతనమునుండి ధనుర్వేదము నభ్యసించెను.

పరశురాముడు తన సర్వస్వమును బ్రాహ్మణులకిచ్చివేయుచుండెనని ద్రోణుడు విని వానివలన ధనమును ధనుర్వేదమును సమగ్రముగ సంపాదించవచ్చునని భావించి మహేంద్ర పర్వతమున కేగి అంగిరసుడగు భారద్వాజుడనని తన గోత్ర నామములు చెప్పుకొని పరశురామునికి మ్రొక్కి అనంతమగు ధనముకొరకై తాను వచ్చితినని చెప్పెను. అప్పటికే తనదగ్గర నున్న ధనమునంతను పరశురాముడు బ్రాహ్మణులకు దానము చేసియున్నందున తనదగ్గర తన శరీరము అస్త్రవిద్య తప్ప మరియొకటి లేదనియు ఈ రెంటిలో ఏది కావలయునన్న దాని నిచ్చెదననియు చెప్పి కోరుకొనుమనెను. ద్రోణు డస్త్రవిద్యలను కోరి, నేర్చుకొని ధనుర్విద్యా పారంగతు డయ్యెను. ద్రోణుని ఆశ్రమమున ఎల్లప్పుడును బ్రహ్మఘోషము, ధనుర్జ్యాఘోషము వినబడుచుండెడివట.

ధనుర్విద్యయందు మేటియై ద్రోణుడు తన బాల్యసఖుడగు ద్రుపదుని దర్శించుటకు పోయి వాని దగ్గర తామిద్దర యొక్క బాల్యసఖ్యమును గురించి ప్రస్తావించెను. ద్రుపదుని కాగ్రహము కలిగి 'శ్రీయుక్తులకు దరిద్రులకు సఖ్యముండదు. నీవు మందప్రజ్ఞుడవు. నీకు నేను సఖుడనను. చిన్ననాటి సౌహార్దములు కాలవశమున నశించును. ధనికునకు దరిద్రునకు, శూరునకు అసమర్థునకు, విద్వాంసునకు మూఢునకు సఖ్యముండదు. సమమగు విత్తము కలవారికి, సమమగు పాండిత్యము కలవారికి పరస్పరము సఖ్యముండును' అని పరుషముగ పలుకగ ద్రోణుడు కోపగించి, అసమయమున తాను

చేయకలిగిన దేమియు లేక హస్తినాపురమునకు పోయి పరిచ్ఛన్న
ముగ నుండెను. భావమరిది యగు కృపుడు కౌరవపాండవులకు
ధనుర్విద్యాచార్యుడుగ నుండెను; వానితో బాటు విద్యార్థు
లకు అశ్వత్థామ "స్త్రవిద్యాసు నేర్పుచుండెడివాడు. ద్రోణు
నెవ్వరు గమనింపలేదు, ఒక రోజున రాజకుమారులాట లాడు
చుండగ వీటు (గోడీబిళ్ళ) నూతిలో పడెను. దానిని పైకితీయు
ట చేతగాక వారందరు మధనపడుచుండగ, కృశించి యుండు
టచే ఇల్లు ముడుతలు పడియున్న ద్రోణు డా దారిన పోవుచు
వారి అవస్థను చూచి 'భరతవంశమున పుట్టిన మీరు దీనిని
పైకి తీయలేకపోవుటేమి' అని పరిహసించెను. దానిని కాను
తీయుదుననియు దానినేగాక నూతిలో ఉంగరమును పడవైచి
దానిని కూడ తీయుదుననియు చెప్పి తనకు భోజనము కలుగు
నట్లు చేయుడనియు ఆరాజకుమారులను కోరెను. 'కృపా
చార్యుని అనుమతితో నీకు శాశ్వతమగు భోజనము దొరకు
న'ని యభిప్రిరుడు చెప్పి వీటును పైకితీయవలయునని ద్రోణుని
అర్థించెను. గుప్పెటితో గడ్డినిలాగి ద్రోణుము కాడలను
మంత్రించి వానిచే వీటును భేదించి నూతిలోనుండి దానినిపైకి
లాగెను. రాజకుమారులందరు ఆశ్చర్యమొంది ఒక అంగుళీయక
మును నూతిలో పడవైచి దానిని కూడ తీయవలయునని
ద్రోణుని అడిగిరి. దానిని కూడ ద్రోణుము బాణమును ప్రయో
గించి పైకితీసినపుడు కుమారులందరు అమితానందము నొంది
వానిచుట్టు చేరి వానిని ప్రశంసించిరి, ఈ విషయమును
భీష్మునకు చెప్పవలయునని వారి నతడు కోరగ వారు భీష్మ
నకు చెప్పిరి. భీష్ముడు ద్రోణుని పిలుపనంపి వాని పుట్టుపూ

మొదలుగాగల విషయము లడుగగ ద్రోణుడిట్లు చెప్పెను. 'నేను భరద్వాజుని పుత్రుడను; అగ్నివేశునియొద్ద ధనుర్వేదము నభ్యసించితిని. నాకు ద్రుపదుడు బాల్యస్నేహితుడు. తాను పట్టాభిషిక్తుడైన తరువాత తన ఐశ్వర్యమును నాఐశ్వర్యముగనే భావించుకొన వచ్చునని చిన్నతనములో చెప్పుచుండెడివాడు. ఆదిత్యవర్చసుడగు నా కుమారుడు, ధనికుల పుత్రులు క్షీరమును త్రాగుచుండగ చూచి తనకు పాలు కావలెనని ఏడ్చెను. ధర్మపూర్వకమైన పరిగ్రహము కావలెనని నేను గోవు కొరకు ప్రయత్నించితిని. కాని నాకది లభ్యముకాలేదు. ధనికుల కుమారులు పిండిలో నీరు కలిపి పాలని చెప్పి నాకుమారున కిచ్చిరి. ఆ పిండినీరు త్రాగి పాలుతాగితి వని సంతోషముతో వాడు గంతులిడ మొదలిడెను. వారందరు వెక్కిరించిరి. నేను దుఃఖమొందితి, ధనలోభమున పరసేవచేయు నని సంకల్పించుకున్నందులకు ననున్ను నేను నిందించుకొని, నా పూర్వస్నేహితుడగు ద్రుపదుని వలన ధనము సంపాదించవచ్చు నను ఆశతో వానిదగ్గరకు వెళ్ళినపు డతడు ననున్నవమానించి ఒక్కరాత్రికి భోజనమిత్తునని చెప్పెను అంతట నేను కురుదేశమునకు వచ్చితిని.' ద్రోణవాక్యములను విని భీష్ముడు వాని నోదార్చి, తమ అదృష్టమున ద్రోణుడు కురుదేశము నకు వచ్చెనని వానిని సంభావించి, కురుదేశపుంచుండి సకలైశ్వర్యముల ననుభవింపుచు కుమారులకు అస్త్రవిద్య నేర్పవలయునని ప్రార్థించెను.

ద్రోణుని ఆచార్యత్వము

ధార్తరాష్ట్రులు, పాండవులు ద్రోణుని శిష్యులై నపుడు వారందరతో తన కొక కాంక్షితమున్నదనియు, కృతాస్త్రులైన తరువాత శిష్యులు నెరవేర్చవలయు ననియు ద్రోణుడు చెప్పగ అర్జునుడొక్కడే తాను చేయుదునని చెప్పెను ద్రోణుడపుడు వానిని కౌగలించుకొని శిరము మూర్కొనెను. శిష్యులందరలో అస్త్రవిద్యా ప్రయోగమున లాఘవము సౌష్ఠవము కలవాడర్జునుడయ్యెను. అంచేవాని కుండు మిగిలిన శిష్యులందుకంటె ద్రోణునకు అధికము ప్రీతి కలదు. కర్ణుడుకూడ ద్రోణుని యొద్దకు అస్త్రశిక్షకై చేరెను. ఒక దినమున శిష్యులందరకు కమండలువుల నిచ్చి విస్తీర్ణ ముఖము కిలిగిన కుంభమును తనకునూరునట్టిచ్చి ఒక్కసారిగ అందరు జలముతో నింపి తీసుకొనిరావలెనని ద్రోణాచార్యుడు చెప్పి నపుడు అర్జునుడు వారుణాస్త్రముచే కమండలువులు పూరించి గురుప్రతీక్షితో సమముగ తిరిగివచ్చెను. ఇష్వస్త్రప్రయోగ మున అర్జునుని కౌశలమును గమనించిన ద్రోణుడు వానికి చీకటిలో భోజనము నెపుడు పెట్టవదని వంటవారితో చెప్పెను. కాని ఒక దినమున పెద్దగాలివచ్చినపుడు రాజకుమారులు భోజనమొనరించుచుండగ ప్రదీపము లారిపోయినవి. అర్జునుడు భుజించుచునేయుండెను. అభ్యాసవశమున గురి తప్పక తన నోటిలో ముద్ద సరిగపడుచుండుట గమనించి అర్జునుడు రాత్రిసమయమునకూడ ధనుర్విద్య సభ్యసించ మొదలిడెను. వాని జ్యాతల నిర్ఘోషమును ద్రోణుడువిని, సంతసించి, పృథ్వీ

35)

యుందు అర్జునునితోసాటియైన ధనుర్ధరుము లేడని అతము పేరొందునట్లుగ తాను వానికి శిక్షణనిత్తునని చెప్పెను. శిష్యు లందరిలోను గురువుపై అర్జునునకు నధికపు ప్రభ్తిగలదు.

ఏకలవ్యుని శిష్యత్వము

నిషాదరాజ కుమారుడగు ఏకలవ్యుడు ద్రోణుని సమీపించి శిష్యునిగా గ్రహించవలయునని ప్రార్థించెను. కాని అతడు నిషాదుడైనందున ద్రోణుడు డంగీకరించలేదు. ద్రోణుని పాదములకు ప్రణమిల్లి ఏకలవ్యుడు అడవికిపోయి మట్టితో ద్రోణుని మూర్తిని కల్పించి వాని యందు గురుభావముంచి ధనుర్విద్య నభ్యసించి అందు కుశలుడయ్యెను. కురుపాండవులొకదినమున ఒక వేటకుక్కతోడ అడవికిపోయిరి. నిషాదుని శరీర గంధమును గ్రహించి కుక్క మొరుగసాగెను. ఏకలవ్యుడు శబ్దవేధియగుటచే ఆ శబ్దముబట్టి కుక్క-నోటిలో పడునట్లుగ ఏడు బాణములను వేసెను. శ్వానము రాజకుమారుల దగ్గరకువచ్చినపుడు వారు ఆశ్చర్యమొంది అట్టి ప్రతిభావంతుడగు ధనుర్ధరుడెవ్వరని అన్వేషించి అత డేకలవ్యుడని తెలుసుకొనిరి. తాను నిషాదాధిపతియగు హిరణ్యధనువు యొక్క కుమారుడననియు ద్రోణుని శిష్యుడననియు అతడు చెప్పెను. మరల నగరమునకుపోయిన తరువాత అర్జునుడు ద్రోణుడిదివరలో చెప్పినమాటను వానికి గుర్తుచేసి, తనకంటె విశిష్టుడగు ధనుర్ధరుడు ద్రోణశిష్యుడొకడు కలడని సూచించి ముగ పలికెను. ద్రోణుడు విస్మయమొంది ఏకలవ్యుని కడకేగి

నపుడు శిష్యుడు ప్రాంజలియై తా నెట్లు ధనుర్విద్య నభ్య
సించినది చెప్పెను. అంత తన వేతనమును తనకీయ వలెనని
ద్రోణుడడుగగ బ్రహ్మవేత్తయగు గురువున కీయరానిదేదియు
లేదని చెప్పి, గురువుకోరిన ప్రకారము తన అంగుష్ఠమును
కోసి ఇచ్చెను. మిగిలిన వేళ్ళతో అతడు ధనువు నాకర్షిం
చగ వాని యందు వెనుకటి నైపుణ్యము కనబడలేదు. అపుడు
అర్జునునివంటి విలుకాడు ఉండదని ద్రోణుడు చెప్పినమాట
నిక్కమయ్యెను.

శిష్య పరీక్ష

భీమ దుర్యోధనులు గదాయుద్ధమందు నిపుణులైరి.
యుద్ధరహస్యముల నెరుగుటలో అశ్వత్థామ అందరికంటె
మిన్నయయ్యెను. నకుల సహదేవులు ఖడ్గయుద్ధమందు శ్రేష్ఠు
లైరి. బుద్ధియోగమునందు, బలోత్సాహములందు బాణ
ప్రయోగమందు గురుభక్తియందు అర్జును డందరను మించి
యుండెను. రథికులలో యుధిష్ఠిరుడు శ్రేష్ఠుడయ్యెను. ఒక
నాడు శిష్యుల పరిహరణ జ్ఞానమును గురువు కనుగొనదలచి
ఒక వృక్షమందు భాసము (లక్ష్యము) నొకదానిని ఆరోపించి
దాని శిరమును నడగొట్టవలెనని ఆదేశించి ముందు యుధిష్ఠి
రుని పిలిచి "నీకు భాసము కనబడుచున్నదా" అని అడిగెను.
"కనబడుచున్న"దని అతడు ప్రత్యుత్తరమిచ్చెను. "వృక్షము,
నేను, నీ తమ్ములుకూడ నీకు కనిపించుచుండిరా" అని గురువు
అడిగినపుడు అందరు కనుపించుచుండిరని అతడు బదులు

చెప్పెను. ఆచార్యుడు అపీ్రత మనస్కుడై వానికి సాధ్యము కాదని భావించి మిగిలినవారి నందరను పిలచి అడిగినపుడు వారుకూడ ఇట్లే బదులు చెప్పినమీదట వారి నందరను కాదని అర్జునుని పిలచి అడిగెను. తనకు భాసముయొక్క శిరము తప్ప ఇతరమేదియును కనబడుటలేదని అర్జునుడు చెప్పి దాని శిరమును బాణముచే నేల కూల్చెను, లక్ష్యశుద్ధి కల వాడు అర్జునుడేనని గ్రహించి వానివలననే తాను ద్రుపదుని పై కక్షసాధించగలనని దోణుడు భావించెను. గంగలో స్నానమాచరించుచున్న ద్రోణుని మొసలియొకటి పట్టుకొని నపుడు అర్జునుడు అయిదు బాణములను పీయోగించి దానిని ముక్కలు ముక్కలుగ ఖండించగ దోణుడు సంపీతుడై వానికి బీహ్మశిరోస్త్రము నుపదేశించి దానిని మనుష్యులపై పీయోగించవలదనియు, అల్పతేజస్కునియందు పీయోగించిన అది లోకములను దహించుననియు, శతుర్వు అమానవముగ అర్జునుని వధి పంపుచినపుడే ఈఅస్త్రము పీయోగించవలెనుయు ఉపదేశించెను.

అస్త్రపీదర్శనసమయమున దోణుడు అర్జునుని పీశంసించి వాని అస్త్రవిద్యాకౌశలమును పీక్షకులకు చూపింపుమని ఆదేశించెను. అర్జునుడనేక విద్యలనుచూపి అందరి మన్ననల నొందుచుండగ కర్ణుడు రంగస్థలము దగ్గరకువచ్చి పార్థుడొనరించిన పనుల నన్నింటిని తాను చేయుచునని చెప్పి దోణునిచే అనుమతుడై క్షణములో యంత్రముచే ఉత్పన్నమైనవాని

వలె రంగమున ప్రవేశించి ఆ పను లన్నిటిని అవలీలగ చేసెను.

ద్రుపదుని పట్టుకొనుట

ద్రుపదుని రణమున జయించి తనకు గురుదక్షిణగ ఇవ్వవలెనని ద్రోణుడు కోరినపుడు అందుకొరకై కర్ణసహితులైన కౌరవులు, పాండవులు వెడలిరి. ద్రుపదుడు కౌరవులకు సాధ్యుడు కాడనియు అర్జునునకే సాధ్యుడగుననియు ద్రోణుడు రహస్యముగ అర్జునునికి చెప్పెను. ముందు కర్ణసహితులైన కౌరవులు ద్రుపదునిపై దాడి వెడలిరి; కాని పాంచాలుర ధాటిపాటమున కాగలేక వారు వెనుకకు మరలిరి. అప్పుడు యుధిష్ఠిరుని వెనక నుండమని చెప్పి భీముడు గదాధారియై సేనాగ్రమున నడచుచుండ నకులసహదేవులు చక్రరక్షకులుగ నుండగ అర్జునుడు ద్రుపదునితో పోరాడుటకు వెళ్ళెను. ఘోరమగు యుద్ధమందు అర్జునుడు వికర్షించి ద్రుపదుని రథమును గుర్రములను సూతుని పడగొట్టి వాని రథముపై లంఘించి సింహము గజమును పట్టుకొనునట్లు వానిని పట్టుకొనెను. ద్రుపదుని పట్టుకొనిన తరువాత వానిసేనను మర్దించ వలయు పనిలేదని అర్జునుడు భీమసేనాదులను వారించి ద్రుపదుని ద్రోణునకు గురుదక్షిణగ నిచ్చెను. అప్రదు భగ్న దర్పుడై అపహృతధనుడై యున్న ద్రుపదుని చూచి ద్రోణుడిట్లనెను. 'నీ రక్షణమును విస్మరించి నిన్న నా శిష్యులు పట్టుకొనిరి అయినను మేము బ్రాహ్మణులము, క్షమించు

కారము. నీకు ప్రాణభయము లేదు. నీకు వరమిచ్చుచున్నాను. నీకీ రాజ్యములో సగము భాగ మిచ్చెదను. సగము నేను గ్రహించెదను. రాజునకు రాజుతోడనే సఖ్య ముండునని గదా నీవు నా కివివర మో చెప్పియుంటివి! నేను రాజున్నై నీ తోడి చెలిమితో నుండెదను. అని ద్రోణుము చెప్పి గంగకు దక్షిణ దిశను దుర్గపదుని రాజుగ నుంచి తాను ఉత్తరదిశను రాజై అహిచ్ఛత్రమను రాజ్యమును గైకొనెను. అగస్త్యుని వలన అంగిరసుడు, అంగిరసుని వలన ద్రోణుడు, వానివలన అర్జునుడు పొందియున్న బ్రహ్మశిరోస్త్రమును సమయము వచ్చినపుడే ప్రయోగించవలెననియు, సంహారాయుధమును కాపాడవలెననియు ద్రోణుడు అర్జునునకు మరల గుర్తుచేసి తనకు మరియొక గురుదక్షిణ కావలెనని అడిగెను. ఏమిదానవల యునో వెంటనే చెప్పవలయునని అర్జునుడు ప్రార్థించగ తన కును పార్థునకును యుద్ధము తటస్థించిన యెడల వానితో తాను యుద్ధ మొ రించుచుండగనే శిష్యులను ప్రతియుద్ధ మొనరించ వలెనని గురువు కోరెను. గురుభక్తి గలిగిన అర్జునుడు దాని కంగీ రించెను,

ధృష్టద్యుమ్న జననము

తనకున్న పుత్రులలోను ఐం ప్రులలోను ద్రోణుని జయించగలిగిన వారులేరని దుర్గపదుడు భావించి వానిని జయించగలిగిన పుత్రునికై యాగము చేయవలెనని సంకల్పించి ఉపయాజునను బ్రాహ్మణ శ్రేష్ఠుని ఒకసంవత్సర మూశ్రయించి

చెను. కాని ఫలకాంక్షీయును, తన అన్నయునైన యాజునివలన ప్రయోజని కార్యము నెర వేయునని యుపయాజుడు చెప్పెను. అంతట యాజుడొక అర్బుదము గోవుల నిత్తునని యాజుని ప్రలోభపెట్టి యజ్ఞ మొసరించెను. అకాముడగు ఉపయాజుడు కూడ, యాజుని ప్రోద్బలమున, యజ్ఞములో పాల్గొనెను. హవిస్సంతమున అపత్య విధ్వనమును గ్రహించుటకు రమ్మని యాజుడు రాణిని పిలువగ ఆమె తానతుదిగ స్నానించియు, శుచియగు వరకు వేచియుండ వలెనని కోరెను. కాని ప్రయోగవిధి విలంబనమును సహించదని యాజుడు చెప్పి పావకునిలో నుండి జ్వాలారూపుడును, ఘోరరూపుడును, కిరీటియు కవచ యుక్తుడునగు కుమారుని, దర్శనీయాంగియు పద్మపలాశాక్షియగు కుమార్తెను, ఉద్భవింపజేసెను. తనలోని అన్యయగు స్త్రీ తనకు తల్లియని వీరిద్దరు భావింప కుండునట్లుగ అనుగ్రహించుమని రాణికోరెను. యాజు డట్లేనని అనుగ్రహించెను. ధృష్టు (ప్రగల్భ) డగుట వలనను, ద్యుమ్నము (శక్తి) కలవాడగుట వలనను కుమారునకు ధృష్టద్యుమ్నుడను పేరు కలిగెను. కన్య కృష్ణవర్ణయైనందున ఆమెకు కృష్ణ యను పేరిడిరి. ధృష్టద్యుమ్నుడు ద్రోణుని యొద్దనే అస్త్ర శిక్షనొందెను.

ద్రౌపదిని వివాహమాడి పాండవులు తిరిగి హస్తినాపురమునకు వచ్చినపుడు వారికి అర్ధరాజ్య మీయవలెనని ద్రోణుడు చెప్పెను. పాండవులు వనవాసమునుండి తిరిగివచ్చి తమతో యుద్ధమాడినను ద్రోణుడు తమకొక ద్వీపమువలె సహాయుడుగ నుండునని ధార్తరాష్ట్రులు భావించి ద్రోణుని

సంతుష్టుని చేయుటకై ఈ రాజ్యమంతయు నీదేనని చెప్పి. కాని దుర్యోధనుడు తనవధకై ధృష్టద్యుమ్నుడు జనించెనియు, పాండవులు సక్రమముగ వనవాసమొనరించి వైరనిర్యాతనము గావింతురనియు, పాండవులు వనవాసమున కేగుచున్నపుడు ధార్తరాష్ట్రులకు కలుగుచున్న సుఖము ముహూర్తకాల ములో నశించుననియు చెప్పెను. గోగ్రహణ సమయమున కౌరవులతో వచ్చిన దుర్యోధనుడు ఘోషయాత్రలో చిత్రసేనుడు బంధించుకొనిపోవుచుండగా ధర్మరాజు ఆజ్ఞపై భీమార్జునులు విడిపించిరనియు, అట్టి ధర్మరాజు ఇప్పుడు ద్యూతమాడి రాజ్యమును పోగొట్టుకొనుట ధర్మమా అని ప్రశ్నించెను. ఇట్లు ధర్మరాజు ద్రౌపదితో మాట్లాడుచుండగా భీమసేనుడు ధర్మరాజు వద్దకు వచ్చి ఇట్లనియె.

"అన్నా! నీవు ధర్మమార్గమును విడువకుండుటచే మేము ఇట్టి కష్టములపాలైతిమి. ధర్మమార్గమును విడిచి నీవు ఇతరులవలె ప్రవర్తించినచో మేము సుఖింపగలము. ధర్మమార్గమును విడువకుండుటచే మనకు ఈ కష్టములు కలుగుచున్నవి. ధర్మమార్గమును విడిచి ప్రవర్తించినచో మనకు ఈ కష్టములు కలుగవు. ధర్మమార్గమును విడిచి ప్రవర్తించుటకు నీకు ఇష్టము లేకున్నచో నీవు

యున్నందున మరల అట్టి స్థితి కలుగకుండుటకై రాజసేవను వదలుకొనలేక కౌరవపక్షమున ఇక డుండియుండవచ్చును. అవియునుగాక భీష్మ్ డేపక్షమంచున్న దోణు డాపక్షమం దుండును. నా రిద్దరకట్టి స్నేహముకలదు. అందుచే పాండవ పక్షపాతియైన దోణుడు కౌరవుల పక్షమున యుద్ధ మొనరిం చెను.

యుద్ధములో దోణుడు

దోణుని వధార్థముపుట్టిన ధృష్టద్యుమ్నుడు యుద్ధము రెండవరోజున దోణుని వధించదలచి వానితో తలపడి తీవ్ర మగు యుద్ధమును చేయుగ దోణుడు వానిని శరవృష్టిచే ముంచి విరథుని చేసెను. అత డంతట శక్తిగదాదులను దోణునిపై ప్రయోగించగ దోణుడు వాని నన్నిటిని అవ లీలగ ప్రతిఘటించెను. ఆరవదినమున మరల ధృష్టద్యుమ్నుడు భీమసహాయుడై దోణునితో పోరొనర్చెను. కాని దోణుడు వానిని మరల విరథునిచేసి పాండవ సైన్యమును నాశ మొందించెను; విరాటపుత్రుని చంపెను. భీము డొకమారు దోణుని బాణములచే గాఢముగ కొట్టగ దోణుడు వయో వృద్ధుడగుటచే, మూర్ఛిల్లెను. ద్రోణుడును అర్జునుడును యుద్ధము 9 వ రోజున చూపరు లాశ్చర్య మొందునట్లు ద్వైరథ మొనర్చిరి; 10 వ దినమున దోణుడు తన కుమారు నితో ఇట్లు చెప్పెను. "ఈ దినమున అమంగళరూపుడగు శిఖండిని ముందిడుకొని భీష్మ్నుని చంపుటకు శత్రువులు ప్రయ

తిన్నింతుగు. అర్జునుడు శూరుడు, జితక్లేశుడు, లఘువిక్ర
ముడు, దేవతలకుకూడ అజయ్యుడు. యుధిష్ఠిరుడు ధర్మ
మూర్తి. ధార్తరాష్ట్రుల మాధ్యము వలన యుద్ధము తప్పక
వచ్చినది. నీవు అర్జునుని మార్గమును పరిహరించి ముందుకు
పోయి పాంచాలురతో యుద్ధ మొనరించుము; ఇది ప్రాణ
మును కాపాడుకొనునట్టి సమయము కాదు, పుత్రుడు చిరకా
లము జీవించవలెనని తండ్రికి ఉండును. కాని మన మిపుడు
క్షాత్రధర్మ మవలంబించి యుంటిమి. కావున నేను చెప్పి
నట్లు యుద్ధ మొనరించుము. నేను యుధిష్ఠిరాదులతో
యుద్ధము చేయ [illegible]." భీష్ముడు యుద్ధములో నేలకూలెనను
అప్రియవార్తను ద్రోణుడు విని విసంజ్ఞుడై రథమందుండి
క్రిందపడి వెంటనే తెలివితెచ్చుకొని యుద్ధ మా దినమున
ఆపివేసెను.

భీష్ముని అనంతరము ద్రోణునకి సైన్యాపత్యము కట్టి
పెట్టగ అత డధికముగ ప్రీతుడై దుర్యోధనునకు వరమిత్తునని
చెప్పగ అతడు యుధిష్ఠిరుని పట్టుకొని తనకు బందీగా ఇవ్వ
వలెనని కోరెను. కానిఈ పని అర్జునుడు వాని పక్కనున్నపుడు
చేయ శక్యము కాదనియు, అతడు లేనిసమయమున వానిని
గ్రహింతుననియు ద్రోణుడు చెప్పి యుధిష్ఠిర గ్రహణమునకై
ప్రయత్నించెను. కాని పట్టుకొనలేక పోయెను. ద్రోణుడు
నిత్యము తన పరాక్రమమును చూపుచు శత్రుసైన్యమును
సంహరించుచుండెను; పద్మవ్యూహమును పన్ని అభిమన్యువధకు
కారకు డయ్యెను; యుయుధానుడగు సాత్యకిసి ద్రోణు డెదు

రొ్కొని ఘోరమగు సంగ్రామ మొనరించెను; ద్రోణు డాగ్నే యాస్త్రమును ప్రయోగించగ సాత్యకి వారుణాస్త్రమును ప్రయోగించెను; దోణుడు ధర్మజునితో యుద్ధ మొనరించి వాని ధనుస్సును భగ్న మొనరించినపు డందరు ధర్మజు డిక హతుడగుచుండెనని భయ మొందిరి; కాని యుధిష్ఠిరుడు క్రోధముతో ద్రోణునిపై శక్తిని ప్రయోగించగ ద్రోణుడుహతు డయ్యెనని అందరు భావించి. యుధిష్ఠిరునిపై ద్రోణుడు బ్రహ్మాస్త్రమును ప్రయోగించగ అతడుకూడ ఆ అస్త్రమునే ప్రయోగించి దోణాస్త్రము నుపశమింపజేసెను; చివరకు యుధిష్ఠిరుని విరథునిచేసి ద్రోణుడు వానిని పట్టుకొనుటకు ప్రయత్నించుచుండగ అతడు సహదేవుని రథమెక్కి వెడలిపోయెను; జయద్రథుని వధించుటకై వెడలిన అర్జునుని జాడ కనుగొనుటకు సాత్యకి వెడలించుచుండగ దోణుడు వాని నడ్డగించగ తాను తన గురువగు అర్జునునిదారకై పోవుచుంటినని సాత్యకి చెప్పి పరమ గురువును తప్పించుకొనిపోయెను; కాని మరల ద్రోణుడు అడ్డము నిలచి సాత్యకి యొక్క సారథిని కూల్చగ తానే హయములను పట్టుకొని రథము నడుపుకొనుచు సాత్యకి ద్రోణ సారథిని చంపి రథాశ్వము లక్కడ నుండి పారిపోవునట్లుచేసెను; పాంచాలు లందరు దోణవధను కాంక్షించుచు వానిపై మూగినపుడతడు వీరకేతువు మొదలైనరాజులను వధించెను; ధృష్టద్యుమ్నుడు క్రుద్ధుడై ద్రోణుని వక్షఃస్థలమున గట్టి బాణములతో కొట్టగ అతడు మూర్ఛనొందెను; అపుడు ధృష్టద్యుమ్నుడు ఖడ్గమును గ్రహించి

ద్రోణుని శిరమును ఖండించుటకై తన రథమును దిగి వాని
రథ మెక్కెను; ఇంతలో ద్రోణుడు మూర్ఛనుండి తేరుకొని
వానిపై వైతస్తికములను శరములను ప్రయోగించగ ధృష్ట
ద్యుమ్నుడు మరలిపోయెను; తరువాత పాంచాలు రందరు
యుద్ధభూమిని వదలి పారిపోవునట్లుగ ద్రోణుడు తీవ్రమగు
యుద్ధ మొనరించెను. కేకయ దేశాధిపతి యగు బృహత్
క్షత్త్రుని చేదిరాజగు ధృష్టకేతువు మొదలైన వారిని వధించి
పాంచాలురను పారద్రోలి వయసాశీతి పంచమ వృద్ధుడైన
ద్రోణుడు షోడశవర్షీయుని వలె యుద్ధమున పరాక్రమించు
చుండగ వీని నెట్లు సంహరించగలమా అని యుధిష్ఠిరుడు
చింతాక్రాంతు డయ్యెను; అన్నకు భీముడు ధైర్యము చెప్పి
శత్రుసైన్యమును ప్రవేశించబోవగ. తన అనుమతిలేని దే
ప్రవేశము సాధ్యము కాదనియు తన అనుమతిచే అర్జునుడు
ప్రవేశించెననియు ద్రోణుడు చెప్పినపుడు భీముడు 'నీ అనుమ
తిచే అర్జునుడు ప్రవేశించలేదు; శకసైన్యమందు గూడ
నతడు ప్రవేశించగలడు; నీయందు గురుభావముచే అతడు
వినయముగ పలికెను; నేను అర్జునుడను కాను, భీమసేనుడను;
నీకు శత్రువును, మాకు గురువగుట వలన నీవు మాకు తండ్రి
వంటివాడవు. మేము నీకు పుత్రులవంటి వారము కాని నీవిపుడు
బ్రహ్మబంధువుగనుండి విపరీతముగ ప్రవర్తించుచుంటివి;
నీకు మాయందున్నట్లు నీపై మాకు శత్రుభావముండవలెను;
అని పలికి తన గదతో ద్రోణుని సారథిని, రథాశ్వములను
వధించెను; అపుడు ద్రోణుడు మరియొక రథమెక్కెను.

సైంధవుడు హతుడైనపుడు దుర్యోధనుడు తనకు రక్షకులు లేరనియు, తా నిక మరణింతుననియు పలికి ఆచార్యుని నిందించగ వాని వాక్యములచే పీడితుడై దుర్యోధనుని సేవకోసమన్నందులకు తన్నుతాను నిందించుకొని తోషావిష్టుడై ద్రోణుడు యుద్ధమొనరించెను. ఆచార్యుడు స్థిరుడనియు అగ్గునాదులను జయించలేడనియు, వానిని నిందించి ప్రయోజనములేదనియు కర్ణుడు దుర్యోధనునకు చెప్పెను. రాత్రిసమయమున యుద్ధమొనరించవలెనని ద్రోణుడాదేశించి అంద నేకులను సంహరించెను. ధర్మరాజుతో తల పడినపుడు ద్రోణుడు పరమాస్త్రములను ప్రయోగించగ ధర్మరాజు వానినన్నిటిని నివారించెను. చీకటిదట్టమైనపుడు ఒకొక్క రథమున రెండేసి దీపికలను, ఒకొక్క ఏనుగుపై మూడు ప్రదీపికలను, ఒకొక్క అశ్వముపై ఒక మహాప్రదీపమును ఉభయ సైన్యములుంచి యుద్ధమాడిరి. ద్రోణవధకై ధృష్టద్యుమ్నుడెంత ప్రయత్నించినను సాధ్యమగుటలేదు. అర్ధరాత్రి సమయమున సైనికులందరు నిద్రాపరవశులై, స్వప్నమైనది పరమార్థమైనది తెలియక చంపుకొనుచుండిరి. అపుడు సైనికులందరను ఉన్నతావుననే నిదురించవలెనని అర్జునుడాదేశించెను. కౌరవసేనగూడ ఆవిధముగనే నిదురించెను. ఒక ముహూర్తకాలమిట్లు నిదురించినపిమ్మట చంద్రోదయమైనదనియు, అపుడు మరల యుద్ధమొనరించిరి. పాండవపక్షపాతియని ఆచార్యుని మరల దుర్యోధనుడు నిందించగ అర్జునుడజయ్యుడని అతడు వానిని ప్రశంసించి తాను అరాతి నిక్రమించి

పాంచాలుని వధించనిదే కవచము నూడదీయనని ప్రతిజ్ఞచే
సెను. తానే దుశ్శాసన కర్ణాది సహాయుడై అర్జునుని వధింతునని
దుర్యోధనుడు పలికినపుడు ద్రోణుడు నవ్వెను. ఆరాత్రి
ఇంకను తృతీయావశేషమై యుండగ ద్రోణుడు మరల
యుద్ధము మొదలిడి విశాలదుర్గపదులను చంపెను. పాంచాలు
లెవరును వారిని ద్రోణుని శారినుండి రక్షించలేకపోయిరి,
అంతట అర్జునుడు ద్రోణుని యుద్ధమున తాకగ ఆ యుద్ధము
దేవాసురుల నాకర్షించెను. రుద్రుడు ద్వితీయభూతుడై వీరిద్దర
రూపమున పోరాడుచుండెనా అను భావము చూపరులకు
కలిగినది. ఆచార్యునియందు జ్ఞానమేకస్థమై యుండగ పాండ
వునియందు జ్ఞానయోగములు కలసియున్నవాయు, ఆచార్యుని
యందు శౌర్యమేకస్థమై యుండగ పాండవునియందు బల
శౌర్యము లున్నవాయు భూదరు డుపదేశించిరి. ఇద్దరు బ్రహ్మా
స్త్రమును ప్రయోగించిరి. ఈ ప్రకారయుద్ధములో ద్రోణుడు సర్వ
సైన్యమును క్షయమొందించుచుండగ, ఇంక ఆగిన ప్రయో
జనము లేదనియు, అశ్వత్థామహతుడైనట్లుగ ధర్మరాజు
అసత్యమును పలికినగాని పాండవసేన క్షేమముగ నుండ
దనియు కృష్ణుడు చెప్పగ, ఇక తప్పక వచ్చి ధర్మరాజు అట్లే
పలికెను. భీముడా మాటనే చెప్పినపుడు ద్రోణుడు విశ్వసిం
చక ధర్మరాజును చూచి 'ఈ మాట నిక్కమా?' అని అడిగి
సత్యమని తెలుసుకొని శోకోపహత చేతస్కుడై ధృష్టద్యు
మ్నునితో యథాపూర్వముగ యుద్ధము చేయలేకపోయెను.

ద్రోణుని దీనస్థితిని గమనించి ధృష్టద్యుమ్నుడు వానిని చంపుటకై అధికముగ ప్రయత్నించుచుండెను. అప్పటికి రెండు దినములనుండి సేనాపతిగ ఘోరయుద్ధ మొనరించుచున్న ద్రోణుని కా సమయమున స్మృతులు స్ఫురించ లేదు. బాణములు తుడు మొండినవి. కాని ప్రయత్నపూర్వకముగ యుద్ధ మొనరించుచు ధృష్టద్యుమ్నుని రథమును నేల గూల్చెను. అపుడతడు ఖడ్గమును చేబూని ద్రోణుని వధించుటకు ప్రయత్నించుచుండగ ఆచార్యుడు వైత్సికములను శరములను ప్రయోగించి వాని ఖడ్గచర్మాదులను భగ్నమొనరించెను. ద్రోణుని వశమొంది యున్న ధృష్టద్యుమ్నుని కపుడు సాత్యకి రక్షకు డయ్యెను. యుధిష్ఠిరుని ప్రచోదనచే మరల ధృష్టద్యుమ్నాదులు ద్రోణునిపై పడిరి. ద్రోణు డిక మరణించవలెనని సంకల్పించుకొనెను. ఆని వామభుజము, వామ నేత్రము కంపించినవి. కాని ఒక్కసారి భాగుగ యుద్ధము చేయుదలచి ధృష్టద్యుమ్నుని పరభుని చేసెను. ఆ సమయమం దెవరికిని ద్రోణుని ఎదుట నిలువనశక్యముకాలేదు. ధృష్టద్యుమ్నుడు వానిని వధించుటకై జన్మ మెత్తినవాడు కావున వానిని మరల భీముడు ప్రచోదన చేయగ నతడు ద్రోణునితో పోరాడుచు దెబ్బతినుచుండగ భీముడు మెల్లగ ఆచార్యుని సమీపించి ఇట్లనెను. "క్షత్త్రిధర్మ మవలంబించి బ్రహ్మబంధువులు యుద్ధ మొనరించుచున్న ఇంతటి జనక్షయము కలిగెడిది కాదు. సర్వభూతములందు అహింసధర్మము. ధర్మమునకు బ్రాహ్మణులు మూలము. నీవు బ్రహ్మవేత్తవు

పుత్రదార ధనములందు కోరికతో స్వీకర్తృస్థులైన మిత్రులను వధించుచు వికర్తృడవై నీవు మూఢునివలె ఆచరించుచున్నావు. నీ వెవరికొరకై యుద్ధము చేయుచుంటివో అతడు మరణించెను. ధర్మరాజు చెప్పినమాట సత్యము" ఈ వాక్యములను విని ద్రోణుడు ధనస్సును విసర్జించెను కర్ణకృప దుర్యోధనులను పిలచి, తాను శస్త్రమును విసర్జించుచుంటినని యు, ఇక వారే యుద్ధమాడవలెనని యు, పాండవులకు శివమగుగాక అని యు పలికి, ద్రౌణికొరకు విలపించి, రథమందుండియే సాంఖ్యయోగము నవలంబించి, ముఖమును ఊర్ధ్వముగా నొంచెను పైకెత్తి నిమీలితాక్షుడై ఓంకారోచ్చారణ మొనరించుచు జ్యోతిస్స్వరూపుడై దివమున కేగెను. అర్జునుడు వారించుచున్నను గతసత్త్వుడగు ద్రోణుని శిరోజములను ధృష్టద్యుమ్నుడు తన ఎడమచేతితో పట్టుకొని కుడిచేతిలో ఉన్న ఖడ్గముచే వాని శిరమును ఖండించి దానిని కౌరవసేన మందికెను. యుద్ధము 15 వ దినమున ఘోరమగు పోరు సలిపి ద్రోణుడు హతుడైనపుడు కౌరవసేన భీతిల్లి పలాయన మొనర్చెను.

కర్ణుడు

కుంతిభోజు డను రాజునకు సంతానము లేనందున యదువంశీయు డగు శూరుని కుమార్తె పృథను తెచ్చుకొని పెంచుకొనుచుండెను. ఒకనాడు దుర్వాసుడు వాని దగ్గరకు వచ్చి భిక్షను గోరి, తాను ఇచ్చవచ్చినట్లు వచ్చిపోవుచుండు ననియు, తన విషయములో ఎట్టి అపరాధము జరుగకూడ దనియు చెప్పగ కుంతిభోజు డంగీకరించి, దుర్వాసుని ప్రభావమును, సులభకోపమును గురించి కుంతికి చెప్పి కడుజాగరూకతముగ మెలగవలయునని హెచ్చరించి, ఋషిసత్కారమున కామెను నియోగించెను. దుర్వాసు డొకప్పుడు పొద్దున వచ్చెదనని చెప్పి సాయంకాలమునకో రాత్రికో వచ్చెడివాడు. అసమయమున వచ్చి భోజన మర్థించెడివాడు. ఎన్ని ఇబ్బందులను పెట్టెనను కుంతీదేవి అన్నింటిని ఓర్చి ఒక్క సంవత్సరము మునికి పరిచర్య లొనరించెను. సులభకోపనుడగు దుర్వాసు డామె పరిచర్యలకు సంతసించి వరము కోరుకొనమనగ అమె తనకు వర మక్కరలేదనియు, తన తండ్రిచెప్పినట్లు తాను చేసినందున తనకు తృప్తిగ నున్నదనియు చెప్పెను. 'నీకు వర మక్కరలేకపోయినను నే నిచ్చెదను. ఈ మంత్రిగ్రామమును గ్రహించుము. దీనివలన నీవు కోరుకొనిన దేవతలు నీకు వశ్యులగుదురు' అని అతడు చెప్పెను. మరల నిరాకరించిన ఏమి ప్రమాదము జరుగునో అని ఆమె భయపడి ఆ మంత్రిగ్రామమును గ్రహించెను.

ఒకనాడు కుంతి హార్మ్యతలమందుండి ఉదయించు చున్న ఆదిత్యునిచూచి, తన దగ్గరనున్న మంత్రము యొక్క ప్రభావమును తెలుసుకొనదలచి దాని నుచ్చరించి ఆదిత్యుని ఆహ్వానించగ అతడు యోగబలముచే ద్విధాభూతుడై ఒక రూపమున దివమున ప్రకాశించుచు మరియొక రూపమున భూలోకమున కామె దగ్గరకు వచ్చెను. మంత్రబలమును కను గొను కుతూహలమున తా నాహ్వానించితిననియు, ఇట్లొన రించినందులకు క్షమించవలయు ననియు, అతడు వచ్చినదారిని పోవలయుననియు అమె వానిని వేడుకొనెను. కాని తిరస్క రించిన యెడల ఆమెను తాను శపింతునని భయపెట్టి, ఆమెకు తనవంటి కుమారు నిత్తునని ప్రలోభింపచేసి, కన్యాత్వము చెడకుండ వర మిచ్చెదననియు, కలుగబోవు కుమారుడు సహజ కవచకుండలములతో జనించునని యు చెప్పి ఆమెకు దోషము వాటిల్లకుండ తన యోగబలముచే ఆమెయందు సూర్యుడు ప్రవేశించగ ఆమె గర్భవతి అయ్యెను. ఈ విష యము ఆమె దాడికి తప్ప ఇతరులకు తెలియకుండ గుప్త ముగ నుండెను. కొంతకాలమునకు బద్ధకవచుడును, కనకో జ్వలకుండలుడు నగు పుత్రు డామెకు పుట్టెను. అసమాన తేజోరాశియగు పుత్రుని విడువలేక విలపించి విలపించి ఎట్ట కేలకు వాని నొక పెట్టెలో పెట్టి అశ్వనదీజలములలో ఆమె విడిచిపెట్టెను. ఈ పెట్టె అశ్వనదినుండి చర్మణ్వతికి, అందుండి యమునకు, అందుండి గంగకు పోయెను. ధృతరాష్ట్రునకు సఖుడగు అతిరథుడను సూతుడు తన భార్య అగు రాధతో

జాహ్నవీనదీతీరమునకు వచ్చినప్పుడు ఆ పెట్టెను వానిభార్య చూచి దాని నొక్కుకు చేర్చి తీసిచూడగ తరుణాదిత్యసంకాశుడును, సహజ కవచకుండలాలంకృతుడును, దర్శనీయతముడునగు శిశువు కనపించెను. ఆ శిశువు దేవదత్తుడని అనపత్యుడగు అతిరథుడు సంతసించెను. వానిని చూచినంతనే రాధకు స్తన్యముద్భవించెను. వా రిద్దరు శిశువును గ్రహించిరి. సువర్ణకవచకుండలములను కలిగియుండుటచే ఆ శిశువునకు వసుషేణుడని బ్రాహ్మణులు నామకరణ మొనరించిరి.

వసుషేణుని పెంచుకొనిన తరువాత సూతునకు ఔరస పుత్రులు కలిగిరి. సూతపుత్రులందరలో ఇతడు శ్రేష్ఠుడగుట వలన వీనికి వృషుడను నామముకూడ కలదు; రాధ పెంది నందువలన కర్ణుడు రాధేయుడయ్యెను. కుమారు డొక్కడను చేరినది చారులవలన కుంతి తెలుసుకొనెను. తరువాత ఆమె స్వయంవరములో పాండురాజును వరించి వాని భార్య అయ్యెను. వసుషేణుడు పెరిగి పెద్దవాడైన తరువాత వాని తండ్రి అతిరథుడు వానిని హస్తినాపురమునకు పంపెను. అక్కడ కర్ణుడు కృపదోణుల యొద్ద ధనుర్విద్య నభ్యసించి దుర్యోధను సఖుడై నిత్యము అర్జునునితో స్పర్ధించుచుండెను.

అస్త్రవిద్యాప్రదర్శన సమయమున అర్జునుని అస్త్ర ప్రయోగ ప్రదర్శనమైన తరువాత బంగారు తొడిగిపెట్టువలె పొడుగుచు డైయున్న వసుషేణుడు ఆ అస్త్రము లన్నిటిని తాను ప్రదర్శించి నందున దుర్యోధనుడు సంతుష్టుడయి వానిని

అంగరాజ్యమునకు ప్రభువును చేసెను. అప్పుడతడు అతిరథు వకు నమస్కరించగ అతడు సూతుడని భావించి భీముడు వానిని కులవృత్తిచేసుకొనుమ నిందించి అర్జునునితో ద్వైరథ మొనరించుటకు యోగ్యుడు కాడని పరిహసించెను. వసుషేణుడు సహజ కవచకుండలములులను కలిగియున్నందున అత డవధ్యుడని భావించి యుధిష్ఠిరుడు భయమొందు చుండెడివాడు. ధనుర్వేదమున అర్జునుడు సర్వాధికు డయ్యె నని గ్రహించి కర్ణుడు రహస్యముగ ద్రోణుని సమీపించి తా నర్జునునితో తుల్యుడగునట్లు చేయువలయుననియు, తనకు బ్రహ్మాస్త్రము నుపదేశించవలయుననియు ప్రార్థించెను. బ్రహ్మక్షత్రియులకు తప్ప తదితరులకు బ్రహ్మాస్త్రము నుపదే శించకూడదని సూతుడగు కర్ణుని కోరికను ద్రోణుడు తిరస్క రించెను. అప్పుడు తాను బ్రాహ్మణుడనని చెప్పుకొనుచు కర్ణుడు పరశురాముని కడకేగి, శుశ్రూషచే వానినిమెప్పించి వానియొద్ద అస్త్రవిద్యను నేర్చుకొనెను.

ఒకనాడు అకస్మాత్తుగ ఒక బ్రాహ్మణుని హోమ ధేనువును, ఏదియో మృగమనుకొని కర్ణుడు బాణము ప్రయో గించి చంపెను. తాను బుద్ధిపూర్వకముగ చంపలేదనియు, తనను క్షమించవలయుననియు, ఈ ధేనువునకు బదులుగ అనేకములగు ధేనువులను, రత్నాదుల నిత్తుననియు కర్ణుడు మొరపెట్టుకొనినను ఆ బ్రాహ్మణు డాగ్రహముతో 'నీ వెవరి తో నిత్యము స్పర్ధించుచుంటివో వానితో నీవు యుద్ధమొన రించుచున్నపుడు నీ రథచక్రమును భూమి గ్రసించును. ప్రమ

త్తుడవై నీవు నా ధేనువును చంపితివి; అట్లే పరిమత్తుడవై యున్న నిన్ను ఆ సమయమున నీ శత్రువు వధించును, ఇట్లు శపించి కర్ణుడు దిగులొందిన పరశురాముని ఆశ్రమమును చేరి అత్యధికమగు శుశ్రూషచే గురువును సంతోషింపచేసి చివరకు బ్రహ్మాస్త్రమును సంపాదించెను.

ఒక దినమున ఉపవాస కృశుడగు భార్గవుడు శిష్యుని తొడపై తలఉంచి నిదురించెను.ఇంతలో మాంస శోణితములను భుజించు కృమి యొకటి కర్ణుని పీడించదొడగెను. గురువున కెక్కడ నిద్రాభంగము కలుగునో అను భయముచే బాధను సహించి కర్ణుండగ నెత్తురు వరదలై పారెను. నెత్తురు వంటికి తగిలినపుడు పరశురాముడు నిద్ర మేల్కొనెను. అపుడు సూకరమువలెనున్న కృమి పరశురాముని దృష్టిచే ప్రాణములను విడచెను. ఆకాశమున భీకర రూపుడగు డగు రాక్షసుడొకడు ప్రత్యక్షమై తాను దంశుడను అసుతుడ ననియు, భృగువుయొక్క భార్య నపహరించినందున శాప దష్టుడై కృమి నయితిననియు, భృగువును వేడుకొనగ భార్గవుడగు పరశురాముని దృష్టిచే తనకు శాప విమోచనము కలుగు నట్లుగ అత డనుగ్రహించెననియు, చెప్పి అదృశ్యుడయ్యెను. ఇట్టి కృమివలన కలిగిన అధికబాధను బాహ్మణుడు భరించలేడనియు, కర్ణుడు భరించియున్నందున అతడు బ్రాహ్మణుడు కాడనియు, భార్గవుడు క్రోధముతో పలుకగ కర్ణుడు భీతితో వణకుచు తాను సూతుడవనియు,బ్రహ్మాస్త్ర ప్రాప్తికై అసత్య మాడితిననియు చెప్పి క్షమించుమని గురువును ప్రార్థిం

చెను. కాని కర్ణునకు మరణసమయమున బ్రహ్మాస్త్రము స్ఫురిం చదని కోపముతో పరశురాముడు పలికి ఇదివరలో వాని శుశ్రూషచే ప్రీతుడై యున్నందున తత్ప్రియులలో కర్ణునివంటి యోధుడుండడనిచెప్పి వానిని తనదగ్గరనుండి పంపివై చెను.

మధ్యాహ్న సమయమున కర్ణుడు జలములందు మునిగి సూర్యుని ఉపాసించునపుడు వాని దగ్గరకువచ్చిన బ్రాహ్మణు లకు లేదనకుండ ఇచ్చుట నతడు వ్రతముగా పెట్టుకొనెను. ఆ సమయమున బ్రాహ్మణులెందరో ధనార్థులై వాని దగ్గ రకు వచ్చుచుండెడివారు. వీని దానశీలత్వ మెరిగిన ఇంద్రుడు తనకుమారుడగు అర్జునుని కొరకై కర్ణుని కవచకుండలమును భిక్షింపదలచె నని సూర్యుడు గ్రహించి ఒకదినమున స్వప్నాంత మున బ్రాహ్మణరూపుడై తన కుమారునకు కనుపడి వాని కవచ కుండలములు అమృతోద్భవము లనియు, వాటి నెవ్వరి కీయవలదనియు, ఇచ్చిన ఆయుఃక్షీయ మగునని యు చెప్పెను. తన కిట్లగుపడినది సూర్యుడని కర్ణుడు అడిగి తెలుసుకొని, తన వ్రతమునకు భంగము రాకూడదనియు, ప్రాణముకంటె కీర్తి ఎక్కువైనదనియు, బ్రాహ్మణ రూపమున ఇంద్రుడువచ్చి కవచ కుండలములను యాచించిన ఇచ్చెదననియు చెప్పెను. కవచకుండల యుక్తుడైన కర్ణుని అర్జునుడు జయించలేడని సూర్యుడు చెప్పినను కర్ణుడు తన వ్రతమును వీడుట కంగీకరిం చలేదు.ఎన్నిచెప్పినను కర్ణుడు తన పట్టువిడువనపుడు సూర్యుడు

కర్ణునితో ఇట్లనెను. 'ఇంద్రునియొద్ద అమోఘమగుశక్తి కలదు. దానిని ప్రయోగించినపుడది శత్రువును వధించకుండ స్వస్థానమునకు చేరదు. నీవు కుండలముల నియ్యవలసినయెడల ఇంద్రుని శక్తినడిగి తీసికొని నీకుండలములనిమ్ము.'

ఒక దినమున శక్రుడు బ్రాహ్మణరూపమును ధరించి దాన సమయమున కర్ణుని కడకేతెంచెను. వచ్చిన దెవ్వరైనది తెలియక 'నీకేమి కావలయును, ధనమా, గ్రామములా, గోవులా అని కర్ణుడు వాని నడుగగ అతడు 'నీవు సత్యవ్రతుడవు నీ కవచకుండలములను కత్తిరించి నాకిమ్ము' అని అడిగెను. మరియొకడాని నడుగుమని కర్ణుడు వేడుకొనినను ఆ బ్రాహ్మణుడు తనకదియే పరమలాభమని చెప్పెను. 'నీవు ఇంద్రుడవు, నాకీ కవచ కుండలములు లేకున్నయెడల నేను వధ్యుడనగుదును. వానికి బదులుగ మరివేదైన ఇచ్చి కవచకుండలములను గ్రహింపుమ' కర్ణుడు పలికినపుడు, సూర్యునిచే నిత డుపదిష్టుడయ్యే నని ఇంద్రుడు గ్రహించి, తన పథమును విడచి ఇతరాయుధమును కోరుకొనుమని చెప్పెను. అమోఘమగు ఇంద్రుని శక్తి తనకు కావలయునని కర్ణు డడిగినపుడు 'శక్తి నిత్తును, కాని, ఊర్జితుడగు శత్రువు నొక్కని మాత్రమే చంపి అది మరల నా హస్తమును పొందున'ని ఇంద్రుడు చెప్పెను. ఒక్క శత్రువును చంపుటకే తనకు శక్తి కావలయునని కర్ణుడు బదులుచెప్పి కవచకుండలములనిచ్చి శక్తిని గ్రహించెను. కర్ణములనుండి కుండలములను కత్తిరించి ఇచ్చుటచే ఇతడు కర్ణుడయ్యెను. సంతోషముతో వంటినుండి కవచమును

కత్తిరించి ఇచ్చుటచే ఇతడు వైకర్తను డయ్యెను. చర్మమును కత్తిరించి కర్ణుడు కవచకుండలముల నిచ్చినపుడు దేవదానవులు వానిని పశంసించిరి. ఆకసమునుండి పుష్పవృష్టి కురిసెను. అరణ్యవాసములోనున్న పాండవులు కర్ణుడు విగత కవచ కుండలుడగుటవిని పరమానంద మొందిరి. ధార్తరాష్ట్రులు దుఃఖించిరి.

ద్రౌపదీ స్వయంవరమునకు దుర్యోధనాదులతో కర్ణుడుకూడ వెళ్లెను. ఆ ధనువును కర్ణుడు డవలీలగ ఎత్తి బాణమును సంధించి లక్ష్యముపై పయోగించు సమయమున తాను సూతుని వంచనని సోపహాసముగను, సామర్షముగను ద్రౌపది పలెక్కను. అపుడు కర్ణుడు ధనుస్సును క్రిందపెట్టి ఇవతలకు వచ్చెను. తరువాత కౌరవ సభలో ద్రౌపది విషయములో అతిదుష్టముగ కర్ణుడు పలుకుటకీ సంఘటనము కొంతవరకు కారణమై యుండవచ్చును.

కర్ణుడు అతికటువుగ పలుకునట్టి స్వభావముకలవాడు; పగల్భముల పలుకునట్టివాడు; అర్జునునితో యుద్ధమున అనేక పర్యాయములు వెన్ను చూపించుచున్నప్పటికిని ఎప్పటికప్పుడు వానిని వధించగలనని నమ్మకముతో నుండెను. దుర్యోధనునివలె కర్ణుడుకూడ పాండవుల నత్యంతముగ ద్వేషించుచుండుటచేతను, ఆతడు స్వభావముచే అతిపరాక్రమశాలి అగుటచేతను దుర్యోధనుడు పాండవులను జయించుటకు తన ఆశలన్నిటిని కర్ణునిపైననే పెట్టుకొనెను.

మొదటి జూదములో ధర్మరాజు ద్రౌపదిని పందెమునకు ఓడిపోయినపుడు కర్ణుడు తన సంతోషమును ప్రకటముగ చూపెను. 'నీవు జయింపబడితివి, నీవిక దాసివి' అని దుశ్శాసనుడు ద్రౌపదితో పలికినపుడు కర్ణుడు ఆమోదపూర్వకముగ అట్టహాస మొనరించెను. ఆ సభలోనున్న పెద్దలు ఊరకుండుట మంచిదిగాదని వికర్ణుడు పలికినపుడు, అతడు బాలుడనియు, వానికేమియు తెలియదనియు, స్త్రీకి భర్త ఒక్కడే ఉండవలసినపుడు పంచభర్తృక అయినందున ఈమె బంధకి అనియు, ఈమె ఏకవస్త్రయై యున్నను, వివస్త్రయైయున్నను దాసియే అనియు చెప్పి పాండవులయొక్కయు ద్రౌపది యొక్కయు రాజోచితవస్త్రములను లాగుకొనవలయునని కర్ణుడు దుశ్శాసనునకు బోధించెను. ఆ సమయమున భగవత్కటాక్షముచే ద్రౌపదీమాన సంరక్షణము గావింపబడినది. రెండవసారి యుధిష్ఠిరుడు జూదములో ఓడిపోయినపుడు ధనంజయుడు కర్ణుని చంపెదనని ప్రతిజ్ఞచేసెను.

దుర్యోధనుడు కర్ణశకుని వాక్యములను విని ఘోషయాత్రకు పోయినపుడు గంధర్వులు వానిని ఎదుర్కొనగ కర్ణుడు పరాక్రమించి పోరుసల్పెనుగాని అనేక సహస్రములుగ గంధర్వులు వానిపైబడి వానిని విరథునిచేసి దుర్యోధనుని ఎత్తుకొనిపోయిరి. యుధిష్ఠిరునిచే ఆజ్ఞప్తులైన భీమార్జునులు దుర్యోధనుని గంధర్వుల బారినుండి విడిపించిరని తెలియుక దుర్యోధనుడే తన పరాక్రమముచే బయటపడెనని భావించి కర్ణుడు వానిని ప్రశంసించెను. దుర్యోధనుడు లజ్జితుడై తనను

భీమార్జునులు రక్షించిరనిచెప్పి తానిక నగరమునకు తిరిగి వెళ్ళనని ప్రాయోపవిష్టుడైయుండగ దానవులు వానిని గొని పోయి, ధైర్యము చెప్పి, నరకాసురునిచే ఆవిష్టుడై కర్ణుడు పోరాడునని చెప్పి దుర్యోధనునికి మనఃస్వాస్థ్యమును చేకూర్చిరి. దుర్యోధనుడు మరల నగరమున కేగినపుడు వానిని ఘోషయాత్రకై పోదబలమొసరించిన దుర్మతియగు కర్ణుని భీష్ముడు నిందించి; ధనుర్వేదమందు, శౌర్యమందు, ధర్మమందు కర్ణుడు పాండవులలో నాలుగవవంతు చేయుడనిచెప్పి పాండవులతో సంధి చేసుకొనవలెనని దుర్యోధనున కుపదేశించెను. నిత్యము పాండవులను ప్రశంసించుచు, కౌరవులను, కర్ణుని దూషించుచున్న భీష్ముని కర్ణుడు నిందించి బలశాలురగు నలుగురు పాండవులు జయించిన భూమిని తానొక్కడనే జయించెదనసచెప్పి, దుర్యోధనుని సంతసింపజేసి, శుభనక్షత్రమున బయలుదేరి దుర్గపదుని, భగదత్తుని, అంగ వంగ కళింగ మండిక మిథిల మాగధ అవశీర అహిచ్ఛత్ర వత్స మోహన కోసల దేశములను జయించి, దక్షిణదిశకేగి రుక్మితో పోరాడి వాని దగ్గరనుండి బహుధనమును గ్రహించి వానితోకూడి పాండ్యకేరళాదులను జయించెను. తరువాత అవంతిని, శిశుపాలుని కుమారుని, యవనబర్బర శకాదులను జయించెను. కర్ణునిలో పదహారవవంతుకుకూడ పాండవులు పనికిరారని దుర్యోధనాదులు కర్ణుని ప్రశంసించిరి. అప్పటినుండి కర్ణుడు పాండవులను జయించగలడను భావముతో ధార్తరాష్ట్రులుండిరి. కర్ణ ప్రచోదితుడై సుయో

ధనుడు వైష్ణవమును పేరుగా యజ్ఞమారంభించి సకలమును పూర్తి చేసెను. దుర్యోధనుడు వైష్ణవ యాగమొనరించిన తరువాత కర్ణుడు వాని నభినందించుచు పాండవులు యుద్ధములో నిహతులైన తరువాత అతడు రాజసూయమును చేయుమని ఆశించుచు ప్రశంసా వాక్యములను పల్కెను. అప్పుడు దుర్యోధనుడు కర్ణుని కౌగలించుకొని తాను రాజసూయమును తప్పక చేయుమనని చెప్పెను. కర్ణుడు అర్జునుని వధింతు నని ప్రతిజ్ఞ పట్టెను. పాండవులను ద్వేషించు కర్ణుని ప్రతిజ్ఞ విని యుధిష్ఠిరుడు అస్త్రవిద్యయందు వానికి గల లాఘవమును స్మరించి, చింతాక్రాంతు డయ్యెను.

విరాటనగరమునకు కౌరవులు గోగ్రహణమునకై పోయినప్పుడు, అర్జునునితో పోరాడుట తేలికపనికాదనియు, అతడు దేవతలవలన అస్త్రములను సంపాదించెననియు భీష్మ ద్రోణులు చెప్పినప్పుడు కర్ణుడు తాను తక్కువవాడను కాననియు, తానొక్కడే వానితో పోరాడి వానిని నివర్తింప జేయుదుననియు, వానిని రథమునుండి పడగొట్టి దుర్యోధనుని మనశ్శల్యము నుద్ధరింతుననియు పలికెను. ఇది యుద్ధమునకు సమయముకాదని అశ్వత్థామ కర్ణుని నిందించుచు చెప్పెను; కాని దుర్యోధనుడు యుద్ధమే కావలయునన్నందున అందరు అందులకు సిద్ధమై కర్ణసోదరుని అర్జునుడు వధించి నపుడు కర్ణుడు క్రుద్ధుడై పార్థునెదుర్కొని కొంతసేపు ఘోర యుద్ధ మొనరించెను, కాని చివరకు అర్జున బాణపీడితుడై సంగ్రామ శిరమునుండి మరలెను. తరువాత భీష్మాదులకుకూడ

వెనుకకు తగ్గినపుడు కర్ణుడు మరల అర్జునునితో యుద్ధమునకు వచ్చెను.పరస్పరము పరుషముగ మాట్లాడుకొని ఇద్దరు యుద్ధ మొనరించిరి. పార్థప్రయుక్తమగు బాణమొకటి కర్ణుడు తొడుగుకొనిన కవచమును భేదించి వాని శరీరమునజొచ్చెను; దానితో కర్ణునకు చీకట్లుకమ్మి యుద్ధరంగమునుండి తొలగెను.

కర్ణుని పరిభవక్తి

కృష్ణుడు రాయబారమునకు వచ్చినపుడు కర్ణ దుర్యోధనులు ఏకాసనస్థులై కృష్ణునికి దగ్గరగ కూర్చొనిరి. సభలోని పెద్దలు చెప్పినమాట వినకుండ దుర్యోధనుడు యుద్ధమే తీర్పపుడు వానిని, కర్ణుని బంధించి పాండవుల కిమ్మని కృష్ణుడు ధృతరాష్ట్రునితో చెప్పెను; అపుడు దుర్యోధన దుశ్శాసన కర్ణశకునులు కృష్ణునే పట్టుకొనవలెనని ప్రయత్నించి విఫలులైరి. రాయబారము నెరవేరనపుడు కృష్ణుడు సాత్యకితో రథమధిరోహించి కర్ణుని పిలిచి వానిని కూడ తన రథముపై కూర్చుండపెట్టుకొని నగరము వెలుపలికిపోయి వానితో ఇట్లనెను.

"నీవు బ్రాహ్మణుల నపాసించితివి. ధర్మసూత్రములు నెరిగియుంటివి. కన్యకు పుట్టినవాడ, ఆమెకు వివాహమైన మిమ్మట,ఆమె యొక్క భర్తకు కుమారుడగునని ధర్మశాస్త్రము చెప్పుచున్నది.కావున నీవు పాండురాజునకు జ్యేష్ఠసోదరుడవగుదువు. నీవు నాతో వచ్చినయెడల నీ సోదరు

ందరు నీ పాదములను పట్టుకొందురు. షష్ఠకాలమున, ఆరవ భర్తగ, ద్రౌపది నిన్ను సేవించును; యుధిష్ఠిరుడు యువరాజగును. పాండవులు, అంధకులు, వృష్ణు లందరు నీ వెంట నడచెదరు. నక్షత్రములు చందుని పరివేష్టించు నట్లు, పాండవులు నిన్ను పరివేష్టించుచుండగ భూతలమును పరిపాలింపుము." ఈ వాక్యములను విని కర్ణు డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను. "నేను సూర్యప్రసాదమున కుంతికి పుట్టినవాడనని నే నెరుగుదును. అందుచే నేను ధర్మ శాస్త్రరీతి ననుసరించి పాండవుడనని ఎరుగుదును. కాని, కుంతి నన్ను పరిత్యజించగ సూతుడగు అతిరథుడు నన్ను దగ్గరకు తీసి తన భార్య కిచ్చెను. నాయం దాపెకు ప్రేమ కలుగుటచే ఆమె కా క్షణమునసే క్షీర మవతరించెను. నా యొక్క మూత్రపురీషాదులను భరించి నన్ను పెద్దవానిని చేసిన రాధకు నేను దోహ మొనరింపజాలను; నాకు వారే వివాహముచేసిరి. నాకు పుత్రపౌత్రసంతానము కలదు. వారి యందు నాకు మమకార మున్నది. దుర్యోధనుని సమాశ్ర యము వలన నేను 13 సంవత్సరముల నుండి అకంటకముగ రాజ్యమేలుచున్నాను. నాకు సూతులతో వివాహాది సంబంధములు కలవు; నన్ను నమ్మినవాడు దుర్యోధనుడు పాండవులతో వైరము పెట్టుకొనెను. నేను అనృతమాడను. నేను ధనంజయునితో ద్వైరథ మొనరించకున్న అది ధనంజయునకే అపకీర్తికరమగును. నేను పాండవులలో శ్రేష్ఠుడనని ధర్మరాజునకు తెలిసిన సంయుక్తాత్ముడగు సవ్యసాచి రాజ్యమును

గ్రహించడు. నాకీ రాజ్యసుంతయు వచ్చినను నేను దానిని దుర్యోధనునికిచ్చెదను. కావున యుధిష్ఠిరుడే శాశ్వతముగ రాజై యుండుగాక! నీవు వానికి నాయకుడవై యుండగ, వానికి అర్జునుడు యోద్ధయై యుండగ, మహారథులగు భీమాదులు వానికి సహాయులగుచుండగ ధార్తరాష్ట్రులకు శత్రు యజ్ఞము సంభవించును. ఈ యజ్ఞమందు నీకు అధ్వర్యవము, అర్జునునకు హోతృత్వము కలుగును; శిరస్సులు పురోడాశములు. రుధిరమే హవిస్సు. దుర్యోధనునకు ప్రీతికలుగుటకై నే నొనరించిన కటుకభాషణములకు పశ్చాత్తాప మొందుచున్నాను. నేను సవ్యసాచిచే హతుడనైనపుడు అది యజ్ఞమునకు చితియగును. భీష్మద్రోణదుర్యోధనులు హతులైనపుడు యజ్ఞము సమాప్తమగును. హతపుత్రులును, హతనాథలు నగు స్త్రీలు రోదన మొనరించుచున్నపు డది అవభృథము. మహాభారత యుద్ధము కృతియులకు యశోవహముగనుండును. యుద్ధమందు హతులైన కృతియు లందరు స్వర్గమలంకరించునట్లు చేయుట నీ మీాదనున్నది".

కృష్ణుడు : 'పాండవుల విజయమును గురించి సంశయము లేదు. రాజ్యమిచ్చెదననన్నను నీవు ప్రలోభ మొందుట లేదు. కృష్ణసారథి యగు ధనంజయుని జ్యాఘోషము నీవు వినునపుడు, జపహోమ సమాయుక్తుడగు యుధిష్ఠిరుడు తన సేనలను రక్షించుకొనుచున్నపుడు, భీముడు దుశ్శాసనుని రక్తము ద్రావి నర్తించుచున్నపుడు కృతత్రేతాద్వాపరయుగములుండవు. కౌరవపక్షమున నున్న రాజు లందరు హతులగు

దుర్యోధనుడు.ఇప్పటికి ఏడు దినములలో అమావాస్య ఉన్నది.శకదే వతాకమగు ఆ దినమున యుద్ధమునకు సిద్ధము కావలెనని మీ రాజుతో చెప్పుము.

కర్ణుడు :- నే నెట్టివాడనో ఎరిగియుండియు నన్ను సమ్మోహింప జేయ తలంచితివేమి ? జనక్షయము కావలసి యున్నది. దానికి నిమిత్తము నేను, శకుని, దుశ్శాసనుడు, దుర్యోధనుడు. ధార్తరాష్ట్రుల కపజయము సూచించెడి అశుభ లక్షణములు, పాండవులకు జయము సూచించెడి శుభలక్షణములు కనుపడుచున్నవి. శనైశ్చరాది గ్రహగతులచే పౌర్ణిమయము సూచింప బడుచున్నది. ధార్తరాష్ట్రుల సైనికులకు, అల్పభుక్త మొదలించినను, పరిహాతబుగు పురీష మగుచున్నదిది పరాభవసూచకమని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. పాండవుల వాహనములు పరిహృష్టములుగ నున్నవి. పాండవులకు మృగములు ప్రదక్షిణ క్రమమున తిరుగుచున్నవి. ఇవి వారికి జయము సూచించు లక్షణములు. ధార్తరాష్ట్రుల భేర్యాదులకు శబ్దము రాగుగలేదు. కొట్టక పోయినను పాండవుల భేర్యాదులు శబ్దమొసగుచున్నవి. సహస్రస్తంభములు కలిగిన ప్రాసాదమును యుధిష్ఠిరుడధిరోహించుట నేను స్వప్నాంతమున కనుగొంటిని. ధర్మమే పక్షమున ఉన్నదో ఆ పక్షమున జయముండునని నే నెరుగుదును. భీష్మద్రోణాదులు, నేను ధనుంజయుని గాండీవాగ్నిలో ఆహుతులగుట తథ్యము. నిన్ను మరల స్వర్గములో కలుసుకొనెదను." ఈ విధముగ కర్ణుడు పలికి మాధవుని కౌగ

లించుకొని రథము దిగి తన రథమెక్కి దీనమనస్కుడై నగర మునకు పోయెను.

కుంతి కర్ణుని యొద్దకు వచ్చుట

రాయబారము విఫలమగుటను, యుద్ధము తప్పకపోవు టను కుంతి తెలుసుకొని కర్ణుని మూర్ఖుడై యుండి పాండవు లను ద్వేషించుట సహింపలేక ఒకదినమున కర్ణుడు భాగీరథీ నదియందు స్నానమాడుచున్న సమయమున ఆమె అక్కడకు పోయెను. కర్ణుడు పశ్చిమాభిముఖుడై ఊర్ధ్వబాహువుడై జపమొన రించుచుండగ జపావసాన సమయమువరకు ఆమె వేచియుండి ఎండవేడికి తాళలేక కర్ణుని ఉత్తరీయమునొక్క నీడలోనికి జరిగెను. అప్పుడు కర్ణుడామెను చూచి అభివాదన మొన రించెను.

కర్ణుడు: రాధేయుడనగు నేను నీకు నమస్కరించు చున్నాను. నీ వెందులకై వచ్చితివో చెప్పుము.

కుంతి- నీవు రాధేయుడవుకావు. కౌంతేయుడవు. అతి రథుడు నీ తండ్రికాడు, నీవు సూతుడవుకాదు కుంతిభోజుని ఇంట నే నున్నపుడు నీవు కానీనుడవై సూర్య ప్రసాదమున నాకు కలిగితివి. నీ తమ్ములను నీవు గుర్తెరుగక మోహితు డవై ధార్తరాష్ట్రుల పంచచేరితివి. అర్జునునిచే సంపాదించ బడిన యుధిష్ఠిర రాజ్యలక్ష్మిని ధార్తరాష్ట్రులనుండి మరల గ్రహించి నీవు రాజ్యము చేయువలెను. ఈ దినమున కర్ణా

ర్జున సమాగమమును కౌరవులు చూడవలెను. బలరాము జన్మ
దినులవలె కర్ణార్జులు లోకమున ప్రఖ్యాతి నొందవలెను. మీ
రిద్దరుకలసినయెడల లోకమంత మీకేది అసాధ్యము!
సోదరు లయిమగురు పరివేష్టించియుండ వేదియందు బ్రహ్మ
వలె, నీవు ప్రకాశింతువు.సూతపుత్రుడనని నీవు మరల పలుక
వలదు. నీవు పార్థుడవు.

ఆమె ఇట్లు పలుకగ ఆమె చెప్పినదంతయు సత్య
మనియు, ఆమె చెప్పినట్లు చేయవలయుననియు పైనుండి
భాస్కరుడు పలికెను. కాని కర్ణుడు తన పట్టువిడువక ఆమెతో
ఇట్లనెను. "నీ వాక్యములను నేను నమ్మను. నియోగకరణము
వలన ధర్మద్వారము నాకు కలిగియుండెనిది.కాని నీవు నన్ను
త్యజించి నాకు యశోనాశ మొనరించితివి. క్షత్రియుడనై
పుట్టిన నాకు క్షత్రసత్కారము లేకుండచేసి, సంస్కారహీను
డనైయున్న నన్ను నీవిపుడు ప్రలోభనచేయుచుంటివి. ఇంతకు
పూర్వము నీవు నా విషయమున తల్లివలె ప్రవర్తించి
యుండలేదు. ఇపుడు నీ హితమును కోరి ఈ వాక్యములను
చెప్పుచుంటివి. కృష్ణసహితుడైన పార్థుని చూచినపుడు ఎవరికి
భీతి కల్గదు? ఇపుడు నేను పాండవులలో చేసినయెడల భీతి చే
వారి పంచన చేరితినని లోకము భావింపదా! నన్ను నమ్మి
కొనియున్న ధార్తరాష్ట్రులను నేను ద్రోహమొనరింపను.
నాకు సర్వైశ్వర్యములను దుర్యోధను డిచ్చెను. నేను వాని
కిపుడు ద్రోహము తలపెట్టిన నాకు పరలోక గతులుండవు.
యుద్ధమందు నేను, అర్జునునితప్ప, ఇతరులను వధించను, అప్పుడు

డు మాత్రము నాకు వధ్యుడు. నీ కొల్లపుడు 5 గురు పుత్రులుందురు. నేను వధింపబడిన అర్జునునితో 5 గురు; అర్జునుడు వధింపబడిన నాతో నీకు 5 గురు పుత్రులుందురు" ఈ వాక్యములను విని కుంతి శోకమొంది, దైవము బలవత్తరమని భావించి, 4 గురు పాండవులను వధించనని కర్ణుడు చేసిన వాగ్దానమును మరల వానికి గుర్తు చేసి నగరమునకు పోయెను.

భీష్మ కర్ణ సమాగమము

కౌరవసేనకు భీష్ముని అధిపతిగ చేయుటకు ధృతరాష్ట్రుడు సంకల్పించినపుడు, తనతో నిరంతరము స్పర్ధించుచు, తనను ద్వేషించుచుండు కర్ణుడైన ముందు యుద్ధము చేయవలెను, లేక తానైన ముందు యుద్ధముచేయవలెనని భీష్ముడు పలికెను. అపుడు భీష్ముడు బ్రతికియున్నంతకాలము తాను యుద్ధ మొనరించనని కర్ణుడు చెప్పెను. ఉభయ సైన్యములలోని మహారథులను లెక్కించునపుడు వికర్తనుడు, సిచుడు, గర్వాయగు కర్ణుడు కవచ కుండలు వియుక్తుడగుటచేతను, పరశురాముని యొక్కయు బ్రాహ్మణునియొక్కయు శాప వశమునను అతిరథుడు కాదనియు, అర్ధరథుడేనసియు, ధనంజయునితో పోరసల్పినపుడు వధింపబడునసియు భీష్ముడు చెప్పెను. ద్రోణుడుకూడ అట్లే చెప్పెను. ఈ వాక్యములను విని కర్ణుడు క్రోధోద్రేకమున నేత్రముల నతివివృతములుగ చేసుకొని భీష్ముడే అర్ధరథుడనియు, అతివృద్ధుడగుటవలన బాలుడనియు, ఈ విధముగ తనకు తేజోవధము గావించుట

అన్యాయ్యమనియు చెప్పిభీష్మునిని నిందించెను. కార్య గౌర వముచే తానిపుడు కర్ణునితో పోరాడి వానిని సంహరించుట లేదనియు, తాను పరశురాముసితో సమానముగ పోరాడి యున్నవాడననియు భీష్ముడు బదులుచెప్పెను. వీరిద్దరి వివాదము ముదురకుండ ధృతరాష్ట్రుడు నివారించెను. భీష్ముడంపశయ్యపై ఒరగువరకు కర్ణుడు యుద్ధ మొనరించలేదు. భీష్ముడు నిహతు డయ్యెనని విని కర్ణుడు సంత్రస్తుడై త్వరితముగ భీష్ముడున్న ప్రదేశమునకుపోయి, శరతల్పగతు డై యున్నవానిని చూచి అశ్రుకంఠుడై 'నేను రాధేయుడను, సర్వవిషయములందు నీకు ద్వేష్యుడను' అని పలుకుచు వాని పాదములపై పడెను. గాంగేయుడు మెల్లగ కనులు తెరచి, తన పక్కనున్న రక్షకులను దూరముగపొమ్మని, తండ్రి కుమారుని కౌగలించుకొనునట్లు స్నేహముగ ఒక చేతితో వానిని కౌగలించుకొని, ఇట్లు పలికెను. 'రమ్ము; నీవు నిరంతరము నాతో స్పర్ధించుచుంటివి, నీవు రాధేయుడవుకాదు; కౌంతేయుడవు, ఇట్లు నన్నీసమయమున నీవు కలియకపోయిన నీకు శ్రేయస్సు కలిగెడిదికాదు. నీయందు నాకు ద్వేషములేదు. నీ తేజోవధ మొనరించుటకై నేనా విధముగ పలికియుంటిని. ధర్మగోపనమున నీవు పుట్టియున్నందున పాండవులందు నీకిట్టి ద్వేషబుద్ధి కలిగినది. నీయొక్క బ్రాహ్మణ్యత్వము, శౌర్యము, దానశీలత్వము అసదృశములు. నీవు ఫల్గునునితోడనేగాదు, కృష్ణునితోడనే శౌర్యమున సమానుడవు, నీవు నాకు ప్రీతిని కలిగించదలచిన పాండవుల పక్షమునకు పొమ్ము" ఈమాట

లను ఁని కర్ణుడిట్లనెను."నేను సూతుడను కాననియు, పార్థుడ
ననియు నేనెరుగుదును. కాని ఇంతకాలము దుర్యోధనుని
నీడను బ్రతికి, వానికొరకై పాండవులను నిత్యము ద్వేషించి,
రూఢముగ పలికియున్న నాకు వారిపై ద్వేషభావము తొల
గదు. ధనంజయునితో యుద్ధమొనరించుటకు నాకు అను
మతినిమ్ము. ఇంటిపట్టున క్షత్రియుడుండి వ్యాధితుడై మర
ణించకూడదు. అన్యపురుషులకు అజయ్యులగు పాండవులతో
ననున్న యుద్ధ మొనరించనిమ్ము". అపుడు భీష్ముడిట్లనెను.

"నీకు వారిపై వైరభావము తొలగని యెడల స్వర్గ
కాముడవై ధనంజయునితో యుద్ధము చేయుము. నీకు అను
మతి నిచ్చుచున్నాను. నీవు ధనంజయుని వలన క్షత్రధర్మ
ప్రమములగు లోకములను పొందెదవు.క్షత్రియునకు ధర్మ్యమగు
యుద్ధముకంటె శ్రేయస్కరమైనది మరియొకటిలేదు' అని
భీష్ముడు చెప్పినపుడు కర్ణుడు మరల వానికభివాదన మొనర్చి
తన శిబిరమునకు పోయెను. భీష్ముని పతనముచే అనాథులై
యున్న సైనికులను ప్రోత్సహించి మరల కర్ణుడు భీష్ముని కడ
కేగి వానిని పరిశంసించి భీష్ముడు లేకపోవుట వలన సైన్య
మిక గాఢీవాగ్నిచే దహింపబడకుండ నేమిచేయవలెనని
ప్రశ్నించెను.ఇక కర్ణుడే కౌరవులకుశరణమని భీష్ముడు చెప్పెను.
భీష్ముడకు నమస్కరించి మరల తన శిబిరమున కేగి సేనా
పతిగ ఉండతగినవా రెవరని ప్రశ్నవచ్చినపుడు వర్ణముచే,
వయస్సుచే, తపస్సుచే, వీర్యముచే, గుణములచే, దాక్ష్య
ముచే ద్రోణుడు సర్వశ్రేష్ఠుడు కావున వానినే సేనాపతిగ

చేయవలయునని కర్ణుడు చెప్పెను. అప్పుడు ద్రోణుడు సేనా పతిగ అభిషిక్తుడై యుద్ధమును నడిపించెను.

యుద్ధములో కర్ణుడు

యుద్ధము 11 వ దినమునుండి కర్ణుడు యుద్ధము చేయ నారంభించెను. ఒకప్పుడు మహావీరుడగు సాత్యకితో పోరుసలిపి అతడు వెనుకకు తగ్గవలసి వచ్చెను. అభిమన్యునితో పోరాడి దుశ్శాసనుడు వాని పరమొందినపుడు కర్ణుడు వానిని రక్షించుటకు పోవగ వాని ధనుస్సును పాండవ కుమారుడు భగ్నమొందించెను. అప్పుడు కర్ణుని సోదరుడు అభిమన్యు నెదురొక్కని వాని ప్రాణములను వీడెను. కర్ణుడు వాని నెదురొక్కని వాని బాణముచే పీడితుడై మరలిపోయెను. దుర్యోధన పుత్రుడగు లక్ష్మణుని, క్రాథపుత్రుని బృహద్బలుని అభిమన్యుడు వధించిన తరువాత అతడు సభనుక్కడే యుండగ సురాసురులకు జయింప శక్యము కాదనియు, వానిని విధము క్కని చేయవలయునని ద్రోణాచార్యుడు చెప్పినపుడు కర్ణుడు వాని ధనుస్సును ఛేదించెను; రథాశ్వములను కృపుడు కూల్చెను. చివరకు దుశ్శాసన పుత్రుని యొక్క గదాఘాతమున చే అభిమన్యు కుమారుడు మరణించెను. భీముడు కర్ణునొక్కసారి విరథుని చేసెను జయద్రథుని సంహరించుటకై వెడలిన అర్జునుని జాడ తెలుసుకొనుటకు వెడలుచున్న భీముడకు కర్ణుడడ్డుపడగ వారిద్దరకు యుద్ధము జరిగెను. పూర్వ వైరమును జ్ఞప్తికి తెచ్చుకొని భీముడు తీవ్రముగ పోరాడెను.

కర్ణుడు మృదుపూర్వముగ పోరాడి విరథుడై మరియొక రథమెక్కెను. కాని భీముని శరవర్షమున మరల విరథుడై కర్తవ్యము తెలికుండపోయి, నెత్తురు గ్రక్కుచు యుద్ధము నుండి తొలగెను. మరియొకసారి వారిద్దరకు యుద్ధము జరిగినపుడు భీముడు విరథుడై యుండెను. ఆ సమయమున కర్ణుడు వానిని వధింపశక్తి గలిగియుండెను. కాని కుంతికి తానిచ్చిన వాగ్దానమును గుర్తుచేసుకొని వానిని సంహరింపక విడిచిపెట్టి ధనుష్కోటితో వానిని పరిహసించుచు పొడిచెను. అప్పుడు భీముడు క్రుద్ధుడై ఆ ధనుస్సును లాగి దానితో కర్ణుని నెత్తిన మోదెను. అపుడు కర్ణు డిట్లనియెను. "నీవు యుద్ధమునకు తగినవాడవుకాదు.భట్యములతోడను, పేయములతోడను నీవు యుద్ధ మొనరించవలసినదేగాని నాబోటివారలతో కాదు. నీవు భోజనమునకై వంటవారిని దండించవలసినవాడవే. ఇక ఇంటికి పొమ్ము. లేక రథికులగు కృష్ణార్జునులున్న తావునకు పొమ్ము" ఈ వాక్యములను విని భీముడు "నీవు దుష్టుడవు. నిన్ను అనేకపర్యాయములు నేను జయించితిని. నీవు నాతో మల్లయుద్ధముచేయుము. కీచకుడు పోయినదారిన నిన్ను పంపెదను" అని బదులుచెప్పెను. జయద్రథుని వధానంతరము వాసుదేవ సదృశుడగు సాత్యకి కర్ణుని విరథునిచేసెను. భీముని అక్రమముగ నిందించినందులకు అర్జునుడలిగి కర్ణుని నిందించి కరుడు చూచుచుండగ వాని కుమారుడగు వృషసేనుని తాను చంపెదనని పలికెను. కర్ణు డత్యద్భుతమగు యుద్ధమును అర్జునునితో చేసెను కాని చివరకు విరథుడగును. జయద్రథుడు

మరణించినతరువాత దుర్యోధనుడు ఆచార్యుని నిందించు చుండగ కృష్ణసారథియగు ధనంజయుడు అనతిక్రమణీయుడనియు, ఆచార్యుడు స్థిరుడనియు వానివలన దోషమేమియు లేదనియు కర్ణుడు చెప్పెను.

ద్రోణుడు పరాక్రమించి పాండవబలము పారిపోవునట్లు చేయుచుండగ కర్ణుడు తనకపుడు కరిదత్తమైన అమోఘమగు శక్తిని ప్రయోగించి ధనంజయుని వధించు సమయము వచ్చిన దని దుర్యోధనునకు చెప్పెను. ఈ మాటలువిని కృపుడు వాని నాక్షేపించి అర్జునుని చూచునంతవరకే ఈ ప్రగల్భములనియు మనోరథములచే కర్ణుడు శూరుడనియు వానిని నిందించి పాండవుల్ను ప్రశంసించెను. పాండవు లజయ్యులే కాని తన దగ్గర అమోఘమగుశక్తి యున్నంచున ధనంజయుని చంపగల నని ధైర్యముతో చెప్పుచుంటినియు, ఈ విధముగ మరియొక సారి తనను నిందించిన కృపుని నాలుకను తన ఖడ్గముతో ఖండింతుననియు కర్ణుడు ప్రత్యుత్తరమిచ్చెను. ఈ మాటలు విని అశ్వత్థామ క్రుద్ధుడై లోకైక వీరుడగు అర్జునుని వధింప కర్ణునికశక్యమనియు, తన మేనమామను నిందించినందులకు కర్ణుని శిరమును ఖండింతుననియు పలుకుచు కర్ణునిమీదకు పోయెను. దుర్యోధను డడ్డమువచ్చి కలహమొక్కవ కాకుండ నివారించెను.

అర్జునుడు మరల కర్ణునితో తలపడి వానిని విరథునిగ చేయుగ అతడు కృపుని రథమొక్కవలసివచ్చినది. సహదేవుడు

కర్ణునిచే నిర్జితుడైనపుడు తనవంటివారితో పోరు సలుపవలదని కర్ణుడు వానికుపదేశించెను. ధృష్టద్యుమ్నుడు కర్ణునెదుర్కొని విరథుడయ్యెను. కర్ణపరాక్రమమును సహించలేక యుధిష్ఠిరుడు తన సైన్యముతో సహా, పలాయన మొనరించినపుడు అర్జునుడు వానిదగ్గరకు వెళ్ళి తాను కర్ణుని తప్పక వధింతునని వానికి ధైర్యము చెప్పెను. కర్ణవధోపాయము నాలోచించవలెనని పలికి కృష్ణు డర్జునునితో నిట్లనెను "కర్ణుని నివారించ కలిగినవారు నీవు, ఘటోత్కచుడు మాత్రమే. నీ కిపుడు కర్ణునితో తలపడు సమయముకాలేదు. వాని దగ్గర శక్రదత్తమగు శక్తియున్నది; కావున వానిపై కిపుడు ఘటోత్కచుని పంపుము". పృష్ఠభాగమున సాత్యకియుండి రక్షించుచుండునని చెప్పి ఘటోత్కచుని కర్ణునితో యుద్ధమునకు పొమ్మనిరి. ఘటోత్కచుడు అలంబసుడను రాక్షసుని, కౌరవపక్షమువానిని, యుద్ధములోచంపి వానిశిరస్సు ఖండించి "రిక్తపాణిరక్షపశ్యేత రాజానం బ్రాహ్మణం స్త్రీయం" ఒట్టి చేతులతో రాజును, బ్రాహ్మణుని స్త్రీని దర్శింపకూడదని శాస్త్రమును చెప్పుచు ఆ శిరస్సును దుర్యోధనుని రథముపైనుంచి, ఇక కర్ణుడుకూడ ఇట్టి అవస్థనే పొందునని పలికి వానితో యుద్ధమునకుపోయెను. ఇంద్ర శంబరులకు జరిగిన యుద్ధమువలె కర్ణఘటోత్కచులకు నిశీథసమయమున ఘోరమగు యుద్ధము జరిగెను. అస్త్రములను కర్ణుడు ప్రయోగించగ రాక్షసుడు మాయనవలంబించి అన్నిటిని మోఘమగునట్లు చేసెను. ఒకసారి అంగుష్ఠమాత్రుడై, మరియొకసారి పర్వతసన్నిభుడై, మరియొకసారి అదృ

శ్యాడై రాక్షసుడు మాయాయుద్ధమును చేయుచు కర్ణునిపై శిలావర్షమును కురిపించెను. కర్ణుడు దివ్యాస్త్రములచే వాని మాయలను భగ్నమొనర్చెను. ఘటోత్కచుడు మాయచే, అనేకులగు రాక్షసులను సృజించి కర్ణునిపైకి పంపెను. కాని వారి నందరను కర్ణుడు నిశితములగు బాణములచే తెగటార్చెను. బకాసురుని జ్ఞాతియగు అలాయుధుడను రాక్షసుడు భీమునిపై పగబట్టి దుర్యోధనుని పక్షమునకుండి వానితో పోరాడుచుండగ భీముడు వాని వశమొందుటను కనిపెట్టి కర్ణునితో పోరు విరమించి ముందు అలాయుధుని సంహరించ మని కృష్ణుడు ఘటోత్కచుని ప్రేరణచేయును.ఘటోత్కచుడు అలాయుధునిమీదకుపోయి, భయంకరమగు రాక్షస యుద్ధము చేసి వానినివధించి మరల కర్ణునితో యుద్ధమునకు వచ్చి, వాని అశ్వములను సారథిని సంహరించి, అదృశ్యుడై శూల శక్తి పరిఘాములను కౌరవసైన్యముపై వర్షించుచుండగ ఆ సైన్యమంతయు నుగ్గగుచుండెను. కర్ణుడు మాత్రము మోహా మొందక వానిపై బాణవర్షమును కురిపించుచుండెను. ఘటో త్కచునిచే ఆ రాత్రి సమయమున కౌరవసైన్య మంతయు క్షయమొందునట్లు కనుపించగ ధార్తరాష్ట్రులందరు భయ మొంది శక్రదత్తమగు అమోఘమైన శక్తిని ప్రయోగించి రాక్షసుని చంపవలయునని ప్రబోధించిరి. అపుడు కర్ణుడా శక్తిని ప్రయోగించగ అది ఘటోత్కచుని హృదయమును చీల్చి, ప్రాణములను గ్రహించి నక్షత్రమార్గమున నిర్గ మించెను.

ఘటోత్కచుని మరణమునకు పాండవసేనలోని వా రందరు దుఃఖించిరి. కృష్ణుడు మాత్రము అత్యంత హృష్టుడై సింహనాదము గావించి, పార్థుని పలుమార్లు కౌగలించుకొని మరలమరల తన సంతోషమును ప్రకటించెను. ఆ సమయము శోకస్థానమైయుండగ కృష్ణు డింత హర్షమొందుటకు కారణమే మని పార్థుడడిగెను. అపుడు కృష్ణు డిట్లనెను. "అమోఘమగు శక్తిని ఘటోత్కచునిపై ప్రయోగించి దానినివ్యయమొనర్చు కొని కర్ణుడిపుడు నీకు వధ్యుడయ్యెను. శక్తిహస్తుడై కర్ణు డుండగ వానిని వధించ కలిగినవాడు లోకములలో లేడు. వాని సహజ కవచ కుండలములు వాని కున్నయెడల వానిని జయించుట సాధ్యముకాదు. నీ అదృష్టమువలన వాని కవి ఇదివరకే లేకుండపోయెను. ఇపుడు అమోఘమగు శక్తి వ్యయమయ్యెను. కవచకుండలసహితుడగు కర్ణునిఇంద్రాదులు జయించలేరు. గాండీవియగు నీవు గెలువలేవు; నేను గెలువ లేను. మాయ నవలంబించి ఇందుడు నీకు హితమొనరించు టకు వాని కవచకుండలములను గ్రహించెను. అవి పోయినను శక్తి యున్నడికదా అని అతడు నిన్ను తాను వధించగలనని ఎల్లపుడును భావించుచుండెడివాడు. కవచకుండలములును శక్తియును పోయినప్పటికిని ఇపుడు వానిని జయించుట నీ కొకనికే సాధ్యము. కర్ణుడు బ్రాహ్మణ్యుడు, సత్యవాది, తపస్వి, నియతవ్రతుడు, శత్రువులందుకూడ దయగలవాడు. అందుచే వానికి 'వృష' అను నామము కలిగినది. ఇపుడతడు దివ్యాయుధవిహీనుడై మానుషత్వమున నొండెను. వానిరథము

నేలలో దిగబడినపుడు వానిని వధించు సమయమువచ్చిన దని నీవు గ్రహించి అత డుద్యతాస్త్రుడు కాకపోయినను నీవు ఉపాయముగ వానిని వధించవలెను. నీ కొరకై జరాసంధా దులు యోగమున మాయచే వధింపబడిరి. నీ కొరకై ఏకల వ్యుని అంగుష్ఠమును గురుదక్షిణగ ద్రోణుడు కోరెను. వానికే అంగుష్ఠమున్నయెడల అతడు ఇంద్రునకుగూడ అజయ్యుడు. నేను సమయము వచ్చినపుడు యోగముచే దుర్యోధనుని చంపించెదను. ఇపుడు యోగముచే ఉపాయముచే కర్ణుడు ఘటోత్కచుని వధించునట్లు చేయబడినది. వీని నిపుడు కర్ణుడు చంపకున్న యెడల నేనే తరువాత చంపవలసి వచ్చెడిది. నీ కొరకై ఇంతకాలము ఘటోత్కచుని చంపకుండ నేనుంచితిని. ఈ రాక్షసుడు బ్రహ్మద్వేషి, యజ్ఞ ద్వేషి, పాపాత్ముడు. ధర్మలోపమును చేయునట్టివారిని నేను సంహరింతును. నేనే, యోగముచే ఘటోత్కచుడు సంహరింపబడునట్లు చేసితిని."

ప్రతిదినము పగలు యుద్ధమైన పిమ్మట రాత్రిసమయ మున కౌరవులు శిబిరమున కలిసినపుడు కర్ణుడు మరునాడు తప్పక శక్తిని ప్రయోగించి అర్జునుని వధించవలెననియు, అతడు వధింపబడిన ఇతరులందరు పీడ్యులగుదురనియు, శకుని దుశ్శాసనాదులు నిత్యము కర్ణునితో చెప్పుచుండెడివారు. పార్థుని గాకపోయినను, పాండవులకందరకు మూలము కృష్ణు డైనందున వానినైన మరునాడు వధించవలెనని వారు చెప్పు చుండెడివారు. కాని కర్ణుడు, ఇతరులు ఈవిషయమును మరు నాడు యుద్ధభూమిలో మరచుచుండెడివారు. అర్జునుని చంపు

దునని కర్ణుడు ప్రగల్భములను పలుకుటకు కారణము వాని దగ్గరనున్న శక్తియే. కర్ణుని యొద్ద శక్తి యున్నంత కాలము అర్జునుడు వానితో ద్వైరథమునకు తలపడకుండ కృష్ణుడు కనిపెట్టుచుండెను. అర్జునుడు యుద్ధములో కౌరవసైన్యమును నాశమొందించుచుండగ శక్తి విరహితుడగు కర్ణునకు అది వరలో నతడు అర్జునుని వధింతునని చేసిన ప్రతిజ్ఞను ద్రోణుడు జ్ఞాపకముచేసి ఇపుడు వానిని చంపుమని అవహేలనముగ పలెక్కను.

కర్ణసైనాపత్యము

ద్రోణుడు వధింపబడిన తరువాత కర్ణుని సేనాపతిగ అభిషిక్తుని చేయువలయునని అశ్వత్థామ చెప్పగ వానినట్లేదుర్యోధను డభిషిక్తుని చేసెను. కర్ణుడపుడు మకర వ్యూహమును పన్ని సేనాముఖమున సూర్యునిపగిది విరాజిల్లెను. ధనంజయుడీ వ్యూహమును చూచి తన పక్షమున అర్ధచంద్ర వ్యూహము పన్నెను. అనేక సంకుల యుద్ధములలో పల్గొని కర్ణుడు శతసహస్రములను వధించెను. నకులుడు పరాక్రమించి కౌరవసైన్యమును నాశనమొందించు చుండగ కర్ణుడు వాని నెదుర్కొని విరథునిచేసి తన ధనస్సును వాని కంఠమునకు తగిలించి దానివలన పరివేషమొందిన చంద్రునివలెనున్న నకులుని పరిహసించి, తనతోటి వారలతో యుద్ధము చేయవలదనియు, ఇంటికి పొమ్మనియు, కృష్ణార్జునుల అండచూచుకొని యుద్ధము చేయుమనియు, వానిని నిందించి, కుంతికి తానిచ్చిన మాటను

గుర్తించుకొని వానిని, సంహరించక విడచి పుచ్చెను. నకు లుడు సిగ్గుపడి వెనుకకు మరలెను. ఆ తరువాత హతశేషులగు పాంచాలురను కర్ణుడు వధించుచుండగ క్షత్రియులందరు సూతపుత్రుని భారినుండి తొలగిరి.

కర్ణుడు సేనాపతి అయిన మొదటిదినమున అర్జునుడు నిజపరాక్రమమును చూపి శత్రువుల నసంఖ్యాకముగ సంహరించగ దుర్యోధనుడు దీనుడై యుండెను. కర్ణుడపుడు తాను మరునాడు అర్జునునితో పోరాడి, తాను వానిని సంహరించునట్లుగనో, తాను సంహరించబడునట్లుగనో యుద్ధముచేయుదు ననియు, అస్త్రపాతమందు,లాఘవమందు, నిమిత్త జ్ఞానయోగమందు అర్జునుడు తనకు సాటికాడనియు, తన దగ్గర విశ్వకర్మ నిర్మితమగు ధనుస్సు, పరశురామదత్తమైనది, ఉన్నదనియు, అది గాండీవము కంటె గొప్పదనియు, కాని అర్జునునకు అక్షయ్యములగు అమ్ములపొదులున్నవనియు, జగత్ స్రష్టయగు గోవిందుడు వానికి సారథిగ నుండెననియు,మనోజవములగు అశ్వములు వాని రథమున కున్నవనియు, తనకుకూడ అశ్వహృదయజ్ఞుడు మహాబలశాలియగు శల్యుడు సారథిగా ఉన్నయెడల తాను అర్జునుని జయింతుననియు, దుర్యోధనునకు చెప్పెను. అపుడు దుర్యోధనుడభ్యర్థించగ శల్యుడు సారథ్యమున కొప్పుకొనెను గాని తానేది పలికినను కర్ణ దుర్యోధనులు సహించవలెనని చెప్పెను. కర్ణుడంగీకరించి, శల్యునభినందించి, శ్వేతమగు రథశ్రేష్ఠమధిరోహించి, తాను పాండవులను వధించుటకు పోవుచుంటిననియు ధనంజయు

డున్న తావునకు రథమును నడుపవలెనని శల్యునకు చెప్పగ అతడు 'నీవెక్కడ ధనుంజయుని జయింపగలవ' ని వానిని నిందించెను. అపుడు కర్ణుడు తాను మహేంద్రుని చూచి కూడ భయమొంద ననియు, తాను ధనంజయుని వధించగల ననియు, ఒకవేళ వధించలేకున్న ద్రోణుడు చనిన మార్గమున తానుగూడ పోయెదనని యు, తాను పరశురాముని వలన అనేకములగు అస్త్రములను పొందియుంటిననియు చెప్పెను. అంతట శల్యు డిట్లనెను; "నీవిక ప్రగల్భములను కట్టిబెట్టుము; పురుష శ్రేష్ఠుడగు అర్జును డెక్కడ? పురుషాధముడవగు నీ వెక్కడ? వెనుక నీవు వానితో యుద్ధ మొనరించినపుడు అందరికంటె ముందు నీవు వెన్ను చూపించితివి. నీకు అర్జునుని చేతిలో చావు తప్పదు" ఈ వాక్యములను విని, ఎట్టి వాక్యములనైనను సహించవలయును గావున, కర్ణుడు సహించి తా నర్జునుని చేతిలో మరణమొందిన తాను పలికినది ప్రగల్భమే అగునని చెప్పి రథమును తోలుమనెను.

కర్ణుడు తన సేనను హర్షింపచేయుచు ఇట్లు పలికెను. 'ఏడీ పాండవుడు, ఏడీ ధనంజయుడు! వానిని నాకు చూపించిన వానికి గోవులను, ఏనుగులను, గ్రామములను, కోరిన వన్ని టిని ఇచ్చెదను' ఇట్లతడు ఆత్మతేజోవర్ధనము గావించుకొను చుండ శల్యుడు వానిని పరిహసించి 'నీవు కృష్ణులను చంప చూచుట పిక్క సింహములను చంప చూచునట్లున్నది. నీకు గల ద్రవ్యమును ఈ విధముగ అపాత్రుల కిందులకు దాన మిచ్చెదవు! ఈ ద్రవ్యమును వెచ్చించి యజ్ఞముల నొనరిం

చుము. హితమును చెప్పినట్టి మిత్రు డెవడు నీకున్నట్టు లేదు. నీ విపుడు చేయదలచుచున్నపని చేయుటకంటె మొడకు బండ కట్టుకొని సముద్రములో దిగుటమేలు; గిరి శృంగము నుండి క్రిందపడుట మేలు. నీవు ధనంజయునిగూర్చి ఇట్లు బీర ములు పలుకుట వ్యాఘ్రమును చూచి తొక్క మొరగినట్లున్నది. కృష్ణుని మహిమను నీ వెరుంగవు. అర్జునుని గాండీవ ధ్వని విననంతవరకే ఈ ప్రగల్భములు. అపుడు కర్ణు డిట్లనెను. 'కృష్ణుని మహిమను నే నెరిగినట్లుగ నీ వెరుగవు. నేను గాండీవియొక్క వీర్యము నెరుగుదును. అనేక సంవత్సరముల నుండి అర్చింపబడుచున్న బాణ మొకటి నా దగ్గర కలదు. అది ఘోరరూపము, మహారౌద్రమగు బాణము. దానిని కృష్ణునిపైనను గాండీవిపైనను తప్ప ఇతరులపై ప్రయోగిం చను. నీవు మూఢుడవు, మహాయుద్ధముల నెరుగవు. నేను అర్జునుని సంహరించిన పిమ్మట దుష్ట దేశమందు జనించిన నిన్ను సంహరింతును. అశుచులు, ద్రోహచింతకులు, నిర్మర్యాదులునగు మద్రకులతో స్నేహము కూడదు. అట్టి మద్రకులకు పుట్టిన నీవు ఇంతకంటె భిన్నముగ నెట్లు మాట్లాడ గలవు? నీవేమి పలికినను నాకు భయము కలుగదు. కావున త్వరగ రథమును నడుపుము" అంతట కర్ణు డర్ధరథుడని భీష్ముడు పలికిన వాక్యమును శల్యుడు గుర్తు చేయుగ వారిద్ద రకు జరుగుచున్న వాగ్యుద్ధము యుద్ధముగ పరిణమించకుండ దుర్యోధనుడు నివారించెను. అర్జునుని రథనిస్వనమును విని 'అదిగో అర్జునుని రథమ'ని వానికి చూపించి, కృష్ణార్జునులను

ప్రశంసించి, తన రథికుని నిందించి మరల మరల కర్ణుని తేజో వధమును శల్యుడు గావించుచుండెను. కర్ణుడుగాక మరియొక డైనచో శల్యుని వాక్యములచే భీతినొంది రథముదిగి పారిపో యెడివాడే. ఎంతటి కోపమువచ్చినను, కార్యగౌరవముచే, స్వామిభక్తిచే రథమున కర్ణుడు స్థిరముగనుండి అర్జునునితో యుద్ధమునకు సిద్ధ మయ్యెను. యుధిష్ఠిర ప్రయుక్తమగు బాణముచే కర్ణుడు విసంజ్ఞుడయ్యెను; కాని, వెంటనే తేరుకొని యుధిష్ఠిరుని బాణపీడితునిచేసి విరథుని చేయగ అతడు పారిపోవుచుండెను. అపుడు ధర్మరాజును స్పృశించిన తాను పవిత్రుడ నగుదునని భావించి వజ్ర చక్ర అంకుశ మత్స్య ధ్వజ కూర్మ అంబుజములు మొదలుగాగల శుభలక్షణములను కలిగిన యుధిష్ఠిరుని స్కంధ ప్రదేశమున కర్ణుడస్పృశించెను.ఆ సమయమున యుధిష్ఠిరుని గ్రహించవలె ననితలంపు కర్ణునకు కలిగెను కాని వెంటనే కుంతికి తానిచ్చిన మాట జ్ఞప్తికి వచ్చెను. ఇంతలో శల్యుడు 'ధర్మజుని నీవు పట్టుకొనిన భస్మ మగుదువు. వానిని గ్రహింపవలద'ని చెప్పెను. కర్ణుడు ధర్మజునితో సోపహాసముగ 'ఇన్ని ధర్మ ముల నెరిగిన నీవు క్షత్రియ కులముల జన్మించి ప్రాణములను రక్షించుకొనుటకు పారిపోవుచుంటివా ? నీవు యజ్ఞముల నొన రించుకొనుము,స్వాధ్యాయము నొనరించుకొనుము; బ్రాహ్మ్య మగు బలము నీ కెక్కువగ ఉన్నది. పోరునుండి తొలగి పొమ్ము' అని పలికెను. తరువాత భీముడెదురై నపుడు ముందు భీమునితో యుద్ధము చేసి వానిని చంపిగాని విరథుని

చేసిగాని తరువాత అర్జునునితో పోరాడునని కర్ణుడు చెప్పగ 'భీమరూపుడైన భీమునితో నీ విప్పుడు పోరాడిన నికర్ణునితో పోరాడుటకు అవకాశము దొరుకకపోవచ్చును, అని శల్యుడు పలికెను. భీముడాగ్రహోద్రిక్తుడై కర్ణుడు విసంజ్ఞుడైనపుడు శల్యుడు రథమును యుద్ధమునుండి మరల్చెను. వెంటనే కర్ణుడు తేరు కొని భీమునితో ఘోరమగు యుద్ధము చేయుచుండగ నకుల సహదేవులు అడ్డమువచ్చినపుడు వారిని విరథులను చేసెను. అపుడు శల్యుడు 'నీవు వీరందరను జయించిన కలిగెడి ఫల మేమి ? అర్జునునితో పోరాడినపుడు నీవు నలుగురిలో నవ్వుల పాలగుదువు. అక్కడ భీముని చేతిలోపడి దుర్యోధనుడు నలుగు చుండెను. వానితో పోరాడుము.' అని పలికి కర్ణునిదృష్టి యమళులపై లేకుండ చేసెను. భార్గవాస్త్రముచే పాండవ సేనను దహింపచేయుచున్న కర్ణునిచూచి అర్జునుడు కృష్ణు నితో ఇట్లనెను. "ఈ అస్త్రమును ప్రతిఘటింప నెవరికిని శక్యముకాదు. అంతకుని పగిది సేనను సంహరించుచు ఇతడు మాటిమాటికి నావైపు చూచుచున్నాడు. వీనిని పలాయన మొనర్చినట్లు నేను చేయలేకున్నాను". తరువాత కర్ణ పరా జితుడగు యుధిష్ఠిరుని చూచుటకై కృష్ణ ప్రోద్బలమున అర్జు నుడు శిబిరమున కేగెను.

అర్జునుడు తాను కర్ణునితో పోరాడి వానిని వధించ కుండ తిరిగి రానని ధర్మరాజుయెదుట ప్రతిజ్ఞ చేసినపుడు కృష్ణు డిట్లనెను. 'కర్ణుని సామర్థ్యమును అవజ్ఞ చేయవలదు. అతడు నీతో సమానుడనియో నీకంటె అధికుడనియో అని

చెప్పవచ్చును. పరమయత్నము నవలంబించి వానిని వధింప వలెను' వాసుదేవ యుధిష్ఠిరు లంతట అర్జునుని ప్రశంసించి వానికి తేజోవృద్ధి గావించిరి. అర్జునుడపుడు కర్ణుని వధించు టకై ఉత్సాహముతో బయలు దేరి సహదేవుని నిర్జించియున్న కర్ణపుత్రుడగు వృషసేనుని, కర్ణుడు చూచుచుండగనే, వధించి తరువాత కర్ణునితో యుద్ధమునకు పోయెను. ఇద్దరును అప్రతిమానమగు యుద్ధ మొసగించిరి. ఏ బాణముతో తాను అర్జునుని వధింపగలనని చెప్పెనో ఆ బాణమును కర్ణుడు ప్రయోగింపకుండ శల్యుడు 'గురి సరిగాలేదు మరల సంధింపుమ'ని అధిక ప్రసంగము చేసెను. ఒక బాణమును రెండుసార్లు కర్ణుడు ప్రయోగించడు కావున అతడు దానిని విసర్జించెను. ఇంతలో కర్ణుని రథమును భూమి గ్రసించెను. రథచక్రమును కర్ణుడు పైకెత్తుటకు ప్రయత్నము చేయుచు తాను ఆ స్థితిలోనుండగ అర్జునుడు బాణములను ప్రయోగించుట అధర్మమని చెప్పెను. అపుడు కృష్ణుడు "ఈ ధర్మము లన్నియు ఇదివరకేమైనవ"ని వానిని నిందించి అత డొనరించియున్న అధర్మ కృత్యముల ననిష్టుని లెక్కించి చెప్పెను. 'సర్వస్య దుష్టాత్మా కర్ణో వై మూల మిత్యుత' ఇంతవరకు జరిగిన ఘోరముల కన్నిటికి కర్ణుడే మూలమని పాండవుల అభిప్రాయము. ఈ నిందా వాక్యములకు మాటలతో సమాధానము చెప్పలేక కర్ణుడొక తీవ్రమగు బాణమును ప్రయోగించి అర్జునుడు మూర్ఛిల్లు నట్లుగ చేసి అతడు తేరుకొనులోపుగ రథమును పైకెత్తవలె నని ప్రయత్నించుచుండెను. కాని వెంటనే అర్జునుడు తేలివి నొందగ కర్ణుడు రథము నధిష్ఠించకమునుపు వానిని సంహరించ

వలెనని కృష్ణుడు చెప్పెను.అపుడు, అనేక సంవత్సరములనుండి అర్పించియున్న బాణమును ప్రయోగించి కర్ణుని నేలకూడ నుండగనే యుద్ధము 17 వ దినమున అర్జునుడు వాని శిరమును ఖండించెను. అంతట కర్ణుని శరీరమునుండి యొక తేజస్సు వెడలి సూర్యుని ప్రవేశించుట అక్కడున్న వారందరు కనుగొనిరి. అతడు హతుడైనను వాని శరీరమున తేజస్సు ప్రస్ఫుటముగనుండి అతడు జీవించుచున్న వానివలె అగుపించెను. కర్ణుడు హతుడైనపుడు కౌరవసైన్యము పలాయనమొనర్చెను.

అర్థపతీ సమూహమునకు కల్పవృక్షమువలెనున్న కర్ణుడు, ఇత్తునని చెప్పి మటల లేదనునట్టి స్వభావము లేని కర్ణుడు, విత్తమంతయు బ్రాహ్మణారాధనమునకై వెచ్చించియున్న కర్ణుడు హతుడైనపుడు సూర్యుడిక ఆకాశమందుండలేక అస్తమించెను. శశిప్రకాశాననుడగు అతడు సంహరింపబడినపుడు సురు లంతరిక్షమున హాహాకారముల నొనరించిరి. అతడు నిహతుడైన తరువాత వానిపై ఆశలుపెట్టుకొని యుద్ధమునకు డిగిన దుర్యోధనుడు హతాశుడయ్యెను; భీముడు కర్ణుడు హతుడగుట చూచి సంతోషముతో చిందులుతొక్కెను.

మృతవీరులకు తిలోదకములను విడచుచున్నపుడు, కర్ణుడు తన పృథ సంతానమనియు, సూర్యునివలన కలిగిన గూఢజుడనియు కుంతి పలికి వానికికూడ పాండవులు తిలోదకముల నీయవలెనని చెప్పెను. ఈ వాక్యములను విని పాండవులు శోకావిష్టులైరి.

కర్ణుని పాదములను చూచినపుడు ధర్మరాజునకు కుంతి పాదములు జ్ఞాపకము వచ్చెడివట. కాని ఈ సాదృశ్యమునకు కారణమేమియో కర్ణుడు బ్రతికియుండగ ధర్మరాజునకు తెలియ లేదు: కారణము తెలిసినతరువాత అతడు శోకసంతప్తుడై విలపించి, ఈ విషయము నింతకాలము గూఢముగ నుంచి నందువలన ఇంతటి ప్రమాదము వాటిల్లెనని చెప్పుచు ఇక ముందు స్త్రీలు తమ రహస్యములను దాచుకొనలేకుండునట్లుగ స్త్రీజాతికి శాపమిచ్చెను. అభిమన్యుని మరణముకంటె కర్ణుని మరణమునకు యుధిష్ఠిరు డెక్కువగ శోకించెను. వనమున ధృతరాష్ట్రుడు గాంధార కుంతాద్యులతో నున్నపుడు వ్యాసు డకస్మాత్తుగవచ్చి ఏ యే మృతవీరులను ఎవరెవరు చూడదలచిన వారికి వారిని చూపించుచుండెను. అపుడు కుంతి కర్ణుని చూడవలెనని మనసులో తలచుకొనెను. దూరశ్రవణ దర్శనాది జ్ఞానములు కలిగిన వ్యాసుడామె భావమును గ్రహించి ఆమెను ప్రశ్నించగ ఆమె, సిగ్గుతో, తనకు కర్ణుడట్లు పుట్టినది చెప్పి వానిని చూపించుమని ప్రార్థించెను. వ్యాసు డామెకు కర్ణుని చూపించి, ఈ విషయములో ఆమె యొనరించిన దోష మేమియు లేదనియు, కర్ణుడు పుట్టిన తరువాత ఆమె మరల కన్యాభావమును పొందెననియు, దేవతలు తమ ఐశ్వర్యాతిశయముచే శరీరములందు ప్రవేశింతురనియు, సంకల్పముచే వాక్కుచే దృష్టిచే స్పర్శచే సంహర్షణముచే వారు జననము కలుగజేయ గలరనియు, బలవంతులకు సర్వము పథ్యము హిత మగుననియు చెప్పెను.

శల్యుడు

శల్యుడు మహాబలాఢ్యుడు, పరాక్రమశాలి. పాండవులకు శల్యభూతుడు కావున ఇతడు శల్యుడయ్యెను. ఇతడు ఆరట్ట మద్ర వాహ్లీక దేశముల కధిపతి. భీష్ముడు మద్రదేశమున కరిగి శల్యుని సోదరియగు మాద్రిని పాండురాజున కిచ్చి వివాహ మొనరించుమని కోరినపుడు శల్యుడట్లాచరించెను. కావున ఇతడు నకులసహదేవులకు మేనమామ. పాండవులకు కౌరవులకు యుద్ధము జరుగబోవుచున్నదని శల్యుడు విని అతి విపులములగు సేనతో పాండవుల పక్షమున పోరాడుటకై తన నగరమునుండి బయలుదేరెను. దుర్యోధను డీ విషయమును తెలుసుకొని శల్యునికి, వాని సైన్యమునకు దారిపొడుగున విడుదులను కల్పించి వారికి సర్వసౌకర్యములను కలుగచేసెను. ఈ సౌకర్యములను యుధిష్ఠిరుడే కల్పించుచుండెనని శల్యుడు భావించి 'యుధిష్ఠిరు డెక్కడ' అని దూతల నడిగెను. ఈ సంగతి విని దుర్యోధనుడు రహస్యముగ శల్యుని సమీపించి తానే ఈ సౌకర్యములను కలుగజేసితినని చెప్పగ మద్రేశ్వరుడు ప్రీతుడై 'నీ కేమి కావలయునో కోరుకొనుమ'ని పలికెను. నీవు నా సేనకు నాయకుడవై యుండవలెనని దుర్యోధనుడు కోరగ శల్యుడంగీకరించెను. కాని ముందు తాను యుధిష్ఠిరుని చూచి రావలెనని చెప్పి వానికడ కేగెను. యుధిష్ఠిరుడు శల్యుని సగౌరవముగ, అర్ఘ్యపాద్యాదులిచ్చిన పిమ్మట శల్యుడు తాను కౌరవ పక్షమున ఉందునని మాట ఇచ్చితినని చెప్పెను. అపుడు యుధిష్ఠిరు డిట్లనెను;

'నీవు దుర్యోధనుని పక్షమున నుండుట నా కంగీకారమే. కర్ణార్జునులకు ద్వైరథము సంప్రాప్తమైనపుడు నీవు కర్ణుని సారథిగ నుండి వానికి తేజోవధము గావించి మాకు విజయము చేకూర్చవలెను. కర్ణుడు దురాత్మ్మడనియు, పాండవుల కష్టములన్నిటికి అతడే కారణమనియు, వాని తేజస్సు హరించునట్లుగ పలికి అర్జునుడు వానిని వధించుట సుకరమగునట్లు చేయుడుననియు, ధర్మాత్ములగు పాండవులకు జయము కలుగుననియు, దీవించి శల్యుడు భ్రాతృరాష్ట్రుల యొద్దకు పోయెను.

యుద్ధములో శల్యు డద్భుతముగ పోరాడెను. యుద్ధము మొదటి దినమున గజహస్తుచే అవలంబింపబడిన ఉత్తరుడు శల్యుని ఆయసరథమందలి నాలుగు గుర్రములను చంపినపుడు శల్యుడు శక్తిని ప్రయోగించి వానిని చంపెను; యుధిష్ఠిరుని తోడను, నకులసహదేవులతోడను, అత డనేక పర్యాయములు యుద్ధ మొనరించెను, భీమునితో నిత డొక సారి తీవ్రమగు గదాయుద్ధ మొనరించగ పరస్పరాఘాతము లచే నిరువురును క్రిందబడిరి. అపుడు శల్యుని కృతవర్మ తన రథముపై ఎక్కించుకొని పోయెను. భీముడు లేచి చూచు నప్పటికి శల్యుడు యుద్ధరంగమున లేడు.

శల్యసారథ్యము

శల్యుడు అశ్వహృదయమును బాగుగ నెరిగినవాడు. అందుచే అతడు తనకు సారథిగ వచ్చినయెడల తాను అర్జు

నునితో ద్వైరథ మొనరించి వానిని జయింతునని కర్ణుడు చెప్పినపుడు దుర్యోధనుడు సవినయముగ శల్యుని సమీపించి, వానిని ప్రశంసించి, త్రిపురాసురులను వధించునపుడు మహేశ్వరునకు బ్రహ్మ సారథ్య మొనరించినట్లుగ; కర్ణున కీపుడు శల్యుడు సారథ్యము చేయువలయునని యు, అతడు సారథ్యము చేయుటయందు కృష్ణునితో సమానుడో లేక అధికుడో అగును కావున అంగీకరించవలయునని ప్రార్థించెను. అంతట శల్యుడు 'బ్రహ్మ తిరియులకు పరిచారకులుగా సృజింపబడిన సూతకులను వానికి సారథ్యము చేయుమంటివా?' అని ఆగ్రహోనిష్టుడై తాను కర్ణున కంటె అధికుడ ననియు, మూర్ధాభిషిక్తుడననియు తానే అర్జునుని జయింతు ననియు కటకట బడుచు పలికెను. అంతట దుర్యోధనుడు వాని ననువయింపచేసి అశ్వజ్ఞానమున, బలమున కృష్ణునికంటె శల్యుడు రెండు రెట్లు అధికుడని వానిని పొగడి సారథిగ నుండుటదోషము కాదని త్రిపురవధోపాఖ్యానమును వానికి ప్రమాణముగ చెప్పెను. కృష్ణు డతీతానాగతజ్ఞానము కలవా డనియు, ఒకవేళ కర్ణుడు ధనంజయుని వధించిన కృష్ణుడే చక్రముచే సకల కౌరవసేనను సంహరించునని యు శల్యుడు దుర్యోధనునకు చెప్పెను; కాని దుర్యోధనుడు కర్ణశల్యుల బలపరాక్రమములను వర్ణించి, తన ఆశలన్నిటిని వారిరువురపై పెట్టుకొని యుంటినని ప్రార్థించగ శల్యుడు సారథ్యమున కంగీకరించెను: కాని తాను పలికెడి ప్రియాప్రియములను కర్ణ సుయోధనులు సహించవలెనని చెప్పినపుడు వారు గర్వాంత

రము లేక ఒప్పుకొనిరి. శల్యుడు సారథ్యము వహించి కర్ణుని తేజోవధమును గావించి తాను ధర్మరాజున కిచ్చినమాటను నిలుపుకొనెను. అతడు కర్ణుని కాకితో పోల్చి హంసకాకీయో పాఖ్యానమును చెప్పెను. కాకి యొకటి వైశ్యుల ఇంటిలో ఎంగిలి కూడు భాగుగ తిని బలసి సముద్రముపై ఎగురుదునని హంసతో పందెము వేసెను. కొంతదూరము ధైర్యముతో ఎగిరి, ఎంతదూరము పోయినను నేల కనుబడకపోవుట గమనించి, కాకి అలసటనొంది ఎగురలేక హంస నాశ్రయించి దాని వీపుమీద ఎక్కి ఒడ్డునకు చేరి ప్రాణాపాయము నుండి తప్పించుకొనెను. అట్లే కర్ణుడు దుర్యోధనుని ఇంటి ఎంగిలి కూడు తిని, పొగరెక్కి కారుకూతలను కూయుచు మంచి చెడు తెలియక అర్జునునితో పోరాడదలచెనని శల్యుడు కర్ణుని వర్ణించి వానిమనస్సును కలతచెందునట్లు చేసెను, కర్ణుడే బాణమును అర్జునునిపై వేయుదలచి అనేక సంవత్సరములనుండి పూజించుచుండెనో దాని నతడు ప్రయోగించకుండ శల్యుడు చేసెను. చివరకు కర్ణుడు అర్జునునిచే నిహతుడైనపుడు శల్యుడు దుఃఖితుడై రథమును తోలుకొనుచు దుర్యోధనుని యొద్దకు చేరెను.

శల్య సైనాపత్యము

కర్ణుడు వధించబడిన తరువాత నింక పాండవులతో సంధిచేసుకొనుట మంచిదనియు, యుధిష్ఠిరుడు సంధి కంగీకరించుననియు కృపాచార్యుడు చెప్పినను దుర్యోధనుడు విన

లేము. సమర మొనరించి అగ్ను మరణించుటే మంచిదని అందరు నిర్ణయించుకొనిరి. కులవీర్యతేజస్సులచే అధికుడగు శల్యుడు కర్ణానంతరము సేనాపతిగ నుండుట కర్హుడని అశ్వత్థామ చెప్పగ యుద్ధము 18 వ దినము ఉదయమున దుర్యోధనుడు శల్యుని సేనాపతిగ అభిషిక్తుని చేసెను; తన కీ గౌరవ మిచ్చినందులకు సంతసించి పాండుల నందరను జయించెదనని శల్యుడు చెప్పి సర్వతోభద్రమను వ్యూహమును పన్ని పాండవుల మీదకు యుద్ధమునకు పోయి వారి సైన్యమును భగ్న మొనర్చి చుండెను. భీమునితో నతడు గదాయుద్ధము చేసినపుడు ఇద్దరు విహ్వలితాంగు లగుదురు. శల్యుడు తీవ్రమగు బాణమును ప్రయోగించి యుధిష్ఠిరునకు తెలివి తప్పినట్లు చేసెను. అపుడు సాత్యకి అడ్డుపడెను. కాని శల్యుడు వాని ధనుస్సును ఖండించెను. శల్యుని ఎదుట పాండవసేన నిలువలేకపోయెను. యుధిష్ఠిరునిచేతనే శల్యుడు హతుడు కావలెనని కృష్ణుడు చెప్పియున్నందున అత డధిక ప్రయత్న మొనరించి యుద్ధము 18 వ దినము మధ్యాహ్న సమయమున శక్తిని ప్రయోగించి కౌరవ సేనానిని వధించెను. శల్యుడు నిహతుడైనపుడు వాని సోదరుడు క్రోధోద్దీప్తుడై ధర్మరాజుతో పోరుసలిపెనుగాని వానినికూడ ధర్మరాజు వధించెను.

అశ్వత్థామ

ద్రోణాచార్యునకు కృపికిని కలిగిన పుత్రుడు అశ్వత్థామ. కృపి కృపాచార్యుని సోదరి; వీ రిరువురు గౌతమునకు కలిగిన సంతానము. అశ్వత్థామయు కృపాచార్యుడును అవధ్యులు. కౌరవ పాండవులతో గూడి అశ్వత్థామ కృపాచార్యుని యొద్దను, తండ్రి యొద్దను వేదమును ధనుర్వేదము నభ్యసించెను. ఇతడు గురుపుత్రుడగుటచే వీనియందు పాండవులకు గౌరవము కలదు. ఇత డత్యద్భుతమగు బలముకలవాడు; గుర్రమువలె మంచి బలము కలవాడు కనుక ఇతడు అశ్వత్థామ అను పేరొందెను. ద్రోణుడు వీనికి, అర్జునునితో పాటు, సర్వాస్త్రములను నేర్పెను. ఇతడు మహారథుడు, క్రుద్ధుడైన యెడల వీని నెదుర్కొన కలిగినవాడు ముల్లోకములందు లేడు, కాని వానియందొక దోషమున్నదని భీష్ముడు చెప్పెను. అదేమనగ ఇత డాయుష్కాముడు, జీవితమందు ప్రీతికలవాడగుటచే అతిరథుడు కాడని భీష్ముడు చెప్పెను. ఇతడు రూపమున గంధర్వపుత్ర ప్రతిముడని ధర్మరాజు వర్ణించెను.

బ్రహ్మశిరోస్త్రమును ద్రోణుడర్జునున కుపదేశించి నపుడు తనకు గూడ ఈ అస్త్రము నుపదేశించవలెనని అశ్వత్థామ కోరెను. కుమారుని చాపలము నెరిగియున్న తండ్రి వాని కుపదేశింప నియ్యకొనలేదు. కాని చివరకు పుత్రుడగుటచే తండ్రి వాని కుపదేశించి 'ఎంతటి ఆపదవచ్చినను నీవు

ఈ అస్త్రమును ప్రయోగించకూడదని చెప్పి 'నీవు సత్పురు
షులు పోయెడి మార్గమున నడువవు' అని కుమారుని నిందిం
చెను. తండ్రియొక్క అప్రియములగు వాక్యములకు అశ్వ
త్థామ వగచి పాండవులు వనవాస మొనరించుచున్న కాల
మున భూపర్యటనము గావించుచు ద్వారకకు చేరెను.
అక్కడ కృష్ణునిచే సత్కృతుడై యుండి యొక దినమున తన
దగ్గర బ్రహ్మశిరోస్త్రమున్న దనియు, దానిని గైకొని, వినిమయ
మున, చక్రమునుతన కిమ్మని అశ్వత్థామ కృష్ణునిఅడిగెను. ఇదిగో
ధనుస్సు, ఇదిగో చక్రము, ఇదిగో శక్తి, ఇదిగో గద, నీ కేది
కావలయునో దానిని నీవు గ్రహించుము. నీవు నా కేమియు
ప్రతిదాన మొనరించ నక్కరలేదని కృష్ణుడు చెప్పెను.
అశ్వత్థామ చక్రమును గోయకొని దానిని హామహస్తమున
గ్రహింప జూచెను. అది కదలకపోవుటచే దక్షిణహస్తముచే
ప్రయత్నించెను. అపుడు గూడ కదలించలేక సర్వప్రయత్న
మొనర్చి ఓడి పోయెను. అపుడు కృష్ణు డిట్లనెను. 'నాకు
ముఖ్యుడగు అర్జునుడుగాని, నా సుతుడగు ప్రద్యుమ్నుడు
గాని ఇట్టి కోరికను కోరలేదు. హిమవత్పార్శ్వమున 18 సంవ
త్సరములు తప మొనరించి నేనీ చక్రమును పొందితిని. నీవు
భారతాచార్య పుత్రుడవు. ఈ చక్రమును సంపాదించి ఎవ
రితో యుద్ధ మొనరించ సంకల్పించితివి'? తాను కృష్ణునితో
డనే యుద్ధ మొనరించ దలచితిననియు, చక్రము తన కున్న
యెడల తా నజయ్యుడ నగుదునని భావించితిననియు అశ్వ
త్థామ చెప్పి నిరాశుడై వెడలిపోయెను. వేదశాస్త్రముల

నెఱిగియు కార్యాకార్యవివేకము లేకపోవుటచే అశ్వత్థామ ఇట్లొనరించెను;

గోహరణ సమయమున కర్ణుడర్జునుని జయింతునని వికత్థన మొనరించుచుండగ దుర్యోధనునితో గూడి కర్ణుడు పాండవుల విషయములో చేసిన దుశ్చేష్టల నన్నిటిని అశ్వత్థామ లెక్కించి అర్జునుని జయింప నెవరికిని శక్యము కాదనియు, ఒట్టి మాటలు పలికిన ప్రయోజనము లేదనియు, చప్పుడు చేయకుండ సూర్యుడు ప్రకాశించుననియు, భూమి భరించుననియు అశ్వత్థామ చెప్పి, కర్ణుని నిందించి, పాండవులతో యుద్ధము కూడదని చెప్పెను. కాని ఆ సమయమున యుద్ధముచేయ వలయునని నిర్ణయింపబడి నందున అశ్వత్థామ అర్జునునితో యుద్ధమును చేయుగ అర్జునుడు వాని వింటిని నారిని భేదించెను. అంతట అశ్వత్థామ మరియొక ధనుస్సును గైకొని తీవ్రమగు యుద్ధమును చేసెను. కాని ఇంతలో వాని బాణములు క్షయమొందెను. అక్షయ్యములగు అమ్ములపొదులను కలిగిన అర్జునుడందులచే వాని కంటె అధికుడయ్యెను.

భారతయుద్ధములో తండ్రితో బాటు దారుణ ధార్తరాష్ట్రుల పక్షమున నుండి అనేక సంకుల యుద్ధములలో పాల్గొనెను. భీముని సఖుడును అనూపదేశాధిపతియు నగు నీలుడను వాడెల్లప్పుడును దారుణితో స్పర్ధించుచుండెడివాడు అశ్వత్థామతో కలసి భగ్నరథుడైయుండగ ఘటో

తక్షచుడువచ్చివాని కడ్డముండి మాయాయుద్ధ మొనరించెను. సాత్యకితో యుద్ధ మొనరించుచు అశ్వత్థామ పీడితుడై యుండగ ద్రోణుడువచ్చి వాని నాచుకొనెను. యుద్ధములో భీష్మార్జునుల సమాగమము జరుగనున్నపుడు ద్రోణుడు తన కుమారుని అర్జునుని నూర్గమును విడచి పాంచాలులపై యుద్ధ మునకు పోవలయునాయు, అది ప్రాణము దామకొనెడి సమ యమునకావనియు ఉపదేశించెను. భీమ సఖుడగు నిలుని, ఘటోత్కచుని కుమారుని ద్రోణి వధించెను; తరువాత ఘటోత్కచునితో అతి తీవ్రమగు యుద్ధ మొనరించి, రాక్షస సహస్రమును వధించి దుష్టదపుత్రులను చంపెను. తనను నిందించుచు పాండవులను పరిక్షసించుచున్న కృపుని నాలుక కోసెదనని కర్ణుడు పలికినపుడు అశ్వత్థామ కర్ణుని వధింతునని చెప్పుచు వానిపై లంఘించెను; అది అతికష్టముమీద దుర్యోధనుడు వారిద్దరను నివారించెను. దుర్యోధనుడు తనకు కలుగుచున్న పరాజయ పరంపరలచే విషణ్ణుడై యుండగ ద్రోణి తన పరాక్రమ ప్రదర్శనములచే వానిని సంతోషింప చేయదలచి ఘోరమగు యుద్ధమును చేసి పాంచాల సోము కులు పలాయన మొనర్చినట్లు చేసెను. అపుడు ధృష్టద్యు మ్నుడు వాని నెదుర్కొనగ వానిని ద్రోణి విరథునిచేసెను; ఒకసారి ఘటోత్కచుని బాణముచే అశ్వత్థాము మూర్ఛిల్లి వెంటనే తేరుకొని ఘటోత్కచుని శరవర్షముచే మూర్ఛితుని చేసెను. శిఖండి మొదలగువారితోడను, పాంచాలురతోడను చేదిరాజు తోడను అశ్వత్థామ పోరాడుటకు పోయి తిరిగి

వచ్చుచున్న సమయమున కౌరవసేన పారిపోవుచుండెను. అత డందులకు కారణమరయగ, ద్రోణుడు మరణించెననియు, అశ్వత్థామ హతుడైనట్లు ధర్మరాజు చెప్పినమీదట ద్రోణుడు అస్త్రసంన్యాస మొనరించి ప్రాణములను వదిలెననియు, ధృష్ట ద్యుమ్నుడు కేశములతో పట్టుకొని వాని శిరమును ఖండించె ననియు విని దుఃఖ క్రోధములచే ఆవిష్టుడై పటపట పండ్లు కొరకుచు, మహాసర్పమువచె నిశ్వసించుచు, సర్వ పాంచాలు రను వధింతుననియు, ధర్మరాజు రక్తము నా దినమున భూమి త్రాగునని యు శపథ మొనరించి నారాయణాస్త్రమును కృష్ణా ర్జును లెరుగరని చెప్పి పాండవసైన్యముపై దానిని ప్రయో గించెను. కాని కృష్ణుని ఉపదేశమున పాండవసైన్యమంతయు ఆయుధములను క్రిందపెట్టి మోకరిల్లియున్నందున నారాయ ణాస్త్రము వారికేమియు అపకార మొనర్చలేదు. ఆ పరిస్థితు లలో మరల ఆ యస్త్రమును ప్రయోగించిన ప్రయోక్తకే ముప్పువాటిల్లును కావున దాని మరల ప్రయోగించక తీవ్ర మగు యుద్ధ మొనరించెను. కాని సాత్యకి వానిని విరథుని చేసెను. అపుడు మరియొక రథమెక్కి చేది మాలవాధి పతు లను అశ్వత్థామ వధించెను; భీము నొదుర్కొని వాని రథ సారథిని వధింపగ గుర్రములు భీముని రథమును రణరంగము నుండి బయటకు లాగుకొని పోయినవి. అశ్వత్థామకు వెరచి పాండవసేన పారిపోవుచుండగ అర్జునుడు దుఃఖించి, తన స్వభా వమునకు విరుద్ధముగ,అశ్లీలములును అప్రియములునైన పలుకు లను అశ్వత్థామతో పలికెను. అతడు కోపించి ఆగ్నేయా

దివ్యాస్త్రములను ప్రయోగించగ అర్జునుడు బహ్మాదివ్యాస్త్రములను ప్రయోగించెను. ఎన్ని అస్త్రములను ప్రయోగించినను కృష్ణార్జునులు సురక్షితముగనుండుట గమనించి అశ్వత్థామ దీర్ఘముగను ఉష్ణముగను నిశ్వసించి, ఈ అస్త్రాదికమంతయు మిథ్య అని చెప్పుచు, విసుగుతో ధనుస్సును రథముపైనుంచి రణము నుండి వెడలిపోయెను. అపుడు మేఘశ్యాముడును, అకల్మషుడును, సరస్వత్యావాసమునగు వ్యాసుడు అశ్వత్థామకనుపించగ అమోఘములగు తన అస్త్రములన్నియు మోఘము లగుటకు కారణమేమని అశ్వత్థామ వ్యాసుని ప్రశ్నించెను. వ్యాసుడిట్లు బదులుచెప్పెను. "నారాయణుడు పూర్వము అనేక వేల సంవత్సరములు శివునిగూర్చి తపస్సుచేసి శివుడు ప్రత్యక్షమైనపుడు వాని నతడు స్తుతియొనర్చగ శివుడు ప్రీతుడై నారాయణుని జయించువారు ముల్లోకములలో నుండరని వానికి వరమిచ్చెను. కృష్ణుడే నారాయణుడు, నరుడను ఋషియే పార్థుడు.నరనారాయణులిద్దరు ప్రతియుగమున నుద్భవించుచుందురు. నీవు రుద్రప్రసాదమున పుట్టియుంటివి. పూర్వజన్మమున నీ వొనరించిన లింగార్చనచే శివుడు సంతుష్టుడై నీకు వరము లిచ్చెను. రుద్రసంభవుడును, రుద్రభక్తుడు నగు కేశవుడే, భవుడు సర్వరూపుడను బుద్ధితో, నిత్యము లింగార్చన మొనరించును. లింగార్చన మొనరించువానిపై వృషభ ధ్వజునకు ప్రీతి ఎక్కువగనుండును" ఈ వాక్యములను విని అశ్వత్థామ కేశవుని బహుమానించెను.

ద్రోణుడు హతుడైన తరువాత, అశ్వత్థామ చెప్పిన మీదట, కర్ణుడు కౌరవ సేనాపతిగ అభిషిక్తుడయ్యెను. అశ్వత్థామయు భీముడును పోరాడినపు డట్టి యుద్ధమును చూడ లేదని చూపరులందరు పరిశంసించిరి. ఆ యుద్ధములో పరస్పరా ఘాతములచే ఇరువురు విగతసంజ్ఞులైనందున వారి వారి సారథులు తమ రథములను దూరముగ తీసికొనిపోయిరి. తరువాత అర్జునుడు కనుబడినపుడు యుద్ధాతిథ్య మిన్నని ద్రోణి అడిగి వానితో పోరాడుచు అద్భుతమగు పరాక్రమమును ప్రదర్శించుచుండగ వాని నుపేక్షించ వలదనియు, ఉపేక్షించిన, వ్యాధివలె నతడు తీవ్రమగు బాధ కలుగజేయునియు, కృష్ణుడు ప్రబోధనచేయుగ ధనంజయు డధికప్రయత్న మొనరించి వానిని విధునిచేయుగ అశ్వత్థామ క్షీణోత్సాహుడై మరలెను. యుధిష్ఠిరని, సాత్యకిని, ఉపపాండవులను ఎదుర్కొని అశ్వత్థామ తీవ్రముగ పోరాడుచుండగ యుధిష్ఠిరుడు వానితో నిట్లనెను. 'నీకు కృతజ్ఞతలేదు. నన్నే చంపవలెనని ప్రయత్నించుచుంటివి. బ్రాహ్మణుడు చేయువలసినవి తపము-దానము అధ్యయనము. నీవు క్షత్రియునివలె ధనుర్వేద సభ్యము చేయుచుంటివి. నీవు చూచుచుండగనే నేను కౌరవులను జయించెదను" ఈ వాక్యములను విని, ఇవి యుక్తము న్యాయ్యములైనందున, నిరుత్తరుడైయుండి అశ్వత్థామ తీవ్రముగ పోరుసలిపి యుధిష్ఠిరుడు రణరంగమునుండి పారిపోవువట్లు చేసెను.

అశ్వత్థామ ధనుంజయునితో మరియొకసారి తలపడి నపుడు అశ్వత్థామ పరాక్రమము హెచ్చుట, అర్జునుని పరాక్రమము తగ్గుట కృష్ణుడు గమనించి రోషావిష్టుడై తన నేత్ర దృష్టిచే దారుణిని దహించుచు పార్థునితో ఇట్లనెను.'నీచేతిలో గాండీవమున్నదా! నీ భుజములందు, ఇదివరకున్నట్లుగ, బలమున్నదా! ఉపేక్షించు చుంటివేమి' కృష్ణుడిట్లు హెచ్చరించగ అర్జునుడు క్రుద్ధుడై శరవర్షమును కురిపించి అశ్వత్థామను విసంజ్ఞునిచేయగ వాని సూతుడు రథము నావలకు గొని పోయెను. తనతండ్రిని కేశగ్రహణ మొనరించి కంఠము నుత్తరించిన ధృష్టద్యుమ్నుని వధించని దే తనకవచము నూడదీయనని అశ్వత్థామ ప్రతిజ్ఞపట్టి అతడు కనుపడినపుడు వానితో యుద్ధమొనరించి వానిరథమును, ఆయుధములను, అశ్వములను భగ్నమొనరించి వానిని సంహరించుటకై వానిపై లంఘించు నపుడు వానిని రక్షింపమని కృష్ణు డర్జునుని ప్రబోధించెను. అపుడు పార్థుడువచ్చి ఎదురొక్కనగ ధృష్టద్యుమ్నుని విడచి అశ్వత్థామపార్థునితో యుద్ధముచేసి బాణహతుడై విహ్వలుడయ్యెను. అంతట వాని రథమును సారథి ఆవలకు తోలుకొని పోయెను. మరియొకసారి వీరిద్దరు తలపడినపుడు అర్జునుడు అశ్వత్థామ సూచుతుని వధించగ తానే రథమును నడుపుకొను చూపరు లాశ్చర్యము నొందునట్లుగ, అతడు వానితో యుద్ధ మొనరించెను. అపుడు పార్థుడు దారుణియొక్క రథాశ్వములను బాణములతో కొట్టగ అవి బాధచెంది రథము నావల కీడ్చుకొని పోయినవి.

కర్ణుడు హతుడైన తరువాత అశ్వత్థామ వాక్యములను పురస్కరించుకొని దుర్యోధనుడు శల్యుని సేనాపతిగ చేసెను. శల్యుడు వధించబడిన తరువాత శకునాద్యులు వధింపబడిరి; కౌరవ సైన్యమంతయు హతమయ్యెను. అపుడు దుర్యోధను డొంటరిగ పారిపోయి ద్వైపాయన హ్రదమందు దాగుకొనగ కృపాశ్వత్థామ కృతవర్మలు ఆ విషయమును విని హ్రదమున కేతెంచి వానిని బయటకురమ్మనియు, పాండవులతో యుద్ధము చేయవలయుననియు ప్రబోధించిరి. కాని, తాను ఒక్కదినము విశ్రమించి తరువాత యుద్ధమునకు వచ్చెదనని దుర్యోధనుడు చెప్పెను. ఇంతలో పాండవులా ప్రదేశమునకు వచ్చుచుండగ కృపాదులు వెడలిపోయిరి. పాండవుల వాక్యములచే రుష్టుడై దుర్యోధనుడు హ్రదమునుండి బయటకువచ్చి భీమునితో గదాయుద్ధ మొనరించి, ఊరు భంగమొంది పడియుండగ మరల అశ్వత్థామాదులా ప్రదేశమునకువచ్చి మట్టిలో పొరలాడుచున్న మహారాజును చూచి కడు దుఃఖమొందిరి. క్షత్రధర్మమునుండి తొలుగకుండ తాను మరణించుచుంటినని యు, తనకొరకై దుఃఖింపవలదనియు దుర్యోధనుడు చెప్పెను. కాని అశ్వత్థామ వానికొరకై విలపించి తనతండ్రి వధను స్మరించి క్రుద్ధుడై సర్వ పాంచాలురను ఆ దినమునే వధింతునని శపథమొనర్చి తనకు అనుజ్ఞ నీయవలెనని అడిగెను.

అశ్వత్థామ సైనాపత్యము

దుర్యోధను డశ్వత్థామ వాక్యములకు సంతసించి కృపుని జిలకలశమును తెమ్మని అశ్వత్థామను (సేనలేప్పటికి) సేనాపతిగ అభిషిక్తుని చేసెను. సింహనాద మొనరించుచు, కృపకృతవర్మలు వెంటవచ్చుచుండ, అశ్వత్థామ వెడలెను. అరణ్యమున, అస్తమయకాలమున ముగ్గురు రథికులు గురుని మూడదీసి సంధ్యావందనము లాచరించిరి. అంతట శ్రమకర్శితులై కృపుడును భోజుడును (కృతవర్మయు) నిద్రావశమొంది నేలపై పరుండిరి. మనస్సునందు కోపముచే మంట మండుచున్నందున అశ్వత్థామకు నిమురపట్టలేదు. అంతట అనేక కాకసమూహవిష్టపుగు ఆ చెట్టులో గుడ్లగూబ ఒకటి ప్రవేశించి నిమురించుచున్న కాకులను పొడిచి చంపుటను అశ్వత్థామ గమనించి తానుగూడ దానివలెనే నిద్రించుచున్న శత్రువులను చంపవలెనని నిర్ణయించుకొనెను. 'పాండవులనేకములగు కుయుక్తులను పన్ని తమ శత్రువులను చంపిరి. వారితో న్యాయ్యమగు యుద్ధముచేయుట ఆత్మనినాశకరము. నిద్రాభ్రష్టులైన శత్రువులను చంపవచ్చునని శాస్త్రము చెప్పుచున్నది!' ఈ విధములైన ఆలోచనములను కలిగి అశ్వత్థామ తన సహచరులను నిద్రలేపి వారికి తన ఉపాయమును విశదీకరించెను. గుణవత్తరులగు పాండవులతో యుద్ధము వలదని యెవరు చెప్పినను వినక లుబ్ధుడగు దుర్యోధను డీ చర్యతిని పొందెననియు, విదురునితో ఆలోచించి వేరు పనినైనను చేయవలయుననియు కృపుడు చెప్పెను. కాని

అశ్వత్థామ వినలేదు. ఈరాత్రి విశ్రమించి మరునాడు ఏ పని నైనను చేయవచ్చునని కృపుడు చెప్పినను వినలేదు. ఆతరు ణినవానికిని,అర్థములను చింతించు చుండువానికిని,అమర్షి తునకును, కామునకునకును, నిద్రయుండదని చెప్పుచు ధృష్టద్యు మ్నునిచంపినగాని తనకు మనశ్శాంతి యుండదని అశ్వత్థామ పలికెను.నిద్రితులను,న్యస్తశస్త్రులనువధించకూడదని కృపుడు చెప్పినపుడు, న్యస్తశస్త్రుడైన తన తండ్రిని శత్రువులు వధిం చిరని ద్రోణి పలికి రథమెక్కి పాండవ శిబిరమున్న దిశకు పోయెను. కృపకృతవర్మలు, చేయగలిగినది లేక, సేనాపతినను సరించి వెళ్ళిరి.

అశ్వత్థామ పాండవ శిబిరమున కేగినపుడు ద్వారదేశ మున ఒక మహాభూతము నిలచియుండెను. అది వ్యాఘ్ర చర్మమును, నాగ యజ్ఞోపవీతమును ధరించి, సహస్రనయన ములను కలిగి నోరు తెరచుకొని యుండెను. దానియొక్క నోరు ముక్కు కనుల నుండి వెలుగువచ్చు చుండెను. ఆ వెలుగు నుండి సహస్రశముగ శంఖచక్రగదాధరులగు హృషీ కేశులు వెలువడుచుండిరి. చూచెడివారలకు గుండె బ్రద్దలగు నట్లు భయము గొల్పుచున్న ఆ భూతమును చూచి .అశ్వ త్థామ వ్యథనొందక దానిపై బాణవర్షమును కురిపించెను. కాని అది ఆ బాణముల నన్నిటిని మ్రింగెను. అశ్వత్థామ, అపుడు శక్తిఖడ్గాదులను ప్రయోగించెను. కాని ఆ భూతము వాటినికూడ మ్రింగెను. తానిక చేయునది లేక, నిరాయు ధుడయి, కృపుని మాటను విననందులకు తన్నుతాను నిందిం

చుకొనుచు, దైవదండమువలె నిలచియున్న ఈ మహాభూత మెట్టిదో తెలియజాలక రుద్రుని పార్థించెను. అప్పుడు వాని ముందు కాంచనవేది యొకటి పాదుర్భూత మయ్యెను. అందు అగ్ని పుట్టెను. అనేకములగు భూతగణము లక్కడ కనిపించెను. అశ్వత్థామ భీతినొందక రుద్రుని యజించి అగ్నిలో ఆత్మార్పణ మొనరించుకొనగ రుద్రుడు ప్రత్యక్షమై తనకు కృష్ణసఖుడు ఇష్టతముడు లేడనియు, అశ్వత్థామను పరీక్షించుటకు తా నింతవఱకు పాంచాలు రను రక్షించి యుంటిననియు, ఈ దినముతో వారికి ఆయువు సరిపోయిన దనియు రుద్రుడు చెప్పి, అశ్వత్థామ నావేశించి వాని కొక ఖడ్గ మిచ్చెను. దేవసృష్టమగు తేజస్సుతో అశ్వత్థామ ప్రజ్వ రిల్లుచు కృతభోజుల నిద్దరను శిబిరద్వారమం దుండవలయు ననియు, తాను శిబిరములో ప్రవేశించి, కాలునివలె, అంద రను సంహరింతుననియు, ఎవరిని తప్పించుకొని ద్వారము వఱకువచ్చిన వారిని వీ రిద్దరు సంహరించవలయుననియు చెప్పి ధృష్టద్యుమ్నుని నిలయమును ప్రవేశించి, నిద్రించుచున్న వానిని కాలితో తన్ని నిదుర లేపి జుట్టుపట్టుకొని నేలపై గొట్టి గొంతు పిసికెను. అమిత బలశాలియగు దాని పట్టునుండి, కొంత నిదుర చేతను కొంత భయము చేతను, ఆతడు తప్పించు కొనలేక గోళ్లతో రక్కుచు 'ఆచార్యహంత్రీ, నన్ను ఖడ్గ ముతో వధించుము, నీ మూలమున నేను సుకృతములగు లోకముల నొందెదను' అని అరచెను. 'ఆచార్యుని చంపిన వానిని శస్త్రముతో వధించవ'ని చెప్పి పశువును వధించునట్లు

మర్మములందు పొడిచి, కాలితో తన్ని ధృష్టద్యుమ్నుని అశ్వత్థామ వధించెను. ధృష్టద్యుమ్నుని కేకలకు రక్షకులు స్త్రీలు, అందరు లేచిరి కాని పెనుభూతమువలెనున్న అశ్వత్థామను చూచి భయపడి ఎవరును వానిదగ్గరకు రాలేకపోయిరి. కాని కొంతసేపటికి యోధులందరు వానిని చుట్టుముట్టగ అశ్వత్థామ అందరను వధించెను; ఉత్తమౌజసుని, యుధామన్యుని వధించెను. అశ్వత్థామ ధృష్టద్యుమ్నాదులను వధించుటను విని ద్రౌపదేయులు (ఉప పాండవులు) వచ్చి వానిని చుట్టుముట్టి బాణవర్షమును కురిపించిరి కాని అశ్వత్థామ ధర్మరాజుపుత్రుడగు ప్రతివింధ్యుని పొట్టపై కొట్టి చంపెను. ప్రాసముతో భీమసుతుడగు సుతసోము డెదుర్కొనగ వాని బాహువును ఖండించి వధించెను; నకుల పుత్రుడగు శతానీకుడు రథచక్రముతో ఎదుర్కొనగ వాని శిరమును ఖండించెను; అర్జునపుత్రుడు శ్రుతకర్మ శరవర్షము కురిపి చగ చర్మముతో నివారించి వాని శిరస్సు నుత్తరించెను; తరువాత సహదేవ పుత్రుడగు శ్రుతసేను డెదుర్కొనగ వానిని చంపి తరువాత శిఖండిని, శేషించియున్న ద్రుపదపుత్రులను, విరాట పుత్రులను, సోమకులను, మత్స్యులను సంహరించెను. ద్రౌణిని చూడగనే కొందరకు భయమున మూత్రపురీషములు వెల్వడెను. అందరను కనుగొని వధించుటకు వీలుగ శిబిరములో మూడు తావులందు కృపభోజులు నిప్పు పెట్టిరి. ఆ వెలుగున అందరను కనుగొని అశ్వత్థామ చంపెను; వానిని తప్పించుకొన శిబిరద్వారమునకు వచ్చినవారిని కృపకృత

వర్మలు చంపిరి. ఆ సమయమున పాండవులు, సాత్యకి, కృష్ణుడు లేనండున అశ్వత్థామ ఇట్టి ఘోరమగు మారణ కర్మమును చేయఁబూనెను. ఈ వార్తను చేసి అశ్వత్థామాదులు దుర్యోధనుని సమీపించి ఈ పిశాయవార్తను వాని చెవుల వేసినపుడు, వాఁడు మెచ్చుకొని సంతోషముతో సుయో ధనుఁడు మరణించెను. శిబిరములోనుండి ధృష్టద్యుమ్నుని సూతుడుమాత్రము ఎట్లో బయటపడి ధృతరాష్ట్రునికీ యుదం తమును నివేదించెను.

ద్రౌపదియొక్క శోకకోపముల నార్చుటకై ద్రౌణిని వధింతునని భీముడు బయలుదేరి భాగీరథీతీరమున వ్యాసుని సన్నిధియుండుచున్న అశ్వత్థామను చూచి 'నిలుము'ని భైరవ ముగ అరచుచుండగ అశ్వత్థామ భయమొంది 'అపాండవ మగుగాక, అని చెప్పి మంత్రిపూర్వకముగ బ్రహ్మశిరోస్త్ర మును ప్రయోగించెను. వెనుకవచ్చుచున్న పార్థుడా అస్త్రము నకు ప్రతివిధానముగ అయస్త్రమునే ద్రౌణిపై ప్రయో గించెను; కాని వ్యాసాదులు చెప్పినపిమ్మట దాని నుపసంహా రించెను. అశ్వత్థామ మాత్రము బ్రాహ్మణుడైనను కోపమును చంపుకొనలేక, తన అస్త్రము నుపసంహరింపక, అది పాండవ గర్భములకు విఘాత మొనర్చునని పలికి తన శిరమునపైనున్న మణిని భీమున కిచ్చెను. అపుడు కృష్ణుడా బ్రాహ్మణుని నిందించి, దుర్గంధ భూయిష్ఠుడై, సర్వవ్యాధి సమన్వితుడై భూమియం దతడు సంచరించుచుండునట్లు శపించి, తాను ఉత్త రాగర్భమును రక్షించుననియు, ఆ శిశువు జనన మొంది పం

ఉత్తు అను పేరుకలిగినవాడై యుండుననియు, అతడు అనువది సంవత్సరములు భూమిని పరిపాలించుననియు చెప్పెను, అశ్వత్థామ చిరంజీవి కావున, శాపోపహతుడై, బ్రతికియుండెను. వీని మేనమామయగు కృపుడు కూడ చిరంజీవి కావున,అందరు మరణించినను బ్రతికియుండి పరీక్షత్తునకు శస్త్రవిద్యాచార్యుడై హస్తినాపురమందుండెను.

శ్రీ కృష్ణుడు

భూభారమును తగ్గించుటకై విష్ణుని అంశమున ఏడవ యగు యాదవులందు దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు పుట్టెను. కేశవద్వయమును విష్ణువు గ్రహించి శ్వేత కేశమును రోహిణి యందుంచగ బలరాముడు పుట్టెను. కృష్ణ కేశమును దేవకియందుంచగ కృష్ణుడు పుట్టెను. కృష్ణుని బాల్యలీలలన్నియు శ్రీమద్భాగవతమునందు వర్ణించబడినవి. అతడు పెద్దవాడైన తరువాత వాని లీలలన్నియు మహాభారతమందును, హరివంశమందును వర్ణింపబడినవి. తాను యుద్ధము చేయకుండ పార్థ సారథియై కృష్ణుడు పాయములను చెప్పి, అందరు చనిపోవునట్లు చేసి తాను వచ్చిన కార్యమును నిర్వర్తించుకొనెను. కృష్ణుడున్నపట్ట మున విజయము తథ్యము కావున పాండవులకు జయము కలిగెను.

జనక స్థానమున కుంతీదేవి కృష్ణునకు మేనత్త. బాంధవ్యము చేతను, పాండవులు ధర్మపరు లగుట చేతను వారిపై కృష్ణునకు ప్రీతి యెక్కువ. కృష్ణుడు పరమాత్మ డనియే పాండవులు భావించిరి. విష్ణుని అవతారములలో కృష్ణుని అవతారము పరిపూర్ణమైనది. రామాదులకు తామే దైవమని భావము కలిగెనుగాదు. కాని కృష్ణునకు తాను పరమాత్మ అను జ్ఞానము కలదు. అందుచే పూర్ణావతారుడు, ముక్తుడు; లోకాతీతుడు; కావున వాని చేష్టితములను మానుష భావముతో గ్రహించి విమర్శించుట సంప్రదాయము కాదు.

పాండవులందరిలోను అర్జునునిపై కృష్ణునికి అభిమాన మెక్కువ కలదు. బలరామున కిష్టము లేకపోయినను తన చెల్లెలైన సుభద్రను అర్జునుడు పరిణయ మాడున ట్లతడు చేసెను; ఖాండవ దహనమందు అర్జునునకు తోడ్పడెను; జరాసంధుడు బ్రతికియుండగ రాజసూయ యాగము నెరవేర దని చెప్పి భీమార్జునులను తీసుకొనిపోయి ఉపాయమున భీము నిచే జరాసంధుని వధింపజేసి వారితోగూడ గరుత్మంతునిపై నెక్కి నగరమునకు మరలివచ్చెను. లోకములకు ముఖ్యుడగు కేశవుని రాజసూయ యాగసమయమున అర్చించవలెనని భీష్ముడు చేసిన సూచనను శిశుపాలు డాక్షేపించినపుడు వాని శిరమును కృష్ణుడు తన చక్రముచే హరించెను. కృష్ణుడు భూమియందున్నంత కాలము వాని భార్యయగు సత్యభామకు ముసలితనము రాదని శచీదేవి వరమిచ్చెను. ప్రథమ ద్యూత సమయమున ద్రౌపదికి స్మరించిన మాత్రమున మానసంర క్షణ మతడొనరించెను. ధర్మరాజు జూదము లాడుచున్న సమయములో శిశుపాలుని సోదరుడును సాల్వదేశాధిపతి యగు సౌభుని వధించుటకై కృష్ణుడు పోయియుండుటచే పాండవులకీ ఆపదలు వాటిల్లెనని అతడు వారిని అరణ్యములో కిలుసుకొని నపుడు చెప్పెను. అరణ్యవాసమున ఉన్నపుడు, దుర్యోధనుడు కిచ్చిన వరము ననుసరించి అసమయమున దుర్వాసుడు భిక్షకు వచ్చినపుడు ద్రౌపది స్మరించగనే కృష్ణుడు ప్రత్యక్షమై మునివలన ఉపద్రవము కలుగకుండ పాండవులను రక్షించెను. అర్జునునకు సారథ్యము వహించు

వనియు, దుర్యోధనునకు సేనల నిత్తువనియు చెప్పి ఇద్దర నతడు సంతుష్టులను చేసెను.

కృష్ణుని నామములు

కృష్ణ సాహాయ్యము కలిగి పాండవులతో యుద్ధము చేయుగూడదని సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పి కృష్ణ మహిమను వర్ణించి కృష్ణాది నామములకు ఈ ప్రకారము అర్థములను చెప్పెను. కృషి భూవాచకము, ణకారము నిర్వృతి (సుఖ) వాచకము, కావున భూమికి నిర్వృతిని కలిగించువాడు కృష్ణుడు; సర్వభూతములందు వసించుటచేతను దేవప్రభవుడగుట చేతను వాసుదేవుడు; బృహత్వమువలన (వ్యాపనశీలుడగుట వలన) విక్రమము వలనను విష్ణువు; మానమువలనను, ధ్యానమువలనను, యోగమువలనను మాధవుడు; సర్వత్ర త్వమయత్వమువలన మధుసూదనుడు; అక్షయమగు పుండరీకమును (హృదయమును) పరంధామమునం దుండుట చేతను, పుండరీకాక్షుడగుటచేతను పుండరీకాక్షుడు; దస్యులకు భయంకరుడు కావున జనార్దనుడు; సత్త్వమునుండి తొలగనివాడు కావున సాత్త్వతుడు. ఆర్షభత్వము వలన వృషభేక్షణుడు; వీనికి జనిత్రుడు లేనందున అజుడు; సేనలను జయించువాడగుటచే జనీజిత్; స్వప్రకాశమగు దేవత అగుటచేతను, దమమువలనను దామోదరుడు; హర్షసుఖైశ్వర్యములచే హృషీకేశుడు; బాహువులచే భూమ్యాకాశములను భరించును కావున మహాబాహువు; క్రిందుగ ఉయ

మొందనివాడ కావున అధోక్షజుడు; నరులకు ఆయన(స్థాన) మగుటవలన నారాయణుడు; పూరణమువలనను, సదనము (ఉండుట) వలననుపురుషోత్తముడు; సర్వమునకు జిన్మయ ణములను కలిగించువాడు కావుననూ, సర్వజ్ఞానము కలిగి యుండుటచేతను సర్వుడు; సత్యమందు ప్రతిష్ఠితు డగుట చేతను, సత్యము వీనియందు ప్రతిష్ఠితమగుటచేతను సత్యుడు; జయించు స్వభావము కలవాడగుటవే జిష్ణువు; శాశ్వతు డగుటవలన అనంతుడు: గోజ్ఞానముచే గోవిందుడు; ఇట్టి అప్ర మేయుడగు కేశవుడు రాయబారమునకు వచ్చినపుడు అతడు చెప్పినట్లుగ ఆచరించవలెనని సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పెను.

కృష్ణుని రాయబారము

పాండవుల పక్షమున కౌరవులదగ్గరకు రాయబారము జరుపుటకు ఉపప్లవ్యమునుండి కృష్ణుడు బయలుదేర బోవు చుండగ హస్తినా పురమందు దుశ్శకునములు కనుపించెను. కృష్ణుడు ప్రయాణ మొనర్చుచుండగ దారిలో పుష్పవృష్టి కురియుచుండెను. వాయువు సుఖముగను, ప్రదక్షిణముగను వీచుచుండెను. దారిపొడుగునను కృష్ణుని వీక్షించుటకై జనులు గుమిగూడి యుండిరి. విరాట నగరమునుండి బయలుదేరి కృష్ణుడు వృకస్థలమును చేరి, ఆరాత్రి అక్కడ నివసించి, ఆ ప్రదేశమందున్న బ్రాహ్మణుల ఆతిథ్యమును గైకొనెను.

కృష్ణుడు హస్తినాపురమునకు వచ్చుచుండెనని భీష్మాదులకు తెలిసి వారు దుర్యోధనుని ప్రబోధించగ అతడంతట దారి పొడుగున సర్వకామ సమన్వితములగు సభల (బసల) నేర్పాటుచేయించెను. కాని వాటినన్నిటికి చూడకుండ కృష్ణుడు తిన్నగ హస్తినాపురమునకుపోయెను. దుశ్శాసనుని మందిరమును కృష్ణునికై ఏర్పాటుచేసి, బహువిధరత్న కనకవాహన దాస దాసీ జనదానములచే కృష్ణుని ప్రీతుని చేసిన అతడు తనకు కొంత అనుకూలముగ నుండునని ధృతరాష్ట్రుడు భావించెను. కాని కృష్ణుడు పార్థసఖుడని వారిద్దరకు భేదమును కల్పించుట నెవరికిని శక్యము కాదని విదురుడు చెప్పెను, కృష్ణుడు రాజ నగరమును చేరినపుడు ఏ ఇంటను జనులు లేరు; అందరు వానిని దర్శించుటకై రాజమార్గమున కేగిరి. దారిపొడుగున ఉన్న ఇండ్లు జనములతో కిక్కిరిసలాడుచు అవి కదులుచున్నవా అను భ్రమను కలుగచేయుచుండెన. మూడు కక్ష్యలనుదాటి వాసుదేవుడు రాజగృహమున చేరినపుడు ధృతరాష్ట్ర భీష్మ ద్రోణ కృపాదులు తమ ఆసనములనుండి లేచి నిలుచుండిరి. వారందరతో కృష్ణుడు కుశల ప్రశ్నాదికములనొనరించి విదుర గృహమునకుపోయి, అక్కడ కుంతీదేవిని దర్శించి, ఆమెకు కుమారుల క్షేమమునుచెప్పి, ఆమె నోదార్చి పాండవులెల్లు వనవాసమును గడిపిన్నది వివరముగ తెలిపెను. భోజనమునకు దుర్యోధను డాహ్వానము చేయుగ దూతలు తమ దౌత్యము నెర వేరినపుడు భోజనాదికము లొనరింతురని చెప్పి అతడు విదు రుని ఇంటనే భుజించెను. మరునాడు సాత్యకి కృతకర్మలు

వెంట వచ్చుచుండగ కృష్ణుడు తన రాయబారమును నెర వేర్చుటకై రాజసభకు వెడలెను. అందతడు ప్రవేశించగనే సభయంతయు లేచి నిలబడెను. కృష్ణ దౌత్యమును దర్శించ దలచి నారదాది ఋషులువచ్చి అంతరిక్షమున నిలచియుండిరి. వారిని కృష్ణుడుచూచి వారికి ఆసనము లర్పింపుడని చెప్పగ భృత్యులాసనముల సమకూర్చిరి. అందరు ఆసీనులైయుండగ కృష్ణుడు జీమూత గంభీరనిస్వనుడై ధృతరాష్ట్రునితో ఇట్లు పలికెను. "కురుపాండవులు శాంతినొందియుండ వలెననియు నాశమొంద కూడదనియు భావముతో నేను వీరుల నాదరను యాచించుటకై ఇట కేతెంచితిని. సర్వరాజకులములందు మీకులము శ్రేష్ఠమైనది. దురోభ్యనాదులు ధరార్థములను వెనుకకునెట్టి కూళలవలె ప్రవర్తించుచున్నారు. ఈ ఆపదను నీవు ధైర్యముతో ఎకురొక్కక పోయిన అందరు నశింతురు. నీకుమారులను నీవశమగునట్లు చేసుకొనుము. పాండవులు నేను చెప్పినట్లు వినెదరు. మనమిద్దరము కలసి శాంతికొరకై ప్రవర్తించుదము. నీ కుమారులయొక్కయు, పాండవులయొక్కయు సీవల నొందుచు అఖిలమగు పృథ్వినిని పరిపాలించుము. పాండవులు యుద్ధమందు నిహతులైనయెడల నీకు సుఖముండదు కావున కురు పాండవు లిద్దరు శౌర్యోపేతులు. వారిద్దరు కలసించిన రాజకులము లన్నియు జీయించుయుండును. కోపమును, ఈర్ష్యను అసహనమును కౌరవులు వదలిన నిద్దరు కలసిమెలసి యుండి, భుజించి, తిరిగి, పుష్పమాలాలంకృతులై సుఖముగ వారి వారి ఇండ్లకుపోయెదరు. తండ్రిలేని పాండుసుతులను చిన్ని

తనమునుండి నీవు పెంచి పెద్దవారిని చేసియుంటిని. నా వి షయములో న్యాయ్యముగ ప్రవర్తించుము. "చేసుకొనిన సమయము ననుసరించి 12 సంవత్సరములు అరణ్యవాసము, 1 సంవత్సరము అజ్ఞాతవాసము గడపియున్న మమ్మలను నీవుతండ్రివలె కాపాడవలెన"ని, వారు నా ద్వారమున నీకు సందేశమంపిరి. ధర్మజ్ఞులున్న సభలో అయుక్తముగ ఆచరింపగూడదు. ఏ సభయందు సత్య ధర్మము అసత్య ధర్మములచే హతములగు చుండునో ఆ సభాసదులుగూడ హతులగుచుందురు. నేను చెప్పినది సమంజసముగ ఉన్నదో లేదో సభాసదులే చెప్పవలెను పాండవులకు వారి పిత్ర్యమగు భాగము నివ్వవలెను. అజాతశత్రువు ధర్మప్రవర్తనుడు. అతడింద్రప్రస్థమున రాజ్యము చేయుచున్నపుడు వాని ఐశ్వర్యమంతయు నీ అధీనమై యున్నట్లుగ ప్రవర్తించెను. అట్టివానిని మాయోపాయములచే నీపుత్రులు జయించిరి. అతడు క్షత్ర ధర్మమునుండి తొలగునట్టివాడు కాడు. లుబ్ధులగు నీపుత్రులను నిగ్రహించి సర్వక్షత్రియ నాశము కాకుండ లోకమును కాపాడుము."

కృష్ణుడు తన సందేశమును వినిపించిన తరువాత జామదగ్న్య కణ్వ నారదులు శ్రీకృష్ణుడు చెప్పినట్లు చేయవలెనని ధృతరాష్ట్రునకు ఉపదేశించిరి. తన మాటను గాంధారి మాటను దుర్యోధనుడు లక్ష్యము చేయుట లేదని చెప్పి కృష్ణుడే వాని కుపదేశించవలెనని ధృతరాష్ట్రుడు కోరెను. అపుడు మాధవుడు హృదయపూర్వముగ ముందు కొన్ని

మాటలు చెప్పి చివరకు భీమార్జునులను ప్రశంసించి, వారి ముందు భీష్మద్రోణాదులు నిలువలేరనియు, తాను సహాయుడుగా నున్నట్టి అర్జునుని జయింప శక్యము కాదనియు, కర్ణశకుని దుశ్శాసనాదుల మాటలు విని చెడిపోవలదనియు, బంధునాశనమునకై సిద్ధముగ నుండవలదనియు, దుర్యోధను నకు బోధించెను. కృష్ణవాక్యములచే కుపితుడై యున్న సుయోధనునకు భీష్మద్రోణులు హితమును చెప్పి, కృష్ణార్జునులన్న సైన్య మజయ్యమని పలికిరి. తీర్థభూతుడగు కృష్ణుని వాక్యముల నాదరించవలెనని తాపీ చెప్పెను. ఎవరెన్ని చెప్పినను దుర్యోధనుడు మూర్ఖుడై యుండగ కృష్ణుడు క్రుద్ధుడై పాండవుల విషయములో ధార్తరాష్ట్రులవలంబించిన నీచోపాయములను వివరించి. వారిని నిందించుచుండగ దుశ్శాసనుడు లేచి అన్నతో ఇట్లనెను. "నీవు పాండవులతో సంధిచేసుకొనకపోయిన నిన్ను, నన్ను, కర్ణుని బంధించి కౌరవులు పాండవుల కర్పింతురు". అంతట దుర్యోధను డాగ్రహమొంది పామువలె బుసకొట్టుచు సభలోనున్న పెద్దలను నిరాదరించి అనుజులతో కూడి సభనుండి వెడలజూచెను. భీష్మద్రోణులు దుష్టుడు లేచి దురాత్ముడగు దుర్యోధనుడు ధర్మార్థములను త్యజించి తుచ్ఛమగు క్షత్రధర్మమును గోరకై ప్రవర్తించుచుండెనని చెప్పెను. అంతట, పూర్వము కంసుడు తన తండ్రి యగు ఉగ్రసేనుని నిరాదరించి యుండగ, ఒక్క కంసుని బహిష్కరించి అంధక వృష్ణు లందరు క్షేమముగ నుండిరనియు, అట్లే దుర్యోధన కర్ణదుశ్శాసన శకునులనుపట్టి పాండవులకిచ్చిన మిగి

లినవారందరు సుఖముగ నుండవచ్చుననియు,కృష్ణుడుపలికెను. ధృతరాష్ట్రుని కేమియు తోచక గాంధారి కీవిషయమంతయు చెప్పవలయునని విదురుని పంపెను. అతడు వచ్చి, అప్పటికి సభలోనుండి వెడలిపోయిన దుర్యోధనుని పిలుపించి కౌరవుల కంటె పాండవులు ధర్మపరులనియు శౌర్యపరులనియు వారితో సంధిచేసుకొనుట కౌరవులకు శ్రేయస్కరమనియు చెప్పెను; కాని దుర్యోధను డా మాటలను పెడచెవిని పెట్టి కర్ణశకుని దుశ్శాసనులతో మంతనములాడి. కృష్ణుని అక్కడ బంధించిన పాండవులు నిర్వీర్యులై, నిరుత్సాహులై కోరలు తీసిన పాములవలె నుందురని భావించి కృష్ణనిగ్రహార్థము యోజించుచుండెను.సాత్యకి వారి అభిప్రాయమును గ్రహించి సభాద్వారమున సైన్యముతో కృతవర్మ నుండుమని చెప్పి, కృష్ణునకు విదురునకు దుర్యోధనుని తలంపును గురించి చెప్పెను. కృష్ణుని బంధింపజూచుట అగ్నిని మూటగట్టుట వంటిదని విదురుడు పలికెను. 'నేను వారిని పట్టుకొనుటకు గాని, నన్ను వారు పట్టుకొనుటకుగాని అనుజ్ఞ నిమ్మని కృష్ణుడు ధృతరాష్ట్రు నడిగెను. అప్పుడు ధృతరాష్ట్రుడు మరల సభలోనికి కుమారుని పిలుపించి అగ్ని వాయువులవలె కేశవుడు గ్రహింప నలవికానివాడని చెప్పెను. కృష్ణలీలలను వివరించి, ద్వాపిదుడను వానరుడు శిలావర్షము కురిపించి మాధవుని పట్టుకొనుటకు ప్రయత్నించి విఫలు డయ్యెననియు, కృష్ణుడు ఇంద్రవరుణాదులను జయించినవాడనియు, సంకల్ప మాత్రము చేతనే వానికి సర్వకార్యములు నెరవేరుననియు

విమర్శము చెప్పెను. తా నొంటరిగ ఇక్కడ ఉండెనని భావించి దుర్యోధనుడు నిగ్రహింప బూనునేమో అని అని చెప్పుచు కృష్ణుడు తన విశ్వరూపమును చూపించెను. సృష్టి అంతయు వానియందు కనుపడెను. ఈ అద్భుత రూప మును చర్మచక్షువులతో చూడలేక అందరు కనులు మూసి కొనిరి. భీష్మద్రోణాదురసంజయులకు కృష్ణుడు దివ్యదృష్టి నిచ్చినందున వారు మాత్రము చూడకలిగిరి. అప్పుడు కృష్ణుని ఒక్కనినే తాను చూడగోరుచుండెనని ధృతరాష్ట్రునకు నోరగ వానికి కూడ కృష్ణుడు దివ్యదృష్టి నిచ్చెను. తరువాత అతడు విశ్వరూపము నుపసంహరించి సాత్యకి యొక్కయు కృతవర్మ యొక్కయు హస్తములను గ్రహించి సభాద్వారమునకువచ్చి తన రథ మెక్కెను. అపుడు ధృతరాష్ట్రుడు, తాను శాంతి కొరకై ప్రయత్నించి విఫలుడనైతినని యు, ఇందు తన పాప మేమియు లేదనియు కృష్ణునితో చెప్పెను. కుంతీదేవిని చూచి తరువాత భీష్మాదులచే అనుమతుడై కృష్ణుడు వెడలిపోవుచు తన రథమునై కర్ణుని ఎక్కించుకొని అతడు కౌంతేయుడగుట మొదలుగాగల విషయములను చెప్పి వానిని పాండవపక్షము నకు రమ్మని ప్రబోధించెను. కాని అతడు దుర్యోధనునిపై గల స్వామిభక్తిచే నిరాకరించెను. వానిని విడచి కృష్ణుడు ఉపప్లవ్యమున కేగి ధృతరాష్ట్రుని సభలో జరిగిన ఉదంత ములను పాండవులకు నివేదించెను.

పాండవుల దగ్గరకు బలరాముడువచ్చి ఉభయ పక్షము లందు సమబుద్ధితో వర్తించవలెనని తాను కృష్ణున కుపదేశిం

చితిసిగాని కృష్ణుడు పార్థునియందున్న అనురాగముచే పాండవ పక్షపాతి అయ్యెనని యు, కృష్ణుని భావమును తానవలంబించ వలెనని యు, తన శిష్యులైన భీమ దుర్యోధనులు గదాయుద్ధ మున కుశలురని యు, తాను కౌరవనాశము చూడలేనని యు చెప్పి తీర్థయాత్రకు పోయెను. ఆహుకాధిపతియగు రుక్మి పాండవుల దగ్గరకువచ్చి వారు కౌరవులనుచూచి భీతి నొందు చున్నయడల తాను పాండవపక్షముననుండి కౌరవులను జయింతునని పలుకగ వాసుదేవ సహాయుడగు అర్జునుడు భీతి నొందునా? అని అర్జునుడు సమాధానము చెప్పెను. అపుడు రుక్మి కౌరవుల దగ్గరకుపోయి ఇట్లే పలుకగ వానికూడ వాని సాహాయ్యము నిరాకరించిరి.

భగవద్గీతలు. సాంఖ్యయోగము [2. అ)

యుద్ధమున కందరు సిద్ధమైనపుడు శత్రుసేనలో గురువులు, వృద్ధులు, పితామహులు, బంధువులు మొదలగు వార లుండుటచూచి భూమికొరకై ఇట్టివారిని చంపుటకంటె తాను సంన్యాసమును స్వీకరించుట మంచిదని చెప్పుచు అర్జునుడు అశ్రుపూర్ణముఖుడై శరాసనములను విసర్జించి యుద్ధము చేయనని చెప్పినపుడు వానిపై కనికరించి వానికి బోధ చేయు దలచి కృష్ణుడిట్లు చెప్పెను.

కృష్ణ - శోకించ తగనివారికొరకు నీవు శోకించు చుంటివి. తెలిసిన వానివలె పాండిత్యవాదములను పలుకు చుంటివి. మరణించిన వారికొరకు, మరణించబోవువారి

కొరకు పండితులు శోకమొందరు. నేనుగాని, నీవుగాని ఈ రాజులుగాని ఇదివరకు లేకపోలేదు; ఇకముందు ఉండకపోరు. వీరందరిలోనున్న ఆత్మ నిత్యమైనది. బాల్య యౌవన జరా వస్థలు దేహమునకే కలుగుచున్నవి, కాని, దేహికి, శరీరము కలవానికి, కలుగుటలేదు; దేహి అవికియుడు; ఈ దేహియే ఒక దేహమును వదలి మరియొక దేహమొందుచుండును. ఆత్మ వికార రహితమై యుండును. కావున మరణమును గురించి బుద్ధిమంతుడు మోహమొందడు. పంచేంద్రియము లకు, శబ్దస్పర్శ రూపరస గంధములయొక్క సంయోగమున, శీతోష్ణములు సుఖదుఃఖములు మొదలగు ద్వంద్వములు కలుగుచున్నవి. ఈ ద్వంద్వములు వచ్చిపోవు చుండునట్టివి, అనిత్యములు; వాటిని సహింపవలెను. సుఖదుఃఖాది ద్వంద్వ ములందు సమబుద్ధి కలవాడు అమృతత్వమొందును. వికార ములగు శీతోష్ణాది ద్వంద్వములకు సత్వము (కనికి) లేదు. సత్వమూకల ఆత్మకు అభావముండదు. ఈ నిర్ణయమును తత్వ దర్శులెరుగుదురు. ప్రపంచమంతటిని వ్యాపించియున్న బ్రహ్మము అవినాశి. అవినాశియగు పదార్థమునకు వినాశము నెవ్వరును కల్పించలేరు. అవినాశియు, అప్రమేయమును, నిత్యమునగు ఆత్మ నావరించియున్న దేహమే అంతమొందు నట్టిది. వాడుహంత, వీడు హతుడు అని భావించుట అవి వేకము. చంపుటగాని చంపబడుటగాని ఆత్మ విషయమునుగో ఉండదు. అది జనన మరణములు లేనిది, శాశ్వతమైనది. శరీరము వధ్యమైనందున ఆత్మహతముకాదు. జీర్ణవస్త్రములను

వదలి నరుడు నూతన వస్త్రములను గ్రహించునట్లుగ దేహి జీర్ణ శరీరమును విడచి నూత్న శరీరమును గ్రహించుచుండును. దేహిని ఏ శస్త్రములు భేదించలేవు; పావకుడు దహించలేడు; జలము ఆర్ద్రము చేయలేదు, వాయువు శోషింప జేయలేదు. దేహి నిత్యుడు; అచంచలుడు, స్థాణువు, సర్వగతుడు, సనాతనుడు; సర్వేంద్రియములకు విషయమగు వాడుకాడు; అవికారి; అచింత్యుడు.

నిత్యమగునట్టి ఈ ఆత్మను నీ వొకవేళ ఎల్లప్పుడును పుట్టుచుండునట్టిదనిగాని, మరణించుచుండునట్టిదనిగాని భావించుచున్న యెడల, ఈ పక్షమునగూడ నీవు మరణమునకై శోక మొందనక్కరలేదు, ఉత్పత్తికి పూర్వము భూతములు అవ్యక్తములు; ఉత్పత్తి అయిన తరువాత వ్యక్తములు; మరణించి మరల అవ్యక్తము లగుచున్నవి. ఈ ఆత్మను ఎవడో ఎక్కడో ఒకడు ఆశ్చర్యముగ కనుగొన గలుగుచున్నాడు. దానిని గురించి చెప్పగలుగు చున్నాడు. దేహి అవధ్యుడు. అందుచే ఎందరు మరణించినను శోకింప పనిలేదు. క్షత్రియ ధర్మము ననుసరించి నీవు ధర్మమగు యుద్ధమును చేయవలెను. తెరచియున్న స్వర్గద్వారమువలె సులభప్రాప్తమైనట్టి యుద్ధమును చేయకలిగిననట్టి క్షత్రియులు ధన్యులు. ఇట్టి ధన్యమగు యుద్ధమును నీ వొనరుచకపోయిన నిన్ను పాపము వెంబడించును. అదియేగాక నీకు శాశ్వతమగు దుష్కీర్తి కలుగును. గౌరవముగ బ్రతుకుచున్న వానికి దుష్కీర్తికంటె మరణమే శ్రేయము. ఏ విధుడు యుద్ధమును చేయకున్న

యుడల భయమొంది రణరంగమునుండి పారిపోయితివనియు, నీ వసమర్థుడవనియు జనులు చెప్పుకొందురు. యుద్ధములో గెలిచిన రాజ్యమును సంపాదింతువు; ఓడిపోయిన స్వర్గము నొందుదువు. సుఖదుఃఖములను లాభాలాభములను, జయాపజయములను సమముగా నెంచి పోరుసల్పిన యుడల నీవు పాపము నొందవు.

ఇంతవరకు చెప్పినది సాంఖ్య విషయకజ్ఞానము, అనగ పరమార్థ వస్తు వివేకజ్ఞానము. ఇక యోగమును (కర్మయోగమును) గురించి చెప్పెదను. యోగము నవలంబించిన కర్మ బంధము తొలగిపోవును. పరంపరగ మోక్షసాధనమగు ఈ కర్మయోగమందు ప్రారంభమునకు నాశముండదు, ప్రత్యవాయముండదు. కృష్ణాది కర్మములను మనము ప్రారంభించినపుడు వర్షాదికము సరిగా లేకపోయిన, మనము చేసినపని ఫలించదు. ఇట్టి ప్రారంభ నాశము ఈ కర్మయోగమునలేదు. ప్రత్యవాయము అనగ — చేయకపోవుటవలన వచ్చెడి కష్టము. రోగి ఔషధసేవ చేయకపోయిన రోగము ముకురును. అట్టి ప్రత్యవాయముగూడ ఈ కర్మయోగమున లేదు. ఈయోగము నెమాత్ర మనుష్ఠించినను సంసార భయమును తొలగును. సాంఖ్యయోగములకు సంబంధించిన బుద్ధియొక్కటె నిశ్చయాత్మికమగు బుద్ధి. వివేకహీనులకు అనేక భేదబుద్ధులు కలవు. వేదవాదరతులై, కామాత్ములై, స్వర్గ ఫలపుష్పాదిఫలములనిచ్చు యజ్ఞాది కర్మములను ప్రశంసించుచు కొందరు వినుటకు రమణీయముగ నుండెడి మాటలను చెప్పుదురు. ఇట్టి

వారు భోగైశ్వర్య ప్రసక్తులై సాంఖ్యయోగములందు బుద్ధి నొందరు. సత్త్వరజస్తమో రూపాత్మక సంసారమునే వేద ములు చెప్పుచున్నవి. నీవు యోగక్షేమములందు ఆసక్తి నొందక త్రైగుణ్య రహితుడవై యుండవలెను. జ్ఞాన ఫల ములో కర్మఫల మంతర్భూతమై యున్నది; స్వల్ప జలములు కలిగిన కూప తటాకాదులవలన కలుగు ఫలము జలసమృద్ధి కలిగిన మహానదులవలన కలుగు ఫలములో అంతర్భూతమై నట్లు;జ్ఞానియై సర్వ కర్మ సంన్యాసమొనరించిన బ్రాహ్మణునకు వేరొక్కములకు సర్వ కర్మము లొనరించిన ఫలము కలుగును. కర్మములు చేయుటయందే నీ కధికారము, కర్మఫలములందు లేదు. కర్మఫలములందు తృష్ణలేకుండ కర్మముల నాచరించ వలెను. కర్మములు చేయకూడదను బుద్ధి నీవు కలిగియుండ కూడదు. యోగమునగ సిద్ధ్య సిద్ధులందు సమత్వము. ఫలార్థు లొనరించు కర్మములు సమత్వబుద్ధి యుక్తులగువారి కర్మముల కంటె నికృష్టములు. కావున సమత్వబుద్ధియుక్తుడవై సుకృత దుష్కృతములను పుణ్య పాపములను త్యజించవలెను. సమత్వ బుద్ధి అనగ కర్మఫలములు సిద్ధించినను సిద్ధించకపోయినను సమత్వబుద్ధి కలిగియుండుట, యోగమనగ కర్మములందు కౌశల్యము. (అసగ కర్మములు బంధస్వరూపములైనప్పటికిని, ఈశ్వరార్పణ బుద్ధితో, సమత్వబుద్ధితో వాని నొనరించిన అవియే కుశలము లగును) కర్మఫలములందు ఆసక్తినొందని వారు బన్మబంధ విముక్తులై అనామయమగు పదము నొందు దురు.అవివేకము తొలగిపోయినపుడు వైరాగ్యము కలుగును.

అనేకములగు శ్రుతులచే భేదభావము నొందియున్న వాని కైపుడు బుద్ధి నిశ్చయము కలుగునో అపుడతను సమాధిస్థితి నొందును.

అర్జునఃఁ సమాధిస్థితినొందిన స్థితప్రజ్ఞు డెట్లుండును ? ఎట్లు భాషించును ? ఎట్లు ప్రవర్తించును ?

కృష్ణఃఁ మనోగతములైన కామములను విడచి ఆత్మా రాముడై యున్నవానిని స్థితప్రజ్ఞు డందురు. దుఃఖములందు ఉద్విగ్నుడు కాకుండ సుఖములందు నిరీహుడై విగతరాగ భయక్రోధుడైయున్న ముని స్థితప్రజ్ఞుడు. దేహజీవితాదులం దాసక్తి లేకుండ శుభాశుభములందు హర్షద్వేషముల నొందనివాడు స్థితప్రజ్ఞుడు. కూర్మము తన అవయవములను తనలోనికి ముడుచుకొనినట్లు తన ఇంద్రియములను విషయ ములనుండి ఉపసంహరించుకొనినవాడు స్థితప్రజ్ఞుడు. విషయము లను స్వీకరింపకుండ కాష్ఠతపము చేయునట్టి మూర్ఖునియొక్క ఇంద్రియములుకూడ విషయములను గ్రహింపవు. సమ్యగ్దర్శ నమువలన యతికిరాగమునివర్తించును. అత్యంత బలము కలిగిన ఇంద్రియములు ఎంతటి పండితుని మనస్సునైనను హరించగలవు. కావున ఇంద్రియములను సంయమన మొన రించి వాసుదేవ పరుడై యుండగ అభ్యాసవశముచే ఇంద్రియ ములు స్వాధీనములగును. విషయాభిధ్యాన తత్పరునకు విష యము లందు సక్తికలుగును; దానివలన కామము, ఆకామ మునకు విఘ్నము కలిగిన క్రోధము; క్రోధమునుండి సంమో

హము, సంమోహాముసుండి స్మృతివిభ్రమము; దానివలన బుద్ధి నాశము, అందుచే సర్వపురుషార్థ నాశము కలుగును. రాగ ద్వేష వియుక్తములగు ఇంద్రియములచే జీవత ధారణమున కావశ్యకమగు అన్నపానాది విషయములను పొందుచు, ఇంద్రియములను తత్స్వవశ్యములుగ చేసుకొని స్వాధీనాంతఃకరణుడైన వానికి ప్రసాదము (మనశ్శాంతి) కలుగును. ప్రసాదము కనిగినపుడు సర్వదుఃఖములు శమించును. శుద్ధాంతఃకరణుని యొక్క బుద్ధి ఆత్మస్వరూపమున నుండును. అయుక్తునకు, అసమాహితునకు ఆత్మనివయాకమగు బుద్ధి కలుగదు; అట్టివానికి దానియందు అభినివేశము కలుగదు; ఆత్మాభినివేశము కలుగనివానికి శాంతియుండదు. శాంతిలేని వానికి సుఖముండదు. ఇంద్రియములు స్వవిషయములనుండి చరించుచుండగ వాని ననుసరించిన యొకటి, నీటిలో పోవు చున్న నావను ప్రచండవాయువు ఉన్మార్గము పొందించు నట్లుగ అత్మవిషయక ప్రజ్ఞలేకుండ మనస్సు ఉన్మార్గమై పోవును. కావున విషయములనుండి ఇంద్రియములను నివర్తింప చేసినవాడు స్థితప్రజ్ఞుడు, అజ్ఞానులకు తమస్సుచే గోచరించని పరమార్థ తత్త్వము జ్ఞానులకు గోచరించును. అజ్ఞానులకు నిశారూపమై తోచునది జ్ఞానులకు ప్రకాశముగ నుండును. అట్లే అజ్ఞానులు అవిద్యచే కామ్యకర్మములలో మునిగి అదియే దివారూపమునుగొని భ్రమించు చుండగ దానిని నిశారూపముగ జ్ఞానులు భావించుదురు. నదీజలములు సము ద్రునియందు ప్రవేశించి సముద్రునికి వికారము కలిగించనట్లు

విషయసన్నిధియుండు కామము లెవనికి వికారము కలిగించవో అతడు శాంతినొందినవాడు. కామములనే కోరుచుండువాడు శాంతినొందడు.

కర్మయోగము (3 అ.)

అర్జునః జ్ఞానము కర్మముకంటె ఎక్కువదైనపుడు నన్ను ఘోరమగు హింసాకర్మమునం దెందులకు ప్రవర్తింప జేయుచుంటివి? మిశ్రితమగు వాక్యముచే నాకు బుద్ధిమోహము కలుగుచున్నది. ఏదియో ఒక్కటి శ్రేయస్కరమైన మార్గమును నిశ్చయించి నాకు చెప్పుము.

కృష్ణుడుఃఁ పూర్వము నేను ద్వివిధములగు నిష్ఠలను చెప్పియుంటిని. సాంఖ్యులకు (అనగ ఆత్మానాత్మ వివేక విషయ జ్ఞానము గలవారికి) జ్ఞానయోగమును, యోగులకు కర్మయోగమును చెప్పియుంటిని. యజ్ఞకర్మాదుల నారంభించక పోవుటవలన మనుష్యునకు నైష్కర్మ్యము కర్మశూన్యత్వము కలుగవు. కేవల కర్మపరిత్యాగమువలన సిద్ధికలుగదు. ఎవరును కర్మములను చేయకుండ ఉండలేరు. ప్రకృతి వలన కలిగెడి సత్త్వరజస్తమో గుణములు ప్రతిమనుష్యుని వశముచేసుకొని కర్మములను చేయించుచుండును. హస్తపాదాది కర్మేంద్రియములను మాత్రము సంయమన మొనరించి మనస్సుచే విషయములను స్మరించుచుండెడివాడు మిథ్యాప్రవర్తనుడు. ఇంద్రియములను మనస్సుచే నిగ్రహించి

పాణి పాదాది కర్మేంద్రియములచే ప్రవర్తించువాడు మిథ్యా ప్రవర్తనుడనంబె విశిష్టుడు. నియతమగు కర్మమును, ఫల ప్రదమని చెప్పబడినట్టి కర్మమును నీ వొనగించుము. అనా రంభము కంటె అకర్మముకంటె కర్మకరణము మంచిది. అకర్మస్థితుడైన వానికి శరీరయాత్ర కూడ సాగదు. యజ్ఞార్థము చేయబడని కర్మము, అనగ ఈశ్వరార్పణ బుద్ధితో చేయబడని కర్మము బంధరూపమైనది. కావున ఈశ్వరార్పణబుద్ధితో ముక్తసంగుడవై కర్మముల నొనరింపుము. యజ్ఞసహితములగు త్రైవర్ణికాది ప్రజలను సృష్టించి "ఈ యజ్ఞములచే వృద్ధినొందుము; ఇవి మీకు ఇష్టకామనుల నిచ్చును." అని ప్రజాపతి పూర్వము చెప్పెను. యజ్ఞము లచే దేవతలు ప్రీతులై ప్రజలకు వృద్ధికలుగజేయుదురు. పర స్పర వృద్ధి నొనరించుకొని శ్రేయస్సు నిరువురు పొందుదురు. యజ్ఞములచే సంతుష్టులయిన దేవతలు ఇష్టభోగములను ప్రజల కిత్తురు. వారిచే ఈయబడిన భోగములను వారికి మరల అర్పించకుండ అనుభవించిన అది దొంగతన మగును. దేవ యజ్ఞములను నిర్వర్తించి అందు మిగిలిన అమృతమును పేరు గలదానిని భుజించినవారు సర్వపాప విముక్తులగుదురు. తమ కొరకే వండుకొని తినెడివారు పాపము ననుభవింతురు. అన్నము నుండి భూతములు కలుగును. పర్జన్యుని నుండి అన్నము కలుగుచున్నది. యజ్ఞమువలన పర్జన్యుడు కలుగు చున్నాడు. కర్మమువలన యజ్ఞము కలుగుచున్నది. కర్మము బ్రహ్మమునుండి అనగ వేదమునుండి కలిగినది. వేదము అక్ష

రమునుండి - పరమాత్మనుండి కలిగినది. కావున సర్వగత మగు బ్రహ్మము యజ్ఞమందు ప్రతిష్ఠితమైయున్నది. ఇట్లు వేదయజ్ఞ పూర్వకముగ జగచ్చక్రము ప్రవర్తింపబడినది. ఇంద్రియములచే విషయప్రీతి నొందుచున్నవాడు వృథాజీవ నుడు. కావున అధికృతుడైనవాడు యజ్ఞముల నొనరించ వలెను.

ఆత్మరతుడు, ఆత్మతృప్తుడు, ఆత్మసంతుష్టుడైనవాడు చేయవలయు కార్యమేమియు లేదు. అట్టివానికి కర్మములను చేసినందువలన ప్రయోజన ముండదు. చేయనందు వలన ప్రత్యవాయ ముండదు. అట్టివానికి ఒక దేవతను ఆశ్ర యించిగాని ఒక మనుష్యుని ఆశ్రయించిగాని పొంద దగిన ప్రయోజనము లేదు. కావున అనాసక్తుడై పురుషుడు కర్మ ముల నాచరించవలెను. అట్లు ఈశ్వరార్పణ బుద్ధితో కర్మ ముల నాచరించినవాడు మోక్షము నొందును. జ్ఞానార్థము జనకాదులు కర్మద్వారమునసే ముక్తిచెందిరి. లోకసంగ్ర హార్థము అనగ లోకము ఉన్నార్థమున ప్రవర్తింపకుండ నీవుకూడ అట్లాచరించవలెను. శ్రేష్ఠు డాచరించినట్లు ఇతరు లాచరింతురు. అత డేది ప్రమాణముగ చేయునో లోకులు దాని ననువర్తింతురు. నేను పొందనిదిగాని పొంద తగినది గాని లేనందువలన నాకు ముల్లోకములందు కర్తవ్య మెంత మాత్రమును లేదు. అయినను కర్మప్రవృత్తుడనై యుందును. నేను అలసత్వము లేకుండ కర్మముల నాచరించక పోయిన జనులందరు నా మార్గమునే అనుసరింతురు. కావున నేను

కర్మములు నాచరించకపోయిన లోకములు నశించును; సంక రములగును; ప్రజలు నశింతురు. అవిద్వాంసులు సక్తులై కర్మములను చేసినట్లుగ, అసక్తులై అంత భాగుగ విద్వాం సులు లోక సంగ్రహార్థము కర్మముల నొనరించవలెను. కర్మ సక్తులైయున్నవారి బుద్ధిని, వీనివలన ప్రయోజనములేదని చెప్పి, విద్వాంసుడు కర్మములనుండి చలింపజేయగూడదు. తాను కర్మయుక్తుడై ఇతరులచేతగూడ కర్మములను చేయించు చుండవలెను.

సత్త్వరజస్తమోగుణములయొక్క సామ్యావస్థను ప్రకృతి అనియు ప్రధాన మనియు అందురు. అట్టి ప్రకృతి యొక్క గుణములచే చేయబడుచున్న లౌకిక శాస్త్రీయ కర్మ ములను తానే చేయుచున్నానని అహంకార విమూఢుడై మనుష్యుడు భావించుచున్నాడు. గుణవిభాగమును, కర్మ విభాగమును నెరిగిన తత్త్వవేత్త(చక్షురాది, కరణాత్మకములగు గుణములు విషయాత్మకములను గుణములందు ప్రవర్తించు చున్నవని గ్రహించి సక్తి నొందడు. ప్రకృతియొక్క గుణ ముల నెరుగని అవిద్వాంసులు ఫలాసక్తులై యజ్ఞాది కర్మ ములనొనరించునపుడు వారిని విద్వాంసులు ఆయా కర్మ ములనుండి నివర్తింప జేయగూడదు. వాసుదేవుడనగు నాయందు సర్వ కర్మములను నిక్షేపించి వివేక బుద్ధితో నిర్మ ముడవై, సిపాయిముడవై నిర్భయముగ యుద్ధ మొనరించుము. నా మతము ననుసరించు మానవులు శ్రద్ధావంతులై,

అనసూయులై కర్మముల నొనరించిన యెడల వారు ధర్మా ధర్మఫలమగు కర్మములనుండి ముక్తులగుదురు.

నా మతము నవలంబించక, నాయందు అసూయులై యుందురు వారు సర్వజ్ఞాన విమూఢులై యుందురు. లోకములో ప్రకృతిచే, వారి పూర్వజన్మ సంస్కారముచే జ్ఞానము కలవారుకూడ ప్రవర్తించుచుందురు. జీవులందరు అట్టి ప్రకృతిని పొందియుండుటచే నిగ్రహమువలన ప్రయోజనముండదు. కాని ఇందువలన పురుషకారమునకు అవకాశములేదని చెప్పుటకు వీలులేదు ఇంద్రియముల విషయములో రాగద్వేషములు వ్యవస్థితములై యున్నవి. రాగద్వేషములు శ్రేయోమార్గ విఘాతకములు. కావున జనులు వాని వశమొందకూడదు. బాగుగ అనుష్ఠించబడెడి పరధర్మముకంటె స్వధర్మము (స్వాశ్రమ ధర్మము) శ్రేయస్కరము. పరధర్మమున జీవించుటకంటె స్వధర్మమందే మరణించుట శ్రేయస్కరము. పరధర్మమువలన నరకాది భయములు కలుగును.

అర్జున:— ఇచ్ఛ లేకపోయినను, జను లెందుచే, ఎవ్వనిచే ప్రయుక్తులై పాపము లాచరించుచున్నారు?

కృష్ణ:— కామము రజోగుణ సముద్భవము. అదియే క్రోధము. ఈ కామము మహాశనము; మహాపాపి; ఇదియే మనుష్యునకు శత్రువు. ధూమముచే వహ్ని ఆవరింపబడినట్లు, మలముచే ఆదర్శ మావరింపబడినట్లు, (గర్భవేష్టనమగు) జరాయువుచే గర్భమావరింప బడినట్లు జ్ఞానియొక్క [illegible]

యగు కామముచే జ్ఞాన మావరింపబడియున్నది. ఈ కామము పూరింప నలవి కానట్టి దానలను. ఇంద్రియములను, మనస్సును, బుద్ధిని ఆశ్రయించి జ్ఞానము నావరించి, కామము దేహిని మోహింపజేయును. కావున ముందు నీవు ఇంద్రియములను నిగ్రహించి జ్ఞాన విజ్ఞానమగు ఈ కామమును పరిత్యజించుము. స్థూలమగు దేహాముకంటె సూక్ష్మములగు శ్రోత్రాదీంద్రియములు శ్రేష్ఠములు; ఇంద్రియములకంటె సంకల్పాత్మకమగు మనస్సు శ్రేష్ఠము; మనస్సుకంటె నిశ్చయాత్మికమగు బుద్ధి శ్రేష్ఠము. సర్వదృష్టయగు ఆత్మ బుద్ధికంటె శ్రేష్ఠమైనది. కావున బుద్ధికంటె శ్రేష్ఠమైన ఆత్మనెరిగి, మనస్సును నిలువ త్రొక్కుకొని కామరూపమైన శత్రువును వధింపుము.

జ్ఞానయోగము (4. అ.)

కృష్ణుడు:- (4, 5 అధ్యాయములందు చెప్పబడిన) ఈ జ్ఞాన యోగమును పూర్వము ఆదిత్యునికి నేను చెప్పియుంటిని. అతడు మనువునకు చెప్పెను; అతడు ఇక్ష్వాకునకు చెప్పెను. ఇట్లు శ్రుతియు పరంపరలో వచ్చిన యోగమును రాజర్షు లెరిగియుండిరి. కాని కాలవశమున ఇది నష్టమైయున్నది. నీవు నా భక్తుడవగుట వలనను, మిత్రుడగుట వలనను ఈ రహస్యమును మరల నీ కిపుడు చెప్పుచున్నాను.

అర్జునుడు:- సూర్యునికంటె నీవు తరువాత పుట్టియుంటివి; కనుక నీవు సూర్యునికి చెప్పుట ఎట్లు సంభవించును?

కృష్ణుఁ:— నా కిదివరలో అనేక జన్మములు గడచినవి. వాని నన్నిటిని నే నెరుగుదును. నీకును గడచినవి; కాని నీ వెరుగవు. నేను అజుడను, అవ్యయుడను, భూతాధిపతినై యున్నను నాయొక్క ప్రకృతియగు వైష్ణవమాయ నధిష్ఠించి ఆత్మమాయచే పుట్టుచున్నట్లు కనుబడుచున్నాను. ధర్మహాని సంభవించిన సమయమువ, అధర్మము తలఎత్తినపుడు నేను నా మాయచే పుట్టుచుందును. ప్రతి యుగమునను సాధు పరిత్రాణముకొరకు ధర్మసంస్థాపనము కొరకు పుట్టుచుందును. నాయొక్క దివ్యమగు జన్మమును కర్మమును వాస్తవముగ నెరిగినవాడు మరల జన్మ మొందడు. రాగ భయ క్రోధము లను వదలి బ్రహ్మనిష్ఠులై బ్రహ్మమయులైన వారందరు జ్ఞానమను తపస్సుచే మోక్ష మొందిరి. ఎవరేది కోరి నన్ను ప్రార్థింతురో వారి కది అనుగ్రహింతును. ఫలము కాంక్షించు వానికి మోక్ష మిత్తును. కావున సర్వమానవు లీ మార్గమునే అవలంబించుచున్నారు. కర్మసిద్ధిని కోరి జనులు దేవతలను భజింతురు. మనుష్య లోకమందు కర్మములవలన కలుగు ఫలము త్వరగ సిద్ధించును. గుణకర్మ విభాగమువలన చాతుర్వర్ణ్యము నాచే సృజింపబడినది. నేను కర్తనైనను అవ్యయుడ నగుటచే నేను అకర్తనే. నన్ను కర్మము లంటవు; నాకు కర్మఫలములందు కోరిక లేదు. ఈ రీతిగ నన్నెరిగినవాడు కర్మబద్ధుడు కాడు. ఈ విధముగ తెలుసుకొని మునుపటివులగు పూర్వులు కర్మముల నాచరించిరి. కావున నీవు కూడ వట్లే ఆచరించుము. ఏది కర్మము, ఏది అకర్మము

అను విషయమున పండితులే మోహమొందుచుందురు. కావున నీకా విషయము చెప్పెదను. దీని నెరిగియున్న అశుభమగు సంసారముకుండి ముక్తుడవగుదువు. కర్మ యనగ నేదియో వికర్మ మనగ నేదియో. అకర్మ మనగ నేదియో గుర్తెరగవలెను. కర్మము అనగ దేహాది చేష్టలందు అకర్మమును (కర్మాభావమును). అకర్మమంను అనగ దేహాది వ్యాపారము లేకుండు నపుడు కర్మమును గుర్తెరుగువాడు మనుష్యులలో బుద్ధిమంతుడు, యోగి, సమస్త కర్మములను చేసినవాడగును. ఆత్మ కర్మాభావరూపము. దేహేంద్రియ మగు కర్మమును ప్రజ్ఞలు ఆత్మపై ఆరోపించి నేనీ పని చేయు చున్నాను, ఆ పని చేయుచున్నాను, అని చెప్పుచుందురు; అట్లే దేహవ్యాపారముకుండి ఉపరతులై ఊరక కూర్చుండి, అదియే సుఖమనుకొని, కర్మాభావమును పొందితిమని భావించుకొనుదురు. ఆత్మయొక్క కర్మాభావమును గ్రహించినవారు పండితులు; కావున వారికి కర్మాకర్మవిభాగము తెలియును. ఎవనియొక్క సమారంభములు (కర్మములు) కామసంకల్ప వర్జితములో అతడు జ్ఞానాగ్ని దగ్ధకర్ముడు; అతడే పండితుడు. కర్మఫలాసక్తి వదలి నిత్యతృప్తుడై యున్నవాడు, కర్మప్రవృత్తుడైయున్నను, నిష్క్రియాత్మ దర్శనము కలిగినవాడగుటచే కర్మముల నొనరించినవాడే కాడు. నిష్కామముడై ఇంద్రియములను నిగ్రహించి, సర్వమును త్యజించి శరీరస్థితిమాత్ర ప్రయోజనమగు కర్మమును చేయుచుండువాడు సంసార ముక్తుడగును. లబ్ధమైనదానితో

సంతుష్టినొంది ద్వంద్వాతీతుడై విమత్సరుడై, సిద్ధ్యసిద్ధులందు సముడైయున్నవాడు కర్మముల నొనరించినను బద్ధుడు కాడు. నివృత్తసంగుడై, జ్ఞానావస్థిత చేతస్కుడై నివృత్త ధర్మాధర్మాది బంధనుడైయున్నయతి చేయుచున్న కర్మము యజ్ఞ నిర్వ్యాజ్యార్థము చేయుచున్న కర్మమే; అది సమగ్రముగ నశించును. అనగ అట్టివానికి స్వర్గాది ఫలము కలుగదు. అతడు మోక్షమునే పొందును. అట్టివానియొక్క అర్పణము బ్రహ్మము; హవిస్సు బ్రహ్మము; అగ్ని బ్రహ్మము; యజమాని బ్రహ్మము; హవనక్రియ బ్రహ్మము; ఫలము బ్రహ్మము; బ్రహ్మకర్మ సమాధిచే వానికి బ్రహ్మమే గంతవ్యము.

కొందరు దైవయజ్ఞములను - ఇంద్రాది దేవతలనుద్దేశించిన యజ్ఞములను చేయుదురు; కొందరు బ్రహ్మాగ్నియందు ఆత్మ యజ్ఞమొనరింతురు; మరికొందరు శ్రోత్రాదీంద్రియములను నిగ్రహమను అగ్నియందు హోమము చేయుదురు. ఇక కొందరు శబ్దస్పర్శాది విషయములను ఇంద్రియాగ్నులందు హోమముచేయుదురు. కొందరు ఇంద్రియ కర్మములను ప్రాణకర్మములను ఆత్మ సంయమమను యోగాగ్ని యందు హోమ మొనరింతురు. కొందరు ద్రవ్యయజ్ఞులు; కొందరు తపోయజ్ఞులు; కొందరు యోగ యజ్ఞులు, కొందరు స్వాధ్యాయ యజ్ఞులు; కొందరు అపానమందు ప్రాణమును (పూరకమును) కొందరు ప్రాణమందు అపానమును (రేచకమును) హోమము చేయు

దురు. కొందరు ప్రాణాపానగతులను నిరోధించి(కుంభకరూప) ప్రాణాయామమును చేయుదురు, కొందరు నియతాహారులై ప్రాణములను ప్రాణము లయందు హోమముచేయుదురు.అనగ పంచప్రాణములలో ఏప్రాణము వారి స్వాధీనమందున్నదో దానియందితర ప్రాణములను ప్రవేశింపజేతురు. పైనచెప్పిన వారందరు యజ్ఞవేత్తలు; వ రందరు తమతము యజ్ఞములచే కల్మషములను పోగొట్టుకొనుచున్నారు.యజ్ఞశిష్టమగు అమృత మును భుజించువారు సనాతన మగు బ్రహ్మమును పొందు చున్నారు. పైనచెప్పిన యజ్ఞములలో ఏ ఒక్కదానినైన చేయని వానికి ఈ లోకమేలేదు, పరలోకము లుండవని వేరుగ చెప్పవలెనా? ఇట్లనేక విధములైన యజ్ఞములు వేదములచే చెప్పబడినవి. అవి యన్నియు కాయిక వాచిక మానస కర్మోద్భవములని గ్రహించవలెను. అట్లు గ్రహిం చిన వాడు ఆత్మ ఉదాసీనమని గ్రహించి ముక్తుడగును. ద్రవ్యయజ్ఞము కంటె జ్ఞానయజ్ఞము శ్రేష్ఠము. మోక్షసాధన మగు జ్ఞానమందు సకల ధర్మములు అంతర్భూతములై యున్నవి. ఇట్టి జ్ఞానమును ఆచార్యుని సమీపించి నమస్క రించి పరిప్రశ్నించి సంపాదించు కొనవలెను. తత్త్వ దర్శు లగు వారు ఇట్టి జ్ఞానమును ఉపదేశింతురు. ఇట్టి జ్ఞానమును నీవు పొందిన యడల మరల ఇట్టి మోహమును పొందవు. ఇట్టి జ్ఞానమును పొందిన యడల నీవు సర్వభూతములను ఆత్మ యందు, నాయందు చూడకలుగుదువు. సర్వపాపులకంటె నీ వధికముగ పాపమొనరించి యుండినను జ్ఞానమును పడవచే

పాపపు పేరును దాటగలవు. మండుచున్న అగ్ని కట్టెలను భస్మముచేయునట్లుగ జ్ఞానాగ్ని సర్వకర్మములను భస్మీభూత ములుగ జేయును. జ్ఞానముతో సదృశమగు పవిత్రత కలిగినది మరియొకటి లేదు; కర్మయోగముచేగాని సమాధియోగ ముచేగాని, సంస్కృతుడైనవాడు దీనిని, కాలపరిపాకమున పొందును. శ్రద్ధకలిగి, గురువులనుపాసించి సంయతేంద్రియు డై యున్నవాడు జ్ఞానమొందును. జ్ఞానము కలిగిన వెంటనే ఉత్కృష్టమగు శాంతి లభించును. అజ్ఞుడు, శ్రద్ధలేనివాడు, సంశయాత్ముడు - వీరు వినాశమొందుదురు. సంశయాత్మ నకు ఈ లోకముండదు, పరలోకముండదు, సుఖముండదు. పరమార్థదర్శనరూపమగు యోగముచే కర్మములను పరిత్య జించిన వానిని, జ్ఞానముచే సంఛిన్నములైన సంశయములు కలవానిని, అప్రమత్తుని కర్మములు బాధించవు.

కావున నీవు హృదయమందు అజ్ఞానముచేకలిగిన సంశయ ములను జ్ఞాన ఖడ్గముచే ఛేదించి సమ్యగ్దర్శనోపాయమగు యోగమున, కర్మానుష్ఠానము నవలంబించి యుద్ధ మొన రింపుము.

కర్మసంన్యాసము (5, అ.)

అర్జున.- కర్మసంన్యాసమును, కర్మయోగమును రెండి టిని ప్రశంసించుచుంటివి. ఈ రెండిటిలో ఏది శ్రేయమో నాకు నిశ్చయముగ చెప్పవలెను.

కృష్ణ:— కర్మసంన్యాసము, కర్మయోగము, రెండును నిశ్శ్రేయసకరములే. కాని రెండిటిలో కర్మ సంన్యాసము విశిష్టము. ద్వేషించకుండ కాంక్షించకుండ ఉన్నవాడు నిత్య సంన్యాసి.నిర్ద్వందుడైనవాడు తేలికగ బంధమును తొలగించు కొనును. సాంఖ్యము యోగము భిన్నములని అజ్ఞానులు చెప్పు దురు. పండితుల దృష్టిలో అవి రెండును అభిన్నములు. వీనిలో ఏ యొక్కటి బాగుగా అనుష్ఠించినను రెండిటియొక్క ఫలము కలుగును. సాంఖ్యులు పొందెడి స్థానమునే యోగులు పొందుదురు. సాంఖ్యయోగము లేకములని భావించినవాడే సమ్యగ్దర్శి. ఈశ్వరార్పణ బుద్ధితో కర్మముల ననుష్ఠించుట అనునట్టి కర్మయోగము లేకుండ సంన్యాసము నొందుట దుర్లభము. యోగయుక్తుడైన వాడు అచిరకాలమున బ్రహ్మమును అనగ పరమార్థ సంన్యాసమును పొందగలడు. అట్టివాడు చిత్త శుద్ధినొంది, జితేంద్రియుడై, సమ్యగ్దర్శియై లోకసంగ్రహార్థము కర్మముల నొనరించుచున్నను అవి వాని కంటవు. పరమార్థ దర్శియగువాడు చూచుచు, వినుచు, స్పృశించుచు,నడచుచు, నిద్రించుచు, శ్వాసను పీల్చుచు, భాషించుచు, విసర్జించుచు, గ్రహించుచు, ఉన్మేషనిమేషముల నొనరించుచు ఇంద్రియార్థములు ఇంద్రియములందు ప్రవర్తించుచున్నవని భావించి, తానెట్టి కర్మముల నొనరించుట లేదని తలచును. సంగవర్జితుడై బ్రహ్మార్పణముగ కర్మనుల నొనరించువాడు తామరాకుపై జలబిందువువలె పాపము లంటకుండ ఉండును. ఆత్మశుద్ధికొరకు యోగులు మనోబుద్ధి శరీరేంద్రియములచే,

సంగవర్జితులై కర్మములను చేయుచుందురు. కర్మఫలమును త్యజించి ఈశ్వరార్పణ బుద్ధితో కర్మములను చేయువాడు సత్త్వశుద్ధి, జ్ఞానప్రాప్తి, సర్వకర్మ సంన్యాస జ్ఞాననిష్ఠ అను మోక్షరూపమగు శాంతిని పొందును. కామకారముచే ఫల మును కోరి కర్మములను చేయువాడు సంసార బద్ధుడగును. నిత్యనైమిత్తిక కామ్యప్రతిషిద్ధాది సర్వ కర్మములను మనసా త్యజించి జితేంద్రియుడైనవాడు ఏపనిని చేయక, చేయించక, నవద్వారములు కలిగిన పురమున సుఖముగ నివసించు చుండును. నీవు చేయవలయునని కర్తృత్వమును, ఈ పనులను చేయవలయునని కర్మములను, ఈ కర్మములు చేసిన ఈ ఫల ములు కలుగునని కర్మఫల సంయోగమును ప్రభువగు ఆత్మ సృజించియుండలేదు. అవిద్యావృతమగు ప్రకృతి ప్రవ ర్తించుచుండుటచే ఈ భావములు కలుగుచున్నవి. ఒకరి పాపమునుగాని, పుణ్యమునుగాని ప్రభువగు ఆత్మ స్వీకరింపదు. జ్ఞానము అజ్ఞానముచే ఆవరింపబడియుండుటచే జనులు మోహ మొందుచున్నారు. జ్ఞానముచే అజ్ఞానము నశింపజేయబడి నప్పుడు సూర్యునివలె జ్ఞానము పరమార్థతత్త్వమును ప్రకాశింప జేయును. బ్రహ్మబుద్ధులై, తదాత్మలై, తన్నిష్ఠులై, తత్పరాయణులై, జ్ఞాన నిర్ధూత కల్మషులైన జనులు అపునరా వృత్తి నొందుదురు. విద్యావినయ సంపన్నుడగు బ్రాహ్మణుని యందు, గోవులందు, హస్తియందు, శ్వానమందు, అంత్య జునియందు పండితులు సమదర్శులై యుందురు. సర్వ భూత ములందు ఏకమగు బ్రహ్మము కలదా సత్యబుద్ధి నొందిన

పండితుడు బ్రహ్మమందున్నవాడై ఇక్కడనే జన్మరాహిత్యమొందును. ప్రియమైన వస్తువును పొంది హర్షించకూడదు. అప్రియమును పొంది ఉద్వేగ మొందకూడదు. సంమోహము లేకుండ స్థిరబుద్ధియై యుండు బ్రహ్మవేత్త బ్రహ్మమునందుండును. బాహ్యములగు శబ్దాది విషయములందు అసక్తుడైనవాడట్టి ఆత్మసుఖమొందునో బ్రహ్మసమాధియుక్తుడైన వాడు, అట్టి సుఖమొందును. విషయేంద్రియ సంస్పర్శమువలన కలుగునట్టి భోగములు దుఃఖకారణములు, ఆద్యంతములు కలవి. కావున పండితుడు వానికొరకు ప్రాకులాడడు. శరీరమును విడచుటకు పూర్వము అనగ బ్రతికియుండగ కామక్రోధములచే కలిగెడి వేగమును సహింపగలిగినవాడే యోగి; వాడే సుఖి; అంతసుఖుడు, అంతరారాముడు, అంతర్జ్యోతి అయినవాడే యోగి. అతడే బ్రహ్మభూతుడై మోక్షము నొందును. ఋషులు క్షీణపాపులై, ఛిన్నసంశయులై, సంయతేంద్రియులై సర్వభూతహితరతులై బ్రహ్మ నిర్వాణమును పొందుదురు. కామక్రోధ విముక్తులగు యతులకు, విదితాత్మలకు, బ్రహ్మనిర్వాణము సర్వతో వర్తించుచుండును. శబ్దాది విషయములను బహిష్కరించి భ్రూమధ్యమున దృష్టిని నిలిపి ప్రాణాపానములను నాసిక లోపల ప్రవర్తించునటుల సమముగచేసి జితేంద్రియుడై ఇచ్ఛాభయ క్రోధములను విసర్జించినవాడు ముక్తుడగును. ఇట్లు సమాహిత చిత్తులైనవారు యజ్ఞ తపముల భోక్తయు, సర్వలోక మహేశ్వరుడును, సర్వభూతములకు స్నేహితుడును అగు నన్ను తెలుసుకుని శాంతి నొందుదురు.

ఆత్మసంయమయోగము (6. మ)

కర్మఫలములందు ఆశలేకుండ కర్మములను చేయుచున్న వాడు సంన్యాసి; అతడే యోగి. కేవలము నిరగ్నియై నిష్క్రియుడైయున్నవాడు సంన్యాసికాడు, యోగికాడు. నివృత్తి రూపమగు సంన్యాసము, ప్రవృత్తి రూపమగు యోగము ఏకములే. సంకల్ప పరిత్యాగములేనిదే యోగికాడు. చిత్త విక్షేపహేతువైన ఫలసంకల్పమును పరిత్యజించుట అనునది రెండిటికిని సామ్యమును కల్పించుచున్నది. ఫల నిరపేక్షమైన కర్మయోగము ధ్యానయోగమునకు బహిరంగ సాధనము. కావున దానినే సంన్యాసమని స్తుతించిరి. కర్మయోగమునకు ధ్యానయోగముకూడ సాధనము. ఆరురుక్షువునకు అనగ ధ్యానయోగము నధిష్ఠించ దలచినవానికి కర్మము సాధనముగ చెప్పబడినది. యోగారూఢునకు అనగ యోగము నధిష్ఠించి యున్నవానికి కర్మనివృత్తి యోగారూఢ సాధనమని చెప్పబడినది. ఇందిష్యార్థములందు, నిత్యనైమిత్తిక కామ్య ప్రతిషిద్ధాది కర్మములందు సక్తి నొందక సర్వసంకల్ప సంన్యాసమొనరించినవాడు యోగారూఢుడు. ఆత్మను ఆత్మసామ్యమునసే ఉద్ధరించుకొనవలెను. మోక్షోన్ముఖుడైనపుడు నరుడు తనకుతానే బంధువు; అసుతు ప్రతికూలుడైనపుడు తనకుతానే శత్రువు. జితాత్మునకు ఆత్మయే బంధువు; అజితాత్మునకు ఆత్మయే శత్రువు. జితాత్ముడై, ప్రశాంతుడై సుఖదుఃఖములందును, మానావమానములందు సమముగ నున్నవానికి పరమాత్మ సాక్షాత్తుగ ఆత్మభావమున నుండును. జ్ఞాన

మనగ శాస్త్రోక్తములగు పదార్థముల పరిజ్ఞానము; విజ్ఞానమనగ ఆ పదార్థములయొక్క అనుభవము. జ్ఞాన విజ్ఞానములచే తృప్తినొంది కూటస్థునివలె చలింపకుండువాడు యోగి, సమాహితుడు. అట్టివానికి లోష్ఠము, అశ్మము, కాంచనము సమములే. స్నేహితులందు, ఉదాసీనులందు, మధ్యస్థులందు, ద్వేష్యులందు, సాధువులందు, పాపులందు సమబుద్ధి కలవాడు విశిష్టుడు. రహస్యముగ, ఏకాకియై, జితేంద్రియుడై, విగతతృష్ణుడై, అపరిగ్రహుడై యుండి ఆత్మను ధ్యానించ వలెను. ఎక్కువ ఎత్తుగ కాకుండను, ఎక్కువ కింపుగ కాకుండను శుచియగు ప్రదేశమున స్థిరమగు ఆసనము నేర్ప రచుకొని దర్భాసనమును, కృష్ణాజినమును, వస్త్రమును పరచి దానియందుపవిష్టుడై అంతఃకరణ శుద్ధికొరకు జితేంద్రియుడై ఏకాగ్ర మనస్కుడై ధ్యానించవలెను. కాయమును, శిర మును, కంఠమును, సమముగ కదలకుండ స్థిరముగనుండి నాసాగ్రము నవలోకించుచు దిక్కులు చూడకుండ, ప్రశాం తాత్ముడై, భయరహితుడై, బ్రహ్మచారి వ్రతస్థుడై మత్పరుడై నాయందు చిత్తము నుంచవలెను. ఇట్లు నిరంతరము ధ్యానించు చుండ నా అధీనమగు మోక్షమును పొందును. ఎక్కువగ తినెడివానికి, తగినట్లు తినకుండ నుండెడివానికి, అత్యంత ముగ నిద్రించువానికి, అత్యంతముగ నిమరించకుండువానికి ధ్యానయోగము సాధ్యముకాదు. యుక్తములగు ఆహార విహారములకు, చేష్టలు, కర్మములు, స్వప్నావబోధములు కల వానికి ఈ యోగము సంసార దుఃఖనాశనమగును. చిత్తము

నేకాగ్రతనొందించి ఆత్మావస్థితమైయుండి కర్మనిస్పృహుడై యున్నవాడు సమాహితుడు. నివాత ప్రదేశమందున్న దీపము చలింపనట్లు యోగస్థితుడైనవాని చిత్తము చలింపకుందును. యోగమును సేవించుటవలన నిరుద్ధమైన చిత్తము ఉపరతమైనపుడు సమాధి పరిశుద్ధమైన అంతఃకరణముచే జ్యోతిస్స్వరూపమైన ఆత్మను కనుగొని తుష్టి చెందుదురు; అతీంద్రియమును, బుద్ధిగ్రాహ్యమును, అనంతమును అగు ఆత్మసుఖమును పొందినపుడు తత్త్వస్వరూపమునుండి చలింపకుందురు. ఆత్మ లాభమును పొందినవాడు మరియొక లాభమును, అంతకంటె అధికమని భావించడు. ఆత్మస్థితుడైన వాడు ఎంతటి దుఃఖముచేనైనను చలించడు. దుఃఖసంయోగ వియోగమే అనగ దుఃఖము లేకుండుటయే యోగము. దానిని నిశ్చయ బుద్ధితో అనిర్విణ్ణమగు చేతస్సుతో అభ్యసించవలెను. సంకల్పములవలన కలుగుచున్న కామములను, ఇంద్రియములను, మనస్సుచే నిగ్రహించి ధైర్యయుక్తమగు బుద్ధిచే మెల్లగ మనస్సునుపట్టి ఆత్మయందుండునట్లు చేసి ఏమియును చింతించకుండ నుండవలెను. మనస్సు చంచలము కావున విషయములపై ప్రసరించుచుండును. దానిని మరల మరల పట్టి ఆత్మవశము నొందించవలెను. ఇట్లు ప్రశాంత మనస్కుడై, శాంత రజస్కుడై, అకల్మషుడై, బ్రహ్మభూతుడైన యోగికి ఉత్తమ సుఖము కలుగును. ఇట్లు నిరంతరము బ్రహ్మ సంస్పర్శము నొందువాడు అత్యంత సుఖమునొందును. ఇట్టి యోగిసమదర్శనుడై ఆత్మ సర్వ భూతస్థితమని

గ్రహించును. ఎవరు సర్వత్ర వస్తువును దర్శించుచున్నారో, ఎవరు నాయందు సర్వమును దర్శించుచున్నారో వానికి నేను పరోక్షముగ నుండను; అతడు నాకు పరోక్షముగ నుండడు. సర్వభూత స్థితుడైన నన్నెవ్వడు ఏకత్వ మవలంబించి భజించునో అతడు సర్వ ప్రకారముల వర్తించుచున్ననూ, నాయందే ఉన్నవాడగును. సుఖ దుఃఖాదులందు ఆత్మౌపమ్యాన అనగ తనకు సుఖకరమైనది ఇతరులకు సుఖకరమైనదనియు, తనకు దుఃఖకరమైనది ఇతరులకు దుఃఖకరమైనదనియు భావించువాడు పరమ యోగి.

అర్జున:- నీవు చెప్పిన సమత్వ రూపము గు యోగము' మనస్సు చంచలమగుట వలన, స్థిరముగ నుండునాఁ మనస్సు చంచలము; ఇంద్రియాదులను వశపరచుకొనును; బలము కలది. వాయునిగ్రహ మెంత దుష్కరమో మనోనిగ్రహ మంత దుష్కరము.

కృష్ణ:- మనస్సు చలము, దుర్నిగ్రహమను మాట సత్యమే. కాని వై రాగ్యముచే, అభ్యాసముచే, నిగ్రహింప వచ్చును. అసంయతాత్మునకు యోగము దుష్ప్రాపము. వశ్యాత్ముడు ఉపాయమున మనస్సును వశపరచుకొన గలడు.

అర్జున:- యోగమార్గమందు అస్తిక్యబుద్ధి కలిగియు అయత్నియై అనగ బాగుగ ప్రయత్నము మొనరించక అంతకాల మున స్మృతిభ్రష్టుడైనవాడు యోగసిద్ధిని పొందడుకదా? చెడియే గతిని పొందునా? గాలికి చెదిరిపోయిన మేఘమువలె

అట్టి వాడు కర్మజ్ఞాన భ్రష్టుడై నశించునాఁ ఈ సంశయమును నివారించుము; దీనిని నివారించగలవాడు నీవుతప్ప మరియొకడు లేడు.

కృష్ణ:- అట్టివానికి ఇహపరలోకములలో వినాశముండదు. కల్యాణ వర్తనుడగునాడు దుర్గతినొందడు. యోగమార్గమున ప్రవర్తించిన సంన్యాసి యోగ భ్రష్టుడైన యెడల పుణ్యవంతుల లోకములను పొంది అనేక సంవత్సరములక్కడ అనుభవించి, తరువాత శుచులైన శ్రీమంతుల ఇంటిలో పుట్టును; లేక శ్రీమంతులు కానట్టి బుద్ధిమంతులగు యోగుల వంశములో పుట్టును. ఇట్టి దరిద్రవంశమున జన్మము దుర్లభము; ఇట్లు శ్రీమంతులు కానివారి ఇంట పుట్టి పూర్వదేహమునకు సంబంధించియున్న జ్ఞానమునుపొంది సంసిద్ధి కొరకు అధికతర ప్రయత్నములను చేయును. పూర్వ జన్మమందు చేసిన అభ్యాసముచే అట్టివాడు అవశుడై ఆకర్షింపబడును. యోగస్వరూపము తెలుసుకొనవలెననెడి కోరిక గలవాడుకూడ శబ్దబ్రహ్మమును, వేదోక్తమార్గానుష్ఠానఫలమును అతిక్రమించును. యోగమార్గమందు అధికప్రయత్నము చేయునట్టి యోగి నష్టపాపుడై అనేక జన్మములందు సంస్కారము సంపాదించుకొని చివరకు పరాంగతిని పొందును. ధ్యానయోగి తపస్వులకంటె శ్రేష్ఠుడు, శాస్త్రార్థపాండిత్యము గలవారి కంటె శ్రేష్ఠుడు. కావున నీవు యోగివి కావలెను. ఎవడు శ్రద్ధతో నాయందు సమాహితమగు అంతరాత్మతో

నన్ను భజించునో అట్టివాడు యోగు లందరిలోను శ్రేష్ఠుడు.

జ్ఞానవిజ్ఞాన యోగము (౭ అ.)

కృష్ణ:- నాయం దాసక్తమైన మనస్సుతో యోగ మభ్యసించువాడు సమగ్రముగ నన్నుగురించి తెలుసుకొనెడి మార్గమును చెప్పెదను. జ్ఞానవిజ్ఞానములను చెప్పెదను. వీటిని తెలుసుకొనిన మరల మరియొక విషయమును తెలుసుకొన వలసిన పని యుండదు. సిద్ధికొరకు అనేక సహస్రములలో ఎవడో ఒకడు ప్రయత్నించును; ఇట్లు ప్రయత్నించిన వారిలో ఎవడో ఒకడు నన్ను యథార్థముగ తెలుసుకొనును. నా ప్రకృతి 8 విధములుగ - భూమి జలము అనలము వాయువు ఆకాశము మనస్సు బుద్ధి అహంకారము అనునట్టి రూపములుగ నున్నది. ఈ ప్రకృతి అపరారూపమైనది, క్షేత్రరూపమైనది. ఇదిగాక పరారూపమై విశుద్ధమై జీవ రూపమై క్షేత్రజ్ఞలక్షణమైన ప్రకృతి యున్నది. దీనిచేత జగత్తు ధరింపబడుచున్నది. పరాపరరూపములైన అనగ క్షేత్రజ్ఞ క్షేత్రరూపములయిన నా ప్రకృతులు సర్వభూతముల కాధా రములు. కనుక నేను జగత్తుయొక్క ఉత్పత్తి ప్రళయములకు కారణము. నాకంటె భిన్నమైనది లేదు. సూత్రమందు మణిగణమువలె నాయందు సర్వ మనుగతమై యున్నది. జలము లందలి రసమును, శశిసూర్య లందలి ప్రకాశమును, వేదము లందలి ప్రణవమును, ఆకాశ మందలి శబ్దమును,

నరు లందలి పౌరుషమును, పృథివి యందలి గంధమును, అగ్నియందలి తేజస్సును, సర్వభూతము లందలి జీవనమును, తపస్సు లందలి తపస్సును నేనైయున్నాను. నేనే సర్వభూత లకు బీజము. బుద్ధిమంతులయొక్క బుద్ధియు, తేజస్వుల యొక్క తేజమును నేనే; బలవంతులయొక్క బలమును నేను. ఈ బలము కామరాగవర్జితమైన సత్యరూపమున ఉన్నది. సర్వభూతముల యొక్క ధర్మానిరుద్ధమైన కామమును నేను. తామస రాజస సాత్త్విక భావములు నా వలన కలుగు చున్నవి. అవి నా వలన కలుగుచున్నను, సంసారులవలె నే నా భావముల కధీనుడనై యుండను. అవియే నా అధీన ములు; ఈ త్రిగుణములచే జగము మోహితమై పరముడును అవ్యయుడునగు ననున్ను గుణవ్యతిరిక్తునిగ లోక మెరుగకున్నది. గుణమయమగు వైష్ణవ మాయను దాటుట కష్టము. ననున్ను పొందినవాకే మాయను, సంసార బంధము నతిక్రమించ గలరు. మాయచే మోహ మొంది ఆసుర భావమును పొందిన దుర్మార్గులు ననున్ను పొందరు. ఆర్తులు, జిజ్ఞాసులు, అర్థార్థులు జ్ఞానులు, చతుర్విధములుగ నున్న ఈ పుణ్యా త్ములు ననున్ను భుజింతురు. వీరిలో జ్ఞాని ఆత్మ యాథా త్మ్యము నెరిగినవాడు; ఏకమగు ఆత్మయందు భక్తికలవాడు; నేను జ్ఞానికి ప్రియుడను. నాకు జ్ఞాని ప్రియుడు. ననున్ను భజించువా రందరు ఉత్కృష్టులే. కాని జ్ఞాని యుక్తాత్ముడై అత్యుత్తమ గతియగు ననున్ను పొందువాడు గనుక అతడు నా (ఆత్మ) యొక్క స్వరూపమే.

అనేక జన్మములు గడచిన పిమ్మట జ్ఞానమొంది సర్వము వాసుదేవుడేనని భావము కలిగి నరుడు నన్ను పొందును. ఆయా కామములను గోరుచు స్వప్రకృతిచే నియమితులై ఆయా నియమములను పాటించుచు గొందరు అన్య దేవతల నారాధింతురు. ఏ భక్తుడేదేవతా రూపమును శ్రద్ధతో అర్చించదలచునో వానికా దేవతారూపమందు స్థిరమగు శ్రద్ధను నేను కలిగింతును; అట్టి శ్రద్ధతో ఆ భక్తుడా దేవతల నారాధించి, నా వలన నిర్మితములైన కామములనే, ఆ దేవతవలన పొందును. అల్పప్రజ్ఞులగు వీరు పొందెడి ఫలము అంతమొందునట్టిది. దేవయజులు దేవతలను పొందుదురు; నా భక్తులు నన్ను పొందుదురు. అవ్యయమును, శ్రేష్ఠమునగు నాయొక్క పరమాత్మ స్వరూపమును తెలుసుకొనలేక అవ్యక్తుడగు నేను వ్యక్తి నొందితినని జనులు భావింతురు.

మాయా సమావృతమైన లోకము నన్ను తెలుసుకొనలేదు. నే నందరకు ప్రకాశముగ నుండను. అతీతానాగత వర్తమానములగు భూతముల నన్నిటిని నే నెరుగుదును. నన్నెవ రెరుగరు. ఇచ్ఛాద్వేషములవలన కలిగెడి ద్వంద్వములచే మోహితములై సర్వభూతములు మరల మరల పుట్టుచున్నవి. పుణ్యకర్మలగువాడు వారి పాపము క్షీణించినపుడు ద్వంద్వమోహా వినిర్ముక్తులై, దృఢవ్రతులై వన్ను భజింతురు. జరా మరణములనుండి మోక్షమొందుటకై నన్నాశ్రయించి ప్రయత్నించువారు బ్రహ్మను నెరిగినవారు, సమస్తమగు ప్రత్యగాత్మ విషయమును నెరిగినవారు, అఖిలమగు

కర్మము నెరిగినవారు. అధిభూత అధిదైవ అధియజ్ఞ సహితుడ నగు నన్ను తెలుసుకొనినవారు మరణకాలమందుకూడ సమాహితచిత్తులై నన్ను తెలుసుకొనగలరు.

అక్షర పరబ్రహ్మయోగము (8. అ.)

అర్జునః- బ్రహ్మ మెట్టిది? అధ్యాత్మ అధిభూత అధియజ్ఞము లెట్టివి? కర్మమనగ నేమి? నియతాత్మలు మరణకాలమున నిన్నెట్లు తెలుసుకొన గలరు?

కృష్ణః- బ్రహ్మమనగ పరమమగు అక్షరము (నశించనట్టి ఆత్మ); స్వభావము అధ్యాత్మము; ప్రతి దేహమందు ప్రత్యగూపములో బ్రహ్మముండుట స్వభావము. భూత వస్తూత్పత్తికరమును, చరుపురోడాశాది పరిత్యాగ పూర్వక మగునది కర్మము. అధిభూతమనగ క్షరమైన (వినాశమొందునట్టి) భావము; అనగ ప్రాణి సమూహమంతయు అధిభూత శబ్దవాచ్యము. అధిదైవతము పురుషుడు; వీనిచే పూర్ణమగును లేక శరీరమను పురమందు శయనించువాడు కనుక పురుషుడని వ్యుత్పత్తి. ఆదిత్యాంతర్గతుడగు హిరణ్యగర్భుడు సర్వప్రాణులయొక్క ఇంద్రియములకు సామర్థ్యమిచ్చువాడు కనుక పురుషుడనగ హిరణ్యగర్భుడు. అధియజ్ఞుడనగ విష్ణువు- అనగ నేను. యజ్ఞాభిమానియగు విష్ణువు ప్రతి దేహమందును ప్రత్యగాత్మ రూపమున ఉండును. మరణకాలమున నన్ను స్మరించుచు కళేబరమును విడచువాడు నా భావమును పొందును. ఏయే భావమును స్మరించుచు మనుజుడు తన దేహమును

విడచునో తదాభావ భావితుడై ఆ భావమునే పొందును. కావున సర్వకాలములందు నన్ను స్మరించుచుండుము. స్వధర్మము ననుసరించి యుద్ధ మొనరించుము. మనోబుద్ధులను నాయందుంచిన నిస్సందేహముగ నన్ను పొందగలవు. ఇత రములను ధ్యానించకుండ అభ్యాస యోగయుక్తమైన మన స్సుచే కవియు, పురాణుడును, అనుశాసితయు, అణువుకంటె సూక్ష్మరూపుడును, సర్వకర్తయు అచింత్యరూపుడును, ఆదిత్యవర్ణుడును, తమోదూరుడును, పరమపురుషుడు నగు వానిని పొందవచ్చును. మరణకాలమందు అచలమగు భక్తితోడను, యోగబలముతోడను యుక్తుడై భ్రూమధ్య మున ప్రాణమును నిలిపినవాడు పరమపురుషుని పొందును. ఏ అక్షరరూపుని వేదవిదులు చెప్పుదురో, ఎవనియందు వీత రాగులైన యతులు ప్రవేశింతురో, ఎవనిని తెలుసుకొనదలచి జనులు బ్రహ్మచర్యము నాచరింతురో ఆ పరమపదమును గురించి నీకు సంగ్రహముగ చెప్పెదను.

విషయానుభవ ద్వారముల ననిన్నటిని మూసి, మన స్సును హృదయమునందు నిరోధించి, అట్లు వశీకృతమైన మన స్సుచే, హృదయముకుండి పైకిపోవుచున్న నాడీద్వారమున ప్రాణమును మూర్ధమునకు గొనిపోయి, యోగయుక్తుడై, ఓంకారము నుచ్చరించుచు, నన్ను స్మరించుచు, దేహమును విడచువాడు పరమగతిని పొందును. అనన్యచేతస్కుడై నన్ను నిత్యము స్మరించువానికి నేను సులభుడను. నన్ను పొందినవారు శాశ్వతమును దుఃఖాలయమునగు పునర్జన్మము

నొందరు. బ్రహ్మలోకములు మొదలుగాగల లోకములను పొందినవారు మరల జన్మము నొందుదురు. నన్ను పొందిన వారు మరల జన్మముల నొందరు. (హిరణ్యగర్భ) బ్రహ్మ యొక్క అహఃపరిమాణము వేయి యుగములనియు, రాత్రి పరిమాణము వేయి యుగములనియు విజ్ఞులు చెప్పుదురు. ప్రజా పతియొక్క నిద్రావస్థను అవ్యక్తమందురు. ఈ అవ్యక్తము నుండి (హిరణ్యగర్భ) బ్రహ్మయొక్క ప్రబోధకాలమున వ్యక్తులు అనగ స్థావర జంగమాది రూపులైన ప్రజలు అభి వ్యక్తి నొందుదురు. బ్రహ్మయొక్క నిద్రాకాలమున అవ్యక్త ములో ప్రజలు ప్రళయము నొందుదురు. ఇట్లు అస్వతంత్రమై భూతసముదాయము ప్రతికల్పమున పుట్టుచు మరణించు చుండును. అవ్యక్తము (అజ్ఞానము) కంటె పరవస్తువు విశిష్ట మైనది; అది ఇంద్రియ గోచరముకాదు; సర్వభూతములు నశించినను పరవస్తువు నశించదు. ఇంద్రియముల కగోచర మగు అక్షరమే పరమప్రాప్యము; అదియే అపునరావృత్తమైన నా స్థానము.

జ్ఞాన లక్షణమగు భక్తిచే ఆత్మగతుడగు పురుషుడు లభ్యుడు. భూతము లన్నియు ఈ పురుషునియందున్నవి. ఇతడు సర్వవ్యాపి. ఏ కాలమున మరణించిన పునరావృత్తి కలుగునో, ఏ కాలమున మరణించిన అపునరావృత్తి కలుగునో ఆ కాలభేదములను చెప్పెదను. అగ్ని, జ్యోతిస్సు, అహస్సు (పగలు) శుక్లపక్షము, ఉత్తరాయణము లున్న కాలమున అనగ ఆయా అభిమాన దేవతలున్న కాలమున మరణించిన

బ్రహ్మవేత్తలు బ్రహ్మము నొందుదురు. ధూమము, రాత్రి కృష్ణపక్షము, దక్షిణాయము లున్నకాలమున అనగ ఆయా అభిమాన దేవతలున్న కాలమున మరణించిన కర్మిష్ఠులు చంద్రలోక మొంది, కర్మఫలము లొంది, కర్మఫలక్షయమైన పిమ్మట ఈ లోకమునకు మరలి వత్తురు. శుక్లకృష్ణగతులు జగత్తునకు శాశ్వతమగు గతులు. శుక్ల మనగ జ్ఞానప్రకాశక మగుమార్గము. కృష్ణమనగ జ్ఞానప్రకాశరహితమగుమార్గము. శుక్లమార్గమున అపునరా వృత్తియు, కృష్ణమార్గమున పునరా వృత్తియుకలుగును. ఈరెండు మార్గములను గుర్తెరిగిన యోగి మోహ మొందడు. కావున నీవుగూడ యోగయుక్తుడవై యుండుము. పైన చెప్పిన బ్రహ్మమును, అధ్యాత్మాదులను ఎరిగిన యోగి వేద యజ్ఞతపోదానముల వలన కలిగెడి ఫలము కంటె అధికమగు ఫలమును, పరమ సామ్యమును పొందును.

రాజవిద్యా రాజగుహ్య యోగము (9 అ.)

(8 వ అధ్యాయమున నాడీద్వారమున సగుణరూప ప్రాణధారణయోగము చెప్పబడినది. దానివలన క్రమమున కాలాంతరమున బ్రహ్మప్రాప్తి కలుగును. సగుణ మార్గముననే బ్రహ్మప్రాప్తికలుగునను భావము కలుగకుండ 9 వ అధ్యాయము చెప్పబడినది.)

కృష్ణ:- గుహ్యతమమును విజ్ఞానసహితమును అగు జ్ఞానమును నీకుపదేశింతును. దీనిచే మోక్షము నొందెదవు. బ్రహ్మవిద్య రాజవిద్య అనగ ప్రకాశాతిశయము కలది; ఈ

విద్య రాజగుహ్యము అనగ గోప్యమగు వానిలో ప్రధానము, అనగ పరమ గోప్యము. ఇది పవిత్రము, ఉత్తమము, ప్రత్యక్షానుభవ విషయమును, ధర్మ్యము, సుసుఖముగ సంపాదింప గలిగినది, అవ్యయమగు నట్టిది. ఈ ధర్మము యొక్క స్వరూప ఫలములను తెలుసుకొనలేక దేహమునే ఆత్మగ భావించెడివారు మృత్యు సంసారమార్గమున పడుచున్నారు. అవ్యక్త రూపుడనగు నా చేత విశ్వమంతయు వ్యాప్తమై నది. నా యందు సర్వభూతము లున్నవి, కాని నేను సర్వ భూతములందు అవస్థితుడనై యుండను. నేను అసంగుడ నగుటచే భూతములు నా యందు లేవని తెప్పవలయును. నా యోగైశ్వర్య మిట్టిదో గమనించుము. నేను భూతము లను భరించితును, కాని భూతస్థుడను కాను. నా యొక్క ఆత్మ భూతముల సృష్టాదింపచేయును. ఆకాశస్థితమగు వాయువు అన్నితావులం దున్నట్లు నా యందు సర్వభూత ములు సంశ్లేషము లేకుండ ఉన్నవి. ప్రళయకాలమున సర్వ భూతములు త్రిగుణాత్మకమగు నా ప్రకృతిని పొందును; మరల కల్పాదియందు వాటిని నేను సృష్టాదింతును. నా ప్రకృతిని నేను వశమండుంచుకొని సృష్టి చేయుచున్నాను. ఈ భూత గ్రామము మాత్రము ప్రకృతివశమై యున్నది. ఉదాసీనునివలె అసక్తుడనై యున్న నన్ను కర్మములు బంధిం పవు. అధ్యక్షుడనై (దృగ్రూపుడనై) నే నుండగ ప్రకృతి జగమును సృజించుచున్నది. ఈ కారణమువలే జగము పరి భ్రమము నొందుచున్నది. మనుష్య శరీరము నాశ్రయించి

యున్న నన్ను పరమపురుషునిగ గుర్తించక అవజ్ఞచేయు జనులు ఆసురప్రకృతి ననుసరించి నిష్ఫలములగు కర్మములను ఆశలను జ్ఞానమును కలవారై యుందురు. మహాత్ములు మాత్రము దైవప్రకృతి నాశ్రయించి నన్ను సేవింతురు; అట్టి వారు నన్ను కీర్తించుచు నమస్కరించుచు నన్ను ఉపాసింతురు. కొందరు జ్ఞానయజ్ఞముచే నన్ను యజింతురు; వీరిలో కొందరు బ్రహ్మమేకమని, కొందరు అనేక దేవతా రూపమని భావింతురు. మరికొందరు నన్ను సర్వతోముఖుడని బహుప్రకారములుగ యజింతురు. క్రతువు, యజ్ఞము, స్వాధ్యాయము, ఔషధము, మంత్రము, ఆజ్యము, అగ్ని, హుతము-ఇవన్నియు నేనే. ఈ జగమునకు నేను తండ్రిని, తల్లిని, ధాతను, పితామహుడను. పవిత్రమగు ఓంకారమును నేను. నేను ఋగ్యజుస్సామ రూపుడను. ఈ జగత్తునకు గతి, భర్త, ప్రభువు, సాక్షి నివాసము, శరీరము, మిత్రము, ప్రభవము, ప్రళయము, స్థానము, నిధానము, బీజము నేనే. నేను సూర్యుడనైనుండి వేడి కలుగజేయుచున్నాను; వర్షమును కురిపింతును. నిగ్రహింతును. నేనే మృత్యువును, అమృతమునుగూడ. నేను సదసదూహపుడను, వేదత్రయియని చదు., సోమమును దాగి, నిష్కల్మషులై యజ్ఞ మొనరించి కొందరు స్వర్గఫలమును కోరుదురు. అట్టి వారక్కడికుపోయి దివ్యభోగముల ననుభవించి వారి పుణ్యము క్షీణమైన తరువాత మరల మర్త్యలోకము నొందుదురు. త్రయీమార్గమును పొందిన వారట్లు కాము కాములై గమనాగమనముల నొందుచుందురు. అనన్య

రూపముగ నన్ను చింతించుచు, ఉపాసించుచు, నిత్యాభి యుక్తులైన వారియొక్క యోగక్షేమమును నేను వహిం తును. శ్రద్ధతో ఇతర దేవతలనుపాసించువారుకూడ, వారికి తెలియకుండగనే, నన్ను ఉపాసించుచున్న వారగుదురు. నేను సర్వయజ్ఞములయొక్క భోక్తను, ప్రభువును. నన్ను వాస్తవముగ నెరుగక పోవుట చేత ఇతర దేవతలనుపాసించినవారు యోగఫలములను వాస్తవముగ పొందలేకపోవుచున్నారు. దేవవ్రతులు దేవతలను పొందుదురు. పితృవ్రతులు పితరులను పొందుదురు. భూతములను పూజించువారు భూతములను పొందుదురు.నన్ను పూజించినవారు నన్ను పొందుదురు. పత్రమునో, ఫలమునో, పుష్పమునో, జలమునో నాకు భక్తితో, శుద్ధబుద్ధితో అర్పించినయెడల దానిని నేను గ్రహిం తును. నీవు చేయునట్టిది, తినునది, హోమమొనరించినట్టిది, ఇతరుల కిచ్చునట్టిది, తపమొనరించువట్టిది — అంతయును ఈశ్వరార్పణబుద్ధితో చేయుము. ఇట్లొనరించిన శుభా శుభ ఫలములనుండి విముక్తుడవై సంన్యాసయోగ యుక్తాత్ముడవై నన్ను పొందెదవు.

సర్వ భూతములందు నేను సముడను. నాకు ద్వేష్యుడు లేడు. నన్ను భక్తితో భజించువాడు నాయందుండును; నేను వానియందుందును. ఎంతటి దురాచారుడైనను అనన్య మనస్కుడై నన్ను భజించినయెడల అతడు సాధువు, సాధు నిశ్చయముకలవాడగును. అంతట నతడు ధర్మాత్ముడగును. శాశ్వతమగు శాంతి నొందును. నా భక్తుడు నశించడు.

పాపజన్మలైనవారు, స్త్రీ వైశ్య శూద్రాదులును నన్నాశ్రయించి పరమప్రాప్యమగు గతిని పొందుదురు. పాపజన్మలే నన్ను పొందుచుండగ బ్రాహ్మణులు రాజర్షులు నన్ను పొందకుందురా? అనిత్యమగు మనుష్య లోకమును పొందిన నీవు నన్ను భజించుము. నా యందు మనస్కులవాడవై, నా భక్తుడవై నేనే పరాయణమని భావించి నన్ను యజించుచు నమస్కరించుము. ఇట్లు చిత్తసమాధాన మొందిన యెడల నీవు నన్ను పొందెదవు.

విభూతి యోగము (10 అ.)

కృష్ణుడు:- నీయందు ప్రీతిచే శ్రేష్ఠములగు వాక్యములను చెప్పుచున్నాను. నా ప్రభావమును సురగణములగాని మహర్షులు గానెరుగరు. నేను వా రందరకు ఆది;నన్ను అజునిగాను సర్వ మహేశ్వరునిగాను ఎరిగియున్నవాడు సర్వపాపవిముక్తుడగును. బుద్ధి (సూక్ష్మములగు అర్థములను తెలుసుకొనెడి సామర్థ్యము), జ్ఞానము (ఆత్మాది పదార్థములను తెలుసుకొనెడి సామర్థ్యము), అసంమోహము, క్షమ, సత్యము, దమము (బాహ్యేంద్రియోపశమము), శమము (అంతరింద్రియోపశమము), సుఖము, దుఃఖము, భవము, (పుట్టుక) అభావము, భయము, అభయము, అహింస, సమత, తుష్టి, తపము, దానము, యశము, అయశము - ఇవన్నియు సర్వభూతములకు, వారి కర్మానుసారముగ కల్పించబడుచున్నవి. భృగువు మొదలగు మహర్షులను, నలుగురు మనువులను నేను మన

స్నుచే ఉత్పాదించితిని వీరు ప్రజాసృష్టిని చేయుచున్నారు. ఇట్టి నా యొక్క విభూతిని, యోగమును తెలుసుకొనినవాడు అచలమగు యోగమును పొందును. నేను సరోత్పత్తిహేతువును; నా వలన జగచ్చక్రము ప్రవర్తించుచున్నది. ఇట్టి భావములను పొంది బుధులు నన్ను భజింతురు. మచ్చిత్తులై మద్గతప్రాణులై ఒకరినొకరు ఈ విషయములను తెలియచేసికొనుచు బుధులు సంతుష్టి నొందుదురు. ఇట్లు నన్ను ప్రీతిపూర్వకముగ నిత్యయుక్తులై భజించువారికి నేను బుద్ధియోగమును - సమ్యగ్దర్శన యోగము నిత్తును. దానివలన వారు నన్ను పొందుదురు. వారియందు కరుణచే వారి అంతఃకరణముందుండి నేను జ్ఞానమను దీపముచే వారికి అజ్ఞానమువలన కలిగెడి తమస్సును నాశ మొందించుచున్నాను.

అర్జున:- పరబ్రహ్మము, పరంధామము, పరమపవిత్రము, శాశ్వత పురుషుడు, దివ్యుడు, ఆదిదేవుడు, అజుడు, ఇవన్నియు నీవేనని అసిత దేవల నారదాది ఋషులు చెప్పుచున్నారు. నీవుకూడ అట్లే చెప్పుచుంటివి. నీవు చెప్పినదంతయు సత్యమని నేను భావించుచున్నాను. నీ యొక్క వ్యక్తిని, ప్రభావమును దేవతానవు లెరుగరు. నీవు స్వయముగ ఆత్మచేతనే ఆత్మ నెరుగుదువు. కావున ఏ ఆత్మ విభూతులచేత నీవు ఈ లోకములను వ్యాపించి యుందువో అట్టి దివ్యములగు ఆత్మ విభూతులను చెప్పుము. నే నేరీతిగ, ఎల్లపుడును నిన్ను చింతించుచు నిన్ను తెలుసుకొన గలను? ఏయే భావములందు నిన్ను ధ్యానించవలెను? నీ యోగైశ్వ

ర్యమును, విభూతిని నాకు సవిస్తరముగ చెప్పుము. అమృత ములగు నీ వాక్కుల నెంత విన్నను తృప్తికలుగుటలేదు. ఇంకను వినవలెనని యున్నది.

కృష్ణ:- నా విభూతుల విస్తారమున కంతులేదు. కనుక దివ్యములగు ఆత్మవిభూతులలో ప్రధానములగు వానిని నీకు చెప్పెదను. సర్వభూతహృదయములం దున్న ప్రత్యగాత్మను నేను. నేనే ఆదిమధ్యాంత లయుడను. ఆదిత్యులందు విష్ణువు, జ్యోతిస్సులందు సూర్యుడు, వాయువులలో మరీచి, నక్షత్ర ములలో శశి, వేదములలో సామము, దేవులలో వాసవుడు, ఇంద్రియములలో మనస్సు, భూతములలో చేతనము (బుద్ధి వృత్తి), రుద్రులలో శంకరుడు, యక్షరాక్షసులలో కుబే రుడు, వసువులలో పావకుడు, శిఖరములుగల పర్వతములలో మేరువు, పురోహితులలో బృహస్పతి, సేనానులలో కుమార స్వామి, సరస్సులలో సాగరము, మహర్షులలో భృగువు, వాక్కులలో ఏకాక్షరమగు ఓంకారము, యజ్ఞములలో జప యజ్ఞము, స్థావరములలో హిమాలయము, వృక్షములలో అశ్వత్థము, దేవర్షులలో నారదుడు, గంధర్వులలో చిత్ర రథుడు, సిద్ధులలో కపిలమని, అశ్వములలో ఉచ్చైశ్రవసను, గజములలో ఐరావతము, నరులలో నరాధిపుడు, ఆయుధము లలో వజ్రము, ధేనువులలో కామధేనువు, ప్రజలలో కంద ర్పుడు, సర్పములలో వాసుకి, నాగములలో అనంతుడు, జలచరములలో వరుణుడు, పితరులలో అర్యముడు, దండధరు లలో యముడు, దైత్యులలో ప్రహ్లాదుడు, గణన మొనరించు

వారిలో కాలము, మృగములలో మృగేంద్రము, పక్షులలో వైనతేయుడు, పవిత్రత కలిగించు వారిలో పవనుడు, శస్త్ర భృతులలో రాముడు, మత్స్యములలో మకరము, నదులలో జాహ్నవి - ఇవి యన్నియు నా స్వరూపములు, నా విభూతులు. సృష్టిస్థితిలయములు నా విభూతులు. విద్యలలో నేను అధ్యాత్మవిద్యను; వాదజల్పవితండములలో నేను వాదమును, అక్షరములలో అకారమును, సమాసములలో ద్వంద్వమును నేను. అక్షయమగు కాలమును నేను. సర్వతోముఖుడయిన ధాతను నేను. ప్రాణహరమగు మృత్యువును నేను. భావి కల్యాణములకు నే నభ్యుదయ హేతువును. సామములలో బృహత్సామము, ఛందస్సులలో గాయత్రి, మాసములలో మార్గశీర్షము, ఋతువులలో వసంతము, ఛలములలో (కపటోపాయములలో) వ్యాతము, తేజస్సులలోని తేజస్సు, జయించువారలోని జయము, కృషిపరులలోని కృషి, సత్త్వవంతులలోని సత్త్వము నేను. నేను వృష్ణులలో వాసుదేవుడను, పాండవులలో ధనంజయుడను, మునులలో వ్యాసుడను కవులలో శుక్రుడను, దండించువారలలోని దండమును, జయేచ్ఛ కలిగినవారిలోని నీతిని, గుహ్యములలో మౌనమును, జ్ఞానవంతులలోని జ్ఞానమును, సర్వ భూతములకు పరికృతిని నేను. చరాచరములగు భూతములలో నేను లేనిదిలేదు. అనంతములగు నా విభూతులలలో నిపుడు కొలదిగనే చెప్పితిని. విభూతియుక్తము, శ్రీమంతము, ఉత్సాహోపేతమునగు ఏయే వస్తువు లోకమున కలదో అదియంతయు నా తేజస్సు

యొక్క అంశముచే అట్లున్నదని గ్రహించుము. ఇన్నిమాట లేల ! ఏకాంశమున ఈ జగమునంతను సర్వభూత స్వరూప మునసే నభివ్యాపించియున్నాను.

విశ్వరూప సందర్శనయోగము (11-అ)

అర్జున:-నన్నను గ్రహించి పరమమును, గుహ్యమును, ఆత్మానాత్మ వివేకవిషయమునగు వాక్యములను నీవు చెప్పుట వలన నా అవివేకము తొలగినది. విస్తరముగ భూతముల యొక్క. ఉత్పత్తి ప్రళయములనుగూర్చి వింటిని. అవ్యయమగు నీ మహాత్మ్యమునుకూడ వింటిని. జ్ఞానైశ్వర్యశక్తి బలవీర్య తేజస్సంపన్నమగు నీ ఐశ్వరమగు రూపమును చూడగోరు చున్నాను. దానిని చూడశక్యమైనయడల అవ్యయమగు నీ ఆత్మను ప్రదర్శింపుము.

కృష్ణ:- శతములుగను, సహస్రములుగను, నానా విధములగను, అనేక వర్ణములుగను, అనేకాకృతులుగనున్న నా రూపమును చూడుము. ఆదిత్యులను, వసువులను, రుద్రులను, అశ్వినులను, మరుత్తులను, నీ విదివరలో చూడనట్టి అనేకములగు ఆశ్చర్యములను చూడుము. జగమంతయు ఏకస్థమై నా శరీరమందున్నది. ఇంకనేమి చూడదలచితివో అవి యన్నియు ఇందున్నవి. నీ ప్రాకృతమగు చక్షువుచే ఈ రూపమును చూచుటకు శక్యముకాదు. కావున నీకు దివ్యచక్షువును ప్రసాదించుచున్నాను.

ఇట్లు పలికి కృష్ణుడు పార్థునకు తనయొక్క ఐశ్వర్యమగు రూపమును చూపెను. అందనేకములగు వక్త్రములు, నయనములు, అద్భుతదర్శనములు, దివ్యాభరణములు, దివ్యములును ఉద్యతములును అగు ఆయుధము లున్నవి. దివ్యగంధానులేపనుడు, సర్వాశ్చర్యమయుడు, అనంతుడు, సర్వతోముఖుడు నగు దేవుని అర్జునుడు కనుగొనెను. ఆకసమందొక్కసారి సహస్రసూర్యులుదయించిన ఎంతటి ప్రకాశముండునో దాని నతిశయించి ఈ మూర్తియొక్క ప్రకాశమున్నది. కృష్ణుని శరీరమున సకలజగమేకస్థమై విభక్తమై కనుబడెను. అర్జునుడు విస్మితుడై గగుర్పాటునొంది కృతాంజలియై ఇట్లు పలికెను.

అర్జునుడు:— నీ దేహమందు సర్వదేవులను, భూతవిశేషసంఘమును, బ్రహ్మను, ఈశుని, ఋషులను, దివ్యోరగములను కనుగొనుచున్నాను. అనేకములగు బాహువులు, ఉదరములు, వక్త్రములు, నేత్రములుకలిగి అనంతరూపుడవై నీవున్నావు. నీయొక్క అంతమును, మధ్యమును, ఆదిని కనుగొనలేకున్నాము. చక్రగదా కిరీటోపేతుడవై, అంతటను ప్రకాశించుచు తేజోరాశివై, దుర్నిరీక్ష్యుడవై, దీప్తమగు సూర్యాగ్నులవలె తేజరిల్లుచున్న నిన్ను కనుగొనుచున్నాను. నీవు ఆక్షరుడవు, పరబ్రహ్మవు, వేదితవ్యుడవు. జగత్తునకు నీవు నిధానము, నీవు అవ్యయుడవు, శాశ్వతమగు ధర్మరక్షకుడవు, సనాతనమగు పురుషుడవని నేను భావించుచున్నాను. ఆది మధ్యాంతరహితుడవు, అనంత వీర్యుడవు, అనంత బాహు

డవు. శశిసూర్యులు నేత్రములుగ కలవాడవు. దీప్తహుతా
శనునివలె నీ వక్త్రమున్నది. స్వతేజస్సుచే విశ్వమును తపింప
జేయుచున్నావు. నీచే పృథి వ్యాకాశములయొక్క అంతరము
(అంతరిక్షము) దిశలు వ్యాప్తములై యున్నవి. అద్భుతమును
ఉగ్రమునగు నీ రూపమును చూచి లోకత్రయము వ్యథ
నొందుచున్నది. ఈ సురసంఘములు నీయందు త్వరగ ప్రవే
శించుచున్నవి. కొందరు భీతులై, ప్రాంజలులై నిన్ను
స్తుతించుచున్నారు. స్వస్తియని పలుకుచు మహర్షి సంఘములు
పుష్కలములగు స్తుతులచే నిన్ను స్తుతించుచున్నారు.
రుద్రులు, ఆదిత్యులు, వసువులు, సాధ్యులు, విశ్వేదేవతలు,
అశ్వినులు, మరుత్తులు, ఊష్మపులు, గంధర్వయక్షాసుర సిద్ధ
సంఘములు విస్మితులై నిన్ను కనుగొనుచున్నారు. బహువక్త్ర
నేత్రాదులు బహుబాహూరుపాదాదులు కలిగిన నీ రూపమును
చూచి లోకములు వ్యథనొందుచున్నవి; నేను వ్యథనొందు
చున్నాను. దీప్తమై అనేకవర్ణమై, దీప్తవిశాలనేత్రమై,
నోరు తెరచుకొని ఆకసమంటుచున్న నీ రూపమును చూచి
వ్యథితుడనై మనోధైర్యము నొందలేకుంటిని. కాలానల
ముతో సమానములైన దంష్ట్రములు కలిగి వివృతములైన నీ
ముఖములను చూచి దిజ్మోహమొందిసుఖమొందలేకున్నాను.
కావున ప్రసన్నుడవుగమ్ము. సర్వక్షత్రియ సంఘములతో ఈ ధృత
రాష్ట్రని పుత్రులను, భీష్మ ద్రోణ కర్ణాదులను, మా పక్ష
మునందున్న యోధులందరును త్వరమాణులై భయానకములు
దంష్ట్రావికృతములునగు నీ వక్త్రములను ప్రవేశించుచున్నారు.

కొందరు నీ దంతమధ్యమున చిక్కుకొని చూర్ణీకృతములగు శిరస్సులను కలిగి కనుబడుచున్నారు. నదులన్నియు సాగరమును పొందుటకు త్వరపడుచున్నట్లు ఈ నరలోక వీరులందరు జ్వలించుచున్న నీ వక్త్రములను ప్రవేశించుచున్నారు. నాశమొందుట కతివేగముతో మిడుత లగ్నిని ప్రవేశించునట్లు లోకములన్నియు నాశ మొందుట కతివేగముగ నీ ముఖములందు ప్రవేశించుచున్నవి. జ్వలించుచున్న ముఖములచే సమస్త లోకములను గ్రసించుచు నీ వాస్వాదించుచుంటివి. నీయొక్క ఉగ్రములగు కాంతులు జగత్తును నిండి ప్రదీపింప చేయుచున్నవి. దేవవర! నీకు నమస్కారము. ఉగ్రరూపుడవగు నీ వెవరవో చెప్పుము. నీ ప్రవృత్తిని నే నెరుగను. నిన్ను నేనెరుగ గోరుచున్నాను.

కృష్ణుఁ:— నేను కాలమును; లోకక్షయకర్తను; లోకములను సంహరించుటకు ప్రవృద్ధుడనై ప్రవర్తించుచున్నాను. నీ శత్రుసైన్యములోని యోధులెవ్వరును శేషించరు. ఈ యుద్ధమున నీవే మిగిలెదవు. కావున నీవు ప్రవృత్తుడవై శత్రువులను జయించి సమృద్ధమగు రాజ్యము ననుభవింపుము.

ఈ శత్రువు లందరు నాచే పూర్వమే హతులైరి. కావున నీవు వారి వధకు నిమిత్తమాత్రుడవు కమ్ము. నాచే హతులైన ద్రోణభీష్మాదులను నీవు చంపవలెను. యుద్ధమొనరించుము, నీకు జయము కలుగును.

అర్జున:- (కృష్ణునకు అనేక పర్యాయములు నమస్కరించి) నీ నామ మహాత్మ్య కీర్తనమువలన జగత్తు హర్షించుచున్నది; అనురక్తమగు చున్నది. రక్షస్సులు భీతులై దిక్కులకు పరుగెత్తుచున్నారు. సిద్ధులు నమస్కరించుచున్నారు. ఇదియంతయు యుక్తముగ నున్నది. నీవు అక్షరుడవు. ఆదికర్తవు. ఆదిదేవుడవు; సదసదూర్ధుడవు; విశ్వమునకు నిధానమవు, నీవు పరంధామముడవు. విశ్వము నీచే వ్యాప్తమై యున్నది. నీవు వేత్తవు వేద్యమవు. వాయువరుణయమచంద్రప్రజాపతి రూపుడవగు నీకు నమస్కారము. నీవు సర్వవ్యాపివి కావున సర్వుడవు. పూర్వదిశను పశ్చిమ దిశనుఅన్ని దిశలను నీకు నమస్కారము. నేను నిన్నెరుగక కృష్ణ! యాదవ! సఖ! అని ప్రమాదమునగాని ప్రణయమునగాని సంబోధించి నందులకు నన్ను క్షమించుము. విహారశయ్యాసన భోజనము లందు, పరోక్షమునగాని ప్రత్యక్షమునగాని, నేను నిన్నవమానించి యుండవచ్చును. క్షమింపుము. సర్వలోకములకు తండ్రివి, పూజ్యుడవు, గురురూపుడవు. నీకు సముడైనవాడు లేడు. నీ కంటె అధికు డెట్లుండును? కాయముచే ప్రణమిల్లి వేడుకొనుచున్నాను, తండ్రి కొడుకును, సఖుడు సఖుని, ప్రియుడు ప్రియును క్షమించినట్లు నన్ను నీవు క్షమించుము. అదృష్టపూర్వమగు నీ రూపమును చూచి హృషితుడనైతిని. కాని భయముచే మనస్సు వ్యథితమైయున్నది. కిరీటివై, గదాచక్రహస్తములు కలిగిన చతుర్భుజ రూపమున నిన్ను నేను చూడగోరుచున్నాను;

కృష్ణ:- నీ యందు ప్రసన్నుడనై, ఇదివర కెవరెరుగ నట్టి తేజోమయమగు విశ్వరూపమును, ఆత్మయోగముచే నీకు చూపించితిని. ఇట్టి రూపము వేదయజ్ఞాధ్యయన దాన క్రియా తపస్సు లొనరించిన వారిచే కూడ చూడ శక్యము గాదు. నీ కొక్కనికే ఈ దర్శనభాగ్యము కలిగినది. ఘోర మగు ఈ రూపమును చూచి నీవు వ్యథనొంద వలదు; చిత్త మోహము నొందవలదు. ఇదిగో ఈ రూపమును చూడుము.

అని భగవానుడు పలికి సౌమ్య శరీరమును ధరించి అర్జునుని ఊరడిల్ల జేసెను.

అర్జున:- సౌమ్యమగు నీయొక్క మానుషరూపమును చూచి ప్రసన్న చేతస్కుడనై స్వస్వభావము నొందితిని.

కృష్ణ:- నీవు చూచినట్టి రూపమును దేవతలు నిత్యము దర్శింప కోరుదురు. కాని ఈ రూపము దుర్దర్శము; తపోవేదయజ్ఞ దానాది సాధనములచే నీవు చూచినట్టి రూపమును చూచుటకు సాధ్యముకాదు. అనన్యులగు భక్తులో ఇట్టి రూపమును దర్శించుటకు, తెలుసుకొనుటకు, ప్రవేశించుటకు శక్యమగును. నా కొరకు కర్మములను చేయుచు నా భక్తులై, సంగవర్జితులై సర్వభూతములందు నిర్వైరులై యున్నవారు ననున్ను పొందుదురు.

భక్తియోగము (12 అ.)

అర్జున:- విశ్వరూపుడవగు నిన్ను సతత ముపాసించు భక్తుల (సగుణోపాసకుల)లోను, సర్వకర్మములను సంన్యసించి

అక్షరమును బ్రహ్మమును నుపాసించువారి (నిర్గుణోపాసకు)
లోను ఎవరు విశేషముగ యోగవేత్తలు ?

శ్రీకృష్ణుడు:- నాయందు మనస్సునుంచి, అత్యంతశ్రద్ధతో
ననున్నుపాసించు భక్తులు శ్రేష్ఠులగు యోగులు. అనిర్దేశ్యము,
అవ్యక్తము, సర్వగతము, కూటస్థము, అచలమునగు అక్షర
మును సమబుద్ధులై, జితేంద్రియులై, సర్వభూతహితరతులై
ననున్ను ఉపాసించు వారు ననున్ను పొందుదురు. అవ్యక్తుడనగు
నాయుం దాసక్తి కలిగి నిర్గుణోపాసన మొనరించుటలో క్లేశ
మెక్కువ ఉన్నది. ఇట్టి జ్ఞానమార్గ మవలంబించినవారు
దేహాభిమానమును వదులవలెను. ఇది చాలకష్టమైనపని.
(కేవల భక్తులకు దేహాభిమానముండును) సర్వకర్మపరిత్యాగ
మొనరించి మత్పరులై నాయందు చేతము నుంచి అనన్య
యోగమున ననున్ను ధ్యానించుచు ఉపాసించు వారిని నేను
మృత్యుసంసార సాగరమునుండి త్వరగ సముద్ధరింతును.
కావున నాయందు మనోబుద్ధుల నుంచుము. పిమ్మట నీవు
నాలో నివసించెదవు. ఒక్కసారిగ నాయుంను నిచిత్త
మును స్థిరముగ నిలేపించలేని యెడల మరల మరల అభ్యా
సించి ననున్ను పొందుటకు ప్రయత్నించుము. అభ్యాసము
చేయుటకూడ నిను చేతగాని యెడల ఈశ్వరార్పణ బుద్ధితో
(కర్తృత్వాభిమానము లేకుండ) కర్మలను నొనరించుము.
ఇట్లొనరించు చుండిన సిద్ధిని పొందగలవు. ఈ పనికూడ నిను
చేయుశక్తిలేని యెడల యిప్పుడుము సాధ్యమైంది కర్తృ
త్వాభిమాన మున్నను చేయుచున్న కర్మములను నాయుందు

సంన్యసించి చేయుము. యతచిత్తుడవై సర్వకర్మఫలమును త్యజించుము. అవివేకపూర్వకమగు అభ్యాసముకంటె జ్ఞానము శ్రేయము; జ్ఞానముకంటె జ్ఞానపూర్వకమగు ధ్యానము శ్రేయము. జ్ఞానవంతుల ధ్యానముకంటె కర్మఫలత్యాగము గొప్పది. కర్మఫలత్యాగము వలన వెంటనే శాంతికలుగును. సర్వభూతములందు ద్వేషము లేకుండ కరుణతో మైత్రితో నుండి సమదుఃఖసుఖుడై నిర్మముడై నిరహంకారుడై క్షమా వంతుడై సంతతము సంతుష్టుడై యోగియై నాయందు మనో బుద్ధులు నర్పించిన నా భక్తుడు నాకు ప్రియుడు. ఎవరిని చూచి లోకము ఉద్వేగ మొందదో, లోకమును చూచి ఎవడు ఉద్వేగ మొందదో హర్షామర్ష భయోద్వేగములనుండి ఎవడు ముక్తుడో అట్టివాడు నాకు ప్రియుడు. అనపేక్షుడై శుచియై సమర్థుడై ఉదాసీనుడై సర్వారంభ పరిత్యాగియై వ్యథనొంద కుండ నున్న నా భక్తుడు నాకు ప్రియుడు. శత్రుమిత్రు లందు మానావమానములందు సుఖదుఃఖాది ద్వంద్వము లందు నిందాస్తుతులందు సముడై సంగవిసర్జితుడై లభ్యమగు దానితో సంతుష్టుడై, అనికేతనుడన్నై, నా భక్తుడై యున్న వాడు నాకు ప్రియుడు. ధర్మ్యము, అమృతమునగు ఈ మార్గము నెవ డవలంబించునో అట్టి శ్రద్ధానుడైన నా భక్తుడు నా కత్యంత ప్రియుడు.

క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము (13 అ)

కృష్ణ:- శరీరము క్షేత్రము; దీని నెరిగినవాడు క్షేత్ర జ్ఞుడు. సర్వక్షేత్రములందున్న క్షేత్రజ్ఞుడను నేను. జ్ఞాన

మనగ క్షేత్రక్షేత్రజ్ఞ విభాగమేనని నా అభిప్రాయము. క్షేత్రమేదియో, ఎట్టిదో, ఎట్టి వికారము నొందునో, దాని నుండి ఎట్టి కార్యావశేషము కలుగునో, క్షేత్రజ్ఞు డెవడో, ఎట్టి ప్రభావము కలవాడో సంగ్రహముగ చెప్పెదను, ఈ రెండిటిని గురించి యుక్తియుక్తముగనిశ్చయముతో ఋషులు చెప్పిరి. వేదములు చెప్పినవి. బ్రహ్మసూత్రములు చెప్పినవి. సూక్ష్మభూతము లైదు స్థూలభూతము లైదు ఇంద్రియములు పది, మనోబుద్ధ్యహంకారములు మూడు, ప్రకృతి ఒకటి, మొత్తము సాంఖ్యులు చెప్పినవి 24 తత్త్వములు. ఇచ్ఛాద్వేష సుఖదుఃఖములు, దేహాదిక్రియల సంఘాతము, చేతన (అంతఃకరణవృత్తి), ధృతి (దేహాదిక్రియలను ధరించునట్టిది) ఇవి యన్నియు మహదాది వికారములతో కలసి క్షేత్రమన బడుచున్నవి, అమానిత్వము, అదంభిత్వము, అహింస, క్షాంతి, ఆర్జవము, ఆచార్యోపసేవనము, శౌచము, స్థైర్యము, ఆత్మవినిగ్రహము, ఇంద్రియార్థములందు వైరాగ్యము, అనహంకారము, జన్మమృత్యు జరావ్యాధి దుఃఖములందు దోషదర్శనము, విషయములందు అసక్తి, పుత్రదార గృహాదులందు అనభిష్వంగము, ఇష్టానిష్టములందు నిత్యము సమచిత్తత్వము, అనన్యయోగమున నాయందు అవ్యభిచారిణియగు భక్తి, ఏకాంతప్రదేశమందుండుట, ప్రాకృత జనసమూహమందు అరతి, నిత్య మధ్యాత్మజ్ఞానము కలిగియుండుట, తత్త్వజ్ఞానార్థదర్శనము (మోక్షమందు ఆలోచన) ఇవి జ్ఞానమని చెప్పబడుచున్నవి. వీనికి

విరుద్ధమైనది అజ్ఞానము; దీనిని తెలుసుకొనిన అమృతత్వ మొందుదురో అట్టి జ్ఞేయమును (బ్రహ్మమును) కూడ చెప్పెదను. అది అనాదియగు పరబ్రహ్మము, దీనిని సత్ అనికాని అసత్ అని గాని చెప్పుటకు వీలు లేదు. సకలముఁగు పాణి పాదములు, అక్షి శిరశ్శ్రుతి ముఖములు అనునట్టి ఉపాధులందు అనగ అందరి యొక్క దేహావయవములను ఉపాధులం దుండి సర్వమావరించి క్షేత్రజ్ఞు డుండెనని భావించుటచే బ్రహ్మమునకు సత్త్వము (అస్తిత్వము) కలిగినట్లు కనుబడుచున్నది. కాని ఆత్మ నిక్కముగ ఉపాధి రహితము; సర్వేంద్రియ వివర్జితము, సర్వేంద్రియగుణాభాసము (అనగ అంతఃకరణోపాధి ద్వారమున ఇంద్రియముల నుపాధిగ కలది, సాక్షాత్తుగ కాదు), అసక్తము, సర్వభృత్తు, నిర్గుణము, సుఖభోక్త, భూతముల యొక్క బహిరంతఃపదేశములం దుండునట్టిది, అచరము, చరము, సూక్ష్మమగుటవలన అవిజ్ఞేయము, దూరముగను దగ్గరను కూడ నుండునట్టిది, భూతములం దవిభక్తమై యుండి విభక్తముగ కనుపించునట్టిది, భూతభర్త, ప్రళయమున గ్రసించునట్టిది. ఉత్పత్తికాలమున ప్రభవించునట్టిది,సూర్యాదిజ్యోతిస్సులయొక్క జ్యోతి,తమస్సున కావల నుండునట్టిది, జ్ఞాన జ్ఞేయ (బ్రహ్మ) జ్ఞానగమ్య (ఫల) రూపమున సర్వహృదయములలో దుండునట్టిది.

నీకీ విధమున క్షేత్రమును, జ్ఞానమును, జ్ఞేయమును గురించి చెప్పితిని.వీనిని తెలుసుకొని నా భక్తుడు మదాభావము నొందును. ప్రకృతి పురుషులు అది రహితులు. వికారములు

గుణములును ప్రకృతినుండి కలుగుచున్నది. కార్య (శరీర) కరణ (గుణ) కర్తృత్వమునకు కారణము ప్రకృతి. సుఖదుఃఖముల భోక్తృత్వమునకు కారణము జీవుడు. ప్రకృతిస్థుడైన పురుషుడు ప్రకృతిజలన కలుగుచున్న గుణములను పొందును. గుణములంచు సక్తియే జీవుడు సదసద్జన్మముల నొందుటకు కారణము. దేహమందున్న పురుషుడే ఉపద్రష్టయు అనుమంతయు (అనుమతించువాడు) భర్తయు భోక్తయు పరమాత్మయు అని చెప్పబడెను,

ఇట్లు పురుషుని, గుణసహితమగు ప్రకృతిని తెలుసు కొనినవాడు ఎట్లు ప్రవర్తించుచున్నను. మరల జన్మ మొందడు. కొందరు ధ్యానముచే బుద్ధియం దాత్మను ఆత్మచే కనుగొనుదురు, (ధ్యాన మనగ శబ్దాది విషయములను శ్రోత్రాదికరణములనుండి ఉపసంహరించి మనస్సును ప్రత్యగాత్మయం దుపసంహరించి ఏకాగ్ర చింతన మొనరించుట); మరికొందరు సాంఖ్యయోగమున కనుగొనుదురు. (సాంఖ్య మనగ సత్త్వాదిగుణములు దృశ్యములనియు ఆత్మ వాని కంటె భిన్నమైనదనియు చింతించుట). ఇంక కొందరు కర్మ యోగమున కనుగొనుదురు. (ఈశ్వరార్పణబుద్ధితో కర్మాచరణము కర్మయోగము). ఈ ముగ్గురు కాక ఇంక ఇతరు లున్నారు. వారు గురుముఖమున 'ఇట్లు చింతించవలె న'ని ఉపదేశ మొంది ఉపాసన చేయుదురు. వీరుకూడ మృత్యుయుక్తమగు సంసారమునుండి తరింతురు. స్థావరజంగమాది వస్తువు లన్నియు క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగము వలన

పుట్టుచున్నవి. సర్వభూతములందు సముగ ఉన్న పరమేశ్వరుడు సర్వభూతములు నశించినను నశించడని కనుగొనినవాడే నిక్కముగ తెలుసుకొనినవాడు. సర్వత్ర సర్వభూతములందు సమముగ ఈశ్వరుడుండునని కనుగొనినవాడు స్వాత్మను చేసి స్వాత్మను హింసించుకొనడు. అట్టివాడు పరాగతిని పొందును. కర్మము లన్నియు ప్రకృతి వలననే చేయబడుచున్నవని కనుగొనినవాడు అకర్తయగు క్షేత్రజ్ఞుని, ఆత్మను తెలుసుకొనెను. పృథగ్భావము నొందిన భూతము లన్నియు ఏకమగు ఆత్మయందున్నట్లును దానినుండి విస్తరించినట్లును కనుగొనినవాడు బ్రహ్మమగును,

అనాదిత్వముచే నిర్గుణత్వముచే ఈ పరమాత్మ అవ్యయుడు, శరీరస్థుడై యున్నను కర్మములను చేసినవాడు కాడు; కర్మములు (ఫలములు) వాని కంటవు. సర్వగతమగు ఆకాశము సర్వత్ర ఉన్నను అతి సూక్ష్మమగుటవలన ఏ దానితో సంబద్ధమై యుండదు సర్వదేహస్థుడైన ఆత్మ దానితో సంబద్ధమై యుండడు. ఒక్కడైన సూర్యుడు లోకమునంతను ప్రకాశింపజేయునట్లు క్షేత్రజ్ఞుడు సర్వక్షేత్రములను ప్రకాశింపజేయును. జ్ఞాన చక్షుస్సుచే క్షేత్రమునకు క్షేత్రజ్ఞునకున్న భేదము తెరిగినవారు, ప్రకృతినుండి మోక్షము నొందు రట్లో తెలుసుకొనిన వారును పరమప్రాప్యమును పొందుదురు.

గుణత్రయ విభాగయోగము (14. అ.)

కృష్ణుడు:- ఏ జ్ఞానమును కలిగి మునులు సిద్ధిని పొందిరో అట్టి ఉత్తమ జ్ఞానమును నీకు మరల బోధించెదను. ఇట్టి జ్ఞాన

సాధనము నాశనియించినయెడల నాయొక్క సాధర్మ్యమును అనగ యత్స్వామోపర్మ్యమును పొందుదుగు; సృష్టికాలమున ఎకల జనించను; ప్రళయమున స్థితినొందను; త్రిగుణాత్మకమగు నాయొక్క ప్రకృతి సర్వభూతములకు కారణము. దీనిని మహత్తు, బ్రహ్మ అని చెప్పుదురు. దీని గర్భమందు, హిరణ్యగర్భుని జన్మమునకై, నేను బీజమునుంచెదను. (అనగ ఈశ్వరుడు క్షేత్రజ్ఞునకు క్షేత్రమును సంయోజించును). హిరణ్యగర్భోత్పత్తి ద్వారమున సర్వభూతములయొక్క ఉత్పత్తి కలుగును. దేవపితృ మనుష్యపశ్వాది సర్వయోనులందు సంభవించినట్టి మూర్తులకు మహాత్తు అనెడి బ్రహ్మ కారణమైయున్నది. నేను బీజప్రదుడగు తండ్రిని. ప్రకృతి వలన కలిగెడి సత్త్వరజస్తమో గుణములు దేహమందు దేహిని బంధించును. సత్త్వగుణము నిర్మలమగుటచే ప్రకాశకము, ఉపద్రవరహితము; ఇది ఆత్మయందు సుఖసంగమును జ్ఞానసంగమును కలుగజేయును. 'నేను సుఖిని' అని చెప్పినప్రుడు సుఖము విషయము, ఆత్మవిషయి, నిర్గుణమగు ఆత్మయందు గుణములులేవు. కాని సత్త్వగుణము విషయభూతమగు సుఖమును విషయి యగు ఆత్మయం దారోపించి, అనుకూలమగు బంధమును కలుగజేయును. రజోగుణము, గైరికాది ధాతువులవలె, రాగాత్మకము. ఇది తృష్ణవలన ఆసంగము (ఆసక్తి) వలన కలుగును. ఈ గుణము కర్మసంగమును కల్పించి దేహిని బంధించును, తమోగుణము అజ్ఞానమువలన కలుగును. ఇది దేహిని మోహింపజేయును,

ప్రమాదాలస్య నిద్రలచే దేహిని బంధించును. సత్త్వము సుఖమందు, రజస్సు కర్మమందు ఆసక్తిని కల్పించును. తమస్సు జ్ఞానము నావరించి ప్రమాదమందు అనగ కర్తవ్యములను చేయకుండుటయందు ఆసక్తిని కల్పించును. రజస్తమనస్సులను తోసివేసి సత్త్వము వృద్ధిచెందును. రజస్సత్త్వములను తోసివేసి తమస్సు వృద్ధిచెందును. దేహమందలి శ్రోత్రాది సర్వ ద్వారములందు బుద్ధి వృత్తిచే ప్రకాశము కలుగును. ఇదియే జ్ఞానము. ఇట్టి జ్ఞానప్రకాశము కలిగినపుడు సత్త్వగుణము ప్రవర్తించుచున్నదని తెలుసుకొనవలెను. లోభము, ప్రవృత్తి, కర్మారంభము, అశాంతి, స్పృహ (కోరిక)- ఇవి రజోగుణవృద్ధిచే కలుగును.అప్రకాశము, అప్రవృత్తి, ప్రమాదము, మోహము - ఇవి తమోగుణవృద్ధిచే కలుగును. సత్త్వగుణము ప్రవృద్ధముగ నున్నపుడు మరణించినవాడు అమలములగు ఉత్తమ వేత్తలయొక్క లోకములను పొందును, రజోగుణము ప్రవృద్ధముగ నున్నపుడు మరణించినవాడు కర్మసక్తులందు జనించును.తమోగుణము ప్రవృద్ధముగ నున్నపుడు మరణించినవాడు మూఢయోనులందు, పశ్వాదియోనులందు, పుట్టును. సాత్త్వికకర్మమువలన నిర్మలఫలము, రాజసకర్మములవలన దుఃఖఫలము, తామసకర్మములవలన అజ్ఞానఫలము కలుగును. సత్త్వమువలన జ్ఞానము, రజస్సువలన లోభము, తమస్సువలన అజ్ఞాన ప్రమాదమోహాశ్రులు కలుగును. సత్త్వస్థితులు ఊర్ధ్వములగు దేవలోకమునకు పోయెదరు; రాజసులు మధ్యమమగు మనుష్యలోకము కొందురు;

తామసులు అధోగతిని, పశ్వాదిజన్మముల.నొందుదురు. గుణ
ములకంటె మరియొకకర్త లేడని తెలుసుకొనిన విద్వాంసుడు
గుణములకంటె పరముడైయున్న సాక్షీరూపుని తెలుసుకొని
నా భావమును పొందును. దేహసముద్భవములైన త్రిగుణము
లను దేహి అతిక్రమించిన యడల జన్మమృత్యుజరా దుఃఖ
విముక్తుడై అమృతత్వము నొందును,

అర్జునః- గుణత్రయాతీతు డెట్లుండును? ఎట్టి ఆచా
రము కలవాడైయుండును? గుణత్రయము నతిక్రమించు
టెట్లు?

కృష్ణః- సత్త్వకార్యమగు ప్రకాశమును, రజఃకార్య
మగు ప్రవృత్తిని, తమఃకార్యమగు మోహమును గుణత్ర
యాతీతు డద్వేషించడు. అట్టి కార్యములు వానికి సంభ
వించిన అవి ఆయా గుణములచే కలిగినవనియు స్వస్వరూప
భ్రంశము నాపాదించుచున్నవనియు భావించును. అట్టివి
నివృత్తములైన యడల వానిని కాంక్షించడు. ఉదాసీనుని
వలె ఆసీనుడై గుణాతీతుడు గుణములచే చలించక కార్యకరణ
వికారాకార పరిణామములగు గుణములు గుణములందు ప్రవ
ర్తించుచున్నవని భావించి స్వస్వరూపావస్థితుడై యుండును.
సమ దుఃఖసుఖుడై, స్వస్థుడై, సమలోష్టాశ్మకాంచనుడై,
తుల్యప్రియుడు ఒ ప్రియుడై, తుల్యనిందాస్తుతియై, ధీరుడై,
మానావ మానములందు సముడై, శత్రుమిత్రములందు
తుల్యుడై సర్వారంభ పరి త్యాగియై యున్నవాడు గుణా

తీతుడు. అవ్యభిచారమైన భక్తియోగముచే కమ్ము పీవించు వాడుకూడ గుణత్రయము నతిక్రమించి బ్రహ్మభూతుడగును. నే నెవరి వనగ అమృతమును, శాశ్వతమును, జ్ఞానయోగ ధర్మప్రాప్యమును, ఆనందరూపమువగు బ్రహ్మమున కాధార భూతుడను.

పురుషోత్తమ ప్రాప్తియోగము (15. అ.)

సంసార మనెడి అవ్యయమైన అశ్వత్థ వృక్షము ఊర్ధ్వ మూలము గలది.(అనగ ఊర్ధ్వమున ఉన్న బ్రహ్మము సంసార వృక్షమునకు మూలము., శాఖలు అధోభాగమందున్నవి. (మహదహంకారాదులు శాఖలు). ఈ వృక్షముయొక్క పర్ణ ములే ఛందస్సులు (వేదములు; ధర్మా ధర్మాది ఫలములను ప్రతిపాదించి ఈ వృక్షమును కాపాడుచున్నందున అవి పర్ణ ములు); ఉత్తర క్షణమున ఉండునో లేదో తెలియదు కావున ఈ సంసార వృక్షమున కశ్వత్థ మనిపేరు. ఈ వృక్షముయొక్క శాఖలు గుణపరివృద్ధములై క్రిందనుపైననువ్యాపించియుండును; అనగ మనుష్య జన్మముకంటె క్రిందివి పైవి అగు జన్మము లను జ్ఞానకర్మఫలముల ననుసరించి జీవులు పొందుదురు. ఈ శాఖలకు విషయములు (శబ్దాదులు) ప్రవాళముల(చిగుళ్ళ) వలె నున్నవి. మనుష్యులయొక్క రాగద్వేషాది వాసనలు ధర్మాధర్మ ప్రవృత్తి కారణములై సంసారవృక్షమునకు అవాంతర (ఆప)ధాన) మూలములు. ఇవి కర్మానుబంధమును కలిగించునట్టివి. వర్ణించినట్లుగ ఈ సంసారవృక్షముయొక్క

రూపము లభ్యముకాదు. దీనికి ఆది మధ్యాంతములు లేవు. బాగుగ పెరిగి వేరు పాతుకొనియున్న ఈ అశ్వత్థవృక్షమును అసంగమను శస్త్రముచే బాగుగ ఛేదించి పరమపదము నన్వేషింపవలెను. పరమపదమును పొందినవారు మరల తిరిగి రారు. ఆద్యుడగునట్టి పరమపురుషుని వలన, ఇంద్రజాలికుని వలన మాయ లుత్పన్నమైనట్లు, పురాణమగు ఈ సంసార వృక్షము కలిగినది. మానమోహ వర్జితులు, జితసంగ దోషులు, అధ్యాత్మనిత్యులు, వినివృత్త కాములు, ద్వంద్వవి ముక్తులు అవ్యయమను పదమును పొందుదురు. అపునరా వృత్తి నిచ్చునట్టి నాయొక్క పరంధామమును సూర్యుడుగాని, చంద్రుడుగాని, పావకుడును ప్రకాశింప చేయలేడు. సంసార మందు కర్తగాను భోక్తగాను ప్రసిద్ధినొందిన జీవుడు నా యొక్క అంశమే.(జలమందు ప్రతిఫలించు సూర్యుడు జలము లేనపుడు సూర్యుని పొందునట్లుగ ఆత్మయొక్క ప్రతిబింబ మగు జీవుడు సంసార విచ్ఛిత్తి నొందినపుడు అపునరావృత్తి నొందును.) ప్రకృతిస్థితములగు ఇంద్రియములు మనస్సు జీవుని ఈడ్చుకొనిపోవును; జీవుడొక శరీరమును విడచి మరి యొక శరీరమునకు పోవునపుడు, వాయువు పుష్పాది గంధము లను గ్రహించునట్లుగ, మనస్సును, పంచేంద్రియములను గ్రహించి పోవును. శ్రోత్రమును, చక్షుస్సును, స్పర్శనమును, రసనమును, ఘ్రాణమును మనస్సును అధిష్ఠించి ఈశ్వరుడు (జీవుడు) విషయములను సేవించును; పూర్వదేహమును విడ చుచున్న వానినిగాని, నూతన దేహమును స్వీకరించుచున్న

వాని నిగాని, శబ్దాది విషయముల ననుభవించుచున్నవానిని గాని, సుఖదుఃఖాది గుణాన్వితునిగాని విషయభోగావిష్టచేతస్కులు కనుగొనలేరు; జ్ఞానచక్షువులు మాత్రమే కనుగొనగలరు. ప్రయత్న మొనరించిన, సమాహితచిత్తులైన యోగులు స్వబుద్ధియం దవస్థితుడై యున్నవానిని కనుగొనజాలరు. అసంస్కృతాత్మలు ప్రయత్నించినను కనుగొనలేరు. అఖిల జగమును భాసింపజేయునట్టి ఆదిత్య చంద్రాదులయొక్క తేజస్సును నా తేజస్సని గుర్తెరుగ వలెను. నేను భూమియందుండి ఓజస్సునే భూతములను ధరించుచున్నాను. రసాత్మకమగు సోముడనై వ్రీహ్యాద్యోషధులకు పుష్టినిచ్చుచున్నాను. అగ్నినై ప్రాణుల దేహముల నాశ్రయించి ప్రాణాపాన సమాయుక్తుడనై భోజ్యభక్ష్య చోష్య లేహ్యములను పచన మొనరించుచున్నాను. అందరి హృదయములందు అనగ బుద్ధియందు నేనున్నాను. నావలన స్మృతిజ్ఞానములు కలుగుటయు పోవుటయు జరుగుచున్నది. వేదసామాన్యమున నన్నెరుగ వలెను. వేదాంతకర్తను వేదాంత భోక్తను నేనే. క్షరుడు అక్షరుడని రాశీకృతులగు పురుషులిద్దరు కలరు. సర్వభూతములు క్షరశబ్ద వాచ్యములు, కూటస్థుడక్షరుడు; వీరికంటె అన్యుడు– పురుషోత్తముడు కలడు; అతడు పరమాత్మ. ఈశ్వరుడు, లోకత్రయము నావేశించి భరించునట్టివాడు. క్షరమును (అశ్వత్థమను పేరుగల సంసార వృక్షమును), అక్షరమును (సంసార వృక్షమునకు బీజ భూతుడగువానిని) అతిక్రమించి నేనుండుటచే పురుషోత్తముడనని లోక వేదములందు

ప్రసిద్ధి నొందితిని. అసమూఢుడై యథోక్తముగ 'అయ మహమస్మి' అని నన్ను గుర్తెరింగినవాడు సర్వవేత్త, సర్వభావ ములతో నన్ను భజించిన వాడగును. ఇట్లు గుహ్యతమమగు శాస్త్రము నుపదేశించితిని. దీనిని తెలుసుకొనినవాడు బుద్ధి మంతుడు, కృతకృత్యుడు.

దైవాసుర సంపద్విభాగయోగము (16. అ)

కృష్ణ:- అభయము, అంతఃకరణ శుద్ధి, జ్ఞాన యోగ వ్యవస్థితి (జ్ఞానమనగ ఆచార్యునివలన ఆత్మాది పదార్థము లను తెలుసుకొనుట; యోగమనగ తెలుసుకొనిన దానిని ఏకాగ్రతనొంది అనుభవములోనికి తెచ్చుకొనుట), దానము, దమము, యజ్ఞము, స్వాధ్యాయము, తపము, ఆర్జవము, అహింస, సత్యము, అక్రోధము, త్యాగము, శాంతి, అపైశునము, భూతదయ, ఇంద్రియ చాపల్య రాహిత్యము, మార్దవము, లజ్జ, అచాపలము, తేజస్సు, ఓము, ధృతి, శౌచము, అద్రోహము, నాతిమానితా (తానెక్కువ వాడనని భావించ కుండుట)- ఇవి దైవసంపదకలిగి పుట్టినవారి లక్షణములు.

దంభము, దర్పము, అతిమానము, క్రోధము, పారుష్యము, అజ్ఞానము - ఇవి ఆసురసంపదతో పుట్టినవారి లక్షణములు.

దైవసంపదచే విమోక్షము, ఆసురసంపదచే బంధము కలుగును. నీవు దైవసంపదతో పుట్టియుంటివి; కావున శోకింప

కలదు. దైవసర్గమని ఆసురసర్గమని ఈ లోకమున భూతసృష్టి రెండు విధములుగ కలదు. ఆసురసర్గమున నేదియో చెప్పెదను వినుము. పురుషార్థసాధనములందు ప్రవృత్తిని, అనర్థహేతు సాధనములనుండి నివృత్తిని ఆసుర్జనులు లెరుగరు. వారియందు శౌచము, ఆచారము సత్యమును ఉండవు. అట్టివారు జగత్తు అనీశ్వరమనియు నిష్కారణుడగు ఈశ్వరుడు లేడనియు), అసత్యమనియు, ధర్మాధర్మములం దవిశ్వాసముగలదనియు, స్త్రీ పురుషసంయోగమున కలిగినదనియు, కామహేతుకమనియు చెప్పుదురు. అల్పబుద్ధులై నష్టాత్మలై క్రూరకర్ములై వీరు ఇట్టి దృష్టి నవలంబించి కూ(ప్రకర్ములై జగము నాశనమొందుటకై జగమునకు శత్రువులై పుట్టుదురు. ఇట్టివారు దుష్కరమగు కామము నాశ్రయించి దంభమాన మదాన్వితులై మోహముచే అశుభ నిశ్చయముల నవలంబించి అశుచివ్రతులై ప్రవర్తింతురు. మరణించు వరకు అపరిమితమగు విషయచింత కలిగి కామోపభోగమే శ్రేష్ఠమని నిశ్చయము కలవారై ఆశాపాశశతములచే బద్ధులై కామక్రోధ పరాయణులై కామభోగము కొరకు అన్యాయ్యముగ ధనమార్జింప జూతురు. "ఈ దినమున నా కిదికలదు, మరియొక మనోరథమును తరువాత పొందెదను. ఇప్పుడీ ధన మున్నది; పై సంవత్సరమింత రాగలదు. ధనికుడ నయ్యెదను. నా శత్రువగు వీనిని చంపితిని. ఇతర శత్రువులనుకూడ చంపెదను. నేను ఈశ్వరుడను, భోగిని, సిద్ధుడను, బలవంతుడను, సుఖి, ధనికుడను; మంచి వంశమున పుట్టినవాడను, నావంటివాడు మరియొకడు లేడు.

నేను యజ్ఞములను చేయుదును, దానముల నిత్తును, సంతోషింతును"; ఇట్టి అభిప్రాయములు కలిగి జ్ఞానభ్రష్టులై, భ్రాంతచిత్తులై, మోహితులై కామభోగప్రసక్తులై అసుర జనులు అశుచియగు నరకమున బడుదురు.

మరియు ఆత్మసంభావన మొనరించుకొనుచు, స్తబ్ధులై ధనమాన మదాన్వితులై ఆసురజనులు దంభముతో అవిధి పూర్వకముగ నామయజ్ఞములచే యజింతురు. ఇట్టివారు అహంకార బల దర్ప కామ క్రోధముల నవలంబించి తమ లోను, ఇతరులలోను, ఉన్న నన్ను- పరమాత్మను-ద్వేషించు చుందురు. క్రూరులు, నరాధములగు ఈ సాధుద్వేషులను అశుభములగు ఆసుర యోనులందు (వ్యాఘ్రసింహాదియోనులందు)పడవేయుచుందును;ఇట్లాసుర జన్మమునుపొంది మూఢులై ఇంకను అధోగతి నొందుదురు. నరకమునకు ద్వారములు మూడున్నవి. అవి కామ క్రోధ లోభములు.అవి ఆత్మవినాశకరములు కావున వానిని వర్జించవలెను.ఈ మూడు తమోద్వారములచే విముక్తుడైనవాడు ఆత్మ శ్రేయస్సును కల్పించుకొనును: పరమ ప్రాప్యమును పొందును. విధినిషేధ రూపమైన శాస్త్రవిధిని ఉల్లంఘించి వర్తించువాడు సిద్ధిని పొందడు; పరమ ప్రాప్యమును పొందడు. కార్యాకార్యవ్యవస్థితియందు శాస్త్రము ప్రమాణము. శాస్త్రమిట్లు చెప్పినదో తెలుసుకొని కర్మములను నీ వొనరించవలెను.

శ్రద్ధాత్రయ విభాగము (17. అ.)

అర్జున- శాస్త్ర విధిని విడచియు శ్రద్ధాన్వితులై యజిం చువారు సత్త్వ రజస్తమస్సులలో దేనిని పొందుదురు?

కృష్ణ-సాత్త్వికము రాజసము, తామసము, అని స్వభావ జాతముగ శ్రద్ధ మూడువిధములుగ నున్నది. అంతఃకరణ ప్రవృత్తి ననుసరించి శ్రద్ధయుండును. సాత్త్విక శ్రద్ధకలవాడు సాత్త్వికుడ, రాజస శ్రద్ధకలవాడు రాజసుడు, తామస శ్రద్ధ కలవాడు తామసుడు. సాత్త్వికులు దేవతలను, రాజసులు యక్షరాక్షసులను, తామసులు భూతప్రేత గణములను పూజిం తురు. శాస్త్ర విహితముగానట్టి ఘోరతప మాచరించుచు, దంభాహంకార సంయుక్తులై, కామరాగ బలాన్వితులై శరీర మందలి ఇంద్రియ సముదాయమును, శరీరాంతర్భాగ మం దున్న ననుష్ఠి కృశింపజేయుచు (అనగ ఈశ్వర శాసనోల్లంఘ రూపమగు ఈశ్వర కర్మనము చేయుచు) ప్రవర్తించువారు అసుర నిశ్చయము కలవారు.

ఆహారము, తపము, యజ్ఞము, దానము- ఇవి ఒక్కొ క్కటి త్రిప్రకారములుగ నున్నది. ఆయుస్సత్త్వ బలారోగ్య సుఖప్రీతి వివర్ధనములు, రసోపేతములు, స్నిగ్ధములు (నూనె లము కలవి) స్థిరములు, హృద్యములగు ఆహారములు సాత్త్విక ప్రియములు. అత్యంత కట్వామ్లలవణోష్ణ తీక్ష్ణరూక్ష విదాహులగు ఆహారములు దుఃఖశోకామయ ప్రదములు;అవి రాజసుల కిష్టమైనవి.

అపక్వములు, గతరసములు (నిర్వీర్యములు) దుర్గంధ యుక్తములు, వండిన తరువాత ఒకరాత్రి నిలువ ఉన్నవి, ఉచ్ఛిష్టములు, అమేధ్యములు (యజ్ఞార్హము కానివి) అగు ఆహారములు తామసపీయములు; ఫలాకాంక్ష లేకుండ, శాస్త్రము చెప్పినందువలన యజ్ఞ మొనరించవలయునని మనస్సును సమాధానపరచుకొని యజించినపు డది సాత్త్విక యజ్ఞమగును. ఫలార్థియై దంభముతో యజించినయెడల అది రాజస యజ్ఞ మగును. విధిహీనము, అన్నదానరహితము, మంత్రహీనము, అదక్షిణము, శ్రద్ధాదిరహితమునగు యజ్ఞము తామస యజ్ఞము.

దేవద్విజగురు ప్రాజ్ఞ పూజనము, శౌచము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అహింస - ఇవి శారీరక తపస్సు అనిచెప్ప బడుచున్నవి. అనుద్వేగకరములు సత్యములు ప్రియములు హితములగు వాక్యములు పలుకుట, స్వాధ్యాయాభ్యసనము- ఇవి వాఙ్మయమైన తపస్సు అని చెప్పబడినవి. మనఃప్రసాదము, సౌమ్యత్వము, మౌనము, ఆత్మవినిగ్రహము, భావసంశుద్ధి, ఇవి మానసతపమని చెప్పబడినవి. ఈ మూడుతపములు మరల మూడు భేదములు నొందినవి.

ఆస్తిక్యబుద్ధితో ఫలకాంక్ష లేకుండ యుక్తముగ పూర్వోక్త త్రివిధతపములను చేసినవాడు సాత్త్విక తపస్సు చేసినవాడు. సత్కార సమ్మాన పూజలకొరకు దంభముతో పైన చెప్పిన తపము నాచరించువాడు రాజస తపము చేసినవాడు; వాని

తపము అధ్రువము, చలము. అవివేక నిశ్చయముతో తనను బాధించుకొనుచు, ఇతరుల వినాశముకొరకు తపముల నాచరించువాడు తామస తపము చేసినవాడు. దేశకాలపాత్రము లను గమనించి ప్రత్యుపకార నిరపేక్షముగ ఇవ్వవలెనని సంకల్పించుచు ఇచ్చునట్టి దానము సాత్త్వికము; ఫలకాంక్షియై ప్రత్యుపకారము పొంద నుద్దేశించి, క్లేశముతో ఇచ్చెడి దానము రాజసము; అదేశమున (అపుణ్యదేశమున) అకాలమున, అపాత్రునకు, అసత్కారావమానపూర్వకముగ ఇచ్చెడి దానము తామసము.

ఓం, తత్, సత్ అని త్రివిధముగ బ్రహ్మమునకు నామ నిర్దేశము కలదు. బ్రాహ్మణులు, వేదములు, యజ్ఞములు-ఇవి ఈ త్రివిధముగు నామనిర్దేశమున సృజింపబడినవి. అందుచే బ్రహ్మవాదులు, విధానోక్తములగు యజ్ఞదానతపఃక్రియలను ఓం అని ఉచ్చరించి చేయుచున్నారు. మోక్షార్థులు తత్ అని ఉచ్చరించి కర్మఫలాపేక్ష లేకుండ యజ్ఞదాన తపఃక్రియలను చేయుచున్నారు. లేనిది కలిగినపుడు (పుత్రులు లేనివారికి పుత్రులు కలిగినపుడు) సాధుభావమందు (సాధుభావహీనుడు సాధుభావము నొందినపుడు) సత్ అను పదము ప్రయోగింబపడును. ప్రశస్తమగు కర్మమందు (వివాహాదులందు) కూడ సచ్ఛబ్దము ప్రయోగింప బడుచున్నది. యజ్ఞమున తపమున. దానమున, మనుజునకున్న స్థితిని "సత్" అని చెప్పుదురు. ఈశ్వరార్థమగు కర్మమును "సత్" అని చెప్పుదురు. అశ్రద్ధచే హుత మొనరించబడినది, దత్తమైనది, తప్ప

మైనది, కృతమైనది, "అపత్" అని చెప్పబడుచున్నది. ఇట్టి వానివలన ఇహపరలోకములలో ప్రయోజన ముండదు.

మోక్ష సంన్యాసయోగము (18 అ.)

(గీతార్థమంతయు మరల ఈ అధ్యాయమున చెప్పబడినది)

అర్జున - సంన్యాసము యొక్కయు, త్యాగము యొక్కయు తత్త్వము నెరుంగగోరుచున్నాను.

కృష్ణ - కామ్య కర్మములయొక్క న్యాసము (విడచుట) సంన్యాసము. సర్వకర్మములయొక్క ఫలములను త్యజించుట త్యాగము. దోషములు కలిగియున్న కర్మములచే త్యజించవలెనని కొందరు పండితులు (సాంఖ్యులు) చెప్పిరి.(అనగ వీరు సంన్యాసమును చెప్పిరి.) మరికొందరు యజ్ఞదాన తపఃకర్మములను త్యజింపకూడదని చెప్పిరి. (అనగ వీరు కర్మఫల త్యాగమును చెప్పిరి.) ఈ విషయమున నేను నా నిశ్చయమును చెప్పెదను. (త్యాగ సంన్యాసములు అభిన్నములు.) తామసాది త్రివిధరూపమగు త్యాగము శాస్త్రములో చెప్పబడినది. యజ్ఞదాన తపఃకర్మములు విశుద్ధి కారకములు కావున వానిని త్యజించకూడదు. వానిని చేయుచుండవలెను. వానియందు ఆసక్తిని,ఫలకాంక్షను విడచి కర్మముల నొనరించవలెను; ఇది ఉత్తమమైన మతము. నిత్యములగు కర్మములను,మోహముచే, అజ్ఞుడు త్యజించిన అట్టి త్యాగము తామసరూపమైనదగును. కాయక్లేశభయముచే, దుఃఖము కలుగు

నను భయముచే కర్మములను త్యజించినవాడు రాజస త్యాగ మొనరించినవాడు; అట్టివాడు త్యాగ ఫలము నొందడు. నిత్య కర్మములు కర్తవ్యములను భావముతో, వాటియందు సంగ మును, వాటి ఫలములయం దాసక్తిని విడచి, చేసిన యెడల అది సాత్త్విక త్యాగమగును. సంగఫలమును త్యజించిన త్యాగి మేధావియై, సత్త్వ సమావిష్టుడై అకుశలమగు కామ్య కర్మ మును ద్వేషించడు. కుశలమగు నిత్య కర్మమండాసక్తుడై యుండడు. దేహమునొందియున్నవాడు నిశ్శేషముగ కర్మ ములను త్యజించలేడు. కర్మఫలములను త్యజించినవాడే త్యాగి. త్యాగములేని వారలకు మరణానంతరము ఇష్టము, అనిష్టము, మిశ్రము అను త్రివిధములుగు కర్మఫలములు కలు గును. సంన్యాసులకెట్టి కర్మఫలము కలుగదు. సాంఖ్యమందు అనగ పదార్థసంఖ్యాన మొనరించు వేదాంతశాస్త్రమునందు సర్వకర్మములు సిద్ధించుటకు 5 కారణములు - అధిష్ఠానము, (శరీరము) కర్త, కరణము (ఇంద్రియములు), (వివిధములగు) చేష్టలు, దైవము అనునట్టివి చెప్పబడినవి. మనోవాక్కాయములచే మనుష్యులు చేయుకర్మములన్నియు, న్యాయ్యమైనవిగాని అన్యాయ్యమైనవిగాని, ఈ 5 కారణముల మూలమున చేయ బడుచున్నవి.

ఇట్లు, పంచకారణములచే కర్మములు నిర్వర్తింపబడు చుండగ తానే కర్తనని భావించువాడు దుర్మతి యగును. తాను కర్తనను అహంకార భావమువదిలిపెట్టడో, తనకు కర్మములంటవని ఎవడు భావించునో, అతడందరిని చంపినను

అధర్మఫలముచే బద్ధుడుకాడు. జ్ఞానము, జ్ఞేయము, పరిజ్ఞాత ఈ మూడును కర్మచోదనలు (కర్మప్రవర్తకములు.) కరణము (అంతఃకరణము ఇంద్రియములు) కర్మ కర్త అను త్రివిధ ముగ కర్మసంగ్రహ మున్నది. జ్ఞానము కర్మము కర్త ఈ మూడును సత్త్వాదిగుణభేదమున త్రివిధముగ సాంఖ్యులచే చెప్పబడినవి.

జ్ఞానభేదములు - విభక్తములగు సర్వభూతములందు అవిభక్తమగు ఏకభావమును అనగ ఏక వస్తువును, ఏ జ్ఞాన ముచే తెలుసుకొనుదురో ఆజ్ఞానము సాత్త్వికము. ఈ జ్ఞానమే సమ్యక్ జ్ఞానము, (అద్వైతాత్మవిషయకము.) ప్రతి శరీరమున ప్రత్యేకజ్ఞానముగ ఒక్కొక్క ఆత్మ ఉన్నదను జ్ఞానము రాజసము. ఒక్కొక్క కార్యమందు అనక ఒక దేహమందో ఒక విగ్రహమందో ఆత్మగాని ఈశ్వరుడుగాని ఉండుననెడి అసద్భావము తామస జ్ఞానము.

కర్మభేదములు. సంగరహితమై రాగద్వేషరహితమై, ఫలేచ్ఛలేకుండ నిత్యము చేసిన కర్మము సాత్త్వికము. ఫలేచ్ఛతో, సహంకారముగ అతిప్రయాసమున చేసినకర్మ రాజసము. తరువాత నేమి సంభవించునో అను ఆలోచన లేకుండ, ధనక్షయమును, ప్రాణి హింసను శక్తిసామర్థ్యము లను గమనించకుండ జేసిన కర్మము తామసము.

కర్తృభేదములు:- ముక్తసంగుడై, నిరహంకారియై, ధృత్యుత్సాహసమన్వితుడై, సిద్ధ్యసిద్ధ్యులందు నిర్వికారుడై

చేయునట్టివాడు సాత్త్వికుడు. రాగియై, కర్మఫలమును కోరి హింసాత్మకుడై అశుచియై, హర్షశోకములను నొందుచున్న కర్త రాజసుడు. అసమాహితుడు, ప్రాకృతుడు, నైకృతికుడు (పరవిభేదనపరుడు) అలసుడు, స్తబ్ధుడు (నమస్కరించవలసినవానికి నమస్కరించనివాడు), విషాదము నొందువాడు, దీర్ఘసూత్రి (మందుడు) అయిన కర్త తామసుడు. సత్త్వాదిగుణములచే కలిగెడిబుద్ధి భేదములను,ధృతిభేదములను చెప్పెదను.

బుద్ధిభేదములు - ప్రవృత్తిని, నివృత్తిని, కార్యాకార్యములను భయాభయములను, బంధమోక్షములను గుర్తెరుంగునట్టిబుద్ధిసాత్త్వికబుద్ధి.ధర్మాధర్మములను, కార్యాకార్యములను అయథార్థముగ తెలుసుకొనునట్టి బుద్ధి రాజస బుద్ధి. అజ్ఞానముచే అధర్మమును ధర్మమని యెంచి సర్వార్థములను విపరీతముగ భావించునట్టి బుద్ధి తామసబుద్ధి.

ధృతిభేదములు:-మనఃప్రాణేంద్రియముల యొక్కచేష్టలను అవ్యభిచారిణీయగు (మారుపొందని) ధృతి చేత, యోగము (సమాధి) చేత జనులు ఉన్నార్గము నొందకుండ ధరించునట్టి ధృతి సాత్త్విక ధృతి; ఫలకాంక్షతో ధర్మకామార్థములను, యథాసంగముగ, ధరించు ధృతిరాజసధృతి. ఏ ధృతి నవలంబించి స్వప్నభయశోక విషాదములను జనులు విడువకుందురో అది తామసధృతి.

సుఖభేదములు:- సుఖమత్రిపదముగ నున్నది.అభ్యాసముచే అనేకపర్యాయములుకలిగిదగుటచే సుఖమందు జనులు

ప్రీతికలిగియుందురు. సుఖాను భవమువలన జనులకు దుఃఖాను భవము లేకుండపోవును. జ్ఞాన వైరాగ్యాభ్యాసము క్లేశకర మగుటచే ఇది ముందు విషమువలె కను బడునుకాని పరిణామమున అమృతమువలె నుండును. దీనివలన కలిగిన ఆత్మబుద్ధి నైర్మల్యమువలన కలిగెడిసుఖము సాత్వికము. విషయేంద్రియ సంభోగమువలన ముందు అమృతమువలె కనుపడి విషమువలె పరిణమించు సుఖము రాజసము. ముందు వెనుకలకూడ ఆత్మసంమోహనకరమైయుండి నిద్రాలస్యప్రమాదములవలన కలిగెడి సుఖము తామసము. ప్రకృతివలన కలుగుచున్న త్రిగుణములనుండి విముక్తమైన జీవము భూమియందుగాని, దివమందుగాని, దేవతలలోకాని లేదు. చతుర్వర్ణములవారికి స్వభావప్రభవములగు గుణములచే కర్మములు విభజింపబడినవి.

శమము, దమము, తపము, శౌచము, క్షాంతి, ఆర్జవము (ఋజుత్వము), జ్ఞానము, విజ్ఞానము, ఆస్తిక్యము ఇవి బ్రాహ్మణునకు స్వభావముచే కలిగెడి కర్మములు. శౌర్యము, తేజస్సు, ధృతి, దాక్ష్యము, యుద్ధమందు అపలాయనము, దానము, ఈశ్వరభావము ఇవి క్షత్రియస్వభావముచే కలిగెడి కర్మములు. కృషి, గోరక్ష, వాణిజ్యము- ఇవి వైశ్యస్వభావజములగు కర్మములు. పరిచర్యాత్మకమైన కర్మములు శూద్రస్వభావజములు. ఎవని వలన సర్వభూతములు ప్రవృత్తములయ్యెనో, ఎవనిచే ఈ జగమంతయు వ్యాప్తమైయున్నదో అట్టి ఈశ్వరుని స్వభావజాతములగు కర్మములచే అర్చించిన

మానవులు సిద్ధిని పొందును. స్వధర్మము, విగుణమైనను, బాగుగ అనుష్ఠించిన పరధర్మముకంటె శ్రేయస్కరమైనది. స్వభావనియతములగు కర్మముల నొనరించుచున్నవారు పాప మొందరు. జన్మముచేత కలిగిన కర్మమును, అది సదోషమై యున్నను, త్యజించకూడదు. ధూమముచే అగ్ని ఆవరింపబడి నట్లు కర్మములన్నియు దోషయుక్తములైయుండును. పుత్ర దారాదులందు అసక్తబుద్ధులై, జితాత్మలై, విగతస్పృహులైనవారు సంన్యాసముచే అనగ సమ్యగ్దర్శనముచే సర్వకర్మ సంన్యాసమనునట్టి నైష్కర్మ్యసిద్ధిని పొందుదురు. స్వకర్మానుష్ఠానముచే చిత్తశుద్ధినొందినవాడు నైష్కర్మ్యరూపమగు బ్రహ్మమును పొందెడి క్రమమును నీకు సంగ్రహముగ చెప్పెదను. బ్రహ్మప్రాప్తియే జ్ఞానము యొక్క నిష్ఠ అనగ జ్ఞానమపుడు పరిసమాప్తి నొందును. అనగ జ్ఞానము బ్రహ్మప్రాప్తియే పర్యవసానముగ కలది.

విశుద్ధమగు బుద్ధిని కలిగి, ధైర్యముచే శరీరేంద్రియాదులను నిగ్రహించి, శబ్దాదివిషయప్రవృత్తిని విడచి, రాగద్వేషములను త్యజించి, అరణ్యనదీపులినగిరిగుహాది వివిక్తప్రదేశములను సేవించుచు, లఘువుగ భుజించుచు, మనోవాక్కాయములను నిగ్రహించి, ధ్యానయోగమును, అనగ ఆత్మస్వరూపచింతనను అవలంబించి ఏకాగ్రత నొంది విరాగియై, అహంకార బలదర్ప కామ క్రోధములను విసర్జించి రాగద్వేషాదికమగు ఆంతర పరిగ్రహమును అలంకారాది బాహ్య పరిగ్రహమును వదలి, పరమహంస పరివ్రాజకుడై

నిర్మముడై శాంతుడైనవాడు బ్రహ్మభూయము (భావము) నొందును. బ్రహ్మభావము నొందినవాడు ప్రసన్నాత్ముడై, శోక మొందక, కాంక్ష నొందక, సర్వభూతములందు సమత్వ బుద్ధితో నుండి నాయందు ఉత్కృష్టమైన (జ్ఞానలక్షణ) భక్తినొందును. అట్టివాడు ఉపాధికృతమైన విస్మృతి నెంత వరకు నేను భక్తిచేత తెలుసుకొనును; నన్ను తత్త్వరూపమున తెలుసుకొని జ్ఞానాభిన్నుడనగు నన్ను పొందును. నన్ను ఆధారముగ గ్రహించి సర్వకర్మములను చేయుచున్న వాడు నా ప్రసాదముచేత శాశ్వతము అవ్యయమునగు పదము నొందును. చేతస్సుచే వివేకబుద్ధిచే సర్వకర్మములను నా యందు సంన్యసించి వాసుదేవపరుడవై బుద్ధియోగము నాశ్రయించి అనగ సమాహితమగు బుద్ధికలవాడవై సాత తము నాయందు నీ చిత్తము నుంచుము. ఇట్లు చిత్తమును నాయందుంచిన నా ప్రసాదముచే కష్టముల నన్నిటిని దాట కలవు. నేను చెప్పినట్టి వాక్యములను అహంకారముచే నీవు వినకున్న యడల నశించెదవు. అహంకారము నాశ్రయించి 'నేను యుద్ధముచేయను' అని నీవు భావించుచున్న యడల నీ నిశ్చయము మిథ్యయగును. నిన్ను ప్రకృతి ప్రవర్తింప చేయును. స్వభావజాతములగు కర్మములచే నిబద్ధుడవై యుండియు ఇప్పుడు మోహమొంది యుండుటవలన కర్మ ములను చేయుదలచుకొనకపోయినను అవశుడవై ప్రకృతివశు డవై చివరకు నీవు చేయుదువు. సర్వభూతముల యొక్క

హృదయమందు ఈశ్వరుడు కలడు. యంత్రారూఢములైన బొమ్మలను త్రిప్పినట్లుగ ఈశ్వరుడు సర్వభూతములను త్రిప్పుచుండును. ఈశ్వరుని సర్వాత్మనా శరణుపొందుము. ఈశ్వర ప్రసాదమున పరాత్కృష్టమగు శాంతిని, శాశ్వతమగు నా స్థానమును పొందగలవు. ఈ రీతిగ నీ కతిగుహ్యమైన జ్ఞానము నుపదేశించితిని. నేను చెప్పినది బాగుగ ఆలోచించి తరువాత నీ యిచ్చవచ్చినట్లు చేయుము. నీవు నాకు ఇష్టుడవగుటచే నీకు హితమును చెప్పుచున్నాను. రహస్యాతిరహస్యమైన వాక్యమును మారల చెప్పుచున్నాను. మన్మనస్కుడవై మద్భక్తుడవై మద్యాజివై పరమాత్మ అగు ననున్ను నమస్కరించుము. అంతట నీవు ననున్ను పొందెదవు. నీ వాకు ప్రియుడవు కావున సత్యముగ ప్రతిజ్ఞ చేయుచుంటిని - సర్వధర్మములను పరిత్యజించి ననొక్కనినే శరణు పొందుము. నిన్ను నేను సర్వపాపములనుండి విముక్తుని చేయుదును. నీవు శోకించవలదు. తపోరహితునకు అభక్తునకు నాస్తికునకు నాయందసూయ కలిగినవానికి ఈ గీతాశాస్త్రమును చెప్పకూడదు. గుహ్యమగు ఈ సంవాదమును నాభక్తులకు చెప్పినవాడు పరమభక్తియుక్తుడై ననున్ను పొందును. ఇట్లు శాస్త్రసంప్రదాయము ననుసరించువాడు నాకు మిగుల ప్రియుడు. ధర్మ్యమగు మన యొక్క సంవాదమును చదివినవాడు జ్ఞానయజ్ఞమొనరించినవాడగును; నాశిష్టుడగును. శ్రద్ధతో ఈ గ్రంథమును విన్నవాడు పాపవిముక్తుడై పుణ్యలోకముల నొందును.

(భగవద్గీతలు సమాప్తము.)

కృష్ణ సారథ్యము

ఈ విధముగ కృష్ణునిచే బోధింపబడి అర్జునుడు స్వాస్థ్యము నొంది యుద్ధాయత్తుడై మరల గాండీవమును గ్రహించెను. అతడు పోరాడుచుండగ కృష్ణుడు వానికి తేజో భివృద్ధి గావించుచు వానిని ప్రోత్సహించుచుండెను. అర్జునుడు భీష్మునితో మృగయుద్ధము చేయుచున్నపుడు తానే భీష్ముని చంపుదునని కృష్ణు డనేకపర్యాయములు రథము దిగి పరుగిడుచుండగ అర్జునుడు వెంబడించి బ్రతిమాలుకొని తానే భీష్ముని చంపుదునని ప్రతిజ్ఞచేసి కృష్ణుని వెనుకకు తీసికొని వచ్చెను. సైంధవుని వధింతునని భీకరమగు ప్రతిజ్ఞ నర్జునుడు చేసినపుడు కృష్ణుడు తన యోగమాయచే తనుస్సును కల్పించి సైంధవుడు బయల్వెడలునట్లు చేసి వానిని చంపుటకు అర్జునున కవకాశము కల్పించెను. భగదత్తుడు వైష్ణవాస్త్రమును నరునిపై ప్రయోగించినపుడు కృష్ణు డడ్డును నిలచి దానిని తన వక్షస్సుపై స్వీకరించగ అది అక్కడ వైజయంతీమాలయై విరాజిల్లెను. కర్ణునియొద్ద ఇంద్రదత్తమగు శక్తి యున్నంతకాలము అర్జునుడు వానితో ద్వైరథముచేయకుండ కనిపెట్టియుండి సమయము వచ్చినపుడు ఘటోత్కచుని కర్ణుని పైకి పంపి కర్ణుడు తనశక్తిని వానిపై వ్యయమొనర్చు కొనునట్లు చేసెను. ప్రతి దినము శిబిరములో కర్ణదుర్యోధనాదులు కలుసుకొనినపుడు, ఐరునాడు కర్ణుడు తన శక్తిని ప్రయోగించి అర్జునుని చంపవలెనని మంతనము లాడెడివారు;

కాని మరునాడు యుద్ధభూమియందు కర్ణునకుగాని దుర్యోధనాదులకుగాని ఈ ఆలోచనము స్ఫురించెడిది గాదు. ఇదియంతయు కృష్ణుని చేష్టితము. భగవంతుడనగ బుద్ధిని ప్రేరేపించువాడు. మా బుద్ధులను ప్రచోదించునట్టి తేజస్సును ధ్యానించుచున్నామని బ్రాహ్మణులు నిత్యము గాయత్రీ మంత్రోచ్చారమున దేవుని ప్రార్థింతురు. సర్వశక్తిసంయుక్తుడును, మహాయోగీశ్వరేశ్వరుడును అగు కృష్ణుడు భగవంతుని పరిపూర్ణమగు శక్తితో అవతరించినందున అతడే బుద్ధి ప్రచోదకుడు. కావుననే కర్ణుడు అర్జునిపై శక్తిని ప్రయోగించ లేకపోయెను.

కార్యసిద్ధికై ధర్మజు డసత్యమాడునట్లు కృష్ణుడు చేసెను. అశ్వత్థామ ప్రయోగించిన నారాయణాస్త్రమును నమస్కారముచే మరలిపోవునట్లు నారాయణ రూపుడగు కృష్ణుడు చేసి పాండవసైన్యమును కాపాడెను. యుధిష్ఠిరార్జునులకు కలిగిన వివాదమును ధర్మసూక్ష్మమునుగా చెప్పి నివారించి వారిద్దరకు మరల సఖ్యమును చేకూర్చెను. కర్ణుడు ఘోరమగు బాణమును ప్రయోగించినపుడు దానిచే అర్జునుని శిరము ఖండింపబడకుండ తన పాదముతో రథము నదిమి నేలలోనికి దింపెను. ధర్మయుద్ధములో కర్ణుని వధింప శక్యము కాదనిచెప్పి అతడు రథ మెక్కకుండగనే వానిని అర్జునుచే చంపించెను. దుర్యోధనుని వధించు ఉపాయము నర్జునునకు చెప్పి వానిచే సంజ్ఞచేయించి భీమునిచే దుర్యోధనుని సంహరింపచేసెను. అధర్మయుద్ధమున దుర్యోధనుని సంహరించినం

దులకు బలరాము డలిగి లాంగలము చేబూని భీమునిపైకి లంఘించినపుడు వానిని పట్టుకొని ప్రశాంతుని చేసి కృష్ణుడు భీమునకు ప్రమాదము లేకుండ చేసెను. భారతయుద్ధములో యోధు లనేకులు భగ్నధనుష్కులైరి, విరథులైరి. సూతు లెందరో మరణించిరి. కాని అర్జునుని గాండీవము భగ్నము కాలేదు. కృష్ణు డధిష్ఠించియుండుట చే బ్రహ్మాస్త్రము చేకూడ వాని రథము దగ్ధముకాలేదు, అశ్వములు మరణించలేదు. సారథియగు కృష్ణుని శత్రువు లనేకపర్యాయము బాణపీడి తుని చేసిరి, సత్యసేను డను సంశప్తకుడు తీక్ష్ణములగు బాణ ములను ప్రయోగించినపుడు కృష్ణునిచేతిలో నున్న ప్రతో దము, గుర్రముల పగ్గములు క్రిందపడెను. ఇంతకుమించిన ప్రమాద మేమియు కృష్ణునకు యుద్ధములో కలుగలేదు.

ధృతరాష్ట్ర గాంధార్యాదులకు సాంత్వనవాక్యములను చెప్పుటకై ధర్మజుడు ముందు కృష్ణుని పంపినపుడు అత డక్కడ నుండగ రాత్రిసమయమున పాండవులను వధించవలె ననురౌద్రి యొక్క క్రూరసంకల్పమును గ్రహించి ఆ విష యమును ధృతరాష్ట్రునికి చెప్పగ, అతడు వెంటనే వెళ్ళి పాండవులను రక్షించవలయునని కృష్ణునకు చెప్పెను. కాని రౌద్రి శివుని అర్చించి వాని అనుగ్రహముచే ధృష్టద్యుమ్నా దులను ఉపపాండవులను సంహరించెను. పాండవులు, కృష్ణుడు, సాత్యకియు ఆ సమయమున అక్కడ లేకపోవుటచే అశ్వత్థామ యీ పని సాధ్యమయ్యెను. ఈశ్వరానుగ్రహమువలన అశ్వత్థామ ఈ పని చేయగలిగెనని కృష్ణుడు చెప్పి ఈశ్వర

మహిమ నిట్లువర్ణించెను. "శివుడు భూతములయొక్క ఆదియు మధ్యయు, అంతమును. పితామహుడగు బ్రహ్మ శివునితో భూతములను సృష్టియొనరించుమని చెప్పగ భూతము లందలి దోషములను నివారించుటకై రుద్రుడు జలమందు మగ్నుడై దీర్ఘకాలము తప మొనరించుచుండెను. ఎంతకాలమునకైనను శివుడు పైకిరాకుండుట చూచి బ్రహ్మ సర్వభూతముల స్రష్టను మనస్సునే స్మరించి వానిచే అనుమతుడై దక్షాది ప్రజాపతులను సృజించి వానికి కాలయు ఓషధులను కల్పించెను. శివుడు తపము చాలించి పైకివచ్చినప్పటికి భూతగణము వివృద్ధమై యుండుట చూచి తన నిమిత్తము లేకుండ నింతటి సృష్టికల్పించబడిన దనియు ఇక దీనితో తన కేమి పని యనియు కోపగించి తన లింగమును భూమిపై విడువగ అది అక్కడ ప్రతిష్ఠితమై యుండెను. బ్రహ్మసాంత్వన వాక్యములను పలికినను వినక అది ముంబది యను గిరిప్రాంతమున తపస్సు సలుప బోయెను. కొంతకాలమైన తరువాత దేవతలు రుద్రునకు భాగము కల్పించకుండ యజ్ఞ మొనరించు చుండిరి. ఈ సంగతి తెలుసుకొని శివుడు ధనుస్సు నొకదానిని కల్పించి వానితో దేవతల యజ్ఞమును ధ్వంస మొనరించి, పూష యొక్క దంతములను, భగునియొక్క నయనములను, సవితయొక్క బాహువులను నష్టమొనరించి దేవతల నందరను పారదోలెను. అంతట అమరపతియు క్రమైన వాకుచే వాని ధనుస్సునొక్క నారి భిన్నమైనపుడు దేవతలు వానిని సమీపించి ప్రసన్నుని చేసుకొనిరి. రుద్రు

డపుడు తన కోపమును జలాశయమం దుంచగ అది పావక రూపమున జలమును దహించుచుండెను. శివుని ప్రసన్నుడై. పూష యొక్క దంతములను భగుని యొక్క నయనములను సవితయొక్క బాహువులను మరల ఇచ్చెను. ఇంతటి ప్రభావము కలిగిన రుద్రుని అనుగ్రహమున అశ్వత్థామ ఉపపాండవులను చంపకలిగెను." ఇట్లు శివుని మహిమను వర్ణించి, అశ్వత్థామ పాండవగర్భములపై ప్రయోగించిన అస్త్రము యొక్క శారినుండి తాను పరీక్షిత్తును రక్షింతునని కృష్ణుడు చెప్పి రోగగ్రస్తుడవై భూమియందు పర్యటింతువని అశ్వత్థామను శపించెను.

ధృతరాష్ట్రుడు భీమునిపై క్రోధముచే వానిని కౌగలించుకొని వధించ దలచినపుడు భావజ్ఞుడగు శౌరి ఆయస భీముని వానిముందు బెట్టి భీముని రక్షించి తరువాత ధృతరాష్ట్రుని కోపము చల్లారునట్లుగ యుక్తియుక్తములగు వాక్యములను పలెకను. తన పుత్రులందరు వధింపబడినందులకు గాంధారి దుఃఖించి అన్యథా చేయుటకు శక్తుడయ్యు కృష్ణుడట్లు చేయలేదని చెప్పి తన పాతివ్రత్యమువలన కలిగిన మహిమచే అప్పటినుండి 36 సంవత్సరములలో కృష్ణుడు తన జ్ఞాతులను వధించి హతపుత్రుడై, హతామాత్యుడై వనములందు తిరుగుచు కుత్సితమగు ఉపాయమున వధింపబడునని శపించెను. అపుడు తనకంటె ఇతరు డెవ్వడును వృష్ణి సంఘమును వధించలేడని చెప్పి, ఆ కారణమున వారు పరస్పరము వధించుకొని నాశనమగుదురని కృష్ణుడు చెప్పెను.

దుర్వాసునకు భిక్ష

దీర్ఘకాయులకంటె దీర్ఘకాయుడును,అతిధ్య మొసగుట కలవికానివాడునగు దుర్వాసు డొకసారి కృష్ణుని దగ్గరకువచ్చి తన కపుడు పాయసము భక్షించవలెనని యున్నదని చెప్పెను. సర్వాజనుల చిత్తమెరిగియుండు కృష్ణుడు వాని భావమును ముందుగనే గ్రహించుటచే వేడివేడి పాయసమును వెంటనే వాని కర్పించగ దుర్వాసుడు కొంత త్రాగి మిగిలినదానిని వంటికి పూసుకొనుమని కృష్ణునితో చెప్పెను. కృష్ణుడు, సందేహించక పాయసమును శరీరమందు శిరమందు పూసుకొనెను. అపుడు కృష్ణుని ప్రక్కనున్న రుక్మిణి శరీరమున దుర్వాసుడే పాయసావలేపన మొనర్చి అక్కడనున్న రథమెక్కి ఆమెను లాగుమనెను. ఆమె రథమును లాగుచుండగ తొందర పెట్టుచు ఆమె నాతడు ముల్లుకర్రతో పొడువగ ఆమె క్రింద పడెను. అపుడు క్రుద్ధుడై ముని దక్షిణాభిముఖముగ పోవుచుం చుండగ పాయసావలిప్తుడగు కృష్ణుడు వాని వెంట పరుగిడెను. జితక్రోధుడగు కృష్ణుని గని దుర్వాసుడు సంతోషించి అనేకములగు వరము లిచ్చి, పాయసము పూసుకొనినంత మేరను వాని శరీరము శస్త్రదుర్భేద్యముగ నుండుననియు, గోరినంతకాలము కృష్ణునకు మృత్యుభయ ముండదనియు చెప్పెను. పాదతలమందు కృష్ణుడు పాయసము నవలేపన మొనర్చుకొనినందున ఆ భాగము శస్త్రదుర్భేద్యము కాలేదు. దుర్వాసుడు రుక్మిణిని చూచి ప్రీతుడై ఆమెకు జరావ్యాధు లుండవనియు, కృష్ణుని భార్యలందరిలో ఆమె మహాయశస్వి

నియై యుండునని యతడు వరమొసగి కృష్ణుని బ్రాహ్మణభక్తిని ప్రశంసించెను.

అనుగీతలు

భారతయుద్ధమైన పిమ్మట ధర్మరాజు రాజ్యమేలు చుండగ ఒకనాడు అర్జునుడు కృష్ణుని సమీపించి తానిదివరలో వినియున్న భగవద్గీతలను మరచితిననియు, మరల చెప్ప వలయునని ప్రార్థించెను. మొదటినుండి చివరవరకు మరల చెప్పుట సాధ్యముగాదని కృష్ణుడు సంక్షేపముగా, ఇతిహాస రూపముగ అర్జునునకు అనుగీతలను చెప్పెను.

శరీర మెట్లు నిలచియున్నది, ఎట్లు నశించును, ముక్తి మార్గ మెయ్యది? అని ఒక బ్రాహ్మణుడు ప్రశ్నింపగ ఒకసిద్ధుడిట్లు చెప్పెను. శరీర గ్రహణకాలమున ఆయుఃకీర్తికరములగు పనులను జనులు చేయుదురు; వినాశకాలమున విపరీత బుద్ధి కలిగి వాటికి విరుద్ధమైన పనులను చేయుదురు; అతి భోజనము, అభోజనము, అతి వ్యాయామము, దివాస్వాపము మొదలగువానిచే రోగములు వెంటబడును. తీవ్రమగు వాయు వుచే ప్రేరితమై ఊష్మ (వేడి) శరీరము నందంతటను ప్రకోప మొంది ప్రాణ నిరోధమును కల్పించును. మర్మస్థానము లన్నియు బాధలచే భిన్నములైనపుడు జీవుడు హృదయమునున ప్రవేశించి, దీర్ఘముగ గాలి విడచి శరీరమును విడచును. ఆ సమయమున నిర్జీవమగు శరీరము కంపించును. బ్రహ్మ వినుకొండగు నరుడు మృతుడు. మృతి సమయమందెట్టి వేదనలను

జీవు డనుభవించునో అట్టి వేదనలనే గర్భపిశీత మూత్రపు మయములందును అనుభవించును. జీవుశరీరనిష్క్రమణము, గర్భ ప్రవేశము మొదలైన విషయములను జ్ఞాన చక్షుష్కులు కను గొనగలరు. పుణ్యకర్మలు నక్షత్ర చంద్ర సూర్య మండ లములను పొందుదురు. నరు డొనరించిన పుణ్యపుణ్య కర్మ ములు వానిని వెంబడించును. వారివారి కర్మముల ననుసరించి జనులు నానా విధములగు గర్భములను ప్రవేశింతురు. గర్భా శయమందు శోణిత సంసృష్టమగు శుక్లమందు జీవుడు ప్రవే శించి సర్వ గాత్రములను కల్పించును. లోహపిండమును అగ్ని తపింపజేయునట్లుగ జీవుడు గర్భమును స్పందింపజేయును. మరల మరల పుట్టుచున్నవాడిలో శుభ కర్మములను చేయుచు, శమదమాదియుక్తుడై, ఇంద్రియములను నిరోధించి, మన స్సును ఆత్మయందు ధరించి, ముంజగడ్డినుండి ఇషీకను వేరు చేయునట్లు ఆత్మను వేరుచేసి తెలుసుకొనినవారికి మరల జన్మము కలుగదు. స్వశరీరమందే మనఃప్రదీప ద్వారమున ఆత్మను తెలుసుకొనవలెను.

శరీరగ్రహ మెవరిచే కల్పించబడినదో చెప్పెదను వినుము. ముందు తనకొక శరీరమును బ్రహ్మ నిర్మించుకొని తరువాత స్థావర జంగమములను సృజించెను. పిమ్మట ప్రధా నమును సృజించెను. లోకమంతయు ప్రధానముచే వ్యాప్తమై యున్నది. ప్రళయము నశించునట్టిది. సృష్టి అవినాశి. పూర్వ కల్పమునందువలెనే ప్రజాపతి సృష్టి నొనరించి, ఈ సృష్టికి కాల పరిమాణమునుకూడ కల్పించెను.

ఒక బ్రాహ్మణుడు (క్షేత్రజ్ఞుడు) తన భార్యకు (బుద్ధికి) ఇట్లుపదేశించెను. బ్రహ్మము వలననే సర్వము కలుగుచున్నది. సమాన వ్యానములమధ్య ప్రాణాపానములు చరించుచుండును ప్రాణాప్రానములమధ్య ఉదానము చరించుచుండును. నిదురించుచున్న వానినిగూడ ప్రాణాపానములు విడువవు. ప్రాణముల నన్నిటిని ఉదానము వ్యాపించియుండును. అందుచే దీనిని బ్రహ్మవాదులు నిగ్రహింతురు. అన్యోన్యభక్షణ మొనరించుకొనునట్టి ఈ వాయువులమధ్య వైశ్వానరుడు (అగ్ని) వెలుగుచుండును. ఘ్రాణము, జిహ్వా, చక్షుస్సు, త్వక్కు, శ్రోత్రము, మనస్సు, బుద్ధి, అనునవి ఏవు ఈ అగ్నియొక్క నాలుకలు, ఘ్రేయము, దృశ్యము, పేయము, స్పృశ్యము, శ్రావ్యము, మంతవ్యము, బోద్ధవ్యము అనునట్టివి ఏవు సమిధలు.

ఘ్రాత, భక్షయిత, ద్రష్ట, స్పృష్ట, శ్రోత, మంత, బోద్ధ అను ఏడుగురు ఋత్విక్కులు. ఋత్విక్కులు అగ్నులలో హవిస్సులను వేల్చుగ స్థానములందు, అనగ పృథివి, వాయువు, ఆకాశము, జలము, జ్యోతిస్సు, మనస్సు బుద్ధి వీనియందు గంధము రసము రూపము స్పర్శ శబ్దము సంశయము నిశ్చ అనునవి కలుగుచున్నవి. మనస్సు స్థావర రూపముగాను, జంగమరూపముగాను ఉన్నది. స్థావరమైనది మనస్సని, జంగమమైనది

వ క్కని భేదము. ప్రాణాపానముల సమస్థితి యున్నపుడు వాక్కు ప్రవర్తించును ♦

నాసిక గంధమును మాత్రమే గ్రహించగలదు. అట్లే ఒక్కొక్క ఇంద్రియము స్వస్వ విషయమునే గ్రహించ గలదు. కావున ఇంద్రియములలోను, ప్రాణములలోను ఒకటి శ్రేష్ఠమని, ఒకటి శ్రేష్ఠముకాదని చెప్పుటకు వీలులేదు. ఈ ఇంద్రియములు తమ అనుభవమునకు జీవునిపై ఆధారపడి యున్నవి. జనులందరకు హృదయ ప్రదేశమున గురువు కలడు. హృదయమును పరిశుద్ధముగ నుంచుకొనని యడల ఆదియే మనుజునకు శత్రువగును. పూర్వము దేవతలు, ఋషులు, నాగములు, రాక్షసులు తమకేది శ్రేష్ఠమగునో తెలియగోరి ప్రజాపతిదగ్గరకు పోయిరి. ప్రజాపతి ఓం. అను అక్షరమును పలుకగ, ఈ ఉపదేశమును గ్రహించి నలుగురు నాలుగు దిక్కులకు పోయిరి. దశన మొనరించవలెనని(కాటు వేయవలెనని) సర్పములకు, దంభముతో నుండవలెనని రాక్షసులకు, దమముతో నుండవలెనని ఋషులకు దానమీయ

♦ మన పూర్వుల మతమున వాఙ్మనస్సులు అభిన్నములు. ఇట్లు అభిన్నములు కావుననే, వాక్కు మనోవృత్తి ఆగుటచేతనే మంత్రములను మానసికముగ జప మొనరించుటకు సాధ్యమగు చున్నదని శంకర భగవత్పాదులు తైత్తిరీయోపనిషద్భాష్యమునవ్రాసిరి.

వలెనని దేవతలకు భిన్నభిన్న విధములుగ, వారి వారి ప్రవృత్తినిబట్టి అర్థమైనది. ♦

యజ్ఞకర్మమున పశుభ్రపు పట్టుచుండగ ఒక యతి అధ్వర్యునితో నిట్లనెను.

యతి:—నీవు హింసచేయుచుంటివి, హింస నింద్యము.

అధ్వర్యుడు:— ఈ మేక నశించదని శ్రుతి చెప్పుచున్నది. ఈ జంతువులోని పార్థివ భాగము పృథివిని పొందును, జలీయ భాగము జలమును పొందును, చక్షస్సు సూర్యుని పొందును, శ్రోత్రము దిశలను పొందును. కావున ఇప్పుడుగాని ఇక ముందుగాని నాకేమియు దోషము వాటిల్లదు.

యతి:— ఈ భాగము యొక్క ప్రాణము తీయుట దాని శ్రేయస్సు కొరకే అయినయెడ ఈ యజ్ఞము భాగము నకే ఉపకారకము; నీకు కాదు. ఈ మేక తలిదండ్రులను, బంధువులను అడిగి వారి సమ్మతితో దానిని హింసించుచుంటివా? దీని యొక్క ప్రాణాదులు స్వకారణములలో కలిసిపోయినవి. ఇపుడు మిగిలినది కేవలము దాని శరీరము, అహింస పరమధర్మమని శాస్త్రములు చెప్పుచున్నవి.

♦ 'ద' అని ప్రజాపతి పలుకగ దేవతలకు దమమని, మనుష్యులకు దానమని, దయకరిగి యుండవలెనని రాక్షసులకు అర్థమయినట్లు బృహదారణ్యకోపనిషత్తు.

అధ్వర్యుడు:- భూమియొక్క గంధగుణమును, జ్యోతిస్సు యొక్క రూపగుణమును, వాయువుయొక్క స్పర్శ గుణమును, జలము యొక్క రసగుణమును నీ వనుభవించు చున్నావు. ఈ భూతములు ప్రాణవంతములు. వాటిని నీ వనుభవించుటచే హింస నొనర్చినవాడ వగుచున్నావు. హింసలేనిదే మనుష్యుడు చేష్టింపలేడు.

యతి:- ఆత్మ రెండు విధములుగ తెలియబడుచున్నది.-అక్షరమని క్షరమని;సద్భావము అక్షరము, స్వభావము క్షరము. ప్రాణజిహ్వాదులనుండి రజోగుణాదులనుండి పుణ్య పాపములనుండి విముక్తుడైనవాడు నిర్ద్వంద్వుడై, నిర్మముడై, జితాత్ముడై, సర్వభూతసముడై యుండి అభయమును పొందును.

అధ్వర్యుడు:- సత్పురుషులతో సహవాసమును చేయ వలయునని పెద్దలు చెప్పుదురు. నీ వాక్యములచే నా బుద్ధి ప్రతిభాయుక్తమైనది. నేనిక ఈ యజ్ఞమును ఈశ్వరార్పణ బుద్ధితో ఆచరింతును."

జనకమహారాజు ఒకప్పుడు ఒక బ్రాహ్మణుడు చేసిన అపరాధమునకై వానిని తన విషయము (దేశము) నుండి బహిష్కరించెను. జనకుని విషయమెంతవరకు వ్యాపించియుండెనని ఆ బ్రాహ్మణుడడుగగ జనకుడు కొంచెము సేపు ఆలోచించి ఇట్లనెను.'నా విషయమింతవరకు వ్యాపించి యున్నదని ప్రపంచము అంతను చెదకితిని. కాని నా కెక్క-

డను తెలియకపోవుటచే మిథిలయందు వెదకితిని, అక్కడ కూడ తెలియకపోవుటచే నా సంతానమునం దన్వేషించితిని: అక్కడకూడ నాకు తెలియలేదు. చివరకు నేను కనుగొనిన దేమనగ అంతయు నాయొక్క విషయమే, అంతయు నా యొక్క విషయము కాదు. నా కున్నట్లుగనే ఇతరులకుకూడ నుండును. మమత్వబుద్ధిని నేను విడచినందున నా కిట్టిభావము కలిగినది. నీవు నీ ఇచ్చవచ్చిన కాలము, నీ యిచ్చవచ్చిన ప్రదేశమున ఉండవచ్చును. నేను ఘ్రాణగతములగు గంధము లను ఆత్మార్థము వాంఛించుటలేదు.అందువలన భూమి నాచే నిర్జితమైనది. పుక్కిటబట్టిన నీరునుకూడ ఆత్మార్థము నేను వాంఛించుటలేదు. అందుచే జలము నాచే నిర్జితమైనది. ఈ విధముగ సర్వేంద్రియములు నిర్జితములైనవి. జనకుని బ్రహ్మ జ్ఞానమును పరీక్షించదలచి బ్రాహ్మణ రూపమున వచ్చి యముడు వాని జ్ఞానమునకు సంతసించి వెడలిపోయెను.

సంమోహము అజ్ఞానము నిద్ర భయము లోభము క్రోధము నాస్తిక్యము మొదలగునవి తమోగుణము వలన కలుగును. బలము శౌర్యము రోషము రాగము వ్యాయా మము కలహము క్రియవిక్రియములు జానపత్తిగ్రహములు మొదలగునవి రజోగుణమువలన కలుగును. ఆనందము, ప్రీతి, ప్రాకాశ్యము, అకార్పణ్యము, అసంరంభము, అక్రోధము, శౌచము మొదలయినవి సత్త్వగుణమువలన కలుగును. ఈ గుణములు కేవలముగ నుండక అన్యోన్య సంవిలగ్నములై

యుండును. ప్రధానముగ శూద్రులందు తమస్సు, క్షత్రియులందు రజస్సు బ్రాహ్మణులందు సత్త్వము ఉండును.

అవ్యక్తమునుండి మహత్తు జనించినది. దానినుండి అహంకారము. భూతముల కహంకారమాది; దీనిని వైకారిక మని చెప్పుదురు. ఇదియే లోకమును దేవతలను సృజించినది. దీనినుండియే ఇంద్రియగ్రామము కలిగినది. ఇంద్రియ గ్రామమును నిరోధించ కలిగినవారు హృదయమందున్న పరమాత్మను కనుగొనుదురు. ప్రవృత్తిలక్షణమైనది యోగము, నివృత్తిలక్షణమైనది సంన్యాసము. నిస్పృహులై, నిరాశిషులై యున్నవారు బ్రహ్మమును పొందుదురు, అనగ అపునరావృత్తి నొందుదురు.

(ఈ విధముగ అనుగీతలు ఇతిహాస రూపమునను బోధరూపమునను చెప్పబడినవి. ఇక్కడ అనుగీతలు క్లుప్తముగ వ్రాయబడినవి.)

ఉదంకునితో సమాగమము

యుద్ధమైన తరువాత కొంతకాలము హస్తినాపురమందుండి శ్రీ కృష్ణుడు తన తల్లిదండ్రులను, మిగిలినవారిని చూడవలెనని చెప్పి, పాండవులను ధృతరాష్ట్రవిదురాదులను ఒప్పించి చెల్లెలగు సుభద్రను తీసికొని ద్వారకకు బయలు దేరెను; దారిలో ఉదంకుడను ఋషి కృష్ణున కాతిథ్యమిచ్చి

'కురుపాండవులు సంధిచేసుకొని సుఖముగ నుండిరా' అని పరీక్షించగ యుద్ధములో కౌరవులు మొదలైనవారు మరణించిరని కృష్ణుడు చెప్పెను. యుద్ధము జరుగకుండ చేయుటకు కృష్ణుడు శక్తుడైయుండికూడ ఆ విధముగ చేయలేదని మునికోపించి వానిని శపింతు ననెను. అపుడు కృష్ణుడు తాను పరమాత్మనని తన స్వరూపమును చూపి తనను శపించి వానికున్న స్వల్ప తపమును వ్యయ మొనరించుకొనగవలదని వానికి బోధించెను. అపుడు కృష్ణుని విశ్వరూపమును ఉదంకుడు చూడగోరగ వానికి చూపించి, మరల ఉపసంహరించి, ఉదంకునకు మరుభూమిలో కావలయునన్నపుడు నీరు దొరుకునని వానికి వరమిచ్చి ద్వారక కేగెను.

ఒకనాడు ఉదంకుడు తృష్ణచే బాధితుడై నీరు కొరకు కృష్ణుని స్మరించెను. అపుడొక మాతంగుడు వివస్త్రుడై ఘోర కార్మ్మకములను చేబూని కుక్కలగుంపుతోడ ప్రత్యక్షమై తన అధోద్వారమునుండి వెలువడుచున్న నీరమును త్రాగవలెనని ఉదంకునితో చెప్పెను. ఉదంకుడా చండాలుని నిందించి కృష్ణుడు తనను మోసము చేసెనని భావించుచుండగ ఆ మాతంగుడదృశ్యుడయ్యెను. ఆ వెంటనే కృష్ణుడగుపించెను. కృష్ణుడుదంకునికి అమృత మీయవలెనని ఇంద్రునితోచెప్పగ అతడు మర్త్యునకు దానిసీయకూడదని చెప్పెను. కాని కృష్ణుని నిర్బంధమువే ఇంద్రు డంగీకరించెను. కాని హేయమగు రూపమునపోయెద ననియు, తానిచ్చిన అమృతమును మునీశ్వరుడు పుచ్చుకొనుటకు నిరాకరించిన తానిక నివ్వననియు

చెప్పగా కృష్ణు డందులకు అంగీకరించెను. వచ్చిన చుండాల రూపుడగువాడు ఇంద్రు డేనియు, ఉదంకుడు అమృతమును త్రాగుటకు కలిగిన అవకాశమును పోగొట్టుకొనెనని యు చెప్పి, ఉదంకుడు కోరినపుడు ఉదంకములను పేరు కలిగిన మేఘములు మరు భూమిలో వర్షించుచుండునని కృష్ణుడు చెప్పి వెళ్ళి పోయెను. ఇప్పటికిని మరుభూమియందు ఉదంక మేఘములు వర్షించుచుండునట.

కృష్ణుడు ద్వారకకేగి భారతయుద్ధపుట్లు జరిగినదో తండ్రికి వివరించెను. కాని తండ్రికి బాధ కలుగునను భయ ముచే అభిమన్యు మరణమును వ నికి చెప్పకుండ యుద్ధ విష యములు చెప్పుచుండెను. అపుడు అభిమన్యు మరణమును కూడ చెప్పుమని సుభద్ర చెప్పి ఏడ్చి కొందపడెను. అపుడు వసుదేవుడు దుఃఖితుడై విలపించుచుండగ కృష్ణుడు సమయో చితములగు వాక్యములను చెప్పి వానికి దుఃఖోపశమనము గావించెను.

పరీక్షిజ్జననము

పాండవు లశ్వమేధయాగము నొనరించబోవుచున్నారని యు, సువర్ణ కోశమునకై వెడలిరనియు, విని బలరామ సుభ ద్రాది పరివృతుడై కృష్ణుడు హస్తినాపురమునకు పోయెను. అతడక్కడకు చేరిన కొలది దినములకు ఉత్తరాగర్భమునుండి పురుష శిశువు వెలువడెను.అపుడక్కడున్న స్త్రీ లందరు హర్ష నాదముల నొనరించిరి. కాని ఇంతలో అశ్వత్థామ ప్రయుక్త మగు బ్రహ్మాస్త్రముచే ఆ శిశువు పీడితుడై నిశ్చేష్టుడైనందున

స్త్రీ లందరు ఒక్కపెట్టున ఏడ్చిరి. అపుడు కుంతి రోదన మొనర్చుచు కృష్ణు డిదివరలో పరీక్షిత్తును రక్షింతునని చేసిన ప్రతిజ్ఞను వానికి గుర్తు చేసి, పాండవవంశము నశింప కుండ శిశువును వెంటనే పునర్జీవింప జేయవలెనని ఆమె వానిని వేడుకొనెను. సుభద్రాదు లందరు రోదన మొనర్చు చుండ కృష్ణుడు తాను శిశువును బ్రతికింతునని చెప్పెను. అపుడు పుట్టిగదిలోనికి ద్రౌపది వెళ్ళి కృష్ణుడు వచ్చుచుండె నని యు, అతడు శిశువును బ్రతికించునని యు నేలపై బడి పొర్లుచు ఏడ్చుచున్న ఉత్తరకు చెప్పెను. కృష్ణుడు లోపలికి వచ్చినపుడు. ఉత్తర లేచి సకరుణముగ విలపించి, తన శిశువును బ్రతికించినగాని తాను బ్రతుకనని చెప్పి మరల దుఃఖముతో నేలకూలెను. ఆమెను చూచి కుంత్యాదు లధిక ముగ విలపించిరి. కొంచెము సేపైన తరువాత ఉత్తర లేప్ప గిల్లి, శిశువును తొడపై కూర్చుండపెట్టుకొని వానిని సంబో ధించుచు ఇట్లనెను. 'నిష్ప ధర్మాత్ములగువారలకు జనించియు ధర్మ మొరుగవు; వృష్ణి ప్రవీరుడగు శ్రీకృష్ణుడు వచ్చినపుడు నీవు వాని కభివాదన మొనరించవేమి?' ఇట్లు విలపించుచు ఆమె మరల మూర్ఛనొందెను. ఇక్కడున్న స్త్రీ లామెను లేవదీసిరి. అపుడామె కృష్ణునకు అభివాదన మొనరించగ అత డిట్లనెను. 'నేనీ బ్రహ్మాస్త్రము నుపసంహరింప చేయుచున్నాను; నే నెప్పుడును అసత్యమాడియుండ లేదు; యుద్ధమునుండి మరలి యుండ లేదు. నాకు ధర్మము ప్రియమగునేని, బ్రాహ్మణులు నాకు ప్రియులగుదురేని ఈ మృతశిశువు ప్రాణముల నొందు

గాక' అని కృష్ణుడు పలుకగ ఆ శిశువు మెల్లగ కదలుట కారంభించెను. అంతట ఆకసమునుండి సాధు వాక్యములు వెల్వడెను. అక్కడున్న వారందరు కృపుని ప్రశంసించిరి. కలము పరిపూర్ణమగుచుండగ ఈ శిశువు జనించినందున వానికి పరీక్షిత్తు అన నామముండునని కృష్ణుడు చెప్పెను. తరువాత సువర్ణశోశమును గ్రహించి పాండవులు నగరమునకువచ్చి పరీక్షిత్తు కథను విని కృపుని ప్రశంసించిరి.

కృష్ణ నిర్యాణము

అశ్వమేధయాగము సమాప్తమైన పిమ్మట కృష్ణుడు ద్వారకా నగరమున కేగెను భారతయుద్ధము జరిగినతరువాత 36 వ సంవత్సరము ఘోరములగు దుర్నిమిత్తములు కనుపించెను. ఒకనాడు కణ్వ నారద విశ్వామిత్రులు ద్వారక కేతెంచిరి. యాదవులపుడు సాంబునకు స్త్రీవేషముకట్టి, ఆమె కొట్టి సంతానము కలుగునని మునుల నడిగిరి. సర్వజ్ఞులగు మునులు రోషమొంది వానికి ముసలము పుట్టునని యు, అది యాదవకుల మును నాశమొనరించునని యు, బలరాముడు సముద్రము పాలగునని యు, కృష్ణుడు జరయను వ్యాధుని బాణఘాతముచే మృతి నొందునని యు చెప్పిరి. కృష్ణు డీ విషయమును విని, స్వశక్తిచే ఈ నిర్ణయమును అన్యథా చేయగలిగియు, చేయక ఉలచుకొనలేదు. మరునాడు సాంబునకు ముసలము పుట్టెను. యాదవులు భయమొంది దానిని పొడిపొడిచేసి సముద్రములో కలిపిరి. యాదవులకు గాంధార్యాది శాపములన్నందున, ఎప్పుడే

ప్రమాదము జరుగునో అనుభయముచే ద్వారకలో సురాది మద్యములను చేయకూడదనియు, తాగకూడదనియు, రాజ శాసనము చేయబడెను. భారతయుద్ధము జరుగుటకు ముందెట్టి దుశ్శకునములు కలిగెనో అట్టివే తరువాత 36 సంవత్సరము లకు ద్వారకలో కలుగుటను కృష్ణుడు గమనించి, గాంధారీ శాపము ప్రవర్తింపబోవు చున్నదని భావించి ఆ శాపము ప్రవర్తించుటకై సముద్రసమీపమందున్న ప్రభాసతీర్థమున కందరు యాత్రార్థమై పోవలెనని ఆదేశించెను. తీర్థయాత్రకై మద్యమాంసాదులను సంగ్రహించి యాదవులందరు ప్రభాస మున కరిగిరి. అక్కడ కృష్ణుని సన్నిధిలో బలరాముడు కృత వర్మ యుయుధానుడు గదుడు బభ్రువు మిక్కుటముగ త్రాగిరి. యుయుధానుడు (సాత్యకి) మదోత్కటుడై విటాట్టహాసము చేయుచు రాత్రి నిగ్రహించుచున్నవారిని చంపిన కృతవర్మను నిందించెను. ప్రద్యుమ్నుడీ వాక్యముల నామోదించెను. అంతట, పారాయోపవిష్టుడైయున్న భూరిశ్రవసుని చంపినందులకు సాత్యకిని కృతవర్మ నిందించెను. ఈ వాక్యములకు కృష్ణునికి కోపమువచ్చెను. సత్రాజిత్తు యొక్కమణి విషయములో కృతవర్మ ఎట్లు ప్రవర్తించినది అపుడు సాత్యకి చెప్పగ సత్య భామ ఆ విషయములను గుర్తుతెచ్చుకొని ఏడ్చుచు కృష్ణుని దగ్గరకు వచ్చెను. ఇందుచే కృష్ణునకు కోపమధిక మయ్యెను. అంతట కృతవర్మను ఉపపాండవులు పోయిన మార్గమున

• ఆక్రూర కృతవర్మలఉపదేశమున శతధన్వుడు మణిని దొంగి లించగ కృష్ణు డా దొంగను సంహరించెనని భాగవతములోనున్నది.

పంపెదనని చెప్పి సాత్యకి ఖడ్గమునుగ్రహించి దానితోవానిని సంహరించి, తరువాత ఇంకనెందరనో చంపుచుండగ వానిని నివారించుటకు కృష్ణుడు వాని దగ్గరకు పరుగిడెను. అప్పటికే భోజాంధకులు సాత్యకిని చుట్టుముట్టి కొట్టుచుండిరి. వానికి సాహాయ్యమొనర్చుటకు ప్రద్యుమ్నుడు వెళ్లెను. సాత్యకి ప్రద్యుమ్నులను చుట్టుముట్టి భోజాంధకులు వధించిరి. అపుడు కేశవుడు ఏరకములను (గడ్డిని) తన ముష్టితో గ్రహించగ అది ఘోరమగు ముసల మాపమొందెను. దానితో కృష్ణుడు తన ఎదుటనున్నవారందరను చంపెను. ఆ కోలాహలములో భోజాంధకవృష్ణులు ఆ గడ్డిని పీకి దానితో నొకరి నొకరు కొట్టుకొనుచుండగ అది ముసలమై వారినందరను చంపెను. కృష్ణుడందరను సంహరించుచుండగ అక్కడనుండి పారిపోవలెనని బుద్ధి ఎవరికిని కలుగలేదు. సాంబ చారుదేష్ణ ప్రద్యుమ్న అనిరుద్ధ గదాది వృష్ణ్యంధక భోజులందరు హతులైరి. అపుడందరును హతులైరని బభ్రుదారుకులు కృష్ణునకు చెప్పి బలరాము డెక్కడున్నది తెలియుటలేదని పలికిరి. వానిని వెదకుటకై బభ్రుదారుక కృష్ణులు వెడలి, అతడొక వృక్ష మున గూర్చుండి ధ్యానసీమగున్నడై యుండుట గమనించిరి. అపుడు, యాదవులందరు చనిపోయినట్లు తా ర్తను పార్థునకు చేరవేసి, యాదవ స్త్రీలను రక్షించుటకు వానిని ద్వారకకు రమ్మని చెప్పవలయునని కృష్ణుడు దారుకని ఆదేశించి, ఈ లోపుగ స్త్రీలను రక్షించుటకు బభ్రుని పొమ్మనెను. బభ్రువు వెడలుచుండగ లబ్ధకు: బాణమున అడి ఇనుపముక్క ఒకటి

అకస్మాత్తుగ వాని పైబడగ దానిచే నతడు మరణించెను. అపుడు కృష్ణుడు స్త్రీలను రక్షించుటకై నగరమునకు పోయివచ్చెద ననియు తాను తిరిగి వచ్చువరకు బలరాముడక్కడనే యుండ వలయుననియు చెప్పి పెడలెను. నగరమునకు పోయి యాదవులందరు హతులైరనియు స్త్రీలను రక్షించుటకుపార్థుడు రానున్నాడనియు తాను బలరాముడు ఇకమీదట తపము నాచరించపోవుచున్నామనియు కృష్ణుడు చెప్పి మరల బలరాముడున్న తావునకుపోయెను. యోగయుక్తుడైన బలరాముని ముఖమునుండి మహాసర్పమొకటి సహస్రశీర్షములతో బయల్వెడలి సముద్రములో కలిసెను. కరోటక వాసుక్యాదులు వరుణుడు ఈ మహానాగమునకు స్వాగతము చెప్పిరి. కృష్ణుడీ దృశ్యమునుచూది, కొంతసేపు అడవిలో పర్యటించి గాంధారీ శాపమును స్మరించుచు నేలపై కూర్చొని, దూర్వాసుని పాయసము చే అవలిప్తముకాని తన పాదముల విషయమునుగుర్తు తెచ్చుకొని యోగయుక్తుడై శయనించియుండెను. ఇంతలో జరుడను వ్యాధుడు దూరమునుండి చూది, ఏదియో మృగ మనుకొని, పాదతలమున బాణముతోకొట్టి తరువాత దగ్గరకు వచ్చి చూడగ అనేక బాహువులు కలిగి యోగయుక్తుడై యున్న శ్రీకృష్ణుడు కనుపడెను. వ్యాధుడు భయమొందెను. క్షమించవలయునని కృష్ణుని పాదములపై మ్రొక్కెను. కృష్ణుడు వాని నూరడించి ప్రాణములను విడచి నిజధామమగు వైకుంఠమును చేరెను.

దారుక ప్రబోధితుడై పార్థుడు ద్వారకకువచ్చి, స్త్రీల నందరను ఇంద్రప్రస్థమునకు తీసికొనిపోవుట కేర్పాటుచేసి, రామకృష్ణుల కళేబరములను వెదకి కనుగొని, ఉచితమగు ప్రదేశమున ఔర్ధ్వదైహికములు నొనరించెను. కృష్ణుడితండ్రియగు వసుదేవుడు యోగయుక్తుడై శరీరమును త్యజించెను. అపుడు వానిభార్యలగు దేవకి, రోహిణి, భద్ర, మదిర లను నలువురు వాని శరీరము ననుసరించి చితి నధిరోహించి మరణించిరి. స్త్రీల నందరను, రత్నధనాదులను గ్రహించి అర్జునుడు వెడలిన తరువాత సముద్రము పొంగి ద్వారకానగరమును ముంచి వైచెను. రుక్మిణి, గాంధారి, శైబ్య, హైమవతి, జాంబవతి అను కృష్ణభార్య లగ్నిని ప్రవేశించిరి. సత్యభామాదులు తప మొనరించుటకై వనమున కేగిరి. కృతవర్మ కుమారుని మాత్ర కావన్నగరమునను, యుయుధానుని కుమారుని సరస్వతీనదీ ప్రాంతమునను, వజ్రుని ఇంద్రప్రస్థమునను రాజులుగ పార్థు డేర్పరచెను.

కృష్ణుని వయస్సు

మరణించు సమయమునకు కృష్ణుని కెంత వయస్సున్నది భారతములో తనుపించలేదు. కాని భాగవతములో 'యదువంశేఽవతీర్ణస్యభవతఃపురుషోత్తమ, శరచ్ఛతం వ్యతీయాయ పంచవింశాధికం ప్రభో (11 స్క-ం, 6 అ 25 శ్లో) 'యదువంశములో పుట్టిన నీకు 125 సంవత్సరములు గడచినవి అని బ్రహ్మ కృష్ణునకు జ్ఞాపకముచేసి, ఇక అవతారమును

చాలింపమని చెప్పెను. కావున శ్రీకృష్ణుడు మరణించునప్పటికి, 125 సంవత్సరముల వయస్సుకలవాడు అని చెప్పవలెను. కృష్ణుడు మరణించిన వార్తను ఏడు నెలల తరువాత అర్జునుడు ద్వారకనుండి తిరిగివచ్చి ధర్మరాజునకు చెప్పెనని భాగవత మునందున్నది. ఆ సంవత్సరమునకే పాండవుల మహాప్రస్థానము. కృష్ణునికంటె ధర్మజుడు భీముడు 1, 2 సంవత్సరములు పెద్దవారు. 'పరివ్యక్తశ్చార్జునేన యమాభ్యాం చాభివందితః, కృష్ణుని కలుసుకొనినపుడు అర్జునుడు వానిని కౌగలించుకొనెడివాడు, కవలలు వానికి వందన మొనర్చెడివారు, కావున కృష్ణార్జునులు సమయవయస్కులై యుండవలెను. కలియుగారంభమున అనగ తెలుగుసంవత్సరాదిన కృష్ణ నిర్యాణమని పెద్దలు చెప్పుచున్నారు. 'యస్మిన్ కృష్ణోదినే దివంయాత స్తస్మిన్నేవ తదాహని ప్రతిపన్నం కలియుగం ప్రమాణం తస్యమే శృణు' అని మత్స్య పురాణములో (271 అ 51-52 శ్లో) ఉన్నది. తెలుగుసంవత్సరాదికి యుగాది అనుపేరు వచ్చుటకు కారణము. ఆదినమున కలియుగ మారంభ మగుటయే. యుగాదియే ఉగాదికింద వాడుకలో మారినది. భారతయుద్ధమైన తరువాత 36 ఏండ్లకు కృష్ణ నిర్యాణము, అనగ భారతియుద్ధమునాటికి కృష్ణునకు 89 సంవత్సరముల వయస్సుండెను.

ధర్మరాజు యౌవరాజ్యమున అభిషిక్తుడైనపుడు వాని వయస్సు 21 సంవత్సరములని కొందరు చరిత్రకారులు భావించుచున్నారు. ఇది ఊహయే కావచ్చును కాని సమం

జనమేజయ యజ్ఞము. తండ్రి) పోయినతరువాత పాండవులు హస్తినాపురమునకు వచ్చినపుడు అర్జునునకు 14 సంవత్సరముల వయస్సు ఉన్నదని ఒక పాఠములో ఉన్నది. అప్పటికి ధర్మరాజునకు 18 సంవత్సరముల వయస్సు ఉండవచ్చును, ద్రోణునియొద్ద శిష్యుడుగ కొంతకాలమున్న తరువాత వానికి యువరాజ్యము వచ్చినది. ద్రౌపదిని పెండ్లాడిన తరువాత ఖాండవప్రస్థమున దీర్ఘకాలము ధర్మరాజు పరిపాలించినట్లు భారతమునందున్నది. (ఆది. వ. అ 112 శ్లో 5) ఎంత దీర్ఘకాలమో చెప్పలేదు. కాని కృష్ణుని వయస్సునబట్టి చూచిన 40, 45 సంవత్సరములు ధర్మరాజు అక్కడ రాజ్యమేలియుండవచ్చును. ఈ కాలములోనే అర్జునుడు సమయభంగమొనర్చి 12 ఏండ్లు వనవాస మొనరించెను. జూదములో ఓడిపోయిన తరువాత 13 ఏండ్లు పాండవులు అడవులపాలైరి. కావున యుద్ధమునాటికి పాండవులు 85, 90 మధ్య వయస్సులగియుండిరి. ధృతరాష్ట్రాదులను పాండవులను చూడపోయినపుడు ద్రౌపదిని సంజయుడు పరిచయము చేయుచు ఆమె అపుడు కొంచెముగ నడివయస్సును స్పృశించుచున్నట్లుగ ఉన్నదని చెప్పెను, అనగ ఆ కాలములో నూరేండ్లు నిండిన గాని వడివయస్సు వచ్చెడిదిగాదని అర్థమగుచున్నది.

ద్రోణుడు అతివృద్ధుడైనను, వయస్సునే అశీతిపంచకుడైనను, (ద్రోణ. ప. అ 125. శ్లో 73) 16 ఏండ్లు వానివలె చరించుచు పోరాడెనట. అశీతిపంచక మనగ 85 ఏండ్లని నేను మొదట భావించియుంటిని. భారతమును ఆంగ్లములో వ్రాసిన

పరాశరుడు వ్యాసుడు కూడ అట్లే వ్రాసిరి. కాని యుద్ధమునాటికి అతివృద్ధుడని చెప్పబడిన భీష్ముని వయస్సు 85 సంవత్సరములైనచో అతడు కృష్ణునికంటెను పాండవుల కంటెను చిన్నవాడు కావలసివచ్చుచున్నది. వారికంటె చిన్నవాడని చెప్పుట సమంజసముకాదు. అశీతిపంచక మనగ $80 \times 5 = 400$ సంవత్సరములని అర్థము చెప్పవలెను. మరి, ఇంతటి వయస్సు వరకు మనుజులు జీవించియుందురా అనిన కృపాశ్వత్థామలకు మరణమే లేదు. వ్యాసమహర్షికూడ అట్టి వాడే. ఈ విషయములను మనము నమ్మగలిగిన ఆ వయస్సునుకూడ నమ్మవచ్చును. భీష్ముడు భీష్ముడును స్నేహితులు, సమకాలికులు. భీష్ముడు కొన్ని తరములు కొరవులను పెంచి పెద్దవారిని చేసినట్లున్నది. ఇట్లు చేయుటకు వానికి కొన్ని వందల సంవత్సరము లుండియుండవలెను. ఇవి ద్వాపరయుగము నాటి మాటలు, యుగ భేదముచే వయఃపరిమాణము మారు చుండునని మన పురాణములు చెప్పుచున్నవి.



తప్పు ఒప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	6	తెనుసు	తెలుసు
4	8	చెప్పిరు	చెప్పిరి
5	1	1700028	1728000
"	22	ఎనిమిదలక్షల	ఎనిమిదిలక్షల
"		నాలుగువేల	అరువది నాలుగు వేల
12	13	బ్రాహ్మణాదులో	బ్రాహ్మణాదులలో
"	18	అదేనువు	ఆ ధేనువు
27	14	వసవాస	వనవాస
30	14	యెంత	ఎంత
36	3	జ్ఞనించి	జనించి
39	3	జ్ఞానత	జ్ఞానతి
"	8	చెప్పెను	చెప్పను
44	13	ఎనుబదిఆయిదేండ్లు	ఎనుబది × ఆయిదేండ్లు
53	13	మొందిందురు	మొందింతురు
56	1	తమ	తము
67	1	దుర్భిక్షము	దుర్భిక్షము
68	3	ధర్మరాజు	యమధర్మరాజు
102	16	ఉత్పు	ఉత్తర

111	20	ప్రాగ్జ్	ప్రాగ్జ్యో
122	22	పీడుతుడై	పీడితుడై
125	6	నుండెనవియు	నుంటినవియు
154	21	మూకి	మూకీ
163	12	భసి	భస్మి
166	4	అజ్ఞావాత	అజ్ఞాతవాస
169	16	సభులు	సభ్యులు
,,	18	పరిశంశించగ	పరిశంసించగ
174	17	8 దినములు	13 దినములు
184	18	ఏ స్తీర్ణ	నిస్తీర్ణ
187	2	గృహసుడు	గృహస్థుడు
206	5	మొందరు	మొందిరి.
232	19	దీవిని	వీవిని
243	5	దేహార్థమున	దేహార్ధమున
258	2	కలు	కలుగు
261	7	బ్రాహ్మము	బ్రిహ్మము
264	15	స్థిమిత	స్తిమిత
269	5	ఆకళంమున	ఆ కలళమున
282	14	ద్రోణునకి	ద్రోణునకు
283	7	అందురు	అందరు
287	1	దీని	దీవ
305	15	పూర్వము	పూర్వము
321	2	నీ కర్జునితో	నీ కర్జునునితో
332	18	యుద్ధముతో	యుద్ధములో

337	19	మూచుతుని	మూతుని
"	"	వదుపుకొను	నదుపుకొమచు
372	1	పాపవు పేరును	పాపపు పేరును
376	18	అందుతు	అందుకు
377	4	లోష్ఠము అళ్ళము	లోష్ఠము అళ్ళము
398	18	దంష్ట్రిముఱి	దంష్ట్రిది
399	2	మహాశ్మ	మాహాశ్మ
421	12	అవక	అనగ
440	8	ప్రవృత్తి	పరివృత్తి
444	3	కృమని	కృష్ణని
"	7	"	"

455

456 VDR01B159

Check List

Book Number	YDR01B159	Date	24/4/2023
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CI, 455		
Missing Pages	NO		
Prepared By	Anbuselvi	Cutting By	Swathi
Scanned By	prathyee	Pages	475
Quality Checking	Sandhya		